ఓం పరబ్రహ్మణేనమః

పూర్వకాలామృతము

ఓం పరబ్రహ్మణేనమః

జ్యోతిశాస్త్రప్రారంభకులకు అత్యంతోపయుక్తమైన

పూర్వకాలామృతము

[టీకాతాత్పర్యసహితము]

శతాధిక వైదిక గ్రంథకర్త

శ్రీ శెచల్లా లక్ష్మీనరసింహశాస్త్రిగారు

పీఠిక

అయ్యా !

జ్యోతిషమనఁగా జ్యోతిస్సులయొక్క శాస్త్రము, జ్యోతిః అనఁగ ఆకాశము నందు జ్యోతించెడివి యనఁగా ప్రకాశించెడివి, వాటివి దెలిసినందున మనకుఁ గలిగెడు ఫలమేమంటే త్రుటిమొదలుకొని బ్రహ్మకల్పపర్యంతముగల కాలభేదములను కొలుచుటకు, ఇంకప్రపంచములో నుండెడిజీవులకు వెలుగు మొదలగునవి కలుగజేయుట మొదలగు కార్యములకుఁగాను గ్రహనక్షత్రాది మండలము లీశ్వరుఁడు నిర్మింపఁబడినవి వీటిచేతను అహో, రాత్రి, పక్ష, మాస, ఋతు, అయన, వంవత్సరాదులేర్పడినవి. వీటివలన వేదములోవిధించిన గర్భాధానాదిసమస్తకర్మలకును, తదుక్తకాలములను మనము దెలిసికొనవచ్చును. ఇదియే వేదాంగత్వమనఁగాను, దీనికి లగధమహాముని సూత్రకారుఁడు. ఈ లగధసూత్రములకు భాష్యముగూడఁ గలదు. మఱియు సోమ, సూర్య, ఆర్యభట బ్రహ్మ, రోమక, వ్యాస, పైల, వాసిష్ఠములను, అష్టసిద్ధాంతములను వాటిభాష్యములనుఁబట్టి భాస్కరాచార్యులు మొదలైనవారు చేసినవి యనేకములు గలవు. ఈ శాస్త్రములో ముఖ్యముగ నాలుగు ప్రమేయములుగలవు. ౧ సిద్ధాంతభాగము, ౨ జాతకభాగము, ౩ ముహూర్తభాగము, ౪ ప్రశ్నభాగము అని చెప్పబడినవి. వానిలో జాతకవిషయమునకు జైమునిమహాముని రెండుఅధ్యాయములు సూత్రములుచేసిరి. యింకనుగలవని వినియుంటిని ఇదిగాక పారాశర్యము, కారికాగ్రంథము, ఇంకకేరళము, సిద్ధాంతరహస్యము, జాతకాభరణము, జాతకసారావళి, పూర్వకాలామృతము, ఉత్తరకాలామృతము, జ్యోతిషరత్నావళి, గ్రహలాఘవము, నృసింహము, కాశ్యపసంహిత, వృద్ధవాసిష్ఠము, బృహజ్జాతకము, దైవజ్ఞవిలాసము, కాలప్రకాశిక, ముహూర్తాదర్పణము, ముహూర్తమార్తాండము, ముహూర్తచింతామణి, ముహూర్తప్రదర్శిని, ముహూర్తాచంద్రిక, మాధవీయము, నక్షత్రకళావిలాసము, దైవజ్ఞాభరణము, మల్లినాథీయము, గణకానందము, శిష్యధీతంత్రము, ప్రకాశిక, జ్యోతిషాభరణము, జ్యోతిషసంహిత, జ్యోతిషార్ణవము, ప్రకాశకీయము, సిద్ధాంతశేఖరము మొదలు జ్యోతిషగ్రంథము లనేకములుగలవు వానిలో కొన్ని గ్రంథములు ముద్రించఁబడినవి. ఈజ్యోతిషగ్రంథములు నాలుగులక్షల పరిమితిగలవని చెప్పఁబడినవి, మఱియు కాళిదాసాది మహాకవులు ముహూర్తాంశములో అనేకగ్రంథములురచియించిరి.అవన్నియుమనకులభ్యముకాకనేపోవుచున్నవికదా, అథవా 1, 2 గ్రంథములు మనకులభ్యమైనవి దానిమతమువరిశోధించివ్రచురించుటయేలేదు.అందువలనజ్యోతిషప్రచారమతగుసాంప్ర

దాయములును, మనపూర్వులకుఁదప్ప తదితరులకు తెలియకనేపోవుచున్నవిముహూర్తాంశమునందు అర్థజ్ఞానము లేనిచో ముహూర్తము శుభకరమైనదిలేక అశుభకరమైనది ముందుగానెఱుంగుటకు వీలుండదు కాన నీభువిలోమనుష్యులకర్థజ్ఞానంబుండుటయు సరమనుట కించుకయు సందియములేదు అర్థజ్ఞానము సంస్కృతపండితులకుఁ దప్ప తదితరులకు సాధ్యముగాదుగదా మఱియునామిత్రులలోకొందఱు పదవిభాగ టీకా తాత్పర్యసహితముగానుండునటుల గొప్పగ్రంథమునుముద్రింపించుఁడనినలుమూలు చెలియుపరచి నప్పటికిని యిక్కార్యంబునారంభింపక యూఱకయేయుంటిని ఇట్లుండ నొకనాడు నాయొక్క మిత్రబృందంబు నాతోనిట్లుఁబ్రశంసించె ముహూర్తగ్రంథములు జెక్కులున్నవిగాని వానిలోనొకగ్రంథమందైనను, పదవిభాగటీకాతాత్పర్య సహితముగా లేనందున సంస్కృతపరిచయములేనిబాలురందరు గురుసహాయము కోరకనేగ్రహించు నటుల ముందు పూర్వకాలామృతగ్రంథమును ముద్రింపించు మనికోరిరి పిమ్మట శ్రీమాన్ శాంతులూరి కృష్ణమాచార్యులవారివద్దపాఠక్రమముగా సర్వధారినామసంవత్సరంబున నేనభ్యసించిన పూర్వకాలామృతగ్రంథమును పరిశుద్ధముగావ్రాసితినిగాని వెంటనేముద్రింపించుటకువీలుకలుగకనిలచియుండెను, క్షణభంగురంబైన మనజీవితమింతంతయని యెరుంగుట కలవిగాకుండుటచే నేఁబూనిన యీకార్యంబెన్నఁడెట్లుగొనముట్టునోయని విచారించుచుంటిని, పిమ్మట 1 బ్రహ్మశ్రీ చెంపటికుటుంబశాస్త్రిగారు 1 బ్రహ్మశ్రీ ఇంగువ వేంకటకృష్ణశాస్త్రిగారు మొదలగు మహనీయులచేఁ బరిబోధింపఁజేసి ముద్రించివ్రచురించితిని ఈగ్రంథమునందలి గమనచే నాదరించుటయే గాక యిందుండు స్థాలిత్యములును ముద్రణలోపములును విశదముగావ్రాసి నాకుంబంపిన తరువాతకూర్పునందు సవరించి ముద్రింపించెదను ఈగ్రంథముయొక్క ప్రయోజనమును గుఱించి చదువరులే గ్రహింతురుగాక, గురుసహాయము విశేషముగా కోరనక్కఱలేదు ప్రతిశ్లోకమునకును కరతలామలకముగా నుండునటుల పదవిభాగమును పిమ్మట టీకయును, ఆటుపిమ్మట తాత్పర్యమునుజేర్పఁబడినవి మఱియు ఈ గ్రంథమందుఁ జేర్పవలసిన చక్రములన్నియును ప్రత్యేకగ్రంథముగానుండునటుల కొందరు కోరుటచేచక్రములు మాత్రము ఈ కూర్పునందుఁజేర్పబడలేదు, ముహూర్తచక్రప్రదర్శిని అనుగ్రంథమునందుఁ జూడగలరు మఱియు నీకోశంబులో గన్పడెడి నెరనులను మన్నింపవలయునని; జ్యోతిష్కులను పండితులను ప్రార్థించుచున్నాడను.

బందరు
బచ్చుపేట

ఇట్లు
చల్లా మాధవశాస్త్రి

విషయసూచిక

విషయములు	పుట
ఇష్టదేవతాప్రార్థనం	1
తిథివారాధిపతులు	2
నక్షత్రాధిపతులు	3
నక్షత్రములకు క్షిప్రాదిసంజ్ఞలు	4
గ్రహములకు క్రూరసౌమ్య పురుషస్త్రీనపుంసక సంజ్ఞాజాతికాలములు	5
చంద్రునకు పూర్ణత్వక్షీణత్వములు	6
రజస్వలకుశుభాశుభనక్షత్రాది విషయములు	7
రజస్వలకు ఉగ్రనక్షత్రములు	8
రజోదుష్టకాలము	9
వస్త్రాదినిర్ణయము	11
బిందుఫలనిరయము	12
దర్భాధానము	13
ఋతుకాలనిర్ణయము	14
పుంసవనకాలము	15
సీమంతకాలము	16
జాతకర్మకాలనిర్ణయము	17
నామకరణకాలనిర్ణయము	17
అన్నప్రాశనకాలనిర్ణయం	18
అన్నప్రాశన లగ్నగతగ్రహ ఫలనిర్ణయము	18
కేశఖండనకాలనిర్ణయము	19
కర్ణవేధయోగ్యకాల నిర్ణయము	19
చౌలకాలనిర్ణయము	20
అంకురారోపణ నిర్ణయం	20
గ్రహములకుచ్చ నీచమూల త్రికోణములు	21
బ్రహ్మనక్షత్రవిశాఖనయన యోగ్యకాలములు	22
ఉపనయనసాధ్యములకు పక్షాంతర కాలములు	23
ఉపనయనములకు వార నక్షత్ర లగ్నకాలములు	24
వర్ణాధిపతిబలము	24
వేదాధిపతులనిర్ణయము	26
ఉపనయనలగ్నమునకువర్ణాదీశాది విశేషము	26
కేంద్రస్థానస్థితపాపగ్రహఫలం	27
వటువునకుగురుబలము	28
చంద్రరాశి స్థితఫలము	28
ఉపనయనలగ్నమునకుత్యాజ్య కాలములు	29
షడ్జన్మనక్షత్రస్వరూపము	
జన్మనక్షత్రమునకు జరుపు కార్య కార్యవిచారణము	30
ఉపనయనలగ్నమునకు దోషాపవాదము	30
అక్షరస్వీకారయోగ్యకాలము	32
విద్యారంభయోగ్య కాలము	32
అనధ్యయనదినములు	
శుక్లపక్షనైమిత్తికానధ్యయన దినములు	33
కృష్ణపక్షనైమిత్తికానధ్యయనదినములు	33

విషయములు	పుట
ఉపనయనకర్తలయొక్కకాలము	35
గోదానాదివేద వ్రతకాలకాలము	35
సమావర్తనకాలము	36
అత్రిదౌవివాహప్రశంసా	37
వివాహప్రశ్నకాలఫలములు	
వివాహప్రశ్నకుతుకఫలములు	
కన్యకనువివాహమునకు నిశ్చయించుట	40
వివాహసంవత్సరనిర్ణయము	41
ద్వితీయవివాహ యోగ్యకాలము	4
వివాహయోగ్యమాసనిర్ణయం	42
వివాహనిషిద్ధతిథినిర్ణయము	44
వివాహవారనక్షత్రనిర్ణయము	44
వివాహమునకు నిషేధకాలములు	45
గురుశుక్రచంద్రులకు బాలత్వాది కాలము	46
చంద్రగురుశుక్రాస్తమయఫలము	47
త్రిజ్యేష్ఠస్వరూపనిర్ణయము	48
వివాహమునకు గురుబలము	49
ఏకోదరులకు ఏకలగ్నంబున వివాహనిషేధము	50
ఏకకాలంబున పుత్రి పుత్రి వివాహము	52
వివాహమునకు యోగ్యాయోగ్య సంబంధము	5
గండనక్షత్రజననఫలము	5
ఏకవింశతిమహాదోషములు	5
దినక్షయత్రిసంక్రాంతిదోషములు	5
అగ్నిముఖతోరాదికాలము	5
ద్రేక్కాణాధిపనిర్ణయము	60
నవాంశద్వాదశాంశస్వరూప నిర్ణయము	61
త్రింశాంశాధిపతులు	62
పుష్కరాంశవర్గోత్తమాంశ నిర్ణయము	64
కుజవాంశము	64
నవాంశప్రత్యేకఫలనిర్ణయము	
కుజాష్టమభృగుషట్కదోషములు	
కర్తరిదోషనిర్ణయము	
అష్టమలగ్నదోషనిర్ణయము	
షష్ఠాష్టరిఫచంద్రసంగ్రహ దోషములు	67
సూర్యాదియుక్తచంద్రగ్రహఫల నిర్ణయము	
వారజనితదుర్ముహూర్తదోషములు	68
కాలహోరాస్వరూపము	70
ఖార్జూరచక్రలక్షణము	71
గ్రహణోత్పాతదోషనిర్ణయము	72
క్రూరయుక్తదిష్టిదోషము	74
పంచశలాకదోషలక్షణము	75
నక్షత్రత్యాజ్యదోషనిర్ణయము	76
లగ్నాస్తదోషనిర్ణయము	77
గండాంతదోషనిర్ణయము	78
తిథిగండాంతము	79
వ్యతీపాతదోషనిర్ణయము	80
దోషపరిహారము	81
గ్రహసంపత్తి	81

విషయములు	పుట	విషయములు	పుట
జామిత్రస్థానస్థితిగ్రహఫలం	82	రజ్జువర్గు	108
అబ్దాదిసంధియందుత్యాజ్యకాల నిర్ణయము	83	యోగినీవర్గు	108
పక్షమేఘాడంబరదోషములు	84	అష్టశక్తులప్రయోజనము	109
నక్షత్రస్వల్పదోషము	85	లింగవర్గు [స్త్రీ పుం నపుంసక తారలు]	109
స్వల్పదోషములకు దేశవ్యవస్థలు	86	భూతవర్గు	110
వివాహలగ్నమునకు దోషాపవాదము	86	చంద్రయోగవర్గు	111
దోషప్రసంగనుపసంహారము	88	గోత్రవర్గు	113
వింశతివర్గు	89	బ్రాహ్మణాదులకు తత్తద్వర్ణోచితవర్గువులు	113
మఱియొక నాడీకూటము		జన్మనామనక్షత్రకాలము	114
పాశ్చాత్యైకాంగుళిదోషాపవాదము	91	సందిగ్ధరాశినక్షత్రస్వరూపము	115
ఏకాంగుళస్థితనక్షత్రపరిహారము	92	అభిజిద్గోభూత్యుపకాలకాలము	115
రాశికూటము	92	లగ్నప్రశంస	116
గణనఫలకాలము	93	ముద్రికారంభకాలము	116
గ్రహమిత్రత్వములు	94	శ్రావణక్షౌమకాలము	118
యోనికూటము	97	క్షౌరకాలనిర్ణయము	120
స్త్రీదీర్ఘ కూటము	99	క్షౌరమునకు యోగ్యకాలనిర్ణయము	121
గణకూటము		రాజకుమారులకు ఘర్షికాబంధనము	122
మాహేంద్రకూటము	101	నూతనవధూగృహప్రవేశకాలము	123
గణతాగతాయుష్యవర్గు	102	విషేక కాలనిర్ణయము	124
అయవర్గునిర్ణయము	102	నూతనవస్త్రభూషణధారణ కాలనిర్ణయము	126
వశ్యవర్గు	103	ద్వాదశలగ్నమునకు ఘటికా ప్రమాణము	128
దినవర్గము	10	యాత్రాప్రకరణము	129
జాతివర్గము	105	యాత్రాప్రశ్నఫలము	130
వేధావర్గు	106		
వశివర్గు	10		

విషయములు	పుట
యాత్రాతిథివారనక్షత్రకాలము	132
వారశూలనక్షత్రశూలలు	133
పరిఘాదండచక్రలక్షణము	133
నక్షత్రరాసులకుదిగ్ద్వారకాలము	135
ద్వాదశలగ్నములయందు గమనఫలము	136
ప్రతిశుక్రభౌమబుధదోషములు	136
ప్రతిశుక్రాదిదోషములకుగోత్ర భేదములపరిహారము	137
యాత్రాఫణిచక్రలక్షణము	138
చంద్రగర్భచక్రలక్షణము	139
ఆదలస్వరూపలక్షణము	140
త్ర్యింకస్వరూపము	140
యాత్రాపంచకశుద్ధిస్వరూపము	141
అంగీకారార్థస్వరూపము	142
యాత్రాచంద్రకంటకకాలము	143
యాత్రాలలాటస్వరూపము	144
యుద్ధగమనరాహుఫలము	145
గమనవర్జ్యకాలము	146
అభిజిద్ధనిష్టాపంచకమందుగమన నిషేధకాలము	146
నానాయాత్రలకు లగ్నకాలము	147
యుద్ధగమనకాలముయొక్క రాహుస్థితఫలము	148
స్థిరచరయోగినులకుఫలము	149
పక్షచ్ఛిద్రములయొక్క వర్జ్య కాలము	150
గమననిషిద్ధనక్షత్ర ములయందు వర్జ్యకాలములు	151
దినభుక్తి వారభుక్తిస్వరూపములు	152
నక్షత్రదిగ్భుక్తులస్వరూపము	153
చంద్రద్వాదశావస్థాప్రకారకాలము	154
చంద్రద్వాదశావస్థలకునామ నిరూపణము	155
ఖచరయోగఫలము	156
కర్మణిఫలము	156
బాల్యాదిస్వరవివేచనము	157
బాలాదినామములకు తిథివార నక్షత్రకాలములు	158
పంచారాహుచక్ర నిరూపణం	159
సూర్యచంద్రనాడీబలము	163
సర్వదిగ్గమనకాలము	164
ప్రయాణమునకు నక్షత్రములు	164
ప్రయాణలగ్నమునకు గ్రహ స్థితిఫలము	165
యాత్రాయోగములు	166
తారాబలము	167
చంద్రబలము	168
నిర్గమనలక్షణము	169
యాత్రాశుభశకునములు	170
ప్రయాణలగ్నములకు అశుభ శకునములు	171
ప్రయాణలగ్నాదులకు శుభ శకునములు	171
శుభక్రోస్థుబుతఫలములు	...

విషయములు	పుట
గౌరీవాక్పతవఫలము	173
కాతరుతఫలము	174
ప్రతిప్రయాణలక్షణము	175
మరియొకశుభశకునములు	176
అశుభశకునములు	177
మరియొకఅశుభశకునములు	178
ప్రయాణమునకు మృత్యుశకునములు	178
శకునస్వరూపములు	180
అవసరప్రయాణమునకు ఫలములు	181
ప్రయాణంబున రాజున కాశీర్వాదఫలము	182
ప్రతిప్రయాణలక్షణము	183
మరియొకప్రయాణలక్షణము	184
యోగాంతరఫలము	184
ప్రయాణవిషయమై విప్రాదులకు వియతఫలములు	
పైనముబోవుదినమందు విడువతగిన కార్యములు	189
గృహనిర్మాణయోగ్యప్రదేశములు	190
రాజతృత్యార్వణము	191
గ్రామార్వణము	192
నామనక్షత్రాదులయందు చేయతగినకార్యములు	195
గృహముయొక్కఫలము	196
వల్లమున జలము నిండించుటకు ఫలము	196
జలగతికూపఖననములకు నిర్ణయము	197
గృహకర్ణికాచక్రలక్షణము	198
క్షేత్రమునకు నవవర్గగణితక్రమము	200
తనయుజాదులకుఫలము	201
గృహనక్షత్రఫలము	201
గృహరాశ్యాంతగణనమునకు ఫలవిర్ణయము	202
చైత్రాదిమాసములకు ఫలము	204
చరరాశ్యాదిగతసూర్య ఫలము	205
లగ్నఫలము	206
నక్షత్రతిర్యగధఊర్ధ్వముఖత్వములు	206
స్తంభప్రతిష్ఠనక్షత్రఫలము	207
వాస్తుపురుషస్థితిక్రమము	208
శంకులక్షణము	209
శంకువును స్థాపించుటకుఫలము	210
శంకుయొక్క శుభాశుభవృక్షఫలములు	211
గృహదిఙ్నిర్ణయము	211
రాజాదినైమిత్తికగృహములకు స్థానఫలము	212
ధ్వజాదిఅష్టదిక్షుఫలము	213
ధ్వజాధ్యాయములు	214
గజతురగాదిశాలలగట్టుటకు ఆయఫలము	215
గృహనిర్మాణనిషిద్ధకాలము	216
గృహముకట్టుటకుముఖ్యకాలములు	217
స్తంభప్రతిష్ఠాలగ్నమునకు గ్రహస్థితిఫలము	218

విషయములు	పుట
స్తంభప్రతిష్ఠాలగ్నరాజయోగములు	218
లగ్నగ్రహబలఆయుఫలము	219
క్షేత్రవాస్తుస్వరూపము	220
గృహప్రవేశప్రకరణము	221
గృహప్రవేశమాసఫలము	
గృహప్రవేశవారఫలము	222
గృహప్రవేశమునకు వర్జ్యకాలములు	222
గృహప్రవేశనక్షత్రఫలము	223
గృహమునకుద్వారఫలము	224
వసింతరద్వారఫలము	225
రాశిభేదములబహిర్ద్వారఫలం	226
కర్తకుజన్మరాశిలగ్నాదులయందు గృహప్రవేశఫలములు	227
గృహప్రవేశమునకు పాపాష్టమి చంద్రదోషములు	227
గ్రహములదృష్టిఫలము	228
గృహప్రవేశలగ్నమునకు గ్రహస్థితఫలము	229
ప్రవేశనిషేధము	230
వృషభచక్రలక్షణము	230
కలశచక్రలక్షణము	232
సకలదేవతాప్రతిష్ఠాకాలము	230
పశుబంధనకాలము	234
పైతృవిషయములు	235
మాసికాదులకువిశేషకాలము	235
మహాలయఫలము	236
పక్షన్మహాలయకాలము	237
పక్షన్మహాలయయోగ్యతిథి వారనక్షత్రములు	239

విషయములు	పుట
నిత్యశ్రాద్ధపక్షశ్రాద్ధములు జేసివగలిగెడుఫలములు	239
షణ్ణవతిశ్రాద్ధస్వరూపము	240
మన్వాదియుగాదులయందు శ్రాద్ధఫలములు	241
అష్టకశ్రాద్ధతిథినిర్ణయము	242
గయాశ్రాద్ధఫలము	242
నిత్యశ్రాద్ధసాంవత్సరికము	243
ఏకాదశాహవిధి	244
నవశ్రాద్ధసంఖ్యఅస్థిసంచయన కాలములు	245
నవనవిధి	246
తిలోదకవాసోదకములు	247
తిలోదకాదులకు నిషిద్ధకాలం	248
ఏకాదశాహమునకు జ్ఞాత్యాశౌచము	248
సాపిండ్యతైత్రిపక్షికశ్రాద్ధ కాలములు	249
ఊనత్రయకాలములు	250
ఊనత్రయవర్జ్యకాలము	251
సంక్రాంతిపుణ్యకాలములు	251
అఖండతిథినక్షత్రనిర్ణయము	252
అఖండతిథులందువ్రతాదినిర్ణయము	253
అభ్యంగనిషేధకాలము	254
నిషిద్ధదినములయందుఅభ్యంగనితి	255
యుద్ధమునకు తిథివారనక్షత్ర లగ్నములు	255
యమకంటకగుళికార్థప్రహారములు	256

విషయము	పుట	విషయము	పుట
		కృషిబూమిప్రవేశ తిధివార నక్షత్రాదులు	261
అవమాత్రిద్యుస్పృగాదికము	257	బీజఫణిచక్రము	261
పాదచ్ఛాయాగతఘటికా నిర్ణయము	258	చక్రఫలము	262
విష్టిదినములు	258	బీజావాపనమంత్రవిధి	263
భద్రకరణదినములు	259	బీజావాపనతిధివారనక్షత్రము	264
హలచక్రము	260	బీజావాపనలగ్నఫలములు	265

అథ గురు ప్రార్థనమ్

శ్లో॥ జ్ఞానానంద మయందేవం నిర్మలస్ఫటికాకృతిమ్ । ఆధారం సర్వవిద్యానాం హయగ్రీవ ముపాస్మహే॥అఖండమండలాకారం వ్యాప్తంయేనచరాఽచరమ్ తత్పదందర్శితంయేనతస్మైశ్రీగురవేనమః॥గురుర్బ్రహ్మాగురుర్విష్ణుర్గురుర్దేవో మహేశ్వరః । గురుస్సాక్షాత్పరబ్రహ్మ తస్మైశ్రీగురవేనమః॥ఆదిత్యాయచ సోమాయ మంగళాయ బుధాయచ।గురుశుక్రశనిభ్యశ్చరాహవేకేతవేనమః॥

శ్లో॥ చింతావంశ పతుఃపాత వార రాకా సుధాకరం ।
వందేవేంకటనాథాయ శాస్త్రసిద్ధాన్త సద్గురుమ్ ॥

వంశానుక్రమణిక

౧ చల్లా బుచ్చన్నశాస్త్రిగారు ఎత్తి లక్ష్మీదేవమ్మగారు	వీరిపుత్రులు
౨ వేంకటరామశాస్త్రిలవారు పత్నీ రావమ్మగారు	వీరిపుత్రులు
౩ గంగాధరశాస్త్రిలవారు పత్నీ మహాలక్ష్మమ్మగారు	వీరిపుత్రులు
౪ నాగలింగశాస్త్రిలవారు పత్నీ సీతాదేవమ్మగారు	వీరిపుత్రులు

లక్ష్మీనృసింహశాస్త్రి తర్మపత్నీ సుందరలక్ష్మి

వీరి ప్రథమపుత్రుడు

సుబ్రాయశాస్త్రిగారు-శావమ్మగారు

వీరిపుత్రులు

రామలింగశాస్త్రి, మాధవశాస్త్రి, వాసుదేవశాస్త్రి

శ్రీః శ్రీః శ్రీః శ్రీః శ్రీః

గౌరీపంచాంగం కాలం ౧ కి 3ఘ్ ఘడియ చొ॥ ఘంట ౧ .
నిముషములు 30

[పగటిముహూర్తములు]

కాలం	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	ఉద్యో	అమృ	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం
౨	లాభం	విషం	ఉద్యో	అమృ	విషం	జ్వరం	అమృ
3	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం
౪	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహం	ఉద్యో
౫	శుభం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం
౬	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	సుఖం	లాభం
౭	అమృ	అదా	విషం	ధనం	కలహం	ధనం	ధనం
౮	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం

(రాత్రిముహూర్తములు)

కాలం	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	శుభం	రోగం	జ్వరం	లాభం	సుఖం	అమృ	విషం
౨	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
3	జ్వరం	ఉద్యో	కలహ	విషం	కలహ	కలహ	శుభం
౪	రోగం	ధనం	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
౫	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహం
౬	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
౭	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
౮	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

పండితాభిప్రాయములు

అయ్యా !

ఈ గ్రంథమును సాకల్యముగా చిత్తగించి మాకువ్రాసినవారి నామములన్ని ఏలులేకపోయినది గ్రంథము బహూపయోగకరమని వ్రాసిరి.

ఓమ్

పరబ్రహ్మణేనమః

పూర్వకాలామృతమ్

ఇష్టదేవతాప్రార్థన

శ్లో॥ శ్రీమద్వేంకటనాయకం కులగురుం సత్వాసదాభీష్టదం।
జ్యోతిశ్శాస్త్రపయోనిధీ ప్రమథనాత్సారం సముత్కృష్యతమ్।
విద్వద్విశ్వమనోహరం మృదుపదం సంక్షేపతస్సంస్ఫుటం ।
గర్భాధానముఖంపిపాసుసులభం కాలామృతంవచ్మ్యహమ్॥౧

(పదవిభాగము) శ్రీమద్వేంకటనాయకమ్, కులగురుమ్; సత్వా; సదా.అభీష్టదం, జ్యోతిశ్శాస్త్రపయోనిధి ప్రమథనాత్, సారం, సముత్కృష్య, తమ్; విద్వద్విజమనోహరం, మృదుపదం, సంక్షేపతః, సంస్ఫుటం, గర్భాధానముఖమ్.పిపాసుసులభమ్, కాలామృతం, వచ్మి, అహమ్ ॥

టి. కులగురుం-కుల-వంశమునకు,గురుం-గురుపైనట్టిన్ని;అభీష్టదం-కోరిన కోరికల నిచ్చునట్టి, శ్రీమద్వేంకటనాయకమ్ - శ్రీమత్—సంపత్తుగల, వేంకటనాయకమ్-వెంకటేశ్వర్లను, సదా-ఎల్లప్పుడు; సత్వా-నమస్కరించి, జ్యోతిశ్శాస్త్రపయోనిధిప్రమథనాత్, జ్యోతిశ్శాస్త్ర - జ్యోతిశ్శాస్త్రమను పయోనిధీ - పాలసముద్రము యొక్క, ప్రమథనాత్ -తరుచుటవల్ల; తమ్-ఆసారమ్-ముఖ్యాంశమును;సముత్కృష్య—బయలుపరచి; విద్వద్విశ్వమనోహరద, విద్వత్-పండితులయిన, విశ్వ-సమస్త జనులకు, మనోహరం—సుందరమైనట్టిన్ని మృదువదం-సరసవాక్యములుకలిగిన్నట్టిన్ని గర్భాధానముఖం - గర్భాధానము ప్రారంభముగా గలిగినట్టిన్ని, పిపాసుసులభం,; పిపాసు-చెవులచే నాదరముతో వినువారలకు, సులభం - విశదముగా తెలియునట్టి కాలామృతం - కాలామృతమనుగ్రంథమును; సంక్షేపతః - క్లుప్తముగా నుండునట్టుగాను, సంస్ఫుటం-అర్థమందితరాపేక్షలేకుండ తెలియునట్లుగాను, అహం - నేను, వచ్మి — చెప్పుచున్నాను,

అవతరణిక. గ్రంథకర్త తాను చెప్పెడు గ్రంథము నిర్విఘ్నముగా సమాప్తినొందుటకు ఇష్టదేవతాప్రార్థనా పూర్వకముగా గ్రంథవివరమును తెలియజేయుచున్నాడు

తాత్పర్యము ఇష్టదైవంబును; ఇష్టములనిచ్చువాఁడును, సంపదధిష్ఠానదేవత యగు వలవేలుమంగాసమేతుండును పాపనాశకరుండును నగు వేంకటేశ్వరస్వామికి నెల్లప్పుడును వందనంబుచేసి జ్యోతిశాస్త్రమునెడి పాలసముద్రముఁబరిశోధింపుట వలనఁ బుట్టినసారాంశమునుసంగ్రహించివిద్వత్సమూహరమ్యంబగునట్లుమృదువదములుఁ గలదియు, గల్పాతానాదిషోడశకర్మ యోగ్యంబులకు తదివారనక్షత్రాదులందెలియఁజేయునదియును శ్రోత్రముచే పానముచేయఁదలఁచినవారల కతిసులభముగాఁ దెలియునదియును నగు కాలామృతమను గ్రంథమును సూక్ష్మముగా నితరగ్రంథాపేక్షలేనట్లునేఁ దెలియఁజెప్పెదను,

తిథివారాధిపతులు

శ్లో॥ వహ్నిస్రష్టృహిమాద్రిజా గణపతిస్సర్పః కుమారోరవి
గౌరీశో వసుదాగధర్మహరయః కామః కలీందూపితా ॥
ఏతేసర్వదినాధిపాస్స్యు రధతేవారేశ్వరాభాస్కరశ్చం
ద్రోభూమిజఇందుజోగురుభృగూమందోభవేయుః క్రమాత్ ॥౨

(పదవిభాగము) వహ్నిస్రష్టృహిమాద్రిజాః। గణపతిః। సర్పః।కుమారః।రవిః। గౌరీశః। వసునాగధర్మహరయః; కామః। కలేందూ। పితా। ఏతే। సర్వదినాధిపాః । స్యుః। అధతే। వారేశ్వరాః। భాస్కరః। చంద్రః । భూమిజః।ఇందుజః।గురుభృగూమందః । భవేయుః । క్రమాత్ ।

టీ॥ వహ్ని-అగ్నియు, స్రష్టృ-బ్రహ్మయు, హిమాద్రిజా- పార్వతియు, గణపతిః-విఘ్నేశ్వరుఁడును; సర్పః-సర్పరాజైనశేషుఁడును, కుమారః - కుమారస్వామియు, రవిః-సూర్యుఁడును, గౌరీశః-శివుఁడును, వసు-అష్టవసువులును, నాగ-దిగ్గజములును, ధర్మయముఁడును, హరయః-విష్ణువును; కామః—మన్మథుడును;కలి-కలిపురుషుఁడును, ఇందూ-చంద్రుఁడును, పితా - అగ్నిష్వాత్తాది పితృదేవతలును; ఏతే—ఈపదునార్గురును; సర్వదినాధిపాః-పాడ్యమిమొదలగు పదునాలుతిథులకు నధిపతులుగ, స్యుః-ఉండిరి. అధ-పిమప భాస్కరః—సూర్యుఁడును; చంద్రః-చంద్రుఁడును; భూమిజః-అంగారకుండును, ఇందుజః—బుధుఁడును; గురు- బృహస్పతియు భృగూ-శుక్రుఁడును, మందః-శనియు: తే-అప్రసిద్ధులు; క్రమాత్-వరుసగా, వారేశ్వరాః-ఆదివారాది వారములకు; నధిపతులై ; భవేయుః-అగుదురు.

తా॥ పాడ్యమికి అగ్నియును; విదియను బ్రహ్మయును, తదియకు పార్వతియును, చవితికి విఘ్నేశ్వరుండును; పంచమికి ఆదిశేషుండును, షష్ఠికికుమారస్వా

మియు, సప్తమికి సూర్యుఁడును, అష్టమికి శివుఁడును, నవమికిఅష్టవసువులును:దశమికి దిగ్గజమునును, ఏకాదశికి యమునిఁడును, ద్వాదశికి విష్ణువును,త్రయోదశికిమన్మథుఁడును, చతుర్దశికి కలిపురుషుఁడును పూర్ణిమకు చంద్రుఁడును, అమావాస్యకు పితృదేవతలును వీరలీక్రమంబున దినాధిపతులనంబడుదురు. మఱియు వారాదివారమునకు సూర్యుండును: సోమవారమునకుఁ జంద్రుఁడును,కుజవారమునకంగారకుఁడును బుధవారమునకు బుధుడును, గురువారమునకు బృహస్పతియును, శుక్రవారమునకు శుక్రుఁడును, మందవారమునకు శనైశ్చరుండును: వీరలీక్రమమున వారాధిపతులనంబడుదురు.

నక్షత్రాధిపతులు

శ్లో॥ ఋక్షేశాఅథదస్రకాల హుతభుగ్బ్రహ్మేందురుద్రాదితీ
జ్యానాగాఃపితరో భగార్యమరవిత్వష్ట్రాఖుగాఖ్యాఃక్రమాత్ ।
ఇంద్రాగ్నీ అపిమిత్రశక్రదనుజా స్తోయాఖ్యవిశ్వాత్మభూ
శ్రీశాఖ్యావసుతోయపాజచరణాహిర్బుధ్న్యపూషాహ్వయాః॥

(పదవిభాగము) ఋక్షేశాః, అథ, దస్రకాలహుత భుగ్బ్రహ్మేందురుద్రాదితిజ్యానాగాః॥ పితరః ॥ భగార్యమరవిత్వష్ట్రాఖుగాఖ్యాః॥ క్రమాత్॥ ఇంద్రాగ్నీ;అపి మిత్రశక్రదనుజాః । తోయాఖ్యవిశ్వాత్మ భూశ్రీశాఖ్యాః॥ వసుతోయపాజ చరణాహిర్బుధ్న్య పూషాహ్వయాః ॥

టీ॥ అథ.తిథివారముల కధిపతుల చెప్పిన పిదప॥ దస్రకాలహుత భుగ్బ్రహ్మేందురుద్రాదితీజ్యానాగాః॥ దస్ర-అశ్వనీదేవతలు॥ కాల—యముడు,హుతభుక్—అగ్ని, బ్రహ్మ-బ్రహ్మయు॥ ఇందు-చంద్రుఁడు, రుద్ర-శివుడు, అదితి-దేవమాతయు॥ ఇజ్య-బృహస్పతియు, నాగాః-సర్పములు, పితరః- పితృదేవతలు॥ భగ-భగాఖ్యసూర్యుఁడు, అర్యమ-అర్యముడనుసూర్యుడు, రవి - రవియనుసూర్యుడు, త్వష్ట ఇంద్రుడు॥ ఆఖుగః-వాయువు॥ ఇంద్రాగ్నీ-ఇంద్రాగ్నులు, మిత్ర — మిత్రాఖ్యసూర్యుఁడు, శక్ర-దేవేంద్రుఁడు॥ దనుజ-రాక్షసుఁడు, తోయాఖ్య-ఉదకములు॥విశ్వ - విశ్వేదేవతలు॥ ఆత్మభూః-బ్రహ్మ॥ శ్రీశాఖ్యః - విష్ణువు,వసు - అష్టవసువులు॥ తోయప—వరుణుడు॥ అజచరణః అజైకపాత్తును, అహిర్బుధ్న్య - అహిర్బుధ్న్యుఁడనురుద్రుఁడును, పూషాహ్వయాః-పూషుఁడను సూర్యుఁడును॥ ఏతే-వీరలు, క్రమాత్ - వరుసగా॥ ఋక్షేశాః-అశ్విని మొదలుగాఁగల నక్షత్రముల కధిపతులు.

తా॥ అశ్వినికి నశ్వినీదేవతలును, భరణికి యముండును, కృత్తికకగ్నియును రోహిణికి బ్రహ్మయు, మృగశీర్షకుఁ జంద్రుఁడును, ఆర్ద్రకు శివుండును, పునర్వసుకు అదితిదేవియును, పుష్యమికి గురుండును, ఆశ్లేషకు సర్పములును,మఘకుపితృదేవతలును, పుబ్బకు భగుడనెడు సూర్యవిశేషుండును, ఉత్తర కర్యముఁడనెడిసూర్యవిశేషుండును, హస్తకు సూర్యుండును, చిత్త కిందుఁడును, స్వాతికి వాయువును: విశాఖ కింద్రాగ్నులును: అనూరాధకు మీత్రుఁడనెడి సూర్యవిశేషుండు, జ్యేష్టకు దేవేంద్రుండును, మూలకు రాక్షసుఁడును పూర్వాషాఢకు నుదకంబులును, ఉత్తరాషాఢకు విశ్వేదేవతలును, అభిజిత్తునకు బ్రహ్మయు,శ్రవణమునకువిష్ణువునుధనిష్ఠకష్టవసువులును; శతతారకు వరుణుఁడును పూర్వాభాద్ర కజచరణుండును; ఉత్తరాభాద్ర కహిర్బుధ్న్యుండును, రేవతి పూషాఖ్య సూర్యవిశేషుండును, వీరలీక్రిమమున నక్షత్రాధిపతులవంబడుదురు, ఇందుఁజెప్పఁబడినది సూర్యవిశేషులుద్వాదశాదిత్యులలోఁ గొందరని తెలిసికొనవలయును.

నక్షత్రములకు క్షిప్రాదిసంజ్ఞలు

శ్లో॥ క్షిప్రందస్రరవీజ్య మాసురశివజ్యేష్ఠోరగందారుణం।
చిత్రాంత్యేందుభమైత్రభంమృదుభవేద్బాహ్మ్యోత్తరాభంస్థిరమ్
ఉగ్రంకాలమఖాతిపూర్వమనలంత్రాగ్నీతునాధారణం ॥
స్వాత్యాదిత్యహరిత్రయం చరమిదందద్యాత్స్వసంజ్ఞాఫలమ్ ॥౪

[పదవిభాగం] క్షిప్రం, దస్రరవీజ్యం, ఆసురశివజ్యేష్ఠోరగం. దారుణం।చిత్రాంత్యేందుభ, మైత్రభం। మృదు,భవేత్: బాహ్మ్యోత్తరాభం। స్థిరం। ఉగ్రం। కాలమఖాతిపూర్వం। అనలేంత్రాగ్ని। తు।సాధారణం।స్వాత్యాదిత్య హరిత్రయంచరమిదం: దద్యాత్। స్వసంజ్ఞాఫలం.

టీ॥ దస్రరవీజ్యం-దస్ర-అశ్వని: రవి—హస్త;ఇజ్యం-పుష్యమి:యీమూడును క్షిప్రం-క్షిప్రములను పేరుగల [అనగా శీఘ్రముగా కార్యముజేయుననుట ఆసుర - మూల: శివ—అర్ద్ర: జ్యేష్ఠ-జ్యేష్ఠయు: ఉరగం-ఆశ్లేష: యీనాలుగు నక్షత్రములు: దారుణం. దారుణములను పేరుగలవి. (అనఁగాకార్యమునకుమంచిదికాదనుట)చిత్ర-చిత్రయు: అంత్య—రేవతియు: ఇందుభం-మృగశిరయు: మైత్రభం-అనూరాధయు: యీనాలును మృదు-మృదువులను పేరుగలవి [యీనక్షత్రములయందు కార్యము మంచిదనుట] బాహ్మ్యోత్తరాభం: బ్రాహ్మ్య — రోహిణియు: ఉత్తరాభం - ఉత్తర్యోత్తరాషాఢోత్తరా భాద్రలను: యీ నాల్గును: యీ శాస్త్రమందెచ్చట నుత్తరాశబ్దముచే చెప్పబడునో అచ్చటనుత్తరోత్త రాషోడోత్తరాభాద్ర నక్షత్రములని

గ్రహించవలయును; స్థిరం-స్థిరములను పేరుగలవి (అనగా కార్యమాలస్యమగుననుట) కాలమఘాత్రిపూర్వ: కాల — భరణియు మఘ - మఘానక్షత్రము; త్రిపూర్వం - పుబ్బ పూర్వాషాఢ పూర్వాభాద్రలు యీఐదును; ఉగ్రం - ఉగ్రములను పేరుగలవి (అనగా మంచివిగావనుట) అనలేంద్రాగ్నితు; ఆశ్లేష, కృత్తికయు; ఇంద్రాగ్నితు-విశాఖయు యీరెండును; సాధారణం-సాధారణములను పేరుగలవి (అనగా మధ్యమములు] స్వాత్యాదిత్యహరిత్రయం: స్వాతి - స్వాతియు ఆదిత్య - పునర్వసు హరిత్రయం - శ్రవణధనిష్ఠాశతభిషములు ఈఐదును; చరం - చరములను పేరుగలవి: ఏకాని-ఈనక్షత్రములు: స్వసంజ్ఞాఫలం-తమ పేర్లకు తగినఫలములను దద్యాత్ - ఇచ్చును

తా॥ అశ్విని: హస్త: పుష్యమి ఈమూడును క్షిప్రనక్షత్రములు: మూల ఆర్ద్ర: జ్యేష్ఠ: ఆశ్లేషలు ౪ ను దారుణనక్షత్రములు చిత్ర: రేవతి: మృగశిరానూరాతలు ౪ ను మృదునక్షత్రములు రోహిణి: ఉత్తర: ఉత్తరాషాఢ: ఉత్తరాభాద్రలు ౪ ను స్థిరనక్షత్రములు భరణిమఘపుబ్బపూర్వాషాఢపూర్వాభాద్రలు ౫ ను ఉగ్రనక్షత్రములు కృత్తిక: విశాఖ ౨-ను సాధారణ నక్షత్రములు స్వాతి: పునర్వసు: శ్రవణ: ధనిష్ఠ: శతభిక్కు ౫ ను చరనక్షత్రములు ఈపేర్కొనబడిననక్షత్రములుతమ తమసంజ్ఞాఫలముల నిచ్చును అనగా క్షిప్రనక్షత్రములు శీఘ్రఫలమును దారుణనక్షత్రములు భయఫలమును మృదునక్షత్రములుమృదుఫలమును స్థిరనక్షత్రములుస్థిరఫలములనుఉగ్రనక్షత్రములు ఉగ్రఫలములనుసాధారణ నక్షత్రములుసామాన్య ఫలమును చరనక్షత్రములు చంచలఫలములనిచ్చునను.

గ్రహములక్రూరాక్రూరస్త్రీపుంసక సంజ్ఞాజాతినిర్ణయము

శ్లో॥ క్రూరాభానుతమశ్శనిత్వజకుజాశ్శుక్రార్యసౌమ్యేందవ
స్సౌమ్యాస్తే పురుషాకుజార్కగురవో రాహ్వింధుశుక్రాస్త్రియః
తచ్ఛేషాస్తునపుంసకాగురుభృగూవిప్రౌకుజౌక్రౌ నృపౌ
వైశ్యౌచంద్రబుధౌ తదన్యకులజ: మందస్తువర్ణేశ్వరః ॥

(పదవిభాగము) క్రూరా॥ భానుతమశ్శనిత్వజ కుజా॥ శుక్రార్య సౌమ్యేందవ॥ సౌమ్యా॥ తే॥ పురుషా॥ కుజార్కగురవ॥ రాహ్వింధుశుక్రా॥ స్త్రియ॥ తచ్ఛేషా॥ తు॥ నపుంసకా॥ గురుభృగూ॥ విప్రౌ॥ కుజౌక్రౌ॥ నృపౌ॥ వైశ్యౌ॥ చంద్రబుధౌ॥ తదన్యకులజ॥ మంద॥ తు॥ వర్ణేశ్వర॥

టి॥ భానుతమశ్శనిత్వజకుజా॥ కుజా॥ భాను-సూర్యుడుతమ॥-రాహువుశని-శనియు॥ ధ్వజ-కేతువు కుజా॥-అంగారకుడు । ఈయయిదుగ్రహములు । క్రూరా॥ -

పాపులు।శుక్రార్కసౌమ్యేందవః।శుక్ర-శుక్రుడు।అర్క-బృహస్పతి। సౌమ్య- బుధుడు ఇందవః-చంద్రుఁడు। యీనాల్గుగ్రహములు।సౌమ్యాః—శుభగ్రహములు।(ఇచ్చటనొక్కవిశేషముకలదు బుధుడు పాపగ్రహముతో చేరిన పాపుడగును। చంద్రుడు క్షీణచంద్రుడయినచో పాపుడు పూర్ణచంద్రుడయిన శుభుడు యింతకుజాలకోథినియందు వచనములు కలదు. శ్లో॥ బుధః। పాపయుతః పాపః క్షీణ చంద్రస్తథైవచ।అవి)కుజార్కగురవః । కుజ—అంగారకుడు।అర్క-సూర్యుడు;,గురవః బృహస్పతిపురుషాః — పురుషగ్రహములు। రాహ్వింధుశుక్రాః-రాహు-రాహువు। ఇందు-చంద్రుడు।శుక్రాః శుక్రుడు। స్త్రియః—స్త్రీగ్రహములు। గురుభృగూ। గురు - బృహస్పతియు । భృగూ శుక్రుఁడును। విప్రాః-బ్రాహ్మణగ్రహములు। కుజార్కౌ । కుజ-అంగారకుఁడు । అర్కౌ—సూర్యుఁడు। నృపౌ-క్షత్రియులు। చంద్రబుధౌ। చంద్రః-చంద్రుడు।బుధౌ - బుధుఁడు। వైశ్యౌ-కోమటిగ్రహములు। మందస్తు-శనైశ్చరః।తదన్యకులజః-తత్-అబ్రాహ్మణక్షత్రియ వైశ్యకులముకంటె। అన్య-యితరమైన। కులజః-కులమందు పుట్టినవాడు। వర్ణేశ్వరః-శూద్రవర్ణమున కధిపతియును। (అనగా శూద్రుఁడనుట)శూద్రకులమందు పుట్టినవానికి శూద్రవర్ణేశ్వరత్వముకలుగును గాని యితర వర్ణములకు కలుగవేరదు.

అవ. నవగ్రహములను శుభాశుభసంజ్ఞలకు పురుషస్త్రీనపుంసక సంజ్ఞలను బ్రాహ్మణాదజాతి నిర్ణయమునుం దెలియఁజేయుచున్నాఁడు.

తా॥ సూర్యుఁడు: కుజుఁడు శని, రాహువు, కేతువు యీ ౬ను పాపగ్రహములు, చంద్రుఁడు: బుధుఁడు, బృహస్పతి,శుక్రుఁడు యీ ౪ను,శుభగ్రహములు వీరిలో బుధుఁడుపాపగ్రహముతోఁ గూడినట్లయితే పాపయనిన్నీ,చంద్రుఁడు క్షీణదశయందు పాపియనిన్నీ, పూర్ణదశయందు శుభకరుఁడనిన్నీ, తా॥ సూర్యుఁడు, అంగారకుఁడు: బృహస్పతి యీ ౩ను: పురుషగ్రహములు: చంద్రుఁడు: శుక్రుఁడు రాహువు యీ ౩ ను: స్త్రీగ్రహములు, బుధుఁడు: శని: కేతువు యీ ౩ను: నపుంసక గ్రహములు, బృహస్పతి: శుక్రుడు యీ ౨ను బ్రాహ్మణగ్రహములుసూర్యుఁడు: అంగారకుఁడు యీ ౨ ను క్షత్రియ గ్రహములు. చంద్రుఁడు: బుధుఁడుయీ ౨ను వైశ్యగ్రహములు, శనైశ్చరుఁడుశూద్రవర్ణాధిపతియీక్రమమునగ్రహముల వర్ణనిర్ణయములు తెలియఁదగినవనిలా ॥

చంద్రునకు పూర్ణత్వ క్షీణత్వములు

శ్లో॥ అష్టమ్యోరుభయోశ్చ మధ్యమగతశుక్లాన్యయోర్వ్యత్యయే
పూర్ణః క్షీణఇతిక్రమాచ్ఛశధరః పూర్ణశ్శుభేమంగళే ।
కృష్ణాదాదినపంచకం శుభకరం తన్మధ్యమం ॥
తస్యాంత్యం త్వథమాభిధం శశివశాచ్ఛుక్లేతు తద్వ్యత్యయమ్

[పదవిభాగము] అష్టమ్యోః; ఉభయోః। చ । మధ్యమగతః, శుక్లాష్టమ్యోః । వ్యత్యయే। పూర్ణః। క్షీణః। ఇతి। క్రమాత్ । శశధరః । పూర్ణః-శుభః మంగళే । కృష్ణాదౌ। దినపంచకం। శుభకరం। తన్మధ్యమం। మధ్యమం। తస్య। అంత్యం।తు। అతమాతిదం శశవశాత్ । శుక్లే। తు తద్వ్యత్యయం॥

టీ॥ ఉభయోః-రెండయిన- అష్టమ్యోః - శుక్లకృష్ణాష్టములకు మధ్యగతః - మధ్యమందున్న, శశధరః । చంద్రుఁడు, పూర్ణః-పూర్ణచంద్రుఁడు, శుక్లాష్టమ్యోః - శుక్లకృష్ణపక్షములకు; వ్యత్యయే-విపరీతముగాకలుగగా [అనగా కృష్ణశుక్లపక్షముల యొక్క అష్టములనుట] ఉభయోః-కృష్ణశుక్లపక్షాష్టములయొక్క మధ్యగతః - మధ్యకాలమందుండు చంద్రుడు. క్షీణః-క్షీణచంద్రుడు; క్రమాత్ - క్రమముగా పూర్ణః; పూర్ణచంద్రుఁడు - మంగళే - శుభకర్మయందు, శుభః — మంచివాడు; కృష్ణాదౌ - కృష్ణపక్షముయొక్క మొదటిభాగమందు; దినపంచకం అయిదుదినములు శుభకరం - శుభమునిచ్చునవి; తన్మధ్యమం, తత్-ఆకృష్ణపక్షముయొక్క।మధ్యమం మధ్యమందు నైదుదినములు; మధ్యమం-సాధారణము; తస్య - ఆకృష్ణపక్షముయొక్క, అంత్యం-చివరపంచకము; అతమాతిదం -తక్కువతనుపేరుగలది।శశవశాత్ చంద్రునిపూర్ణత్వ మధ్యత్వ; క్షీణత్వయోగమువల్ల; శుక్లేతు - శుక్లపక్షమందైనచో తద్వ్యత్యయం - తత్ - ఆకృష్ణపక్షమునకు వ్యత్యయం; తల్లక్రిందును.

తా॥ చంద్రుడు శుక్లాష్టమి మొదలు కృష్ణాష్టమి వరకు పూర్ణుడు కృష్ణాష్టమి మొదలు శుక్లాష్టమి వరకు క్షీణుఁడు; క్షీణుఁడ శుభముచేయును పూర్ణుఁడు శుభము కలుగజేయును యిది సామాన్యము, విశేషమనగా కృష్ణపక్షాది యందైదుదినములు మిక్కిలి పూర్ణుఁడగుటచే నతిశుభుఁడు పూర్ణఫలమునిచ్చును షష్ఠీమొదలుదశమి పర్యంతము మిక్కిలి పూర్ణుఁడుకాకుండుటచే మధ్యముతై మధ్యఫలమునిచ్చును;ఏకాదశిమొదలు అమావాస్య పర్యంతము మిక్కిలి క్షీణుఁడై క్షీణఫలమునే యిచ్చును- శుక్లపక్షమందు దీని విపర్యయమనఁగా ఆదిపంచకము క్షీణము;మధ్యపంచకము;మధ్యమము; అంత్యపంచకము పూర్ణమని తెలియదగినది.

రజస్వలకు శుభాశుభనక్షత్రాదివిషయములు

శ్లో॥ కన్యాయాః ప్రథమార్తవేశుభకరాణ్యాద్యంతలోమూత్తరా
భ్రాహ్మ్యేందుదినేశ పంచకహరిత్రీణ్యేవనాన్యానితు ।
వారాశ్చేందుజజీవశుక్ర శశినాం తేషాంచవర్గాస్శుభాః
కేంద్రోపాంత్యత్రికోణ సహితాశ్చాన్యేరిలాభత్రిగాః ॥ 2

[పదవిభాగము] కన్యాయాః। ప్రథమార్తవే। శుభకరాణి।ఆద్యంతమూలోత్తరాః । భ్రాహ్మ్యేందుదినేశ పంచకహరిత్రీణి। ఏవ । న అన్యాని । తు వారాః।చ,

ఇందుజజీవశుక్రశశినాం. తేషాం, చ, వర్గాః శుభాః—కేంద్రోపాంత్య ధనత్రికోణ సహితాః చ, అన్యే, అరిలాభత్రిగాః ॥

టీ॥ అద్యంతమూలోత్తరాః అధి-అశ్వనియు, అంత్య-రేవతియు: మూల - మూలయు, ఉత్తరాః - ఉత్తరోత్తరాషాఢోత్తరాభాద్రలు: బ్రాహ్మేజ్యేందుదినేశ పంచకహరితీర్ణి: బ్రాహ్మి-రోహిణి, ఇజ్య-పుష్యమియు, ఇందు - మృగశిరయు: దినేశపంచకం - హస్తచిత్తస్వాతీవిశాఖానూరాధనక్షత్రములును;హరితీర్ణి-శ్రవణ ధనిష్ఠాః శతభిషములు: యీపదునేడు నక్షత్రములే: కన్యాయాః, కన్యకయొక్క ప్రథమార్తవే-మొదటిరజస్వలయందు, శుభకరాణి-శుభమునిచ్చునని. అన్యానితు - మిగిలిన పదినక్షత్రములున-శుభకరములుకావు. ఇందుజజీవశుక్రశశినాం, ఇందుజ. బుధవారము, జీవ-బృహస్పతివారము. శుక్ర - శుక్రవారము: శశినాం: సోమవారము: వారాశ్చ-యీనాలుగువారములును: శుభకరాః - మంచివి: తేషారి - ఆబుధ గురుశుక్రచంద్రులయొక్క: వర్గాశ్చ-నవవర్గములును, శుభాః— మంచివి, శుభాః - శుభగ్రహములు, కేంద్రోపాంత్యధనత్రికోణసహితాః: కేంద్ర- లగ్నచతుర్థసప్తమ దశమములును: ఉపాంత్య-పదనొకండవస్థానమును, ధనం - రెండవయిల్లునుత్రికోణ-పంచమనవమములును. సహితాః-శుభగ్రహములతో కూడినపై, శుభకరాః - మంచినిచేయును, (అనగాను కస్థానముల యందుండిమంచినిచేయుననుట) అన్యే - పాపగ్రహములు, అరిలాభత్రిగాః, అరి-ఆరవయింట: లాభ పదునొకండవయింట త్రి-మూడవయింట, గాః-వున్నవారై: శుభకరాః-మంచినిచేయును.

తా॥ అశ్వి: రోహిణి: మృగశిర, పుష్యమి, ఉత్తర, హస్త: చిత్త,స్వాతి, విశాఖ: అనూరాధ, మూల,ఉత్తరాషాఢ, శ్రవణము: ధనిష్ఠ, శతభిషక్, ఉత్తరాభాద్ర; రేవతి: ఈ ౧౩ నక్షత్రములయందు సమర్పాదిన శుభకరమనియు: భరణి: కృత్తిక: ఆర్ద్ర: పునర్వసు, ఆశ్లేష, మఘ: పుబ్బ: జ్యేష్ఠ: పూర్వాషాఢ: పూర్వాభాద్ర ఈ ౧౦ నక్షత్రములయందును సమర్పాదిన మంచిదికాదనియు సోమ, బుధ గురు శుక్రవారములయందు సమర్పాదిన శుభకరమనియు వీని లగ్నములగువృషభ మిధున కర్కాటక కన్య తుల ధనుః మీనలగ్నములను చంద్రహోరయు నీలగ్నముల ద్రేక్కాణములును నవాంశద్వాదశాంశత్రింశాంశలునుశుభకరములయినవని తాత్పర్యము. ఒకలగ్నమునకు హోరలురెండుఅందుప్రథమాదిబేసిలగ్నములయందు మొదటిభాగము సూర్యహోర రెండవభాగము చంద్రహోర వృషభాది సమలగ్నములయందు ప్రథమభాగము చంద్రహోర రెండవభాగము సూర్యహోరద్రేక్కాణమనగా లగ్నతృతీయభాగమనియు తాత్పర్యము మరియు శుభగ్రహములు రజస్వలయైన లగ్నమందును లగ్నమునకు రెండు నాలుగు ఐదు యేడు తొమ్మిది పదిపదనొకండు యీయింట్లలో నుండెనేని శుభకరములనియును పాపగ్రహములు ౩-౬-౧౧ ఈస్థానములయందుండిన శుభము నిచ్చుననియు తాతకిర్యము.

రజస్వలకు ఉగ్రనక్షత్రములు

శ్లో॥ దుఃఖస్యాత్పితృరౌద్రయోరదితిభేనాబంధకీశక్రభే ।
ప్యఽగ్నౌ నిస్వతరార్కభౌ మదినకృద్వారేషు రోగార్తికృత్
వైధవ్యాసుతనిర్ధనాశుభఫలం యామ్యత్రిపూర్వోరగే
ష్వేకద్విత్రిచతుష్పదాని యువతేరద్యుః క్రిమాదార్తవే॥౮॥

(పదవిభాగము) దుఃఖీ స్యాత్ । పితృరౌద్రయోః। అదితిభే। సా। బంధకీ।శక్రభే। అపి । అగ్నౌ। నిస్వతరా, అర్కభౌమదినకృద్వారేషు । రోగార్తికృత్, వైధవ్యాసుతనిర్ధనాశుభఫలం। యామ్యత్రిపూర్వోరగేషు । ఏకద్విత్రిచతుఃపదాని।యువతేః। దద్యుః। క్రిమాత్। ఆర్తవే ॥

టీ॥ పితృరౌద్రయోః— మఘార్ద్రలయందు,యేకన్యకప్రథమరజస్వలయగునో సా-ఆకన్యక, దుఃఖీ-దుఃఖముగలది, స్యాత్-అగును, శక్రభే-పునర్వసు నక్షత్రమందయినచో, బంధకీ-రంకులాడియగును, శక్రభేపి—జ్యేష్ఠయందును, అగ్నౌ-కృత్తికయందును రజస్వలయినచో, నిస్వతరా-మిక్కిలి దరిద్రురాలగును, అర్కభౌమదినకృద్వారేషు-శని, అంగారక, రవి వారములయందయినచో, రోగార్తికృత్ - రోగబీడకలుగును. యామ్యత్రిపూర్వోరగేషు, భరణీ, పూర్వఫల్గునీ, పూర్వాషాఢా, పూర్వాభాద్ర, ఆశ్లేషనక్షత్రముల యందయినచో, ఏకద్విచతుః పదాని - ఒకటి రెండు మూడు నాల్గుపాదములయందు, యువతేః-స్త్రీకి; క్రిమాత్ — వరుసగా, వైధవ్యాసుతనిర్ధనాశుభఫలం-ప్రథమపాదము వైధవ్యము। ద్వితీయపాదము పుత్రులు లేకుండుటను, తృతీయపాదము దరిద్రత్వమును, చతుర్థపాదము అశుభఫలం-పాపఫలమును: దద్యుః-ఇచ్చుచున్నవి.

తా॥ మఘః ఆర్ద్రః ఈ ౩ నక్షత్రములయందు ప్రథమరజస్వలయైన వనిత దుఃఖియగును- పునర్వసునందు వ్యభిచారిణియగును, జ్యేష్ఠః కృత్తిక, ఈ ౩ నక్షత్రములయందు మిక్కిలి దరిద్రురాలగును. భరణీ పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, ఆశ్లేష ఈనక్షత్రములయందు మొదటిపాదములందు విధవయగునురెండవ పాదములయందు గొడ్రాలగును. మూడవపాదములయందుదరిద్రురాలగును. నాల్గవ పాదములయందు నశుభఫలములపొందును. మఱియు నాదిత్యమంగళ శనివారముల యందు రజస్వలయిన రోగములచే పీడింపబడునవి తాత్పర్యము.

రజోదుష్టకాలము

శ్లో॥ సంధ్యోపప్లవపర్వపాత పరిఘారిక్తాష్టమీద్వాదశీ ।
షష్ఠీవిష్టివిషావసూదినివసా దుష్టర్క సంస్థారవిః।

రంధ్రేందుర్నిధనోడు భర్తురశుభా యోగా నిశా వైధృతిః ।
పాపాక్రాంతభమస్తపాపవసతిః కన్యార్తవేదోషకృత్॥ ౯

(పదవిభాగము) సంధ్యోపప్లవపర్వపాతపరిఘః. రిక్తాష్టమీద్వాదశీ షష్ఠివిష్టివిషా పమాదిదివసాః। దుష్టర్షసంస్థః। రవిః। రంధ్రేందుః। నిధనోడు। భర్తుః। అశుభాః।యో గాః। నిశా। వైధృతిః । పాపాక్రాంతభం। అస్తపాపవసతిః । కన్యార్తవేదోషకృత్॥

టీ॥ సంధ్యోపప్లవపర్వపాతపరిఘాః । సంధ్యా - సూర్యోదయాస్తమయకాల ములయందు కలుగు సంధికాలమును; ఉపప్లవ—అపత్కాలము;లేక గ్రహణకాలము పర్వ-అమావాస్యా పూర్ణిమా కృష్ణాష్టమి కృష్ణచతుర్దశీ సంక్రాంతులును పాత - వ్యతీపాతమహాపాతలును; పరిఘాః - పరిఘనామయోగమున్నూ రిక్తాష్టమీద్వాదశీ షష్ఠివిష్టివిషాపమాదిదివసాః, రిక్తా— చతుర్థినవమీ చతుర్దసులున్నూ; అష్టమీ-అష్ట మియు; ద్వాదశీ-ద్వాదశియు, షష్ఠి-షష్ఠియు, రెండుపక్షములయందు నుండునవి, విష్టి-భద్రికరణము: విష-వర్జఘడియలు:అవమః-దినత్రియము: ఆది-త్రిద్యుస్స్పృత్ మొదలయినవిన్ని: శ్లో॥ దినత్రియంస్పృశత్యేకో వారస్యాదవమంహితత్। త్రివార స్పృక్తిధిర్యత్రి త్రిద్యుస్స్పృగితివిందితః॥ఒకవారము మూడుదినములనంటినచోనవ మయని పేరుగలుగును. ఒక తిధిమూడువారముల నంటిని త్రిద్యుస్పృగని పేరుగలు గును; దుష్టర్షసంస్థః-దుష్టనక్షత్రమందుండు దుష్టనక్షత్రమనగా యిదివరలో చెప్ప బడిన కృత్తికాదినక్షత్రములు; రవిః-సూర్యుడు, భర్తుః-పెనిమిటికి; రంధ్రేందుః - అష్టమి చంద్రుడును: నిధనోడు — నైధనతారయు; అశుభాః - అయోగ్యములయిన: యోగాః-యోగములున్నూ, [అనగా వజ్రవిష్టంభగండవ్యాఘాత శూలాతిగండము మొదలయినవ] నిశా-రాత్రిః; వైధృతి-వైధృతియు: పాపాక్రాంతభం — పాపగ్ర హములో గూడిన నక్షత్రమును, తేకతారియయినను, అస్తపాపవసతిః - రజోలగ్న ముకంటె నేడవయింట పాపగ్రహముండుటయు: కన్యార్తవే-కన్యకయొక్క ప్రథ మరజస్సులయందు, దోషకృత్ - దోషముచేయునది.

తా॥ సూర్యోదయ సూర్యాస్తమయ కాలములు; గ్రహణకాలము. అమావా స్య, పున్నమి కృష్ణాష్టమి, కృష్ణచతుర్దశి; మేషాది సంక్రమణములు; వ్యతీపాతనా మయోగము, మహాపాతలనగా వ్యప్రపైప్రిలు, పరిఘనామయోగము; చవితి; షష్ఠి; అష్టమి; నవమి. ద్వాదశి, చతుర్దశి; భద్రకరణము, త్యాజ్యఘడియలు;అవమయనగా మూడుతిధులు గలసిన వాతమును, త్రిద్యుస్స్పృగనగా మూడువారములతో గూడిన తిధియు, క్రిందచెప్పబడిన కృత్తికాది దుష్టనక్షత్రములయందు; సూర్యుడుండగాను; పెనిమిటి రాశికి నెనిమిదవయింట చంద్రుడుండగాను నైధనతా యనగా జన్మనక్ష

త్రమునకు నేడవనక్షత్రమును వజ్రము, విష్కంభము,గండము,వ్యాఘాతము:శూలము: అతిగండము: యీమొదలయిన యశుభయోగములును: రాత్రి, పైధృతినామ యోగమును: పాపగ్రహములగు సూర్యాంగారక శనిరాహుకేతువులచే నాక్రమింపబడిన నక్షత్రములును: రజస్వలయయిన లగ్నముకు నేడవలగ్నమందు సూర్యాద్యి పాపగ్రహములుండగా నీచెప్పబడిన కాలములు ప్రథమరజస్వలకుదోషమునుచేయునవియనుట

వస్త్రాది నిర్ణయము

శ్లో॥ సప్తైకాష్టచతుష్షడక్షీణవదిక్పుత్రాదిసంఖ్యాః క్రమా।
ద్రామాద్యబ్ధికరాబ్ధిరామ శశభృచ్చంద్రారజోబిందవః ।
జీర్ణంశ్యామలరక్త శుభ్రమలినం కాషాయచిత్రంచత ।
ద్వస్త్రంధాతుమయంచపృచ్ఛకవశాత్ప్రాచ్యాది కాష్ఠాఫలమ్

(పదవిభాగము) సప్త। ఏక। అష్ట: చతుఃషడక్షీణవదిక్పుత్రాదిసంఖ్యాః, క్రమాత్। రామాద్ర్యబ్ధికరాబ్ధి రామశశభృచ్చంద్రాః । రజోబిందవః।జీర్ణం । శ్యామలరక్త శుభ్రమలినం: కాషాయచిత్రం। చ: తద్వస్త్రం । ధాతుమయం। చ । పృచకవశాత్। ప్రాచ్యాదికాష్ఠాఫలమ్ ॥

టీ॥ పృచ్ఛకవశాత్-ప్రశ్నడుగవావినిబట్టి, ప్రాచ్యాదికాష్ఠాఫలం - తూర్పు దిక్కు-మొదలు క్రమముగా ఫలములను, వదేత్—చెప్పవలయును.క్రమాత్-క్రమముగా: సప్తైకాష్టచతుష్షడక్షీణవదిక్పుత్రాదింఖ్యాః సప్త—ఏడు: ఏక — ఒకటి, అష్ట — ఎనిమిది, చతుః—నాలుగు. షట్-ఆరు, అక్షీ-రెండు, నవ - తొమ్మిది: దిక్ - పదిపుత్రాదిసంఖ్యాః-పుత్రులుమొదలగు సంఖ్యలను చెప్పవలయును- రామాద్ర్యబ్ధికరాబ్ధిరామశశభృచ్చంద్రః, రామ—మూడు: అద్రి-యేడు: అబ్ధినాలుగు, కర - రెండు, అబ్ధి-నాలుగు, రామా - మూడు: శశభృత్ - ఒకటి, చంద్రః - ఒకటి: రజోబిందవః-శోణితబిందువుల చెప్పవలయును. తద్వస్త్రం-తత్-అస్త్రీయొక్క: వస్త్రంబట్ట: జీర్ణం-చిరిగినది- శ్యామలరక్త శుభ్రమలినం - శ్యామల - శ్యామలరంగుకలది రక్త- మెర్రనిది, శుభ్ర-తెల్లనిది, మలినం - వల్లనిది, కాషాయచిత్రం - కాషాయ-కాషాయవర్ణముగలది. చిత్రం-చిత్రవర్ణముగలది: ధాతుమయం-ధాతువికారమయినది అని చెప్పవలయును.

తా॥ అడుగవచ్చినవాడు జోస్యుడైన తనకు తూర్పుననుండి యడిగిన నేడు గురుపుత్రులనియు: మూడు రజోబిందువులనియు జీర్ణవస్త్రమనియును జెప్పవల

వలయును. ఆగ్నేయదిక్కునుండి యడిగిన నొక్కపుత్రిదనియు నేడు బిందువులనియు నీలవస్త్రమనియుఁ దక్షిణమునుండియడిగిననెనమండ్రిగురుకొడుకులనియు నాల్గుబిందువులనియు. ఎఱ్ఱనివలువయనియు, నిర్ఋతిదిక్కునుండినచో నిలుగురు కొమరులు; రెండుబిందువులు తెల్లబట్టయనియు, పశ్చిమదిశనుండినచో నాల్గురుకొమరులనియు, ౪ బిందువులనియు; మురికివలువయనియు; వాయవ్యదిశనుండినచో ౨ కొమరులనియు; ౩ బిందువులయు, చెంగావి చీరెయనియు; కుబేరదిశనుండినచో ౯ కొమరులు; ౧ బిందువు; నానారంగులుగల వస్త్రమనియు, ఈశాన్యదిశనుండినచో ౧౦ కొమరులనియు; ౧ బిందువనియు; గైరికాదిధాతురంగుగలవలువయుననిక్రమముగా తూర్పుమొదలుకుని చెప్పవలయును.

బిందుఫలనిర్ణయము

శ్లో॥ శ్యామంమృత్యుకరంబృథం శుభకరంచిత్రంచదారిద్ర్యకృ ।
రక్తంవ్యాధికరంసితంసుతకరం వస్త్రంరజోదూషితమ్।
స్త్రీణాంబిందుసమత్వమామయకరం కన్యాప్రదంచార్తవే ।
బిందూనాంవిషమత్వమేవ సుతకృద్భాగ్యప్రదంసర్వదా॥౧౧

(పదవిభాగము) శ్యామం। మృత్యుకరం। దృఢం। శుభకరం। చిత్రం। చ। దారిద్రకృత్। రక్తం। వ్యాధికరం। సితం। సుతకరం। వస్త్రం। రజోదూషితం । స్త్రీణాం। బిందుసమత్వం, అమయకరం। కన్యాప్రదం। చ। ఆర్తవే । బిందూనాం।విషమత్వం ఏవ। సుతకృత్। భాగ్యప్రదం। సర్వదా ॥

టి॥ స్త్రీణాం—స్త్రీలకు; రజోదూషితం - ముట్టుచే దూషింపబడు; వస్త్రం - వలువ; శ్యామం-నల్లనిదైనచో; మృత్యుకరం - మరణముచేయును. దృఢం-చిరగకున్నచో; శుభకరం - మంచినిచేయును. చిత్రం. నానారంగులు గలిగినచో। దారిద్ర్యకృత్—దరిద్రముకలుగును; రక్తం—ఎఱ్ఱనిదైనచో; వ్యాధికరం-రోగముకలుగచేయును. సితం - తెల్లనిదైనచో సుతకరం - కొమరుల గలుగజేయును. ఆర్తవే - ముట్టుగుకాలమందు బిందుసమత్వం - సమసంఖ్యగల బిందువులుకలిగినచో,అమయకరం - రోగముఁగలుఁగజేయును; కన్యాప్రదం -ఆడపిల్లలఁగగజేయును. బిందూనాం-బిందువులయొక్క విషమత్వం - బేసిసంఖ్యగలుఁగుట సుతకృత్ - కొమరులఁగలుఁగజేయును సర్వదా-కాలమంతయు భాగ్యప్రదం- భాగ్యము కలుగజేయును.

తా॥ నల్లచీరకట్టుకొని బయటనున్న మరణముచేయును. గట్టిచీరకట్టుకొని వెలుపలనున్న శుభముచేయును పెక్కురంగులుగలవస్త్రముకట్టుకొని వాకిటనున్న దరిద్రాలగును ఎర్రచీరకట్టి ముట్టయిన రోగముకలుగును తెల్లచీరయయిన కొమరులు కలుగును. ౨-౪ ఈరీతున సమబిందువులయినచో రోగము స్త్రీసంతతి

కలుగును। ౩-౫ యిట్లుచేసి బిందువులయినచో పురుషసంతానమునెల్లప్పుడు నయిద వతనముకలుగును-యీఫలములన్నియు ప్రథమసమ్మతిచెప్పబడినవి.

గర్భాధానము

శ్లో॥ గర్భాధానమరిష్టమష్టమవిధౌ పాపగ్రహాక్రాంతభే।
దస్రాహిద్వయకాలమూలనిధనజ్యేష్ఠాంత్యజన్మోడుషు ।
షష్ఠీవిష్టివిషావమాసు పరిఘాద్యర్ధేదివా నైఋతౌ ।
సంధ్యాపర్వచతుర్దశీ వ్రతపితృప్రేతేషు పాతేభవేత్ ౧౨॥

(పదవిభాగము) గర్భాధానం అరిష్టం । అష్టమవిధౌ పాపగ్రహాక్రాంతభే దస్రాహిద్వయకాలమూలనిధనజ్యేష్ఠాంత్యజన్మోడుషు। షష్ఠీవిష్టివిషావమాసుపరిఘాద్యర్ధే। దివా। నైఋతౌ। సంధ్యాపర్వచతుర్దశీ వ్రతపితృప్రేతేషు । పాతే । భవేత్॥

టీ॥ అష్టమవిధౌ-దంపతులకష్టమ చంద్రుని యందును పాపగ్రహాక్రాంతభే పాపగ్రహముతోగూడిన నక్షత్రమందును, దస్రాహిద్వయకాలమూల నిధనజ్యేష్ఠాంత్యజన్మోడుషు: దస్ర-అశ్వనియందు: అహిద్వయ—ఆశ్లేషమఘలయందు కాల - భరణియందు, మూల— మూలయందు,నిధన-దంపతులకు: నైధనతారయందుజ్యేష్ఠా-జ్యేష్ఠానక్షత్రమందు: అంత్య-రేవతినక్షత్రమందు, జన్మోడుషు-దంపతులకుజన్మనక్షత్రములయందు యీలొప్పినక్షత్రములయందు. షష్ఠీవిష్టివిషావమాసు,షష్ఠీ,రెండు పక్షములలోని షష్ఠీయందు: విష్టి - భద్రావకరణమందు. విషా—వర్జ్యఘడియలయందు అవమాసు-దినత్రయమందు. పరిఘాద్యర్ధే- పరిఘనామయోగయొక్క పూర్వార్ధ మందు: దివా- పగటియందు: నైఋతౌ - నైఋతినామయోగమందు, సంధ్యాపర్వ చతుర్దశీ వ్రతపితృప్రేతేషు-సంధ్యా- రెండుసంధ్యాకాలములయందు. పర్వ — పంచ పర్వలయందు: చతుర్దశీ - శుక్ల చతుర్దశీయందు [కృష్ణచతుర్దశి పంచపర్వలయం దంతర్భావము జెందితనుట]వ్రతే-వ్రతదినమందు:పితృప్రేతేషు-తల్లిదండ్రుల శ్రాద్ధములయందు, పాతే—వ్యతీపాతమహాపాతలయందు గర్భాధానం - గర్భాధానము స్యాద్యది-అయినట్లులయిన అరిష్టం అశుభము భవేత్-అగును.

తా॥ భార్యభర్తలరాశి లెనిమిదవదయింట చంద్రుడుండగాను ముందుచెప్ప బడిన సూర్యాదిపాపగ్రహముల గూడిన నక్షత్రములయందు అశ్వని భరణి ఆశ్లేష మఘ జ్యేష్ఠ మూల రేవతి ఈనక్షత్రములయందు దంపతులయొక్క జన్మనక్ష త్రమందు రెండుపక్షములయందుండు షష్ఠులయందు పరిఘనామయోగముయొక్క పూర్వభాగమందు పగటియందు నైఋతినామయోగమునందు సూర్యోదయాస్తమయ కాలములయందు, పంచపర్వలనగా, కృష్ణాష్టమి,కృష్ణచతుర్దశి, పూర్ణిమ, అమావా

స్య, సంక్రాంతులయందును, శుక్లచతుర్దశియందును, ఏకాదశిమొదలుగాగల ప్రతి దినములయందు శ్రాద్ధదినములయందును వ్యతీపాతమహాపాతయందును ఈరోజుల యందు గర్భాధానము కూడదనుట

ఋతుకాల నిర్ణయము

శ్లో॥ స్త్రీణాం రజదర్శనాది దినతస్స్యాత్షోడశర్తుషపాః ।
పుత్రార్థీ వరయేత్సమాసు సుముఖీం తాస్వేవ శుద్ధాం కృశాం ।
పుంలగ్నే పురుషై రవేక్షితయుతే పుంవర్గ సంస్థైర్గ్రహై
ర్జీవే లగ్నసుతాంకగే యదిసుతస్తద్వ్యత్యయే పుత్రికా ॥ ౧౩

[పదవిభాగము] స్త్రీణాం, ఆర్తవదర్శనాదిదినతః స్యాత్, షోడశ; ఋతుషపాః। పుత్రార్థి। వరయేత్। సమాసు। సుముఖీం। తాసు ఏవ। శుద్ధాం। కృశాం। పుంలగ్నే। పురుషైః అవేక్షితయుతే: పుంవర్గసంస్థైః। గ్రహైః। జీవే। లగ్నసుతాంకగే యది। సుతః తద్వ్యత్యయే। పుత్రికా ॥

టీ॥ స్త్రీణాం - స్త్రీలకు, ఆర్తవదర్శనాదిదినతః - ప్రథమ రజస్వలయిన మొదటిదినముమొదలు షోడశ-పదునారుదినములు: ఋతుషపాః — ఋతురాత్రులు స్యాత్-అగును, పుత్రార్థి - పుత్రసంతానము కోరువాడు, తాస్వేవ - ఆపదునారుతా త్రులయందే: సమాసు-సమరాత్రులయందు, సుముఖీం — అనూకూలవంతురాలైన శుద్ధాం — పరిశుద్ధురాలైనట్టి: [అనగా స్నానముచేసినదనుట] కృశాం - రజస్వలా నియమములచేత జక్కినటువంటిన్ని భార్యను: వరయేత్ -పొందవలయును-ఇచ్చట నొక విశేషముగలదు పదునారుదినములలో మొదటినాల్గుదినములునిందితములుగనుక వానిని వదలి మిగతదినములలో సంగమము జేయవలయును, ఇందుకువచనముల్లో॥ ఋతుస్స్వాభావికా స్త్రీణాం రాత్రయష్షోడశస్మృతాః, చతుర్భిస్త్వితరైస్సార్ధమ హోభిస్సర్వసమ్మతైః । తాసామాద్యాశ్చతస్రస్తు నిందా ఏకాదశీచయా। త్రయోదశీ చశేషాస్తుప్రశస్తాదశరాత్రయ ఇతి॥ స్త్రీలకు స్వభావముగా పదునారురాత్రులు ఋతుకాలము ఆపదునారురాత్రులలో నింద్యములయిన రాత్రులుకూడచేరినవి, రజ స్వలయినది మొదలునాల్గుదినములును, ఏకాదశియు: త్రయోదశియు: నింద్యములు మిగిలిన పదిరోజులు శ్రేష్ఠమయినవి యని తాత్పర్యము ఇంతియెగాక పుంవర్గసం స్థైః వర్గమనగా షడ్వర్గము పురుషసంజ్ఞగలరాశి వర్గమందుగాని లేక పురుషగ్ర హాధిపత్యముగలరాశి వర్గమందుగాని స్థితైః-ఉన్నటువంటిన్ని: పురుషైః - పురుష గ్రహములచే అవేక్షితయుతే - చూడబడినదయిన(కూడినదయిన)పుంలగ్నే-పురుష లగ్నమందు. జీవే-బృహస్పతి లగ్నసుతాంకుగె - లగ్నపంచమనవమములయందు

స్యాద్యది—పున్నట్టాయనా: సుత:-కొమరుడును: తద్వ్యత్యయే - యిదివరకుచెప్పిన దానికి విపరీతమయినచో: పుత్రికా-కుమార్తె, కలుగును

తా॥ స్త్రీలకు రజోదర్శనదినము మొదలు పదునారురాత్రులుఋతు రాత్రుల నంబడును. పుత్రసంతానమును గోరినవారీ పదునారురాత్రులలోసమదినంబులఋతు స్నానాదులచే పరిశుద్ధురాలును: ఋతునియమాధులచే గృహించినదేహముగలదియును తనకత్యంతప్రియురాలునగు భార్యతో ఆలింగనము చేయవలయును మరియుపురుష రాసులగు మేష:మిధున, సింహ: తులా:ధను॥కుంభషడ్వర్గులయందైనపురుషగ్రహ రాసులయిన మేష, సింహ:వృశ్చికధనుర్మీనమూలషడ్వర్గులయందైననీరాసుల పురుష గ్రహములగూడియుండిననుచూడబడినను బృహస్పతిలగ్నపంచమనవమ స్థానముల యందుండగాను గర్భాధానముచేసిన పుత్రుండు కలుగననియు స్త్రీరాసులయిన వృషభకర్కాటక కన్యా వృశ్చిక మకర మీనరాసులయందైనను స్త్రీగ్రహరాసు లైన వృషభ కర్కాటక తులారాసుల షడ్వర్గులయందైనను లగ్నము స్త్రీగ్రహము లచే జూడబడియయినను: స్త్రీగ్రహములతో గూడియయిననుండగానులగ్నపంచమ నవమ స్థానముల యందుబృహస్పతిలేకుండగానుగర్భాధానముచేయగాపుత్రిక కలుగ నని తాత్పర్యము

పుంసవనకాలము

శ్లో॥ కుర్యాత్పుంసవనం కరత్రయవిధిశ్రోణత్రయార్యోత్తరా।
మిత్రాంత్యాదితిమూలదస్ర శశభృద్భేషూద్యగర్భేస్ఫుటే ।
లగ్నే పుంగ్రహవాసరే రవిగృహంత్యక్త్వాఽసదాప్యమా।
రిక్తాచిద్రవివర్జితేఽహ్ని యువతౌ మాసే తృతీయేపతిః ॥ ౧౪

[పదవిభాగము] కుర్యాత్। పుంసవనం। కరత్రయ విధిశ్రోణత్రయార్యోత్తరా మిత్రాంత్యాదితిమూలదస్రశశభృద్భేషు, ఆద్యగర్భే। స్ఫుటే।లగ్నే పుంగ్రహవాసరే రవిగృహం। త్యక్త్వా. అసదాప్యమారిక్తాచిద్రవివర్జితే అహ్ని యువతౌ। మాసే, తృతీయే: పతి:॥

టీ॥ ఆద్యగర్భే-మొదటిగర్భము: స్ఫుటే-స్పష్టమగుచుండగా । కరత్రయ విధిశ్రోణత్రయార్యోత్తరా మిత్రాంత్యాదితిమూలదస్రశశభృద్భేషు:కరత్రయ—హస్త చిత్ర, స్వాతులు, విధి-రోహిణి: శ్రోణత్రయా-శ్రవణధనిష్ఠాశతభిషములు: అర్య - పుష్యమి: ఉత్తరా-ఉత్తర ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్రలు: మిత్ర - అనూరాధ: అంత్య - రేవతి: అదితి—పునర్వసు మూల-మూలదస్ర-అశ్వనిశశభృత్ - మృగశిర యీనక్షత్రములయందు లగ్నే-పురుషలగ్నమందు పుంగ్రహవాసరే పురుషగ్రహ

వారములయిన రవికుజగురువారములయందును. రవిగృహం-సింహం ఆశిసద్మాపి-వృశ్చికమునున్నూ: త్యక్త్వా-వదలి: అమారిక్తాభిద్రివివర్జితే - అమా - అమావాస్య రిక్తా-రిక్త తిథులయిన చవితి నవమి: చతుర్దసులను-భిద్రి-చెప్పబోవు పక్షభిద్రిములను: వివర్జితే-వదలిన, అహ్నా-దినమందును: తృతీయో-మూడవదయిన,మాసే-మాసమందు, యువతౌ - స్వభార్యయందు: పతిః, - పెనిమిటి, పుంసవనం—పుంసవనమను కర్మను, కుర్యాత్ - చేయవలయును.

తా॥ తొలుత గర్భము కలిగిన వనితకు మూడవమాసమందు: అశ్వినిరోహిణీ మృగశిర: పునర్వసు: పుష్యమి: ఉత్తర: హస్త: చిత్త: స్వాతి: అనూరాధ: మూల ఉత్తరాషాఢ: శ్రవణము: ధనిష్ట: శతభిషము: ఉత్తరాభాద్ర. రేవతియీనక్షత్రములయందును వృశ్చిక సింహరాసులయందును: చవితి నవమి చతుర్దశిఅమావాస్యలవదలి మిగిలిన శుభదినములయందును: గర్భముశుభము కలుగుటకై పెనిమిటియైనవాడు పుంసవనమనెడికర్మమునుజేయవలయును.మఱియునాపస్తంబమాత్రిమందుస్త్రీలకుగర్భ మునస్పష్టముగా నగుపడిన పిదప పుంసవనము చేయువలయునని చెప్పియున్నదిగాని మాసనియమముఁ జెప్పలేదుగావునచన్చిట మూడవమాసమనిచెప్పుట గర్భ స్పష్టమయిన తర్వాత యని తెలియజేయుటకే యని తెలియవలయును

సీమంతకాలము

శ్లో పూర్వం పుంసవనేయథైవ కథితం మాసవ్యవస్థాం వినా ।
సీమంతేఽపి తథైవ మాసవిషయే షష్ఠేచతుర్థేఽష్టమే
లగ్నాదంత్యసుతాష్టమేషు రహితేఽర్కాదిపాపగ్రహై ।
శ్చంద్రేలగ్నవివర్జితే చ నవమేశుద్ధే సమంపుంసవే ॥

[పదవిభాగము] పూర్వ। పుంసవనే। యథా। ఏవ। కథితం। మాసవ్యవస్థాంవినా సీమంతే। అపి। తథా। ఏవ। మాసవిషయే షష్ఠే। చతుర్థే। అష్టమే।లగ్నాత్। అంత్యసుతాష్టమేషు। రహితేషు। అర్కాదిపాపగ్రహై। చంద్రే । లగ్నవివర్జితే । చ నవమే। శుద్ధే।సమం। పుంసవే ॥

టీ॥ పూర్వం—ముందుగా:పుంసవనే-పుంసవనకర్మయందు: యథైవ-యేప్రకారము: కథితం-చెప్పఁబడెనో: మాసవ్యవస్థాం వా-మాసనియమమునువదలి: సీమంతేపి—సీమంతకర్మయందును తథైవ-అప్రకారమే: మాసవిషయే - మాసనియమంనైతే:షష్ఠే-ఆరవమాసమందును:చతుర్థే-నాలుగవమాసమందును:అష్టమే—ఎనిమిదవమాసమందును దీనిలో నేమాసమందైనమఁజేయవలయునని:లగ్నాత్-సీమంతలగ్నమునుంచి, అంత్యసుతాష్టమేషు, అంత్య - చంద్రోందు: అయిదు ఏనిముదిరాసుల్యా అర్కాదిపాపగ్రహై సూర్యుడుమొదలగు పాపగ్రహములతో రహితేషు - ఊనః

మగుచుండగా, చంద్రే-చంద్రుఁడు, లగ్నవివర్జితే - లగ్నమందుండవివాడగుచు ండగా: నవమే-తొమ్మిదవయిల్లు, శుద్ధే-గ్రహములేనిదగుచుండగా: సీమంతం-సీమంతకర్మ, కార్యం-చేయదగినది. పుంసవే-పుంసవనమందును: యీచెప్పబడినదంతయు సమం-సమానము:

తా॥ పూర్వశ్లోకంబున: పుంసవనవిషయమయి చెప్పిన, మాసక్రమముతప్పతక్కిన, దినవారనక్షత్రాదులు:సీమంతమునకును: గ్రహించతగినవిమాసవిషయమై ౪-౬ సమానములయందును: పంచమాష్టమ, ద్వాదశములయందు: సూర్యాంగారకశనిరాహుకేతు క్షీణచంద్రాది, పాపగ్రహములులేక యుంతగాచంద్రుఁడు లగ్నమునందులేకయుంతగా, నవమశుద్ధిగల లగ్నమునందు, సీమంతముచేయవలయును. ఉత్తరార్ధమునచెప్పినవన్నియు, పుంసవనముకు: గూడగ్రహించవలయునవి తా॥

జాతకర్మ కాలనిర్ణయము

శ్లో॥ జాతేజాతదినాదిరాదశదినా త్తజ్జాతకర్మాత్మజే।
కుర్యాదుద్రిదినేధవాస్థి చరక్షీప్రాముఖ్యమైత్రోడుషు ।
రిక్తామారహితేస్వఖండదివసే లగ్నేశుభేవాసరే ।
పూర్వాహ్ణేసురపూజితేసురగురావ్యక్తేచసౌమ్యాయనే॥ ౧౬

తా॥ పుత్రోత్పత్తి కాలమందైనను పుత్రోత్పత్తి దినముమొదలుదినములవరకు నేదినమందైనను జాతకర్మ జేయవలయును. మఱియువదినొకంతవ దినమందైన చేయవలయును యీచెప్పబడినదినములలోచేయనట్టయినచో అశ్వని: రోహిణి:పునర్వసు పుష్యమి: ఉత్తర, హస్త, స్వాతి అనూరాధ: ఉ॥రాషాఢ: శ్రవణము, ధనిష్ఠ: శతభిషము: ఉ॥రాభాత్రి: యీనక్షత్రములయందును, చవితి, నవమి: పున్నమ: అమావాస్య, ఇవితప్పతక్కిన తిథులయందును ఉ॥ రాయణమునందును గురుశుక్రమూఢములులేని. కాలమునందును: పూర్ణతిథులయందును: సోమ: బుధ: గురుశుక్ర: వారములయందు శుభగ్రహాధిష్ఠలగ్నములయందు. యీలక్షణములుగలశుభదినపూర్వభాగమందు జాతకర్మచేయవలయునవి తాత్పర్యము

నామకరణ కారనిర్ణయము

శ్లో॥ జాతానంతర మేవకరణం త్వేకాదశాహేస్ఫుటం ।
పుత్రస్యైవనమాక్షరంతుయువతేఃకార్యంతతోవ్యత్యయం।
శుద్ధిజాతవచ్ఛనామ్ని సకలై స్తద్వాదశేషాడశే ।
ద్వావిం శేప్యధవింశకేహ్ని విహితంజాతివ్యవస్థాంవినా॥ ౧౭

తా॥ పుత్రుడుకలిగిన, క్షణంబున: నక్షత్రనామమనఁగా రోహిణీ: నక్షత్రమందు:బుట్టినవానికి:జోహిణుడు:మొదలగు నక్షత్రనామకరణము,రహస్యముగాజేసి ౧౧వరోజున,కుమారునివిషయమైనమానవర్ణములుగల పేరఁనగాకృష్ణశివమహేశ్వర, ఇట్టివ్యవహారనామములను: కూతరివిషయమైబేసి యక్షరములు, గల నామములనఁగా జానకీ, పార్వతి, భవాని, ఇట్టినామములు నిశ్చయింపవలయునుఈనామకరణవిషయమై, లగ్నాదిశుద్ధపూర్వశ్లోకమందు, జాతకర్మకునిర్ణయించినప్రకారమని తెలియవలయును. ౧౧ పదినమందుచేయని పక్షంబున బ్రాహ్మణులుమొదలుగాగల వర్ణములకుగం దినములపర్యంతముజాతాశౌచమని,విశేషవచనముండుటవలనజాతిభేదములేక నాలుగువర్ణములవారు,పుట్టినదినముమొదలు, ౧౨:౧౬,౨౦,౨౨వీనిలోనేదినమందయినను: నామకరణము, జేయవలయునని తాత్పర్యము.

అన్నప్రాశన కాలనిర్ణయము

శ్లో॥ అన్నప్రాశనమభ్యుకస్యశుభదం మాస్యేవయుగ్నేశుభే ।
షష్ఠాదావధపంచమాదివిషమే మాసేవిధూనాంశుభే ।
వారేసౌమ్యగృహేవిశుద్ధశశిమేనందాష్టమీద్వాదశీ ।
రిక్తామాగహితేదినేచరమృదు క్షిప్రద్రువాఖ్యేదుషు ॥౧౮॥

తా॥ పురుషశిశువు,విషయమై యారవమాసముమొదలు సంవత్సరములోపల వరిమాసములయందును:ఆడపిల్లలవిషయమై ౫ వమాసముమొదలుచేసిమాసముయందును, సోమ, బుధ,గురు, శుక్రవారములయందును-అన్నప్రాశన లగ్నము పదవయింట గ్రహములేకుండగాను: వృషభ, కర్కాటక,మిధునకన్యా,ధనుర్మీనములనెడి శుభలగ్నములయందును, పాడ్యమి: చవితి, షష్టి, అష్టమి, నవమి: ఏకాదశి,ద్వాదశి అమావాస్య: పున్నమి, వీనికన్న నితరమయిన దినములయందును అశ్విని,రోహిణి మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర హస్త, చిత్త: స్వాతి, అనూరాధ: ఉత్తరాషాఢ, శ్రవణము: ధనిష్ఠ, శతభిషక్: ఉత్తరాభాద్ర:రేవతి: యీనక్షత్రములయందు అన్నప్రాశన జేయవలయునని తా॥

అన్నప్రాశనలగ్నగితగ్రహఫలనిర్ణయము

శ్లో॥ కుక్షిలగ్నగతేరవౌతకనుకశ్చంద్రేసదాభిక్షుకః ।
పూర్ణేందౌబహుసత్రదోఽవనిసుతే పిత్తార్దితోజ్ఞానవాన్ ।
జ్ఞేజీవేబహుభోగవాన్భృగుసుతే దీర్ఘాయురర్కాత్మజే ।
వాతాంగీతమసిద్ధ్వజేప్యనశనీ బాలోన్నభోక్తాభవేత్ ॥౧౯॥

తా॥ అన్నప్రాశనలగ్నమందుసూర్యుడుండినచోచిన్నవాడుకుష్ఠురోగియగును క్షీణచంద్రుడుండిన దరిద్రుడును; పూర్ణచంద్రుండుడినయన్నధాతయుమఅంగారకుడుండిన పైత్యరోగియును; బుధుడుండిన;విశేషజ్ఞానవంతుడును;గురువుండిమిక్కిలి భోగవంతుడుగు శుక్రుడుదీర్ఘాయువుగలవాడును; శనైశ్చరుడుండిన వాతరోగియును రాహు కేతువులుండిన మిక్కిలి దరిద్రుడై యుండునని తాత్పర్యము

కేశఖండన కాలనిర్ణయము

శ్లో॥ జన్మాదౌసమమాసిపుత్రవిషయే స్త్రీణాంతుతద్వ్యత్యయె ।
కార్యంచాదిమ కేశఖండనమిదం పూర్వేహ్నిసౌమ్యాయనే ।
ఆదిత్యాద్వయ దస్రపౌషశశభృద్విష్ణుత్రయార్కత్రయే ।
పూర్ణాహేశుభవాసరేజయదినేచాష్టమ్యమావర్జితే ॥౨౦॥

తా॥ పుత్రవిషయమైపుట్టినదిమొదలు సరినెలలయిన ౨; ౪; ౬; నెలలయందును; స్త్రీవిషయమైబేసినెలలయిన ౩-౫-౭ నెలలయందును ఉభయులకుఉత్తరాయణమందును అశ్విని మృగశీర్ష; పునర్వసు; పుష్యమి; హస్త; చిత్త; స్వాతి;శ్రవణము; ధనిష్ఠ;శతభిషము; రేవతీ; ఈనక్షత్రములయందును;సోమ;బుధ;గురు;శుక్రవారములయందును తదియ; అష్టమి త్రయోదశి; అమావాస్యలు వదలి పైన చెప్పిన మాస నక్షత్రములతో గూడిన పూర్ణతిథియందు బాలురకుఁ గేశఖండనముఁ జేయవలయునని తా॥

కర్ణవేధ యోగ్యకాలనిర్ణయము

శ్లో॥ జాతాద్వాదశషోడశేహ్ని నిధనేశుద్ధేష్టమేసప్తమే ।
షష్ఠేమాసిశుభేచవారభవనే కర్ణౌ సువేధ్యౌశిశోః ।
రిక్తాపర్వనిశాదినాదిరహితే సంపూర్ణతిథ్యుక్తయోః ।
సౌమాదిత్యరదస్రయోత్తరహరశ్రోణద్వయార్యేందుషు॥౨౧॥

తా॥ శిశువుపుట్టినదిమొదలు పండ్రెండవదినమందైనమనవదునారవదినమందైను పగటియందును కర్ణవేధలగ్నమునకెనిమిదవయింటనేగ్రహమును లేకయుండగా చెవులుకుట్టవలననది. యీ చెప్పబడినకాలము నతిక్రమించినను ౬ ౨ యీ నెలయందును సోమ బుధ గురు. శుక్రవారములయందును వృషభ మిథున కర్కాటక కన్యా ధనుర్మీనలగ్నములయందును చవితి నవమి చతుర్దశి పూర్ణిమ అమావాస్య కృష్ణాష్టమి కృష్ణచతుర్దశి సంక్రమణములు రాత్రిశుక్లపాడ్యమి పీనియంతుతప్ప పూర్ణతిథి నక్షత్రములయందును మృగశీర్ష ఆర్ద్రా పునర్వసు పుష్యమి

హస్త, చిత్త; ఉత్తర, ఉ॥షాఢ, శ్రవణము, ధనిష్ఠ; ఉ॥భాద్ర, రేవతి ఈనక్షత్రములయందు బాలురకు చెవులుకుట్టవలయునని తా॥

చౌలకాలనిర్ణయము

శ్లో॥ మధ్యేషూత్తరవాయుమిత్ర వరుణబ్రహ్మాభిధేషూత్తమే।
చిత్రాంత్యేందుపునర్వసూ ద్వయకరశ్రోణద్వయాద్యేదివా ।
బాలస్యత్రితయేఽధపంచమసమేమాసాదిరిక్తాష్టమీ ।
పర్వాన్యాసుభాంశవారభవనే చౌలంవిశుద్ధేష్టమే ॥౨౧ ।

తా॥ పుత్రుడుకలిగినదిమొదలు ౩ వసంవత్సరమందునుఐదవసంవత్సరమందును శుక్లపాడ్యమి: చవితి, నవమి: చతుర్దశి శుక్లకృష్ణాష్టములు, పూర్ణిమ; అమావాస్యచతుర్దశినంక్రమణమువీనిని విషేధించియితరములయినతిథులయందు: సోమ; బుధ: గురు: శుక్రవారములయందును; వృషభ; మిథున: కర్కట. ధను:; మీనము వనెడు శుభగ్రహముల లగ్నములయందును: శుభగ్రహములనవాంశములయందును రోహిణి, ఉత్తర స్వాతి అనూరాధ: ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర: యీనక్షత్రముఱుమధ్యమము లగుటవలన చౌలకర్మకుశ్రేష్టములుకలవు- గనుకఅశ్విని,మృగశీర్ష పునర్వసు: పుష్యమి, హస్త, చిత్త, శ్రవణము, ధనిష్ఠ యీ యుత్తనక్షత్రములయందును పైనజెప్పునదైనను, అష్టమశుద్ధిగల లగ్నమందు చిన్నవానికి, చౌలకర్మచేయుటయుక్తము.

అంకురార్పణ నిర్ణయము

శ్లో॥ కర్తవ్యోవిధినోంకురార్పణవిధశ్చౌలాదికర్మాదితో।
రాత్రిష్వేవశరాగ్నిశైలగణనాస్వేతాసుసద్యోధవా ।
రిక్తాపర్వవిషప్రదోషరహితేవాతేశుభానాంగ్రహే
క్షిప్రస్వాతిమృదధ్రువాసురమఖావిష్ణుత్రయభ్యోదుషు ॥౨౩॥

తా। అంకురార్పణమును: గృహ్యసూత్రములలోఁ జెప్పినప్రకారము అన్నప్రాశన చౌలఉపనయన వివాహసీమంతపుంసవనకర్మములకుఁబూర్వమునఁతనఁగావీని ముహూర్తదినమునకుఁబూర్వరాత్రియందైనను, సద్యస్కాలమందైనను పరరాత్రియందైనను; ఇట్లుచేయనిపక్షమందుసుముహూర్తదినానికి ౩. ౫, ౭:యీరాత్రులయందైనను, చవితి: నవమి, చతుర్దశి: ఈరిక్తతిథులను, పూర్ణిమ. అమావాస్య, కృష్ణాష్టమి, కృష్ణచతుర్థశి, సంక్రమాణము: లీపర్వతములును: చవితిసప్తమీత్రయోదశి- ప్రదోషదినములును: త్యాజ్యఘడియలను: విషేధించి సోమ: బుధ బృహస్పతి

శుక్రవారములయందును వృషభ మిథున కర్కాటక కన్య ధనుర్మీనములైన శుభగ్రహములయొక్క లగ్నములయందును అశ్విని పుష్యమి హస్త స్వాతి చిత్త, రేవతి: మృగశీర్ష, అనూరాధరోహిణి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరా, భాద్ర, మూల, మఖ శ్రవణ, ధనిష్ఠ,శతభిషక్,నక్షత్రములయందునుఅంకురారోపణముచేయవలయునని తాత్పర్యము .

గ్రహములకుచ్చనీచమూల త్రికోణనిర్ణయములు

శ్లో॥ మేషోగౌర్మకరస్సతీ శశిగృహంమీనస్తులోచ్చభిధా
ద్రిగ్రామోమనుయుగ్దినంశనమితాంతాతాః క్రమాద్వింశతిః
స్వస్యోచ్చాస్తగృహంస్వనీచ మనం సూర్యాదితస్సింహగో
మేషాష్టధనుస్తులాశ్చకలశో మూలత్రికోణాభిధా

తా॥ సూర్యునికి మేషరాశి యుచ్చరాశి, అందు ౧౦ దో భాగము పరమోచ్చము, ఈయుచ్చరాశి కేంద్రవదగు తులారాశి నీచరాశి అందు ౧౦ దో భాగము పరమనీచము: ఈగ్రహమునకు సింహరాశిలో మొదటి ౨౦ భాగములుమూలత్రికోణమును, మిగత ౧౦ భాగములు స్వక్షేత్రమును, చంద్రగ్రహమునకు వృషభరాశి యుచ్చరాశి, అందు ౩ వ భాగము పరమోచ్చము. ఈ యుచ్చరాశి కేంద్రవదగువృశ్చికరాశి, నీచరాశి: అందు ౩ వ భాగము పరమనీచము. ఈగ్రహమునకు వృషభరాశిలో మొదట ౩ భాగములుమచ్చయును, మిగత౨౭భాగములు మూలత్రికోణము అంగారకగ్రహమునకు మకరరాశి యుచ్చరాశి, అందు ౧౮ వ భాగము పరమోచ్చము, ఈమకరరాశి కేంద్రవదైన కర్కాటకరాశి నీచరాశి: అందు ౧౮ వ భాగము పరమనీచము, ఈగ్రహమునకు మేషరాశిలో ౧౨ భాగములు మూలత్రికోణము, మిగత ౧౮ భాగములు స్వక్షేత్రమును, బుధగ్రహమునకు కన్యారాశి యుచ్చరాశి అందు ౧౫ వ భాగము పరమోచ్చము, ఈరాశి కేంద్రవదైనమీనరాశినీచరాశి,యందు ౧౫ వ భాగము పరమనీచము, ఈ గ్రహమున కీచెప్పఁబడిన కన్యారాశిలో ౧౫ వ భాగ ముచ్చమును, మిగత ౧౫ భాగములు మూలత్రికోణము: బృహస్పతికికర్కటకరాశి యుచ్చరాశి, అందు ౫ వ భాగము పరమోచ్చము. ఈ రాశి కేంద్రవదైన మకరరాశి నీచరాశి, అందు ౫ భాగము పరమనీచము, ఈ గ్రహమునకు ధనురాశిలో: మొదట ౧౦ భాగములు మూలత్రికోణమును: మిగత ౨౦ భాగములుస్వక్షేత్రము. శుక్రగ్రహమునకు మీనరాశి యుచ్చరాశి: అందు ౨౭ వ భాగము పరమోచ్చము ఈరాశి కేంద్రవదైన కన్యారాశి నీచరాశి, అందు ౨౭ వ భాగము పరమ నీచము

ఈ గ్రహమునకు తులారాశిలో మొదట ౨౦ భాగములు మూలత్రికోణమునుమిగత ౩ భాగములు స్వక్షేత్రము॥ శనైశ్చరగ్రహమునకు తులారాశి యుచ్చరాశి, అందు ౨౦ వ భాగము పరమోచ్చము, ఈయుచ్చరాశి కేడవదైన మేషరాశి నీచరాశి: అందు ౨౦ వ భాగము పరమనీచము,ఈగ్రహమునకుకుంభములోమొదట౨౦భాగములు మూలత్రికోణమును౧౦భాగములుస్వక్షేత్రమునునీప్రకారమున సప్తగ్రహముల యుచ్చాత్యుచ్చనీచాదినిర్ణయములఁ దెలియవలయునని తాత్పర్యము.

శ్లో॥ పూర్వకాలామృతంనామ గ్రంథః ప్రాచీననిర్మితః ।
పదచ్ఛేదపదార్థోక్తి సహితాస్యాద్యథాక్రమమ్ ॥
మచిలీపట్టణే చల్లాలక్ష్మీనృసింహశాస్త్రిణా ।
విరచ్యతేమయాటీకా బాలానాంబోధసిద్ధయే ॥

ప్రథమబిందు స్సమాప్తః

ద్వితీయ బిందు ప్రారంభః

—:o:—

బ్రహ్మక్షత్రవిశాముపనయన యోగ్యకాలనిర్ణయము

శ్లో॥ బ్రహ్మక్షత్రవిశామథోపనయనం వక్ష్యేవసంతేక్రమా ।
గ్రీష్మశ్చాశరదీహవర్ణనియతేతత్రాపిసాధారణాః ।
మాసామాఘముఖాస్తు పంచజననాద్వాగర్భతోబ్దేష్టమే
నిత్యేవిప్రశిశోః క్రమాన్నృపవిశోరేకాదశేద్వాదశే ॥ ౨౫

(పదవిభాగము) బ్రహ్మక్షత్రవిశాం, అథ, ఉపనయనం, వక్ష్యే,వసంతేక్రమాత్ గ్రీష్మశ్చ: శరది, ఇహ, వర్ణనియతే, తత్ర, అపి, సాధారణాః, మాసాః, మాఘముఖాః, తు, పంచ, జననాత్: వా గర్భతః, అబ్దే, అష్టమే, నిత్యే: విప్రశిశోః, క్రమాత్, నృపవిశోః, ఏకాదశే, ద్వాదశే.

టీ॥ అథ- అంకురార్పణమైనతర్వాత, బ్రహ్మక్షత్రవిశాం- బ్రాహ్మ- బ్రాహ్మణులకు, క్షత్ర-రాజులకు, విశాం-కోమట్లకు, ఉపనయనం—ఉపనయనమనుకర్మ, క్రమాత్-వరుసగా, వక్ష్యే-చెప్పెదను, వసంతే-వసంతఋతువునందు, బ్రాహ్మ

ణులకు, గ్రీష్మే-గ్రీష్మర్తువునందురాజులకు; శరది- శరత్కాలమందుకోమట్లకు ఇహ-ఈవిషయమందు, వర్ణనీయతే-వర్ణయమము కలిగియున్నను, తత్రాపి- అందు లో: మాఘముఖాః-మాఘమాసముమొదలుగాగల,పంచ-అయిదైన; మాసాః-మాస ములు సాధారణా-సర్వవర్ణములకు సమానములు, జననాద్యా - జన్మముమొదలుకొని యైనగర్భతః-గర్భధారణమొదలుకొనైన, నిత్యే-విధిప్రాప్తమైన, అష్టమే- యెని మిదవదైన, అబ్దే-సంవత్సరమునందు; విప్రశిశోః- బ్రాహ్మణపిల్లవానికి, నృపశిశోః క్షత్రియ, వైశ్యపిల్లవార్లకు, ఏకాదశే - పదనొకండవసంవత్సరమందు, ద్వాదశే- పండ్రెండవసంవత్సరమందు, క్రమాత్ - క్రమముగా, కార్యము-చేయవలయును.

తా॥ బ్రాహ్మణులకు గర్భసంవత్సరము మొదలైనను జననసంవత్సరముమొదలు గానైననునెనిమిదవసంవత్సరమునందును,వసంతఋతువునందును,క్షత్రియులకు ౧౧ సంవత్సరమునందును: గ్రీష్మర్తువునందును, వైశ్యులకు:౧౨వసంవత్సరమునందును శరదృతువునందును.మఱియు నీవిధముననిర్ణయింపఁబడినఋతువులయందునుమాఘ మాసముమొదలు జ్యేష్ఠమాసమువరకుశ్రేష్ఠమాసములౌటవలనజాతభేదనిమిత్తములేక నీ ౫మాసములయందును.బ్రాహ్మక్షత్రియవైశ్యులకుపనయనకర్మచేయుటప్రాముఖ్యం

ఉపనయనాబ్దములకుపక్షాంతరనిర్ణయము

శ్లో॥ కామ్యాబ్దేత్వథపంచమాదివిషమే షష్ఠేచతుర్దేపరే ।
వాంఛంత్యేవహిమధ్యమేతు దశమేదైవాచ్చకాలాత్యయే।
కృష్ణాదౌదినపంచకేశుభదినేషష్ఠేవళక్షేవినా ।
రిక్తానధ్యయనానిమధ్యమతిథీ నందేఅపిద్వాదశీ ॥౨౬॥

(పదవిభాగము) కామ్యాబ్దే: తు: అథ: పంచమాదివిషమే: షష్ఠే: చతుర్దే, పరే: వాంఛంతి, ఏవ: హి, మధ్యమే, తు: దశమే: దైవాత్: చ, కాలాత్యయె కృష్ణాదౌ, దినపంచకే, శుభదినే: షష్ఠేవళక్షే, వినా: రిక్తానధ్యయనాని, మధ్యమ తిథి, నందే: అపి ద్వాదశీ

టీ॥ కామ్యాబ్దేతు— సప్తమెబ్రాహ్మవర్చ సకామమష్టమమాయుష్కామంనవ మేతేజస్కామందశమేఽన్నాద్యకామ మేకాదశేఇంద్రియకామం ద్వాదశేపశుకా మం ఇతి: యీరీతుగనాపస్తంబులు చెప్పిన కామ్యాబ్దములయందు, అథ లేక: పంచ .మాది—అయిదవసంవత్సరముమొదలు: విషమే-బేసిసంవత్సరములయందు: సమేషు సమసంవత్సరములయందు-షష్ఠే- ఆఱుసంవత్సరమందు (ఆఱువసంవత్సరమందు

ఉపనయనముచేయుట గర్భాష్టమేషు బ్రాహ్మణమునసయీతేతి ॥ అపస్తంబసూత్రము బహువచనముచెప్పుట: గర్భషష్ఠ సప్తమ గర్భాష్టములను గూడ గ్రహించి వ్రాయుడమయినది, యిదిపరలోఐదవసంవత్సరముచెప్పుటకుకూడయిదేప్రమాణము చతుర్థే-నాల్గవసంవత్సరమందు, పరే - కొంతమంది వాంఛంతి - కోరుదున్నారు మావశ్యముగాదు, దైవాత్ - దైవవశమువల్ల కాలాత్యయే - చెప్పఁబడిన కాలమతి క్రమించినయెడలమధ్యమే— మధ్యమైన దశమే - పదవసంవత్సరమందు కృష్ణాదౌ కృష్ణపక్షాదియందు, దినపంచకే, ఐదుదినములయందు, శుభదినే - పంచాంగశుద్ధిగల దినమందు, వశ్యే-శుక్లమను, పక్షే—పక్షమందు, వినా-మొదటిఅయిదు దినములను వదలి, రిక్తానత్యయ్యనాని — రిక్తా, రిక్తతిథులను అనత్యయానాని: అనత్యయములను మధ్యమతిథి-అష్టమితిథులు, నందే—షష్ఠ్యేకాదశులను, ద్వాదశీ - ద్వాదశీతిథులను, వినా వదలి: ఉపనయనం-ఉపనయనము, కర్తవ్యం-చేయతగినది,

తా॥ బ్రాహ్మణాది జాతిత్రయమునకు జననముమొదలు ౫: ౬। ౭। ౮; ౯ ఈసంవత్సరములయందునుఈకాలములయందుచేయుటకుదైవవశమునను కూతించ నిషేధమునకు: ౧౦। ౧౧ సంవత్సరములయందునుకృష్ణపాడ్యమిమొదలైదుదినముల యందును: శుక్లపాడ్యమిమొదలు ౫ దినములవర్జించి మిగతదినములయందుశుభకర ములైన తిథివారనక్షత్రయోగ కరణములతోఁ గూడిన దినములయందును: చవితి నవమి: చతుర్థశి: పాడ్యమి మధ్యమములగు షష్ఠ్యేకాదశులు ద్వాదశి వీనిని విడిచి ౨౯ ౪౦ శ్లోకమందుఁజెప్పఁబడినప్రకారం మనధ్యయదినముల వర్జించి క్రింతఁజెప్పఁబడిన నిర్ణయకాలములయందుపనయనముఁజేయవలయును మఱియు నాల్గవసంవత్సమందుపనయనకర్మజేయుటకొందఱికిష్టమైనను గ్రంథకర్తకుఅసమ్మ తమౌటవలన విధింపబడలేదు అనగాకూడదని తాత్పర్యము

ఉపనయనమునకువార నక్షత్రలగ్ననిర్ణయములు

శ్లో॥ శుక్రార్కేందుజవాసరేర్కశశినోర్వారాచమధ్యాతయో ।
మిత్రాంత్యాదిమృగస్థిరాదితిగురుశ్రోణత్రయార్కత్రయే।
స్వాంశాదన్యశుభాంశకే హిబుకరేశ్రోణాదితిస్వాంశకే ।
లగ్నే చంద్రవివర్జితేశుభదినే పూర్వేఽహ్నిశుద్ధేష్టమే ॥ ౨౭

(పదవిభాగము) శుక్రార్కేందుజవాసరేః అర్కశశినోః వారాచ మధ్యాః తయోః మిత్రాంత్యాది. మృగస్థిరాదితిగురు శ్రోణత్రయార్కత్రయే స్వాంశాత్

అన్యశుభాంశగే । హిమకరే । శ్రోణాదితిస్వాంశగే: లగ్నే, చంద్రవివర్జితే।శుభదినే పూర్వే । అహ్ని। శుద్ధే । అష్టమే ।

టీ॥ శుక్రార్యేందుజవాసరే - శుక్ర—శుక్రునియొక్కయు: అర్య-బృహస్పతి యొక్కయు, ఇందుజ-బుధునియొక్కయు, వాసరే- వారముయందును: తయోః - ప్రసిద్ధులయిన, అర్కశశినోః—సూర్యచంద్రులయొక్క: వాఱొచ- వారములును: మధ్యౌ - మధ్యమములు: అనఁగాశుక్ర: బుధవారమువలనే: మిక్కిలి ముఖ్యములు గావనుట,కుజశనివారములవలే:మిక్కిలి నింద్యములు గావు,మధ్యమఫలమునిచ్చును మిత్రాంత్యాదిమృగస్థిరాదితిగురుశ్రోణత్రయార్కత్రయే: మిత్ర-అనూరాధ,అంత్య-రేవతి: అది-అశ్వని: మృగ-మృగశీర్ష: స్థిరనక్షత్రములయిన,రోహిణ్యుత్తరాత్రయము: అదితి-పునర్వసూ: గురు-పుష్యమి, శ్రోణత్రయ-శ్రవణ: ధనిష్ఠాశతభిషములు అర్కత్రయే హస్త, చిత్త: స్వాతులు, ఏతేషు-యీపదునారునక్షత్రములయందును యింక-హిమకరే-చంద్రుఁడు, స్వాశాత్—కర్కటకాంశముకంటె: అన్యశుభాంశగే యితరగ్రహములయొక్క అంశలను పొందియుండగా,శ్రోణాదితిస్వాంశగే-శ్రవణ పునర్వసులయొక్క: స్వాంశయందుండగా, అనగాశ్రవణము నాలుగవపాదమందైన పునర్వసునాల్గవపాదమందయినా వుండగా[యింక] చంద్రవివర్జితే- చంద్రుఁడులేని: లగ్నే లగ్నమందు, శుభదినే—పంచాంగశుద్ధిగలదినమందు: పూర్వే- మొదటిదయిన అహ్ని-దినమందు, అష్టమె—ఉపనయన లగ్నమునకెనిమిదవయిల్లు,శుద్ధె-గ్రహము లేని దగుచుండగా: ఉపనయనము ముఖ్యము.

తా॥ ఉపనయనవిషయమై: బుధ, బృహస్పతి శుక్రవారములు శ్రేష్ఠములు ఆదిత్యసోమవారములు మధ్యమములు: అనూరాధ: రేవతి. అశ్వని: మృగశీర్షఉత్తర: ఉత్తరాషాఢ: ఉత్తరాభాద్ర, పునర్వసు. పుష్యమి, శ్రవణం, ధనిష్ఠ: శతభిషక్ హస్త, చిత్త స్వాతి రోహిణి ఈ ౧౬ నక్షత్రములు శ్రేష్ఠములు చంద్రుడున్నకీయాంశమందుండగా స్వాంశమైన కర్కాటకమునుంచి బుధ గురు శుక్రులయంశమును బొందియుండగానుశ్రవణపునర్వసువులనాల్గవపాదమందుండఁగాను చంద్రుండులేనిలగ్నమందును: శుభదినపూర్వాహ్నమందును ఉపనయనలగ్నమున ఎనిమిదవయింట నేగ్రహములు లేక యుండఁగా నుపనయనమునకు యోగ్యకాలమనితా॥

వర్ణాధిపతిబలనిర్ణయము

శ్లో॥ వర్ణేశార్కకవీజ్యవేదపబలం చాబ్దేందుతారాబలం ।
తత్రాచార్యకుమారయో రురుబలం తేభ్యోహిముఖ్యంవ్రతే

తేషాం వార్ధకబాల్యమౌఢ్యరహితే మూలత్రికోణాలయే ।
స్వోచ్చస్వాలయమిత్రరాశిసహితేష్వేతేషు కార్యంవ్రతమ్ ॥౨౮॥

తా॥ వర్ణేశబలమనఁగా బ్రాహ్మణులకును బృహస్పతిబలమును క్షత్రియులకు సూర్యబలమును వైశ్యులకు చంద్రబలము నందఱికి సూర్యశుక్రగురుబలములుతమతమ వేదాధిపతులబలమును, ఉపనయనముచేయుసంవత్సరాధిపతిబలము చంద్రతారాబలములు నీవర్ణేశాధిబలముకంటె, నాచార్యవటువులకుబృహస్పతిబలమునుఆవశ్యముచూడఁదగినది ఈవర్ణేశాదులకు మూఢబాలవృద్ధత్వములు లేక యుండఁగాను మఱియు పైచెప్పినగ్రహములుతమతమమూలత్రికోణములయందుగానిఉచ్చస్థానములయందుగాని స్వక్షేత్రమిత్రక్షేత్రములయందునుండగానినుపనయనముచేయుటప్రాముఖ్యము

వేదాధిపతులనిర్ణయము

శ్లో॥ ఋగ్వేదప్రభృతీశ్వరా గురుభృగుక్ష్మాపుత్రసౌమ్యావ్రతే,
స్వీయంవేదపలగ్నవాసరబలం త్వేతత్త్రయందుర్లభమ్ ।
లగ్నేందుః క్షయరోగిణంచకురుతే స్వోచ్చస్థితోఽప్యర్భకం
లగ్నాద్ద్వాదశగంరవింయదినుజఃపశ్యన్గురోర్నేత్రిహృత్ ॥౨౯॥

తా॥ ఋగ్వేదమునకు గురువును యజుర్వేదమునకు శుక్రుడును సామవేదమున కంగారకుడును అథర్వణవేదమునకు బుధుడును వీరలీక్రమమున వేదాధిపతులనంబడుదురు ఉపనయనవిషయమై స్వకీయవేదాధిపతిబలమును వటువుయొక్క జన్మలగ్నాధిపతిబలమును, జన్మవాసరాధిపతిబలమును యివి ముఖ్యముగా నుండవలయును. యీచెప్పబడిన మూడుబలములు నేకకాలమందుదొరుకుట దుస్తరము. మఱియు చంద్రుడుపనయలగ్నమందున్న స్వకీయమగు తననుచ్చరాశియైననువటునిక్షయరోగవంతునిగాజేయును. ఉపనయనలగ్నముకుపండ్రెండింటనుండెడు సూర్యునికంగారకవీక్షణము కలిగినట్లయిన వటువుతండ్రికినేత్రహానికలుగునని భావము.

ఉపనయన లగ్నమునకు వర్ణాధిశాదివిశేషము

శ్లో॥ నిచస్థేషు పరాజితేష్వంగ్ల సౌస్థేష్వస్తగేషువ్రతే ।
వర్ణాధీశకవీజ్య వేదపతిషు వ్యాదంత్యతో ల్యోవటుః ।
అన్యైరప్యఖిలైక వింశతిమహాదోషైర్వియుక్తేఽఖిలే ।
కేంద్రేపాపవివర్జితే యదిశుభేలగ్నేచకార్యంవ్రతమ్ ॥౩౦॥

టీ. వ్రతే-ఉపనయనమందు; వర్ణాధీశకవీజ్య వేదపతిషు, వర్ణాధీశ — పూర్వ మందుచెప్పిన వర్ణాధిపతులు, కవి-శుక్రుడు; ఇజ్యః-బృహస్పతియు; వేదపతయః - వేదాధిపతులు; ఏతేషు-వీరలు. నీచస్థేషు—నీచరాశినిబొందినవారైనను, పరాజితేషు: -గ్రహయుద్ధమందపజయమునుపొందియుండగా; అరిగృహస్థేషు- శత్రుగృహమం దుండగా; అస్తగేషు-అస్తమానమును పొందియుండగా, వటుః - ఉపనయనవటువు అంత్యతుల్యః-తక్కువజాతితో సమానుడై, స్యాత్-అగును, అన్యైః - చెప్పబడిన వాటికంటెనితరమయిన;అఖిలైకవింశతిమహాదోషైశ్చ-సమస్తమైనయిరువదియొక్క మహాదోషములతోనున్నూ; వియుక్తైః—వియోగముగల,అఖిలే-సమస్తమయిన కేంద్రే -కేంద్రములు,పాపవివర్జితేయది-పాపగ్రహములులేనివయినచో[అనగానుపనయన లగ్నముకంటేకేంద్రములయందుశుభగ్రహములుండగాననుట]వ్రతం-ఉపనయనం కార్యం-చేయతగినది. (యిట్లుచెప్పుటచేకేంద్రమందుపాపగ్రహములున్ననుశుభగ్ర హములతో గూడినచోదోషములేదనుట] అట్లుదైవజ్ఞ విలాసమందు ఇట్లు చెప్పబడి యున్నది.

దైవజ్ఞవిలాసే

శ్లో॥ లగ్నాదికేంద్రేష్వథవాత్రికోణే దేవేజ్యదైత్యార్చితసోమసౌమ్యాః॥ ఏకోనిహంతిస్ఫుజితాదిదోషాన్ భానుర్యథాగాఢమివాంధకారం

తా॥ లగ్నమునకు కేంద్రత్రికోణము యందు శుభగ్రహములైనగురుశుక్ర చంద్ర, బుధులున్నచో ఒక్కడున్నను స్ఫుంజితాదిమహాదోషములను గాఢాంధకార మును సూర్యుడువలె పోగొట్టుననుట

తా॥ వర్ణాధిపతులును, గురుశుక్రులును, వేదాధిపతులును వీరలు నీచరాసులయం దుండగాను; శత్రుగ్రహములతో గూడియుండగాను శత్రుక్షేత్రములయందుండగాను నీచగ్రహముల స్తమించియుండగాను ఉపనయనముచేసినవటువుచండాలునితో సమాను డనిచెప్పవలయును. మఱియు ఒక్కశ్లోకము మొదలుచెప్పబోయెడి ఇంమహాదోషములను వదలి కేంద్రములనగా లగ్నచతుర్థసప్తమదశమ స్థానములయందుపాపగ్రహములు లేక యుండగా శుభగ్రహములుకేంద్రస్థానముల యందుండగాను శుభలగ్నమందు పనయన కర్మచేయతగినదని తా॥

కేంద్రస్థానస్థిత పాపగ్రహఫలమ్

శ్లో॥ లగ్నాత్కేంద్రగతేరవౌస్ఫుజితఇత్యాచార్యశిష్యావ్రతే
భౌమేకూజితనామకస్తు జననీం హంత్యేవ మందేకులమ్

దోషోఽయంరుధిరాభిధ్వసమసిచే దుగ్రాభిధో బాలకం ।
రంధ్రాఖ్యఃపితరంధ్వ జేనగదశక్షీణ్యబ్ధి కేంద్రాభిధాః॥ 30॥

తా॥ కేంద్రస్థానములగాలగ్నమునకు ౧:౪:౭:౧౦ స్థానములు ఈనాలుగు కేంద్రస్థానములయందు సూర్యుడుండినస్ఫుజితమనుదోషము; దోషముపనీతునికిని నతనితండ్రికినిమారకలంబనియు, అంగారకుండుండినేనికూజితమనుదోషముఆదోష మతనితల్లికి మారకంబనియు: శనియుండిన రుధిరమనుదోషము ఆదోషమతనిగోత్ర జులకు మారకంజీనియును; రాహువుండిన నుగ్రమనుదోషము ఆదోషముపనీతునికి మారకంబనియు కేతువుండిన రంధ్రమనుదోషము ఆదోషమతని తండ్రికి మారకంబనియు తా॥

వటువునకు గురుబల నిర్ణయము

శ్లో॥ జీవఃకర్కటచాపమీనగృహగస్తద్భాగసంస్థోఽపీవా ।
జన్మదాతశరంధ్రగో యది వటోర్విద్యార్థదస్యాద్ధ్రతే
స్త్రీగో యుగ్మతులామృగాఖ్యగృహగస్తద్భాగసంస్థోఽపీవా
విద్యాచారసుఖాయుగర్థ రహితంకుర్యాద్గురుస్తంశిశుమ్॥ 31॥

తా॥ కర్కాటక ధనుర్మీనరాసులయందైననీరాసులయంశలయందైననుఉపనీతుని జన్మరాశియందైననుఉపనీతునిఉపనయనలగ్నమునకు ౧౨౬౭ఇటనైననుబృహస్పతి యుం ధిననుఉపనయనవటువు సంపూర్ణవిద్యావంతుడును భాగ్యవంతుడగుననియుపృషభ మిథున కన్యా తులా. మకర రాసులయందైనను నీయంశల యందెచ్చటనైనను బృహస్పతి నివశించినేని నుపనయనమయినవాడు విద్యాచారసుఖాయుర్థములలో నొకటినయినను బొందడని తాత్పర్యము ॥

చంద్రరాశి స్థితఫలము

శ్లో॥ సూర్యాత్పాతకినం వటుం శశధరస్సూర్యాంశగస్స్వాంశగో
నిస్సంగూచిసుతాంశగాయుధిభృతంజ్ఞాంశంవిద్యాయుతం
జీవాంశం క్రతుకారిణం భృగుసుతస్యాంశం వివాహాన్వితం ।
మందాంశం గతఆశుచోపనయనే చండాలసేవాకరమ్ ॥ 33

తా॥ చంద్రుడుసింహరాశియందుండగాను ఉపనయనమయినవాడుపాపవంతు డును కర్కాటకరాశియందున్నదరిద్రుడును మేషవృశ్చికరాశులయందున్నచో ఆ యుధధరుండును కన్యామిథునరాసులయందున్న బండితుడను ధనుర్మీనరాసుల

యందున్నచోసోమయాజియును; తులావృషభరాసులయందున్నచోశిష్యుడుగాభార్యా వంతుడును; మకరకుంభరాసులయందున్నచో జండాలసేవకుండును;ఈరీతిచందుర్రీ రాసుల యందుండగా నుపనయనమైనివారీ ఫలముకలవారగునని తా॥

ఉపనయన లగ్నమునకు త్యాజ్యకాలములు

శ్లో॥ పూర్వేద్యుశ్చ పరేహాని వ్రతదినాత్తస్మాచ్చతుర్థేదినే ॥
నధ్యాయశ్చ రజస్వలా స్వజననిగర్భాన్వితావాశ్చో,
పిత్రోశ్చక్షయవత్సరోయది సనో సన్ధ్యాభిజిత్సద్మవా
బాలోవాయదికర్ణవేధరహితో నైతేషు కార్యంవ్రతమ్ ॥30॥

శ్లో॥ గర్భిణీ యధిపత్నీ చేన్నకుర్యాదుపనాయనం । పంచమాసాదతః కుర్యాదత ఊర్ధ్వంనకారయేత్ ॥ పిత్రోః తల్లిదండ్రులయొక్కః క్షయవత్సరోయది-మృతసంవత్సర మందును. సంధ్యాభిజిత్సద్మవా — సంధ్యాకాలలగ్నము అభిజిల్లగ్నము[అనగా సూర్యుడున్నరాశియును; అభిజిత్ నాల్గవ రాశియును] బాలః — ఎడువు; కర్ణవేధ రహితోయదివా — చెవులు కుట్టకయుండగా వ్రతం — ఉపనయనము నకార్యం - చేయగూడదు యిచ్చట నొక వివాదముకలదు. కృష్ణపక్షమందు మొదటి పంచకము మంచిదనియు చెప్పబడి యున్నది శుక్లపక్ష మందు మొదట అయిదుదినములు నింద్యములని చెప్పబడియున్నది;కట్లుంద యిచ్చటనుపనయనలగ్నమునకు పూర్వదినము పరదినమునాల్గవదినము అనధ్యయనమయినచోకూడదనువాక్యమసందర్భముగనున్నదియెందువల్లననినవిదియకుపూర్వదినముచతుర్థదినము లనధ్యయనము లగుటపలసగును.

శ్లో॥ ద్వితీయాచ తృతీయాచ పంచమీసప్తమీతథా । త్రయోదశీచ దశమీప్రశస్తాస్తిథయోవ్రతే ॥ అను వ్రతమాణమునసరించియు పూర్వదినపరదిననాల్గవదినము లనధ్యయనములు గూడదనుమాట యుక్తముగనుండతేదు యిందుకుదర్పణమందు వచనముగలదు శ్లో॥ వ్రతబంధనపూర్వేద్యుః పరేద్యురితియద్వచః।తచసన్మతిపోక్తంవచనానాం విరోధతః ఉపనయన పూర్వాపరదినములనధ్యయనములు కాగూడదనుమాట వచనవిరోధమువల్ల కూడదని తా॥

తా॥ ఉపనయనముహూర్తదిననముకు పూర్వరోజునపరరోజున నాలుగవరోజున వీనితోనొకరోజుయైన నినధ్యాయమేయుండగాను జాలునితలి నాందీముఖముచేయక పూర్వము; రజస్వలయినను ఒ మాసముగర్భిణీయయినను, కుమారునితల్లిదండ్రులు పితామహిపితామహులు చనిపోయిన వత్సరమందును సూర్యుడున్నరాశి యందును అభిజిత్ రాశియందును జాలునికి చెవులుకుట్టకుండగానుపనయనముచేయకూడదనితా

షడ్జన్మనక్షత్రస్వరూపము

శ్లో॥ జన్మర్క్షం జననోడుకర్మదశమం సాంఘాతికంషోడశం ।
వైనాశాఖ్య మథత్రివింశమపిభం తత్పంచవింశం యది ।
ఋక్షం మానససంజ్ఞకం ద్వినవమం తత్సాముదాయాభిదం ॥
త్యాజ్యం సప్తమభంతు నైధనమిదం సర్వేషుకర్మస్వపి॥ ౩౫

తా॥ యేనక్షత్రమందుజన్మించినవాని కానక్షత్రము — జన్మనక్షత్రమనియు: జన్మనక్షత్రమునకు ౧౦ నక్షత్రము కర్మనక్షత్రమనియు, ౧౬ నక్షత్రముసాంఘాతికమనియు ౨౩ నక్షత్రము వైనాశకమనియు: ౧౮ నక్షత్రసాముదాయకమనియు ౩ నక్షత్రము నైధనమనియు; ౨౫ నక్షత్రముమానసమనియు నీప్రకారముగా: నీ సంజ్ఞలుగల నక్షత్రములయందుఉపనయనము మొదలయినశుభకార్యములేమియుజేయ కూడదని తా॥

జన్మనక్షత్రమునకు జగుపుకార్యాకర్యవిచారణము

శ్లో॥ జన్మర్క్షం శుభదం నిషేకమఖయోశ్చౌలాన్నభుక్త్యోఃకృషౌ।
మౌంజబంధనపట్టబంధనమహీ పాణిగ్రహక్షరావాప్తిషు ।
ఏభ్యోన్యేష్వశుభప్రదంచ సువనే సీమంతసంగ్రామయో
ర్గర్భాధానపితృక్రియా క్షురభిషగ్యాత్రావివాహేష్వపి॥ ౩౬

తా॥ జన్మనక్షత్రమునదుం నిషేకము, యజ్ఞము; చౌలము; అన్నప్రాశనము వ్యవసాయము; ఉపనయనము పట్టాభిషేకము, భూసంపాదనము; అక్షరాభ్యాసము— ఈకార్యములయందు శుభకరమనియును, ఇతరకర్మములయందనగా పుంసవనము యుద్ధము, సీమంతము గర్భాధానము: శ్రాద్ధము: క్షౌరము,ఔషధసేవా ప్రయాణము వీనియందశుభప్రదమని తా॥ మఱియు స్త్రీలకు జన్మనక్షత్రము వివాహమందుశ్రేష్ఠ ప్రదమని గ్రంథాంతరమందు చెప్పబడినది తత్ప్రమాణము.

తథా చ వ్యవసః

శ్లో॥ జన్మర్క్షం జన్మమాసశ్చ తథాజన్మదినంశుభం । స్త్రీణాం
జన్మత్రయంశ్రేష్ఠం వివాహే సర్వసమ్మతమ్ ॥ఇతి॥

ఉపనయన లగ్నమునకు దోషాపవాదము

శ్లో॥ దోషాణాం నియుతం నిహంతి బలవాన్ లగ్నస్థితశ్చేందుజః
శుక్రస్తద్విగుణం గురుర్దశగుణం లగ్నంచ పంచేష్టికమ్ ।

లగ్నస్యోపచయే స్థితోగృహపతిః క్రూరోబలీచేద్వ్రతే
లగ్నే కాదశగోరపిశ్చసకలాన్ దోషాన్నిహంత్యేవతాన్ 32

టీ॥ ఇందుజః: బుధుఁడు, బలవాన్ - స్థానాదిషడ్బలములు కలవాడగుచు: లగ్నస్థితశ్చేత్ - ఉపనయనముహూర్తలగ్నమందుండినేని; దోషాణాం- దోషముల యొక్క; నియుతం - శతసహస్రం - నూఱువేలదోషములను; నిహంతి - నశింప చేయును, శుక్రః- శుక్రుడు, లగ్నగతోయది - ముహూర్త లగ్నమందుండినేని తద్విగుణం, - [లక్షద్వయం] రెండులక్షలదోషములను, నిహంతి- నశింపజేయును బలవాన్ - బలవంతుడైన: గురుః — బృహస్పతి, లగ్నగతశ్చేత్ - ముహూర్త లగ్నమునందుండెనేని: దశగుణం - (దశలక్షదోషాన్) పదిలక్షలదోషములను, నిహంతి — నశింపజేయును- పంచేష్టికం-పంచేష్టికబలయుక్తమైన:లగ్నం-లగ్నము దశగుణం - [దశలక్షదోషములను] పదిలక్షలదోషములను నిహంతి-నశింపచేయును

అత్రిపంచేష్టిక లక్షణమ్

శ్లో॥ కాలాధీశోలగ్న పతిర్గురుశ్చత్రియేష్టికం చంద్రబలంచతుర్థం ।
పంచేష్టకం చేతి సహస్రరశ్మిర్నీతీతంపంచబలేన శస్తమ్ ॥

[అభిప్రాయము:-] కాలాధిపునిచేతను, లగ్నాధిపునిచేతను గురువుచేతను సూర్యునిచేతను, చంద్రునిచేతను; చూడబడులగ్నము పంచేష్టికబలయుక్తమని యభిప్రాయము.

కాలాధిపతులు

శ్లో॥ ప్రాక్పూర్వరాత్రౌ బలవాన్శశాంకః ॥ శుక్రోర్ధరాత్రౌచ కుజోనిశాంతే॥ ప్రాతర్బుధోమధ్యదినేచ సూర్యశ్శనిర్దినాంతే సతతంబలీజ్యః ॥

అభిప్రాయము తా॥ పూర్వరాత్రియందు చంద్రుడు బలవంతుఁడు- అర్ధరాత్రియందు శుక్రుడు బలవంతుడు; తెల్లవారుజామున కుజుడు బలవంతుడు ప్రాతఃకాలమందు బుధుడుబలవంతుడు; మధ్యాహ్నకాలమందుసూర్యుడుబలవంతుడు సాయంకాలమందు శనిబలవంతుడని తా॥

తా॥ బుధుఁడు స్థానాదిషడ్బలములతోగూడి ఉపనయనలగ్న మందుండినేని లక్షదోషములను పరిహరించును మఱియు శుక్రుడులగ్నమందుండినయెడల;రెండు లక్షలదోషములను హరించివేయుననియు; బృహస్పతిలగ్నమందుండి లగ్నము పంచేష్టికబలముకలదైనను పదిలక్షలదోషములను తీసివేయును- ఉపనయనలగ్నము

నకు లగ్నాధిపతిఉపచయములందున్నచో రెండులక్షలదోషములను హరించుననియు పాపగ్రహములైన సూర్యాంగారక శనైశ్చరరాహుకేతువులు బలయుక్తమైయేగ్రహమైనాతృతీయషష్ఠైకాదశ స్థానములయందుండినచో రెండులక్షలదోషములహరించుననియును ఉపనియనవిషయమై సూర్యుడుపనయనలగ్నములకుఏకాదశస్థానమందుండినచో సర్వదోషముల నపహరించునని తా॥

అక్షరస్వీకారయోగ్యకాలము

శ్లో॥ బాలానాం శుభవాసరేష్వ్ని నిశనేశుద్ధేక్షరస్వీకృతి ।
కార్యాపంచమవత్సరే ప్రతిపదం రిక్తాష్టమీ షష్ఠ్యనూ ।
హిత్వాపూష్ణిచరేస్థిరే చరగృహే వ్యక్తేగురాభారవే ।
మిత్రాంత్యాద్యరవిత్రయాదితిగురుశ్రోణాసుపౌష్ణ్యాయనే ॥3౮॥

తా॥ సోమ-బుధ-గురు-శుక్రవారములయందును, పగటియందును, అక్షరస్వీకారలగ్నమునకు నెనిమిదవయింట నేగ్రహము లేక యుండగాను జననముమొదలు ఐదవసంవత్సరమందును శుక్లపాడ్యములును; షష్ఠీ అష్టమి; ౪-౯-౧౪ యీ రిక్తతిథులు; అమావాస్యయును యీతిథులవిడచి, సూర్యుడు చరరాసులయందనగా మేష కర్కాటక తులా మకరరాసులయందుండగాను స్థిరరాసులనగా, వృషభసింహ వృశ్చిక కుంభరాసులయందుండగాను; చరలగ్నములయందును; గురుశుక్రులస్తమించకయుండగాను అనూరాధ, రేవతి; అశ్విని; హస్త; చిత్ర, స్వాతి, పునర్వసు పుష్యమి; శ్రవణము; ఈ ౯ నక్షత్రములయందును, ఉత్తరాయణమందునుబాలురకక్షరాభ్యాసముచేయుట ముఖ్యమని తా॥

విద్యారంభయోగ్యకాలము

శ్లో॥ విద్యారంభ విధిర్ద్విజైవ శుభదోనధ్యాయరిక్తావినా ।
ఏప్రార్కత్రయసోమపంచక హరిక్రవ్యాదపూర్వత్రయే ।
శాఖేశార్య కవిజ్ఞసోమదివకృద్వారేషు లగ్నేచరే ।
నోవిద్యాబుధసోమయోఃపరమతంశస్త్రంకుజేర్కేభ్యసేత్ ॥3౯

తా॥ ౪౦;౪౧,౪౨, శ్లోకములయందుఁజెప్పఁబోయెడియన ధ్యాయములును ౪-౯-౧౪ యీరిక్తతిథులనువిడచి తక్కిన శుభతిథులయందును పగటియందును, అశ్విని, హస్త, చిత్ర, స్వాతి, మృగశీర్ష, ఆరుద్ర; పునర్వసు, పుష్యమి, ఆశ్లేష; శ్రవణము; మూల, పూర్వఫల్గుని; పూర్వాషాఢ; పూర్వాభాద్ర; ఈ౧౪నక్షత్రములయందును; గురు శుక్ర బుధ సోమ భానువారములయందును, ౧-౪౬-౧౦ యీ చర లగ్నములయందునువిద్యాభ్యాసము చేయుట ముఖ్యమనియును;మంగళ వారము

ఆదిత్యవారములయందు శస్త్రవిద్యాభ్యాసము చేయుట ప్రాముఖ్యమనియును సోమ బుధవారములయందు విద్యాభ్యాసముచేయుట కొందఱికసమ్మతమైనను గ్రంథకర్త యిష్టానుసారముగా నీరెండు వారములు శేష్టములుగా చెప్పబడినవని తా॥

అనధ్యయనదినములు

శ్లో॥ అప్యర్కేచరరాశిగే తదయనే స్యాత్పక్షిణీసాతిథి ।
శ్చాంతోపాంత్యసుమధ్యమాదితిథయఃపక్షేషుచానధ్యయా
ప్రాతః పంచతు నాడికాః క్షయతిథౌవృద్ధౌత్రయోథత్రయ॥
ష్టాన్యాయం క్రమశస్సమత్వముభయోర్నాడిచతుష్కంనదా॥౪౦

తా॥ మేషకర్కాటక తులామకర సంక్రాంతులయందును, నీరాసులయందు నొకటిన్నరదినమనియు; పాడ్యమి; అష్టమి; చతుర్దశి; పూర్ణిమ అమావాస్య తిథులు క్షయకాలమందుదయమున పాడ్యమి అష్టములు ఐదుఘడియలుండిననువృద్ధియందు ౩ ఘడియలుండినను; వృద్ధిక్షయములు లేకయుండగా ౪ ఘడియలునుసాయంకాల మందుఁ సప్తమిత్రయోదశులలో క్షయవృద్ధి సామ్యములయందు గ్రహముగా ఆఱు మూడు, నాలుగు; ఘడియలు అష్టమిచతుర్థశులు కలిసియున్నతిథులును ఈచెప్పబడి నవన్నియు నిత్యానధ్యయనదినములని తా॥

శుక్లపక్షనైమిత్తికానధ్యయనదినములు

శ్లో॥ చైత్రమాఘిన షష్ఠయోరపి సదాశుక్లత్రితీయాశుచౌ ।
షష్ఠీపాదశమీత్విషోర్జ నవమీమాసే ద్వితీయాత్విషే ।
ఊర్జేమాస్యథ పంచమీతపసిచేత్సా సప్తమీ ద్వాదశీ ।
మాఘే భాద్రపదాదిషుత్రిషు శుచౌపౌషేసితైకాదశీః॥ ౪౧

తా॥ చైత్రశుద్ధతృతీయ; వైశాఖశుద్ధతృతీయ, ఆషాఢశుద్ధ షష్ఠి, దశమి ఏకాదశి, భాద్రపద శుద్ధతృతీయా, ఏకాదశి, ఆశ్వయుజ;శుద్ధద్వితీయ,శుద్ధనవమి;శుద్ధ ఏకాదశి, కార్తికశుద్ధపంచమి, నవమి ఏకాదశి; పుష్యశుద్ధఏకాదశి, మాఘశుద్ధసప్తమి ద్వాదశి, ఈ౧౬ తిథులున్నశుక్లపక్షమునందు నైమిత్తికానధ్యయన దినములని తా॥

కృష్ణపక్షనైమిత్తికానధ్యయన దినములు

శ్లో॥ తచ్ఛేషాస్తు సితేతరాశ్చ తిథయః షష్ఠిత్రయోదశ్యథో ।
యామ్యర్క్షంచ తపస్య కార్తికశుచిష్వేవ ద్వితీయాఇమాః ।
సంధ్యాగర్జిత మన్యకాలపతితావృష్టిశ్చ తిస్రోష్టకాః ।
రిక్తానధ్యయనేకృతోపనయనస్యాత్కర్మహీనార్తికృత్ ॥౪౨

టీ॥ తచ్ఛేషాః - యిదివరలో చెప్పినవాటికన్నమిగిలిన సితేతరాః - కృష్ణ పక్షసంబంధమయిన: తిథయః-తిథులు, షష్ఠీ—షష్ఠీతిథియు త్రయోదశీ - త్రయోదశితిథియు, అథ-పిమ్మట: యామ్యర్క్షం - త్రయోదశికిపూర్వమందువచ్చు భరణీ నక్షత్రమును, తపస్యకార్తికశుచిషు - తపస్య-ఫాల్గుణమాసము: కార్తిక — కార్తిక మాసము, శుచిషు - ఆషాఢమాసము, ఏషు - వీటియందు: ద్వితీయాః - విదియ లున్నూ: ఇమాః—ఈఐదున్నూ, కృష్ణపక్షమందు నైమిత్తికానధ్య యనములు, సంధ్యాగర్జితమపి-సంధ్యా—ప్రాతస్సాయం సంధ్యలు: గర్జితం - మేఘధ్వనియు: గర్జితానధ్యాయలక్షణ మెట్టులనినసూర్యోదయముకంటె పూర్వముజాముకాలములో సూర్యోదయాత్పరము రెండు ఘడియల కాలములోగా ఉరిమినచో నాడనధ్య యన మనవలయును.

గర్జితానధ్యాయనము

శ్లో॥ ఉదయాత్పూర్వయామేతు పరేతు ఘటికాద్వయమ్ ।
తస్మిన్ గర్జత్యనధ్యాయః పునస్సంస్కారమర్హతీతి ॥

అన్యకాలపతితా — అకాలమందువర్షించు (నకాలముకానికాలమందు) వృష్టిః వర్షము, [అకాలవృష్టిః] అకాలశ్చ

అకాలవర్షనిర్ణయము

శ్లో॥ అనూరాధర్షిసూరభ్య షోడశశ్చేదివాకరః।
యావచ్చరతి తత్కాల మకాల మనురబ్రవీత్ ॥

తా॥ అనూరాధ నక్షత్రముమొదలు ౧౬ పదునారునక్షత్రములయందు సూర్యుడుండగా వర్షించువర్షము అకాలవర్షమనంబడును.

తిస్రోష్టకదినసిద్ధయము

శ్లో॥ మార్గశీర్షేచపౌషేచ మాఘే ఫాల్గునఏవచ ।
కృష్ణాష్టమ్యశ్చ తిస్రోష్టాః పూర్వయా పరయా సహ ॥

తా॥ మార్గశీర్ష బ ౮-౮-౯ పుష్య బ ౮-౮-౯ మాఘ బ ౮-౮-౯ఫాల్గుణ ౮-౮-౯ క్రమముగా సప్తమి-అష్టమి-నవమి ఈమూడుదినములు త్రిస్రోష్టకలనితా ॥

(పైటీకకు సశేషము) రిక్తాః — చతుర్థినవమి, చతుర్దశి ౪-౯-౧౪ రిక్త తిథులు; అనధ్యాయాః-నిత్యనైమిత్తికానధ్యయనదినములు: ఏతేషు - వీటియందు చేయబడునుపనయనము: కర్మహీనార్తిక్కృత్ — కర్మహీనునిగాను దుఃఖప్రదున్నిగా మన్ను, స్యాత్ - అయ్యేని.

తా॥ ఆషాఢబహుళద్వితీయ, భాద్రపద బహుళత్రయోదశితః బహుళత్రయోదశికి పూర్వమేతిథియందు భరణీనక్షత్రమువచ్చుచున్న దోయాతిథిన్నికార్తికబహుళద్వితీయ, ఫాల్గునబహుళద్వితీయ, ఈ ౫ న్ను కృష్ణపక్షవైమిత్తికాధ్యయనములు వీనియందును: ఉదయసాయంకాలములయందును: ఉరిమేకాలమందును సూర్యుడు అనూరాధమొదలు: మృగశీర్షమువరకు ఈ ౧౯ నక్షత్రములయందు నుండగావర్షింపుచుండెనేని అట్టికాలమందును: పైజెప్పిన తిథోష్టకదినములయందును రిక్తతిథులయందును; పూర్వమందుఁజెప్పఁబడిన శుక్లపక్షినైమిత్తికాధ్యయనములయందును: వీనియందు నుపనయనముచేసినట్లైన చిన్నవాఁడు కర్మహీనుఁడగునని తా॥

(ఉపనయనకర్తలయొక్క నిర్ణయము)

శ్లో॥ పుంతాత్రింశ్చోపన యేత్పితైవహివటో స్తాతేవిదూరంగతే॥
చేద్బాలస్య పితామహస్సచనచే ద్భ్రాతా పితుస్సోపినో ॥
కర్తాసోదర ఏవసోపియదినో జ్ఞాతిశ్చకర్తాతదా ।
నోచేత్సోపి సగోత్రజ స్సకులజః కర్తావ్రతేయం క్రమః

తా॥ తండ్రి కుమారునికి ఉపనయనముచేయుట ప్రాముఖ్యము ఆ తండ్రి దేశాంతరమందున్నచో; తాతగారు అనగా తండ్రి తండ్రియు అతనులేనియుడల: తండ్రిసోదరులైన అన్నదమ్ములు అనగా పినతండ్రులు: పెదతండ్రులుఅధికారులు వారులేనియెడల పటుపుయొక్క అన్నగారు అధికారి అతనునులేనియెడల సగోత్రమందుపుట్టినవారుఅధికారులు వారున్నులేనియెడల సకులమందు పుట్టినవారుఅధికారులు యీ ప్రకారముగా ఉపనయనము చేయుటయందు ప్రాముఖ్యమని తా॥

[గోదానాదివేద వ్రతకాల నిర్ణయము]

శ్లో॥ మౌంజీబంధనకర్మతోథ విహితం పూర్వంచ గోదానతః ।
కర్తవ్యం క్రమశ శ్చతుష్టయ మిదం వేదవ్రతానమపి ।
చౌలే యత్కథితం తదత్ర కథితం వర్షవ్యవస్థాం వినా।
ప్రాప్తే షోడశవత్సరేతు విహితం గోదానకర్మైవతత్ ॥

శ్లో॥ (౪౪) [పదవిభాగము] మౌంజీబంధనకర్మతః। అథ। విహితం।పూర్వం, చ। గోదానతః। కర్తవ్యం। క్రమశ। చతుష్టయం । ఇదం । వేదవ్రతానాం । అపి। చౌలే యత్। కథితం, తత్। అత్ర। కథితం। వర్షవ్యవస్థాం। వినా। ప్రాప్తే।షోడశ వత్సరే తు। విహితం । గోదానకర్మ । ఏవ । తత్ ।

తా॥ వేదవ్రతములవఁగా - అగ్నేయప్రాజాపత్యసౌమ్య వైశ్వదేవ వ్రతములును. ఉపనయనాంతరమందు స్నాతకమునకు ముందుగాను సంవత్సరనియమము తప్ప యితరమైన చౌలకర్మకు చెప్పఁబడిన - అగ్నాదులయందు వేదవ్రతములను జేయవలయుననియు, ౧౬ వదునారవసంవత్సరమందు విధించబడిన కర్మస్నాతక వ్రతమనియు తాత్పర్యము.

— (సమావర్తనకాలము) —

శ్లో॥ నానావేదసమూహమంగసహితం చాధీత్య లబ్ధ్వా గురో ।
రాజ్ఞాం యజ్ఞసుతార్థిన స్స్యురథ తైః కార్యంసమావర్తనమ్
పూర్వాహ్ణేశుభవాసరే చరగృహంత్యక్త్వా చనందాష్టమీ।
రిక్తాపర్వదినత్రయాణిచ మృదుక్షిప్రస్థిరర్క్షేష్వపి ॥

శ్లో॥ [౪౫] (పదవిభాగము) నానావేదసమూహం। అంగసహితం। చ। అధీత్య లబ్ధ్వా। గురోః। అజ్ఞాం। యజ్ఞసుతార్థినః। స్యుః। అథ। తైః। కార్యం। సమావర్తనం పూర్వాహ్ణే। శుభవాసరే। చరగృహం త్యక్త్వా। చ। నందాష్టమీరిక్తాపర్వదినత్రయాణి చ: మృదుక్షిప్రస్థిరర్క్షేషు। అపి।

టీక॥ అంగసహితం- ఛందస్సు: కల్పము: వ్యాకరణము: జ్యోతిషము నిరుక్తము: శిక్షయను షడంగములతోగూడిన, నానావేదసమూహం - (చతుర్వేద సముచ్చయం] నాలుగువేదములగుంపును: అధీత్య - చదివి, గురోః - గురువు యొక్క, అజ్ఞాం - అజ్ఞను: లబ్ధ్వా - పొందిః యే - యెవరు: యజ్ఞసుతా - ర్థినః-యాగములనుకుమార్గనుగోరువారు, స్యుః - అగుచున్నారో; తైః- వారలచే: సమావర్తనం - సమావర్తనమనుకర్మ: పూర్వాహ్ణే - పూర్వాహ్ణమందు: (అనగాపూర్వభాగమందు, శుభవాసరే-శుభగ్రహవారమందు, చరగృహం - మేష కటక. తులా: మకరరాసులను: నందాష్టమీరిక్తాపర్వదినత్రయాణి - నందా - ౧-౬-౧౧ ఈనందతిథులు అష్టమీ - శుక్లకృష్ణ పక్షములయందుండుఅష్టమీతిథులు రిక్త-౪-౯-౧౪ ఈరిక్తతిథులు, పర్వ-పంచపర్వలు దినత్రయం-అవమ.

— (పంచపర్వలు) —

శ్లో॥ కృష్ణాష్టమీచతుర్దశ్యౌ చమావాస్యాచపూర్ణిమా ।
సంక్రాంతిః పర్వతిథయోగ్నిభిః పరికీర్తితాః ॥

టీ॥ కృష్ణాష్టమీ — కృష్ణపక్షాష్టమియు: చతుర్దశ్యపి - కృష్ణపక్షచతుర్దశియు: అమావాస్యాచ - అమావాస్యయు: పూర్ణిమా - పున్నమయు, సంక్రాంతి

సంక్రమణ ప్రవేశతిథియు పర్వతిథయః - పంచపర్వతిథులని, మునిభిః - ఋషీశ్వరులచేత,పరికీర్తితాః-చెప్పబడినవనుట.

(దినత్రయనిర్ణయము)

ముహూర్తసారే॥శ్లో॥ తిథీత్రయయుతో వారః తద్దినత్రయముచ్యతే। తిథిర్వారత్రయయుతం త్రిదుస్స్పృగ్దినసంజ్ఞకః॥ అత్రదినత్రయ శబ్దస్య అవమఇత్యుచ్యతే॥ కించ॥ ఏకస్మిన్వాసరే తిథిత్రయ సంయుతాయది అవమూహ ఇతిప్రోక్తః। వారత్రయయుతాతిథిః త్రిదినస్స్పృక్ ఇతిఖ్యాతః శుభకర్మసు నిందితాఇతి

తా॥ యాగకర్మలను కుమారులనుచోరెడివారు నాలుగువేదములను వేదాంగములనగాఱెడి వ్యాకరణము మొదలగు షడంగములనుజదివి గురువునానుజ్ఞనుబొంది సమావర్తనమనుపేరు గలకర్మను, చరరాసులగు - మేష-కర్కాటక-తులా-మకరరాసులును, పాడ్యమి, షష్ఠి: శుక్ల కృష్ణాష్టములను: పంచపర్వములను: అవమతిథులును, అమావాస్యను, వీనివిడచి: పగటిపూర్వయామమందును, శుభవారములయందును, చిత్ర, అనూరాధ, రేవతి,మృగశీర్ష, అశ్విని: పుష్యమి: హస్త, రోహిణి, ఉత్తరఫల్గుణి, ఉత్తరాషాఢ ఉత్తరాభాద్ర: ఈ పదకొండునక్షత్రములయందుసమావర్తనకర్మచేయవలయునని తా॥

శ్లో॥ మచిలీపట్టణే చల్లా లక్ష్మీనృసింహశాస్త్రిణాః
పూర్వకాలామృతం నామ ద్వితీయోబిందు రప్యభూత్॥

ద్వితీయబిందుస్సమాప్తః

అథ తృతీయబిందుప్రారంభః

(అత్రాదౌ వివాహప్రశంస)

శ్లో॥ ఆదౌస్వేప్సితదేవతాం గ్రహగణం సంపూజ్యకర్తా తదా। తారాచంద్రబలాన్వితే శుభదినే లగ్నే శుభేవాసరే। జ్యోతిశ్శాస్త్రవిదంప్రశాంత మనసంనత్వాయథాస్వంగురుం తాంబూలాదిసమర్ప్య తస్యతు వదేద్వధ్వా వరస్యాపిభమ్॥

శ్లో॥ (౪౬) [పదవిభాగము] ఆదౌ, స్వేప్సితదేవతాం, గ్రహగణం:సంపూజ్యకర్తా:, తదా: తారాచంద్రబలాన్వితే: శుభదినే:లగ్నే శుభేవాసరే జ్యోతిశ్శాస్త్రవిదం

ప్రశాంతమనసం । నత్వా యథా స్వం గురుం తాంబూలాది సమర్ప్య తస్య తు వదేత్ వధ్వా వరస్య అపి భమ్ ॥

టీక॥ ఆదౌ - ప్రథమమందు, స్వేప్సితదేవతాం - స్వ - తమయొక్క ఈప్సితదేవతాం - యిష్టదేవతలు, గ్రహగణం - సూర్యుఁడు మొదలగు గ్రహ సమూహమును, సంపూజ్య-బాగుగాపూజించి, తదా-ఆకాలమందు, కర్తుః-వివాహ కర్తైనవరునితండ్రికి, తారాచంద్రబలాన్వితే-తారాబల చంద్రబలములతోఁగూడిన, శుభదినే - పంచాంగశుద్ధిగలదినమందు, శుభవాసరే — మంచివారమున, ప్రశాంత మనసం - శాంతాంతఃకరణగల, జ్యోతిశ్శాస్త్రవిదం - జ్యోతిషముతెలిసిన, గురుం- గురువును, స్వం-తనసంబంధమైన, గురుంయథా-గురువునువలె, నత్వా-నమస్క రించి, తాంబూలాది - తాంబూలము మొదలగుదానిని, సమర్ప్య - యిచ్చి, వధ్వాః- వెళ్లికుమార్తెయొక్క, భం-నక్షత్రమును, వదేత్-చెప్పవలయును.

అ॥ వివాహప్రశంసను జెప్పుచున్నాడు.

తా॥ వివాహకర్తయగు వరునితండ్రివివాహప్రయత్నారంభమందు నిష్టదైవ మునుసూర్యాదినవగ్రహములకు భక్తిగలిగి పూజించి తనకు తారాచంద్రబలంబులు బాగుగనున్నరోజున శుభ దిన శుభలగ్న శుభవాసములయందు శాంతచిత్తుడగు జ్యోతిశ్శాస్త్రవేత్తను గురుభావముతో నమస్కరించి, తాంబూల దక్షిణాదులచేసంతు ష్టుంచేసి యాజ్యోతిష్కునకు కన్యావరుల నక్షత్రము దెలిపి మేమువచ్చిన లగ్నము నుబట్టి శుభాశుభఫలముల చెప్పవలయునని వివాహకర్త ప్రార్థించవలెనని తా॥

వివాహప్రశ్నకాల ఫలములు

శ్లో॥ పాపః పంచమగోవినష్ట తనయాంకుర్యాత్సజామిత్రగః ।
కన్యాం లగ్నగతోపరం నిధనగోహన్యాచ్చ కన్యావరౌ ।
చంద్రో ప్యష్టమగోథవారిపుగతఃప్రశ్నుర్విలగ్నాద్బలీ ॥
పశ్చాదష్టమవర్షతశ్చ పురతశ్సౌమ్యైర్నయుక్తేక్షితః ॥

శ్లో॥ [౪౭](పదవిభాగము) పాపః పంచమగః। వినష్టతనయాం। కుర్యాత్। సః। జామిత్రగః। కన్యాం। లగ్నగతః। వరం। నిధనగః। హన్యాత్। చ కన్యావరౌ। చంద్రః। అపి। అష్టమగః । అథవా రిపుగతః ప్రశ్నుః విలగ్నాత్ । బలీ పశ్చాత్ । అష్టమవర్షతః। చ పురతః సౌమ్యైః। నయుక్తేక్షితః ।

టీక॥ పాపః - పాపగ్రహము, ప్రశ్నుః - అడుగువానికి, విలగ్నాత్ - లగ్నముకంటె పంచమగోయది - పంచమస్థాన మందున్నటులయిన కన్యాం —

కన్యకను వినష్టతనయాం వినష్ట - నశించిన, తనయాం - కుమార్తుకలదానిగా కుర్యాత్ - చేయును, స ః- ఆపాపగ్రహము, జామిత్రగః - ప్రశ్నలగ్నమునకు నేడవయింటనున్నటులయిన, కన్యాం – కన్యకను, హన్యాత్ - చంపును, సపీవ - వాడే, లగ్నగతః - లగ్నమందున్నటులైన, వరాం - వరుని, హన్యాత్ - చంపును, నిధనగః-అష్టమమందున్నచో, కన్యావరౌ - కన్యావరులును, హన్యాత్- చంపును, చంద్రోపి-చంద్రుడున్ను, బలి - బలవంతుడగుచు, అష్టమగః-అష్టమం దున్నచో, అథవా-లేక, రిపుగతః—అరవఇంటనున్నచో, సౌమ్యైః—శుభగ్రహముల తో, యుక్తేక్షితః-కూడబడినవాడును, చూడబడినవాడును, నచేత్-కానియెడల, పశ్చా త్-వివాహానంతరము, అష్టమవర్షతః-ఏనిమిదోవసంవత్సరముకరకె, పురతః-ముం దుగా [ఎనిమిదిసంవత్సరముల లోపుగానుండుట] కన్యావరౌ-కన్యావరులను హన్యా త్—చంపును.

అ॥ రెండుశ్లోకములచే నడిగినలగ్నమునుపట్టి ఫలా ఫలములను జెప్పు చున్నాడు.

తా॥ అడిగినలగ్నమునకైదవయింట పాపగ్రహ ముండినటులైన వివాహ కన్యను మృతపుత్త్రులు కలదానిగా జేయును: యేడవయింటనున్న పక్షమందుఁగన్య మనశింపజేయును. పృచ్ఛలగ్నమందున్నట్లయిన వరుని నశింపజేయును యెనిమిదవ యింట నున్నటులైన కన్యావరులనశింపజేయును. మఱియు చంద్రుడు పృచ్ఛక లగ్నమునకు యెనిమిదవయింటను ఉ వ యింటను శుభగ్రహములతోఁగూడి యున్నను, జూడబడినను, కన్యావరులవివాహమైనపిదప యెనిమిదిసంవత్సరములకు ముందుగానే నశింపజేయునని తా॥

(వివాహప్రశ్నకు శుభఫలములు)

శ్లో॥ లగ్నాత్పంచమసంస్థితౌ గురుబుధౌ వధ్వాస్సుపుత్రప్రదౌ
శుక్రః పూర్ణనిశాకరశ్చ బలినౌ తస్యాశ్చ కన్యాప్రదౌ ।
ఏతే లగ్నగతావరస్య సుఖదాః స్త్రీరత్నలాభప్రదాః ।
జామిత్రేయది సంస్థితాస్తుయువతేః పుంరత్నలాభప్రదాః ॥

శ్లో॥ [ఖల] [పదవిభాగము] లగ్నాత్। పంచమసంస్థితాగురుబుధౌ। వధ్వాః సుపుత్రప్రదౌ। శుక్రః। పూర్ణనిశాకరః। చ। బలినౌ। తస్యాః। చ। కన్యాప్రదౌ। ఏతే। గతాః। వరస్య సుఖదాః। స్త్రీరత్నలాభప్రదాః। జామిత్రే। యది। సంస్థితః। తు। యువతేః। పుంరత్నలాభప్రదాః ॥

టీక॥ గురుబుధౌ-గురుబుధులు, లగ్నాత్ – ప్రశ్నలగ్నముకంటె: పంచ సంస్థితౌ-పంచమందున్నవారగుచు: వధ్వాః - కన్యకకు: సుపుత్రప్రదౌ – యోగ్యమగుపుత్త్రులనిచ్చువారగుదురు: శుక్రః - శుక్రుఁడు: పూర్ణనిశాకరశ్చ - పూర్ణచంద్రుడున్నూ, బలినౌ-బలవంతులగును: పంచమమందున్నచో, తస్యాః - కన్యకకు, కన్యాప్రదౌ - స్త్రీసంతానమునిచ్చును. ఏతే - గురుబుధశుక్రపూర్ణచంద్రులు వీరిలో వకరయినా. లగ్నగతాశ్చేత్ - లగ్నమును బొందినటులయిన, వరస్య - వరునకు - సుఖదాః - సుఖమునిచ్చెదరు. స్త్రీరత్నలాభప్రదాః - శ్రేష్ఠమయిన స్త్రీప్రాప్తిని కలుగజేసెదరు:జామిత్రే-ప్రశ్నలగ్నమునకేడవయింట, సంస్థితశ్చేత్ ఉన్నచో, యువతేః-పెళ్ళికుమార్తెకు: పుంరత్నలాభప్రదాః–శ్రేష్ఠమగు పురుషుని కలుగజేసెదరు.

తా॥ అడిగినలగ్నమునకైదవయింట గురుబుధులుండినట్లయిన కన్యకనుసుపుత్త్రవంతురాలిని జేయుదురనియు: శుక్రపూర్ణచంద్రులు బలవంతులై ౫ ఉనున్న పక్షమునకన్యకను స్త్రీసంతానముకలదానిగా చేయుదురనియు, మరియునీచెప్పఁబడిన బుధ, గురు: శుక్ర, చంద్రులలోనొకరైననులగ్నమందున్నపక్షమునవరునికిమిక్కిలి సుఖమును సకలలక్షణ సంపన్నురాలగు స్త్రీ నిన్నియిత్తురనియు: పృచ్ఛకలగ్నమునకు ౭ ౬ పైగ్రహములున్నచోయీకన్యకకు రూపయౌవన విద్యావినయ సంపన్నుడైనవరుడు సంభవించునని తాత్పర్యము.

(కన్యకను వివాహమునకు నిశ్చయించుట)

శ్లో॥ ఏవంసత్సమయం విచార్యమనసా శ్రీవేంకటేశం స్మరన్ ।
కన్యాదాతృగృహం ప్రవిశ్యసహితై స్సంభాష్యకన్యవతాం
కన్యాం శీలగుణాన్వితాం సకులజాంనక్షత్రరాశ్యాదిభి ।
స్సర్వైస్తైరనుకూలినీంచ వరయేత్స్వర్ణాదినాలంకృతామ్॥

అవ. కన్యకను వివాహమునకు నిశ్చయించెడి క్రమమును జెప్పుచున్నాడు.

తా॥ రుక్రిందజెప్పఁబడినప్రకారము శుభలగ్నమునువిచారించి మనమున నిష్టదైవంబునుస్మరింపుచుఁ గన్యకనిచ్చువారి గృహమును బ్రవేశించి:వారితో సంభాషించి నిదానవతియై:సాముద్రికశాస్త్రమందుఁజెప్పబడినలక్షణములతోఁగూడినదై తమకులమందుఁబుట్టినదై నక్షత్రరాశిగ్రహ మైత్రాదులచే ననుకూలవతియైబంగారు ముత్యములు: పగడములు యివిమొదలైనవానిచే నలంకరింపఁబడినదై యున్నకన్యకను వరునికిఁదండ్రి నిశ్చయింపవలెను.

— (వివాహసంవత్సరనిర్ణయము) —

శ్లో॥ జాతాత్సప్తదశాబ్దతోఽథ విషమే ష్వబ్దేషు పుంసాం శుభో ।
గోదానాహ్వాయకర్మలోపకరణేచే త్పంచమాబాదిషు ।
కన్యానాం సమవత్సరేషు విహితః పాణిగ్రహః పుత్రిక ॥
జ్ఞాతా ద్వాదశవత్సరాత్తునియమో నేయం వ్యవస్థాపరే ॥

అవ. వివాహముఁ జేయఁదగినసంవత్సరములఁ జెప్పబడును.

తా॥ పుట్టిన ౧౬ వ సంవత్సరము మొదలుకొని బేసిసంవత్సరములయందును, గోదానప్రతము చేయనిపక్షమందు ఐదువ సంవత్సరము మొదలు బేసి సంవత్సరములయందుఁ బురుషులకు వివాహయోగ్యంబనియు మఱియు స్త్రీలకు సరి సంవత్సరములయందు వివాహము పుత్రిప్రదమనియును, ౧౦ సంవత్సరములకు పైన రజోదర్శనసమయమౌటవలన చేసినసంవత్సరములయందు జేయవచ్చును.

— ద్వితీయవివాహయోగ్యకాలము —

శ్లో॥ ఉద్వాహాత్సమనంతరం యది పునః పాణిగ్రహేచ్ఛుర్భవే।
త్తద్వర్షాద్యసమాబ్దఏవశుభదస్తస్యాన్యపాణిగ్రహః ।
స్యాత్పత్న్మృతవత్సరాదివిషమే వర్షే వివాహశ్శుభో ।
యుగ్మాబ్దే త్వశుభప్రదోపి విషమే మాసీతి కేషాంమతమ్॥

శ్లో॥ (౩౧) [పదవిభాగము] ఉద్వాహాత్। సమనంతరం। యది। పునఃపాణిగ్రహేచ్ఛుః। భవేత్। తద్వర్షాత్। అసమాబ్ద। ఏవ। శుభదః। తస్యాః।అన్యపాణిగ్రహః స్యాత్। పత్న్మ। మృతవత్సరాదివిషమే। వర్షే। వివాహః, శుభః। యుగ్మాబ్దే। తు।అశుభప్రదః। అపి। విషమే। మాసి। ఇతి। కేషాం। మతం.

టీక॥ ఉద్వాహాత్ - వివాహముకంటే, సమనంతర - వెంటనే, యః - యేపురుషుఁడు, పునః - తిరికి, పాణిగ్రహేచ్ఛుః - వివాహముకోరినవాడు: భవేద్యది - అయినట్లులయిన, తద్వర్షాద్యసమాబ్దఏవ - ఆసంవత్సరముమొదలుబేసి సంవత్సరములయందే, తస్య - ఆరెండవవివాహముచేసుకొనువానికి, అన్యపాణిగ్రహః - మఱియొకస్త్రీనివివాహముచేసుకొనుట, శుభదః—శుభకరమైనది, స్యాత్- అగును, పత్న్మృతవత్సరాదివిషమే భార్యచనిపోయినసంవత్సరముమొదలుబేసిసంవత్సరమందు, వివాహః-వివాహము, శుభః-మంచిది, యుగ్మాబ్దేతు - సరిసంవత్సరములయందు, అశుభప్రదః-మంచిదికాదు, విషమె—బేసిదైన, మాసి - మాసమందు

శుభప్రదః - శుభమునిచ్చును, ఇతి - అని, కేషాం - కొందరియొక్క, మతం- అభిప్రాయము.

— అత్రి విశేషము —

శ్లో॥ అపుత్రిణీమృతాభార్యా తస్యాభర్తుర్వివాహకం ।
యుగ్మాబ్దేయుగ్మమాసేవా కుర్యాచ్చేచ్ఛుభదోమతః ॥
ప్రజాపత్యాంచభార్యాయాం మృతాయాంబ్రాహ్మణస్యతు।
విషమాబ్దేతుకర్తవ్యో వివాహశ్శుభకృద్భవేత్ ॥

తా॥ భార్యపుత్రసంతానము లేక చనిపోయినచో ఆచిన్నదావి పెనిమిటికి వివాహము సరిసంవత్సరమందు సరిమాసమందు చేయుటమంచిది, పుత్రసంతానముగలిగిన ఆమెచనిపోయినచో బేసి సంవత్సరములయందు వివాహముచేయుటశుభప్రదము.

అవ. రెండవవివాహమునకు తగినకాలముచెప్పఁబడును.

తా॥ వివాహమైనతర్వాత భార్య జీవించియుండగా తిలిగి వివాహముకోరువాఁడు, ప్రథమ వివాహసంవత్సరము మొదలు బేసి సంవత్సరములయందునుభార్య చనిపోయినవెనుక చనిపోయినది మొదలు బేసి సంవత్సరములయందును. కొందరి మతానుసారముగా సరిసంవత్సరములలో బేసినెలలయందును ద్వితీయాదివివాహము చేయఁదగినదితాత్పర్యము, మఱియుఇచ్చట భార్యపుత్రహీనురాలై మృతినొందినచో సమవర్షములయందు సమమాసములయందుచేయ తగుననియు, మఱియు అస్త్రీ పుత్రవంతురాలై మృతినొందినచో బేసి వర్షములయందే వివాహము చేయవలయుననియు కొందరియభిప్రాయమని తా॥ .

వివాహయోగ్యమాస నిర్ణయము

శ్లో॥ కుంభాజోక్షనృయుగ్మతౌళిసదనే ష్వర్కేస్థితే ఫాల్గునే ।
మాఘేమాధవశుక్రయోశ్చ శుభదస్తూర్జద్వయే మధ్యమః,
చైత్రేమీనగతే ధనుర్మృగగతే పౌషేచయుగ్మాన్వితే ,
ప్యాషాఢేనశుభోధనుర్ఘటయుతే ప్యర్కే వివాహశ్శుభః ॥

శ్లో॥ [౫౨] [పదవిభాగము] కుంభాజోక్ష నృయుగ్మతౌళిసదనేషు। అర్కే। స్థితేఫాల్గునే। మాఘే। మాధవశుక్రయోః। చ। శుభదః। తు। ఊర్జద్వయే మధ్యమః। చైత్రేమీనగతే। ధనుర్మృగగతే పౌషే। చ। యుగ్మాన్వితే। అపి ఆషాఢే। నశుభః। ధనుర్ఘటయుతే। అపి। అర్కే। వివాహః శుభః ॥

టీక॥ అర్కే - సూర్యుడు, కుంభాజోక్షన్యయుగ్మతౌశిసదనేషు, కుంభ - కుంభము, అజ - మేషము, ఉక్ష -- వృషభము, న్యయుగ్మ - మిథునము, తౌశి - తుల, ఏతేషు - ఈ, సదనేషు - రాసులయందు, అర్కే - సూర్యుడు, స్థితే సతి- ఉన్నవాడగుచుండగా, ఫాల్గునే-ఫాల్గునమాసమందు, మాఘే - మాఘమాసమందు మాధవశుక్రయోః-వైశాఖజ్యేష్ఠమాసములయందు వివాహః-వివాహము,శుభదః-శుభ మునిచ్చును, ఊర్జద్వయే-కార్తికమార్గశీర్షమాసములయందు, మధ్యమః-మధ్యమము అర్కే--సూర్యుడు, మీనగతే-మీనరాశినిబొందియుండగా, చైత్రే-చైత్రమాసంబున ధనుర్మృగగతే -- ధనుర్మకరములమ బొందియుండగా, పౌషేమాసి - పుష్యమాస మందు, యుగ్మాన్వితే-మిథున మందుండగా ఆషాఢే - ఆషాఢమాసమందు, నశుభ ప్రదః-శుభమునివ్వడు, అప్రకారమాపస్తంబులవారు చెప్పియున్నారు. ఉత్తమంచ నైదాఘమితి ఆషాఢము మొదలు మూడుమాసములు నిషేధమగుటవల్ల ధనుర్మకర ములయందుండగా పుష్యమాసము కంటే నితరమాసములుకూడును సూర్యుడుమీన మందుండగా చైత్రమాసమందు గూడదమనిషేధము. వింధ్యపర్వతమునకుత్తరదేశ మునకే. దక్షిణదేశమునకుకాదు, వింధ్యోత్తరదేశములయందును కళింగవంగ సింధు దేశములకే మీనచైత్రమంతయు నిషేధము. మిగతదేశములకు మీనాయనగతుడగు చుండగా నిషేధములేదు. అప్రకారము దక్షుడుచెప్పియుండెను.

(మీనచైత్రే దోషనిర్ణయము)

శ్లో॥ మేషాయనప్రవేశేతుతదారభ్య ప్రయత్నతః । వివాహంశుభ మిచ్ఛంతిగర్గకశ్యపదేవతాః । మీనచైత్రే మహాదోషః కళింగేవంగసింధుషు । వివాహంవర్జయేత్తత్ర చాన్యేషుతు శుభప్రదః ॥

పరాశర సంహితాయాంచ

శ్లో॥ వింధ్యస్య దక్షిణేదేశే మీనచైత్రేశుభావహః । తస్యాస్యా త్సౌమ్యభాగేతు మేషచైత్రేశుభావహః । వివాహే మీన చైత్రేతు యావన్మేషం విశేద్రవిః తావద్వివాహాదికంకర్మ కుర్యా ద్వింధ్యస్యదక్షిణ ఇత్యుక్తత్వాత్ ॥

అవ వివాహవిషయమై శుభాశుభమాసములని చెప్పబడును.

తా॥ మేష, వృషభ, మిథున తులా కుంభరాసులయందు సూర్యుడుండగాను సూర్యుడు పుష్యమాసముకంటె నితరమాసములయందుధనుర్మకరములబొందియుండ

గాను వైశాఖ జ్యేష్ఠమాఘ ఫాల్గున మాసములయందును వివాహముచేయుటమంగళ కరమనియు కార్తిక; మార్గశీర్ష మాసములయందుఁజేయుట యల్పఫలదంబనియు, సూర్యుఁడు పుష్యమాసమందు ధనుర్మకరరాసులయం దుండఁగాను, నాషాఢమాస మందు మిథున కర్కాటకరాసులయం దుండఁగాను వివాహముచేయుట యమంగళ కరమనియు. సూర్యుఁడు చైత్రమాసమునందు మీనరాశియందుండఁగా గలిగెడు దోషము వింధ్యపర్వతోత్తరదేశమునగాని, దక్షిణదేశమునకులేదు గాన, దక్షిణదేశ స్థులు మీనచైత్రమందు మేషాయన ప్రవేశమైనను వివాహముజేయవచ్చునని తా॥

— వివాహనిషిద్ధతిథి నిర్ణయము —

శ్లో॥ మాసాంతే దినపంచకే పితృతిథౌ రిక్తాష్టమీ ద్వాదశీ ।
షష్ఠి విష్టిషువా దినోత్తరదశే సాయంతనేఽహర్ముఖే ॥
మాసాదౌనవమార్ధ రాత్రిదినకృత్కామప్రదోషేషువా ॥
మన్వాదౌచ యుగాదివర్జదివసే పాణిగ్రహో నిందితః ॥

శ్లో॥ [౫౩] [పదవిభాగము] మాసాంతే । దినపంచకే । పితృతిథౌ । రిక్తాష్టమీ ద్వాదశీ షష్ఠీవిష్టిషు। వా। దినోత్తరదశే। సాయంతనే। అహర్ముఖే। మాసాదౌ। నవ మార్ధరాత్రి దినకృత్కామప్రదోషేషు । వా। మన్వాదౌ । చ । యుగాదివర్జదివసే । పాణిగ్రహః॥ నిందితః॥

అవ॥ వివాహనిషిద్ధకాలముల జెప్పుచున్నాడు.

తా॥ కృష్ణైకాదశిమొద లమావాస్యవఱకును, పితృతిథులయందును, అష్టమి, ద్వాదశి, షష్ఠియందును, భద్రాకరణమందును, దినోత్తరభాగమనఁగా మూడవజామునందును, సాయంకాలమనగా ౨౬ ఘడియలు మొదలు ౪ ఘడియలును, ప్రభాత సమయమందును, శుద్ధ ౧ పాడ్యమియందును, ౩ మూడుతిథులు గూడిన దినమందును, సగము రాత్రివేళయందును; ౧౪ మన్వాదులయందును; ౪ యుగాదులయందును; ముందు జెప్పఁబడిన వర్జదివసములయందు వివాహము చేయగూడదు.

— వివాహవార నక్షత్ర నిర్ణయము —

శ్లో॥ శుక్రార్కేందుజవాసరేషు శుభదో మందార్కయోర్మధ్యమ
శ్చోద్వాహః కుజవాసరే విధసదస్సోమే సపత్నీప్రదః ।
రేవత్యుత్తరరోహిణీకర పితృస్వాతీందు మిత్రాసురే ।
పావాన్వితే పాపవేధహితే పాణిగ్రహశ్శోభనః ॥

శ్లో॥ (౫౪) [పదవిభాగము] శుక్రార్కేందుజవాసరేషు।శుభదః।మందార్కయోః మధ్యమః। చ। ఉద్వాహః। కుజవాసరే। నిధనదః। సోమే । సపత్నీప్రదః । రేవత్యుత్తరరోహిణీకృత్తికాపిత్రస్వాతీందుమిత్రాసురే పాపానన్విత పాపవేధరహితే: పాణిగ్రహః। శోభనః—

అవ. వివాహమునకు యోగ్యాయోగ్య వారనక్షత్రముల జెప్పుచున్నాఁడు.

తా॥ బుధ గురు శుక్రవారము లుత్తమంబులు. ఆదిత్య శనివారములుమధ్యంబులు: భౌమవారము మరణప్రదంబు, సోమవారము పునర్వివాహప్రదము మఱియు, రోహిణి, మృగశిర: మఘ: ఉత్తర: హస్త, స్వాతి: అనూరాధ, మూల ఉత్తరాషాఢ: ఉత్తరాభాద్ర, రేవతి: వీనిలోపాపగ్రహములేని నక్షత్రమందు, పాపగ్రహవేధలేని నక్షత్రమందును వివాహముచేయుట యుక్తమని తా॥

వివాహమునను నిషేధ కాలములు

శ్లో॥ ఆర్ద్రాదా వనిలాంతఋక్షదశకే సూర్యేసితేవాగురౌ ।
సింహస్థేప్యధవాతదంశకగతే పూర్వేదశే పారిఘే ।
ఉద్వాహో న శుభః స్వజన్మనిధనే మాసేచరాశౌగృహే ।
దంపత్యోరపిజన్మకర్మ నిధనాద్వ్యక్షేషు సప్తస్వపి ॥

శ్లో॥ (౫౫)(పదవిభాగము) ఆర్ద్రాదౌ: అనిలాంతఋక్షదశకె, సూర్యే, స్థితే। వా। గురౌ। సింహస్థే। అపి। అథవా। తదంశకగతే। పూర్వే। దశే । పారిఘే, ఉద్వాహః। న। శుభః స్వజన్మనిధనే। మాసే । చ। రాశౌ। గృహే । దంపత్యో।అపి జన్మకర్మ నిధనాద్వ్యక్షేషు । సప్తసు। అపి

టీక॥ సూర్యే—సూర్యుడు। ఆర్ద్రాదౌ — ఆరుద్రమొదలు, అనిలాంత - స్వాతి అంతముగాగల: ఋక్షదశకే, పదినక్షత్రములయందు: స్థితే - యుండగా: యీవచనముచే సూర్యుడు ఆర్ద్రానక్షత్రముయొక్క నాల్గవపాదముమొదలు స్వాతి యొక్క అంతమువరకు: గురౌ-బృహస్పతి: సింహస్థే - సింహరాశియందుండగా

అత్రవిశేషము

శ్లో॥ జ్యేష్ఠమాసే యదాసూర్యే శుక్రర్క్షే చార్ధభాగభాక్
వివాహాదిశుభంకార్యం కేచిదాహుః త్రియోంశకాఇతి ।

అథవ-లేక, తదంశకగతే—ఆసింహాంశనుబొందియుండగా: పారిఘే - పరిఘనామ యోగసంబంధమైన: పూర్వే - మొదటిదైన: దశే — సగమునందు, ఉద్వాహః -

వివాహము: నశుభః—మంచిదికాదు: స్వజన్మనిధనే - తనజన్మమాసముమొదలైన ఎనిమిదవదైన మాసె-మాసమందుజన్మమాసమనఁగా

జన్మమాసనిర్ణయము

శ్లో॥ జన్మర్క్షదినమారభ్య త్రింశద్దినమతః పరం ।
జన్మమాసమితిప్రాహుర్మనయస్సత్వవాదినః॥

తా॥ పుట్టినదినము మొదలు ముప్పదిదినములు మాసమనఁబడును.

స్వజన్మరాశౌ—జన్మరాశిమొదలుయెనిమిదవరాశియందు: గృహే — తనజన్మలగ్నము మొదలు యెనిమిదవలగ్నమందు దంపత్యోః- దంపతులయొక్క: జన్మకర్మనిధనత్వృక్షేషు — జన్మకర్మసాంఘాతిక వైనాశికమానసికసాముదాయిక నైధనములను నక్షత్రము—ఏడునక్షత్రములయందు. నశుభః-మంచిదికాదు.

అవ॥ వివాహ నిషేధకాలముల జెప్పుచున్నాడు.

తా॥ సూర్యుఁడార్ద్రా నాల్గవపాదముమొదలు స్వాతినాల్గవపాదము వఱకుండినను: బృహస్పతి సింహరాశి యందైనను:ఈరాశ్యంశ యందైనమండగాను,పరిఘనామయోగ పూర్వార్ధ మందును జన్మమాసమనఁగాజన్మించినదినముమొదలు౩ందిన మాసయందును, జన్మమాసమున కెనిమిదవమాసమందును, జన్మరాశి కెనిమిదవరాశి యందును: జన్మలగ్నమున కెనిమిదవలగ్నమందును౩ శ్లోకమందుఁజెప్పఁబడినజన్మ కర్మాదినక్షత్రములయందును వివాహముఁజేయతగదు.బృహస్పతిసింహరాశి యందుఁడగావింధ్యోత్తరదేశస్థులకేవివాహనిషేధము తక్కినదేశస్థులకానిషేధము లేదు.

గురు శుక్రచంద్రులకు బాలత్వాది నిర్ణయము

శ్లో॥ శుక్రశ్శక్రదిగుద్గత స్త్రీదివసే బాలోదశాహే పరే ।
షష్ఠేవృద్ధఇతి క్రమాద్దశదినే పంచాహమేవాథవా ।
పక్షే చోభయతో గురుః పరమతం శుక్రేజ్యయోస్తద్వయే ।
పంచాహంతు దినత్రయేర్థదివసే వృద్ధశ్శిశుస్స్యాచ్ఛశీ ॥

శ్లో॥ [౫౬] [పదవిభాగము] శుక్రః। శక్రదిగుద్గతః త్రిదివసే। బాలః।దశాహేపరే షష్ఠే। వృద్ధః। ఇతి క్రమాత్ । దశదినే పంచాహం। ఏవ అథవా పక్షే। చ ఉభయత గురుః। పరమతః శుక్రేజ్యయోః తద్వయె పంచాహం । తు దినత్రయె అర్ధదివసే వృద్ధః శిశుః స్యాత్ శశీ

టీక॥ శుక్రః—శుక్రుఁడు, శక్రదిగుద్గతః — తూర్పుదిక్కున ఉదయించినవాఁడై; త్రిదివసే - మూడుదినములయందు, బాలః - బాలుడు; భవతి - అగు

చున్నాడు; పరే- పశ్చిమదిక్కు- యందు, దశాహే - పదిదినములయందు బాలః - బాలుడు; ఇతి - ఈప్రకారము, క్రమాత్ - క్రమముగా, పక్షే - పదునైదు రోజులు వృద్ధః-వృద్ధుడు: తూర్పునందు: దశదినే - పదిరోజులు, ప్రథమట వృద్ధ వృద్ధుడు: అథవా—లేకున్న: ప్రథమట పంచాహమేవ, ఐదురోజులే వృద్ధుడనుట, గురుః - బృహస్పతి: ఉభయతః - ఉదయాస్తమయములయందు పక్షే - పదు నైదురోజులు, బాలః - బాలుడు, వృద్ధః - వృద్ధుడు, శక్రేజ్యయోః - శుక్ర బృహస్పతులకు: తద్వత్ - ఆయద యాస్తమయములయందు పంచాహం - ఐదుదినములు బాలత్వవృద్ధత్వములని పరమతం-కొందరిమతము, శశీ-చంద్రుడు, దినత్రయే - మూడుదినములు, వృద్ధః-వృద్ధుడు, అష్టదివసే - ముప్పది ఘడియలు శిశుః-బాలుడు,

శ్లో॥ చతుర్దశ్యంత్యగశ్చంద్రః సకృదస్తమయంవ్రజేత్ ।
అమావాస్యాంతగౌ సూర్య చంద్రౌ రాశ్యాదిభిస్సమౌ ।
అంతే ప్రతిపద సూర్యాన్నిర్గతి శ్చోదయంగతః ॥
అని ప్రమాణము

అవ॥ గురు శుక్రచంద్రుల వృద్ధత్వబాలత్వముల నిర్ణయము-

తా॥ శుక్రుఁడుతూర్పుదిక్కునుదయించిన యుదయానంతము ౩ దినములు బాలుడును పశ్చిమంబున నుదయించిన ౧౦ దినములు బాలుడును: తూర్పునస్త మించిన నస్తమయమునకు ముందు ౧౫ దినములు వృద్ధుడును: పశ్చిమంబునస్త మించిన ౧౫ దినములు వృద్ధుడును: నొకపక్షమున పశ్చిమందున నైదుదివసంబులు వృద్ధుడును బృహస్పతియుదయించిన ౧౫ దినములు బాలుడును అస్తమించిన ౧౫ దినములవృద్ధుడును కొందఱియభిప్రాయము. గురుశుక్రుల కుభయులకు నుదయిం చిన నస్తమించిన ౫ నైదుదినములు బాలత్వ వృద్ధత్వములనియును చంద్రుఁడు కృష్ణద్వాదశి మొదటి ఘడియమొదలు చతుర్దశ్యంత్య ఘడియలవరకు వృద్ధుడును: శుద్ధపాడ్యమి తుదిఘడియమొదలు విదియ ౩౦ ఘడియలవరకు బాలుడని తా॥

చంద్ర గురుశుక్రాస్తమయఫలము

శ్లో॥ శుక్రార్క్యేందుషు చాస్తగేషు నిధనంప్రాప్నోతిశీఘ్రంవరో
బాలేషు వ్యభిచారిణీచ యువతిర్వృద్ధేషు సత్పుత్రిషు
కన్యామృత్యుగతా వివాహసమయే వ్రాత్యోవ్రతేవాభవే ।
క్షీణంతం సువనంవినైవ నశుభం సర్వేషు కర్మస్వపి ॥

శ్లో॥ [౫౮] [పదవిభాగము] శుక్రార్యేందుషు । చ । అస్తగేషు । నిధనం । ప్రాప్నోతి। శీఘ్రం । వరః। బాలేషు। వ్యభిచారిణీ। చ। యువతిః। వృద్ధేషు। సత్సు త్రిషు। కన్యా । మృత్యుగతా । వివాహసమయే। వ్రాత్యఃప్రేతే॥ వా। భవేత్।సీమంతం। సవనం। వినా। ఏవ। న। శుభం । సర్వేషు। కర్మసు అపి

టీక॥ వివాహసమయే - వివాహకాలమందు । శుక్రార్యేందుషు - శుక్ర గురుచంద్రులు: త్రిషు — ముగ్గురు, అస్తగేషుసత్సు - అస్తమానమును పొందియుండగా, యువతిః - ఆడుది వ్యభిచారిణీ - వ్యభిచారముగలది స్యాత్ - అగును. వృద్ధేషు - వృద్ధులైయుండగా, కన్యా—కన్యక; మృత్యుగతా - మృత్యువుకలది, భవేత్ - యగును, ప్రేతే-ఉపనయనమందు, వ్రాత్యః- సంస్కారములేనివాడు; భవేత్ - అగును సీమంతం — సీమంతమునున్నూ, సవనం - పుంసవనమున్నూ, వినా - వదలి, సర్వే - సమస్తమైన; కర్మస్వపి - కర్మలయందు; శుభం-శుభము, నైవ-లేదు.

శ్లో॥ నింద్యస్యదక్షిణేదేశే వృద్ధ బాల్యేపి తేజ్యయోః ।
త్రిదినం వర్జయిత్వాతు తతః కుర్యాత్తు శోభనం॥

అవ॥ మౌఢ్యకాలఫలములఁజెప్పుచున్నాడు.

తా॥ చంద్ర గురుశుక్ర మూఢములయందు వివాహమైన వరుఁడుశీఘ్రమున మృతినొందిదుననియు; వీరు బాలురైయున్న వివాహమైనకన్యరంకులాడియగుననియు: వృద్ధులైయున్నకన్యక మృతినొందుననియు, సీముగురీవ్రకారముండగా నుపనయనమైనవాడు వ్రాత్యుడనియు, మానవనియమముగల సీమంతాదులవిడచియన్యములైన సర్వకర్మలకునిషేధము. వింధ్యపర్వత దక్షిణదేశస్థులకు గురు శుక్రులు వృద్ధత్వ బాలత్వములోనున్న ౪ దినసంఖ్యం బరిత్యజించి: మిగిలినదినములలో చేయవచ్చునని కొందఱి యభిప్రాయము.

త్రిజ్యేష్ఠస్వరూపనిర్ణయము

శ్లో॥ జ్యేష్ఠే మాసికరగ్రహోసశుభకృత్ జ్యేష్ఠాంగనాపుత్రయోః
జ్యేష్ఠే మాస్యపిజాతయోశ్చ యదినాజ్యేష్ఠోడుసంభూతయోః
దంపత్యోర్యది యేనకేనవిధినా జ్యేష్ఠాత్రయం చాస్తిచే।
త్రిజ్యేష్ఠా హ్యయదోషదోహిసతతం నాప్యాద్యగర్భద్వయే।

శ్లో॥ [౫౮] [పదవిభాగము] జ్యేష్ఠే। మాసి। కరగ్రహః। న । శుభకృత్ । జ్యేష్ఠాంగనాపుత్రయోః। జ్యేష్ఠే। మాసి। అపి। జాతయోః। చ । యది । వ్యాష్టోడు సం

భూతయోః । దంపత్యోః । యది । యేన । కేన । విధినా । జ్యేష్ఠాత్రయం । చ । అస్తి చేత్ । త్రిజ్యేష్ఠాహ్వయదోషదః । హి । సతతం । న । అపి । ఆద్యగర్భద్వయే ॥

టీక॥ జ్యేష్ఠే - జ్యేష్ఠమను, మాసి - మాసమందు, జ్యేష్ఠాంగనాపుత్రయోః- జ్యేష్ఠకన్యక జ్యేష్ఠపుత్రులకు, కరగ్రహః-వివాహము, నశుభకృత్-మంచిదికాదు. జ్యేష్ఠే - జ్యేష్ఠమును, మాసి - మాసమందు, జాతయోరపి - పుట్టినవారకు, జ్యేష్ఠోడుసంభూతయోర్యది - జ్యేష్ఠానక్షత్రమందుపుట్టినవారలైనచో, నశుభకృత్- శుభముచేయదు, యేన - యె, కేన - ఏ, విధినా — ఏప్రకారముచేత, దంపత్యోః- దంపతులకు జ్యేష్ఠాత్రయం- మూఁడుజ్యేష్ఠములు, అస్తి చేత్ - ఉండినచోఁ, త్రిజ్యేష్ఠాహ్వయదోషదః — త్రిజ్యేష్ఠయనుదోషమునిచ్చును, హి - ప్రసిద్ధము, సతతం- యెల్లప్పుడు, ఆద్యగర్భద్వయే—మొదటిగర్భద్వయమునందు, న-వివాహముకూడదు

శ్లో॥ ఆద్యగర్భద్వయోర్యత్రివివాహం కారయేద్యది ।
మాసాధిపతి మిత్రత్వవశాదత్ర శుభావహః ।
వివాహాయదికర్తవ్య శ్చాద్య గర్భద్వయోరపి ।
అన్యోన్యరాశిమిత్రత్వే శుభం ప్రాహమునిర్మనుః ॥

తా॥ ఏవిధమునైన కన్యావరులకు, మూఁడుజ్యేష్ఠశబ్దములుగూడెనేని త్రిజ్యేష్ఠ మనుదోషమగుచున్నది. గానసహోదరులలో జ్యేష్ఠస్త్రీపురుషులకు జ్యేష్ఠమాసమందు వివాహము చేయకూడదనియు, జ్యేష్ఠమాసమందైనను జ్యేష్ఠానక్షత్రమందైనను, బుట్టిన కన్యావరులకును, జ్యేష్ఠంబున వివాహముచేయకూడదనియు త్రిజ్యేష్ఠముగూడకపోయినను కన్యావరులిరువురు సీమంతపుత్రులయిన వివాహము నిషేధము. జ్యేష్ఠకన్యావరులయిన దంపతులకు రాశిమిత్రత్వముగాని మాసాధిపుల మిత్రత్వము గాని కలిగియుండెనేని శుభకరమని మన్వాదులభిప్రాయము.

— వివాహమునకు గురుబలము —

శ్లో॥ వద్వాస్త్వాదశరంధ్రజన్మసు గురుర్నైధవ్యదస్స్యాత్త్రిష
ట్పంసస్త్రీక్షయకృచ్చతుర్థదశమస్థానస్థితో దుఃఖకృత్ ।
ఆవశ్యం బలసూర్యసూర్యశశినాం భానాంవివాహేద్వయో
ర్గుప్తస్థానగతాఅమీతువిహితాస్తేషాం చ పూజాదినా ।

శ్లో॥ [౫౯] [పదవిభాగము] వత్వాః । ద్వాదశరంధ్రజన్మసు । గురుః । నైధవ్యదః । స్యాత్ । త్రిషట్పంసః । స్త్రీక్షయకృత్ । చతుర్థదశమస్థానస్థితః । దుః

కృత్। అవశ్యం। బలం । అర్యమార్యశశినాం। భానాం। వివాహే। ద్వయోః। దుష్టస్థానగతాః। అమీ। తు। విహితాః। తేషాం। చ। పూజాదినా ॥

టీక॥ వధ్వాః - కన్యకకు, గురుః - బృహస్పతి, ద్వాదశరం ద్వాదశ - పండ్రెండవయింట, రంధ్రి-యెనిమిదవయింట, జన్మసు-జన్మమునందు స్థితః - ఉన్నవాడగుచు, వైధవ్యదః - వైధవ్యమునిచ్చువాడగుచు, స్యాత్-అగును త్రిషట్సంస్థః - వరునికిమూడు ఆరుస్థానములయందున్నవాడగుచు, స్త్రీక్షయకృత్-స్త్రీనాశముజేయును, చతుర్థశమ స్థానస్థితః - నాలుగు దశమస్థానముల యందున్నవాడగుచు, దుఃఖకృత్-యిద్దరికి దుఃఖముచేయును, [యీ చెప్పబడినస్థానముల కంటె యితరస్థానములయందున్న శుభముకలుగజేయును.] వివాహే - వివాహమందు, ద్వయోః - దంపతులయొక్క, అర్యమార్యశశినాం - గురుసూర్యచంద్రుల యొక్క, భానాం-తారలయొక్క, బలం-బలము, అవశ్యం-ముఖ్యము.

వివాహమునకు ముఖ్యగ్రహబలము

శ్లో॥ చంద్రతారాబలం వీక్ష్యదంపత్యోర్గురు సూర్యయోః ।
మాసేశుభే శుభదినేకార యేన్మంగళం ముదే ॥

మీ-గురుసూర్యచంద్రులు, దుష్టస్థానగతాః - దుష్టస్థానమందున్నను, పూజాదినా - పూజాదానాదులచేత, విహితాః - వశముచేసికొనబడినవారై, తేషాం - దంపతులకు, శుభదాః-మంచినిచేసెదరు.

అవ. వివాహమునకు బృహస్పతిఫలములు జెప్పుచున్నాడు,

తా॥ బృహస్పతికన్యకయొక్క జన్మలగ్నమునకైనను, లేక జన్మచంద్రలగ్నముకైనను ౮ - ౧౨ ఈ స్థానములయందున్న గన్యకవిధవయగు ననియును, వరుని జన్మలగ్నమునకు ౩-౬ స్థానములయందున్న భార్యచనిపోవుననియును, ౪-౧౦ స్థానములయందున్న దంపతులు దుఃఖవంతులనియు ౨-౫-౩-౯-౧౧ స్థానములయందున్నచో శుభమునిచ్చుననియు ఇదియునుగాక దంపతులకు రవిచంద్ర బృహస్పతి తారాబలము లవశ్యముగా చూడతగినది ఈ సూర్యచంద్రబృహస్పతులు అరిష్టస్థానమందుండిరేని జపహోమదానాదులచే సంతుష్టులగావించిన శుభమునిత్తురు

ఏకోదరులకు ఏకలగ్నంబున వివాహనిషేధము

శ్లో॥ ఏకస్యాపి సుతాద్వయం నవిహితం నాప్యేకజన్యద్వయో।
శేకస్మిన్నుదయేద్వయోశ్చవరయో ర్దద్యాన్న పుత్రీద్వయమ్।

పుత్రీపుత్రశుభద్వయం నయుగపత్కార్యం నపుత్రద్వయో।
రుద్వాహవ్రతయుగ్మ మేకభవనేనాప్యన్యయో స్తద్వయమ్॥

శ్లో॥ [ఓం] [పదవిభాగము] ఏకస్య। అపి। సుతాద్వయం। న। విహితం న। అపి। ఏకజన్యద్వయోః ఏకస్మిన్। ఉదయె ద్వయో చ వరయోః దద్యాత్ న। పుత్రీ ద్వయం పుత్రీపుత్రీ శుభద్వయం। న యుగపత్ కార్యం న। పుత్రద్వయోః ఉద్వా హవ్రతయుగ్మం ఏకభవనే। న। అపి అన్యయోః తద్వయం.

టీక॥ ఏకస్య - ఒకపురుషునికి, సుతాద్వయం - ఏకోదరులైన యిద్దరు కన్యకలు, నవిహితం - వివాహముచేయకూడదు, ఏకజన్యద్వయో - ఏకోదరులైన వటులకు, సుతాద్వయం - కుమార్తెలయొక్కద్వయము, నవిహితం - వివాహము చేయగూడదు, ఏకస్మిన్ - ఒక, ఉదయె—లగ్నమందు, ద్వయోః - భిన్నోదరు లైనయిద్దరు, వరయో-వరులకు, పుత్రీద్వయం- పుత్రికాద్వయమును న దద్యాత్- కన్యాదానముచేయకూడదు. పుత్రీపుత్రశుభద్వయం - పుత్రికాపుత్రుల యొక్క వివాహద్వయము, యుగపత్ - ఒక లగ్నమందు, నకార్యం - చేయకూడదు, పుత్రద్వయో-యిద్దరుపుత్రులకు, ఉద్వాహవ్రతయుగ్మం, వివాహద్వయము మప నయనద్వయమును, యుగపత్ - ఒక్కమారు, నకార్యం - చేయగూడదు, తత్వ యం తత్-ఆ వివాహోపనయనములయొక్క, ద్వయం—ద్వయము, అన్యయోరపి -భిన్నోదరులకున్నూ, ఏకభవనే-ఒకగృహమందైననేకలగ్నమందైన, న-కూడదు

(ఆపత్కాల విశేషము)

శ్లో॥ ఏకోదరోద్భవసుతా సుతయోర్వివాహం వ్యాసాంతరేమను వసిష్ఠ పరాశరాద్యాః । ఇచ్ఛంతి మంగళమథాశువదంతి గరాః కేచిత్తథైవ దివసేప్యుదయప్రభేదే ॥ మఱియొకవిశేషము:-శ్లో॥ ఏక లగ్నేపిభిన్నాంశే వసిష్ఠాత్రిపరాశరాః । త్రయోర్వివాహమిచ్ఛంతి పృథగ్గ్రామేథ మంటపే । శుభకృత్పుత్రికోద్వాహాత్పశ్చాత్పుత్రకర గ్రహః ఏకతిథ్యా మపిగ్రాహభాగ్గవోభిన్నవేళయా। బార్హస్పత్యే॥ ఎకస్మిన్దివసేప్యేకలగ్నే భిన్నాంశకేతయోః । ఏకగర్భోదయోస్తత్రి వివాహశ్శుభకృద్భవేత్ ॥ యమళవివయేతు:- ఏకస్మిన్వత్సరేచైక వాసరేమంటపేపిచ । కర్తవ్యంమంగళం స్వస్రోః భ్రాత్రోర్యమళ

జాతయోః । గణశః । క్రియమాణానాం । యుగపన్మాతృపూజనం । నాన్దీముఖంభవేదేకం హోమమంత్రాః పృథక్పృథక్ ॥

అవ. రెండుశ్లోకములచే సహోదరుల కేకకాల వివాహము నిషేధించు చున్నాడు.

తా॥ ఒకవరునికి నిరువురు సహోదరకన్యల నియ్యగూడదనియు, నన్నదమ్ములకు నక్కచెల్లెండ్రనియ్యఁకూడదనియు నొకలగ్నమందు భిన్నోదర వరులకైనను కన్యకాద్వయమును నియ్యఁకూడదనియు, ఒకలగ్నమందు బుత్రీపుత్రులకు వివాహము చేయకూడదనియు సోదరులకు 2 వివాహములుగాని ఉపనయనములుగాని చేయకూడదనియు నొకనికి నుపనయనము నొకనికివివాహము నొకగృహమందొక లగ్నమందుఁజేయగూడదనియు భిన్నోదరులకైన నొకలగ్న మందొకవేదికయందు జేఁయఁగూడదనియు తాత్పర్యము.

[అపత్యాలవిషయమైమన్వాదులుకొందఱు, మాసాంతరమందుఁజేయవచ్చుననియు, కొందరులగ్నాంతరమందు చేయవచ్చుననియు, కొందఱొక లగ్నమందంశాంతరమందన్యగ్రామ మందుజేయవచ్చుననియుఁ గొందఱు పుత్రికావివాహానంతరమందుఁ బుత్రివివాహముఁ జేయవచ్చుననియుఁ సమదలవిషయమై యేకకాలమందే జేయవచ్చుననిజెప్పిరని తాత్పర్యము]

— ఏకకాలంబున పుత్రీపుత్రనివాహము —

శ్లో॥ పుత్రీపాణినిపీడనాచ్చపరత సూనోర్వివాహశ్శుభో ।
నాన్యత్పుత్రికరగ్రహాత్తు నకిమప్యుద్వాహ ఏవ వ్రతాత్ ।
నాన్యత్పూర్వమృతుత్రయాత్స్వశరది హ్యేకోదరాణామయం
ప్రత్యుద్వాహవిధి స్తయోర్నశుభకృచ్ఛ్లోకే త్రిపూర్వత్రిచ

శ్లో॥ [౬౧] [పదవిభాగము] పుత్రీపాణినిపీడనాత్। చ । పరత। సూనోః। వివాహః। శుభః। న। అన్యత్। పుత్రికరగ్రహాత్। తు। న। కిం। అపి । ఉద్వాహః। ఏవ। వ్రతాత్। న। అన్యత్। పూర్వం। ఋతుత్రయాత్। స్వశరది। హి । ఏకోదరాణాం। అయం। ప్రత్యుద్వాహవిధిః। తయోః। న। శుభకృత్। శ్లోకే । అత్రి। పూర్వత్రి। చ ॥

టీక॥ పుత్రీపాణినిపీడనాత్ - కుమార్తెవివాహముకంటె, పరతః - పిమ్మట సూనోః - కుమారునియొక్క, వివాహః - వివాహము, శుభః - మంచిది, పుత్రికరగ్రహాత్ - కుమారునివివాహముకంటె తర్వాత, అన్యత్ - కుమార్తెవివాహము

న-కూడదు, పుత్రాత్ — పుత్రుని యుపనయనముకంటెపిదప: ఉద్వాహఏవ — వివాహముచేయుటమంచిది, స్వశరది - వివాహసంవత్సరమందు: ఋతుత్రయాత్- మూడర్తువులనఁగా ఆఱుమాసములకంటె పూర్వం-లోపుగా: ఏకోదరాణాం - ఏకోదరులకు: అన్యత్ - ఉపనయనము, శుభం — మంచిది, అయం - ఈప్రత్యుద్వాహవిధి:-వివాహవిధి, తయోః-ఆపందతులకు నశుభకృత్ - మంచిదికాదని — అత్ర - శ్లోకమందు, పూర్వత్రచ — పూర్వపుదైన: శ్లోకే - శ్లోకమందు, ఉక్తః చెప్పబడినదనుట.

ఈ శ్లోకమందు స్వశరదియనుదానిచే సంవత్సరభేదమున్నచో చేయవచ్చుననిరి.

వివాహమునకు సంవత్సరభేదము

శ్లో॥ ఫాల్గునేచైత్రిమాసేతు పుత్రోద్వాహోపనాయనే ।
అబ్దభేదాత్ప్రకుర్వీత ఋతుత్రయవిడంబనమ్ ॥

తా॥ ఏకకాలమందు పుత్రపుత్రికా వాహములలో ముందు పుత్రికావివాహముజేసి పిమ్మట పుత్రివివాహముచేయుట ముఖ్యమనియు, పుత్రివివాహానంతరము పుత్రికావివాహముగాని పుత్రునికి ఉపనయనముగాని చేయకూడదనియు, మఱియు పుత్రోపనయనానంతరమందు పుత్రికావివాహము శుభమునిచ్చుననియు, పుత్రివివాహముచేసినపిమ్మట ఒకనెలల పర్యంతమేకోదరుల కుపనయనాదులు కూడదనియును. మఱియు నీ వివాహవిధి ఈక్రమమున నాసంవత్సరమందు ఒకనెలలవిడిచివేయవలయుననియు, జెప్పబడినది. అత్రఒక విశేషముగలదు ఒకనికి ఫాల్గునమాసమందు వివాహముజేసి చైత్రమాసమందు మఱివకనికి శుభముచేయవచ్చునని తా॥

వివాహమునకు యోగ్యాయోగ్యసంబంధము

శ్లో॥ చాతుర్థీంచ వధూంచతుర్థపురుషస్తాంపంచమీంచోద్వహేత్।
నోషష్ఠీంతు సముద్వహేత్తు యువతీం నోపంచమీంపంచమః।
తాతృతీయాంతువధూంతృతీయపురుషస్తాముద్వహేన్నోత్వహేదిత్యన్యే ప్రవదంతి సప్తమజనా దూర్ధ్వంపరేషామివ ॥

శ్లో॥ (ఒ॥) [పదవిభాగము] చాతుర్థీం। చ। వధూం । చతుర్థపురుషః । తాం । పంచమీం। ఉద్వహేత్ । నో । షష్ఠీ । తు । సముద్వహేత్ । యువతీం। నోపం

చమీం। పంచమః। తార్తీయాం। తు। వధూం । తృతీయపురుషః।తాం। ఉద్వహేత్। న। ఉద్వహేత్ । ఇతి। అన్యే। ప్రవదంతి । సప్తమజనాత్। ఊర్ధ్వం।పరేషాం।ఇవ।

టీక॥ చతుర్థపురుషః — కూటస్థునికన్న నాలుగవపురుషుడు; చాతుర్థీం — కూటస్థునికన్న నాలుగవదైన, వధూం - స్త్రీని; నోద్వహేత్ - వివాహముచేసికొనకూడదు. పంచమీంచ— కూటస్థునికన్న నైదవచిన్నదానిని, నోద్వహేత్- వివాహముచేసుకొనగూడదు, షష్ఠీం - కూడిస్థునికన్న నారవ; యువతీం — స్త్రీని, నోసముద్వహేత్ - వివాహముచేసికొనకూడదు; పంచమః - ఐదవపురుషుడు; పంచమీ - ఐదవదైన; యువతీం - స్త్రీని; నోసముద్వహేత్ — వివాహముచేసికొన కూడదు, తృతీయపురుషః - మూడవపురుషుడు; తార్తీయాం - మూడవదైన; వధూం - స్త్రీని; ఉద్వహేత్ - వివాహముకావచ్చును; నోద్వహేత్ — వివాహముగూడదు, ఇతి - అని, అన్యే - కొందరిమతము, ఇయం - ఈహద్దు; సప్తమజనాత్ - ఏడవ పురుషునివరకు, ఊర్ధ్వం - ఏడవపురుషుడైనతరువాత, పరేషామివ - ఇతరులకువలెనే, నోపంచమీంపంచమః అనుస్థలమందు విశేషము.

శ్లో॥ పంచమః పంచమీంకన్యాం నోద్వహేదితియద్వచః ।
పితృపక్షేనిషేధోయం మాతృపక్షేనతద్భవేత్ ॥

అవ॥ వివాహమునకు యోగ్యాయోగ్య సంబంధముల జెప్పుచున్నాడు.

తా॥ కూటస్థపురుషుఁడు మొదలు ౪ వ పురుషుఁడు నాల్గవ స్త్రీనిన్ని ౫ వ స్త్రీనిన్ని వివాహము చేయవచ్చుననియు, చతుర్థపురుషుఁడుషష్ఠస్త్రీని వివాహముచేసుకొనఁగూడదనియు, పంచమపురుషునికి పంచమస్త్రీనివివాహముచేయగూడదనియును తృతీయ పురుషునికి తృతీయస్త్రీని వివాహముచేయవచ్చును, కూడదనికొందఱిమతమీచెప్పఁబడిన నియమము సప్తపురుష పర్యంతమేకాన; అనంతరము సామాన్య బంధుసంబంధమువలెనే వివాహము చేయవచ్చుననితా॥ఈపంచమస్త్రీ పంచమపురుష వివాహము తండ్రి సరుసఁగూడదనియుఁ దల్లివరున మత్తుఁబనికొందఱిమతము

గండ నక్షత్రజనన ఫలము

శ్లో॥ మూలాహి ప్రభవావఘూశ్వశుగతౌత్వ్యనిహంతిక్రమా
దంత్యాద్యంఘ్రిసముద్భవా త్వధ భవేజ్జ్యేష్ఠర్జజాశ్రేష్ఠజమ్ ।
ఇంద్రాగ్నిప్రభవావివాహసమయే హంత్యేవసాదేవరం ।
త్రిష్వేతేష్వపిశేషు జాతపురుషో హంతీతి కేచిజ్జగుః॥

శ్లో॥ (౬౩) [పదవిభాగము] మూలాహిప్రభవాః వధూః శ్వశురతత్పత్నీ,నిహంతి క్రమాత్, అంత్యాద్యంఘ్రినముద్భవా తు। అథ। భవేత్ । జ్యేష్ఠర్క్షజా, జ్యేష్ఠజం ఇందాగ్నిప్రభవా। వివాహసమయే।హంతి । ఏవ। సా దేవరం । త్రిషు ఏతేషు। భేషు జాతపురుషః హంతి—ఇతి। కేచిత్ జగుః

టీక॥ మూలాహిప్రభవా, మూల - మూలానక్షత్రమందు అహి - ఆశ్లేష నక్షత్రమందు ప్రభవా పుట్టిన, వధూః - స్త్రీ క్రమాత్ - క్రమముగా, శ్వశురతత్పత్నీ - మామగారిని, అత్తగారిని, నిహంతి - చంపుచున్నది. ఆమూలాశ్లేషనక్షత్రములయొక్క అంత్యాద్యఘ్రినముద్భవా - మూలయొక్కాంత్యపాదమందునాశ్లేషయొక్కాదిపాదమందుపుట్టిన స్త్రీయొక్కఅత్తమామలనుఁజంపును జ్యేష్ఠర్క్షజా - జ్యేష్ఠానక్షత్రమందు పుట్టిన స్త్రీ: జ్యేష్ఠజం -పెనిమిటియొక్క జ్యేష్ఠునిజంపును, ఇందాగ్నిప్రభవా-విశాఖా నక్షత్రమందుపుట్టిన వధూః - స్త్రీ, వివాహసమయే - వివాహకాలమందు, దేవరం - మరిదిని: హంతి - చంపుచున్నది,ఏతేషు ఈ త్రిషు మూడైన భేషు - నక్షత్రములయందు జాతపురుషః - పుట్టినపురుషుడు, ఇదివరలోచెప్పినవారలను: హంతి - చంపుచున్నాడు. ఇతి — అని కేచిత్ కొందరు: జగుః-చెప్పిరి త్రిష్వనుశబ్దముచే నాల్గవ నక్షత్రమునుకూడ గ్రహించవలయును: కేచిదనుటచే నాపక్షము బాగులేదనుట.

శ్లో॥ మూలాపార్శ్వవిశాఖాసు జ్యేష్ఠభే చోద్భవః పుమాన్ ।
నదోషకృద్వివాహేషు స్త్రీయస్సర్వత్రివర్జయేత్ ॥

అవ॥ గండనక్షత్రమందు బుట్టినవారలకు ఫలముల జెప్పుచున్నాడు.

తా॥ మూలానక్షత్రమందుఁబుట్టిన స్త్రీమామకు కూడదనియు:ఆశ్లేషయందు బుట్టిన స్త్రీ యత్తకుఁగూడదనియు, నీమూలాశ్లేషలయందుఁగూడదనిసామాన్యముగాఁజెప్పిననుమూలానక్షత్రనాల్గవపాదమందుఁబుట్టినమామకు మారకురాలనియునుఆశ్లేషయొక్క[౧]పాతమందుఁబుట్టినన త్తకుమారకురాలుఅనియుఇదివిశేషంబనియు జ్యేష్ఠానక్షత్రమందుఁబుట్టిన స్త్రీ పతిజ్యేష్ఠభ్రాతృ నాశకారిణియగు ననియు విశాఖానక్షత్రమందుఁబుట్టిన స్త్రీ వివాహకాలమందే మఱదికి మారకురాలనియు నీమూలాశ్లేషా జ్యేష్ఠావిశాఖానక్షత్రముల యందుబుట్టిన పురుషుఁడు క్రిందఁజెప్పినవారికి మారకుఁడనియును కొందఱు జెప్పినను స్త్రీలకుఁగాని పురుషులకుదోషముతేదనితా॥

ఏకవింశతిమహాదోషములు

శ్లో॥ యుఃపంచాంగవిశుద్ధి శీలదీనక్షత్సంక్రాంత్యహః పాపినాం
షడ్వర్గః కునవాంశకోష్టమకుజ ష్టట్కంభృగోకతఃతీ ॥

లగ్నాదష్టమ మష్టమేందుర్ఉభయోశ్చంద్రోష్టరిష్ఫారిగ ॥
శ్చంద్రస్సగ్రహ ఏవ వారజనిత స్యాద్దుర్ముహూర్తాభిధః।

శ్లో॥ ఖార్జూరస్థసమాంఘ్రిభంగ్రహణభంచోత్పాతభంక్రూరయు।
గ్దిష్ట్యం చాశుభవిద్ధభం విషయుతం లగ్నస్తదోషస్తథా।
గండాంతో వ్యతిపాతవైధృతి మహాయోగా ఇతి స్వాభిధా ।
లగ్నస్యా ప్యఖిలైకవింశతిమహాదోషా న్ప్రవిక్ష్యేథ తాన్ ॥

శ్లో॥ (౬౪) [పదవిభాగము] యః పంచాంగవిశుద్ధిహీనః దినకృత్సంక్రాంత్యహః। పాపినాం షడ్వర్గః। కుసవాంశకః। అష్టమకుజః । షట్కం । భృగోః । కర్తరీ । లగ్నాత్। అష్టమం। అష్టమేందుః । ఉభయోః చంద్రః । అష్టరిష్ఫారిగఃచంద్రః ; సగ్రహః ఏవ వారాజనితః స్యాత్ దుర్ముహూర్తాభిదః

శ్లో॥ [౬౫] [పదవిభాగము] ఖర్జూరస్థసమాంఘ్రిభం। గ్రహణభం చ।ఉత్పాతభం క్రూరయుగ్దిష్ట్యం; చ అశుభవిద్ధభం। విషయుతం లగ్నస్తదోషః। తథా గండాంతః వ్యతిపాతవైధృతిమహా యోగాః ఇతి। స్వాభిధాఃలగ్నస్య అపి అఖిలైకవింశతిమహా దోషాః ప్రవక్ష్యే అథ తాన్

టీక॥ యః-ఏది పంచాంగశుద్ధిహీనః పంచాంగశుద్ధిలేదో దినకృత్సంక్రాంత్యహః-సూర్యునిసంక్రాంతిదినమో, పాపినాం పాపగ్రహములయొక్క షడ్వర్గః - షడ్వర్గము; కుసవాంశకః - కుచ్చితనవాంశము; అష్టమకుజః - అష్టమమందు కుజుడుండుట; భృగోః-శుక్రునియొక్క,షట్కం-ఆరింటమందుట,కర్తరీ గ్రహకర్తరియు లగ్నాత్ — లగ్నముకంటె; అష్టమం - ఎనిమిదవస్థానము; ఉభయోః - దంపతులకిద్దఱకు అష్టమేందుః - అష్టమందుచంద్రుడుండుట; అష్టరిష్ఫారిగః — ఎనిమిది, ఆఱు, పండ్రెండు స్థానములపొందిన; చంద్రఃచంద్రుడును, సగ్రహః -గ్రహముతోగూడిన, చంద్రః-చంద్రుడును; వారజనితః- వారమువల్లకలుగు దుర్ముహూర్తము ॥

టీక॥ ఖర్జూరస్థసమాంఘ్రిభం - ఖర్జూరచక్రమందుంతు సమపాదములుగ నక్షత్రము; గ్రహణభం-గ్రహణముతోగూడిన నక్షత్రము, ఉత్పాతభం-ఉత్పాతల నక్షత్రము, క్రూరయుగ్దిష్ట్యం — క్రూరునితోగూడిన నక్షత్రము; అశుభవిద్ధభం-అశుభవేధగలనక్షత్రము, విషయుత -విషఘడియలతోనుండులగ్నములగ్నస్తదోషః -లగ్నస్తదోషము, గండాంతః - గండాంతము, వ్యతీపాతవైధృతిమహాయోగాః - వ్యతీపాతవైధృతి, మహాయోగములున్ను, స్వాభిధాః-తమపేర్లుగల, మహాదోషాః—

మహాదోషములు, ఏకవింశతిః - ఇరువదివకటి, తా, అధ - పిదప, తాన్ - ఆ, అఖిలైకవింశతిమహాదోషాన్-సమస్తమైన యిరువదిఒక మహాదోషములను, లగ్నస్య-లగ్నమునకు, వక్ష్యే—చెప్పగలము.

అవ. ఈ రెండుశ్లోకములచే నిరువదిఒక మహాదోషనామముల జెప్పుచున్నాడు.

తా॥ ౧ పంచాంగశుద్ధిహీనమని, ౨ సంక్రాంత్యహస్సని, ౩ పాపషష్ట్యర్గమని, ౪ కుసవాంశమని, ౫ అష్టమకుజుఁడని, ౬ భృగుషట్కమని, ౭ కర్తరియని ౮ లగ్నాష్టమదోషమని, ౯ అష్టమచంద్రుఁడని, ౧౦ షడష్టరిష్ఫచంద్రదోషమని, ౧౧ చంద్రసగ్రహదోషమని, ౧౨ వారజనితముహూర్తమని, ౧౩ భర్జూరిష్టసమాంఘ్రిభంబని, ౧౪ గ్రహణనక్షత్రమని, ౧౫ ఉత్పాతనక్షత్రమని, ౧౬ హ్రీరయుగ్విష్ట్యమనిః, ౧౭ అశుభవిద్ధమని, ౧౮ విషయుతలగ్నమని, ౧౯ లగ్నాస్తదోషమని, ౨౦ గండాంతమని, ౨౧ వ్యతీపాతవైధృతి మహాయోగమని మొత్తం యీ యిరువదియొక మహాదోషములుగలవని తాత్పర్యము.

దినకృత్సంక్రాంతిదోషములు

శ్లో॥ దుష్టాశ్చేత్కరణర్క్ష వారతిథయో యోగశ్చతన్మేళనం ।
నాడ్యష్షోడశ షోడశేత్యుభయతో వర్జ్యా రవేస్సంక్రమాత్ ॥
రాశిష్వేవచ రేషు చైకదివసస్త్యాజ్యాయనే రాశివ
త్తద్రాశింగత ఏవతత్తదయనం ప్రాప్తోయదా భాస్కరః ॥

శ్లో॥ [౬౬] [పదవిభాగము] దుష్టాః చేత్। కరణర్క్షవారతిథయః। యోగః। చ। తన్మేళనం। నాడ్యః। షోడశ। షోడశ। ఇతి। ఉభయతః। వర్జ్యాః। రవేః। సంక్రమాత్॥ రాశిషు। ఏవ। చరేషు। చ। ఏకదివసః। త్యాజ్యః। అయనే। రాశివత్। తద్రాశిః। గతః। ఏవ। తత్తదయనం। ప్రాప్త। యదా। భాస్కరః॥

టీక॥ దుష్టాః - దుష్టములైన, కరణరవారతిథయః-కరణనక్షత్రవారతిథులు యోగశ్చ-యోగమున్నూ, తన్మేళనం-వీటియొక్క సమ్మేళనముకలవియైనచో, దుష్టపంచాంగమనుదోషము, రవేః - సూర్యునియొక్క, సంక్రమాత్ - సంక్రమణము కంటె, రభయతః - పూర్వపశ్చాద్భాగములయందు, షోడశషోడశ - పదునారు పదునారు, నాడ్యః — ఘడియలు, వర్జ్యాః - విడువతగినవి; చరేషు - చరరాసులయందు, ఏకదివసః — ఒకదినము; త్యాజ్యః - విడువతగినది; అయనే - అయన

ముఅయందు, రాశివత్ - రాశికివలెనె, భాస్కరః - సూర్యుడు, యదా - యేకాలమందు, తదయనం - ఏఅయనమును, ప్రాప్నోతి - పొందుచున్నాడో, తదైవ- అప్పుడే, తద్రాశిం-ఆరాశిని, గతఏవ-పొందినవాడే.

— షడ్వర్గస్వరూపము —

అవ. క్రింద రెండుశ్లోకములయందుఁ జెప్పఁబడిన యేకవింశతి మహాదోషస్వరూపముల దెలియజేయుచున్నవాఁడై ముందుఁపంచాగశుద్ధిహీనదోషలక్షణమును సంక్రాంతిదోషలక్షణమును దెలియఁజేయుచున్నాఁడు.

తా॥ అశుభకరములైన తిథివార నక్షత్రయోగకరణములు గూడినది పంచాంగశుద్ధిహీనదోషమనియును శుభకర్మలవిషయమై ఇది నిందితమనియును మఱియు సూర్యసంక్రమణప్రవేశమునకు ముందు వెనుక ౧౬ఘడియలు వర్జింపవలయునని సూర్యుఁడు మేష కర్కట తులామకర రాసులయందుఁ బ్రవేశమునకు ముందు ౩౦ ఘడియలను వెనుక ౩౦ ఘడియలను నిషేధింపవలయుననియు, అయనములకు గూడ నిషేధవిధియీప్రకారమేయనియు, నిదే దినకృత్సంక్రాంతి దోషమని తా॥

శ్లో॥ మేషోగౌర్మిథునం కుళీరమృగరాట్కన్యా తులావృశ్చికా ।
శ్చాపాఖ్యోమకరోఘటోరుషఇతిహ్యేతేగ్రహాఖ్యాఃక్రమాత్
భౌమశ్శుక్రబుధేందు సూర్యశశిజా భృగ్వారజీవాసితా ।
మందోజీవఇతిక్రమేణ గృహపా ఏతేహి షడ్వర్గపాః ॥

శ్లో॥ [౬౭] [పదవిభాగము] మేషః। గౌః। మిథునం। కుళీరమృగ రాట్కన్యా తులావృశ్చికా। చాపాఖ్యః । మకరః। ఘటః। రుషః। ఇతి। హి। ఏతే। గృహాఖ్యాః। క్రమాత్। భౌమ। శుక్రబుధేందు సూర్యశశిజాః, భృగ్వారజీవాసితాః, మంద జీవః। ఇతి క్రమేణ। గృహపాః। ఏతే। హి। షడ్వర్గపా ॥

టీక॥ మేషః - యేషము, గౌః - వృషభము, మిథునం- మిథునము, కుళీర మృగరాట్కన్యా తులావృశ్చికాః- కుళీర - కర్కటకము, మృగరాట్ -సింహము, కన్యా - కన్యయు, తులా - తులయు, వృశ్చికాః - వృశ్చికము, చాపాఖ్యః - ధనస్సు, మకరః - మకరము, ఘటః - కుంభము, రుషః - మీనము, ఇతి - ఈప్రకారము, ఏతే - ఈపండ్రెండురాసులు, క్రమాత్-క్రమముగా, గృహాఖ్యాః— రాసులనామములు, భౌమః - అంగారకుఁడు, శుక్రబుధేందు సూర్యాః - శుక్రుఁడు బుధుడు చంద్రుఁడు సూర్యుఁడు, శశిజః-బుధుఁడు, భృగు—శుక్రుఁడు, ఆరః-అంగా

రకుడు, జీవ – బృహస్పతి, అసితః-శనిః మందః-శని, జీవః - బృహస్పతి, ఇతి –ఈరీతుగా, ఏతే - వీరలు, క్రమేణ - క్రమముగా, గృహపాః - రాశ్యధిపతులు షడ్వర్గపాః - షడ్వర్గాధిపతులును, భవంతి-అగుచున్నారు.

అవ. ఐదుశ్లోకములచే షడ్వర్గస్వరూపమును దెలియఁజేయుటకై షడ్వర్గోప యోగులగు రాశ్యాధిపతులఁజెప్పుచున్నాడు.

తా॥ మేష, వృషభ, మిథున, కర్కాటక, సింహ, కన్య, తుల, వృశ్చిక ధనుర్మకర, కుంభ, మీనములు ౧౨ నురాసులనియు, మేషవృశ్చికములకు నంగార కుఁడు, వృషభతులలకు శుక్రుఁడు, మిథునకన్యలకు బుధుఁడు, కర్కాటమునకుఁ చంద్రుఁడు, సింహమునకు సూర్యుఁడు, ధనుర్మీనములకు గురువు, మకరకుంభము లకు శనైశ్చరుఁడు వీరలీక్రమమున రాశ్యాధిపతులనియు తా॥

లగ్నమునకు హోరాదినిర్ణయము

శ్లో॥ సౌమ్యానామపి రాశయశ్శుభగృహాః క్రూరగృహాఃపాపినాం
సర్వేషాం క్రమశ శ్చరస్థిరఇతి స్యాద్ద్విస్వభావోభిధాః ।
త్రింశద్భాగమయంచ లగ్నమథతల్లగ్నేద్వయోర్భాగయో
రర్కేందూవిషమేసమే శశిరవీహోరేశ్వరౌ తౌక్రమాత్ ॥

శ్లో॥ [౬౮] [పదవిభాగము] సౌమ్యానాం। అపి। రాశయః । శుభగృహాః। క్రూరగ్రహాం। పాపినాం। సర్వేషాం। క్రమశః। చరః। స్థిరః। ఇతి స్యాత్। ద్విస్వ భావాభిధాః। త్రింశద్భాగమయం చ లగ్నం అథ। తల్లగ్నే। ద్వయోః। భాగయోః । అర్కేందూవిషమే। సమేశశిరవీ హోరేశ్వరౌ। తౌ। క్రమాత్ ॥

టీక॥ సౌమ్యానాం-శుభగ్రహములయొక్క, రాశయః–రాసులు, శుభగ్రహా -శుభరాసులు, పాపినాం - పాపులయొక్క, రాశయః – అసులు, క్రూరగ్రహాః– క్రూరరాసులు, సర్వేషాం - అన్నిరాసులకు, క్రమశః–క్రమముగా, చరః-చరము స్థిర-స్థిరము; ద్విస్వభావః-ద్విస్వభావము; ఇతి-ఈరీతిగా; అభిధాః–నామములు; స్యు - అగుచున్నవి; త్రింశద్భాగమయం-ముప్పదిభాగముగలది; లగ్నం-లగ్నము; అథ-పిదప; తల్లగ్నే-అముప్పదిభాగలుగల లగ్నమందు; ద్వయోః-రెండైన; భాగ యోః-భాగములయందు; పూర్వోత్తరభాగములయందు; విషమే-బేసిరాశియందు; అర్కేందూ-సూర్యచంద్రులధిపులు; సమే-సమరాశియందు;శశిరవీ-చంద్రసూర్యులు తౌ-వారిద్దరు; క్రమాత్–క్రమముగా; హోరేశ్వరౌ-హోరాధిపతులు,

తా॥ సౌమ్యగ్రహ సంబంధిరాసులు శుభరాసులనియు; పాపగ్రహ సంబంధి రాసులు క్రూరరాసులనియు; ఈ ౧౨ రాసులలో మేషము చరమని; వృషభముస్థిర మని; మిధునము ద్విస్వభావమనియు; యీ ప్రకారము ౧౨ రాసులకుఁజూడవలెను లగ్నము ౩౦ భాగములుగలదనియు; లగ్నము రెండుభాగములుచేసిన హోరలగు నందులో మేషాది విషమరాసులయందుఁ బ్రథమభాగము సూర్యహోర; ద్వితీయ భాగము చంద్రహోర; వృషభాదిసమరాసులయందుఁ బ్రథమభాగము చంద్రహోర ద్వితీయము సూర్యహోర. ఈ రెండుగ్రహములు హోరాధిపతులని తా॥

ద్రేక్కాణాధిపనిర్ణయము

శ్లో॥ తల్లగ్నేశ సుతేశ ధర్మపతయో ద్రేక్కాణపాస్స్యుస్త్రయ।
స్స్వాంత్యోపాంత్యగృహేశ్వ ఇతిజగుర్ద్రేక్కాణపాశ్చాపరే ॥
కేచిత్స్వాత్మజధర్మపా ఇతిజగుర్ద్రేక్కాణ పాస్స్యుశ్చరే ।
ధర్మస్వాత్మజపాస్స్థిరే సుతనవస్వేశాద్విరూపే గృహే ॥

శ్లో॥ [౬][పదవిభాగము] తల్లగ్నేశసుతేశ ధర్మపతయః। ద్రేక్కాణపాః స్యుః। త్రయః। స్వాంత్యోపాంత్య గృహేశ్వరాః। ఇతి। జగుః। ద్రేక్కాణపాః। చ। అపరే। కేచిత్। స్వాత్మజధర్మపాః। ఇతి। జగుః। ద్రేక్కాణపాః। స్యుః । చరేధర్మ స్వాత్మజపాః। స్థిరే। సుతనవస్వేశాః। ద్విరూపే। గృహే ॥

టీక॥ తల్లగ్నేశ సుతేశధర్మపతయః- తల్లగ్నేశ - యేలగ్నముకు ద్రేక్కాణముచూడబడునో నాలగ్నప్రథమ ద్రేక్కాణమునకులగ్నాధిపుండధిపతి; సుతేశ- ఐదవరాశికధిపతి రెండవద్రేక్కాణముకధిపతి; ధర్మపతయః-నవమాధిపతి మూడవ ద్రేక్కాణమునకధిపతి ఈరీతిగా; త్రయః -ముగ్గురు; ద్రేక్కాణపాః - ద్రేక్కాణాధిపతులు; స్యుః - అగుదురు; స్వాంత్యోపాంత్యగృహేశ్వరాః— స్వం - లగ్నము; అంత్య-పండ్రెండవస్థానము; ఉపాంత్యపదునొకొండవస్థానము: ఏతేషాం- వీట్లకు; ఈశ్వరాః - అధిపతులగువారు; ద్రేక్కాణాధిపాఇతి - ద్రేక్కాణాధిపతులని; అపరే - కొందఱు; జగుః - చెప్పిరి; కేచిత్తు—కొందరు; చరే-చరలగ్నమందు; స్వాత్మజధర్మపాః; స్వా - లగ్నము; ఆత్మజ - ఐదవస్థానము; ధర్మ-నవమము; ఏతేషాం - వీట్లకు; పాః - అధిపతులును; స్థిరే - స్థిరలగ్నమందు; ధర్మ స్వాత్మజపాః- ధర్మ - నవము; స్వ - లగ్నము; ఆత్మజ-పంచమము; ఏతేషాం- యీస్థానములకు, పాః - అధిపతులు; ద్విరూపెగృహే - ద్విస్వభావరాశియందు

సుతనవస్వేశాః । సుత-పంచమము, నవ - నవమము: స్వ - లగ్నము: ఏతేషాం వీటికు: ఈశాః-అధిపతులున్నూ 'ద్రేక్కాణపాః - ద్రేక్కాణాధిపతులు స్యుః - అగుదురు, ఇతి - అని: జగుః-పలికిరి.

ద్రేక్కాణాధిపతులు చెప్పుచున్నాడు.

తా॥ లగ్నమును మూడు భాగములు జేసిన ద్రేక్కాణములగును అందు లగ్నాధిపతి ప్రథమ ద్రేక్కాణాధిపతియు పంచమాధిపతియు:ద్వితీయద్రేక్కాణాధిపతియు: నవమాధిపతి తృతీయ ద్రేక్కాణాధిపతియు,నిట్లు కొలదరియభిప్రాయము లగ్నాధిపతి ద్వాదశాధిపతి యేకాదశాధిపతులు క్రమంబుగా ద్రేక్కాణాధిపతులని కొలదరి యభిప్రాయము లగ్నాధిప పంచమాధిప నవమాధిపతులు చరలగ్నద్రేక్కాణాధిపతులనియుఁనవమాధిపలగ్నాధిపంచమాధిపతులుస్థిరలగ్నద్రేక్కాణాధిపతులనియుఁ బంచమాధిప నవమాధిప లగ్నాధిపతులు ద్విస్వభావలగ్నద్రేక్కాణాధిపతులు

నవాంశద్వాదశాంశ స్వరూపనిర్ణయము

శ్లో॥ మేషః కర్కటక స్తులాచ మకరః స్వస్వాదయో రాశయ ।
స్వస్యస్వాత్మజధర్మయోశ్చనవతద్భాగానవాంశాః క్రమాత్
యల్లగ్నంచ తదాదిసర్వనిలయా స్తద్వాదశాంశాః క్రమా ।
త్తత్తద్రాశ్యధిపా స్తదంశపతయ స్స్యుర్ద్వాదశాంశాభిధాః ॥

శ్లో॥ [౭౦] [పదవిభాగము] మేషః కర్కటకః । తులా। చ । మకరః । స్వస్వాదయః। రాశయః। స్వస్య స్వాత్మజధర్మయోః చ। నవతద్భాగాః, నవాంశాః । క్రమాత్ యత్। లగ్నం । చ తదాదిసర్వనిలయాః । సుః । ద్వాదశాంశాఃక్రమాత్ తత్తద్రాశ్యధిపాః తదంశపతయః స్యు। ద్వాదశాంశాభిధాః

టీక॥ మేషః - మేషము: కర్కటకః - కర్కటకము: తులా - తులయు మకర: మకరము, రాశయః - ఈరాసులు: స్వస్వాదయః - తమతమయంసలే యాదిగాగలని, స్వాత్మజధర్మయోశ్చ - లగ్నముకంటె పంచమనవమములకున్నూ స్వస్య - లగ్నసంబంధమైన, నవ - తొమ్మిదిసంఖ్యగల, తద్భాగాః - లగ్నభాగములు క్రమాత్ క్రమముగా, నవాంశాః — నవాంశములు: లగ్నం - లగ్నము యత్—యేదో, తదాదిసర్వనిలయాః- అదిమొదలు సమస్తరాసులు, ద్వాదశాంశాః ద్వాదశాంశలు, క్రమాత్ క్రమముగా, స్యుః అగుచున్నవి: తత్తద్రాశ్యధిపాః - ఆయారాశ్యధిపతులు: తదంశపతయః — ఆద్వాదశాంశాధిపతులు స్యుః — అగు । చున్నారు ద్వాదశాంశాభిధాః-వీటికు ద్వాదశాంశములని పేరు

అవ. నవాంశద్వాదశాంశములని జెప్పుచున్నాడు.

తా॥ లగ్నపుఘడియను ౯ భాగములుచేసి నవాంశలని మేషసింహరాసులకు మేషాదిగా నవాంశగణింపవలయునని కర్కట వృశ్చికమీనములకు కర్కటకాంశ మొదలని మకరవృషభకన్యలకుమకరాంశమొదలనితులాకుంభమిధునములకు తులాంశము మొదలని లగ్నాధిపతియె నవాంశాధిపతియని యిది నవాంశక్రమంబని దెలియవలెను. [మఱియు ద్వాదశాంశలనఁగా లగ్నఘడియలకు ౧౨ భాగములు చేయుట ద్వాదశాంశలని యాయా రాశ్యాధిపతులె ద్వాదశాధిపతులనుట

త్రింశాంశాధిపతులు

శ్లో॥ త్రింశాంశేష్వధిపాః కుజార్కి గురువిట్శుక్రాస్త్వయుగ్మే క్రమా
ద్బాణే ష్వష్టమునీషవ స్సమగృహే త్రింశాంశపా వ్యత్యయాత్ ।
షడ్వర్గ స్త్వయ మేవ సోపి శుభకృత్సౌమ్యగ్రహాణాం భవేత్ ।
షడ్వర్గోయది పాపినాం నిధనకృ త్సర్వేషు కర్మస్వపి ॥

శ్లో॥ [౩౧] [పదవిభాగము] త్రింశాంశేషు : అధిపాః: కుజార్కి గురువిట్శుక్రాః। తు। అయుగ్మే: క్రమాత్।బాణేషు।అష్టమునీషవః।సమగృహే।త్రింశాంశపా వ్యత్యయాత్। షడ్వర్గః। తు అయం। ఏవ । సః అపి। శుభకృత్॥ సౌమ్యగ్రహాణాం భవేత్ । షడ్వర్గః । యది పాపినాం। నిధనకృత్। సర్వేషు। కర్మసు । అపి ।

టీక॥ అయుగ్మే - బేసిరాశియందు, కుజార్కిగురువిట్శుక్రాః - కుజశని గురుబుధశుక్రులు: క్రమాత్ - క్రమముగా, బాణేష్వష్టమునీషవ ః- బాణ - ఐదు ఇషు - ఐదు: అష్ట — యెనిమిది, ముని - యేడు: ఇషవ - ఐదుఅంశలున్నూ సమగృహే - సమరాసులయందు, వ్యత్యయాత్ - బేసిరాసులకు విపరీతముగా త్రింశాంశపాః - త్రింశాధిపతులు జ్ఞేయాః - తెలుసుకొనతగినది: అయమేవ — ఈశ్లోకచతుష్టయోక్తమైనదే, షడ్వర్గః - షడ్వర్గము: సోపి - అషడ్వర్గమున్నూ సౌమ్యగ్రహాణాం - శుభగ్రహసంబంధమైనచో, శుభకృత్ - మంచినిచేయునది. భవేత్ - అగును, పాపినాం-క్రూరగ్రహములయొక్క షడ్వర్గోయది షడ్వర్గెపచో సర్వేషు - సమస్తమైన, కర్మసు — కర్మలయందు: నిధనకృత్ — మరణము జేయునది భవేత్ - అగును అవ॥ త్రింశాంశాధిపతులఁ జెప్పుచున్నాడు

తా॥ లగ్నము ౩౦ భాగములుచేసిన త్రింశాంశలనియును అందుఅంగారకశనైశ్చరు లైదైదంశలకును గురువు ౮ అంశలకును:బుధ దేడంశలకును,శుక్రుఁడు ౫ అంశలకును పిరలీక్రమముగ మేషాదిబేసిరాసులకధిపతు లనియును, వృషాది

సమరాసులకు లగ్నము ౩౦అంశములలో శుక్రుఁడైదంశములకునుబుధుఁడేడశము లకూను, గురువు ౮ అంశములకును: శనైశ్చరుఁడైదంశములకును: అంగారకుడు ౫ అంశములకును వీరలు త్రింశాంశాధి పతులనియు: మఱియుఁనీపైనఁజెప్పిన లగ్నహోరద్రేక్కాణనవాంశ ద్వాదశాంశ త్రింశాంశలనెడి షడ్వర్గము సకలకార్యములకు శుభగ్రహషడ్వర్గము శుభప్రదమనియు, పాపగ్రహషడ్వర్గముమృత్యుప్రదమనయు తా॥

శ్లో॥ త్రింశద్భాగమయంచ లగ్నమితి సాహోరాతదర్ధంచతత్,
ద్రేక్కాణస్తుతృతీయఏవనవమోభాగోనవాంశఃక్రమాత్॥
తస్యద్వాదశభాగఏవతు తతస్తద్వాదశాంశస్తతః,
స్త్రింశాంశ స్త్రిదశాంశఏవతు భవేత్షడ్వర్గఏవంక్రమః॥

శ్లో॥ [౭౨] [పదవిభాగము] త్రింశద్భాగమయం। చ। లగ్నం। ఇతి। సాహోరా। తదర్ధం। చ। తత్। ద్రేక్కాణః। తు। తృతీయః। ఏవ నవమః। భాగః। నవాంశః। క్రమాత్। తస్య। ద్వాదశభాగః। ఏవ। తు।తతః।తత్।ద్వాదశాంశః। తతః। త్రిదశాంశః। ఏవ। తు। భవేత్। షడ్వర్గః। ఏవం। క్రమః

టీక॥ లగ్నం-లగ్నము, త్రింశద్భాగమయం- ముప్పదిభాగలుకలది:తదర్ధం ఆ లగ్న నగభాగము, సా - ప్రసిద్ధమైన: హోరా-హోర, ఇతి అని, ఉచ్యతె — చెప్పబడును: తృతీయఏవ — మూడవభాగమే, తద్ద్రేక్కాణః - ఆ లగ్నమునకు ద్రేక్కాణము, నవమః - రొమ్మిదవదైనభాగః - భాగము నవాంశః - నవాంశము, క్రమాత్ - క్రమముగా, భవతి — అగుచున్నది: తస్య - లగ్నమునకు ద్వాదశభాగఏవ - పండ్రెండవభాగమె, ద్వాదశాంశః - ద్వాదశాంశము. తతః - పిదప, త్రిదశాంశఏవ—ముప్పదవఅంశేత్రింశాంశః-త్రింశాంశమనబడు,షడ్వర్గః- షడ్వర్గము: ఏసంక్రమః - ఇట్టి మర్యాదికలది, భవేత్ - అగును-

షడ్వర్గవిభాగక్రమము

అవ॥ షడ్వర్గవిభాగక్రమమును జెప్పుచున్నాఁడు

తా॥ లగ్నము ౩౦భాగములుగలదనియులగ్నార్ధము హోరయనియులగ్నత్రిభాగము ద్రేక్కాణమనియు: లగ్ననవాంశమునవాంశమనియు: లగ్నద్వాదశాంశమనియు: లగ్నత్రింశాంశము త్రింశాంశమనియు, ఇదే షడ్వర్గవిభాగక్రమంబని తా॥

పుష్కరాంశ వర్గోత్తమాంశ నిర్ణయము

శ్లో॥ భూనేత్రేద్ధివిధూజలాష్ట్యగమితో మేషాదితః పుష్కర ।
సింహాద్దేవనరాదికస్యచ తదామీనాం తతస్స్యాత్క్రమాత్ ॥
షడ్వారోయది పంచవర్గ ఇతివా వర్గోత్తమాంశ స్త్వయం ॥
ప్రాజ్మాత్స్యశ్చరమ శ్చరాదిషు నవాంశే షూత్తమా ద్వాశుభా

అవ. పుష్కరాంశవర్గోత్తమాంశలఁజెప్పుచున్నాఁడు

తా॥ మేషరాశిలో ౨౧ వయంశమును: వృషభములో ౧౪ వ యంశమును మిథునములో ౨౪ వ యంశమును: కటకములో ౭ వ యంశమును,సింహములో ౨౧ యంశమును: కన్యలో ౧౪ వ యంశమును, తులలో ౨౪ వ యంశమును వృశ్చికములో ౭ వ యంశమును: ధనూరాశికి ౨౧ యంశమును,మకరరాశికి౧౪వ యంశమును, కుంభరాశికి ౨౪ వ యంశమును, మీనమున్నకు ౭ వ యంశమును పుష్కరాంశము లనఁబడును మఱియు పుష్కరకాలమందీ జెప్పఁబడిన షడ్వర్గము శుభగ్రహసంబంధమైని శుభప్రదమనియు, శుభగ్రహసంబంధమైన బంచవర్గమైన శుభప్రదమనియు, వర్గోత్తమాంశలనగాఁ జరలగ్నములయందుఁ బ్రథమాంశలును స్థిరలగ్నములందుఁ బంచమాంశములును,ద్విస్వభావలగ్నములయందునవమాంశము నివి వర్గోత్తమాంశలని తా॥ [నవాంశములయందువివృషభ కర్కటకాంశములకు నవాంశము లౌటవలన నిషిద్ధములైనమ రాసులకు శుభగ్రహాధిపతిత్వములుండుట వలన శుభప్రదమని మీనవాంశమునకుశుభగ్రహాధిపతిత్వమునుండివర్గోత్తమాంశమ యిన అది గండాంతమౌటచేత నిషేధింపఁబడియుండుటవలన నశుభప్రదమని తా॥

కుచవాంశము

శ్లో॥ కన్యాయుగ్మ తులాంశకాఅపిధనుః ప్రాగర్ధ భాగశ్శుభా ।
ఏతద్భాగ్య సుతార్థ దానచరమా వర్గోత్తమాంశంవినా ।
నైవాప్యష్టమరాశిభాగ ఉభయోర్న ద్వాదశాంశ స్తథా ।
తేభ్యోన్యేనవాంశకాఅపి శుభం ప్రాగూర్వపాంశంపరే ॥

అవ॥ వర్గోత్తమాంశము లౌటవలన వృషభకర్కటకాంశలకు శుభప్రదత్వ నిరూపణచేసి మిగిలిన కన్యామిథున తులా ధనుస్సులు పుష్కరాంశ లౌటచేతవీనికిని శుభప్రదత్వము నిరూపణ చేయుచు నితరాంశలకు కుచవాంశత్వముఁతెలియఁజేయు చున్నాడు.

తా॥ కన్యామిధున తులాంశలు ధనుఃపూర్వభాగమునుసౌభాగ్యపుత్రసంపత్ప్రతములనియు నీరాసుల చరమాంశలు శుభప్రదములు గావనియు వర్గోత్తమాంశము రాశ్యంతర్గతమైనను శుభప్రదమనియు దంపతులకు సప్తమరాశిభాగమునుద్వాదశాంశమును శుభప్రదములు గావనియుఁగన్యామిధున తులా ధనుః పూర్వభాగములకంటె నితరములైన యంశము శుభవాంశలని గొందఱి యభిప్రాయము వృషభాంశమున శుభప్రదమని తా॥

నవాంశ ప్రత్యేక ఫల నిర్ణయము

శ్లో॥ మేషాంశేచ విధర్మృకాపశుగణా కన్యావృషాంశేభవే ।
ద్యుగ్మాంశే ధనపుత్రిణీచ కులటాస్యాత్కర్కటాంశేఖలా।
సింహాంశేపితృసద్మగాధసుగుణా విత్తార్జితాచ స్త్రియా ।
స్నత్పుత్రాచ తులాంశకేచ సుగుణా నిస్వాంశకేచళినః ॥

అవ. రెండుశ్లోకములచేత నవాంశలకుఁ బ్రత్యేకఫలములఁ జెప్పుచున్నాఁడు

మేషాంశమందు వివాహమైన కన్యకవిధవయగుననియు, వృషభాంశమందైన కన్యక వశుసమృద్ధిగలదగుననియు, మిధునాంశ మందైన స్త్రీ ధనవతియుఁబుత్రవతియు నగుననియుఁ గర్కటాంశమందైన స్త్రీవ్యభిచారిణియగుననియు, సింహాంశమందు విధవయుఁ గన్యాంశమందైస్త్రీ సుగుణవతియు, ధనవతియు నగుననియు, తులాంశమందునుపుత్రులు గలదగుననియు, వృశ్చికాంశమందు దరిద్రురాలగును.

శ్లో॥ చాపాంశాదిమభాగఏవ ధనినీభాగేస్య నక్తాపరే ।
దుశ్శీలాచ మృగాంశకేగతధవా కుంభాంశకే రుగ్మిణీ ।
మీనాంశేపతి పుత్రిభాగ్యవియుతా లగ్నాన్నవాంశోబలీ ।
షడ్వర్గస్థనవాంశ కేచ గదితం యద్వత్తదత్రాపిచ ।

తా॥ ధనురంశపూర్వభాగమందైన స్త్రీ ధనవంతురాలును, నపరాంశమందైన స్త్రీ వ్యభిచారి దురాచారవతియు నగుననియు మకరాంశమందైన స్త్రీ విధవయు, కుంభాంశమందు రోగవతియు, మీనాంశమందైనస్త్రీ విధవయు నపుత్రవతియు దరిద్రురాలునగు ననియు లగ్నముకంటె నవాంశము బలవత్తరమని జెప్పుటవలన శుభనవాంశము యోగ్యమని తా॥

కుజాష్టమ భృగుషట్కదోషములు

శ్లో॥ లగ్నాదష్టమగ కుజోనిధనకృద్భామాష్టమాఖ్యోప్యయం
యద్యేవం భృగుషట్కదోషఇతి తల్లగ్నా ద్భృగుష్షష్ఠగః ।

యుద్ధే శత్రుజితౌ రిపోర్గృహగతౌ నీచస్థితౌ చాస్తగౌ ।
తౌ ద్వౌ దుర్బలినౌ వదంతిచ పరే దోషస్తునాస్తీత్యహో ॥

అవ. కుజాష్టమభృగుదోషములఁ జెప్పుచున్నాఁడు.

తా॥ అంగారకుఁడు వివాహలగ్నమునకు ౮ ట నుండిన మృత్యుప్రదుఁడనియు నిదియే కుజాష్టమదోషంబనియు మఱియు నీకుజలగ్నమునకుఁ ట కుక్రిఁ డుండిన భృగుషట్కదోషమనియు, దీనికి దైవఁజెప్పిన ఫలమనియు, కుజశుక్రులు గ్రహయుద్ధమందు శత్రువుచేతజయింపఁబడినను,తిరస్కరింపఁబడినను శత్రుక్షేత్రములను బొందినను నస్తమానమును బొందియుండినను, బలరహితులవుటవలన దోషములేదని కొంతఱును, నాయభిప్రాయము దోషమనే తా॥

కర్తరిదోషనిర్ణయము

శ్లో॥ లగ్నాద్ద్వాదశగోభవేదృజుగతి ర్వక్రద్వితీయస్థితః ।
పాపౌ ద్వౌ యది మధ్యలగ్నముభయో ర్మృత్యుప్రదాకర్తరీ॥
చంద్రోవా యది మధ్యగ స్తదుభయో రన్యేజగుఃకర్తరీ ।
తౌ ద్వౌవా నచకర్తరీహ్యృజుగతీ తద్వ్యత్యయాద్వక్రిణౌ॥౭౮

అవ. కర్తరియను దోషమునుఁ జెప్పుచున్నాఁడు.

తా॥ రెండుపాపగ్రహములలో నొకపాపగ్రహము లగ్నమునకు ౧౨ ట వక్రింపకయుండి మఱియొక పాపగ్రహము లగ్నమునకు ౨ట వక్రించియుండెనేని యీరెండి మధ్యమునసున్న లగ్నమునకుఁ గర్తరియను దోషము ఎచ్చ నీదోషము మృత్యుప్రదమనియును, ఈదోషము రెండుపాపగ్రహముల నడుమ చంద్రుఁడుండెనేని యదికర్తరిదోషమని కొంతఱు చెప్పుచున్నారు యీచెప్పఁబడిన పాపగ్రహములురెండును వక్రించియున్నను వక్రవర్జితులైయున్నను లగ్నద్వాదశమందు వక్రించియుండి లగ్నద్వితీయమందు వక్రరహితులైయున్న నీచెప్పఁబడిన కర్తరి దోషము లేదని తా॥

అష్టమలగ్నదోషనిర్ణయము

శ్లో॥ త్యాజ్యం చాష్టమలగ్న మేవజనవాల్లగ్నాచ్ఛరాశేస్తథో
ర్భంపత్యోరపి మృత్యుకృతదధపోలగ్నస్థితో వాతయోః॥
చంద్రో వ్యష్టమరాశిగ సమభయోర్నిత్యం తరిదప్రద ।
స్త్యాజ్యం ద్వాదశలగ్నమ ప్యశుభకృత్తజ్జన్మలగ్నగృహమ్॥

శ్లో॥ [౨౯] [పదవిభాగము] త్యాజ్యం। చ। అష్టమలగ్నం। ఏవ। జననాత్ లగ్నాత్। చ। రాశేః। తయోః। దంపత్యోః। అపి। మృత్యుకృత్। తదధిపః। లగ్నస్థితః। వా। తయోః। చంద్రః। అపి, అష్టమరాశిగః। తదుభయోః। నిత్యం। దరిద్రప్రదః। త్యాజ్యం। ద్వాదశలగ్నం। అపి। అశుభకృత్। తజ్జన్మలగ్నం। గృహం॥

టీక॥ జననాత్—జన్మించిన,లగ్నాత్-లగ్నం-లగ్నముకంటె,రాశేః-జన్మరాశి కంటెను, యత్ - యే, అష్టం - యెనిమిదవ, లగ్నం-లగ్నముకలదో, తత్—అలగ్నము, తయోః-అ, దంపత్యోః-దంపతులకు, త్యాజ్యం-విడువతగినది. [ఏప్రకారముచే గుణముకలదయినను విడువవలయు ననుట]

శ్లో॥ అష్టమంతు నకర్తవ్యం యదిసర్వ గుణాన్వితమ్ ॥

ఇతి వైద్యవిలాసాది గ్రంథములయందుచెప్పుటవలనఁ తదధిపః-అష్టమలగ్నాధిపతి లగ్నస్థితో వాయది - వివాహాదిలగ్నములయందున్నచో; తయోః—అదంపతులకు; మృత్యుకృత్- మరణముచేయును; చంద్రోపి - చంద్రుఁడున్ను; అష్టమరాశిగః - జన్మరాశి అష్టమరాశియందున్నచో; తదుభయోః-అదంపతులకిద్దరకు; నిత్యం- సర్వకాలము; దరిద్రప్రదః-దరిద్రముకలుగచేయును; ద్వాదశలగ్నమపి-జన్మలగ్నజన్మరాసులకు పండ్రెండవలగ్నము, త్యాజ్యం-విడువతగినది; తజన్మలగ్నం-అదంపతుల జన్మకాలలగ్నమున్ను; గృహం - వారల జన్మకాలరాశియు; అశుభకృత్ - మంచిది కాదు ఇచ్చట విశేషము ఏగృహమం దెవనికి జన్మముకలుగునో యదివానికి జన్మగృహము దానియందు వివాహాదికార్యములు చేయకూడదు,

అవ. అష్టమలగ్నదోషమునుఁ జెప్పుచున్నాఁడు.

తా॥ జన్మలగ్నమునకును; జననకాలచంద్రరాశికిని ౮ వ లగ్నము మృత్యుప్రదమౌటవలనను నాలగ్నము గుణయుక్తమైనదైనను నిషేధింపవలయుననియు; నష్టమలగ్నాధిపతి వివాహలగ్నముల బొందెనేనిదంపతులకు మృత్యుప్రదుఁడనియు చంద్రుఁడు జన్మరాశికి ౮ వ రాశిని బొందియున్న దంపతులకు నిత్యదారిద్ర్యప్రదుఁడనియు; జన్మద్వాదశలగ్నమును స్వజన్మలగ్నము నశుభకరమనియు; మఱియు జన్మగృహమనఁగానేయింట బుట్టినవానికాయిల్లు జన్మగృహమనియు జన్మగృహము వివాహాదులకు యోగ్యముకాదని తాత్పర్యము॥

— షష్ఠాష్టరిష్ఫ చంద్రసగ్రహదోషములు —

శ్లో॥ లగ్నాద్ద్వాదశగేఖవా రివుగతే చంద్రేష్టమస్థితదా ।
రిష్ఫాష్టాంగ చంద్రనా మకమహాదోష స్తయోర్మృతుకృత్॥

దోష స్సగ్రహవామకో నిధనకృ చ్చంద్రే గ్రహేణాన్వితే ॥
దోషోనేతి పరేజగు శ్శశధరే స్సామ్య గ్రహేణాన్వితే ॥

అవ. షష్ఠాష్టరిష్ఠచంద్రసగ్రహదోషములనుఁజెప్పుచున్నాఁడు.

తా॥ చంద్రుఁడు వివాహాదిలగ్నమునకు ఉభయాట ఇంట నుండినప్పుడు రిష్టాష్టారిగచంద్రనామకదోషమనియు, నాదోషముదంపతులకుమృత్యుప్రదమనియు చంద్రుఁడు శుభగ్రహములతోఁగాని పాపగ్రహములతోఁగాని కూడియుండుటయే సగ్రహనామక దోషమనియు నాదోషము దంపతులకు నిధన ప్రదమనియు, మరియు చంద్రుఁడు శుభగ్రహములతోగూడియున్నప్పుడీ దోషములేదని తా॥

సూర్యాదియుక్త చంద్రగ్రహ ఫలనిర్ణయము

శ్లో॥ దారిద్ర్యంమరణం త్వపత్యరహితందౌర్భాగ్యమేవంస్త్రియా
స్సాపత్న్యంయతిభావమేవకలహందుఃఖంచసూర్యాత్క్రమాత్
ఉద్వాహాదిషు చంద్రఏకభవనే సూర్యాదిభిశ్చేద్యుతో ।
నక్షత్రాంతరగ శ్శుభోయది శశీత్యన్యే జగుర్నేతరే ॥

అవ. సూర్యాదియుక్త చంద్రసగ్రహములకు ప్రత్యేక ఫలములఁ జెప్పుచున్నాఁడు—

తా॥ చంద్రుఁడువివాహాదివిషయమై ఏకరాశియందు సూర్యునితోఁగూడియుండిన వివాహమైన స్త్రీకి దారిద్ర్యప్రదుఁడనియు, అంగారకునితోఁ గూడియున్న మరణప్రదుఁడనియు, బుధునితోఁ గూడిన స్త్రీని పుత్రహీనురాలుగాఁచేయుననియు, బృహస్పతితోఁ గూడిన దౌర్భాగ్యప్రదుఁడనియు శుక్రునితోఁగూడిన స్త్రీకి సపత్నీప్రదుఁడనియు, శనైశ్చరునితోఁగూడిన నైశ్వర్యాభావప్రదుఁడనియు, రాహువుతోగూడినఁ గలహప్రదుఁడనియు, కేతువుతోఁగూడిన దుఃఖప్రదుఁడనియు మఱియు వివాహాదివిషయమై చంద్రుఁడొక రాశియందు సూర్యాదిగ్రహములతోఁ గూడినను నక్షత్రభేదముఁగలిగియున్న శుభకరుఁడని కొందరి యభిప్రాయమనియు నక్షత్రాంతరగతుఁడైన నశుభకరుఁడని మరికొందఱు చెప్పిరని తా॥

— వారజనితదుర్ముహూర్తదోషములు —

శ్లో॥ రుద్రాఖ్యోరగమిత్రపిత్ర్యవసవో వారాఖ్యవిశ్వేవిధి ।
బ్రహ్మాదేంద్రహుతాశదైత్యవరుణా అర్యమ్యమాఖ్యోభగ్యః
ఏతేప చదశక్రమాత్తు దివసేశ్శేయాముహూర్తాభగ ।
శ్చేంద్రాగ్నీఅహిదైత్యరౌద్రపితర స్త్యాజ్యాస్తుశేషాశ్శుభాః॥

తా॥ ౧ మొదటిది రుద్రమనియు, ౨ రెండవది యురగమనియు ౩ మూడవది మిత్రమనియు: ౪ నాల్గవది పిత్ర్యమనియు ౫ నైదవది వసువనియు:౬ నాఱవది వారమనియు, ౭ నేడవది విశ్వేదేవ నెనిమిదవది విధియనియు తొమ్మిదవది బ్రహ్మయనియు:బదియవది యింద్రమనియు:: బదునొకండవది ఇంద్రహుతాశన మనియు బండ్రెండవది చైత్యమనియు బదుమూడవది వరుణ మనియు:బదునాల్గవది యర్యమమనియు, బదునైదవది భగ మనియు నీచెప్పిపంచదశముహూర్తములు ప్రతిదివసమందీక్రమమున దెలియుననియు నందు భగ ఇంద్రహుతాశన, ఉరగదైత్య తౌష్ట్ర, పితృ ఈ ౬ను గ్రహదైత్యములౌటవలన శుభకర్మముల విషయమైనిషిద్ధములనియు మిగిలిన తొమ్మిదియును శుభప్రదములని తా॥

శ్లో॥ రాత్రౌపంచదశేశ్వరాజచరణాహిర్బుధ్న్యపూషాభిధా
నాసత్యాంతకవహ్నిధాతృశశిన శ్చాదిత్యజీవాచ్యుతాః ॥
అర్కత్వష్టృసమీరగణా శ్శుభవిధౌ చత్వారఏవాశుభా ।
కౌష్ట్రాజాంఘ్రియమాగ్నయోయదుపరి యస్మిన్ క్షణేయత్ఫలమ్

శ్లో॥ యస్మిన్దిష్ట్యేయచ్చ కర్మోపదిష్టం తద్దైవత్యే
తన్ముహూర్తేపి కార్యమితి

కనుక నుగ్రదేవతలు కలవానిని వదలవలయుననుట

తా॥ ప్రతిరాత్రియందును బంచదశముహూర్తములలో మొదటిది యీశ్వరమనియు: రెండవది యజచరణమనియుమూఁడవదియహిర్బుధ్న్యమనియు,నాల్గవది పూషయనియు: నైదవది నాసత్యమనయు: నాఱవది యంతకమనియు: నేడవది వహ్నియనియు, నెనిమిదవది ధాతయనియు: తొమ్మిదవదిశశియనియు:పదియవది యాదిత్యమనియు, పదునొకండవదిజీవమనియు: పండ్రెండవది యచ్యుతమనియు పదుమూఁడవది యర్కమనియు, పదునాల్గవది త్వష్టయనియు: పదునైదవది సమీరణమనియు నీపంచదశ ముహూర్తములలో యజ్ఞ, అజాంఘ్రి, యమ, అగ్ని ఈనాలుగున్ను శుభకర్మలవిషయమై యుగ్రము లౌటవలన నిషేధింపవలయునని ఏనక్షత్రాధిపతి యేక్షణమందెంతమాత్రము ఫలము నిచ్చుచున్నాఁడోయావ్యక్తిగల ముహూర్తాధిపతులును దమతమ స్వరూపమునకు దగినఫలమునిచ్చుచున్నారనియు ఏనక్షత్రమందేకర్మచేయుట శ్రేష్ఠమని చెప్పియున్నవో యానక్షత్రాధిదేవతముహూర్తములందును శుభకర్మచేయుట ముఖ్యమని తా॥

శ్లో॥ ఆదిత్యేర్యమనామక శ్శశిదినే బ్రహ్మాసురాఖ్యాకుజే ।
పిత్ర్యాఖ్యానలసంజ్ఞకౌ బుధదినేస్యాచ్ఛ్రేష్ఠ్యముహూర్తోభిజిత్ ॥
దైత్యాహ్వాగురువాసరేభృగుదినే బ్రాహ్మాహ్వ్యఖ్యపిత్ర్యేశసౌ
రౌద్రాహిత్వఖ లేశుభేవిధనదాస్తే దుర్ముహూర్తాక్రమాత్॥

తా॥ ఆదివార మందర్యమమనెడి నామముగల పదునాల్గవ ముహూర్తమును సోమవారమందు బ్రహ్మమను తొమ్మిదవముహూర్తమును; అసురమనెడిపండ్రెండవముహూర్తమును, కుజవారమునందు పగలు పిత్ర్యమను నాలుగవముహూర్తమును; రాత్రిఏడవదగు నలమముహూర్తమును; బుధవారమందభిజిత్తను నెనిమిదవముహూర్తమును; గురువారమందుఁ బండ్రెండవగురు దైత్యమును; వారమను పేరుగల యాఱవముహూర్తమును, శుక్రవారమందు బ్రహ్మమను తొమ్మిదవముహూర్తమును; పిత్ర్యమనునాలుగవ ముహూర్తమును శనివారమందు రుద్ర, అహి అను ప్రథమ ద్వితీయ ముహూర్తములును నీచెప్పిన ౧౨ ముహూర్తములు నుగ్రములౌటవలన శుభకర్మలయందు నిషేధింపవలయునని తా॥

కాలహోరాస్వరూపము

శ్లో॥ యదార్కేచ యదిష్టకాల ఘటికా ద్విఘ్నా శ్శరాస్తాగతాః।
పూర్వాంశాఅథవర్తమానసమయస్యాత్కాలహోరాక్రమాత్॥
వారేశాదిరనిర్భృగుర్బుధవిధూమందోగురుర్మంగళ ॥
శ్చేత్యాపగ్రహకాలపానిధనిదాస్త్యాజ్యాపివాహాదిషు ॥ ౮౫

తా॥ ఏవారమందైనను హోరనిర్ణయించువరకు నుదయము మొదలైన గడియలను రెట్టించి ౫ ౬ భాగింపఁగా మిగిలినది తత్కాలహోరయనియు, నేవారమందు హోరచూచిన నావారాధిపతి మొదటిహోరాధిపతియనియు, మొదటిహోరాధిపతికి ౬ వ గ్రహము వెంబడి హోరయనియు; దినం ౧ కి ౧౨ హోరలకు నధిపతులనియు, నిందుకు నుదాహరణ మాదివారమందు హోరచూచిన పక్షమందు సూర్యుడు మొదటి హోరాధిపతియనియు; భృగు బుధ చంద్ర శని గురు అంగారకు లీ క్రమముననుదయము మొదలు పలుమాఱు హోరాధిపతులనియుఁ దెలియవలెను. కొందరు గ్రంథ కర్త లర్థరాత్రి మొదలు హోరచూడవలెనని చెప్పిరనియు, నీ చెప్పిన హోర ౩ న్నర ఘడియయనియు, ౨ న్నర-కి ౫ అర్ధఘడియలు నీయర ఘడియలకు సూర్యహోరలో రవి శశి కుజ బుధ గురువు లధిపతులనియు, శుక్ర

హోరలోశుక్ర శని రవి చంద్ర అంగారకు లధిపతులనియు: వీక్రమున నన్ని హోరలఁజూడవలెననియు, నీహోరలు పాపగ్రహకాల జనితములయ్యెనేని వివాహాదిశుభకర్మలయందు నిషేధింపవలయునని ఈవారములకు ననేకవిధములైన నిర్ణయాములు చెప్పిననీగ్రంథకర్తమతము కొందఱి గ్రంథకర్తలకు నిష్టము, ఉదయముమొదలుదయవర్యంతమువారమని తా॥ మఱియు-

శ్లో॥ మంత్రిమంగళమార్తాండ శుక్రజ్ఞేందుశనైశ్చరః ।
వారేశాఃప్రథమంపూర్వం ద్వియర్థఘటికాః క్రమాత్॥ఇతి ।

ఖర్జూరచక్రలక్షణము

శ్లో॥ ఖార్జూరాకృతిమూర్ధ్వగా మృజులిఖేదేకాంచ రేఖాంతత ।
స్తిర్యక్చార్గళకాస్త్రయోదశతథా ఖార్జూరచక్రం త్విదమ్ ॥
విష్కంభాదిషు దస్రభాదిశిరసి స్థాప్యైకరేఖాంగతౌ స్యాతాం
శీతగుభాస్కరౌయదితయోర్దృష్టిర్మిథోమృత్యుకృత్ ॥

[పదవిభాగము] ఖార్జూరాకృతిం। ఊర్ధ్వగాం ఋజు। లిఖేత్ । ఏకాం । చ' రేఖాం। తతః తిర్యక్। చ। అర్గళకాః। త్రయోదశ । తథా । ఖార్జూరచక్రం । తు । ఇదం। విష్కంభాదిషు। దస్రభాది । శిరసి। స్థాప్య: ఏకరేఖాం। గతౌ । స్యాతాం । శీతగుభాస్కరౌ। యది। తయోః దృష్టిః। మిథః మృత్యుకృత్.

టీక॥ ఏకాం-ఒక: రేఖాం-గీటును, ఖార్జూరాకృతిం - ఖర్జూరాకుమాదిరిగా ఋజు-వంకరలేకుండునట్లుగా: లిఖేత్—వ్రాయవలయును: తతః-పిదప, తిర్యక్-అడ్డముగా, అర్గళకాః-అర్గళములను, త్రయోదశ—పదమూడురేఖలు: తథా - అట్లువ్రాసినచో, ఇదం-ఈయరువదియేడు రేఖలుగలది, ఖార్జూరచక్రం - ఖర్జూరచక్రమనఁబడును, శిరసి-చక్రశిరస్సునందు, విష్కంభాదిషు — విష్కంభము మొదలు యోగములయందు, దస్రభాది-అశ్విని మొదలు నక్షత్రము నభిజిత్తువదలి, స్థాప్య— వ్రాసి శీతగుభాస్కరౌ-చంద్రసూర్యులు, ఏకరేఖాం-వక్రగీతను: గతౌ — పొందినవారు స్యాతాంయది - అయినటులయిన, తయోః - వారిరువునకు: మిథః పరస్పరము దృష్టిః - చూపు,భవతి-అగునో, సా-అదృష్టి: మృత్యుకృత్ — మరణముచేయును, ఇనుక శుభకర్మలయందు దానిని వదలవలయును ఇచ్చటవిశేషముగలదుఒక్కొక్క రేఖనుఁబొందుటలో చతుష్పాదాద్యపాదములనుఁ బొందియున్నను, రెండుమూడు పాదములయందున్నను పరస్పరదృష్టికలఁకు నాలుగు రెండు పాదములఁబొందినను:

నాలుగు మూడు పాదములఁ బొందినను, మొదటి రెండు పాదములఁ బొందినను, మొదటిపాద మూడవపాదములఁ బొందినను, పరస్పరదృష్టిగలదు.

వైవజ్ఞవిలాసే శ్లో॥ చతుర్థగస్త్వాద్యపాద మాద్యగస్తుచతుర్థగం।
ద్వితీయగ స్తృతీయస్థం త్తృతీయ స్థాద్వితీయగం ।
సమాంఘ్రివేధస్సర్వత్ర విజ్ఞేయంధిష్ణ్యమండలమ్ ॥

అవ. రెండుశ్లోకములచే ఖర్జూరచక్రలక్షణమును దెలియఁజేయుచున్నవాఁడై యాదోషమునుఁ జెప్పుచున్నాడు.

తా॥ ఖర్జూరచక్రమునకు సూర్యరేఖ యొకటివ్రాసి యారేఖమీఁద ౧౩ అడ్డ గీతలు గీచిన సప్తవింశతి రేఖాత్మకమగునది ఖర్జూరచక్రమనియు నీచక్రము శిరస్సునందత్వినక్షత్రమును విష్కంభనామయోగమును లిఖించి యక్కడనుండి నవ్యముగా లిఖించుచురాగా సూర్యచంద్రులొకరేఖయందున్ననక్షత్రములయందుండి యొకరినొకరు చూచిన నది మృత్యుప్రదము కనుక వివాహాది శుభకర్మలయందు నిషేధింపవలయునని తా॥ ఇచ్చట సూర్యచంద్రులకు నేకరేఖాగత నక్షత్రములయందున్నమాత్రముచేతనే పరస్పరవీక్షణముఁగలుగదనియు, మఱియేమన్నను వీరిలో నాలుగవ పాదమున నొకగ్రహమును మొదటిపాదమున నొకగ్రహమునుండఁగాను రెండవపాదమున నొకగ్రహమును; మూఁడవపాదమున నొకగ్రహమునుండఁగాను॥ పరస్పర వీక్షణముఁ గలుగునని తెలియవలయును. [పాదవీక్షణచక్రము తుదిఁ చూడదగును] (ఖర్జూరచక్రమును చివర చూడఁదగును)

పాదవీక్షణచక్రము

౧	౨	౩	౪
గ్ర	గ్ర	గ్ర	గ్ర
	౩	౨	౧
గ్ర	గ్ర	గ్ర	గ్ర

శ్లో॥ విష్కంభవ్యతిపాతశూలపరిఘా గండాతిగండాశని ।
వ్యాఘాతాఅపి వైధృతి ర్నిధనదా యోగావివాహాదిషు ॥
దస్రాహీందుమఘాస్తథా దితసుతానూరాధపుష్యాదితి ।
త్వష్ట్రాఖ్యాః క్రమశః ప్రదక్షిణవిధాజ్ఞేయాశ్శిరస్థోదుతః॥౮౭

[పదవిభాగము] విష్కంభవ్యతిపాతశూలపరిఘాః, గండాతిగండాశనివ్యాఘాతాః। అపి। వైధృతిః । నిధనదాః । యోగాః । వివాహాదిషు । దస్రాహీందుమఖాః। తథా। దితిసుతానూరాధపుష్యాదితిత్వష్ట్రాఖ్యాః । క్రమశః । ప్రదక్షిణవిధౌజ్ఞేయాః । శిరస్థోడుత ॥

టీక॥ విష్కంభవ్యతిపాతశూలపరిఘాః- విష్కంభ - విష్కంభము, వ్యతీపాత-వ్యతీపాతము, శూల-శూలము, పరిఘాః - పరిఘనామయోగము, గండాంతర గండాశనివ్యాఘాతాః- గండ - గండనామయోగము, అతిగండ — అతిగండనామయోగము, అశని - వజ్రనామయోగము, వ్యాఘాతాః - వ్యాఘాతనామయోగము, వైధృతిః-వైధృతినామయోగము, ఏతే-తః, యోగాః-యోగములు, వివాహాదిషు-వివాహాదిశుభకర్మలయందు, నిధనదాః-మరణమునుచేయునవి, దస్రాహీందుమఖాః-దస్ర-అశ్విని, అహి-అశ్లేష, ఇందు-మృగశీర్ష, మఖాః—మఖయు, తథా-ఆప్రకారము, దితిసుతానూరాధ పుష్యాదితిత్వష్ట్రాఖ్యాః- దితిసుత-మూలయు, అనూరాధ-అనూరాధయు, పుష్య - పుష్యమి, అదితి - పునర్వసు, త్వష్ట్రాఖ్యాః - చిత్తయు పేరుగల నక్షత్రములు, శిరస్థోడుతః-శిరస్సునందున్న నక్షత్రముమొదలు, క్రమశః -క్రమముగా, ప్రదక్షిణవిధౌ—ప్రదక్షిణక్రియయందు, జ్ఞేయాః - తెలియఁదగినవి, ఏయోగమునకు ఏనక్షత్రమో ఆనక్షత్రమునుశిరస్సునవ్రాసి యదిమొదలు లెక్కింపవలయును. అది యెట్లనిన విష్కంభమునకు నశ్వినియు, వ్యతీపాత కాశ్లేషయు, శూలమునకు మృగశీర్షయు,పరిఘకు మఖయు, గండమునకు మూలయు, అతిగండమున కనూరాధయు, వజ్రమునకు పుష్యమియు, వ్యాఘాతముకకు పునర్వసుయు, వైధృతికి చిత్తయు క్రమముగా నగును,

తా॥ విష్కంభము, వ్యతీపాతము, శూల, పరిఘ, గండము, అతిగండము, వజ్రము, వ్యాఘాతము, వైధృతి యీయోగములు వివాహాదిశుభకర్మల కయోగ్యములనియు, అశ్విని, అశ్లేష, మృగశిర, మఖ,మూల,అనూరాధ, పుష్య, పునర్వసు, చిత్త ఈ నక్షత్రముల నుచ్ఛస్థానమందుండెడి నక్షత్రము మొదలు ప్రదక్షిణ క్రమముగాఁ దెలియవలయునవియు, నేయోగమునకు నేనక్షత్రమును జెప్పియున్నదో యదిమొదలుచేసి ప్రదక్షిణక్రమముగా లిఖింపవలయుననఁగా విష్కంభమునకు నశ్విని, వ్యతీపాతకు నాశ్లేష యీక్రమమున లిఖింపవలయునని తా॥

గ్రహణోత్పాతదోషనిర్ణయము

శ్లో॥ ఉత్పాతగ్రహణీభ్యఏవతు పరం సప్తాహమేవంత్యజే ।
ధిష్ణ్యం తత్తదృతుత్రయే ఖలశుభే నేష్టంచ మృత్యుప్రదమ్ ॥

గ్రస్తే స్తేపురతోర్థమేవపరతో గ్రస్తోదయేహ్నాంత్రయం ।
సంధ్యాయామపి సప్తసప్తదివసాన్ని శ్శేషపేవంత్యజేత్॥ ౮౮

శ్లో॥ పర్వాగ్రాసేషుషణ్మాస మర్ధగ్రాసేతదర్ధకం ।
తదంతరేమపాతేన త్యజేద్భంగ్రహణాహతమ్ ।

అవ॥ గ్రహణోత్పాతదోషములఁజెప్పుచున్నాఁడు

తా॥ ఉత్పాతములనఁగా భూకంపము; ధూమకేతువు మొదలగు నుత్పాతములును. సూర్యచంద్రగ్రహణములునుఁ గలిగెనేని యనంతరమందేడువాసరముల పర్యంతం శుభకర్మలు చేయఁగూడ దనియు, నేనక్షత్రమందీ చెప్పినభూకంపనాద్యుత్పాదములుఁగలుగు చున్నవో యానక్షత్రము మృత్యుప్రదమౌటవలన నాఱునెలల పర్యంతము వివాహాదిశుభకర్మలవిషయమై యయోగ్యమనియు: సర్వగ్రహణమైగ్రస్తాస్తమయమైన పక్షమునకు ముందు ౩న్నర దినము కూడ దనియు; సర్వగ్రహణ గ్రస్తోదయ విషయమై యనంతరము మూఁడు దివసములు కూడవనియు, సాయంకాలమున గ్రస్తాస్తమయమైన సర్వగ్రస్తగ్రహణముందు ౭ దివసములు గ్రస్తోదయసర్వ గ్రస్తగ్రహణ మందనంతరమందేడు దినములును కూడవనియు మఱియు గ్రహణవిద్ధనక్షత్రము పూర్ణగ్రహణమునందు, ౬ మాసములవరకు సర్వగ్రహణమునందు ౩ మూఁడుమాసములవరకు నీరీతిగా శుభకర్మల విషయమై యోగ్యముఁగాదని తా॥

కూర్చిరయుక్తధిష్ణ్యదోషము

శ్లో॥ తద్ధిష్ణ్యంజ్వలితంతు పాపసహితం మృత్యుప్రదం పృష్ఠభం ।
భస్మాఖ్యం త్వథ ధూమితంచ పురతో ధిష్ణ్యం వివాహాదిషు॥
రాశిః కూర్చిరయుత స్తదాఖ్యఫలద శ్చాన్యోచతౌతాదృశౌ।
పృష్ఠాగ్రాశుభసంయుతౌ యదిశుభౌస్యాతాంతురాశీతుతౌ ॥

టీక॥ పాపసహితం-పాపగ్రహముతో కూడిన; తద్ధిష్ణ్యం — ఆనక్షత్రము, జ్వలితం—జ్వలితమను పేరుగలది,పృష్ఠభం-వెనుకనక్షత్రము,భస్మాఖ్యం-భస్మయను పేరుగలది, అథ-తర్వాత, పురతః ముందుదైన; ధిష్ణ్యం - నక్షత్రము; ధూమితం-ధూమితమను పేరుగలది, వివాదిషు-వివాహాదిశుభకర్మలయందు; మృత్యుప్రదం - మరణము కలుగఁజేయును; కూర్చిరయుతః - పాపగ్రహముతోగూడిన; రాశిశ్చ - రాశియున్ను; తదాఖ్యఫలదః జ్వలితమను పేరుచే నట్టిఫలమునిచ్చునది, అన్యౌ - ఇతరమగు, తౌ-ధనుకముంతుండు, రాశీచ - రాసులున్ను; తాదృశౌ - పాపగ్రహ

యుక్తము లగునట్టి ఫలములనిచ్చును; పృష్ఠాగ్రే- వెనుకముందురాసులు;శుభయుతౌ యది-శుభగ్రహయుక్తములైనచో శుభౌ-మంచివిచేయునవి; స్యాతాం- అగుచున్నవి

అవ॥ క్రూరయుక్తధిష్ణ్యమను దోషమునుఁజెప్పుచున్నాడు

తా॥ పాపగ్రహముతోఁగూడిన నక్షత్రము జ్వలితసంజ్ఞిక మనియు పాపగ్రహమునకు వెంబడియున్న నక్షత్రము భస్మసంజ్ఞికమనియు పాపగ్రహమునకు ముందున్న నక్షత్రము ధూమిత సంజ్ఞికమనియు యీమూడు నక్షత్రములు మృత్యుప్రదము లౌటవలన వివాహాదివిషయమై నిషేధింపవలయునని పాపగ్రహయుక్తమైన రాశియును జ్వలితసంజ్ఞికమే గనుక ముందుఁజెప్పిన ఫలప్రద మనియు; మిగిలిన పృష్ఠాగ్రగతరాసులు భస్మితధూమిత సంజ్ఞికములైనను శుభగ్రహయుక్తములాయెనేని శుభప్రదములని తా॥

పంచశలాకదోషలక్షణము

శ్లో॥ తిర్యక్పంచ తథోర్ధ్వగా శ్శరమితా ద్వేద్వేచ కోణద్వయే।
చక్రేత్రైవ విలిఖ్యశంభువిదిశాద్వైతీయ రేఖాదితః ।
అష్టావింశతిభానిచ జ్వలనభాదీన్యేన రేఖాగ్రత ।
స్థాప్యానిగ్రహవేధవర్జితముడుగ్రాహ్యంవివాహేబుధైః॥

టీ॥ పంచ-ఐదురేఖలు; తిర్యక్ - అడ్డముగాను; తథా — ఆప్రకారము; శరమితాః-ఐదురేఖలు; ఊర్ధ్వగాః-నిలువుగాను; కోణద్వయే — ఈశాన్యనైఋతికోణములయందు అగ్నేయవాయువ్యకోణములయందు; ద్వేద్వే-రెండురెండురేఖలు;విలిఖేత్—వ్రాయవలయును; అత్రైవతః; చక్రే-చక్రమందు శంభువిదిశి— ఈశాన్యదిక్కునందు, ద్వైతీయరేఖాదితః-రెండవరేఖమొదలు; జ్వలనభాదీని- కృత్తికమొదలైన అష్టావింశతి - యిరువదియెనిమిది; భాని నక్షత్రములు స్థాప్యాని- వ్రాయతగినవి గ్రహవ్వేవర్జితం-ఏరేఖయందుండునక్షత్రమున కేరేఖయందుండునక్షత్రమందుండుగ్రహముతో వేధకలుగునోనట్టి వేధలేనట్టి, ఉడు-నక్షత్రము; వివాహే - వివాహాది సకల శుభకర్మలయందు; బుధై-పండితులచేత; గ్రాహ్యం - గ్రహించతగినవది

అవ. పంచశలాకచక్రమును దెలియఁజేయుఁవాడై పాపగ్రహక్రాంతదోషమును జెప్పుచున్నాడు.

తా॥ ॥ అడ్డగీతలువ్రాసి దానిమీఁద ॥ నిలువుగీతలువ్రాసి ఈచక్రకోణములయందు రెండేసి గీతలువ్రాసి ఈ చక్రమందీశాన్య కోణమందు వ్రాయఁబడిన

రెండవరేఖ మొదలుకొని యన్నిరేఖా గ్రహములయందును క్రమముగాఁ గృత్తికాది ౨౮ నక్షత్రములను వ్రాసి పరిశోధించి పాపగ్రహవేధ లేని నక్షత్రమందు వివాహాది శుభకర్మలఁ జేయుట పండితసమ్మతమని తా॥ [పంచశలాకచక్రమును చివర చూడఁదగును]

నక్షత్రత్యాజ్యదోషనిర్ణయము

శ్లో॥ నైశంవీరవలంనభోభయకరం నీలంనరంఫాలనా । గోనీరం కారనీరభయభూపోనేకభేకంతమః । నారంనీరనకం నయం హయతపోవారం నగందస్రితస్సంఖ్యోర్ధ్వం విషనాడికాహ్య దథయో లగ్నస్పృశో మృత్యుదాః ॥

[పదవిభాగము] నైశం। వీరవలం। నభోభయకరం। నీలం। నరం। ఫాలనా గోనీరం। హయకారనీరభయభూపోనేకభేకంతమః। నారం। నీరనకం। నయం। హయతపోవారం। నగం। దస్రితః। సంఖ్యోర్ధ్వం। విషనాడికా। ఉదథయః। లగ్నస్పృశః। మృత్యుదాః ॥

టీక॥ దస్రితః-అశ్వనిమొదలు నైశం-న-ం, శం—౫-ఏబదిగడియలు, వీరవలం- వీ-౪, ర - ౨-౨౪ గడియలు, న-ం, ల-౩, ౩ం గడియలు; నభోభయకరం న-ం, భ ౪-౪ం గడియలు, భ—౪, య ౧-౧౪ గడియలు. క-౧; ర ౨-౨౧ గడియలు; నీలం న-ం; లం ౩-౩ం గడియలు; నరం న-ం; రం ౨-౨ం గడియలు; ఫాలనాగోనీరం ఫా-౨; ల ౩-౩౨ గడియలు; నా-ం; గ ౩-౩ం గడియలు; నీ-ం; రం ౨ ౨ం గడియలు; హయ హా-౮; య ౧-౧౮ గడియలు; కార కా-౧; ర ౨—౨౧ గడియలు; నీ-ం ర ౨-౨ం గడియలు; భ-౪; య ౧-౧౪ గడియలు; భూ-౪; ప ౧-౪౧ గడియలు; నే-ం; క ౧-౧ం గడియలు; భే-౪; క ౧-౧౪ గడియలు; త-౬; మః ౫-౫౬ గడియలు; నారం నా-ం; రం ౨-౨ం గడియలు; నీనరకం నీ-ం ర ౨-౨ం గడియలు; న-ం కం ౧ పదిగడియలు; నయం న-ం; యం ౧ పదిగడియలు; హయతపోవారం హా-౮; య ౧-౧౮గడియలు; త-౬; ప ౧-౧౬ గడియలు; వారం వా-౪౪-౧-౨౪గడియలు; నిగం ని-ం; గం ౩ ౩ం గడియలు; సంఖ్యా—ఈసంఖ్యలయొక్క ఊర్ధ్వం—పైన; ఉదథయః-౪గడియలు; విషనాడికాః—విషఘడియలు; లగ్నస్పృశః-లగ్నకాలమునకున్నచో; మృత్యుదాః-మరణముచేయును.

అవ. విషఘటికానిర్ణయమునుఁ జెప్పుచున్నాఁడు.

తా॥ ౫౦ - ౨౪ - ౩౦ - ౪౦ - ౧౪ - ౨౧ - ౩౦- ౨౦-౩౨-౩౦ ౨౦ - ౨౮ - ౨౧ - ౨౦ - ౧౪- ౧౪- ౧౦- ౧౪- ౫౬- ౨౪- ౨౦- ౧౦

విషఘటికా చక్రము

అ ౫౦	భ ౨౪	కృ ౩౦	రో ౪౦	మృ ౪౧	ఆ ౨౧	పున ౩౦	పుష్య ౨౦	ఆశ్లే ౩౨
నై-౦ శ-౫	వీ-౪ ౪౦-౨	న-౦ లం-౩	న-౧ భ-౪	భ-౪ య-౧	క-౧ ౪-౨	న-౦ లం-౩	న-౦ ౪౦-౨	ఫా-౨ లం-౩
మ ౩౦	పు ౨౦	ఉ ౧౪	హ ౨౧	చి ౨౦	స్వా ౧౪	వి ౧౪	అ ౧౦	జ్యే ౧౪
న-౦ గ-౩	ని- ౪౦-౨	హ-౮ య-౧	కా౧- గ-౨	న-౦ ౪-౨	భ-౪ య-౧	భూ-౪ ప-౧	న-౦ కం-౧	ఛే-౪ కం౧-
మూ ౫౬	పూ ౨౪	ఉ ౨౦	శ్ర ౧౦	ధ ౧౦	శ ౧౮	పూ ౧౬	ఉ ౨౪	శ్రే ౩౦
తి-౬ మః-౫	వా-౪ ౪౦-౨	ని-౦ ౪౦-౨	న-౦ కం-౧	న-౦ య-౧	హ-౮ య-౧	తి-౬ ప-౧	వా-౪ ౪౦-౨	న-౧ గం-౩

౧౦, ౧౮, ౧౬, ౨౪, ౩౦ అశ్వినీన్యాదులగు ౨౭ నక్షత్రములకుఁ గ్రమంబుగఁ బైన వ్రాయఁబడినయిరువదియేడువిధముల సంఖ్యగల ఘడియలకుఁ బైన నాలుగుఘడియలువిషఘటికలు గావుననివి వివాహాదిలగ్నము స్పృశించిన మృత్యుప్రదంబులగునని తా ॥

లగ్నాస్తదోషనిర్ణయము

శ్లో॥ లగ్నాంశేభ్యుదితే తదంశపతినా దృష్టేయుతేవాశుభై ॥
మిత్రేణాపి కరగ్రహస్తు శుభదోనోచ ద్వరస్యాంతకృత్ ॥
అస్తాంశేపి తథైవ తత్పతియుతే దృష్టే శుభైర్వాగ్రహైః ॥
కన్యాయా శుభదో నచే న్నిధనదః పాణిగ్రహోలగ్నతః ॥

టీక॥ లగ్నాంశే-లగ్నముయొక్కనవాంశము, అభ్యుదితే-పుట్టినదగుచుండగా [అనగా నవాంశముచేయబడినదగుచుండగాననేయర్థము]తదంశపతినా-ఆనవాంశాధిపతిచేతనైన శుభైః - శుభగ్రహములచేతనయిన, మిత్రేణాపి - నవాంశాధిపునకు మిత్రగ్రహచేతనయనా, దృష్టే — చూడబడినను, యుతేవా-కలిసినను, కరగ్రహః-వివాహము, శుభదః-శుభమునిచ్చును,నోచేత్-అట్లు అంశాధిపశుభగ్రహమిత్రగ్రహములచే చూడబడక కలవకయుండిన, వరస్య-పెండ్లికుమారునకు, అంతకృత్-మరణముచేయును, లగ్నత-లగ్నముకన్న, అస్తాంశే, ఏలగ్నమందేసంఖ్యగల నవాంశము పుట్టినచో దానికి నేడవరాశియందాసంఖ్యగల నవాంశము, తథైవ - అప్రకారమే, తత్పతియుతే-అయంశాధిపుగూడినను, దృష్టేవా-చూడబడినను, లేక శుభైః-శుభులగు గ్రహైః-గ్రహములచేత, యుక్తే-గూడినను, దృష్టే — చూడబడినను, పాణిగ్రహః-వివాహము, కన్యాయాః- స్త్రీకి, శుభదః - శుభమునిచ్చును. నచేత్ — అట్లుగానున్న, నిధనదః-మరణముచేయునది, భవేత్-అగును

అవ॥ లగ్నాస్తదోషమునుఁ జెప్పున్నాఁడు

తా॥ వివాహమునకు నవాంశమును నిర్ణయించినపిమ్మట లగ్నముయొక్క నవాంశాధిపతిచేతనైనను శుభగ్రహములచేతనైనను నవాంశాధిపమిత్రగ్రహముచేతనైనను జూడఁబడుచున్నను లేక వీనితోఁగూడియున్న నట్టిలగ్నమునఁ జేయఁబడిన వివాహము వరునికి శుభకరం బగునట్లు గాకున్నహానికరం బగును ఏలగ్నమునందెన్నవయంశము నవాంశమగునో యాలగ్నమున కేడవలగ్నమునందన్నవ యంశమస్తాంశ మగునట్టియస్తాంశమానవాంశాధిపతిచేతనైననుశుభగ్రహములచేతనైనను జూడబడుచునైనను లేక వీనితో గూడియున్న నుండెనేనియిట్టిసమయమునసొవర్చిన విపాహము కన్యకు శుభప్రదంబగును అట్లుగాకున్న మృత్యుప్రదంబగునని తా॥

గండాంతరదోషనిర్ణయము

శ్లో॥ గండాంతస్తు యదంతరాళముభయో ర్మూలేంద్రయోరశ్వినీ
రేవత్యోఃపితృసార్పయోస్తు ఘటికా అష్టౌచమృత్యుప్రదాః॥

చాపాళ్యోర్వృషమేషయోశ్చమృగరాట్కౌలీరయోర్మధ్యమే
న్యాడేకైవ మృతిప్రదైవయది సావర్గోత్తమాంశాన్వితా॥ 3

టీక॥ ఉభయోః—రెండునక్షత్రములయొక్క, యత్—ఏ, అంతరాళం- మధ్యముకలదో, తత్-అది, గండాంతః - గండాంతము,మూలేంద్రయోః—మూలాజ్యేష్ఠలయొక్క, అశ్వినీరేవత్యోః—అశ్వనీ రేవతులయొక్కః పితృసార్పయోః - మఘాశ్రేషలయొక్క, మధ్యమే-మధ్యయందు, అష్టౌ-ఎనిమిదిః ఘటికాః-గడియలు, మృత్యుదాః - మరణముచేయును, చాపాళ్యోః - ధనుర్వృశ్చికములయొక్కః వృషమేషయోః - మీనమేషములయొక్కః మృగరాట్కౌలీరయో - సింహకర్కటకములయొక్కః మధ్యమే-మధ్యయందు, నాడీ-గడియ, ఏకైవ - ఒక్కటిఃమృత్యుప్రదా-మరణమునిచ్చునుః సా-అరాసులయొక్క మధ్యగడియః వర్గోత్తమాంశాన్వితాపి — వర్గోత్తమాంశతో గూడినను, మృత్యుప్రదా-మరణముచేయును,

అవ॥ గండాంతదోషమునుఁ జెప్పుచున్నాఁడు

తా॥ జ్యేష్ఠా మూలలు, అశ్వినీ రేవతులుః మఘాశ్రేషలు ఈ నక్షత్రముల మధ్యకాలమున ౮ ది ఘడియలు గండాంత మగుననఁగా జ్యేష్ఠ, రేవతి, ఆశ్రేష నక్షత్రముల తుదయందు ౪ ఘడియలును, మూల, అశ్విని, మఘః ఈనక్షత్రముల యాదియందు ౪ ఘడియలును నక్షత్రగండాంతములుగాన నిదియునువృశ్చికః మీన కర్కటరాసుల తుదయందరఘడియయు ధనుర్మేషసింహరాసులయాదియందర ఘడియయు రాశిగండాంత మగుటవలన నిది వర్గోత్తమాంశయుక్తమైయున్ననిదియను వివాహాదిశుభకర్మల విషయమై మృత్యుప్రదమని తా॥

తిథిగండాంతము

శ్లో॥ మాసాదే రథ పంచపంచతిథయో నందాచ భద్రాజయా।
రిక్తాస్యాచ్చ పునఃపునస్తదభిధాః పూర్ణాక్రమాత్పంచమీ ॥
నందాదౌ ఘటికాద్వయం నిధనకృత్పూర్ణాంత్యనాడీద్వయం
గండాంతౌ స్త్రివిధాస్సదా నిధనదాస్తాజ్యావివాహాదిషు ॥

టీక॥ మాసాదేః—శుక్లప్రతిపత్తుమొదలు, అథ-పిమ్మట,పంచ పంచ,ఐదైదు తిథయః-తిథులుః క్రమాత్ - క్రమముగా, నందా - నందయనియు భద్రా - భద్రయనియుః జయా - జయయనియుః రిక్తా — రిక్తయనియుః పంచమీ-ఐదవదైన, పూర్ణా - పూర్ణయనియుః పునఃపునః-ఆవృత్తిగా, తదభిధాః - ఆనామములు

గలవి: భవంతి - అగుచున్నవి. నందదౌ - నందతిథులకు ప్రతిపత్స్వేకాదశ తిథులమొదలు, ఘటికాద్వయ - రెండుఘడియలు, నిధనకృత్ — మరణము చేయును. పూర్ణాంత్యనాడీద్వయ - పూర్ణతిథియొక్క చివర రెండుఘడియలు: నిధనకృత్ — మరణముచేయును. త్రివిధాః-క్షత్రరాశితిథులను పేరుగల, గండాంతాః—గండాంతములు, వివాహాదిషు - వివాహాదికర్మలయందు: సదా — ఎల్లప్పుడు: నిధనదాః-మరణము నిచ్చునవి: త్యాజ్యాః-విడువతగినవి.

అవ. నందభద్రాది తిథినిర్ణయపూర్వకం బునతిథిగండాంతమును జెప్పుచున్నాడు

తా॥ శుద్ధపాడ్యమి మొదలైదేవి త్రిదులుక్రమంబుగ నంద: భద్ర, జయ: రిక్త, పూర్ణ, యనుసంజ్ఞగలవై యుండును అందు నందతిథుల యాదియందు ౨ ఘడియలును: బూర్ణతిథులయంత్యమందు ౨ ఘడియలును తిథిగండాంతము లనం బడునుగాన నివి నివాహాదివిషయమై మృత్యుప్రదములగునని తా॥

వ్యతీపాతదోషనిర్ణయము

శ్లో॥ త్యాజ్యౌతౌ వ్యతిపాతవైధృతిమహాదోషౌ వివాహాదికే ।
వ్యాసితౌ గణితానుసారతఇమౌ యోగౌచమృత్యుప్రదౌ ।
దోషాణామపి సర్వతశ్చ సతతం సర్వేషు కర్మస్వపి ।
ప్రోక్తాస్తే ప్యఖిలైకవింశతిమహాదోషాస్తుమృత్యుప్రదాః॥౯౫

టీక॥ గణితానుసారతః - గణితశాస్త్రమునకనుసరించి: ఆనీతౌ - తీసుకు రాబడి: ఇమౌ - ఈ: యోగౌ - యోగములు: వ్యతిపాతవైధృతిమహాదోషౌ - వ్యతీపాతవైధృతులను మహాదోషములు, వివాహాదికే - వివాహమొదలగు శుభ కర్మలయందు, దోషాణామపి - ఏకవింశతిమహాదోషములలో సర్వతః - అన్ని ప్రయత్నములచేత, సతతం- నిత్యముగా: మృత్యుప్రదౌ-మరణమునిచ్చునవిగనుక త్యాజ్యౌ - విడువదగినవి: ప్రోక్తాః - ఈరీతిగఁజెప్పఁబడిన, తే - అఖిలైక వింశతిమహాదోషాస్తు-సమస్తమైనమహాదోషములు: సర్వేషు -సమస్తమైనకర్మసు కర్మలయందు: మృత్యుప్రదాః — మరణముకలుగఁజేయును.

అవ. వ్యతీపాతవైధృతి మహాదోషములఁ జెప్పుచున్నాఁడు

తా॥ గణితశాస్త్రానుసారముచేతదోషతరములుగా నేర్పఱుపఁబడిన వ్యతీపాత వైధృతి యోగంబు లనెడిదోషంబులును ముందుచెప్పఁబడియున్న[౨౧]ఏకవింశతి మహాదోషములును వివాహాది శుభముల విషయమై మృత్యుప్రదంబులని తా॥

దోషపరిహారము

శ్లో॥ తల్లగ్నంచ శుభైస్త్రిభి ర్యుతమపి స్వోచ్చస్థితైస్స్వాలయ ।
స్వాంశస్థైర్యది మిత్రగైరుణశతైర్లగ్నంచ పంచేష్టికమ్। క్రూ
రేషు త్రిభవారిగేషు యదివా వర్గోత్తమాంశాన్వితం । లగ్నం
దోషవిదూషితం యది తదామృత్యుప్రదం స్యాత్తయోః ॥

టీక॥ స్వోచ్చస్థితైః- తనయుచ్చస్థానమునుబొందిన, స్వాలయస్వాంశస్థైః- తనరాశియందున్నట్టియచ్చటనున్నను తనఅంశయందున్నట్టి, మిత్రగైః-మిత్రక్షేత్ర మిత్రాంశలయందున్నట్టి, త్రిభిః-ముగ్గురగు; శుభైః -శుభగ్రహములచేత; యుక్త మపి - కూడినదైనను; తల్లగ్నం—వివాహాదిలగ్నం; గుణశతైః - అనేకగుణము లతో; యుక్తమపి - కూడినదైనను; పంచేష్టికం - పంచేషికలబలముకలదయినను క్రూరేషు—పాపగ్రహములు; త్రిభవారిగేషు—తృతీయైకాదశషష్ఠములయందుండగా; లగ్నం-లగ్నము; వర్గోత్తమాంశాన్వితం—వర్గోత్తమాంశతోగూడిన; దోషవిదూషి తంయది - మహాదోషయుక్తమైనచో; తదా — అప్పుడు; లగ్నం — లగ్నము; తయోః - ఆదంపతులకు; మృత్యుప్రదం - మరణముచేయునది; స్యాత్ - అగును.

అవ. ఏకవింశతి మహాదోషములు యెన్నిసుగుణములతోఁ గూడియున్నను మిగులనింద్యంబులని వచింపుచున్నాఁడు.

తా॥ వివాహాదిలగ్నము స్వకీయోచ్చస్థాన, స్వక్షేత్రస్వాంశమిత్రక్షేత్రమిత్ర నవాంశములయందున్న మూఁడుశుభగ్రహములతోఁగూడి; పంచేష్టికబలయుక్తమై ౩-౬-౧౧ తః స్థానములయందు పాపగ్రహముగలదై వర్గోత్తమాంశసహితమై యత్యంతాధిక బలముగలదైయున్నను పూర్వము చెప్పఁబడియున్నదోషములు ఏక వింశతి మహాదోషములలో నొక దోషముచేత దూషితంబాయనేని శుభకర్మల విష యమై మృత్యుప్రదంబగునని తా॥

గ్రహసంపత్తి

శ్లో॥ కేంద్రోపాంత్య భవత్రికోణసహిత స్సౌమ్యాస్తథాటాస్తథా
పాపాస్తుత్రిభవారిగా శ్శుభఫలాస్సర్వే వివాహాదిషు ।
శ్రేష్ఠస్థగతో నచేదవనిజో మృత్యుస్థితోవానచే
జ్జామిత్రే గ్రహవర్జితేహితకరో లగ్నాష్టరిష్ఫారిగః॥ ౯౭

టీక॥ సర్వే-సమస్తమైన, సౌమ్యాః - శుభగ్రహములు కేంద్రోపాంత్యభవ త్రికోణసహితాః- కేంద్ర — ఏడవకేంద్రముతప్ప లగ్నచతుర్థదశమములు [ఏతవ

కేంద్రమైతేవెంటనే జామిత్రదోషమును చెప్పుటపల్ల విడువవలయు]ఉపాంత్య-పద కొండవయిల్లు; ధన-రెండవయిల్లు; త్రికోణ—నవమపంచమములు ఏతైః - వీటితో సహితా—కూడినవాతగుచూ, వివాహాదిషు - వివాహాదికర్మలయందు, శుభఫలాః — శుభమునిచ్చునని; పాపాః — క్రూరులగు, ఖేటాః-గ్రహములు, త్రిభవారిగాః - లగ్నముకంటె ౩—౧౧-౬ ట నున్నవాతగుచూ, శుభఫలాః - యోగ్యమగుఫలము నిచ్చునవి, శుక్రః - శుక్రుడు; షష్ఠగతః — అరింటనున్నవాడగుచూ; అవనిజః - కుజుడు; మృత్యుస్థితః - యెనిమిదింటనున్నవాడగుచూ; నచేద్యది - కానటులయిన జామిత్రే-లగ్నముకన్నసప్తమకేంద్రము, గ్రహవర్జితే-గ్రహములేనిదగుచుండగా హిమకరః - చంద్రుడు; లగ్నాష్టరిష్ఫారిగః - లగ్న లగ్నమును, అష్ట - ఎనిమిదింటిని, రిష్ఫ - పండ్రెండింటిని, గః - పొందియున్నవాడును, నచేత్, కానట్లయిన, యిదివరకుచెప్పబడిన శుభగ్రహములు కేంద్రలాభ తనవమపంచస్థానములపొందియు పాపగ్రహములు తృతీయైకాదశ షష్ఠస్థానములపొందియుఫలము నిచ్చును లేనిచో నాఫలముకలుగదు

అవ॥ వివాహాదిలగ్నమునకు గ్రహసంపత్తినిఁజెప్పుచున్నాడు.

తా॥ లగ్నమునకు శుక్రుఁడారింటను; కుజుడెనిమిదింటను; సకలగ్రహము లేడింటను, చంద్రుఁడు ౬ టను; ౮ టను, ౧౨టను,లేక యుండినఁ;౨,౪,౫,౯,౧౦; ౧౧ ఈ స్థానములయందున్నశుభగ్రహములును ౩,౬,౧౧ఈస్థానములయందున్న పాపగ్రహములు శుభప్రదంబులగునని తా॥

జామిత్రస్థాన స్థిత గ్రహఫలం

శ్లో॥ జామిత్రేచకరగ్రహేస్థితఇనో వైధవ్యమిందుఃస్త్రియా ।
సాపత్న్యం మరణంకుజస్సుతహృతిం సౌమ్యోవినాశంగురుః ।
శుక్రోవ్యాధి మథార్కజస్తుకురుతే మృత్యుం తమోబంధనం ।
శుక్లేందుశ్చశుభగ్రహాశ్శుభఫలా శ్చేత్యాహురన్యేబుధాః ॥

టీక॥ కరగ్రహే-వివాహమందు; జామిత్రే — ఏడింట, స్థితః - వున్నట్టి, ఇనః - సూర్యుఁడు, స్త్రియాః - కన్యకకు, వైధవ్యం — వైధవ్యమును, కురుతే చేయుచున్నాడు; ఇందుః - చంద్రుఁడు; సాపత్న్యం - సపత్ని; కురుతే - చేయు చున్నాడు; కుజః — కుజుడు, మరణం - మరణమును; కురుతే - చేయుచున్నాడు సౌమ్యః - బుధుడు; సుతహృతిం పుత్రనాశమును; కురుతే — చేయుచున్నాడు;

గురుః - బృహస్పతిః వినాశం - నాశమును: కురుతే - చేయుచున్నాఁడు శుక్రః-శుక్రుఁడు: వ్యాధిం-రోగమును; గురుతే-చేయుచున్నాడు: అథ - పిమ్మట, అర్క-జస్తు-శనిః మృత్యుం - మరణమును: కురుతే - చేయుచున్నాడు. తమః - రాహువు, బంధనం-బంధనమును, కురుతే - చేయుచున్నాఁడు: అన్యే - కొందఱు బుధాః - పండితులు:శుక్లెందుః - శుక్లపక్షచంద్రుఁడు, శుభగ్రహాః- బుధ గురు శుక్రులు: జామిత్రగాః - ఏడింటినిఁబొందినవారగుచు, శుభఫలాః — మంచిఫలము నిచ్చువారు: భవంతి-అగుచున్నారు. ఇతి-అని: ఆహుః-చెప్పిరి.

అవ॥ జామిత్రదోషమునుఁ జెప్పుచున్నాఁడు.

తా॥ వివాహలగ్నమునకు ౨ ట సూర్యుఁడున్న పైతవ్యమును: చంద్రుఁడున్న నపత్నియుఁ గుజుఁడుండిన: బుధుడుండిన పుత్రహాని గురుడుండిన నాశము-శుక్రుండిన రోగంబును స్త్రీకి గలుగును: శనియుండిన మరణమును,రాహువుండి నబంధనమును, దంపతులకు గలుగును, శుక్లపక్షచంద్రుడును శుభగ్రహంబులును ౨ ట నుండినను శుభకరంబులని తా॥

జ్యోతిషవల్లభే శ్లో॥ శుద్ధిస్థానేశుభయుతే శుద్ధిదోషోనవిద్యతేతి॥

అబ్దాదిసంధిషు త్యాజ్యకాలనిర్ణయము

శ్లో॥ అబ్దేషు క్షయవత్సరోనశుభకృత్పక్షోబ్దసంధౌ తథా।పంచాహోనితుమాసయోర్దివసయోర్నక్షత్రయో ర్యోగయోః।యామార్థం ఘటికాద్వయం కరణయో శ్చేల్లగ్నయోర్నాడికా ।
సంధ్యాయాంఘటికాత్రయంద్విఘటికేత్యాజ్యాస్తుసంధౌనిశి ॥

టీక॥ అబ్దేషు - ప్రభవాదిసంవత్సరములయందు: క్షయవత్సరః - క్షయ సంవత్సరము, నశుభకృత్ - శుభముచేయునదికాదు. అబ్దసంధౌ — సంవత్సరముల సంధియందు: పక్షః — పదునైదురోజులు: మాసయోః-మాసములయొక్క:సంధౌ— సంధియందు, పంచహాని కృష్ణపక్షత్రయోదశి మొదలు శుక్లపక్షవిదియవఱకు నైదు రోజులు: దివసయోః - దినములయొక్క, నక్షత్రయోః - నక్షత్రములయొక్క, యోగయోః - యోగములయొక్క: సంధౌ - సంధియందు: యామార్థం - నాలుగు గడియలు, కరణయోః - కరణములయొక్క: సంధౌ - సంధియందు: ఘటికా ద్వయం - రెండుగడియలు: లగ్నయోః లగ్నములయొక్క: సంధౌచేత్ - సంధి యందైనచో, నాడికా-ఒకగడియ: సంధ్యాయాం — సూర్యోదయ సూర్యాస్తమయ

కాలములయందు, ఘటికాత్రయం-మూడుగడియలు, నిశి-రాత్రియందు, ద్విఘటి కే-రెండుగడియలు, త్యాజ్యాః-విడువదగినవి: సంవత్సరములలో క్షయసంవత్సర మనుచోట దేశభేదముచే భేదముగలదు అట్లు భాగురిచెప్పెను.

శ్లో॥ వింధ్యస్యోత్తరదిగ్భాగే షష్ఠ్యంతంవత్సరంత్యజేత్ ।
తస్యదక్షిణదేశేతు త్రిమాసం వర్జయేత్సదా ।
అంగవంగకళింగేషు మాసషట్కంవివర్జయేత్ ।
శ్రీభవాదౌతుమాసస్యా త్సర్వకర్మసుగర్హితః ॥

అబ్దసంధియందు షష్ఠమువదలవలయుననుచోఁగూడ వ్యవస్థగలదు; ఎప్పుడుపాల్గున మీనము లొక్కమాసు సమాప్తిఁజెందునో యప్పుడుషష్ఠమువిడువవలయును ఏట్లనిన

శ్లో॥ యథాఫాల్గునమీనౌద్యా యుగపద్విరతింగతౌ ।
తదైవషష్ఠోవర్షాంతే హేయోనాన్యత్రిరుత్రచిత్ ।
కించ,-దశచాంద్రేతువర్షాంతే సౌరాబ్దేతుహి వాసరం ।
తథాద్విరాత్రంచైవాంతే వర్జయేత్సుభకర్మసు ॥

అవ. అబ్దాది సంధికాలములయందు శుభకర్మలవిషయమై వర్జింపఁదగిన కాలపరిమాణమునుఁ జెప్పుచున్నాఁడు.

తా॥ సంవత్సరములలో నక్షయ సంవత్సరంబును, ప్రతిసంవత్సరసంధికాల ములయందు ౧౫ దినములు, మాసములసంధియందు ౫ దినంబులును, దినసంధి యందును, నక్షత్రసంధియందును, యోగసంధియందు నర్ధయామకాలము, కరణ సంధియందు ౨ ఘడియలు లగ్నసంధియం దొకగడియయుఁ, బ్రాతస్సాయంకాల మందు మూఁడుఘడియలు రాత్రియందు నిశీతకాలము. ఇవి శుభకార్యముల కయో గ్యంబులు మఱియు నీవిషయమై వ్యాఖ్యయందు దేశభేదమువలనఁ దెలియఁజేసి యున్న గ్రంథాంతశ్లోకముల యభిప్రాయమని తా॥

మఱికొన్ని స్వల్పదోషనిర్ణయములు

శ్లో॥ వృష్ట్యభ్రభ్రమణాభ్రఘోషపరిధిబ్రధ్నేందువర్ణాన్వితా ।
విద్యుచ్చాపహిమప్రతీందురవిదిగ్ధూమాతయః కాలజాః ॥
దుర్యోగా బహవశ్చ దుష్టశకునం దుస్స్వప్నదుర్వీక్షణే ।
దుర్వాక్యశ్రవణంచ దుష్టమరుతౌ దుఃఖప్రదా మంగళే ॥

టీక॥ వృష్టభ్రభ్రమణాభ్రఘోషపరిధిబ్రధ్నేందువర్ణాన్వితాఁ- వృష్టి వర్షము అభ్రభ్రమణ-మేఘాడంబరము, అభ్రఘోష-ఉరుము, పరిధి-సూర్యచంద్రులపరి

దియు: బ్రిద్ధేందువర్ణాన్వితాః — చంద్రవర్ణముగల సూర్యుఁడు, కాలజాః - ఆయా కాలములందుకలిగిన,విద్యుచ్చాపహిమప్రతీందురవిదిగ్ధూమాదయః-విద్యుత్—మెరుపు చాప-ఇంద్రధనస్సు, హిమ—మంచు, ప్రతీందురవి-ప్రతిచంద్రప్రతిసూర్యులు:దిక్ దిక్కు, ధూమాదయ - ధూమకేతువు మొదలుగాగల: బహవః — అనేకములగు. దుర్యోగాః- దుష్టయోగములు: దుష్టశకునం - దుష్టశకునము: దుస్స్వప్నదుర్వీక్షణే — దుష్టస్వప్నముదుష్టవస్తువును చూచుట, దుర్వాక్యశ్రవణం - దుష్టవాక్యమునినుట, దుష్టమరుతౌ - దుష్టవాయువులు, మంగళే-శుభకార్యమందు: దుఃఖప్రదాః-కష్టమును చేయునవి.

అవ. స్వల్పదోషములఁ జెప్పుచున్నాఁడు.

తా॥ వర్షము, మేఘాడంబరము, మేఘగర్జితము, సూర్యచంద్రుల పరివేషము సూర్యుఁడు చంద్రునివలె దెల్లవన్నె గలిగియుండుట మెఱుపును: ఇంద్రధనస్సును ప్రతిచంద్రుఁడు మంచు: ప్రతి సూర్యుడు, దిగ్ధూమము, ధూమకేతువు, పెనుగాలి ఇవి మొదలగు దుష్టయోగంబులును, దుశ్శకున: దుస్స్వప్న: దుష్టవస్తుదర్శనదుర్వాక్యశ్రవణంబులును శుభకర్మవిషయమై దుఃఖప్రదములగునని తా॥

మఱికొన్ని స్వల్పదోషములు

శ్లో॥ ఋక్షోల్కాశనిపాతనాని గురుభృగ్వన్యోన్యసప్తస్థితి
దిగ్దాహో యమకంటకర్క్ష గుళికా ప్యర్థప్రహారస్తతః ॥
లత్తోపగ్రహసౌమ్యవిద్ధఖచరా శూన్యాఖ్యతిథ్యాదయో ।
దగ్ధాఖ్యాఅపి పంగుకాణబధిరాఖ్యాంధాఖ్యలగ్నాదయః॥

టీ॥ ఋక్షోల్కాశనిపాతనాని — నక్షత్రఉల్కాశనులయొక్క పతనములు గురుభృగ్వన్యోన్యసప్తస్థితిః - గురుశుక్రులకు పరస్పరము సప్తమమందునికియు, దిగ్దాహః, యమకంటకగుళికార్థప్రహారాః-ఇవివారమువల్లకలిగిన ప్రసిద్ధమగుదోషములు; లత్తాః-లత్తదోషములు; ఉపగ్రహ- సర్వతోభద్రచక్రమందుండు ఏనిమిదుపగ్రహములు, సౌమ్యవిద్ధ-పంచశలాకమందుచెప్పఁబడిన శుభగ్రహవేధయుఖచరాః-ఖచరయోగము; శూన్యాఖ్యతిథ్యాదయః శూన్యమను పేరుగల తిథివారనక్షత్రములు, దగ్ధాఖ్యా-అపిదగ్ధములను తిథివారనక్షత్రములు పంకాగుణబధిరాఖ్యాంధాఖ్యలగ్నాదయః-పంగుకాణబధిరాదములను లగ్నతిథివారనక్షత్రములు ఇవి వివాహాదులయందు పనికిరావు.

అవ॥ మఱికొన్ని స్వల్పదోషములఁజెప్పుచున్నాఁడు.

తా॥ నక్షత్రములు: కొఱవులు, పిడుగులివి మొదలగునవి యాకసమునుండి క్రిందబడుట, గురుశుక్రులొకరికొకరు ౨ ట నుండుట, దిగ్దాహము, యమకంటకము, గుళిక, అర్థప్రహారము, లత్తలు, ఉపగ్రహములు, శుభగ్రహవేధ: శుచర యోగము: శూన్యతిథివార నక్షత్రములు: దిగ్దతిథివారనక్షత్రములు పంగుకాణబంధి రాంతములనెడి లగ్నతిథివారనక్షత్రంబులివి వివాహాదుల కయోగ్యంబులని తా॥

స్వల్ప దోషములకు దేశవ్యవస్థలు

శ్లో॥ ప్రోక్తాని స్తరభీతితశ్చ కతిచి త్స్వల్పాశ్చదోషా మయా॥
సౌరాష్ట్రాంగకళింగవంగమగదావంతీషు కాశ్మీరకే ।
గౌడద్రావిడసాల్వమధ్యమకురుమ్లేచ్ఛేషు దేశేషు తే ।
బాహ్లీకాదిషు సంగళే నిధనదా శ్శేషేతు దేశేశుభాః॥ ౧౦౨

టీక॥ విస్తరభీతితః — గ్రంథవిస్తార మనుభయముచే, కతిచిత్ - కొన్నైన స్వల్పాః-కొంచమైన, దోషాః — దోషములు: మయా - నాచే ప్రోక్తాః-పలుకఁబడినవి: తేపి - అస్వల్పదోషములు, సౌరాష్ట్రాంగకళింగవంగమగధావంతీషు సౌరాష్ట్రాంగకళింగవంగమగధావంతులయందు: కాశ్మీరకే - కాశ్మీరదేశమందు:గౌడద్రావిడసాల్వమధ్యమకురుమ్లేచ్ఛేషు — గౌడద్రావిడ సాల్వమధ్యమకురుమ్లేచ్ఛదేశములయందు, బాహ్లీకాదిషు-బాహ్లీకముమొదలగుదేశములయందు,సంగళే—శుభకర్మయందు నిధనదాః-మరణముచేయును, శేషే-మిగిలిన దేశే-దేశేమందు, శుభాః-మంగళకరము

అవ॥ స్వల్పదోషములకు దేశవ్యవస్థను జెప్పుచున్నాఁడు

తా॥ ఈ చెప్పఁబడిన దోషములుగాకయనేక స్వల్ప దోషములుగలవైనను గ్రంథవిస్తరభయముచేత సంగ్రహముగఁ జెప్పఁబడినవి యీస్వల్పదోషములును సౌరాష్ట్రాంగకళింగవంగమగధావంతి కాశ్మీరగౌడద్రావిడసాల్వమధ్యమకురుమ్లేచ్ఛ బాహ్లీకాదిదేశములకుఁ దక్కఁ దక్కినదేశములయందుఁ బనిలేదని తా॥

వివాహలగ్నమునకు దోషాపవాదము

శ్లో॥ స్వోచ్చస్థానగతో వివాహసమయే మూలత్రికోణస్థితః ।
స్వక్షేత్రే యది సంస్థితశ్చ బలవాన్ మత్రాలయస్థోపివా ॥
ద్యూనాఖ్యంచవిసృజ్య కేంద్రమితర త్కేంద్రత్రికోణస్థిత॥స్సౌ
మ్యోవాగురు రేవవా సురగురు ర్వాంత్యేవదోషార్బుదమ్॥ ౧౦౩

టీక॥ సౌమ్యః - బుధుడైనః గురుర్వా - బృహస్పతియైనా; అసురగురుః - శుక్రుడైనా, వివాహసమయే - వివాహకాలమందు; స్వోచ్చస్థానగతోవా . స్వోచ్చయందున్నను; మూలత్రికోణస్థితః-మూలత్రికోణమందున్నను;బలవాన్—బలముకలవాడగుచూ, స్వక్షేత్రే—స్వక్షేత్రమందు; సంస్థితః-వుండినను; ద్యూనాఖ్యం - ద్యూనమనునేడవదైన, కేంద్రం—కేంద్రమును, విసృజ్య-విడచి;[జామిత్రదోషముండుటవలన] ఇతరత్-యితరమగు; కేంద్రత్రికోణస్థితోయది - కేంద్రత్రికోణములయందున్నచో; దోషార్బుధం-అర్బుదసంఖ్యగల దోషములను; హంత్యేవ-కొట్టివేయును.

అవ॥ రెండుశ్లోకములచే స్వల్పదోషభంగమును జెప్పుచున్నాఁడు

తా॥ బుధ గురు శుక్రులలో నొకరు వివాహసమయంబున స్వోచ్చమూలత్రికోణమిత్రక్షేత్ర స్వక్షేత్రములయందైనను; లగ్నమందైనను; ౪-౫-౯-౧౦ ఈ స్థానములయందైననుండిరేని యర్బుదసంఖ్యాకంబులగుదోషములఁదోగొట్టుననుటకు సంధియంబులేదని తా॥

శ్లో॥ క్రూరషష్ఠభవత్రిగోయది బలీ హంత్యాశు దోషాయుతం ।
లగ్నేశశ్చ బలీ యథోక్తగృహగో లగ్నంచ పంచేష్టికమ్ ।
రాత్రావేవ నిశాకరోయది బలీ చైకాదశస్థోపివా ।
లగ్నైకాదశగోరవిస్తుసకలాన్ దోషాన్ నిహంతిస్ఫుటమ్॥౧౧౪

టీక॥ బలీ-బలవంతుఁడగు; క్రూరః-క్రూరగ్రహము; షష్ఠభవత్రిగ-షష్ఠైకాదశతృతీయములఁ బొందినవాడైనచో; ఆశు-శీఘ్రముగా; దోషాయుతం-పదివేల దోషములను; హంతి—నశింపఁజేయుచున్నది. లగ్నేశ- లగ్నాధిపతియు; బలీ - బలవంతుఁడగుచు; యథోక్తగృహగ-పూర్వమందు చెప్పఁబడిన కేంద్రత్రికోణైకాదశములయందున్నచో, దోషాయుతం- పదివేలదోషములను, నిహంతి - కొట్టివేయుచున్నాఁడు పంచేష్టికం-పంచేష్టికమనుగుణముతో గూడిన; లగ్నంచ- లగ్నమున్ను దోషాయుతం—పదివేలదోషములను; నిహంతి - కొట్టివేయుచున్నాఁడు: బలీ - బలవంతుఁడగు నిశాకరశ్చ-చంద్రుఁడున్ను; ఏకాదశస్థోయది-పదునొకండింటనున్నచో రాత్రావేవ-రాత్రియందే; లగ్నముయొక్క-పదివేలదోషములనుకొట్టివేయుచున్నాడట ఏవకారణముచే చంద్రుడు పగటిలగ్నముయొక్క దోషములనుకొట్టడనితాత్పర్యము రవిస్తు-సూర్యుఁడైతే లగ్నైకాదశగః—లగ్నముయొక్క పదునొకండవ స్థానమును బొందినచో, సకలాన్-సమస్తమగు; దోషాన్-దోషములను; స్ఫుటం- స్పష్టముగా నిహంతి కొట్టివేయుచున్నాఁడు: తు యనుశబ్దము పగటిలగ్నమునకు కలిగిన దోష

ములని భేదము తెలియుటకు, సూర్యుఁడు పగటియందుఁ బలముగలవాఁడగుటవలన

శ్లో॥ నక్తంబలాఢ్యౌమశశాంకమందాగుర్వర్కశుక్రాదివిశక్తయశ్చేతి

శ్రీపతికారునియొక్క వాక్యమువల్ల.

తా। బలయుక్తమగు పాపగ్రహము ౩-౬-౧౧ ఈ స్థానములయందున్నను బలవంతుఁడైన లగ్నాధిపతి లగ్నమునమున్నను ౪-౫-౯-౧౦-౧౧ ఈస్థానముల యందున్నను లగ్నము పంచేష్టికబలయుక్తమైయున్నను, పదివేలదోషములునాశము నొందును ౧౧ ట నున్న బలయుక్తుఁడగుచంద్రుఁడు రాత్రిలగ్నము నొందియున్న పదివేల దోషముల లగ్నైకాదశగతుం డగుసూర్యుండు పగటిలగ్నమునొందియున్న సకలదోషములను హతంబులు గావించునని తా ॥

దోషప్రసంగ నుపసంహారము

శ్లో॥ ఉద్వాహాదిషు చైకవింశతిమహాదోషాన్ విసృజ్యేతరాన్॥
స్వల్పాన్ దోషగణాన్ గుణాంశ్చగణితాన్నిశ్చిత్యశాస్త్రాత్స్ఫుటమ్
లగ్నం యత్ర గుణాధికంచ సకలై ర్గ్రాహ్యం సదోషాధికం ॥ ౧౨౫
బ్రహ్మాపి పరిహర్తు మత్ర సకలాన్ దోషాన్ సమర్థోనహి ॥

టీ॥ ఏకవింశతిమహాదోషాన్ - ఏకవింశతిమహాదోషములను,విసృజ-విడచి ఇతరాన్-ఇతరమగు: స్వల్పాన్ - కొద్దివగు, దోషగణాన్—దోషసమూహములను, గుణాంశ్చ-గుణములనున్ను, గణితాత్ - గణితమను: శాస్త్రాత్ - శాస్త్రమువల్ల; స్ఫుటం-స్పష్టముగా: నిశ్చిత్య, నిశ్చయించి యత్ర-ఏలగ్నమందు, గుణాధికం - కొణములయొక్క అధిక్యము: దృశ్యతే - చూడఁబడుచున్నదో: తత్—అ: లగ్నం—లగ్నము, ఉద్వాహాదిషు-వివాహము మొదలగు వానియందు। సకలై ః-సమస్తమగు వారిచే: గ్రాహ్యం—గ్రహించదగినది: దోషాధికం - అధికదోషముఁగల లగ్నము నగ్రాహ్యం - గ్రహించఁదగ్గదికాదు: దీనిచే కొద్దిదోషములుగలలగ్నముగ్రహించ తగినదని తెలియవచ్చుచున్నది. స్వల్పదోషములైనను లేనిది దుర్లభమని వచించు చున్నాఁడు, అత్ర-ఈవివాహాదిలగ్నమందు। సకలాన్- సమస్తమగుదోషాన్దోష ములను: పరిహర్తు-పోగొట్టుటకొరకు బ్రహ్మాపి - బ్రహ్మైనను సమర్థః - సమ సమర్థుఁడు నహి - కాడు మనుష్యులు సమర్థులుకా రనుమాట చెప్పనక్కరలేదు

అవ॥ దోషప్రసంగము నుపసంహారము చేయుచున్నాఁడు

తా॥ ఏకవింశతిమహాదోషములు గాక తక్కిన స్వల్పదోషములనుగుణము లను జ్యోతిశ్శాస్త్రమువలన నిర్ణయించి ఏలగ్నంబున దోషములకంటె గుణములధిక

ముగనుండునో యాలగ్నమును వివాహాదిశుభకార్యములవిషయమై గ్రహింపవలయు గాన యధిక దోషములుగల లగ్నమును గ్రహింపవలదు. స్వల్పదోషములైన గలి యకయుండెడి లగ్నమును నిర్ణయించుట బ్రహ్మకైన వశంబు గాదు గావునస్వల్ప దోషయుక్త లగ్నము గ్రాహ్యమని తా॥

వింశతివర్గనిర్ణయము

శ్లో॥ నాడీరాశితదీశయోనివనితాదీర్ఘా గణశ్చాపిష ।
ష్వర్గాముఖ్యతరా వివాహసమయే శేషాస్తుమధ్యాస్తతః ॥
మాహేంద్రో గణితాయవశ్యదివసా వర్ణోడువిద్ధాండజా ।
రజ్జుర్యోగినిలింగభూతశశియుగ్గోత్రాహ్వయా వింశతిః ॥

టీక॥ నాడీరాశితదీశయోనివనితాదీర్ఘాః- నాడీ - నాడి-నాడికూటము, రాశి-రాశి వర్గము, తదీశ-గ్రహమైత్రివర్గము, యోనిః-యోనివర్గము,వనితాదీర్ఘః-స్త్రీదీర్ఘవర్గం గణశ్చ-గణవర్గము, షడ్వర్గాః-ఆఱువర్గములు, వివాహసమయే-వివాహకాలమందు, ముఖ్యతరాః - మిక్కిలి ముఖ్యమైనవి, తతః - తర్వాత, శేషాః - మిగిలినవర్గులు మధ్యాః-మధ్యమమైనవి, మహేంద్రః-మాహేంద్రివర్గంగణితవర్గం, గణితవర్గము అయః-అయవర్గము, వశ్యః-వశ్యవర్గము, దివసః-దినకూటము, వర్ణ-జాతికూటము ఉడువిద్ధ—వేధాకూటము, అధంజః - పక్షికూటము, రజ్జుః — రజ్జుకూటము యోగిని గోత్రాహ్వయాః, యోగినీ—యోగినీవర్గము, లింగ-లింగవర్గము, భూత-భూతవర్గం శశియుక్-చంద్రయోగవర్గము, గోత్ర-గోత్రవర్గము అనేపేరుగలవి, కలసి ౨౦ వర్గములు కూటములు వర్గములు కలుగుచున్నవి.

అవ. వింశతివర్గనామములఁ దెలుపుచున్నాఁడు.

తా॥ నాడీకూటము, రాశివర్గువు గ్రహమైత్రియోని స్త్రీదీర్ఘవర్గువులును,గణ కూటమీ ౬ ను మిగుల ముఖ్యములు మాహేంద్రిగణితవర్గువులును, అయశ్యవర్గు వులును, దినవర్గువు జాతికూటము, వేధాకూటము, పక్షి రజ్జుకూటములును యోగి నీలింగభూతవర్గువులును చంద్రయోగకూటము, గోత్రవర్గునీ ౧౪ ను మధ్యమంబు లన్నియుంజేరి ౨౦ వర్గువులని తా॥

నాడీకూటలక్షణము

శ్లో॥ యాతస్యాస్తు కరగ్రహేయది చతుస్త్రిద్వ్యంఘ్రిధిష్ణ్యోదితా ।
దస్రర్క్షాత్త్రిషు వహ్నిబాద్యది చతుర్ద్వ్యేవేందుభా త్పంచసు ।
నాడీపర్వసు తత్క్రమాచ్చ గణనాభిన్నాంగుళిస్థాశుభా ॥
నాడీశుద్ధి రిహైవ భాగ్యజననీ సౌంగల్యసూత్రంతుసా॥౧౦౭

టీక॥ యా - ఏనాడి, చతుష్పద్వ్యంఘ్రిధిష్ణ్యోద్భితా - చతుష్పాత్త్రిపాధ్విపా న్నక్షత్రములయందు పుట్టిన, త్రిపాన్నక్షత్రములుకృత్తికాపునర్వసూత్తరఫల్గునీవిశా ఖోత్తరాషాఢా పూర్వాభాద్రిలను ఆఱును త్రిపాన్నక్షత్రములు, మృగశీర్షా చిత్తా ధనిష్ఠాలను మూడునుమిగిలినపదునెనిమిదిచతుష్పాన్నక్షత్రములు, చతుష్పాన్నక్షత్ర ములకు, దస్రర్క్షాత్- అశ్వనిమొదలు, త్రిషు - మూఁడగు, పర్వసు - వేలికణుపుల యందు, త్రిపాన్ననక్షత్రములకు, పహ్నాభాత్-కృత్తికమొదలు, చతుర్షు-నాలుగగు పర్వసు—పర్వలయందు,ద్విపాన్నక్షత్రములకు,ఇందుభాత్-చంద్రనక్షత్రమగుమృగ శిరమొదలు, పంచసు-ఐదగు, పర్వసు—పర్వములయందు, తత్క్రమాత్-ఆక్రమ ముగా, యా - ఏ, గణనా - లెక్క, క్రియతే - చేయబడుచున్నదో, సా-ఆలెక్క, భిన్నాంగుళిస్థాయది—వర్గనక్షత్రముల స్థానమందుండంగుళులకన్న వేరగునంగుళుల యందున్నచో, శుభా - మంచిది, నాడీశుద్ధిః - నాడీశుద్ధి, ఇహైవ -ఇహజన్మమందే భాగ్యజననీ - సౌభాగ్యముకలుగఁజేయును, తస్యాః - ఆస్త్రీకి, కరగ్రహే- వివాహ మందు, మాంగల్యసూత్రం—మంగళసూత్రమువలె శుభముఁజేయును.

అవ. నాలుగుశ్లోకములచే నాడీకూటమును జెప్పుచున్నాఁడు.

తా॥ చతుష్పాదనక్షత్రములయందుఁ బుట్టిన స్త్రీకి అశ్వన్యాదిగ మూఁడుప్రేళ యందును కృ, పున, ఉత్తర, వి, ఉషా, పూభా ఈత్రిపాన్న క్షత్రములయందుఁ బుట్టిన స్త్రీకి, కృత్తిక మొదలు నాలుగుప్రేళ్ళయందును; మృ, చి, ధనిష్ఠ ఈద్విపా న్నక్షత్రములయందుఁ బుట్టిన స్త్రీకి; మృగశిరమొద లైదుప్రేళ్ళయందును లెక్కిం పఁగాగన్నియ జన్మనక్షత్రమువరునిజన్మనక్షత్రమున్న ప్రేలియందు లేకపోయియొక ప్రేలియందున్న శుభకరంబగుటయుఁగాక స్త్రీకి మంగళసూత్రముఁ బోలెమిక్కిలి సౌభాగ్యప్రదంబగును.

మఱియొక నాడీకూటము

శ్లో॥ త్రిణిత్రీణ్యథదస్రభాది గణయేద్యానక్రమాద్యుత్క్రమా।
ద్దంపత్యోరపి జన్మభే శుభఫలేభిన్నాంగుళిస్థేయది ।
పాణ్యేకాంగుళిసంస్థితంయదివధూంహంత్యేవధిష్ణ్యద్వయం।
తన్మధ్యాంగుళిసంస్థితంయదిపతింహంత్యేవపాణిగ్రహే॥౧౦౮

టీక॥ త్రిణిత్రీణి - మూడుమూడు, భాని-నక్షత్రములు, దస్రభాది-అశ్వనీ నక్షత్రముమొదలు, క్రమ-క్రమముగాను, వ్యుత్క్రమాత్-తల్లక్రిందుగాను, గణ యేత్-లెక్కింపవలయును, దంపత్యోః—దంపతులయొక్క, జన్మభే—జన్మనక్షత్రము భిన్నాంగుళిస్థేయది—వేరగు ప్రేళయందున్నచో, శుభఫలే-మంచిఫలములనిచ్చును

ధిష్ణ్యద్వయం-రెండునక్షత్రములు, పార్శ్వైకాంగుళిసంస్థితం యది-ప్రక్కనుండు నొకవ్రేలియందు చేరినచో, పాణిగ్రహే-వివాహమందు, వధూం-పెళ్లికుమార్తెను, హంత్యేవ-చంపును: తన్మధ్యాంగుళిసంస్థితం-ఆదంపతుల నక్షత్రద్వయముమధ్యాంగుళియందుండిన: పతిం-పెండ్లికుమార్తెని: హంత్యేవ-చంపును.

అవ. నాడీకూటము మఱియొకవిధంబునఁజెప్పుచున్నాఁడు.

తా॥ అశ్వినిమొదలు మూఁడేసి నక్షత్రముల మూఁడువ్రేళ్ళయందు గ్రామ వ్యుత్క్రమములచే గణనచేయఁగా వధూవరులనక్షత్రము లొకవ్రేలియందుండక వేఱుపడియున్న శుభకరంబు లగుననియు: విరువురినక్షత్రము లొకవ్రేలియందున్న మిక్కిలియాపత్కరంబగుననియు ముఖ్యాభిప్రాయమని తా॥

పార్శ్వైకాంగుళిదోషాపవాదము

శ్లో॥ పర్యాయైస్త్రిభిర్యది వ్యవహితం స్త్రీభంచపుంభంద్వయం
పార్శ్వైకాంగుళిసంస్థితం యది తదా తద్రాశికూటేశుభే ।
సద్రజ్జౌ వరయోర్నియోగసమయే ప్యేకాధిపత్యే ద్వయో॥
ర్మైత్రే కేచితథైకనాడిజనితో దోషస్తు నేతి త్వూచిరే॥౧౦౯

టీక॥ స్త్రీభం - స్త్రీనక్షత్రము: పుంభం - పురుషనక్షత్రము, ద్వయం - ద్వయము త్రితయై-మూఁడగు, పర్యాయై-ఆవృత్తులచేత: వ్యవహితం-వ్యవధికలదగుచు పార్శ్వైకాంగుళిసంస్థితం — పార్శ్వాంగుళులలో నొకయంగుళియందున్నను: తదా-వివాహసమయమందు: తద్రాశికూటే — దంపతుల రాశికూటము: శుభేవా -శుభకరమైనదైనను నియోగసమయే: వివాహసమయమందు: వరయోః - వధూవరులకు: సద్రజ్జౌ-యోగ్యమగు రజ్జుగూటమున్నను: ద్వయోః—దంపతీజన్మరాసులకు రెంటికి ఏకాధిపత్యే-ఒకడే యధిపతిగానున్నను, ద్వయోః—దంపతీ రాశ్యధిపతులకు మైత్రే మిత్రత్వమున్నను, ఏకనాడీజనితః-ఏకనాడివల్లకలుగు: దోషః—దోషము: నేతి-లేదని కేచిత్-కొంతమంది: ఊచిరే-చెప్పిరి.

అవ. దంపతులజన్మనక్షత్రము లొకవ్రేలికి వచ్చినను దోషము లేక యుండెడివిధమును జెప్పుచున్నాడుఁ

తా॥ పూర్వశ్లోకమునఁజెప్పబడిన క్రమంబున: దంపతుల జన్మనక్షత్రములు అశ్వినిమొదలు ముమ్మారు గణనచేయువఱకొక వ్రేలిని బొందియుండి యాపిమ్మట

నొకవ్రేలిని బొందియున్నను, దంపతుల రాశికూటరజ్జుకూటములు శుభకరంబులై యున్నను, ఉభయులజన్మరాసుల కొకగ్రహ మధిపతియైయున్నను జన్మరాశ్యధిపతులు పరస్పరమిత్రత గలవారైయున్న నట్టిసమయమున నేకాంగుళిస్థిత నక్షత్రదోషము పనిలేదనియు కొందఱియభిప్రాయమని తా॥

ఏకాంగుళస్థితనక్షత్రపరిహారము

శ్లో॥ ఇందాగ్నీ వసుమిత్రపూషసవిత్రస్వాతీశివాజైకపా ।
ద్యే ష్వేవాష్టసు దంపతీజననభే ద్వే హ్యేకధిష్ణ్యే శుభే ।
అంత్యోపాంత్యతిథిద్విదైవ గిరిశ శ్రీశార్యపీత్యేషువా ।
నానాపాదయోజర్యమేందువరుణ బ్రధ్నాప్యసార్పేషువా ॥

అవ. ఏకాంగుళస్థిత నక్షత్రజన్యదోషములకు విద్యంతరములచేతఁ బరిహారము జెప్పుచున్నాఁడు.

తా॥ దంపతులు, థ, ఆసూ, స్వా, పూభా ఈ నక్షత్రముల యందైనను, ఈనక్షత్రములలో నొకనక్షత్రంబున నొకపాదమునందైనను, ఉభా, రో, శ్రా, పుష్య, మఖ, భ, మృ, శ, పూషా, ఆశ్రే ఈ నక్షత్రముల భిన్నపాదములయందైనను రే, వి, అర్ద్రా, హ ఈనక్షత్రములయందైనను యీనక్షత్రముల భిన్నసమాన పాదముల యందైనను జన్మించియుండిరేని ఏకాంగుళస్థితనక్షత్రదోషము లేదనితా॥

రాశికూటము

శ్లో॥ జ్ఞేయాన్యంఘ్రిచతుష్టయాని సకలా న్యృక్షాణి దస్రాదితో।
ద్యేకైకస్యనవాంఘ్రికం ప్రతిగృహం జ్ఞేయంచ మేషాదితః
రాశ్యంతం గణయేద్వరస్యతు సదా స్త్రీజన్మరాశ్యాదితః।
ప్రోక్తాదోషనిరూపణే ప్రథమతో మేషాదిరాశీశ్వరాః ॥

టీక॥ దస్రాదితః- అశ్వనిమొదలగు, సకలాని-సమస్తమగు, ఋక్షాణి-నక్షత్రములు; అంఘ్రిచతుష్టయాని—నాలుగుపాదములుగలవై ; జ్ఞేయాని-తెలియతగినవి మేషాదితః-మేషరాశిమొదలు ఏకైకస్య-ఒక్కొక్కరాశికి; ప్రతిగృహం-ప్రతిఇల్లు నవాంఘ్రికం; తొమ్మిదిపాదములుగలదై ; జ్ఞేయం-తెలియతగినది; సదా-యెల్లప్పుడు స్త్రీజన్మరాశ్యాదితః - స్త్రీజన్మరాశిమొదలు; వరస్య - వరునియొక్క; రాశ్యంతం—రాశివఱకు; గణయేత్- లెక్కించవలయును; దోషనిరూపణే - ఏకవింశతిమహాదోషముల చెప్పుకాలమందు; ప్రథమతఏవ-ముందుగానే: మేషాదిరాశీశ్వరాః—మేషము మొదలు రాశ్యాధిపులు; ప్రోక్తాః-చెప్పబడియున్నారు.

అవ॥ మూఁడుశ్లోకములచేత రాశికూటమును జెప్పుచున్నాఁడు

తా॥ ఒక్కొక్క నక్షత్రమునకు నాలుగుపాదములు:అట్టిపాదములలొమ్మిది చేరిననొకరాశియగును. రాశికూటాదివిచారము జేయునపుడు కన్నియు జన్మరాశి మొదలు వరుని జన్మరాశివరకు లెక్కింపవలయునని తా॥

గణనఫలనిర్ణయము

శ్లో॥ దంపత్యోస్సమసప్తమౌచ సుతదౌ తౌ వేకరాశిస్థయో ।
ర్ముఖ్యౌ తౌ త్రిభవౌచతుర్దశమౌ తద్వ్యత్యయౌ వాశుభౌ ।
ఉద్వాహే నవ పంచమౌత్వశుభదౌతద్వ్యత్యయౌ వాశుభౌ ।
మిత్రత్వేగ్రహయోరిమావపి శుభౌ వైకాధిపత్యేపివా॥౧౧౨

టీక॥ దంపత్యోః-వధూవరులకు: రాశీ-రాసులు: సమసప్తమౌ — సమసప్తకములైనచో: సుతదౌ-కొమాళ్ళనిచ్చును: తయోః— ఆదంపతులకు,ఏకరాశిః - రాశియొకటైనచో, ముఖ్యౌ-ఉత్తమమైనవి: త్రిభవౌ - తృతీయైకాదసులు: చతుర్దశమౌ-నాలుగుపదిరాసులు: తద్వ్యత్యయౌ - దానికి విపరీతమైనప్పుడు: అనగా స్త్రీ రాశ్యాది పురుషరాశివరకు ౧౦-౩ రాసులును: ౧౦-౪రాసులునుశుభౌ—శుభకరములు: ఉద్వాహే-వివాహసమయమందు, నవమపంచమౌతు- నవమపంచములైతే: అశుభదౌ-అమంగళకరములు, తద్వ్యత్యయౌవా - పంచమనవమములైనచో: శుభౌ-శుభకరములు: గ్రహయోః-వధూవరరాశ్యధిపులకు: మిత్రత్వేసతివా- స్నేహమున్నను ఏకాధిపత్యేసతివా - ఒకదేయధిపుడైనను: ఇమావపి - యీనవమపంచములున్నా శుభౌ — మంచివి.

అవ॥ కన్యక జన్మరాశిమొదలు గణనచేసినందుఁ గలిగెడ ఫలమును జెప్పుచున్నాఁడు.

తా॥ కన్యకజన్మరాశిమొదలు వరజన్మరాశివఱకు గణనముచేయఁగా సమసప్తకము ౩-౩ రాసులుగా నుండియున్నఁ బుత్రప్రదంబనియును: స్త్రీజన్మరాశి పురుషజన్మరాశి ఏకమైనప్పుడు శుభప్రదంబనియును, స్త్రీజన్మరాశి మొదలుపురుషజన్మరాశి వఱకు ౩—౧౧ తృతీయ ఏకాదశములును, ౪-౧౦ చతుర్దశములునుఅశుభప్రదములనియును: మఱియు ౧౧౩-, ౧౦-౪ గా నుండిన అశుభప్రదంబనియును,౯-౫ రాసులుగా నుండిన అశుభప్రదంబనియును: ౫-౯ రాసులుగా నుండిన శుభప్రదంబనియు, వధూవరులరాశ్యధిపతులు మిత్రత్వముకలవారైనప్పుడునువధూవరులజన్మరాశ్యాధిపతులు ఏకమైనప్పుడు ౯-౫ రాసులలు వచ్చినప్పటికినిదోషములేదని తా॥

శ్లో॥ స్యాద్ద్విర్ద్వాదశ ఆర్తిదః కలహదః షష్ఠోష్టమస్తుత్రిమా ।
త్సర్వత్రాపి సమాలయాది రథవాద్విర్ద్వాదశోప్యుత్తమః ।
దంపత్యోర్విషమాలయాది రథవా షష్ఠోష్టమ శ్శోభనో।
వర్గాయద్వ్యపరేశుభాఅథశుభాస్తద్వ్యత్యయాన్మధ్యమా॥౧౧౩

టీ॥ ద్విర్ద్వాదశః - త్రిపురుషుల జన్మరాసులకు ౨ - ౧౨ రాసులైనచో ఆర్తిదః-పీడనుచేయును, ద్వాదశద్వికమైతే శుభము, షష్ఠః — ఆఱవది; అష్టమః-ఎనిమిదవది; కలహదః-కలహముచేయును ౮-౬శుభములు,సర్వత్రా—అంతటనుసమాలయాదిః-సమరాశ్యార్థయినచో, ఉత్తమః- శ్రేష్ఠము; అథవా - కాకున్న; ద్విర్ద్వాదశోపి—౨-౧౨న్ను సమాలయాదియైనచో శుభము; దీనిచే త్రిరాశి సమరాశియైనచో మంచిది; షష్ఠోష్టమస్తు -౬—౮వదైలే; విషమాలయాదిశ్చేత్-విషమాలయాదియైనచో; దంపత్యోః-దంపతులకు; శోభనః-మంచిది, వర్గాయది - శుభషడ్వర్గమైనచో; శుభాః-మంచివి, అశుభాశ్చేత్ - అశుభవర్గము, అశుభాః - మంచివికావుం తద్వ్యత్యయాత్-దానికి విపరీతముగా నుండుట; మధ్యమాః- మధ్యమఫలమునిచ్చును.

తా॥ త్రి జన్మరాశిమొదలు పురుషజన్మరాశివరకు గణనచేయఁగా త్రిరాశికి; బురుషరాశి౨-వదిగానుండిపురుషరాశికి త్రిరాశి ౧౨-వదిగా నున్న దుఃఖకరంబగుననియు; త్రిరాశి ౬ వదికానుండిపురుషరాశి ౮వదిగా నున్నఁగలహకరంబగుననియు త్రిరాశ్యో ౮—౬ గా నుండినపుత్రి వదమనియును ౧౨-౨గానుండినశుభప్రదమనియును త్రిరాశి వృషబాది సమరాసులలోనొకటిగ నుండెనేని అపుడు౨ వదిగానున్న పురుషరాశియు; ౧౨ వదిగానున్న త్రి రాశియు శుభకరంబగును. త్రిరాశి మేషాది విషమరాసులలో నొకటిగనున్నప్పుడు, ౬ వదిగానున్న పురుషరాశియు ౮ వదిగా నున్న త్రిరాశియుశుభకరంబగును; షడ్వర్గులుశుభసంబంధులైయున్న శుభకరంబగులగుననియు; నశుభకరంబులైయున్న నశుభకరంబులగునని తాత్పర్యము:

గ్రహమిత్రత్వములు

శ్లో॥ సూర్య స్యార్యసుజేందవశ్చ సుహృదౌ శ్శత్రూసితార్కేందుభిః
సూర్యజ్ఞౌ సుహృదౌ నశత్రు రవనీపుత్రస్యమిత్రాణితే ।
అర్కార్యేందవఖేందుజోప్యహితకృత్ జ్ఞస్యార్కశుక్రౌహితౌ ।
చంద్రోఽరిఃసుహృదోగురోఃశుజశశిబ్రధ్నాస్సితజ్ఞారిపూః ౧౧౪

టీక॥ సూర్యస్య - సూర్యునకు అర్కకుజేందవః—గురుకుజచంద్రులు,సుహృదః—స్నేహితులు; సితార్కి-శుక్రశనులు,శత్రూ-శత్రువులు,మిగిలినబుధుడుసముడు విధోః-చంద్రునకు; సూర్యజ్ఞౌ-సూర్యబుధులు, సుహృదౌ - స్నేహితులు; శత్రుః - శత్రువు, న-లేదు, కుజగురుశుక్రశనులు సములు; అవనీపుత్రస్య - అంగారకునకు తే-ఆసూర్యగురుచంద్రులు; మిత్రాణి—స్నేహితులు; ఇందుజః - బుధుడు; అహిత కృత్ శత్రువు; చంద్రశుక్రులు, సములు; జ్ఞస్య-బుధునకు; అర్కశుక్రౌ— సూర్య శుక్రులు; హితౌ-స్నేహితులు, చంద్రః—చంద్రుడు, అరిః - శత్రువు; గురోః— బృహస్పతికి; కుజశనిబుధ్నాః-కుజశనిసూర్యులు, సుహృదః స్నేహితులు, సితజౌ శుక్రబుధులు, రిపూ - శత్రువులు; శనిసముడు.

శ్లో॥ సౌమ్యార్కిసుహృదౌ భృగోశ్శశిరవీ శత్రూ భృగుజ్ఞౌ హితౌ
మంద న్యారరవీందవశ్చ రిపవో ఽనుక్తాః క్రమాన్మధ్యమాః।
దంపత్యో ర్యతి జన్మరాశ్యాధిపయో రేకాధిపత్యే శుభో మైత్రే
వా సమయోస్సమస్స్వహితయో ర్వర్గస్సయోర్మృత్యుకృత్ ।

టీక॥ భృగోః-శుక్రునకు; సౌమ్యార్కి—బుధశనులు; సుహృదౌ — స్నేహితులు, శశిరవీ చంద్రసూర్యులు; శత్రూ-శత్రువులు; ఇతరౌ - మిగిలినవారు కుజ గురులు సములు, మందస్య- శనికి - భృగుజ్ఞౌ-శుక్రబుధులు; హితౌ -స్నేహితులు అరుపీందవః-అంగారకసూర్యచంద్రులు, రిపవః శత్రువులు అనుక్తాః చెప్పబడినవి క్రమాత్-క్రమముగా; మధ్యమాః-సములు; దంపత్యో - దంపతులయొక్క; జన్మ రాశ్యాధిపయోః-జన్మరాసులకగు నధిపతులు; మైత్రే—స్నేహితముకలిగినను; ఏకా ధిపత్యే-ఒకడే యధిపతియైనను; శుభః శుభుడు; సమయోః-సములైనచో; సమః - సమఫలమునిచ్చువాడు; అహితయోః-తయో- ఆదంపతులకు శత్రువులగుచుండగా వర్గః-రాశివర్గము; మృత్యుకృత్-మరణముచేయును-ఇచ్చటకొంచమువ్రాయఁబడును యీశత్రుమిత్రత్వములు స్వతసిద్ధములు; తాత్కాలిక శత్రుమిత్రత్వము లెట్లనిన - గ్రహమునకు అకాలమందు—౩-౪-౫-౧౦-౧౧-౧౨రాసులయందుండువాడుమిత్రుడు; ౧-౫-౬-౭-౮—౯ రాసులయందుండువాడు శత్రుఁడు; యివి తాత్కాలికశత్రు మిత్రులు; నైసర్గికమిత్రుఁడుతాత్కాలికమిత్రుఁడైనచో నతిమిత్రుఁడగును నైసర్గిక శత్రుడు తాత్కాలికశత్రుఁడైనచోనతిశత్రుఁడగును- నైసర్గికమిత్రతాత్కాలికశత్రు లైనచో సముఁడగును నైసర్గికసముఁడు తాత్కాలికశత్రుడైనచో శత్రుఁడేయగును తాత్కాలికసముఁడు కాకుండుటచే అట్లు బృహజ్జాతకశ్లోకము

శ్లో॥ అన్యోన్యస్యశ్య ధనవ్యయాయసహజ వ్యాపారబంధుస్థితా ।
స్తత్కాలేసుహృదస్స్వతుంగభవనో వ్యేతేరయ స్తన్యథా ।
ద్వ్యేకానుక్త భవాంతు సుహృత్సమరిపూస్సంచిత్యనైసర్గికాం ।
స్తత్కాలేచ వుసస్తుతానధిసుహృ న్మిత్రాదిభిః కల్పయేత్ ॥

అవ. రెండు శ్లోకములచేత గ్రహమైత్రివర్గవునువక్కాణించుచున్నాడు

తా॥ సూర్యునికి కుజగురుచంద్రులుమిత్రులు, శనిశుక్రులుశత్రువులు, బుధుఁడు సముఁడు,శత్రుశూన్యుండైన చంద్రునికిరవిబుధులు మిత్రులు, కుజగురుశుక్రశనులు సములు, కుజునికి రవిగురుచంద్రులు మిత్రులు, బుధుఁడు శత్రువు, శనిశుక్రులు సములు, బుధునికి రవి శుక్రులు మిత్రులు, చంద్రుఁడు శత్రువు, కుజశనిగురువులు సములు, గురువునకు కుజచంద్రసూర్యులు మిత్రులు, బుధశుక్రులుశత్రువులు శని సముఁడు శుక్రునకు శని బుధులు మిత్రులు, సూర్య చంద్రులు శత్రువులు, గుర్వంగారకులు సములు, శనైశ్చరునకు బుధ శుక్రులు మిత్రులు: కుజరవిసోములు శత్రువులు, గురుఁడు సముఁడుఈచెప్పఁబడిన శత్రుమిత్రత్వములు స్వభావసిద్ధంబు లిదియునుఁగాక యాకాలములయందు సంభవించు శత్రుమిత్రత్వములు లెవ్వియనిన,గ్రహమునకు ౨-౩-౪-౧౦-౧౧-౧౨ ఈ స్థానములయందున్న గ్రహములు తాత్కాలికమిత్రులు ౧-౫-౬-౭-౮-౯ ఈ స్థానములయందున్న గ్రహములు తాత్కాలికశత్రువులు నైసర్గికమిత్రగ్రహముతాత్కాలికమైయున్న నధమిత్రమగును, నైసర్గికశత్రువు తాత్కాలికశత్రువైన నధిశత్రువగును. నైసర్గికశత్రువు తాత్కాలికమిత్రుండైన సముండగు: నైసర్గికమిత్రుఁడు తాత్కాలికశత్రువైన సముండగు, నైసర్గికసముఁడు తాత్కాలికశత్రువైన నతండును శత్రుండగునని నిర్ణయింపవలయు నీశత్రుమిత్రనిర్ణయమునకుఁ బ్రయోజనం బేమియనిని వధూవరుల జన్మరాశ్యధిపతులకు మిత్రత్వము గలిగియున్న నేకాధిపత్యము గలిగియున్న శుభకరంబగును,సమత్వము గలిగియున్న సామాన్యఫలంబులుగలుగును. శత్రుత్వముగలిగియున్న దంపతులకు మృత్యుకరంబులగునన తా॥

యోనికూటము

శ్లో॥ భానాం యోవిరియంతు దస్రవరుణా వశ్వోయమాంత్యోగజౌ ॥
పుష్యాగ్ని సదజా వహీ విధివిధూ శ్వానౌతు మూలేశ్వరౌ ।
మార్జాలా వురగాదితీ పితృభగా వాఖూ పశూచార్యమా ।
హిర్బుధ్న్యోమరుదర్కభేతుమహిషావిందాగ్నిచిత్రాఖ్యభే ॥
వ్యాఘ్రాశక్రభమైత్రభేతు హరిణౌ తోయాచ్యుతౌమర్కటౌ ।
సింహాఖ్యా వజపా దసూఫణిపూ విశ్వాభిజిద్భేక్రమాత్ ।
శ్వైణం బభ్రుసరీసృపం హరిగజం శాఖామృగాజం భవే ।
ద్దంపత్యోరపివైరమశ్వమహిషంగోవ్యాఘ్రమోతాఖుచ॥ ౧౧౭

టీక॥ దస్రవరుణౌ-అశ్వనిశతభిషములు, అశ్వి-గుఱ్ఱములు; యమాంత్యౌ-భరణిరేవతులు; గజౌ-యేనుఁగులు; పుష్యాగ్ని-పుష్యకృత్తికలు, సదజౌ-మేకలు; విధివిధూ-రోహిణీమృగశీర్షలు; అహి - సర్పములు; మూలేశ్వరౌ - మూలార్ద్రలు; శ్వానౌ-కుక్కలు; ఉరగాదితీ-ఆశ్రేషాపునర్వసులు; మార్జాలౌ-పిల్లులు; పితృభగౌ-మఖపుబ్బలు; అఖూ - యెలుకలు; అర్యమాహిర్బుధ్న్యౌ - ఉత్తరఉత్తరాభాద్రలు; పశూ-గోవులు; మరుదర్కభే-స్వాతిహస్తలు; మహిషా-గేదెలు; ఇందాగ్నిచిత్రాఖ్యభే-విశాఖచిత్తలు; వ్యాఘ్రౌ-పులులు; శక్రభమైత్రభే-జ్యేష్ఠానురాధలు; హరిణౌ లేళ్లు; తోయాచ్యుతౌ - పూర్వాషాఢశ్రవణములు; కపీ - కోతులు; అజపాద్వసూ-పూర్వాభాద్రదనిష్ఠలు; సింహౌ — సింహములు; విశ్వాభిజిద్భే - ఉత్తరాషాఢాభిజిన్నక్షత్రములు ముంగిసలు; క్రమత్-క్రమముగాదెలియతగినది; శ్వైణం-కుక్కలేళ్లు; బభ్రుసరీసృప - ముంగిసపాములు; హరిగజం-సింహముయేనుఁగులు; శాఖామృగాజం-కోతిమేకలు; అశ్వమహిషం-గుఱ్ఱముదున్న; గోవ్యాఘ్రం-ఆవులు; ఓత్వాఖు-పిల్లియెలుకలు; ఏతేషాం-వీటికు; వైరం-శత్రుత్వము; దంపత్యోరపి-దంపతులకు; వైరం-శత్రుత్వము; భవేత్-అగుట.

అవ. రెండుశ్లోకముచేత యోనికూటమును జెప్పుచున్నాఁడు.

తా॥ అశ్వినీశతభిషజ్నక్షత్రములు గుఱ్ఱములు, భరణీరేవతులేనుంగులు, పుష్యకృత్తిక లజములు, రోహిణీమృగశీర్షములు సర్పములు, మూలార్ద్రలు కుక్కలు, ఆశ్రేషపున పిల్లులు, మఖ పుబ్బ ఎలుకలు, ఉత్తర ఉభా గోవులు, స్వాతి హస్త లెనుబోఁతులు, విశాఖ చిత్త పులులు, జ్యేష్ఠ అనూరాధ మృగములు పూషాశ్రవణ,

కోతులు, పూభాఖని సింహములు, ఉషా అభిజిత్ ముంగిసలు, ఈరీతినక్షత్రములకు సంజ్ఞలనెఱుంగవలయు నిందుఁబరస్పరవైరము గలజంతువు లెవ్వియనిన శునకహరిణంబులు, పాము ముంగిసలు, సింహగజములు, కపిచ్ఛాగంబులు, అశ్వమహిషంబులు, గోవ్యాఘ్రములు ఇవి చిరకాలము వైరముగలవై యుండుఁ గావున పరస్పర విరోధిజంతుసంజ్ఞగల నక్షత్రముల యందుఁబుట్టిన స్త్రీపురుషులకు దాంపత్యము ఘటించిన మిక్కిలి కలహకరంబగునీచెప్పబడిన క్రమంబున బరస్పరవిరోధములు లేకయుండెడి నక్షత్రములయందుఁబుట్టిన స్త్రీపురుషులకు దాంపత్యము యోగ్యంబగునని తా॥

శ్లో॥ యుగ్మాద్యంపురుషస్యభం చయువతేర్ధిష్ణ్యంతు యుగ్మాంత్యభం।
పుధిష్ణ్యే ప్రభవ శ్శుభశ్చ పురుషః స్త్రీధిష్ణ్యజా స్త్రీశుభా ।
స్త్రీధిష్ణ్యే ప్రభవా వుభావపిశుభౌ పాణిగ్రహే ద్వేషదౌ ।
తౌ ద్వౌహాపురుషర్క్ష జౌతు యదివాస్వవ్యత్యయర్క్షోద్భవౌ ॥

టీక॥ యుగ్మాద్యం—యుగ్మ - దస్రివరుణాతిత్యాదిశ్లోకమందు వివరించబడిన జంటనక్షత్రములలో, ఆద్యం—మొదటిదగు, భం - నక్షత్రము, పురుషస్య-పురుషునిది, యువతేః- స్త్రీయొక్క, ధిష్ణ్యం—నక్షత్రము, యుగ్మాంత్యభం - ఆజంటలలో చివరనుండు నక్షత్రము, యెట్లనిన-అశ్వని శతభిషములలో మొదటిదగునశ్వనీపురుషునిది రెండవదగు శతభిషము స్త్రీనక్షత్రము యిట్లంతట నూహించవలయునుదీనికి ఫలము చెప్పుచున్నాఁడు. పుంధిష్ణ్యే-పురుషనక్షత్రమందు; ప్రభవః-పుట్టిన, పురుషః - పురుషుడు, శుభః - శుభుఁడు, [అనగా యోగ్యుడనుట] స్త్రీధిష్ణ్యజా - స్త్రీనక్షత్రమందు పుట్టిన, స్త్రీ - స్త్రీ; శుభా - యోగ్యురాలు; ఉభావపి - స్త్రీపురుషులిరువురు; స్త్రీధిష్ణ్యే - స్త్రీనక్షత్రమందు; ప్రభవౌ - పుట్టినవారయినచో; శుభౌ—మంచివారలు; పాణిగ్రహే - వివాహమందు; తౌ - ఆ; ద్వౌ—స్త్రీపురుషులిరువురు; పురుషర్క్షజౌయది - పురుషనక్షత్రములయందు; పుట్టిననూ స్వవ్యత్యయర్క్షోద్భవౌ—స్వ-తమతమనక్షత్రములకు; వ్యత్యయర్క్షోద్భవౌ-విపరీతనక్షత్రములయందుపుట్టినవారైనను [అనగా పురుషనక్షత్రమందు స్త్రీయును స్త్రీనక్షత్రమందు పురుషుడు పుట్టినను] ద్వేషదౌ—కలహమునుచేయును.

తా॥ "భానాంయోనిరియంతు" యనుశ్లోకమునఁ జెప్పఁబడియున్న యశ్వనీ శతతారలు మొదలగు నక్షత్రములజంటలలో మొదటి నక్షత్రము పురుషనక్షత్రము రెండవది స్త్రీనక్షత్రమను సంజ్ఞలందు పురుషనక్షత్రమునఁ బుట్టినవరుండును స్త్రీనక్షత్రమునఁ బుట్టినకన్నెయు వివాహవిషయమై శుభకరులగుదురు. స్త్రీనక్షత్రమునఁ బుట్టినదంపతులును శుభకరులగుదురు. ఉభయులు పురుషనక్షత్రమునఁబుట్టినవారై యున్నను కన్నియపురుషనక్షత్రంబున బుట్టినదై యుండి పురుషుఁడు స్త్రీనక్షత్రమునఁ బుట్టినవాఁడై యున్నను నిత్యకలహములు గలుగుచుండునని తా॥

స్త్రీదీర్ఘకూటము

శ్లో॥ స్త్రీభాద్యం వరభాంత మేవగణయేత్ స్త్రీదూరమాద్యేయది
ద్వేషం మధ్యఫలం ద్వితీయనవకే దద్యాత్తృతీయే సుఖమ్ ।
స్త్రీఋక్షస్య యదా త్రయోదశ పరం పుంజన్మ ఋక్షంభవే ।
దేవంబాహుపుత్రికృత్పరిణయేనోచేత్తయోర్వైరకృత్॥

టీక॥ స్త్రీభాద్యం — స్త్రీనక్షత్రముమొదలు; వరభాంతం - పురుషనక్షత్రము వరకు; గణయేత్—లెక్కించవలయును; ఆద్యే-మొదటినవకమందు; పురుషనక్షత్రమున్నచో; తదా - అప్పుడు; స్త్రీదూరం - స్త్రీదూరకూటము; దంపత్యోః -దంపతులకు; ద్వేషం-నిరోధమును; దద్యాత్-యిచ్చును; ద్వితీయనవకే-రెండవనవకమందు మధ్యమఫలం-మధ్యమఫలము; దద్యాత్-యిచ్చును; తృతీయే-మూడవనవకమందు; సుఖం - సుఖముచేయును; యిదియొకపక్షము. మరియొకపక్షము చెప్పుచున్నాఁడు. స్త్రీఋక్షస్య-స్త్రీనక్షత్రమునకు; పుంజన్మఋక్షం-పురుషజన్మనక్షత్రము; త్రయోదశ పరం-పదమూడునక్షత్రములకు పరమై; యదా-యెప్పుడు; భవేత్-అగునో; తదా-అప్పుడు; స్త్రీదూరకూటం - స్త్రీదూరకూటము; బహుపుత్రికృత్— అనేకపుత్రులకలుగచేయునది; భవేత్—అగును; నోచేత్—పదమూడునక్షత్రములకులోగా పురుషనక్షత్రమున్నచో; పరిణయే-వివాహమందు; తయోః—ఆదంపతులకు; వైరకృత్-కలహములుగఁజేయును.

అవ. స్త్రీదీర్ఘవర్గువును జెప్పుచున్నాఁడు.

తా॥ తన్యకనక్షత్రము మొదలు తొమ్మిదేనినక్షత్రముల పరునన ౨౦ నక్షత్రములను మూఁడునవకములుగావింపఁగ వరనక్షత్రము మొదటినవకమున నున్నఁ గలహకరంబును రెండవనవకమునన్ను మధ్యమఫలంబును ౩ - వ నవకమునన్ను సుఖకరంబునకు మఱియొక్క పక్షంబునఁగన్ని యనక్షత్రమునకు

౧౩ నక్షత్రములపైన వరనక్షత్రమున్న శుభకరంబు నంతకు లోపలనున్న నశుభ కరంబు నగునని తా॥

గణకూటము

శ్లో॥ మిత్రాశ్వాద్యదితీందుపౌష్ణపవనశ్రీణార్కతారాస్సురా ।
మర్త్యాఖ్యానవచోత్తరాత్రియహగబ్రహ్మత్రిపూర్వాంతకాః।
ఇంద్రాగ్నీ వసుమూలపిత్ర్యవరుణ జ్యేష్ఠాగ్న్యహిత్వష్టృభా ।
న్యేతా న్యాసురసంజ్ఞికానినవ తద్వక్ష్యేగణానాంఫలమ్ ॥

టీక॥ మిత్రాశ్వాద్యదితిందు పౌష్ణపవనశ్రీణార్కతారాః అనూరాధ పుష్యా శ్వినీపునర్వసూమృగశీర్ష రేవతీస్వాతీశ్రవణహస్తలు, సురా-దేవగణములు, ఉత్తరా త్రియహర బ్రహ్మత్రిపూర్వాంతకాః - ఉత్తరాషాఢోత్తరా భాద్రాశ్వి రోహిణీ పూర్వఫల్గునీపూర్వాషాఢాపూర్వాభాద్రాభరణలు, నవ — తొమ్మిదియు, మర్త్యాః— మనుష్యగణము, ఇంద్రాగ్నివసుమూలపిత్ర్యవరుణజ్యేష్ఠాగ్న్యహిత్వష్టృభాని - విశా ఖాధనిష్ఠమూలమఘా శతభిషజ్జ్యేష్ఠాకృత్తికాశ్రేషా చిత్రానక్షత్రములు, అసురసంజ్ఞి కాని - రాక్షసగణముగలవి, తత్ - ఆహేతువచే, గణానాం — గణములయొక్క ఫలం-ఫలమును, వక్ష్యే-ముందుచెప్పగలను.

అవ. గణకూటమును వచింపుచున్నాఁడు.

తా॥ అశ్వి, పునః పుష్య, హ, స్వా, మృ, అనూ, శ్ర, రే ఈ ౯ నక్ష త్రములు దేవగణములు ఉత్తర, ఉషా, ఉభా, ఆర్ద్ర, రో, పూఫ, పూషా; పూభా, భ, ఈ ౯ నక్షత్రములు మనుష్యగణములు. విశా, ధని; మూ, మ, శత, జ్యేష్ఠ, కృ, ఆశ్రే, చి, ఈ ౯ నక్షత్రములు రాక్షసగణములు. ఇత్తెఱంగున నీనక్షత్రము లకు గణసంజ్ఞ చేయుటకు ఫలము వక్ష్యమాణశ్లోకమందుఁ జెప్పఁబడునని తా॥

శ్లో॥ దంపత్యోః స్వగణ శ్శుభః పరిణయేమర్త్యామరాణాంగణో ।
మధ్యశ్చామరరక్షసామశుభకృన్మర్త్యాసురాణాంమృతిః।
హిత్వాదైత్యగణేన మానుషగణం హిత్వామరాణాంగణం।
చాన్యంశోభనమామనంతిమునయః కేచిత్తుపాణిగ్రహే ॥

టీక॥ పరిణయే-వివాహమందు, దంపత్యోః—దంపతులకు, స్వగణః-స్వకీయ గణము [అనఁగాయిరువురకు నొకగణముగలిగియుండిన] శుభః-మంచిది, మర్త్యా మరాణాం—మనుష్యదేవతలయొక్క, గణః-గణము, [అనఁగా నొకనికిమనుష్య

గణమన్యునకు దేవతాగణము; మధ్యమః—మధ్యమము, అమరరక్షసాం-దేవతారాక్షసులయొక్క; గణః-గణము: [అనఁగా నొకనికి దేవతాగణము అన్యునకు రాక్షసగణమైనచో] అశుభకృత్ - మంచిదికాదు: మర్త్యాసురాణాం - మనుష్యరాక్షసుల - యొక్క; గణః-గణము: [అనగా నొకనిది మనుష్యగణము అన్యునిది రాక్షసుల యొక్క గణమునైనచో మృతిః - మరణముకలుగును: దైత్యగణేన్య - రాక్షసగణముతో; మానుషగణం- మనుష్యగణము హిత్వా - విడచి, అమరాణాం - దేవతల యొక్క: గణంచ-గణమునున్నూ, హిత్వా-విడచి: అన్యం—ఇతరగణము;శోభనం- మంచిదిగా, మునయః—మునులు, అమవంతి - చెప్పుచున్నారు.

శ్లో॥ స్త్రీరాక్షసం నకర్తవ్యం కర్తవ్యం నరరాక్షసం ।
స్త్రీరాక్షసం భవేన్మృత్యుః స్సద్యఏవనసంశయః ॥

అవ॥ పూర్వశ్లోకమునఁ జెప్పబడిన గణములకు ఫలమును జెప్పుచున్నాఁడు

తా॥ దంపతులగణమొకటియైయున్నశుభకరంబగును: మనుష్యదేవగణములు మధ్యమంబులగును: కొందఱిపక్షంబున నివియుశుభకరంబులగును: దేవరాక్షసగణములశుభకరంబులగును: మనుష్యరాక్షసగణములు మృత్యుప్రదంబులగును వ్యాఖ్యానమున వ్రాయఁబడియున్న గ్రంథాంతర వచనమువలన పురుషునిది రాక్షసగణమైయున్నను యోగ్యంబగునని తా॥

మాహేంద్రదకూటము

శ్లో॥ స్త్రీభాద్యం వరభాంతమేవగణయేన్మాహేంద్రవర్గాస్త్వమీ।
వేద స్సప్తదిక్ త్రయోదశరసక్షోణీవిధిక్షోణయః ।
దృజ్నేత్రే శరలోచనే పరిణయే వ్యాప్తౌ సుపుత్రప్రదా ।
దంపత్యోరితరే సదాకలహదావరేషు ముఖ్యస్త్వయమ్ ॥

టీక॥ స్త్రీబాద్య - వధూనక్షత్రము మొదలు; వరభాంతమేవ - పెండ్లికొమరుని నక్షత్రమువరకే, గణయేత్ - లెక్కింపవలయును, ఏవకారము వధూనక్షత్రం మొదలు వరనక్షత్రమువరకే లెక్కింపనగునని నిర్ధారణచేయును ఇట్లు 'గణించగా వేదః-నాల్గవనక్షత్రము: సప్తమదిక్త్రయోదశరసక్షోణీవిధిక్షోణయః, సప్తమ- ఏడవది దిక్-పదివది, త్రయోదశ పదమూడవది, రస—ఆరు, క్షోణి-ఒకటి; కలసి వామాంకనిక్షేపముచే పదునారు, విధి-తొమ్మిది; క్షోణయః-ఒకటి; కలసిపందొమ్మిది,

ద్విక్-రెండు, నేత్ర-రెండు కలసి యిరువదిరెండు; శర - ఐదు; లోచనే - రెండు కలసి యిరువదియేడు, అమ-రః అష్టౌ — యెనిమిదివర్గులు, మాహేంద్రవర్గాః - మహేంద్రవర్గములు; పరిణయే-వివాహమందు, సుపుత్రప్రదాః-పుత్రసంతానముకలుగఁజేయునవి ఇతరరే-యితరవర్గములు - ఎల్లప్పుడు, కలహప్రదాః — కలహము చేయునని-వర్గేషువర్గములన్నిటిలో, అయం-ఈమహేంద్రవర్గం, ముఖ్యః శ్రేష్ఠమైనది

అవ॥ మాహేంద్రవర్గపును చెప్పుచున్నాఁడు.

తా॥ వధూనక్షత్రము మొదలు ౪-౫-౧౦-౧౩-౧౬-౧౯-౨౨-౨౫ తేనక్షత్రములు మాహేంద్రవర్గం లనంబడుఁగాన నీనక్షత్రములలో నొకటివరనక్షత్రమై యున్న వివాహవిషయమై యుత్తమంబగుననీ మహేంద్రవర్గ శుభకరంబగునట్లు గాకున్నఁగలహకరంబగును.

గణితాగతాయుష్యవర్గ

శ్లో॥ స్త్రీభాదే ర్వరధిష్ణ్యయుక్తగణనా సంగుణ్య తాం సప్తభి ।
స్త్యాప్తావింశతిసంఖ్యయా పరిణయే భక్త్యైవ పుంభాద్యది।
తద్వత్తాం గణనాంచ భాగకరణం చాయుష్యవర్గస్త్వయం
యచ్ఛేషేఽధికపూర్వ వమ్రణంతస్యైవమధ్యేతయోః॥

తా॥ కన్యజన్మనక్షత్రము మొదలు జన్మనక్షత్రమువరకు గణనచేసి యా సంఖ్యను ౨౬ చే గుణించి, ౨౦ చేత భాగింపఁగా శేషించినసంఖ్యనట్లుంచిమరల వరనక్షత్రము మొదలు కన్యానక్షత్రమువరకు గణనచేసి యాసంఖ్యనుఁబూర్వము వలెగుణించి భాగింపఁగా, శేషించినసంఖ్య ముందు శేషించియున్న సంఖ్యకంటె నధికముగనుండెనేని పురుషునికంటె ముందు వనితకాలము సేయును గొదువయై యుండెనేని పురుషుఁడు ముందు కాలము సేయును. సంఖ్యా ద్వయము సమంబుగా శేషించియుండెనేని యుభయులకు సమకాలమున మరణముసిద్ధించునని తా॥

ఆయవర్గనిర్ణయము

శ్లో॥ అయాస్స్యుర్ధ్వజధూమసింహశునకా ఉష్ట్రఖరాశ్వోగజః ।
కాకోష్టావితి చైకమేకముదు తత్రాగాది దస్రాద్యపి ।
శిష్టం భక్తితయంభవేత్పరిణయే స్వస్యాయధిష్ణ్యాదితః।
స్తత్తత్పంచమభంతయోః కలహకృత్స్యాదాయవర్గస్త్వయమ్

టీక॥ ధ్వజధూమసింహశునకాః-ధ్వజము ధూమము సింహము శునకము ఉష్ట్రము యెద్దు; ఖరాఖ్య-గాడిదె, గజఃథియేనుగ; కాకః—కాకి, ఇతి — ఇట్లు, అష్టౌ - యెనిమిది, ఆయాః-అయములు: స్యుః-ఉన్నవి, దస్రాది- అశ్వినిమొదలు: ఏకమేకం - ఒక్కొక్క; ఉడు - నక్షత్రము: తత్ప్రాగాదితత్-అశ్వజాత్యాయములకు ప్రాగాది-తూర్పుమొదలుగలదై, త్రివారం—మూడుపర్యాయములు: గణయేత్— లెక్కించవలయును॥ [యిరువదినాలుగౌను] శిష్టం-మిగిలిన: భత్రితయం - నక్షత్రత్రయము: స్వస్య—తనయొక్క; ఆయ-ఆయముయొక్క; భిష్ణాదితః నక్షత్రముమొదలు, భవేత్-అగును పరిణయే-వివాహమందు, తత్తత్పంచమభం-ఏఆయమందు పురుషనక్షత్రముండునో దాని నైదవఆయమందు స్త్రీనక్షత్రముండిన, తయోః- ఆదంపతులకు, కలహకృత్ విరోధముచేయును, అయం—ఇది ఆయవర్గః-ఆయవర్గము.

తా॥ తూర్పుమొదలు ౮ దిక్కులయందు క్రమంబున ధ్వజ, ధూమ: సింహ: శునక, వృషభ, ఖర, గజ: కాకాయము అగుచున్నవి. అట్టియాయములలో ధ్వజాయము మొదలు ౮ ఆయములయందును, అశ్విన్యాధికముగ ౨౭నక్షత్రముల ముమ్మారు గణనచేయఁగా శేషించిన మూడునక్షత్రముల ధ్విజాద్యాయత్రయమున గణనచేయవలయు నిట్లుగణనచేయఁగా వరునినక్షత్రమున్న ఆయమునకు ౫వఆయమున వరనక్షత్రమునకు ౫ వ డగు కన్నియనక్షత్రమున్నను గలహకరంబగును.

వశ్యవర్గ

శ్లో॥ కన్యాకుంభతులాధనుర్నరయుజాం త్యక్త్వా మృగం కర్కటం
సింహం చైవ ఝషం వివాహసమయే వశ్యాశ్చ శేషా గృహాః
త్యక్త్వా వృశ్చికమేవ సర్వనిలయా సింహస్య వశ్యాస్తథా।
జ్ఞాతివ్యా అపితౌ శిశాస్త్వభకరావశ్యాఖ్యయోగా స్వమీ॥౧౨॥

టీక॥ కన్యాకుంభతులాధనుర్నరయుజాం-కన్యా-కన్యకు: కుంభ - కుంభమునకు తులా-తులకు: ధనునరయుజాం - నరభాగమగు మత్తరార్ధధనుస్సుకు: [పూర్వార్ధమశ్వమని ప్రసిద్ధికలదు] మృగం-మకరమును: కర్కటం -కర్కాటకమును, సింహం-సింహమును: ఝషం-మీనమును, [క్రమముగా] త్యక్త్వా-వదలి, వివాహసమయే-వివాహకాలమందు, శేషాః-మిగిలిన, గృహాః-యింట్లు;వశ్యాః-వశ్యములను పేరుగలవి. సింహస్య-సింహమునకు: వృశ్చికమేవ వృశ్చికరాశినే త్యక్త్వా - విడచి సర్వనిలయాః-మిగిలిన రాసులన్నియు తథా - అట్లు, వశ్యాః - వశ్యములని జ్ఞాత

వ్యాః—తెలియతగినవి: అమీ—ఈ వశ్యాఖ్యయోగాః-వశ్యయోగములు తౌళికాఅపి — తౌళికాయోగములు: శుభకరాః-మంచినిచేయునవి.

అవ. వశ్యవర్గువును జెప్పుచున్నాఁడు

తా॥ వివాహకాలమునందుఁగన్యారాశికిః మకరరాశినికుంభరాశికి కర్కటరాశిని తులారాశికి సింహరాశినిః ధనురుత్తరార్ధమునకు మీనరాశిని సింహమునకు వృశ్చిక రాశినింబరిత్యజించి తక్కిన సకలరాసులు సకలరాసులకును వశ్యంబులనంబడుఁగాన నీవశ్యయోగంబులును దైవజ్ఞవిలాసమునుగ్రంథమున విశదంబుగ జెప్పబడియున్న తౌళికాయోగంబులును వివాహవిషయమైశుభకరంబు లగునని తా॥

నవవర్గము

శ్లో॥ పర్యాయత్రితయే నవోడుషు వధూధిష్ణ్యాదితస్తత్ఫలం ।
మృత్యుప్రీతివిపత్సుఖార్తిపశుకృద్రోగప్రజామిత్రకృత్ ।
పుంభాంతం గణయేత్తయోః పరిణయేవర్గోదినాఖ్యస్త్వయం
పుంభాదీతి జగుఃపతే త్వధఫలం పూర్వోక్తమత్రాపిచ ॥

టీక॥ వధూధిష్ణ్యాదితః-పెండ్లికుమార్తె నక్షత్రముమొదలు-పుంభాంతం- వర నక్షత్రమువరకు గణయేత్ - లెక్కింపవలయును: పర్యాయత్రితయే- మూడుమార్లు నవోడుషు-తొమ్మిదితొమ్మిదినక్షత్రములయందు [క్రమముగా]తత్ఫలం-ఆలెక్కకు వచ్చుఫలము, వివాహసమయే - వివాహకాలమందు, తయోః—దంపతులకు,మృత్యు ప్రీతివిపత్సుఖార్తిపశుకృత్ మృత్యు - మరణము: ప్రీతి - ప్రేమను విపత్— ఆప త్తును, సుఖ-సుఖమును, అర్తి-పీడను: పశు— పశువులను, కృత్ — కలుగచేయును రోగప్రజామిత్రకృత్ - రోగ-రోగమునుప్రజా-సంతానమును, అమిత్ర-శత్రుత్వ మును కృత్-చేయును, అయం. ఇది, దినాఖ్యః-దినమును వర్గః-వర్గము;పరేతు-కొం దరైతే పుంభాది- పురుషనక్షత్రముమొదలు స్త్రీనక్షత్రమువరకు గణనఅనియు:అథ పిమ్మట ఫలం-ఫలము అత్రాపి-ఈపక్షమందుపూర్వోక్తం-పూర్వముచెప్పినదే:ఇతి- అనియు జగుః-చెప్పిరి.

అవ॥ దినకూటమును జెప్పుచున్నాడు

తా॥ వధూనక్షత్రము మొదలు వరనక్షత్రమువరకులెక్కించగావరనక్షత్రము మొదటిదైయున్న మృత్యువు: ౨దై ప్రీతియు ౩ వ దైన నాపత్తు: ౪ వదైనసుఖము ౫ వ దైన మనోవ్యథ. ౬ వదైన పశులాభము: ౭ వ దైనరోగము ౮ వ దైన

సంతానము, జారవదైన శతృత్వమును చేయును. తిరుగ నారీతిగానే తొమ్మిదినక్షత్ర ముల కొక్కసారి ఫలములు తిరుగుచుండును వరనక్షత్రము మొదలు లెక్కచేసి ఫలము చెప్పవలయునని మఱికొందఱు చెప్పిరని తా॥

జాతివర్గము

శ్లో॥ విప్రా మీనకుళీరవృశ్చికగృహా స్సింహాజచాపా నృపా।
వైశ్యా గోమృగకన్యకాఘటతులాయుగ్మాలయాశ్శూద్రజాః ।
దంపత్యో శ్శుభ దైకజాతిరశుభా శ్రేష్టాతు జాతి స్త్రియా ।
హీనాచే దధ మధ్యమాపరిణయే పుంజాతరాశేస్తయోః ౧౨౭

టీక॥ మీనకుళీరవృశ్చికగృహాః- మీన-మీనము, కుళీర-కర్కాటకము, వృశ్చిక-వృశ్చికమును, గృహాః-రాసులు, విప్రాః-విప్రజాతులు, సింహాజచాపాః-సింహ సింహము: అజ-మేషము, చాపాః-ధనస్సు, నృపాః - క్షత్రియజాతులు, గోమృగ కన్యకాః - గోవృషభము, మృగ- మకరము, కన్యకాః-కన్యయు, వైశ్యాః-కోమట జాతులు ఘటతులాయుగ్మాలయాః- ఘట - కుంభము, తులా - తులయు, యుగ్మ-మిధునమునను, ఆలయాః-రాసులు, శూద్రజాః-శూద్రజాతులు, దంపత్యోః-దంపతులకు, ఏకజాతిశ్చేత్ - ఒకజాతియైనచో, శుభదా - మంచినిచేయును, పుంజాతి రాశేః - పురుషజాతికన్న, స్త్రీయాః - స్త్రీయొక్క, జాతిః - జాతి, శ్రేష్ఠాచేత్-ఎక్కువైనచో, అశుభా-మంచిదికాదు, హీనాచేత్-తక్కువైనచో, అథ-పిమ్మట మధ్యమా - మధ్యమమున్ను, తయోః - ఆదంపతులకు, పరిణయే-వివాహమందు, భవతి-అగుచున్నది-

అవ: రెండు శ్లోకములచే జాతివర్గను జెప్పుచున్నాడు.

తా॥ మీన కర్కట వృశ్చికరాసులు బ్రాహ్మణవర్ణములు సింహ మేష ధనువులు క్షత్రియవర్ణములు వృషభమకరకన్యలు వైశ్యవర్ణములు, కుంభ తులామిధునములు శూద్రవర్ణములు. ఇందుకు ఫలంబేమియనిన దంపతులరాసు లొకవర్ణముగల వై యున్న శుభకరంబులగును, వధూరాశివరరాశికంటె నుత్తమవర్ణముగలదై యున్నా నశుభకరంబగును. హీనవర్ణముగలదైన మధ్యమఫలదంబగునని తా॥

శ్లో॥ విప్రక్షత్రవిశ శ్చతుర్థకులజా యే పంచమా స్సంకరా ।
షష్టా షడ్విధవర్ణజా భువిజన విప్రాది దస్రాదితః ।
శిష్టం భత్రతయం త్వజాంఘ్రిభముఖం త్రైవర్ణికానాంభవే।
దృక్షాణామపి రాశిజాతిఫలవ ద్వరాఖ్యవర్ణ స్త్వయమ్ ॥

టీక॥ విప్రక్షత్రవిశః—బ్రాహ్మణక్షత్రియవైశ్యులు, చతుర్థకులజాశ్చ-శూద్రజాతివారున్ను, పంచమాశ్చ-పంచములున్ను,సంకరాః-సంకరులగు, షష్ఠాశ్చ—షష్ఠములు, యే- యె జనాఃజనులు, తే – ఆ, షడ్విధవర్ణజాః - ఆరువర్ణములు, భువి-భూమియందు, [ప్రసిద్ధములు] దస్రాదితః- అశ్వనిమొదలాఱుచొప్పున,విప్రాది—బ్రాహ్మణాధిగా నాలుగువర్ణములకు నక్షత్రములగుచున్నవి, అజాంఘ్రిభముఖం-పూర్వాభాద్రమొదలుగాగల, శిష్టం-మిగిలిన, భత్రితయం- నక్షత్రత్రయము,త్రైవర్ణికానాం-బ్రాహ్మక్షత్రియవైశ్యులకు (క్రమముగా) భవేత్-అగును,ఋక్షాణామపి - నక్షత్రములకున్ను, రాశిజాతిఫలవత్-రాశిజాతులవలెనే ఫలము కలుగును, అయం ఇది, వర్ణాఖ్యవర్గః-వర్ణవర్గమనఁబడును.

అవ. నక్షత్రజాతివర్గువును జెప్పుచున్నాఁడు.

తా॥ పుడమియందు బ్రాహ్మణ క్షత్రియవైశ్యశూద్ర పంచమసంకరంబులను నారువర్ణములుగలవు. ఆయారువర్ణములలో బ్రాహ్మణాదివర్ణములమీద గ్రమంబున నశ్వన్యాదినక్షత్రముల నలుమారులెన్నగా శేషించిన మూడునక్షత్రముల బ్రాహ్మణాదివర్ణత్రయమందు నెన్నవలయు. నిట్లుగణింపగా దంపతులనక్షత్రము లొకవర్ణముగలదైయున్న శుభకరంబులగును. వధూనక్షత్రము వరనక్షత్రమునకంటె నుత్తమవర్ణముగలదైయున్న నశుభకరంబగును. హీనవర్ణముగలదైయున్న మధ్యమంబగును.

వేధావర్గము

శ్లో॥ దస్రాదీని శివాదిభాని పితృభాదీని క్రమాద్వ్యస్యేత్క్రమాత్ ॥
జ్యేష్ఠాది శ్రవణాది రేవతిముఖం చత్వారి చత్వారి చ ।
దంపత్యోశ్చ గణద్వయే జననభే త్వేకైకభం వైరకృ ।
చ్చిత్రాచంద్రవసూడునాం పరిణయే వేధాఖ్యవర్గస్త్వయమ్॥

టీక॥ దస్రాదీని - అశ్వనిమొదలు, చత్వారి-నాలుగునక్షత్రములను, శివాదిభాని—ఆర్ద్రానక్షత్రముమొదలు నాలుగు, పితృభాదీని - మఖనక్షత్రము మొదలు నాలుగు, క్రమాత్-క్రమముగాను, గణయేత్ - లెక్కించవలయును, వ్యత్యక్రమాత్-తల్లక్రిందులుగ, జ్యేష్ఠాది-జ్యేష్ఠమొదలు; చత్వారి-నాలుగు, శ్రవణాది-శ్రవణము మొదలు [నాలుగు] రేవతిముఖం-రేవతిమొదలు, [నాలుగు] వైరకృత్!- ఆదస్రాదికమునకు విరోధముచేయునది, దంపత్యోః-దంపతులకు, జననభే—జన్మనక్షత్రము గణద్వయే—రెండుకణములయందున్నదగుచుండగా,ఏకైకభం-ఒక్కొక్కనక్షత్రము వైరకృత్-విరోధముచేయును, చిత్రాచంద్రవసూడునాం- చిత్రామృగశిర ధనిష్ఠలకు,

పరస్పరం-అన్యోన్యము; వైరకృత్-విరోధము, అయం - ఇతి, పరిణయే వివాహమందు, వేధాఖ్యవర్గమనఁబడును.

అవ. వేధావర్గమును జెప్పుచున్నాఁడు

తా॥ అశ్వినీజ్యేష్ఠలకు, భరణ్యనూరాధలకు, కృత్తికావిశాఖలకు రోహిణీస్వాతులకు, ఆర్ద్రాశ్రవణములకు, పునర్వసూత్తరాషాఢలకు, పుష్యపూర్వాషాఢలకు అశ్లేషామూలలకు, మఘారేవతులకు, పూర్వఫల్గున్యుత్తరాభాద్రలకు, ఉత్తరఫల్గునీపూర్వాభాద్రలకు, హస్తశతతారలకునుపరస్పరవేధకల్గియుండుమగాన నీనక్షత్రముల జంటలలో నొకజంట దంపతులజన్మ నక్షత్రద్వయమై యుండెనేని దంపతులకుఁ గలహకరంబగును ద్విపాన్ననక్షత్రములను చిత్రామృగశీర్ష ధనిష్ఠలును పరస్పర వైరముగలవై యుండునని తా॥

పక్షివర్గము

శ్లో॥ తార్క్ష్యః పింగళకాకకుక్కుటఖగా బర్హీచ పంచక్రమాత్।
తేషాం బాణరసస్తువార్గణశరా దస్రాది తార్క్ష్యాద్యపి ।
దంపత్యోరపి జన్మభే పరిణయే యద్యేకపక్షిస్థితే ।
ప్రీతిస్స్యాత్కలహః ఖగద్వయగతే చేత్పక్షివర్గస్త్వయమ్॥౧౩౦

టీక॥ తార్క్ష్యః-గరుత్మంతుడు; పింగళః-పక్షివిశేషము; కాకః- వాయసము కుక్కుటః-కోడి; బర్హీ - నెమలి; క్రమాత్ - క్రమముగా; పంచ - ఐదుపక్షులు; తేషాం-ఆ ఐదుపక్షులకు; దస్రాది- దస్రాది అశ్విన్యాదిగను తార్క్ష్యాద్యపి-గరుత్మంతుఁడాదిగాను; బాణ—ఐదు; రవి - ఆఱు; ఋతు - ఆఱు; మార్గణ- ఐదు; శరాః-ఐదు ఈపంచకములకు గరుత్మంతుడాదిగా నధిపతులు; దంపత్యోః - దంపతులయొక్క; జన్మభే-జన్మనక్షత్రములు; పరిణయే - వివాహమందు; ఏకపక్షిస్థితేయది - ఒకపక్షి యందుండినచో; ప్రీతిః - ప్రేమ; స్యాత్- కలుగును; ఖగద్వయిగతేచేత్-రెండు పక్షులయందుండినచో; కలహః-పోట్లాట; అయం-ఇది; పక్షివర్గః-పక్షివర్గము.

అవ. పక్షివర్గమును జెప్పుచున్నాఁడు.

తా॥ అశ్వనిమొదలు ౩ నక్షత్రములకు గరుపక్షియు ఆర్ద్రమొదలు ౬ నక్షత్రములకు పింగళమనుపక్షి, ఉత్తరమొదలు ౬ నక్షత్రముల కాకము; జ్యేష్ఠాదిపంచకమునకు క్రోడయు; ధనిష్ఠమొదలు ౫ నక్షత్రములకు నెమలియు నధిపతులగుటవలన, నీయాధిపత్యములో వివాహవిషయమై వధూవరుల జన్మనక్షత్రముల

బొకపక్షి యధిపతియైయున్న దంపతుల కొకరియందొకరికిఁ బ్రీతిగలిగియుండును. రెండు పక్షులైన కలహము. ఇదిపక్షివర్గమని తా॥

రజ్జువర్గము

శ్లో॥ లింగాని త్రితయాని తాని విలిఖ్య రేఖాశ్చతస్రో గతా ।
స్తిర్యక్తత్రహి లింగరజ్జురితి తద్వాయవ్యకోణాదితః ।
దస్రాదిక్రమశః ప్రదక్షిణవిధౌ తిర్యగ్విరేఖాం గతే ।
దంపత్యోర్యది జన్మభే పరిణయే స్యాతాంసువైరప్రదే ॥

టీక॥ తాని-ప్రసిద్ధమైన, త్రితయాని—మూడగు, లింగాని-లింగాకారములను విలిఖేత్—వ్రాయవలయును, తత్ర-అలింగాకారములయందు, తిర్యగ్గతాః-అడ్డముగా నుఁడు, చతస్రః-నాలుగు, రేఖాః-రేఖలును, విలిఖేత్ - వ్రాయవలయును, తద్వాయవ్యకోణాదితః-దానివాయవ్యదిక్కుమొదలు, ప్రదక్షిణవిధౌ - ప్రదక్షిణముగా, దస్రాదిక్రమశః-అశ్వినిమొదలుక్రమముగా, విలిఖేత్-వ్రాయవలయును: దంపత్యోః-దంపతులయొక్క, జన్మభే—జన్మనక్షత్రములు, పరిణయే-వివాహమందు, తిర్యగ్విరేఖాంగతే- అడ్డమగునొకరేఖలను పొందినచో, వైరప్రదే - కలహముచేయునవి, స్యాతాం-అగుచున్నవి, అయమేవ-ఇదే, లంగరజ్జుః-లింగరజ్జువనఁబడును.

అవ. రజ్జువర్గమును జెప్పుచున్నాఁడు.

తా॥ నిడుపుగ మూఁడు లింగాకారరేఖలువ్రాసి యారేఖల మీద నాలుగడ్డ దిట్లుగీచి యందు వాయవ్యకోణము మొదలు ప్రదక్షిణక్రమముగ నిశ్వినిమొదల ౨౭ నక్షత్రములు నుంచఁగా నవుడు వధూవరుల జన్మనక్షత్రము లాయడ్డగీట్లలో నొక రేఖయందున్నపుడు దంపతులకు గలహప్రదము లగునని తా॥

యోగినీవర్గము

శ్లో॥ బ్రహ్మణీచ కుమారశక్తి రథ సా వారాహశక్తిః క్రమా ।
త్సిద్ధాసాప్యద వైష్ణవీ తదను సా మాహేంద్రశక్తిస్తతః ।
చాముండిచ మహేశ్వరీతదను సాశ్రీ శ్చాష్టదిక్చక్రయో ।
ర్వ్యాప్త్యుత్పత్తిస్థితినాశనేచ గదితాః స్యుర్హ్రీతభూతా ఇతి ॥

టీక॥ బ్రహ్మణీ-బ్రహ్మణీశక్తియు, అథ-పిమ్మట: కుమారశక్తిః-కుమారశక్తియు: సా-ప్రసిద్ధమైన: వరాహశక్తిః-వరాహశక్తియు: అథ-పిదప: సా-ప్రసిద్ధమైన: సిద్ధా—సిద్ధాశక్తియు: వైష్ణవీ-విష్ణుశక్తియు: తదను-తర్వాత: సా-ప్రసిద్ధమైన: మాహేంద్రశక్తిః-మహేంద్రశక్తియు: తతః-పిమ్మట: చాముండీ-చాముండి

శక్తియు; తదను-అనంతరము, సా— ప్రసిద్ధమైన; శ్రీః లక్ష్మియు, మహేశ్వరీ - మహేశ్వరశక్తియు, అష్టదిక్శక్తయః - యెనిమిదిదిక్కులనుండు శక్తులు; ఉత్పత్తి స్థితినాశనే—ఉత్పత్తి—జన్మమందు; స్థితి—పరిపాలనయందు, నాశనే—సంహారమందు హేతుభూతాః—కారణములైనవి; ఇతిః-అని, గదితాః-చెప్పఁబడినవి,

అవ, యోగినీవర్గను జెప్పుచున్నాఁడు

తా॥ బ్రహ్మాణీ; కౌమారి, వారాహి, సిద్ధ, వైష్ణవీ; మాహేంద్రి, చాముండి శ్రీమాహేశ్వరి అనునవి క్రమంబునఁ బ్రాగాద్యష్టదిక్శక్తులనంబడుటయు గాక యుత్పత్తిస్థితినాశములకుఁ గారణభూతంబులునగునని తా॥

అష్టశక్తుల ప్రయోజనము

శ్లో॥ బ్రాహ్మ్యాద్యష్టసు యోగినీష్వపి భవేదైకైకభం దస్రిత!
శ్శిష్టం భత్రితయం సజాతిరివతత్ప్రాగాదిసంస్థాస్వపి ।
దంపత్యోరపి జన్మభే పరిణయే యద్యేకవర్గంగతే ।
ప్రీతిఃస్యాత్కలహస్పదంతదుభయోస్యాచ్ఛక్తివర్గస్వయం

టీ॥ బ్రాహ్మ్యాద్యష్టసు—బ్రాహ్మి మొదలయినయెనిమిదైన; యోగినీషు — యోగినులయందు; అపి-పిమ్మట; దస్రిత; అశ్వనిమొదలు:ఏకైకభయం—ఒక్కొక్కనక్షత్రము; భవేత్-అగును శిష్టం—మిగిలిన; భత్రితయం- నక్షత్రత్రయము:సజాతిరివ సమానజాతివలె ప్రాగాదిసంస్థాసు తూర్పుమొదలుంచతగినవి; దంపత్యోరపి- దంపతులయొక్క; జన్మభే-జన్మనక్షత్రములు; పరిణయే-వివాహమందు, ఏకవర్గం- ఒక వర్గను; గతేయది—పొందినచో; తదుభయోః-ఆదంపతులకిద్దరకు; ప్రీతిః-ప్రేమ: స్యాత్-అగును, అన్యథా-విపరీతమైనచో; కలహః - విరోధము; స్యాత్ - అగును. అయం—ఇది; శక్తివర్గః శక్తివర్గమనఁబడును

అవ॥ పూర్వశ్లోకమందుఁ జెప్పబడిన యష్టశక్తులకుఁ బ్రయోజనమును జెప్పుచున్నాఁడు

తా॥ తూర్పుదిక్కుమొద లష్టదిక్కులకు నశ్వినిమొద లొక్కొక్కదిక్కున కొక్కొకనక్షత్రమువరునన క్రమముగ ౨౭ నక్షత్రములు సంపూర్ణమగువరకును విభజింపగా వధూవరుల జన్మనక్షత్రము లొకశక్తిసంబంధులైయున్న పరస్పరప్రీతికరంబగు నటుగాకున్న గలహకరమగునని తా॥

(లింగవర్గము స్త్రీపుంనపుంసకతారలు)

శ్లో॥ విశ్వాశ్లేష చతుష్టయోదకసుస్థాధ్యంత్యశక్రాంతక ।
త్వష్ట్రాదితిత్రితయాభిధాః పరిణయే స్త్రీలింగతారాస్త్విమాః॥

తారాస్యుశ్చ నపుంసకా శ్శతభిషజ్మూలేందవ శ్చాపరాః।
పుంతారాస్త్వశుభాన్యలింగజనితాప్రీతిఃస్వలింగర్క్షజా॥౧౩౪

టీక॥ విశ్వ—ఉత్తరాషాఢా, ఆశ్లేషాచతుష్టయం—ఆశ్లేషా, మఘా, పుబ్బ, ఉత్తరానక్షత్రములు, ఉదక-పూర్వాషాఢా; వసు-ధనిష్ఠా; స్థాణు-ఆర్ద్రా, అంత్య — రేవతీ; శక్రః-జ్యేష్ఠా,అంతక భరణీ,త్వష్టాదిత్రయం-చిత్రా-స్వాతీ,విశాఖ,ఇమాః— ఈపదునాల్గుతారలు; స్త్రీలింగతారాః- స్త్రీలింగనక్షత్రములు, శతభిషజ్మూలేందవః - శతభిషక్-శతభిషము: మౌల-మూలః ఇందవః-మృగశీర్ష, నపుంసకాః-నపుంసకములను,తారాః-నక్షత్రములు: స్యుః - అగుచున్నవి అపరాః — మిగిలినవి, (అనగా నశ్వినీ; కృత్తికా: రోహిణీ, పునర్వసూ:పుష్య,హస్తా,అనూరాధా,శ్రవణ—పూర్వాభాద్రా, ఉత్తరాభాద్రా ఈపదియు] పుంతారాః-పుంలింగనక్షత్రములు, స్యుఃఅగును- అన్యలింగజనితా-ఇతరలింగమందుఉదుతార: అశుభా—మంచిదికాదు: స్వలింగర్క్షజా— స్వంతలింగనక్షత్రమందున్నది. ప్రీతిః-ప్రేమనుచేయునది.

అవ॥ లింగవర్గము జెప్పుచున్నాడు

తా॥ ఉషా ఆశ్లే, మః పుబ్బ: ఉత్తరః పూషా: భః ఆర్ద్రా: రేః జ్యే: భః చి, స్వా- విశ్వా ఈ ౧౪ నక్షత్రములు స్త్రీలింగములు శ, మూ, మృ, ఈ ౩ నక్షత్రములు నపుంసకలింగములు తక్కిన అశ్వి, కృః రో, పునః పుష్యః హస్త అనూ: శ్రవ: పూభా; ఉభా, ఈ ౧౦ నక్షత్రములు పుంలింగములు,ఈలింగనిర్ణయమునకు ఫలమేమనిన దంపతులజన్మనక్షత్రము లొకలింగముగలవైయున్న పరస్పరప్రీతికరంబగు నటుగాకున్న కలహకరంబగునని తా॥

భూతవర్గము

శ్లో॥ భూవార్యగ్నిమరున్నభాంసిచ మహాభూతానిపంచక్రమాత్,
తేషాం బాణరసర్తుమార్గణశరాదస్త్రాది భూమ్యాద్యపి।
ఏకస్యాదు జలే భవే దపరభం వహ్నా భవేచ్ఛ్రేత్తయా।
ర్మృత్యు స్స్యాదపరేశుభాఃపరిణయే భూతాఖ్యవర్గస్స్వయమ్॥

టీక॥ భూ-పృథివీ: వారి-జలము; అగ్ని-నిప్పు: మరుత్— గాలి:నభాంసి — ఆకాశము, ఏతాని—ఇవి, క్రమాత్- క్రమముగా: పంచ - ఐదగు, మహాభూతాని - మహాభూతములు: భూమ్యాది—భూమిమొదలుగామన్నూ; దస్త్రాది — అశ్వినిమొదలుగానూ: తేషాం-అనంచమహాభూతములకు: క్రమాత్—క్రమముగా: బాణరసర్తుమార్గణశరాః-బాణ ఐదు: రస-ఆఱు, ఋతు - ఆఱు, మార్గణ—ఐదు శరాః - ఐదు

ఏకస్య—దంపతులలో నొకనియొక్క, ఉడు - నక్షత్రము, జలే - జలభూతమందు భవేచ్ఛేత్—ఉన్నట్లులైన, అపరస్య—యెవరిదొకరినక్షత్రము, వహ్నౌ - అగ్నిభూతమందు; భవేచ్ఛేత్—ఉన్నటులైన, తయోః- అదంపతులకు: మృత్యుః - మరణముత స్యాత్-కలుగును, అపరే-మిగిలినభూతములయందుండు నక్షత్రము: పరిణయే - వివాహమందు, శుభాః మంచినిచేయునవి. అయం-ఇది,భూతాఖ్యవర్గః-భూతమను నామముగలవర్గము,

అవ॥ భూతవర్గమును జెప్పుచున్నాఁడు

తా॥ ప్రసిద్ధంబులగు పృథివ్యప్తేజో వాయ్వాకాశములనెడు పంచభూతములకు నశ్వినిమొదలు ౨౭ నక్షత్రమునలోఁ గ్రమంబునపృథివికి ౫ నక్షత్రములు జలమునకు ౬ నక్షత్రములు; తేజస్సునకు౬ నక్షత్రములు: వాయువునకు ౫ నక్షత్రములు ఆకాశమునకు ౫ నక్షత్రములు నీరీతిన విభజింపఁగా దంపతులజన్మనక్షత్రములలో నొకనక్షత్రము తేజోనక్షత్రముగనుండి మఱియొక నక్షత్రము జలభూతనక్షత్రముగనుండేనేని మృత్యుప్రదంబగు నట్లుగాకున్న శుభకరంబగుననితా॥

ఒక్కొక్కభూతమునకు నక్షత్రనివరము

పృథివి —౫ అశ్వి, భరణి, కృత్తిక, రోహిణీ, మృగశీర్ష
జలం —౬ ఆర్ద్రా, పున, పుష్య, ఆశ్లేష, మఖ, పూఫ
తేజ —౬ ఉఫ, హస్త, చిత్రి, స్వాతి, విశా అనూ
వాయు —౫ జ్యేష్ఠ, మూల, పూషా, ఉషా, శ్రవణం
ఆకాశం—౫ ధనిష్ఠ, శతభిషం, పూభా, ఉభా, రేవతి

చంద్రయోగవర్గము

శ్లో॥ ఇంద్రాగ్ని యమ ఆసురశ్చ వరుణో వాయుః కుబేరశ్శివః।
ప్రాగాదిప్రభవో దినాదితిథయో స్యేకైకశస్షోడశ ।
నాసత్యాదిక మేకమేక మునుతచ్ఛిషత్రియం పూర్వవ ।
త్సూర్యాద్యష్టఖగాశ్చ కేతురహితాః ప్రాగాదిషు స్థాపితాః॥

టీక॥ ఇంద్రాగ్ని-ఇంద్ర. ఇంద్రుఁడు; అగ్ని-అగ్నిహోత్రుఁడు, యమః యముఁడు: ఆసురః—నిఋతియు, వరుణః - వరుణదేవుఁడు: వాయుః - వాయువు కుబేరః-కుబేరుఁడు, శివః-రుద్రుఁడు: ఏతే-వీరలు, ప్రాగాదిప్రభవః - తూర్పుమొద లధిపతులు దినాదితిథయోపి - దినాది పాడ్యమిమొదలు తిథయః - తిథులున్నూ

షోడశ-పదునారు;ఏకైకశః -ఒక్కొక్కటిచొప్పునయష్టదిక్కులకుద్విరావృత్తిచేత సరిపుచ్చవలయును; నాసత్యాదికం-అశ్వినిమొదలుగాగల; ఏకంఏకం - ఒక్కొక్క ఉడు-నక్షత్రమున్నూ; తచ్ఛిష్టత్రయం-త్రిరావృత్తిచే పంచగా మిగిలినమూడునక్షత్రములనున్నూ; పూర్వవత్-జాత్యాదులకు పంచినట్లుగా; స్థాప్యాః ఉంచవలయును కేతురహితాః-కేతుగ్రహమునువదలి, సూర్యాద్యష్టఖగాశ్చ - సూర్యుడుమొదలుఏనిమిదిగ్రహములు;ప్రాగాదిషు-తూర్పుమొదలష్టదిక్కులయందు,స్థాపితాః-ఉంచబడినవి

శ్లో॥ దంపత్యోరపి జన్మధిష్ణ్యవశతో జ్ఞాత్వా చ తాం తాంశం
తత్రిస్థోడుపతిగ్రహేంద్రతిథిదిజ్నాథారిసామ్యేష్టతామ్ ।
తేషాం మైత్రివశాచ్చ మైత్రిముభయోస్సామ్యేసమత్వంతథా
శత్రుత్వేయదిశత్రుతైవశశభృద్యోగాఖ్య వర్గస్త్వయమ్ ॥

టీ॥ దంపత్యోః-దంపతులకు, జన్మధిష్ణ్యవశతః జన్మనక్షత్రమువల్ల; తాం-పురుషనక్షత్రముకలిగినట్టిన్ని; తాం - స్త్రీనక్షత్రముకలిగిట్టిన్ని; దిశం - దిక్కును; జ్ఞాత్వా-తెలుసుకొని; తత్రిస్థోడుపతిగ్రహేంద్రతిథిదిజ్నాథారిసామ్యేష్టతాం - తత్రిస్థ-ఆదిక్కునమున్న-ఉడుపతి—నక్షత్రాధిపతియొక్క,గ్రహేంద్రస్య-గ్రహశ్రేష్ఠముయొక్క; తిథిదిజ్నాథ- తిథ్యధిపతిగధిపులయొక్క; అరిసామ్యేష్టతాం — శత్రుత్వసమత్వమిత్రత్వమును, జ్ఞాత్వా-తెలుసుకొని, తేషాం - ఆనక్షత్రాధిపగ్రహతిథ్యధిపదిగధిపులకు, మైత్రివశాత్ — స్నేహమువల్ల ఉభయోః-దంపతులకు; మైత్రిం - స్నేహమున్నూ; సామ్యే-సమత్వమందు, సమత్వం-సమత్వమున్నూ; తథా-అట్లు, శత్రుత్వంయది-శత్రుత్వమైనచో, శత్రుతా-శత్రుత్వము,స్యాత్-కలుగును,అయం ఇది; శశభృద్యోగాఖ్యవర్గః-చంద్రయోగవర్గము

అవ॥ రెండుశ్లోకములచేత బంద్రయోగవర్గువును జెప్పుచున్నాఁడు.

తా॥ ఇందాద్యధిపతులుగల ప్రాగాద్యష్టదిక్కులయందును బ్రతిపత్తుమొదలు ౧౬ తిథుల నొక్కొకటిగ రెండుమార్లు నశ్వన్యాది నక్షత్రముల నొక్కొకటిగ ౨౦ నక్షత్రముల పూర్తివరకును, సూర్యాద్యష్టగ్రహంబులనొక్కొక్కటినుగ్రమంబున స్థాపింపగా వరనక్షత్రమున్న దిక్కుయందేర్పడిననక్షత్రాధిపతినాధిప గ్రహాధిపదిగాధిపతులకును వధూనక్షత్రమున్న దిక్కుయందేర్పడిన నక్షత్రాద్యధిపతులకును, మిత్రత్వము గలిగియున్న దంపతులకు మిత్రత్వముగలుగును, సమత్వము గలిగియున్న వీరలకును సమత్వము గలుగును, శత్రుత్వము గలిగియున్న వీరికిని శత్రుత్వముగలుగునని తా॥

గోత్రివర్గము

శ్లో॥ గోత్రేశాః క్రమశోమరీచిభగవా నత్రిరశ్వసిష్ఠోఽంగిరాః ।
పౌలస్త్యః పులహః క్రతుః పరిణయే చత్వారి చత్వారిచ ।
తస్రాదీన్యపి సాభిజంతి కలహ స్స్యా దేకగోత్రింగతే ॥
దంపత్యోర్యదిజన్మ భేచసతతంగోత్రాఖ్యవర్గస్త్వయమ్ ॥

టీక॥ మరీచిభగవాన్-మరీచిబ్రహ్మయు, అత్రిః-అత్రిమహర్షియు, వసిష్ఠః వసిష్ఠమహర్షియు, అంగిరాః-అంగిరసమహర్షియు, పౌలస్త్యః పులస్త్యబ్రహ్మయు, పులహః-పులహబ్రహ్మయు, క్రతుః-క్రతువు, ఏతే-ఈసప్తమహర్షులు, క్రమశః-క్రమముగా, గోత్రేశాః-గోత్రాధిపులు, సాభిజంతి - అభిజిన్నక్షత్రముతోగూడిన, తస్రాదీని — అశ్విన్యాదినక్షత్రములు, చత్వారిచత్వారి - నాలుగునాలుగు: భవంతి-కలుగుచున్నవి; దంపత్యోః-దంపతులయొక్క: జన్మభే-జన్మనక్షత్రములు: ఏకగోత్రిం-ఒకగోత్రమును: గతేయది-పొందినచో: సతతం—సర్వకాలము: కలహ-విరోధము. స్యాత్—అగును: అయం-ఇది: గోత్రాఖ్యవర్గః-గోత్రివర్గము.

అవ. గోత్రివర్గువును జెప్పుచున్నారు.

తా॥ గోత్రాధిపులగు మరీచ్యత్రివసిష్ఠాంగిరఃపౌలస్త్యపులహ క్రతువు అనెడి సప్తఋషులయందును గ్రమంబున నభిజిత్సహితాశ్విన్యాదినక్షత్రముల నాలుగేసినక్షత్రముల వరుసన నెన్నఁగా వధూవరుల జన్మనక్షత్రము నొకగోత్రము నొంది యున్న గలహకరంబగును.

బ్రాహ్మణాదులకు తత్తద్వర్ణోచితవర్గములు

శ్లో॥ వర్గాణామపివింశతిపరిణయే జ్ఞేయాస్ఫుటం భూసురైః ।
విప్రాణాం గ్రహమిత్రతైవ నియతా రాజ్ఞాంప్రధానంగణః
స్త్రీదూరంతు విశాంప్రధానమపరో యోన్యాఖ్యవర్గోమహా।
నన్యేషాంశుభదోఽవతేత్స్ఫుటమిదంశాస్త్రం సుచింత్యంబుధైః

టీక॥ భూసురైః-జ్యోతిశ్శాస్త్రముతెలిసిన ద్విజులచేత: పరిణయే - వివాహమందు: వర్గాణాం—వర్గములయొక్క: వింశతిః - యిరువది: స్ఫుటం- స్పష్టముగా జ్ఞేయాః-తెలియతగినవి: విప్రాణాం—బ్రాహ్మణులకు:గ్రహమిత్రతైవ-గ్రహమిత్రత్వము: నియతా-ముఖ్యమైనవి: రాజ్ఞాం-క్షత్రియులకు: గణః-గణవర్గము ప్రధానం-ముఖ్యము: విశాం-వైశ్యులకు: స్త్రీదూరం - స్త్రీదూరవర్గము: ప్రధానం-ముఖ్యము: అన్యేషాం — శూద్రాదులకు: అపరః-మఱియొక: మహా—గొప్పతగు: యోన్యాఖ్య

వర్గః-యోనివర్గము, శుభదః-శుభముచేయునది. భవేత్-అగును; ఇదం— ఈ శాస్త్రం శాస్త్రము, బుధైః-పండితులచే, స్ఫుటం-స్పష్టముగా, విచింత్యం-విచారించతగినది యిట్లు నాలుగువర్గములకే ఉపయోగమున్నచో యితరవర్గముల వ్యర్థమగును. వాట్ల కుపయోగమేమనిన దేశభేదముచే గ్రంథాంతరమందుపయోగముగలదు.

శ్లో॥ మాహేంద్రం మాగధేగౌడే పాంచాలే పంచనాడికా। యామ్యేనాడిరాశికూటౌగ్రహమైత్రింతథైవచ॥ చోళేవిదేహే లింగం స్యాద్వశ్యః కాశ్మీరమండలే। వేధాసౌరాష్ట్రవిషయే మాళవే రజ్జుసంజ్ఞికమ్। సర్వేరాశిగణౌయోనిర్గ్రహమైత్రంచశోభనమ్॥

తా॥ జ్యోతిశ్శాస్త్రజ్ఞులగువిప్రుల కావశ్యకముగఁ జూడఁదగిన ఈ పంచవర్గులలో బ్రాహ్మణులకు గ్రహమైత్రివర్గను, రాజులకు గణవర్గను, వైశ్యులకు స్త్రీదీర్ఘవర్గను, తక్కిన శూద్రాదులకు యోనివర్గను ముఖ్యంబులు శేషించిన ౧౬ వర్గులును దేశభేదముచే వ్యాఖ్యయందుఁ జెప్పియున్న లెఱంగున నాయాదేశముల యందుపయోగింపఁబడునని తా॥

జన్మనామనక్షత్రనిర్ణయము

శ్లో॥ జన్మర్క్షేణ వరస్య యోజ్య మనిశం స్త్రీ జన్మధిష్ణ్యంబుధైః। జన్మర్క్షం పురుషస్య యోజ్య మనిశం స్త్రీనామభేనాథవా। పుంనామ్నా నకదాచనాపి యువతేర్జన్మర్క్ష యోగః పున। ర్దంపత్యోర్యదినామధిష్ణ్యయుగళంయద్వాశుభంస్యాత్తయోః॥

టీక॥ బుధైః—జ్యోతిషశాస్త్రజ్ఞులచేత, వరస్య - వరునియొక్క, జన్మర్క్షేణ - జన్మనక్షత్రములో, స్త్రీజన్మధిష్ణ్యం-స్త్రీజన్మనక్షత్రము, అనిశం-యెప్పుడు, యోజ్యం కూర్చతగినది, అథవా - లేక, స్త్రీనామభేన - స్త్రీనామనక్షత్రముతో, పురుషస్య - పురుషునియొక్క, జన్మర్క్షం - జన్మనక్షత్రమైన, అనిశం- తప్పక, యోజ్యం-కూర్చ తగినది, పుంనామ్నా - పురుషనామనక్షత్రముతో, యువతేః - స్త్రీయొక్క, జన్మర్క్ష యోగః - జన్మనక్షత్రయోగము, కదాచన - ఎప్పుడు, న — కూడదు, యద్వా-లేక దంపత్యోఃపునః—దంపతులకైతే: నామధిష్ణ్యయుగళంయది- నామనక్షత్రద్వయమై, వచో-తయోః—ఆదంపతులకు, శుభం-మంచి: స్యాత్-కలుగును.

అవ. ఈచెప్పఁబడిన పంచకవర్గంను విచారించుటకు జన్మనామనక్షత్రముల యోగ్యాయోగ్యత్వములఁ జెప్పుచున్నాఁడు.

తా॥ వరుని జన్మనక్షత్రముతో స్త్రీజన్మనక్షత్రముఁజేర్చుట ముఖ్య మటుగా కున్న స్త్రీనామనక్షత్రముతో వరునిజన్మనక్షత్రముఁ జేర్పవలయునునదియునుఁగాని పక్షంబున నుభయులనామనక్షత్రములఁ జేర్చిచూడవలయుగాక వరనామనక్షత్రము తో వధూజన్మనక్షత్రము నొకప్పుడుఁ జేర్పవలదని తా॥

సందిగ్ధరాశి నక్షత్రస్వరూపము

శ్లో॥ జాతాయాః పద మేకమేవ యువతేర్జాతస్య పాదత్రయం ।
పుంసశ్చే ద్విషమాంఘ్రిభే పరిణయే సందిగ్ధరాశిర్భవేత్ ।
పూర్వార్ధం పురుషస్యభే సమపదే జాతస్య వధ్వాః పున ।
జాతాయాఅపరార్ధమాధ్యముభయో స్సందిగ్ధమృక్షంత్విదమ్॥

టీక॥ విషమాంఘ్రిభే - విషమపాదములుగల నక్షత్రమందు; జాతాయాః— పుట్టిన; యువతేః - స్త్రీకి; ఏకం-ఒక; పదం-పాదమే; విషమాంఘ్రిభే-విషమపాద ములుగల నక్షత్రమందు; జాతస్య-పుట్టిన; పుంసః- పురుషునికి; పాదత్రయంచేత్- పాదత్రయమైనచో; పరిణయే-వివాహమందు; సందిగ్ధరాశిః—సందిగ్ధరాశి; భవేత్— అగును; సమపదే-సమపాదములుగల; భే - నక్షత్రమందు; జాతాయాః - పుట్టిన; వధ్వాః-స్త్రీకి; అపరార్ధం-ఉపరార్ధమైనను; జాతస్య - పుట్టిన; పురుషస్య - పురు షునకు; పూర్వార్ధంచేత్-పూర్వార్ధమైనను; ఉభయోః - దంపతులకు; అధ్యం-శుభము చేయును; ఇదం-ఇది; సందిగ్ధం-సందిగ్ధమును; ఋక్షం-నక్షత్రము; భవేత్-అగును పతమేకమేవయనిచెప్పుటచే స్త్రీకిపాదత్రయము పురుషునకేకపాదమైననశుభమనుట

అవ. సందిగ్ధరాశినక్షత్రముల స్వరూపమునుఁ దెలుపుచున్నాఁడు.

తా॥ త్రిపాన్నక్షత్రములయందుఁబుట్టిన వనితరాశి; అనక్షత్రమం దొకపాద ముతోఁ జేరియుండినఁ త్రిపాన్నక్షత్రజాఁడగు వరునిరాశి; అనక్షత్రమందుమూఁడు పాదములతోఁ జేరియున్నను శుభకరం బగుననునిది సందిగ్ధరాశి యనఁబడును. ద్వి పాన్నక్షత్రపూర్వార్ధమునఁ బుట్టినవరుండును, ద్విపాన్నక్షత్రోత్తరార్ధమందు బుట్టిన కన్యయు; శుభకరులగుదురనునిది సందిగ్ధదక్షత్రమనంబడు నుక్తవ్యతి రిక్తముగ మన్న నశుభకరంబగునని తా॥

అభిజిద్గోధూళ్యుషకాలనిర్ణయము

శ్లో॥ సూర్యోస్థాలయత శ్చతుర్థ మభిజిద్యద్వాముహూర్తోఽష్టమ
స్యాత్స ర్వేష్వపీ మంగళేషు శుభకృ ద్గోధూళికంసప్తమమ్

ప్రాక్సూర్యోదయశోమ హూర్త ఉషఇత్యంతద్వయంతూత్తమం ॥
వేశ్యాదేః కరపీడనేనతు పర స్యాన్యత్ర తత్పూర్వవత్ ॥ ౧౩౨

టీక॥ సూర్యస్థాలయతః - సూర్యుడుండురాశికన్న: చతుర్థ-నాల్గవలగ్నము: అభిజిత్-అభిజిత్తనుపేరుగలది: స్యాత్—అగును: యద్వా- లేక: అష్టమః—సూర్యోదయముకన్న నెనిమిదవ: ముహూర్తః—ముహూర్తము: అభిజిత్-అభిజిత్తు, స్యాత్-అగును, సర్వేష్వపి-సమస్తమగు, మంగళేషు-శుభములయందు, శుభకృత్-మంచిని చేయును: సప్తమం-సూర్యుడుండురాశికి నేడవలగ్నము: గోధూళికం-గోధూళియను పేరుగలది: సూర్యోదయతః-సూర్యోదయముకంటె: ప్రాక్-పూర్వము: ముహూర్త ముహూర్తము: ఉషః-ఉషస్సనుపేరుగలది: అంతద్వయం- అంత్యములగు గోధూళ్యుషస్సులు రెండు: వేశ్యాదే-వేశ్యలుమొదలగు సంకరజాతులకు: కరపీడనే—వివాహమందు: ఉత్తమం-ముఖ్యము: వరస్య-శ్రేష్ఠమగు బ్రాహ్మణాదివర్ణములకు: న—కూడదు: అన్యత్ర - త్రైవర్ణికులకు: తత్ - ఆయభిజిన్ముహూర్తము: పూర్వవత్-పూర్వమువలెనే.

అవ. అభిజిద్గోధూళ్యుషఃకాలనిర్ణయమును జెప్పుచున్నాఁడు.

తా॥ సూర్యోదయలగ్నమునకు ౪-వ లగ్నముగాని ౮-వముహూర్తముగాని యభిజన్ముహూర్తమనియు, ౭ - వలగ్నము గోధూళికమనియు: ఉదయమునకుఁ బూర్వముహూర్తముషఃకాలమనియు: వీనిలో బ్రాహ్మణాదివర్ణత్రయమున కభిజిన్ముహూర్తము ముఖ్యమనియుఁ దక్కినవి యశుభకరంబులనియు వేశ్యాదిసంకరులకు ౩ కాలములు ముఖ్యములగును.

లగ్నప్రశంస

శ్లో॥ యావత్స్పందతి లోచనం శుభకరం తత్కోటిభాగోభవే ।
త్తల్లగ్నే శుభకాల ఏవ సతతం బ్రహ్మానజానాతి తమ్ ।
అన్యే కిం పున రేవ కర్తు రథ తత్కాల శ్శుభో వాశుభః ।
పూర్వాదృష్టవశాత్భవే త్సమయవిత్తత్సాక్షిమాత్రంసదా॥

టీక॥ లోచనం—నేత్రము: శుభకరం—శుభమౌనట్లుగా:యావత్-ఎంతకాలము స్పందతి - కదులుచున్నచో: తత్కోటిభాగః- తత్ - ఆకదులుటలో: కోటిభాగః-కోటివవంతు: తల్లగ్నే-ఆలగ్నమందు: శుభకాలః-మంచికాలమును: సతతం-సర్వకాలము: భవేత్-అగును: తం - ఆసూక్ష్మకాలమును: బ్రహ్మవా- బ్రహ్మైనను: నజానాతి-తెలియలేదు: అన్యే - మనుష్యులు: కింపునః—ఏమిచెప్పఁదగినది [తెలుసుకొన

లేరనుట] కర్తుః- శుభకర్మలచేవానియొక్కః పూర్వాదృష్టవశాత్ — పూర్వజన్మాదృష్టమువల్ల। తత్కాలః-ఆకాలము, శుభః - మంచిదైన, అశుభః - చెడుదైనా: భవేత్—అగును: సమయవిత్ - జ్యోతిషము తెలిసినవాడు: సదా - ఎల్లప్పుడు తత్సాక్షిమాత్రం-అలగ్నమునకు సాక్షియైయుండును,

అవ. లగ్నప్రశంసఁ జెప్పుచున్నాఁడు.

తా॥ సుఖకరమగునట్లు చలింపఁజదినకనురెప్పపాటిలో కొటియంశపరిమాణ కాలము లగ్నమందు శుభకాలమగును చిత్రవిచిత్రనిర్మాణచతురుండగు విధాతకుఁ గూడఁ దెలిసికొనుటకు సాధ్యంబుగాని యట్టికాలమును మనుష్యు లెఱుంగజాలరు గాన నెల్లరుకు జన్మాంతరకృత పుణ్యపాపకర్మాను సరణముగ లగ్నమునంప్రాప్తమనుగు. సకలమైనవారికి జ్యోతిశ్శాస్త్రవిజ్ఞుఁడు సాక్షిమాత్రుఁడే గాకలగ్నప్రదాత గాఁడనితా॥

ముద్రికారంభనిర్ణయము

శ్లో॥ ముద్రారంభవిధౌ త్రయోదశవసుశ్రోణాత్రిపూర్వోత్తరా।
బ్రహ్మాదిత్యకృశానుశక్రపవనాః పుత్రార్థిదాస్తారకాః ।
వారా జీవకవిజ్ఞమందశశినాం శ్రేష్ఠా అథాశోభనా ।
రిక్తామాదివసాదివిష్టితిథయః పాతోఽవమా వైధృతి॥ ౧౪౪

టీక॥ ముద్రారంభవిధౌ - ముద్రికారంభవిధియందు, వసు - శ్రోణా శ్రవణము, త్రిపూర్వా-పుబ్బ,పూర్వాషాఢ, పూర్వాభాద్రలు, త్ర్యుత్తరా - ఉత్తర ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్రలు: బ్రహ్మ-రోహిణీ - ఆదిత్య-పునర్వసు కృశాను — కృత్తిక: శక్ర- జ్యేష్ఠ, పవనాః-స్వాతి, త్రయోదశ-పదమూడు: తారాః - నక్షత్రములు పుత్రార్థిదాః-పుత్రసంపత్తునుచేయును జీవకవిజ్ఞమందశశినాం, జీవ - బృహస్పతియొక్క, కవి-శుక్రునియొక్క: జ్ఞ-బుధునియొక్క, మంద-శనియొక్క: శశినాం-చంద్రునియొక్క వారాః-వారములు: శ్రేష్ఠాః - ముఖ్యములు,అథ - పిమ్మట అశోభనాః - అశుభములైతే, రిక్తా - రిక్తతిథులు, అమా - అమావాస్య దివసాది పాడ్యమి, విష్టి-భద్రావాకరణయుక్తమగు, తిథయః-రోజులు, పాతః-మహాపాతయు అవమా - దినత్రయము వైధృతి-వైధృయోగము

అవ॥ ముద్రికారంభమునకు గాలనిర్ణయమును జెప్పుచున్నాడు

తా॥ ముద్రికారంభవిషయమై త శ్రి, పూప. పూషా, పూభాః ఉప: ఉషాః ఉభాః రో: పు: కృ: జ్యేష్ఠ స్వా తః నక్షత్రములును గురు శుక్ర బుధ

శని, సోమవారములును శుభకరంబులగును. రిక్తతిథులును అమావాస్య ప్రతిపత్తు భద్రాకరణతిథి వ్యతీపాత మహాపాతశనమతిథి, వైధృతినామయోగములని యశుభ కరంబులగునని తా॥

శ్లో॥ పూర్వకాలామృతం నామ గ్రంథః ప్రాచీనిర్మితః ।
పదచ్ఛేద పదార్థోక్తి సహితాస్యా ద్యథాక్రమమ్ ।
మచిలీపట్టణే చక్రే లక్ష్మీనృసింహశాస్త్రిణా ।
విరచ్యతే మయాటీకా బాలానాం బోధసిద్ధయే ।

పూర్వకాలామృతే తృతీయబిందు

స్సమాప్తః

ఓమ్

పరబ్రహ్మణేనమః

పూర్వకాలామృతే

చతుర్థబిందు ప్రారంభః

...(o)...

శ్రావణశుక్లపక్షకాలము శ్లో॥ ౧౮౫

శ్లో॥ శ్రావణ్యాం గురుశుక్రయో ర్విమలయోః కుర్యాన్యుపాకర్మత,
తత్కృత్య ర్వాఖిలబహ్వృచః శ్రవణభే సింహాంగతే భాస్కరే ।

మాసే కర్కటకేపి మాధ్యరహితే శాఖేశ్వరాణాంరవే ।
స్సంక్రాంతౌ గ్రహణే సకార్యమథవాత్రోష్ఠపద్యాంచరేత్॥

టీక॥ గురుశుక్రయోః-గురుశుక్రులు; విమలయోః- అస్తమించకపూర్వము, శ్రావణ్యాం-శ్రవణనక్షత్రయుక్తపూర్ణిమయందు; తత్-ప్రసిద్ధమైన; ఉపాకర్మ - ఉపాకర్మ యజుఃకర్మము; కుర్యాత్-చేయవలయును,[ఋగ్వేదులకవిశాత్పర్యము]

అఖిలబహ్వృచః—సమస్తఋగ్వేదులకును; శ్రావణభే-ఏరోజునైన శ్రావణ నక్షత్రమందు కుర్యుః-చేయుదురుగాక; భాస్కరే-సూర్యుడు; సింహంగతే - సింహమందుండగా; మాసే-శ్రావణమాసే; కర్కటకే-కర్కటకమందుండగాను; వా - వికల్పముగా కార్యం-చేయతగినది; సింహంగతేభాస్కరే యనువచనము నర్మదోత్తరదేశ విషయమనుట, ఆవిషయము నిర్ణయసింధునందున్నది. తత్ప్రమాణము

శ్లో॥ కుళీరేరవిసంయుక్తే ఉపాకుర్యాత్తుదక్షిణే ।
నర్మదోత్తరదేశేతు కర్తవ్యంసింహగేరవౌ ॥

శాఖేశ్వరాణాం - సామవేదాదర్వణవేదాదిపకుజబుధులయొక్క; మౌఢ్యరహితే - మౌఢ్యములేనికాలమందు; కార్యం—చేతావలయును [ఇదిసామాథర్వణవేదులకేఋగ్వజుర్వేదుకు గురుశుక్రులవల్లనే గ్రాహ్యము] కావుననేశాఖేశ్వరాణామనుబహువచనమునకు ద్వివచనపరత్వము)రవేః—సూర్యునియొక్క;సంక్రాంతౌ-సంక్రమణమందు గ్రహణే-చంద్రగ్రహణములయందు, నకార్యం కూడదు; అథవా-లేకున్న తత్ - ఆ ఉపాకర్మను ప్రోష్ఠపద్యాం - పూర్వాభాద్రా నక్షత్రయుక్త భాద్రపద పౌర్ణిమయందు; చరేత్ — చేయవలయును.

అవ॥ రెండుశ్లోకములచేత శ్రావణహోమకాలమును జెప్పుచున్నాఁడు

తా॥ యజుర్వేదులు గురుశుక్రులస్తంగతులుఁ గాకయుండఁగాశ్రావణశుద్ధ ౧౫ యందున్ను; సమస్తఋగ్వేదులున్ను శ్రావణమాసమంతేదినమందుశ్రావణనక్షత్రము సంభవించునో యాదినమందునుశాఖాత్రయప్రవర్తకులునుసూర్యుఁడు సింహరాశియందైనను, కటకరాశియందైననుండఁగా తమతమవేదాధిపుల నస్తంగతులై యుండఁగా నుపాకర్మఁ జేయవలయుననియు నాదినంబునగ్రహణసంక్రాంతులుసంభవించెనేనీ భాద్రపదశుద్ధ ౧౫ యందు జేయవలయుననియు తా॥ (సూర్యుఁడుసింహరాశియందుండఁగా నర్మదోత్తరదేశమందును, కటకరాశియందుండఁగా దక్షిణదేశమందు జేయవలయునని గ్రంథాంతరమందు జెప్పఁబడియున్నది.

శ్లో॥ దోషోఽయం సమఏవ చేదనధికోఽనల్పశ్చ మాసద్వయే
తత్ర శ్రావణమాసఏవ విధివత్కుర్యాదుపాకర్మతత్ ।
కర్మోత్సర్జననామకం తదపి వా పూర్వోపధీనాంతదా ।
ప్రాకట్యం యది నాస్తిచే దధచరేన్మాసేనభాస్యేతదా॥౧౪౬

టీగ॥ అయం దోషః - మాత్వోక్తదోషము, మాసద్వయే - రెండుమాసములయందు; అనధికః-అతికముగానిదై; అనల్పః-తక్కువకానిదై; సమః సమాన

మైనచో, తత్ర-ఆరెంటిలో; తత్-ఆ ఉపాకర్మను, శ్రావణమాసఏవ-శ్రావణమాసమందే, విధివత్ యథాశాస్త్రముగా, కుర్యాత్-చేయవలయును, ఉత్సర్జననామకం - ఉత్సర్జనమను పేరుగల; యత్ - యే; కర్మ - కర్మగలదో, తదపి - దానిని పుష్యపూర్ణిమయందు చేయవలయును. దానికి దోషమున్న మాఘపూర్ణిమకుచేయవలయును రెంటియందుదోషమున్న పుష్యపూర్ణిమకుతప్పదు. [శ్రావణ్యాంపౌర్ణమాస్యాం-ధ్యాయ ముపాకృత్యమాసంప్రదోషేణాభియాత శ్రైష్ట్యాంపౌర్ణమాస్యాగం తోహిణ్యాం విరమేదిత్యుత్సర్జనకాలస్తోక్తత్వా దాపస్తంబేన్న పూర్వోషధీనాం- పూర్వసన్యముల యొక్క, ప్రాకట్యం-ప్రచురత్వము, తదా-అశ్రావణమందు, నాస్తిచేత్ - లేనిచో నభస్యే-భాద్రపదమను; మాసే-మాసమందు; చరేత్ - చేయవలయును.

కాశ్యపు డిట్లుచెప్పెను.

శ్లో॥ గురుభార్గవయోర్మాఢ్యే బాల్యేవావార్ధకేపిచ ।
తథాధిమాసేసంసర్పే మలమాసేషుచద్విజం ।
నాకుర్యాదాద్యుపాకర్మ కృతంకర్మచనిష్ఫలం ॥

శ్లో॥ పూర్వశ్లోకములైన మూఢాది దోషములు శ్రావణ భాద్రపదమాసముల యందు సమానములుగానుండెనేని స్వకాలము బలవత్తరమైనందువలన శ్రావణమాసమువందే యుపాకర్మఁజేయవలయునని; పుష్యశుద్ధ ౧౫ యందుఁ జేయఁదగిన యుత్సర్జనమను హోమకర్మ నాకాలము మూఢాదిదోషయుక్తమై యుండెనేని మాఘశుద్ధ ౧౫ యందుఁజేయఁదగినదనియుఁ బుష్యమాఘమాసములయందుదోషము సమానముగానుండెనేని పుష్యమాసమందే చేయఁదగినదనియు, శ్రావణమాసమందు మొదటిపై రులయుత్పత్తి లేకయుండెనేని యుపాకర్మ భాద్రపదమాసమందుఁజేయఁదగినదనియు తా॥ [పూర్వశ్లోకోక్తమైన గురుశుక్రమూఢనిషేధము ప్రథమోపాకర్మ విషయమని కాశ్యపవచనమువలనఁ దెలియవచ్చుచున్నది]

క్షౌరకాల నిర్ణయము

శ్లో॥ నందాపర్వసురిక్తపైతృకనిశాసంధ్యాష్టమీషు వ్రతే ।
భుక్త్వా మిత్రిమఘోత్తరాగ్ని దనుజప్రాజేశజన్మోడుషు ॥
పాతే కర్కటకన్యకాఘటధనుర్మాసేషు మృత్యుప్రదం
క్షౌరం భానుజభామభానుదివసే పత్నీ యదాగర్భిణీ ॥ ౧౪౭

టీక॥ నందావర్జను — నందా- నందతిథులయందు వర్జను - అమావాస్యాది పర్వములయందు రిక్తపైతృకనిశాసంధ్యాష్టమీషు రిక్త—రిక్తతిథులయందు పైతృక-

పితృతిథులయందు, నిశా -రాత్రియందు, సంధ్యా - సూర్యోదయాస్తములయందు, అష్టమీషు-రెండుపక్షములనుం దష్టములయందు, వ్రతే- వ్రతదినమందు, భుక్త్వా-భుజించి, మిత్రమఘోత్తరాగ్నిదనుజప్రాజేశజన్మోడుషు- మిత్ర-అనూరాధయందు మఘ-మఘయందు, ఉత్తరా-ఉత్తరయందు, అగ్ని-కృత్తికయందు, దనుజ-మూలయందు, ప్రాజేశ-రోహిణీ-యందు, జన్మోడుషు-జన్మనక్షత్రమందు, పాతే-వ్యతీపాతమహాపాతలయందు, కర్కటకన్యకాధనుర్మీనేషు- కర్కట - కర్కాటకమందు, కన్యకా-కన్యయందు, ధనుః-ధనుస్సుయందు, ఘట-కుంభమందు,మీనేషు ఈమీనములయందు, భానుజభౌమభానుదివసేషు- భానుజ-శనివారమందు, భౌమ-మంగళవారమందు, భాను-ఆదివారమందు, పత్నీ-భార్య, యదా-యెప్పుడు, గర్భిణీ-గర్భవంతురాలగునో అప్పుడు, క్షౌరం-క్షౌరము, మృత్యుప్రదం-మరణముచేయును [మంచిదికాదనుట]

అవ. రెండుశ్లోకములచేత క్షౌరకాలమును జెప్పుచున్నాఁడు.

తా॥ ౯౪ వ శ్లోకమందుఁ జెప్పఁబడిన నందతిక్తతిథులు పంచపర్వంబులు, పితృతిథులు, ఉభయాష్టములు. ఈతిథులయందును, రాత్రియందును సూర్యోదయ సూర్యాస్తమయకాలములయందును, ప్రతిదినముయందును, భోజనానంతరమందును అనూరాధ, మఘ, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, కృత్తిక, మూల, రోహిణీ జన్మనక్షత్రము వీటియందును, వ్యతీపాతమహాపాతలయందును, కటకకన్యాకుంభ ధనుర్మీనములయందును, ఆదిత్యాంగారకశనివారములయందును, భార్యగర్భిణియై యుండఁగా నాఱవనెలమొదలు ప్రసూతికాలమువరకును. క్షౌరంన శుభకరంబని తా॥

క్షౌరమునకు యోగ్యకాలనిర్ణయము

శ్లో॥ శస్తా హస్తచతుష్టయాదితిగురుశ్రీశత్రయార్యేందవో ।
జ్యేష్ఠాంత్యోడుచ మధ్యమంచ శుభకృచ్చంద్రజ్ఞవారాన్వితే
రోగాంతే మృతకర్మసు త్రిషువిధా పుణ్యస్థలే శోభనే
కారాగారవిమోచనే శుభకరం క్షౌరంతు వర్జ్యాస్వపి॥ ౧౪౮

టీక॥ హస్తాచతుష్టయ-హస్త, చిత్త; స్వాతి, విశాఖలు; అదితి-పునర్వసు; గురు-పుష్యమి, శ్రీశత్రయ-శ్రవణ, ధనిష్ఠా; శతభిషములు; అశ్వ-అశ్విని;ఇందవః-మృగశీర్ష; శస్తా - శ్రేష్ఠనక్షత్రములు; జ్యేష్ఠాంత్యోడు-జ్యేష్ఠాదేవతులు; మధ్యమం-మధ్యమములు; చంద్ర-సోమవారము; జ్ఞ-బుధవారములతో; అన్వితే-కూడినదినమందు; క్షౌరం-క్షౌరము, శుభకృత్-మంచిది,రోగాంతే-రోగముయొక్క-అంతమందు

మృతకర్మసు—మరణకర్మలయందు, క్రతువిధౌ-క్రతుకాలమందు, పుణ్యాన్వలే-పుణ్యక్షేత్రములయందు, శోభనే-వివాహాదినమునకు పూర్వదినమందు, కారాగారవిమోచనే-కైదువిడిపించునప్పుడు, వర్జ్యాన్యపి-నషిద్ధదినములయందును, శుభకరం-మంచిది.

అవ. క్షౌరమునకు యోగ్యకాలమునుఁ జెప్పుచున్నాఁడు.

తా॥ అశ్విని, మృగశీర్షము, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, శ్రవణము, ధనిష్ట, శతభిషము ఈ౧౧ నక్షత్రంబులును, సోమబుధవారంబులును ప్రశస్తంబులనియు, జ్యేష్ఠ, రేవతి ఈ౨౨ను మధ్యంబులనియు అరోగ్యస్నాన మృతకర్మయాగారంభకాలములయందు, కాళ్యాది పుణ్యక్షేత్రప్రవేశకాలములయందును, వివాహదినమునకుఁ బూర్వదినంబునందును, గారాగృహవిముక్తి కాలంబునందు నీ కాలములయందు క్షౌరనిషేధతిథ్యాదులును శుభకరంబులని తా॥

రాజకుమారులకు ఛురికాబంధనకాలము

శ్లో॥ బధ్నీయాచ్ఛురికాంచ రాజపురుషః ప్రాగేవ పాణిగ్రహా ।
మౌంజీబంధనభే సురా న్పితృగణం సంపూజ్య తత్సద్మచ ।
కట్యాం వామతఏవ లక్షణయుతాం శేషం వివాహోక్తవ ।
త్తారాచంద్రబలాన్వితః కుజగురు బ్రధ్నాఖ్యవారేష్వపి ॥

టీక॥ రాజపురుషః - క్షత్రియుడు, తారాచంద్రబలాన్వితః - తారాచంద్రబలములను చూచినవాడై, పాణిగ్రహాత్ - వివాహమునకు, ప్రాగేవ - ముందుగానే, మౌంజీబంధనభే-ఉపనయనయోగ్యనక్షత్రమందు, సురాన్-గ్రహాదిదేవతలను; పితృగణం-తల్లిదండ్రిగురువుమొదలగువారిని, సంపూజ్య- పూజించి, తత్సద్మచ-ఆయుతగృహమును, సంపూజ్య-పూజించి, కుజగురుబ్రధ్నాఖ్యవారేషు-మంగళ,గురు, ఆదివారములయందు, లక్షణయుతాం-శాస్త్రోక్తలక్షణములుగలిగిన, ఛురికాం-కత్తిని కట్యాం-కటిదేశమందు, వామతః - నవ్యభాగమందు, బధ్నీయాత్ - కట్టవలయును, శేషం-వారనక్షత్రములకన్న మిగిలిన లగ్నముమొదలగునవి, వివాహోక్తవత్-వివాహమువలె చూడవలయును,

అవ. రాజకుమారులు పత్తినిషేధించుటకుఁ గాలమును జెప్పుచున్నాఁడు

తా॥ రాజకుమారుఁడు వివాహమునకు మున్నే యుపనయనయోగ్యనక్షత్రముతోడను, శాన్వంగారకగురువారములలో నొకవారముతోడను, వివాహయోగ్యమైన లగ్నాదులతోడను, తారాచంద్రబలములతోడను గూడియున్న యొకశుభదినంబున నిష్టదేవతలఁ తల్లితండ్రులను పరివుంఁబూజించి ఆయుతగృహంబు నలంక

రించి శస్త్రశాస్త్రోక్తంబులగు లక్షణములు గలనూరుకత్తిని కటిప్రదేశమున కుడి ప్రక్క ధరింపవలయునని తా॥

నూతనవధూగృహప్రవేశకాలము

శ్లో॥ షష్ఠాదౌ సమవాసరే నవవధూసద్మప్రవేశ శ్శుభః ॥
స్యాదాషోడశవాసరా త్పరిణయా త్పంచాంగశుద్ధిం వినా ।
ఉద్వాహాద్యసమాబ్దవేవ నియమ స్త్వాపంచమాబ్దాత్తులా ।
కన్యాకర్కటచాపగోర్ఝషనృయుక్కుంభానిషేకేశుభాః ॥

టీక॥ పరియాత్ - వివాహమైనపిమ్మట, షష్ఠాదౌ - ఆఱు దినముమొదలు, సమవాసరే—సరిరోజునందు, పంచాంగశుద్ధింవినా- పంచాంగశుద్ధిలేకుండా, ఆషోడశవాసరాత్—పదునాఱవరోజువరకు, నవవధూపద్మప్రవేశః-నూతన వధూగృహప్రవేశము, శుభః - మంచిది, స్యాత్- అగును. (అట్లుపదునాఱురోజులయందుకావిచో) ఉద్వాహాది-వివాహముమొదలుగా, అసమాబ్దవేవ-జేసినసంవత్సరములయందే, అపంచమాత్—ఐదవసంవత్సరమునకు, నియమః-నియమము, తులా-తులయు, కన్యా-కన్యయు, కర్కట-కర్కాటము, చాప - ధనుస్సు, గో-వృషభము, ఝష - మీనము, నృయుక్-మిథునము, కుంభాఃకుంభము, నిషేకే - మైథునమందు: శుభాః-మంచిది.

అవ. ఈశ్లోకంబున ౩ పాదములచే నూతనవధూ గృహప్రవేశ కాలంబును నాలగవపాదముచే నిషేకయోగ్యకాలంబులఁ జెప్పుచున్నాఁడు.

తా॥ వివాహమై ౬వ దినము మొదలు ౧౬ వ దినమువరకు సమతిథివములు యందు తిథివారనక్షత్రయోగకరణములనైనఁ జూడక నూతనవధూగృహప్రవేశము చేయవచ్చునని యు ౧౬ దినములకు పెమక ౫సంవత్సరములవరకు విషమసంవత్సరములయందొక శుభదినంబునఁ చేయవలయుననియు ౫ సంవత్సరములకు పెమక విషమసంవత్సరమనియుముఁ బనిలేదనియు వృషభ: మిథున: కటక: కన్యా: తులా: ధను: కుంభ: మీనములు నిషేకయోగ్యంబులనియు తా॥

నిషేకకాలనిర్ణయము

శ్లో॥ దస్రార్కానిలమిత్రమూలవరుణబ్రాహ్మాత్త్రరాంత్యాచ్యుతాః।
పూజ్యాః పుష్యపునర్వసూవసుశశిత్వష్ట్రాహ్వయా మధ్యమాః।
మధ్యే వాత్రతు పుష్యవేవ విఫలాస్తారా నిషేకే పరా ।
మధ్యో భానుజవాసరశ్చ భృగుజజ్ఞార్యేందువారాశ్శుభాః॥౧౫౧

టీక॥ దస్రి - అశ్విని, అర్క - హస్తా, అనిల-స్వాతి, మిత్రి-అనూరాధా, మూల - మూల, వరుణ - శతభిషము, బ్రాహ్మ్యా - రోహిణీ, ఉత్తరా-ఉత్తరోత్తరాషాఢోత్తరాభాద్రలు, అంత్య—రేవతి, అచ్యుతాః-శ్రవణము, పూజ్యాః - ఉత్తమములు, పుష్య - పుష్యమి, పునర్వసూ - పునర్వసువు, వసు- ధనిష్ఠ; శశి-మృగశీర్ష, త్వష్ట్రాహ్వయాః-చిత్రయను పేరుగలవి,మధ్యమాః-మధ్యమములు; అత్రి-మధ్యమ నక్షత్రములలో; మధ్యే—మధ్యయందు; పుష్యః - పుష్యమి; విఫలేవ- వ్యర్థమైనదే అపరాః-మిగిలిన; తారాః-నక్షత్రములు; విఫలాః-వ్యర్థమైనవి; (విడువతగినవనుట) భానుజవాసరశ్చ—శనివారమున్నూ; మధ్యః - మధ్యమము; భృగుజజ్ఞార్యేందువారాః భృగుజ-శుక్రవారము; జ్ఞబుధవారము; ఆర్య-గురువారము; ఇందు - సోమవారము; శుభాః-మంచినిచేయునవి.

అవ. నిషేకవిషయమై నక్షత్రవారములఁ జెప్పుచున్నాఁడు.

కా॥ అశ్విని; రోహిణీ; ఉత్తర; హస్త;స్వాతి; అనూరాధ; మూల; ఉత్తరాషాఢ; శ్రవణము; శతభిషము; ఉత్తరాభాద్ర; రేవతి ఈ నక్షత్రంబులును; సోమ; బుధ; గురు; శుక్రవారంబులును నిషేకమునకు ముఖ్యంబులనియు; మృగశీర్షము-పునర్వసు-చిత్ర-ధనిష్ఠ ఈ నక్షత్రంబులును; శనివారంబును మధ్యమంబులనియు; పుష్యనక్షత్ర మత్యంతమధ్యమంబనియుఁ దక్కిన నక్షత్రవారములు నిషిద్ధంబులు.

శ్లో॥ షష్ఠి పర్వచతుర్దశీ పితృతిథీ రిక్తార్ధరాత్రాష్టమీ ।
హ్రాత్వా విష్ట్యవమా దినాదిదినకృత్కామప్రదోషానపి ।
మాఘాదిష్వపి పంచ సూదితమహాదోషా న్పరిత్యజ్యతాం ।
శ్రావణ్యామపి కార్తికే సహసివా మాసే నిషేకశ్శుభః॥

టీక॥ షష్ఠి -తెంతుపక్షములయందుగల షష్ఠియు; పర్వ-అమావాస్యపూర్ణిమ మొదలైనవి; చతుర్దశి-తెంతుపక్షములయందుండు చతుర్దశియు, పితృతిథి-కాద్దదినములు; రిక్త-రిక్తతిథులు; అర్ధరాత్రి-నిశీథియు; అష్టమీ-రెంతుపక్షములయందుండు అష్టములు; విష్టి-భద్రావాకరణము; హ్రాత్వా-దినత్రయము; దినాది-పాడ్యమి; దినకృత్-సప్తమీ; కామ - త్రయోదశి-తయోః - వానియొక్క; ప్రదోషానపి - ప్రదోషములనున్నూ; హిత్వా - విడిచి; తాం - ప్రసిద్ధములయిన; ఉదితమహాదోషాం- చెప్పఁబడిన మూతాదిమహాదోషములను;పరిత్యజ్య-విడిచి; మాఘాదిషు-మాఘమాసం మొదలు; పంచసు-ఐదుమాసములయందు; వా-తేక;శ్రావణ్యాం-శ్రావణమాసమందు

కార్తికి-కార్తికమాసమందు. సహసి-మార్గశీర్షమను; మాసేవా — మాసమందైనను నిషేకః-నిషేకము, శుభః—మంచినిచేయును.

అవ॥ నిషేకకాలమును జెప్పుచున్నాఁడు.

తా॥ మాఘఫాల్గున చైత్రవైశాఖ జ్యేష్ఠశ్రావణ కార్తికమార్గశీర్షమాసముల యందు, పక్షద్వయగతములగు షష్ఠ్యష్టమీ చతుర్దశీప్రతిపత్తులును,పర్వతిథులును శ్రాద్ధదినంబులును,రిక్తతిథులును,త్రయోదశీసప్తములప్రదోషంబులును,అర్ధరాత్రం బును, మూఢతిమహాదోషంబులును. వీనింబరిత్యజించితక్కినదినంబులయందునిషే కము శుభావహమనియు, ముందుజెప్పఁబడిన మాసములుగాకయితరమాసములయం దేదినంబునఁ జేయవలదని తా॥

శ్లో॥ రేవత్యాదిషు షట్సు భేషు యువతిః ప్రత్యర్థినిషేకేప్రియా।
దంపత్యోశ్చ పరస్పరం ప్రియమపి స్యాద్ద్వాదశే స్వేశభాత్।
జ్యేష్ఠర్క్షాది నవోడుషు ప్రియతమో వధ్వా స్సితార్కౌ శుభౌ
స్యాతాంభర్తృగృహప్రవేశసమయే చేద్వామగాపృష్ఠగౌ ॥

టీక॥ రేవత్యాదిషు—రేవతిమొదలగు: షట్సు- ఆఱగు: భేషు — నక్షత్రముల యందు, నిషేకేసతి-నిషేకముకలుగుచుండగా: యువః - పెళుళ్ళు,పత్యుః - పెనిమి టికి: ప్రియా-ప్రియముచేయును: ఈశభాత్ — ఆర్ద్రానక్షత్రముమొదలు,ద్వాదశను- లనూరాఱునలుకునుండు పండ్రెండునక్షత్రములయందు: దంపత్యోః-దంపతులకు:పర స్పరం-అన్యోన్యము: ప్రియమపి-ప్రియమున్ను: స్యాత్—అగును:జ్యేష్ఠర్క్షాది-జ్యేష్ఠ నక్షత్రముమొదలు: నవోడుషు తొమ్మిదినక్షత్రములయందు, వధ్వాః-స్త్రీకి: ప్రియ తమః—పెనిమిటి ప్రియతమః-మిక్కిలి ప్రేమగలవాడగును. భర్తృగృహప్రవేశ సమయే—క్రొత్తసంగమముకై పెనిమిటితో గృహము ప్రవేశించుకాలమందు. సితా ర్కౌ — శుక్రసూర్యులు: వధ్వాః - స్త్రీకి. పృష్ఠగౌ - వెనుకనున్న, వామగౌ - కుడిపైపుననున్న. శుభౌ-మంచివారు—స్యాతాం-అగుదురు.

అవ॥ దంపతుల కన్యోన్యప్రీతికరంబు అగునక్షత్రముల జెప్పుచున్నాఁడు.

తా॥ రేవతిమొదలు ఆ నక్షత్రములయందు నిషేకముఁజేయ వనిత పురుషున కిష్టురాలగుననియు: అదమొదలగు ౧౨ నక్షత్రములయందు నిషేకముఁచేయుదంప తులకన్యోన్యప్రీతిగలుగుననియు. జ్యేష్ఠమొదలు ౯ నక్షత్రములయందునిషేకముఁ జేయు స్త్రీకిఁబురుషుండత్యంతప్రియుండగుననియు వనిత నూతనసంగమమునకై

భర్తృగృహమునుఁ బ్రవేశించునపుడు రవికుక్రిలు స్త్రీకి వెనుకనైనను కుదిపక్కనైన నుండిరేని శుభకరులనియు తా॥

నూతనవస్త్రభూషణధారణకాలనిర్ణయము

శ్లో॥ కుర్యా న్నూతనవస్త్రభూషణధృతిం విష్ణుత్రియార్కత్రయా
బ్రహ్మాదిత్యగురూత్తరాద్యశశభృన్మిత్రాంత్యమూలేష్వపి ।
వారా వారదినేశయోః ప్రతిపదం రిక్తావమా పట్టమీ ।
నందా వైధృతవిష్టిపాతపరిఘా హిత్వాధమందేఽథవాయ॥ ౧౫౫

టీ॥ విష్ణుత్రియ-శ్రవణదనిష్ఠాశతభిషములు: అర్కత్రియ- హస్తచిత్తాస్వాతులు: బ్రహ్మరోహిణి: ఆదిత్య-పునర్వసు: గురు – పుష్యమి: ఉత్తరా - ఉత్తర ఉత్తరాషాఢ ఉత్తరాభాద్రలు: ఆద్య-అశ్విని: శశభృత్-మృగశీర్ష: మిత్ర - అనూరాధ: అంత్య రేవతి: మూల-మూల: ఏషు-ఈనక్షత్రములయందు:నూతన- క్రొత్తవైన: వస్త్ర-బట్టలయొక్క: భూషణ – అలంకారములయొక్క: ధృతిం - ధరించుటను: కుర్యాత్ - చేయవలయును. ఆరదినేశయోః – అంగారకసూర్యులయొక్క వారౌ-వారములును: ప్రతిపదం-రెండుపక్షములపాడ్యములును:రిక్త- రిక్తతిథులును అవమౌ—దినత్రయమును: అష్టమీ—రెండుపక్షములాష్టములను;నందా-నందతిథులను వైధృతి-వైధృతినామయోగమును: విష్టి—భద్రాకరణమును: పాత— వ్యతీపాతమహాపాతలను; పరిఘా-పరిఘనామయోగమును: హిత్వా-వదలి: కుర్యాత్ - చేయవలయును: అథవా-లేక: మందే—శనివారమందు: నకుర్యాత్—చేయరాదు.

అప॥ నూతనవస్త్రాభరణముల ధరించుటకుఁ గాలమును జెప్పుచున్నాఁడు-

తా॥ ఆదిత్యాంగారక శనివారంబులును, ఉభయాష్టమీప్రతిపత్తులును ౯౪ -వ శ్లోకమునందుఁజెప్పఁబడిననందరిక్తతిథులును;తిథిత్రయముతోఁజేరినదినంబునుపరిఘ వైధృతినామయోగంబును: భద్రాకరణమును వ్యతీపాతమహాపాతంబులును: వీనిఁ బరిత్యజించి; తక్కినదినంబులయందును: అశ్విని: రోహిణి:మృగశీర్షము:పునర్వసు పుష్యమి:ఉత్తర:హస్త:చిత్ర:స్వాతి:అనూరాధ:మూల:ఉత్తరాషాఢ,శ్రవణము:ధనిష్ఠ శతభిషము: ఉత్తరాభాద్ర రేవతి ఈ నక్షత్రములయందు నూతనవస్త్రాభరణముల ధరించిన శుభములు గలుగునని తా॥

ద్వాదశలగ్నములకు ఘటికాప్రమాణముశ్లో॥ ౧౫౫
శ్లో॥ మేషే మీనగృహే చతస్రఘటికా స్యాద్గంచతస్రోవృషే ।

కుంభే పాదయుతాశ్చ పంచ మకర స్త్రీయుగ్మతౌళీషుచ ।
సార్ధం పంచ కుళీరకేసరిధనుఃకీటేషు చేన్నాడికా ।
లగ్నానాంఘటికాప్రమాణగణనాజ్ఞేయాక్రమాద్భూసురైః॥

టీక॥ మేష — మేషమందు, మీనగృహే-మీనమందు, ఉభయోః — రెండు లగ్నములయందు. చతస్రః-నాలుగు. నాడికాః-గడియలు. వృషే — వృషభమందు కుంభే-కుంభమందు: సార్ధం - అరఘడియతో కూడునట్లుగా. చతస్రః — నాలుగు ఘడియలు: మకర-మకరమందు, స్త్రీ—కన్యయందు యుగ్మ-మిధునమందు తౌళీషు-తులయందు, పాదయుతాః-పాదముతో కూడిన, పంచ - ఐదుఘడియలు, కుళీర — కర్కటమందు, కేసరి—సింహమందు, ధనుః-ధనస్సునందు: కీటేషు- వృశ్చికమందు సార్ధం-అరఘడియకలుగునట్లుగా, పంచ - ఐదుఘడియలు, ఏవం ఇట్లు: లగ్నానాం ద్వాదశలగ్నములకు, ఘటికాప్రమాణగణనా-ఘడియలయొక్కప్రమాణము: భూసురైః—పండితులచే, జ్ఞేయా-తెలుసుకొనతగినది.

అవ॥ మేషాదిద్వాదశలగ్నఘటికాప్రమాణమును జెప్పుచున్నాఁడు

తా॥ మేషమీనములకు ఘడియలు ४, వృషభకుంభములకు ఘడియలు ४½; మకరకన్యామిధునతులలకు ఘడియలు ५॥,కటకసింహధనుర్వృశ్చికములకుఘడియలు ५½ ఈరీతిని లగ్నముల ఘటికాప్రమాణమని తా॥

మీ - మే	వృ - కు	మ - క	మి - తు	క - సిం	ధ - వృ
౫ - ౨	౫ - ౨	౫ - ౨	౫ - ౨	౫ - ౨	౫ - ౨
4 - 0	4 - 30	5 - 15	5 - 15	5 - 30	5 - 30

స్వదేశలగ్న ప్రమాణసాధనమ్ మఱియొకవిధం

శ్లో॥ స్వదేశచరఖండోనా మేషాద్యా రాశయస్త్రయః ।
వ్యస్తైస్తైశ్చరఖండైస్తే కర్కటాద్యాస్త్రయోయుతాః॥

టీక॥ అందు, మేషాద్యాః - మేషాదులగు,త్రయ, మూడైన, రాశయః రాసులు, స్వదేశచరఖండోనాః-స్వదేశ- అతూదేశములయొక్కః చరఖండతః - అతి మధ్యాంత్యచరఖండములచేత క్రమంబుగ: ఊనాః- తగ్గుచు స్వదేశీయరాసులగును. వ్యస్తైః-తలక్రిందులగు, తైః — అ: చరఖండైః-చరఖండములచేత యుతాః కూడిన

తే-అలంకాలగ్నములగు, కర్కటాద్యా— కటకసింహకన్యలు; త్రియః -మూడును స్వదేశరాసులగును-

శ్లో॥ క్రమతశ్చరఖండైస్తే తులాద్యాస్త్రయో యుతాః ।
వ్యుత్క్రమైశ్చరఖండైస్తే త్రయోహీనామృగాదయః ॥

టీక॥ తే-అలంకాలగ్నములగు, తులాద్యా. తులాదులకు; త్రియః-మూడును క్రమతః-క్రమంబుగ, తైశ్చరఖండైః-ఆచరఖండములచేత;యుతాః కూడినవగుచును మృగాదయః-మకరాదులగు; త్రియః-మూడైన; తే - అవి; వ్యుత్క్రమైః - తల క్రిందులగు; చరఖండైః-చరఖండములచేత, హీనాః-తగ్గినవగుచునుస్వదేశలగ్నము లగునని తా॥

శ్లో॥ వినాడికాత్మకాశ్చైతే భవేయుస్స్వస్వదేశజాః ।
స్వదేశచరఖండోన యుక్తలంకోదయైఃక్రమాత్ ॥

టీక॥ క్రమాత్ పూర్వోక్తక్రమంబునస్వదేశచరఖండోనయుక్తలంకోదయైః ఆయా స్వదేశచరఖండములతో న్యూనాధిక్యములగు లంకాలగ్నప్రమాణముల చేత, స్వస్వదేశజాః - ఆయాస్వదేశీయములగు; ఏతేః — ఈమేషాదిద్వాదశరాసులు; వినాడికాత్మకాః—విఘటికారూపములగలవి, భవేయుః-కాగలవు

తా॥ లంకాలగ్నములగు మేషమందుఆదిచరఖండమును;వృషభమందుమధ్య చరఖండమును మిథునమందుఅంత్యచరఖండమునుతివచవలెను.మఱియులంకాలగ్న ములగు కర్కటకమందు అంత్యచరఖండమును; సింహమందు మధ్యిచరఖండం, కన్యయందు ఆదిచరఖండమును, కూడవలెను. మఱియు లంకాలగ్నములగుతులాది రాశిత్రయమందు క్రమంబున చరఖండములఁగలపవలెను. మఱియులంకాలగ్నము లగు మకరాది రాశిత్రయమందు చరఖండములను వ్యుత్క్రమముగ తివచవలెను. ఇట్లు చేయబడినలంకాలగ్నప్రమాణములేఆయాస్వదేశలగ్నప్రమాణంబులువిఘటికా రూపములంగలవగుననుట.

అకాది సకలదేశములకు విషువచ్ఛాయాంగుళ వియంగుళములును ఆయాదేశ ముల చరఖండములును ఆయాదేశములయొక్క మేషాదిద్వాదశలగ్నప్రమాణఘటి యావిఘటియలును తెలుపుచక్రము సిద్ధాంతగణకానందములో చూడవలయును.

పూర్వకాలామృతే చతుర్థబిందు స్సమాప్తః

ఓ మ్

పరబ్రహ్మణేనమః

పూర్వకాలామృతే

పంచమబిందు ప్రారంభః

...(o)...

యాత్రాప్రకరణము శ్లో॥ ౧౫౬.

శ్లో॥ ప్రష్టుర్జాతక మీక్ష్య తస్య గమనం చాయుష్మతిస్సంవదేత్
ప్రష్టా విస్మృతజాతకోయది భవేత్తస్యాపి కృచ్ఛ్రాద్వదేత్ ।
తల్లగ్నేగ్రహదృష్టిచారుశకునై రన్యై స్నిమిత్తై శ్శుభై ।
స్తారాచంద్రబలాన్వితో గ్రహముఖంకృత్వా శుభేఽహ్నివ్రజేత్ ॥

టీక॥ ప్రష్టుః- ప్రయాణలగ్నమడుగువానికి; జాతకం-జన్మకాలగ్రహస్థితిని ఈక్ష్య-పరీక్షించి, ఆయుష్మతః-ఆయుర్దాయముగలవానికి, గమనం-ప్రయాణమును సంవదేత్ - బాగుగాచెప్పవలయును, ప్రష్టా-అడుగువాడు, విస్మృతజాతకః-మరచిన జన్మకాలగ్రహస్థితిగలవాడు, భవేద్యది- ఐనచో, తస్యాపి — వానికిన్ని, కృచ్ఛ్రాత్-కష్టముగా, వదేత్—చెప్పవలయును, తతః-అట్లుచెప్పినపిదప, తారాచంద్రబలాన్వితః తారాచంద్రబలములుగలవాడై, గ్రహముఖం-గ్రహయజ్ఞమును, కృత్వా-చేసి గ్రహదృష్టిచారుశకునైః—ప్రయాణలగ్నమునకు గ్రహదృష్టివల్ల సుందరమగుశకునముల తోను, అన్యైః-ఇతరమగు, శుభైః-యోగ్యమగు, నిమిత్తైః-శకునములచేత, శుభే హ్ని - పంచాంగశుద్ధిదినమందు, తల్లగ్నే - ఆజ్యోతిష్కుడు చెప్పినలగ్నమందు వజ్రేత్-ప్రయాణముచేయవలయును.

అవ. యాత్రాప్రకరణమును జెప్పుచున్నాఁడు

తా॥ యాత్రయందభిలాషగలనరుఁడు జ్యోతిష్కుని శుభలగ్నప్రశ్నజేయగా నాజ్యోతిష్కుఁడు ప్రయాణకర్త జాతకమును జక్కఁగా నాలోచించి యతఁడుదీర్ఘాయుష్మంతుఁడుగా నుండెనేని ప్రయాణలగ్నమునఁజెప్పవలయునని యు నాప్రయాణకర్త జాతకముదెలియనివాడై యున్నపక్షమందుఁగష్టముచేతనైన నష్టజాతకాదివిచారముచేసి యతనియాయుఃప్రమాణమునుఁదెలిసికొని ప్రయాణమునకు లగ్నమునఁజెప్పవలయునని యుఁబిమ్మట ప్రయాణకర్త జ్యోతిష్కునిచేఁ జెప్పఁబడిన తారాచంద్రబలయుక్తలగ్నమందు నవగ్రహహోమాదుల జేసి శుభశకునములగుచుండగాఁమంగళవాద్యధ్వనులతోఁచూడబోవలయునని తా॥

యాత్రాప్రశ్నఫలము

శ్లో॥ షష్ఠాష్టవ్యయగశ్శశీ శుభఖగై ర్నప్రేక్షితో భంగకృత్ ।
క్రూరో లగ్నగతోఽష్టగోప్యశుభకృత్తత్ప్రశ్నలగ్నాద్బలీ।
ఏకో లగ్నగత శ్శుభస్తు ధనదో ద్వౌలగ్నగౌచే చ్ఛుభౌ,
రత్నస్త్రీపశుభూమియానసుఖదా యాతు ర్బలిష్ఠేయది॥ ౧౫౭

టీక॥ షష్ఠాష్టవ్యయగః - ప్రశ్నలగ్నమునకు ౬-౮-౧౨టనున్న, శశీ—చంద్రుఁడు, శుభఖగైః - శుభగ్రహములచేత, నప్రేక్షితోయది- చూడఁబడకపోయినట్లయిన, భంగకృత్ - విఘ్నముచేయువాఁడు, బలీ - ఉచ్చమిత్రాదిబలయుక్తుఁడగు, క్రూరః—పాపుఁడు, తత్ప్రశ్నలగ్నాత్-ఆప్రశ్నలగ్నముకన్న, అష్టగః-అష్టమును పొందినను, లగ్నగతః-ఆప్రశ్నలగ్నమునుపొందినను, అశుభకృత్-అశుభముచేయును, ఏకః-ఒక, శుభస్తు-శుభగ్రహమైతే, లగ్నగతః-లగ్నమునుపొందినదై ; యాతుః-ప్రయాణముచేయువానికి, ధనదః—ధనమునిచ్చునదగును, బలిష్ఠో-మిక్కిలిబలముగల, ద్వౌ—రెండు, శుభౌ—శుభగ్రహములు, లగ్నగౌచేత్-లగ్నమందున్నచో, రత్న-రత్నములను, స్త్రీ-స్త్రీని, పశు-పశువులను, భూమి-భూమిని, యాన-వాహనమును, సుఖ - సుఖమును, దౌ - ఇచ్చునవి, స్యాతాం-అగుచున్నవి. [ఇట్లు జ్యోతిష్కుఁడు చెప్పవలయుననుట]

అవ. ౩ శ్లోకములచే యాత్రాప్రశ్నఫలమును జెప్పుచున్నాఁడు.

తా॥ చంద్రుఁడు శుభగ్రహములచేఁజూడఁబడకప్రశ్నలగ్నమునకు ఒటనైన ౮-టనైన ౧౨-టనైన నుండెనేని ప్రయాణమునకు విఘ్నముగలుగుననియు;ఉచ్చమిత్రక్షేత్రాదియుక్తమైన పాపగ్రహము ప్రశ్నలగ్నమందైనను ౮-టనైననుండెనేని యశుభకరంబనియు; నొకశుభగ్రహము ప్రశ్నలగ్నమును బొందియున్న ప్రయాణకర్తకు ధనలాభము గలుగునవియు; నత్యంతబలయుక్తములైన రెండుగ్రహములు ప్రశ్నలగ్నమందుండెనేని రత్నవనితాపశుభూలాభంబులును; ప్రయాణమందత్యంతసౌఖ్యము కలుగునని జ్యోతిష్కుఁడు ప్రయాణకర్తకు జెప్పవలయును.

శ్లో॥ యాత్రాప్రశ్నగృహస్య సప్తమగతామార్గేఽర్థదాద్స్త్రీగాః ।
కన్యాబంధుసహోదరా స్సుతగతా యాతుశ్చ మిత్రార్థదా ।
బంధుస్థా శ్శుభదా శ్శుభాగగవగా స్సత్కర్మదా ధర్మగాః ।
క్షేమాయుష్యపశుప్రదాశ్చ సకలాః క్రేతుపూర్ణార్థదాః॥ ౧౫౮

టీక॥ సకలాః-సమస్తమగు; శుభాః-శుభగ్రహములు; యాత్రాప్రశ్నగృహస్య—ప్రయాణప్రశ్నలగ్నమునకు; సప్తమగతాశ్చేత్ ఏడవయింటనున్నచో; మార్గే-

మార్గమధ్యమందే; అర్థదాః-ధనమునిచ్చునవి; ద్వితీయగాః - ౨-౩రాసులనొందినః కన్యాబంధుసహాయదాః—కన్యాబంధుసహాయములనిచ్చును; సుతగతాః-పంచమమును పొందిన; మిత్రార్థదాః-స్నేహితులను ధనమునిచ్చును; బంధుస్థాః-చతుర్థమునుపొందినచో; సుఖదాః-సుఖమునిచ్చును; గగనగాః—దశమమునుపొందినచో, సత్కర్మదా -మంచికర్మనిచ్చును; ధర్మగాః-నవమమును పొందినచో; క్షేమాయుష్యపశుప్రదః-క్షేమఆయుర్దాయపశువులనిచ్చును; ఉద్యోతు-ఏకాదశమందున్న:పూర్ణార్థదాః-సంపూర్ణ ధనమిచ్చును.

తా॥ శుభగ్రహములు యాత్రాప్రశ్నలగ్నమునకు ౨-పైనను; ౩-పైనమందిరేని స్వజనసహాయకన్యాలాభంబులును; ౪-పైనుండిరేని శుభఫలంబులును; ౫-ఉ నుండిరేని సుహృల్లాభంబులును; ౩-ఉ నుండిరేని ప్రయాణమైపోవునపుడు మార్గ మధ్యంబుననే ధనలాభంబును; ౯-ఉ నుండిరేని దీర్ఘాయుష్య క్షేమపశులాభంబులును ౧౦-ఉనుండిరేని యుత్తమకర్మంబులును; ౧౧-ఉ నుండిరేని సర్వాభీష్టసిద్ధులును నీరీతిఁ బ్రయాణకర్తకీ ఫలములుగలుగునని తా॥

శ్లో॥ యాత్రాప్రశ్నగృహంచరం శుభగతిస్స్యాత్ప్రశ్నలగ్నంస్థిరం
నాస్త్యేవాస్య గతిర్ద్విమిశ్రఫలదం చేద్ద్విస్వభావం గృహమ్ ।
వక్రీ లగ్నగతో గ్రహోనహి గతిర్యద్యస్తపోలగ్నగో ।
హానిస్స్యాదథవాస్తగోఽప్యశుభకృత్తత్ప్రశ్నలగ్నేశ్వరః॥౧౫॥

టీక॥ యాత్రాప్రశ్నగృహం—ప్రయాణప్రశ్నలగ్నము: చరంచేత్- చరమైనచో: శుభగతిః-మంచిప్రయాణము: స్యాత్-అగును: తత్ప్రశ్నలగ్నం-ఆప్రయాణ ప్రశ్నలగ్నము: స్థిరంచేత్-స్థిరమైనచో: అస్య - ఈప్రయాణముచేయువానియొక్క: గతిః—ప్రయాణము నాస్త్యేవ-లేదు: గృహం ప్రశ్నలగ్నము: ద్విస్వభావంచేత్-ద్విస్వభావమైనచో: మిశ్రఫలదం-మిశ్రఫలమునిచ్చును [అనగా పూర్వార్థమైనచో స్థిర సమీపమగుటచే గమనములేదు ఉత్తరార్థమైనచో చరసమీపమగుటచే మంచిగమనముకలుగుననితాత్పర్యము] గ్రహః - ఏదోఒకగ్రహము: వక్రీ-వక్రగతికలదై: లగ్నగతశ్చేత్-లగ్నమందున్నచో: గతిః-గమనము: న-లేదు: అస్తగః- ౨వయింటి కధిపతియగువాడు: లగ్నగోయది—లగ్నమందున్నచో: హానిః-నష్టముస్యాత్-అగును అథవా-లేక: తత్ప్రశ్నలగ్నేశ్వరః-ప్రయాణప్రశ్నలగ్నాధిపుడు: అస్తగోపి—౨ వయింటివి పొందినను: అశుభకృత్-చెడుపుచేయును.

తా॥ ప్రయాణప్రశ్న కాలగ్నము స్థిరలగ్నమైయుండినను ద్విస్వభావలగ్నములోఁ బూర్వార్థమైయుండినను ప్రయాణమునకు భంగము కలుగుననియు, చర లగ్నమైయుండినను ద్విస్వభావలగ్నములో నుత్తరార్థమైయుండినను, సుఖప్రయాణము కలుగుననియు ఏ గ్రహాన్నైనను వక్రించి ప్రశ్నలగ్నమందుండిన ప్రయాణమునకు విఘ్నము గలుగుననియు, ప్రశ్నలగ్నసప్తమ స్థానాధిపతియాలగ్నమందుండిన ప్రయాణకర్తకు హానిగలుగుననియు ప్రశ్నలగ్నాధిపతి సప్తమస్థానమందుండినను శుభకరుఁడని తా॥

యాత్రాతిథివారనక్షత్రనిర్ణయము

శ్లో॥ రిక్తాపర్వదినాది విష్టితిథయ ష్షష్ఠ్యష్టమీ ద్వాదశీ ।
వర్జ్యా భూమిజభానుపుత్రదినకృద్వారాశ్చ యాత్రాక్షణే ।
హస్తాదిత్యహరిద్వయాంత్యశశభృద్ధ్రౌవ్యమిత్రాహ్వయా ।
శ్శస్తా మధ్యమతారకా శ్శతభిషజ్మూలప్రజేశోత్తరాః॥ ౬౬

టీక॥ రిక్తాః-రిక్తతిథులు, పర్వ-పంచపర్వలు, దినాది-పాడ్యమి, విష్టి-భద్రవాకరణయుక్తము, తిథయః-తిథులు, షష్ఠి - షష్ఠియు, అష్టమీ - అష్టమియు, ద్వాదశీ-ద్వాదశియు [తెంతువక్షములయందుండునవి] వర్జ్యాః-వదలతగినవి, భూమిజ-అంగారకునియొక్క, భానుపుత్ర-శనియొక్క, దినకృత్-సూర్యునియొక్క; వారాః-వారములు: [అనఁగా మంగళశన్యాది వాతములనుట] యాత్రాక్షణే-యాత్రాకాలమందు; వర్జ్యాః-వదలతగినవి; హస్త - హస్తము: ఆదిత్య-పునర్వసు; హరిద్వయ-శ్రవణధనిష్ఠలు; అంత్య-రేవతి; శశభృత్-మృగశిర్షః; దస్ర-అశ్విని; ధ్రౌవ్య-పుష్యమీ; మిత్ర - అనూరాధ; అహ్వయాః - పేర్లుగల నక్షత్రములు; శస్తాః - ముఖ్యములు; [అనఁగా మంచివనుట] శతభిషక్-శతభిషము; మూల-మూలయు, ప్రజేశ-రోహిణి ఉత్తరాః-ఉత్తర: మధ్యమతారకాః-మధ్యమనక్షత్రములు.

అవ. ప్రయాణమునకు తిథివారనక్షత్రంబులఁజెప్పుచున్నారు

తా॥ రిక్తతిథులును: పంచపర్వంబులును:ప్రతిపత్తును భద్రాకరణయుక్తదినంబును నక్షత్రయుగతంబు లగుద్వాదశీషష్ఠ్యష్టములును భూమ్యంగారక శనివారంబులు నివి ప్రయాణమున కయోగ్యంబులనియుఁ దక్కినతిథివారములు నక్షత్రము: మృగశీర్షము పునర్వసు, పుష్యమి: హస్త: అనూరాధ: శ్రవణ: ధనిష్ఠ: రేవతి: ఈ నక్షత్రములు

ప్రయాణమునకు ప్రశస్తంబులనియు, రోహిణీ: ఉత్తర, మూల, ఉత్తరాషాఢ, శతభిషము, ఉత్తరాభాద్ర ఈనక్షత్రములు మధ్యంబులనియుఁదక్కిన నక్షత్రములయోగ్యములనియు తా॥

వారశూలనక్షత్రశూలలు

శ్లో॥ శూలాఖ్యే షడ్ధ వారభేషు గమనం యాతుర్భవేద్రోగకృ,
చ్చంద్రార్కాత్మజవారయోస్సురపభేప్రాచీం నగచ్ఛేద్దిశమ్
జీవేఽజాంఘ్రిభవేవ చాంతకదిశం శుక్రార్కయోః స్రష్టృభే,
పశ్చాదర్యమభేకుజజ్ఞదినయోర్యాతాచసౌమ్యాందిశమ్ ॥

టీక॥ యాతా - ప్రయాణముచేయువాడు, చంద్రార్కాత్మజవారయోః — సోమశనివారములయందు, సురపభే—జ్యేష్ఠానక్షత్రమందు, ప్రాచీం — తూర్పుదగు దిశం-దిక్కునుగూర్చి, జీవే—గురువారమందు, అజాంఘ్రిభే - పూర్వభాద్రయందు అంతకదిశం-దక్షిణదిక్కునుగూర్చియు; శుక్రార్కయోః- శుక్రాదివారములయందు, స్రష్టృభే-రోహిణియందు, పశ్చాత్-పశ్చిమదిక్కునుగూర్చియు, కుజజ్ఞదినయోః - మంగళబుధవారములయందు, అర్యమభే-పుబ్బయందు, సౌమ్యాం-ఉత్తరమగు,దిశం దిక్కునుగూర్చియు, నగచ్ఛేత్ — వెళ్ళుటకూడదు శూలాఖ్యేషు-శూలములను, వారభేషు - ఈ వారనక్షత్రములయందు: యాతుః-ప్రయాణముచేయువానికి,రోగకృత్-రోగముచేయునది, భవేత్-అగును.

అవ॥ దిగ్భేదముచేత వారశూలనక్షత్రశూలలఁజెప్పుచున్నాఁడు

తా॥ తూర్పుదిక్కునకు సోమ శని వారంబులును, జ్యేష్ఠానక్షత్రంబును,దక్షిణమునకు గురువారంబును, పూర్వాభాద్రనక్షత్రంబును, పశ్చిమమునకు భానుశుక్రవారంబులును, రోహిణీనక్షత్రంబును, ఉత్తరమునకు మంగళ బుధ వారములును పూర్వఫల్గునీ నక్షత్రంబును,ఈ రీతినినీదిక్కున కీవారనక్షత్రములుశూలసంజ్ఞగలవి గావు నట్టివారశూలనక్షత్రశూలలయందుఁజైనముపోయినవానికి వ్యాధికలుగును.

పరిఘాతండచక్రలక్షణము

శ్లో॥ ఆగ్నేయానిలకోణయోశ్చ విలిఖేదేకాంచ కోణాం చతు ।
కోణేప్రాగ్గ్లిఖితే ప్రసిద్ధపరిఘా దండాఖ్యచక్రే శుభే ।
తత్రాగ్నిషు సప్తసప్త గమనే వహ్న్యాదితారాలిఖే ।
దష్టావింశతిసంఖ్యయైవపరిఘాదండోనలంఘ్యోఽధ్వగైః ॥ ౧౬౨

టీక॥ అగ్నేయాలకోణయోః — అగ్నివాయుకోణములయందు: ఈశాన్యనైఋర్తులయందు: ఏకాం-ఒక: రేఖాం-గీటును, విలిఖేత్ - వ్రాయవలయును. [దీనికి పరిఘాదండచక్రమనిపేరు] ప్రాగ్లిఖితే—ముందువ్రాయబడినట్టి:చతుష్కోణే-నాలుగుకోణములుగ: శుభే—మంగళమైన: పరిఘాదండాఖ్యచక్రే — పరిఘాదండమనుచక్రమందు, పహ్యాదితారాః-కృత్తిక మొదలగు నక్షత్రములను: అష్టావింశతిసంఖ్యయా-ఇరువ సంఖ్యచేత, తత్రాగ్రాదిషు- ఆచక్రముయొక్కతూర్పుమొదలగు దిక్కులయందు: సప్తసప్త ౭-౭ చొప్పున: లిఖేత్-వ్రాయునగు:అధ్వగైః—ప్రయాణముచేయువారిచే: గమన్ - ప్రయాణమందు పరిఘాదండః-పరిఘాదండము:నలంఘ్య-అతిక్రమించతగనిది: [అనఁగా ఆయాదిక్కుయందుండు నక్షత్రములయందు నాయాదిక్కులకు ప్రయాణముకూడదని ముఖ్యతాత్పర్యము.

—పరిఘాదండచక్రము—



అవ॥ పరిఘాదండచక్రిస్వరూపమును దెలియజేయుచున్నాడు.

తా॥ వాయవ్యకోణము మొదలుకొని ఆగ్నేయకోణమువరకు నొకరేఖయును నైరుతికోణముమొదలుకొని ఈశాన్యకోణమువరకు నొక రేఖయును వ్రాసిన పరిఘాదండచక్రమగును ఆచక్రమందు పూర్వదిక్కునకృత్తికమొదలగు ౭ నక్షత్రములును; దక్షిణంబున మఘ మొదలగు ౭ నక్షత్రంబులును, పశ్చిమంబునఅనూరాధ మొదలుకొని అభిజిత్తుతోగూడ ౭ నక్షత్రంబులును; ఉత్తరంబున ధనిష్ఠమొదలగు ౭ నక్షత్రంబులును ఈ రీతినివ్రాయగా ఏనక్షత్రము లేదిక్కునకువచ్చునో యానక్షత్రములయందాదిక్కునకు బోగూడదని తా॥

నక్షత్రరాసులకు దిగ్ద్వారనిర్ణయము

శ్లో॥ యత్కాష్ఠాస్థితభాని యాని గమనే ద్వారాణి తస్యా దిశః ।
ప్రాక్చక్రే విహితస్య పుష్యదినకృన్మిత్రాద్యతారాస్సదా ।
సర్వద్వారశుభా స్సుభార్థపశుదాః ప్రాగాదిమేషాదయో ।
దిగ్ద్వారాఖ్యగృహాః ప్రదక్షిణవిధావేకైకశోఽనర్థదాః॥ ౧౦౩

టీక॥ యత్కాష్ఠాస్థితభాని – ఏదిక్కుయందున్ననక్షత్రములు; యాని–ఏవో; తాని-అవి; తస్యాః-ఆ; దిశః-దిక్కునకు; ద్వారాణి - ద్వారములు. చక్రే - పరిఘాదండచక్రమందు; ప్రాక్-పూర్వశ్లోకమందు; విహితస్య-గమననిషేధమనిచెప్పినవీడు నక్షత్రములయందు; పుష్య-పుష్యమి; దినకృత్-హస్త; మిత్ర - అనూరాధ; ఆద్య అశ్వినియను, తారాః-నక్షత్రములు; సదా - యెల్లప్పుడు; సర్వద్వారశుభాః — అన్ని ద్వారములయందు మంచివి సుభార్థపశుదాః—సుఖధనపశువులనిచ్చుచున్నవి; మేషాదయః-మేషముమొదలైన-ప్రాగాది-తూర్పుమొదలుగా; దిగ్ద్వారాఖ్యగృహాః - దిగ్ద్వారములని పేరుగలరాసులు; ప్రదక్షిణవిధౌ-ప్రదక్షిణముగా; ఏకైకశః-ఒక్కొక్కటి అనర్థదాః - అపత్తునుచేయునవి.

అవ॥ నక్షత్రరాసులకు దిగ్ద్వారనిర్ణయమును జెప్పుచున్నాడు

తా॥ పూర్వశ్లోకమందుఁజెప్పఁబడినక్రమంబున; ఏదిక్కునందుండెడి నక్షత్రములాదిక్కునకుద్వారనక్షత్రంబులనియుఁ బూర్వశ్లోకోక్తపరిఘాదండచక్రమునందుగమనవిషయమై దిగ్భేదంబున నిషేధింపబడిన నక్షత్రములలో పుష్యహస్తానూరాధాశ్వినీ నక్షత్రంబులు సకలదిగ్గమనములయందు శుభసుఖార్థపశుప్రదంబులనియు దూర్పుదిక్కునకు మేషసింహధనూరాసులు దక్షిణమునకు వృషకన్యామకరరాసులును పశ్చిమంబునకు మిథునతులాకుంభరాసులును; ఉత్తరంబునకు కటకవృశ్చికమీనరాసులు నీరీతి నీరాసు లీదిక్కునకు ద్వారరాసులుగావున నిట్టిద్వారరాశిలగ్నములయందాయాదిక్కునకు బోగూడదని తా॥

ద్వాదశ లగ్నములయందు గమన ఫలము

శ్లో॥ మేషే భద్రమవాప్నుయాద్గవిసుఖంయుగ్మే మృతింకర్కటే
లాభం శోకభయంహరౌజ్వరభయంకన్యాగృహేఽర్థందలే।
కీటే విగ్రహమేవ చాపనిలయే క్షేమం మృగే స్త్రీధనం।
కౌటిల్యం కలశేతు భోజనసుఖంమీనేప్రయాణేఽశ్వగః॥౧౬౮

టీక॥ అశ్వగః-ప్రయాణముచేయువాడు, మేషే-మేషరాశియందు; భద్రం-మంగళము; గవి- వృషభమందు; సుఖం-సుఖమును; యుగ్మే - మిథునమందు; మృతిం-మరణమును; కర్కటే-కర్కటకమందు; లాభం-లాభమును; హరౌ-సింహమందు- శోకభయం-దుఃఖభయమును; కన్యాగృహే-కన్యయందు; జ్వరభయం-జ్వరమును; థటే-తులయందు; అర్థం-థనమును, కీటే-వృశ్చికమందు; విగ్రహం-విరోథమును చాపనిలయే-థనస్సు; క్షేమం-క్షేమమును; మృగే-మకరమందు; స్త్రీథనం-స్త్రీరూపథనమును; కలశే కుంభమందు; కౌటిల్యం - కుటిలగమనమును; మీనే-మీనమందు; భోజనసుఖం-భోజనసుఖమును; ప్రయాణే - ప్రయాణమందు; అవాప్నుయాత్-పొందును.

అవ॥ ప్రయాణవిషయమై లగ్నఫలంబుల వివరించుచున్నాఁడు

తా॥ మేషలగ్నమందుఁబైనముపోయినవారలకుశుభంబును, వృషభమందు సౌఖ్యంబును; మిథునమునందు మరణంబును; కటకమందు థాథనాదిలాభంబును సింహమునందు వ్యసనంబును; కన్యాలగ్నమందు జ్వరభయంబును; తులయందుథనలాభమును; వృశ్చికమందు కలహంబును; థనస్సునందు క్షేమంబును; మకరమందు స్త్రీలాభంబును, కుంభమందువక్రగమనంబును, మీనమందుభోజనసుఖంబునుకలుగును

ప్రతి శుక్రభౌమ బుథ దోషములు శ్లో॥ ౧౬౫

శ్లో॥ యాత్రాయాం ప్రతిభార్గవం ప్రతికుజం ప్రత్యబ్జజంచార్తికృ
చ్ఛుక్రో దక్షిణతః స్థితోఽప్యశుభకృద్యాతుః ప్రవేశేపివా।
మాసే యద్యుదితో గ్రహ శ్శశిసుత స్తత్రైవ గంతా వసే
త్సౌమ్యస్యాస్తమవాప్నుతశ్చ పరతో యాతాథ్వశేషంవ్రజేత్

టీక॥ యాత్రాయాం-ప్రయాణమందు; ప్రవేశే-ప్రవేశించుటయందు; ప్రతిభార్గవం-శుక్రునికెదురుగాను; ప్రతికుజం-కుజునకెదురుగాను; ప్రత్యబ్జజంచ - బుధునకెదురుగాను; యాతుః - ప్రయాణమగువానికి; అర్తికృత్ - పీడకలుగచేయును. శుక్రః-శుక్రుఁడు దక్షిణతః వెళ్ళువానికి దక్షిణమందున్న అశుభకృత్ - చెడుపు

చేయును, ఇచ్చటవిశేషముగలదు] శుక్రుఁడు తూర్పునున్న తూర్పు, ఈశాన్యము, ఉత్తరము,వాయవ్యదిక్కులయందు పడమరనున్ననైఋతిదక్షిణాగ్నేయములందు వెళ్లుటకూడదని బాలబోధినియందు చెప్పబడినది. శ్లో॥ పూర్వాదివాయువ్యవిలో మకోష్ఠా త్పూర్వేభృగౌతిష్ఠతిచేన్న యాయాత్ । పశ్చాది సప్తార్చి విలోమకోణే పశ్చాద్భృగౌతిష్ఠతిచేన్నయాయాత్ ॥ (బుధనకునిశేషము) శశిసుతః—బుధుఁడు, అగ్రతః - వెళ్ళువానికి ముందుభాగమందు, మార్గే - మార్గమధ్యయందు, ఉదితో యది-ఉదయించినచో, గంతా - ప్రయాణముచేయువాడు, తత్రైవ - ఆమార్గమధ్య మందే, వసేత్ - ఉండును, సౌమ్యస్య - బుధునియొక్క అస్తమవాప్తతః- అస్త మించుటకంటె, పరతః-పిమ్మట, అధ్వశేషం-మార్గశేషమును, వ్రజేత్-వెళ్ళనగును

అవ. ప్రతిశుక్రభౌమబుధదోషములఁ జెప్పుచున్నాఁడు.

తా॥ పయనముపోవునపుడునుమరల గృహంబునకు వచ్చునప్పుడును శుక్రాం గారకబుధ లభిముఖులైయుండిరేని పీడాకరులగుదురనియు, శుక్రుఁడు ప్రయాణ కర్తకు దక్షిణభాగమందుండిన శుభకరుఁడు గానఁదూర్పుదిక్కువమండవపుడు ఈశా న్యోత్తర వాయవ్యదిక్కులకును పశ్చిమంబుననుండునపుడు నైఋతిదక్షిణాగ్నేయ దిక్కులకును పయనముపోఁగూడదనియును బుధుఁడుపయనము పోవుచుండ మధ్య మార్గమందెదుట నుదయించెనేని మరల నస్తంగతుడై యుదయమగువరకుప్రయాణ కర్తపయనము పోగూఁడదనియును తా॥

ప్రతిశుక్రాదిదోషములకు గోత్రభేదముల పరిహారము

శ్లో॥ భారద్వాజవసిష్ఠవాత్స్యభృగవోఽత్ర్యాంగీరసా కశ్యపో ।
గార్గ్యో గౌతమనామకశ్చ మునయస్తద్గోత్రిణామర్థినామ్ ।
ఏకగ్రామవివాహరాష్ట్రవికలక్షుత్పీడితజ్ఞానినాం ।
చార్తానాం ప్రతిభార్గవప్రతికుజప్రత్యారదోషానహి । ౧౬౬

టీక॥ భారద్వాజ - భారద్వాజుఁడు, వసిష్ఠ- వసిష్ఠుఁడు, వాత్స్య-వాత్స్యుఁడు భృగవః—భృగువు, అత్రి-అత్రియు, అంగీరా-అంగీరసుఁడు, కశ్యపః—కశ్యపుఁడు గార్గ్యః - గార్గ్యుడు, గౌతమనామకః - గౌతముఁడు, మునయః-ఏమునులగలరో తద్గోత్రిణాం-అగోత్రముగలవారలకును, అర్థినాం- యాచకులకును, ఏకగ్రామ-ఒక గ్రామమందు, వివాహ-వివాహమందు, రాష్ట్రవికల-దేశోపద్రవమందు, క్షుత్పీడిత- ఆకలిగలవారలకు, జ్ఞానినాం -జ్ఞానులకు, అర్తానాం - రోగముచేగాని రాజోపద్రవ ముచేగాని పీడితులగువారికిని, ప్రతిభార్గవప్రతికుజప్రత్యారదోషాః- ప్రతిభార్గవకుజ బుధదోషములు, నహి-లేవు.

అవ. పూర్వశ్లోకోక్త ప్రతిశుక్రాదిదోషములకు గోత్రభేదముచేఁ బరిహార మును జెప్పుచున్నాఁడు.

తా॥ భారద్వాజవసిష్ఠ వాస్య భృగు అత్రి అంగీర కాశ్యప గార్గగౌతమ గోత్రజులకును యాచకులకు నొకగ్రామమందు నొకగృహమందుండి మఱియొక గృహమునకు బోవువారలకును, వివాహమునకుఁబోవువారలకును, దేశోపద్రవంబుచే బరుగుదారెడివారలకు, నన్నాతురులై వెళ్ళెడివారలకు, మహాయోగములకును ఆర్తులగువారలకును నీక్రింద జెప్పబడియున్న ప్రతిశుక్రభౌమ బుధదోషములులేవనుట.

యాత్రాఫణిచక్రలక్షణము

శ్లో॥ త్రీణి త్రీణి శశిస్థభాంతగణనా కార్యాన్యర్కసంస్థోడుతః ।
పంచ స్యుర్విషమాణి రోగభయదా న్యన్యాని చత్వారితు ।
యుగ్మాన్యేవ సదిష్టదాని తదిదం యాత్రాఫణే ర్యత్ఫలం ।
కించక్రేణ ఫణిస్వరూప మశుభంత్యాజ్యం శుభేకర్మణి ॥

టీక॥ అర్కస్థోడుతః—సూర్యుఁడుండు నక్షత్రముమొదలు, త్రీణిత్రీణి-మూడు మూడునక్షత్రములు, శశిస్థ-చంద్రుఁడున్న, భాంత-నక్షత్రమువరకు, గణనా—లెక్క-కార్యా-చేయతగినది, విషమాణి-బేసిమూళ్ళు, పంచ - ఐదు, రోగభయదాని- రోగ భయమునిచ్చునవి, అన్యాని-ఇతరమగు, చత్వారి-నాలుగగు, యుగ్మాని-సరిమూళ్లు, సదిష్టదాని - బాగుగయిష్టఫలములనిచ్చునవి, స్యుః - అగుచున్నవి, యాత్రాఫణేః-ప్రయాణసర్పచక్రమునకు, యత్-యే, ఫలం-ఫలమో, తత్-అ, ఇదం-ఈఫలము చక్రేణ-ఫణిచక్రముచే, కిం-ఏమిప్రయోజనము, ఫణిస్వరూపం-ఫణిరూపము, అశుభం-చెడుది, శుభే-మంచిదగు, కర్మణి-కర్మయందు, త్యాజ్యం-విడువతగినది.

అవ. యాత్రాఫణిచక్రమునకు నమావఫలమును జెప్పుచున్నాఁడు.

తా॥ పైనముపోవువారు సూర్యస్థిత నక్షత్రముమొదలు చంద్రస్థితనక్షత్రము వరకు మూఁడేసినక్షత్రములను గణనచేయవలయును,ఈక్రమంబున గణనచేయఁగా నిరువదిఏడు నక్షత్రములు ౯ త్రికంబులగును, అట్టిత్రికంబులలో విషమత్రికంబు లగు ౧, ౩, ౫, ౭, ౯. ఈ త్రిక ప్రతిపాద నక్షత్రములలో పైనముపోయిన రోగభయంబులుకలుగుననియు, మిగతసమత్రికంబులగు ౪, ౬, ౮. ఈత్రికప్రతి పాదక నక్షత్రములు ఇష్టఫలప్రదములనియు గ్రంథాంతరమందు జెప్పబడియున్న యాత్రాఫణిచక్రార్థం బిదియగాననాచక్రము వ్యర్థంబని తా॥

చంద్రిగర్భచక్రిలక్షణము

శ్లో॥ ఆగ్నేయర్క్ష మఘానురాధవసుభే ష్వేకైకభాత్సాభిజి ।
న్నక్షత్రాణిచ సప్తసప్తగమనేదద్యుః ప్రియాతుః ఫలమ్ ।
మృత్యువ్యాధిభయార్థరాశివసుధాభీత్యామయాఖ్యం క్రమా।
త్కించక్రేణతు చంద్రిగర్భఫలితం త్వేతన్మయానిశ్చితమ్ ।

టీక॥ ఆగ్నేయర్క్ష-కృత్తిక, మఘ - మఘయు, అనూరాధ - అనూరాధయు, వసు-ధనిష్ఠయునను, భేషు - నక్షత్రములయందు, సాభిజిన్నక్షత్రాణి — అభిజిత్తుతో గూడిన నక్షత్రములు, ఏకైకభాత్-ఒక్కొక్కనక్షత్రమునుండి, సప్తసప్త-ఏడేడు, గమనే-ప్రయాణమందు, ప్రియాతుః- ప్రయాణముచేయువానికి, ఫలం-ఫలమును, దద్యుః—ఇచ్చునవి, మృత్యుః - మృత్యువును, వ్యాధి- వ్యాధిని, భయ-భయమును, అర్థరాశి - ధనరాశిని - వసుధా - భూమిని, భీతి-భయమును, అమయ-రోగమును, అఖ్యం-ఈపేర్లుగలఫలమును, క్రమాత్-క్రమముగా, దద్యుః-ఇచ్చునవి, [ఇట్లుప్రతి సప్తకమునకు నూహించునది] చంద్రిగర్భఫలితం-చంద్రిగర్భచక్రిఫలము, మయా -నాచే, నిశ్చితం-నిశ్చయించబడినది, చక్రేణతు-చక్రముచేతనైతే: కిం-ఏమిఫలము [ఫలములేదనుట] ఇచ్చట నొకవిశేషమున్నది. ఈ కృత్తికాదిగణనావియమము ప్రయాణమునందును రోగములయందును కుజుడున్నరాశిమొద లెక్కించవలయును యితరమగు శుభకర్మలయందు మార్యుడుండు నక్షత్రము మొదలు చంద్రుడుండు నక్షత్రమువరకు లెక్కచేయవలయును.

శ్లో॥ రోగేకుజస్థనక్షత్రాచ్యుద్ధేచపురుషర్క్షతః ।
యాత్రాయాంకృత్తికాదన్యా దర్కస్థాచ్ఛుభకర్మణి ॥

అవ. చంద్రిగర్భచక్రమునకు సమానఫలమును జెప్పుచున్నాఁడు.

తా॥ కృత్తికమొద లాశ్లేషవరకు, మఘ మొదలు విశాఖవరకును, అనూరాధమొద లభిజిత్తుతోఁగూడ శ్రవణమువరకును: ధనిష్ఠమొదలు భరణివరకును: గ్రమంబుగ నేడేసినక్షత్రము లేడేసిఫలంబులఁ గలుగజేయుననియు నదిఎవ్విధంబున కృత్తిక మృత్యువును: రోహిణివ్యాధిని: మృగశిర భయమును: ఆర్ద్ర అర్థరాశిని పునర్వసు భూమిని: పుష్యమి భీతిని: ఆశ్లేష రోగమును: మఘ మృత్యువును: పుబ్బవ్యాధిని—ఉక్తక్రమంబున చతుస్సప్తకనక్షత్రములును సప్తవిధఫలంబులును ప్రయాణవిషయమై గలుగఁజేయుననియుఁ జంద్రిగర్భచక్రనిర్మాణముచేత గలిగెడు ఫలమును నేనుస్పష్టముగా వివరించితినిగాన నాచక్రములవలన వేఱుఫలంబు లేదనియు తా॥

అడలస్వరూపలక్షణము

శ్లో॥ చంద్రాదిష్ఠితభాంత మేవ గణయే దర్కాన్వితర్క్షాదితో ।
నక్షత్రాణ్యపి సప్త సప్త గమనే దద్యుః ఫలం సాభిజిత్ ।
క్షేమం తాడన మార్తి మాయు రభయం దేశభ్రమం తాడనం
యాతుః శ్చాడలదోష ఏవ సకలేకార్యే చచింత్యోఽథవా॥

టీక॥ అర్కాన్వితర్క్షాదితః— సూర్యుడుండునక్షత్రము మొదలు, సాభిజిత్-అభిజిన్నక్షత్రముకలుగునట్లుగా, సప్త సప్త-ఏడేడు, నక్షత్రాణి-నక్షత్రములను, చంద్రాధిష్ఠితభాంతమేవ - చంద్రుడుండునక్షత్రమువరకు, గణయేత్ - లెక్కించవలయును, తాని-ఆనక్షత్రములు, గమనే — ప్రయాణమందు, యాతుః-ప్రయాణమగువానికి, క్షేమం క్షేమమును, తాడనం-తాడనమును, ఆర్తిం-పీడను, ఆయుభయం- అయుః-ఆయుర్దాయమును, అభయం-అభయమును, దేశభ్రమం-దేశచాలనమును, తాడనం-తాడనమును, ఫలం-ఫలమును, క్రమాత్-క్రమముగా, దద్యుః-ఇచ్చుచున్నది, యాతుః-ప్రయాణమగువానికి, అడలదోషఏవ- అడలదోషమే, చింత్యః-విచారించవలయును, అథవా-లేక, సకలేఽసమస్తమగు, కార్యే-కార్యములయందును, విచింత్యః-విచారించతగినది.

అవ. అడలస్వరూపమును జెప్పుచున్నాఁడు.

తా॥ సూర్యుఁడున్ననక్షత్రము మొదలభిజిన్నక్షత్రములోఁ గూడునటుల చంద్రుఁడుండెడి నక్షత్రమువరకు నేడేసినక్షత్రముల గుణింపవలయు ననియు నటుల గుణింపఁబడిన యేడేసినక్షత్రము లేడేసిఫలంబుల ఁగలుగజేయును, ప్రస్థితంబనిన ప్రథమనక్షత్రము క్షేమము, రెండవది ప్రహారమును, మూడది మనఃపీడను నాల్గవది అయువును, అయిదవది భయరహితమును; ఆఱవదిదేశసంచారమును; ఏడవది తాడనమును; నీక్రమంబున సప్తనక్షత్రములు సప్తవిధఫలంబులఁ గలుగజేయునవియును; ఏవకారార్థమున ప్రయాణవిషయమై యీ చెప్పిన అడలదోషవిచారము అవశ్యముగా గూడదగినదియు లేక మఱియొక్క పక్షంబున సమస్తశుభకార్యములయందును అడల దోషముజూడదగినదని తా॥

త్రిత్యంకస్వరూపము శ్లో॥ ౧౩౦

శ్లో॥ యాత్రావారభవాసరాంశ్చమిళితాన్ స్వస్వాష్టితస్తాన్ క్రమా।
త్కృత్వాద్విత్రిచతుర్గుణాన్ప్రవిభజేత్సప్తాష్టషడ్భిః క్రమాత్ ।

శూన్యేషు త్రిషు రోగభీతిమరణా న్యాశు ప్రయాతుః క్రమాత్ ।
శ్చేషేషు త్రిషు రాజ్యరత్నపృథివీర్దద్యాత్త్రయంకస్త్వయమ్

టీ॥ యాత్రా ప్రయాణదినముయొక్క, వారః-వారము, భ - నక్షత్రము' వాసర-తిథి, తాః—వాటిని: సుస్వాదితః—తమతమ మొదలునుండి: మిళితాః-కలుపఁబడినవగుచూ, [మూడుప్రతులుగానుంచి] ద్వి-రెండు,త్రి—మూడు,చతుః-నాలుగు గుణాః—రెట్లుగలవానిగా, కృత్వా-చేసి, (అనగా ప్రయాణదినవారనక్షత్రతిథి సంఖ్యలకలిపి మూడుప్రతులుగానుంచి మొదటిప్రతిని ౨ చేత: రెండవప్రతిని ౩ చేత మూఁడవప్రతిని ౪ గింటిచేత గుణించవలయునను) క్రమాత్—క్రమము,సప్తాష్ట తిథి—౩-౮-౬-టిచే: ప్రవిభచేత్ - భాగించవలయును,త్రిషు-భాగించబడినమూడు మొత్తములు, శూన్యేషు-శేషములేనివగుచుండఁగా: ప్రయాతుః-ప్రయాణముచేయువానికి, రోగభీతిమరణాని-రోగభీతిమరణములను, క్రమాత్—క్రమముగా-దద్యుః-ఇచ్చును, త్రిషు - మూఁడు, శేషేషు-శేషముగలవగుచుండగా, రాజ్యరత్నపృథివీ - రాజ్యరత్నభూములను: క్రమాత్ - క్రమముగా [వరుసగా] దద్యాత్-ఇచ్చును:[లబ్ధముతో పనిలేదు) అయమేవ-ఇదే, త్రయంకః-త్రయంకమనబడును.

అవ॥ త్రయంకస్వరూపమును దెలియజేయుచున్నాడు:

తా॥ ప్రయాణకర్తపైనముబోవు సమయమున తిథివారనక్షత్రముల మొదటనుండిలెక్కపెట్టి యనగా శుక్లపాడ్యమి మొదలు ప్రయాణదినమువరకును భానువారము మొదలు ప్రయాణవారమువరకును, అశ్వినీనక్షత్రము మొదలు ప్రయాణనక్షత్రమువరకును, గణనచేసి అయినగుణకమును నొకరాశిగాజేర్చి యారాశిని మూడు భాగములుగాచేసియందుప్రథమభాగమునురెండనుద్వితీయభాగమునుమూడనుతృతీయభాగమును ౪ టను ఎచ్చ గుణించియాత్రవిథరాసులునీక్రమముగప్రథమభాగమును ౩ టను ద్వితీయభాగమును ౮ టను తృతీయభాగమును ౬ టను భాగింపగా నాత్రవిధరాశియందు గణనశేషముండెనేని ప్రయాణకర్తకు రోగభీతిమరణములను,మూడు రాసులు శూన్యములైయుండెనేని రాజ్యరత్నభూలాభములను ఉక్తక్రమంబుగ గలుగుననియును ఇది త్రయంకస్వరూపముగాన గ్రంథాంతరమందు జెప్పబడియున్న లబ్ధమువలన వేఱుప్రయోజనము లేదని తా॥

యాత్రాపంచక శుద్ధిస్వరూపము

శ్లో॥ యాత్రావారవిలగ్నధిష్ణ్యదివసాః స్వస్వాదితః స్వర్ణతో
రాశీకృత్య దినార్క-దిగ్వసుజలే ష్వేకైకసంఖ్యాంక్రమాత్ ॥

క్షిప్త్వా ప్రాగ్గృతమేవ తం ప్రవిభజే దంకైశ్చ సర్వంధ్రువం ।
శేషః ప్రాక్తనపంచకేబహుధనం శూన్యే ఫలం వక్ష్యతే॥ ౧౭౧

టీక॥ యాత్రావారవిలగ్నధిష్ణ్యదివసాన్ - ప్రయాణమందేవారలగ్నతిదినక్షత్రములుండునో వానిని, న్యస్యాదితః-వానివాని మొదలునుంచి సర్వతః-అన్నిటిని రాశీకృత్య-ఏకముచేసి, ఏకైకసంఖ్యాః-ఒక్కొక్కసంఖ్యను,క్రమాత్- క్రమముగా దినార్కదిగ్వసుజలేషు, దిన-౧౫ యందు, అర్క-౧౨ యందు, దిక్-౧౦యందు వసు-౮యందు,జలేషు-౪యందు,క్షిప్త్వా-కలిపి,ప్రాగ్గృతం-పూర్వమందొక్కొక్కసంఖ్యచేర్చగా వున్న ఐదువిధములగుధ్రువములైన, తం-దానిని, అంకైః-తొమ్మిదిచే ప్రవిభజేత్-భాగించవలయును, ప్రాక్తనపంచకే-పూర్వమగు పంచకమందు, శేషశ్చేత్-మిగిలినచో. బహుధనం-మిక్కిలిదినముకలుగును. [అనగా నైదుమిగిలిన శూన్యమగుటచే దానికి నతికముగా మిగిలినమంచిఫలము కలుగుననుట]శ్లో॥ తిథ్యుడుదినలగ్నం మిశ్రితంపంచధాకృత్తిదిరవి దళనాగై ర్వేదసంఖ్యాయుతంచయత్ నవహృతశరశేషం శోభనేవర్జనీయం తుగనలనృపచోరై ర్మృత్యునాదూషితంతత్ ॥ శూన్యే-ఐదుమిగిలినచో, ఫలం-ఫలమును, వక్ష్యే - ముందుశ్లోకమందుచెప్పఁగలను.

అవ॥ రెండుశ్లోకములచేయాత్రాపంచక శుద్ధిస్వరూపమును దెలియఁజేయుచున్నాడు

తా॥ ప్రయాణవారలగ్ననక్షత్రదినములనుపూర్వశ్లోకమందుజెప్పఁబడియున్న క్రమమున మొదటనుండి గణనచేసి అయినవర్గుణకమునునొకరాశిజేసియారాశిని నైదుభాగములుగాజేసి యందు ప్రథమభాగముతో పదియయిదునురెండవభాగముతో పండ్రెండును మూడవభాగముతో నెనిమిదియు నైదవభాగముతో నాలుగునుజేర్చి ఒక్కొక్కభాగములు వేర్వేఱున తొమ్మిదింట భాగించగా ప్రథమ భాగమందైదు మిగిలెనేని రోగపంచకమనియు, రెండవభాగమందైదుమిగిలెనేని యగ్నిపంచకమనియును, మూడవభాగమున నైదుమిగిలినేని రాజపంచకమనియును: నాల్గవభాగమందైదుమిగిలినేనిమృత్యుపంచకమనియును,సిద్ధాంతంబుగానీపంచకలగ్నములయందు ప్రయాణము మొదలగు శుభకార్యములఁ జేయఁగూడదని తా॥

అంగీకారార్థ స్వరూపము

శ్లో॥ వ్యాధ్యగ్నిక్షితిపాలచోరమృతితోభీతిశ్చ శూన్యేక్రమా ।
దేత త్పంచదశాదిషోఢితఫలం మృత్యోర్భయంసర్వదా ॥

చోరవ్యాధిభయం నిశాసు దివసే భూపాగ్నిభీతిర్భవే ।
యాత్రాపంచకశుద్ధిరేవ గమనే సంజీవనీయాఖిలు ॥ ౧౭౨

టీక॥ వ్యాధ్యగ్ని క్షితిపాల చోరమృతితః - రోగాగ్నిచోరమృత్యుపంచకములవల్ల, శూన్యక్రమాత్—ఐదుమిగులుటవల్ల, భీతిః—భయము; భవేత్ — అగును ఏతత్పంచదశాదియోజితఫలం-ఇది ౧౫మొదలగువానియందుకూర్చగావచ్చినఫలము గమనే-ప్రయాణమందువిచారించవలయును; మృత్యోః-మృత్యువుయొక్క,భయం—భయము; సర్వదా-సర్వకాలములయందు కలుగును; చోరవ్యాధిభయం -చోరరోగ భయములను; నిశాసు—రాత్రులయందుకలుగును.భూపాగ్నిభీతిః- రాజాగ్నిభయము; దివసే-పగలున; భవేత్-కలుగును ఇయం-ఈపంచకశుద్ధి; సంజీవనీయాఖిలు-సంజీవి వంటిదిగనుక;గమనే-ప్రయాణమందు;విచారణీయా-విచారంచతగినది[మఖ్యమనుట

అవ॥ అంగీకారార్థమును జెప్పుచున్నాఁడు

తా॥ ప్రథమపంక్తియందైదుమిగిలినేనివ్యాధిభయమును;ద్వితీయ పంక్తియందగ్నిభయమును;తృతీయపంక్తియందురాజభయమును;చతుర్థపంక్తియందుచోరభయమును; పంచమపంక్తియందు మృత్యుభయమునుగలుగునుగాననీపంచదశాదియోజిత ఫలము గమనవిషయమై యావశ్యకముగా నాలోచింపఁదగినదనియును మిగత కాల భేదములచే నంగీకారమనియును; అంగీకారక్రమములచెప్పినన మృత్యుభయముసర్వదా త్యాజ్య మనియును; చోరవ్యాధిభయములు రాత్రులయందును; భూపాగ్నిభయములు పగటియందుబలిష్ఠములుగాననాకాలములయందు పశ్యముగనాలోచింపతగినవనియును ఈ పంచకశుద్ధి సంజీవనియును నౌషధవిశేషమువలె ప్రాణసంరక్షకమైనది గాన ప్రయాణవిషయమై యావశ్యకముగా విచారింపఁదగినదని తా॥

యాత్రాచంద్రికంటక నిర్ణయము శ్లో॥ ౧౭౩

శ్లో॥ జీవేచ్ఛుర్యది చంద్రికంటకగృహే ఏతేషు నవ్రజేత్ ।
మేషే సింహగృహే ధనుష్యపి సుధీ ర్యాతా ప్రతీచీందిశమ్
కేబేరీం మకరే వృషే చ యువతౌ యుగ్మేతులాయాంఘటే ॥
ప్రాచీం మృత్యుదికంటకర్కటగృహేమీనాలయేవృశ్చికే ॥

టీక॥ సుధీః-పండితుఁడు; జీవేచ్ఛుర్యది-జీవించవలయునను కోరికయున్నచో ఏతేషు-ఈ; చంద్రికంటకగృహేషు—చంద్రికంటకములనురాసులయందు; నవ్రజేత్ ప్రయాణముకూడను [అవి ఏవియనగా) మేషే-మేషమందు;సింహగృహే- సింహ

రాశియందు; ధనుషిచ-ధనూరాశియందును; ప్రతీచీం- పడమటి; దిశం - దిక్కును గూర్చి; నవ్రజేత్. వెళ్ళుటకూడదు; మకరే-మకరమందు. వృషే — వృషభమందు; యువతౌ - కన్యయందు; ఉదీచీం-ఉత్తరపు; దిశం — దిక్కునుగూర్చి; [కూడదు] యుగ్మే—మిథునమందు; తులాయాం-తులయందు; ఘటే—కుంభమందు; ప్రాచీం - తూర్పుదగు; దిశం-దిక్కునుగూర్చి; కర్కటగృహే—కర్కాటకమందు మీనాలయే-మీనమందు; వృశ్చికే—వృశ్చికమందు;మృత్యుదిశం—దక్షిణదిక్కునుగూర్చియు;నవ్రజేత్-వెళ్ళగూడదు.

అవ. యాత్రాచంద్రకంటకనిర్ణయము దెలియఁజేయుచున్నాఁడు.

తా॥ మేషసింహధనురాసులుపశ్చిమదిక్కునకును;మకరవృషభకన్యలుఉత్తర దిక్కునకును; మిథునతులాకుంభములు తూర్పుదిక్కునకును;కటకమీనవృశ్చికములు దక్షిణపుదిక్కునకును; చంద్రకంటకరాసులుగాన జీవితాశగలప్రయాణకర్తఈజెప్పఁ బడిన చంద్రకంటకరాసులలో నాయాదిక్కుఅకుపైనముపోఁగూడదనితా॥

యాత్రాలలాట స్వరూపము శ్లో॥ ౧౭౪

శ్లో॥ ప్రాచ్యాదిప్రభవోఽర్కశుక్రకుజరాహ్వర్కీందువిట్సూరయో
యద్దిగ్రాజిని తద్దిగుక్తగృహగే తాం తాం దిశంనవ్రజేత్ ।
ప్రాగాదిక్రమశః ప్రదక్షిణవిధౌ భానుప్రవిష్టాలయా ॥
దేకైకం ద్వితయం విదిక్షు మృతికృద్యాత్రాలలాటంత్విదమ్॥

టీక॥ అర్కసూర్యుఁడు; శుక్ర - శుక్రుఁడు; కుజ - కుజుఁడు; రాహు - రాహువు; ఇందు-చంద్రుఁడు; అర్కి-శని; విట్-బుధుఁడు; సూరయః- బృహస్పతి ప్రాగాదిప్రభవః—తూర్పుమొదలు ప్రభువులు; యద్దిగ్రాజి -ఏదిక్కుయొక్కరాజు; తద్దిగుక్తగృహగే-ఆదిక్కుకుచెప్పిన గృహమందుండగా; తాంతాం - ఆయా; దిశం దిక్కునుగూర్చి; నవ్రజేత్-వెళ్ళగూడదు; భానుప్రవిష్టాలయాత్ - సూర్యుఁడుండు రాశిమొదలు; అప్రదక్షిణవిధౌ-అప్రదక్షిణముగా; క్రమశః - క్రమముగా; ప్రాగాది తూర్పుమొదల్లుగా; దిక్షు-దిక్కులయందు; ఏకైకం — ఒక్కొక్కటి; విదిక్షు - విదిక్కులయందు; ద్వితయం- రెండురెండు. నిక్షిపేత్ - ఉంచవలయును; ఇం - ఈ యాత్రాలలాటం-ప్రయాణలలాటము; మృత్యుకృత్-మరణముచేయును.

అవ॥ యాత్రలలాటస్వరూపమును జెప్పుచున్నాఁడు

తా॥ తూర్పుదిక్కుమొదలుప్రదక్షిణక్రమంబునసూర్యుఁడు; గురువు;బుధుఁడు చంద్రుఁడు; శని; రాహువు;అంగారకుఁడు; శుక్రుఁడువీరలెనమంద్రు నెవిమిదిదిక్కు-

లకుఁ ప్రభువులుగాన సూర్యుఁడున్న రాశిని తూర్పుననుంచియారాశిమొదలు తక్కిన రాసులను ప్రదక్షిణక్రమముననే నమరిక్కులయం దొక్కొక్కటినిమూలలయందు రెండేసిగాఁ బెండ్రెండురాసులనుంచఁగా నేరాశి యేదిక్కునకు వచ్చుచున్నదో యారాశియందాదిక్కునకుఁ ప్రభువైన గ్రహముండగా నాదిక్కునకుఁ బయనము పోవ మృతికరంబని తా॥

యుద్ధగమన రాహుఫలము

శ్లో॥ రాహుక్రాంతభత స్త్రయోదశ ముఖం భాన్యగ్రతఃపృష్ఠతః
పుచ్ఛం కేతురితి త్రయోదశరవి స్థాయీచ యాయీశశీ ।
యస్మి న్నాస్య గతే గృహే పరిభవస్తస్యైవ పుచ్ఛంగతే,
యస్మిం స్తస్యజయోగతౌ యుధి చతావేకత్రితత్తద్భవేత్॥

టీక॥ రాహుక్రాంతభతః-రాహువుచే నాక్రమించబడిన నక్షత్రమునుండి, త్రయోదశ-పదమూఁడు, ముఖం-రాహువునకు ముఖస్థానము, పృష్ఠతః-పృష్ఠభాగమందు, త్రయోదశ-పదమూడు, పుచ్ఛం-రాహునకుతోక, కేతుః-పుచ్ఛముకేతువనఁబడును, రవిః-సూర్యుఁడు, స్థాయీ-స్థిరుఁడు, యాయీ-వచ్చువాఁడు, శశీ-చంద్రుడు యస్మిన్-ఎవనియొక్క, గృహే-రాశి ఆస్యగతే-ముఖమునుబొందునో, తస్యైవ-ఆతనికి, పరిభవః-తిరస్కారము[అనఁగాస్థాయియగుసూర్యుఁడు ముఖమందుండిన స్థాయిగనుండువానికి భంగముకలుగునను యాయియగుచంద్రుఁడుముఖమందుండిన వచ్చినవానికపజయము] యస్మిన్-ఎవనియొక్కగృహము, పుచ్ఛం-తోకను, గతే-పొందియుండఁగా, జయః-జయము, [స్థాయియగుసూర్యుఁడు పుచ్ఛమందుండినస్థానమందుండువానికి, జయము-యాయియగు చంద్రుఁడుతోకయందుండిన వచ్చినవానికి జయము] తౌ-ఆసూర్యచంద్రులు, ఏకత్రి-ఒకస్థలమును, గతాయది-పొంది, నటులైన, యుధి-యుద్ధమందు, తత్తత్ - పుచ్ఛమందు పుచ్ఛఫలము ముఖఫలము భవేత్-అగును. [అనఁగా ముఖమందుండిన నుభయుల కపజయము. పుచ్ఛమందుండిన నుభయులకు జయము కలుగుననుట. సమత్వము కలుగుననుట]

అవ. యుద్ధమునకుఁబోవునపుడు రాహుఫలమును జెప్పుచున్నాఁడు.

తా॥ రాహుస్థిత నక్షత్రములు ముందు పదుమూడు నక్షత్రములు మఖమున్ను వెనుక పదమూడునక్షత్రముల తోఁకయుఁగా సూర్యుఁడు స్థాయి యనియుమఁ జంద్రుఁడు యాయి యనియుఁ జెప్పఁబడును, ఈయిరువురిలోఁదోఁకయందున్నవానికి జయము ముఖమందున్నవానికి పరాజయమువని తెలియవలెను. స్థాయి

యగుసూర్యుఁడు తోఁకయం దుండునక్షత్రములలోనుండెనేని గృహగతుఁడగువానికి జయము. యాయియగు చంద్రుఁడుండెనేని రాజువతోఁ యుద్ధమునకు వెడలువానికి జయము సూర్యుడు ముఖమందుండెనేనిస్థాయికిభంగము చంద్రుఁడుండెనేని యాయికి భంగముసూర్యచంద్రు లిరువురునుముఖస్థానమునందుండెరేని రాజువతోఁ వెడలిపోవు రాజునకును తనపురములోనున్న రాజునకు నుభయులకు నపజయమనియు; నాయిరువురును వుచ్చస్థాన నక్షత్రములయందుండిరేని యిరువురకు నపజయమనియు తా॥

గమన వర్జ్య కాలము

శ్లో॥ దగ్ధే స్వస్య గృహే కళత్రకలహే యస్యార్తవే శోభనే ।
మధ్యేవా యది జాతకేచ మృతకే మాసేఽష్టమే జన్మతః ।
పిత్రోర్వా క్షయవత్సరే యది పితృశ్రాద్ధక్రియానంతరే ।
జీవార్థీ యది నవ్రజేత్స్వయువతౌ గర్భాన్వితాయామపి॥ ౧౭౬

టీక॥ స్వస్య-తనయొక్క; గృహే - యిల్లు; దగ్ధే - తగలబడినకాలమందు; కళత్రకలహే - భార్యతోపోట్లాట కలిగినప్పుడు; యస్య - భార్యయొక్క; ఆర్తవే-వాకిటనున్న కాలమందు; శోభనే - శుభకార్యమందు; మధ్యే — మధ్యకాలమందు; జాతకే—పుదిటయందు; మృతకే—మైలయందు; జన్మతః-జన్మమొదలు; అష్టమే-ఏనిమిదవ; మాసే—మాసమందు; పిత్రోః-తల్లిదండ్రులయొక్క; క్షయవత్సరే-పోయిన సంవత్సరమందు; పితృశ్రాద్ధక్రియానంతరే-తల్లితండ్రులతద్దినమునకు మరునాడును స్వయువతౌ — తనభార్య; గర్భాన్వితాయామపి - గర్భవతియైయుండగాను; [ఐదారు మాసములకుపైన] ప్రయాతా-ప్రయాణమగువాడు; జీవార్థీయది - బ్రతుకునుకోరినచో; నవ్రజేత్-ప్రయాణముచేయగూడదు.

అవ. ప్రయాణ విషయమై నిషేధకాలమును జెప్పుచున్నాఁడు.

తా॥ జీవితాశగల పురుషుఁడు తనగృహమగ్ని దగ్ధమగునపుడును; భార్యతోఁ గలహముచేసినసమయంబునను; భార్యరజస్వలయై యుండునపుడును; శుభముత్యకాలంబునను జాతాశౌచమృతాశౌచమధ్యకాలమందును; స్వజన్మమాసమునకెనిమిదవ; మాసమందు తల్లిదండ్రులు మృతిబొందిన సంవత్సరమందును; తల్లితండ్రులశ్రాద్ధదివసమునకు మఱుదినమందును తనభార్యయాఱునెలలకు పైబడినగర్భము గలదై యుండునపుడును; పయనముపోవునేని క్షేమమును బొందదనియు తా॥

అభిజిద్ధనిష్ఠాపంచకమందు గమన నిషేధనిర్ణయము

శ్లో॥ స్యాద్భంగోఽభిజితాహ్యయేచనిలయే ధిష్ణ్యేముహూర్తేతథా ।

రోగ స్యాద్వసుభస్య చోత్తర దళా దృక్షేషు పంచ స్వపి ।
దుఃఖం దక్షిణదిక్ప్రయాతురథవానాన్యత్రయాతు స్త్వయం ।
మీనే చేదథ సర్వదిక్షు గమనంయాతుశ్చవక్రింభవేత్ ॥౧౭౭

టీక॥ అభిజిదాహ్వయే—అభిజిదనుపేరుగల, నిలయే-రాశియందును, ఋక్షే-నక్షత్రమందును, ముహూర్తే - ముహూర్తమందును, ప్రయాతుః- ప్రయాణమగువానికి, భంగః-భంగము, స్యాత్-కలుగును, వసుభస్య-ధనిష్ఠానక్షత్రమునకు,ఉత్తర దళాత్-ఉత్తరార్థముమొదలు, పంచసు-ఐదగు, ఋక్షేష్వపి- నక్షత్రములయందును, రోగః-రోగము, స్యాత్—కలుగును, అథవా - లేక, దక్షిణదిక్ప్రయాతుః-దక్షిణమునకు వెళ్ళువానికి, దుఃఖం-దుఃఖము, స్యాత్-కలుగును,అన్యత్ర-దక్షిణదిగితరదిక్కులకు, యాతుః—వెళ్ళువానికి, అయం-ఈధనిష్ఠాపంచకగమననిషేధము: న-లేదు, అథ-అనంతరము, మీనేచేత్-మీనచంద్రుడైనచో,సర్వదిక్షు-సమస్తదిక్కులయందు గమనం-ప్రయాణము, యాతుః-ప్రయాణమగువానికి: వక్రిం-వంకర: భవేత్-కలుగును. [ప్రయాణసిద్ధి కలుగదనుట.]

అవ. అభిజిద్ధనిష్ఠాపంచకమందు గమననిషేధమును జెప్పుచున్నాఁడు.

తా॥ అభిజిల్లగ్నమందును: అభిజిన్నక్షత్రమందు: అభిజిన్ముహూర్త మందును పైనముపోవువారల కశుభకరంబనియు: ధనిష్ఠానక్షత్రోత్తరదళము మొదలు రేవతివరకు ధనిష్ఠపంచకము గాన నీపంచకమందు దక్షిణదిక్కుకు పయనముపోవువారలకు లోకకరంబనియు నితరదిక్కులకుఁ బోవువారలకు శుభకరంబనియు మఱియును మీనరాశియందుఁ జంద్రుఁడుండగా నేదిక్కునకుఁ బయనముపోయినను ప్రయాణకర్తకు నిష్టసిద్ధిగలుగదని తా॥

నానాయాత్రలకు లగ్ననిర్ణయము శ్లో॥ ౧౭౮

శ్లో॥ స్త్రీయాత్రా సుఖదా వృషే చ యువతౌయుగ్మే ప్రయాతుర్ఘటే
గోయాత్రా పశులాభదైవ వృషభే మేషే హరౌవామృగే ।
కుంభే కర్కటకే ధనుషేచ మకరే యాతు ర్జన స్యార్థదా ।
శౌర్యాయుష్యధనప్రదా గవిహరౌ యుద్ధేతు చాపేఽన్యజే ॥

టీక॥ వృషే-వృషభమందు, యువతౌ—కన్యయందు, యుగ్మే-మిథునమందు స్త్రీయాత్రా-స్త్రీప్రయాణము సుఖదాసుఖమునిచ్చును, ఘటే - తులయందు, వృషభే-వృషభమందు, మేషే - మేషమందు: హరౌ-సింహమందు: మృగే-మకరమందు;

యాతుః - ప్రయాణమగువానికి, గోయాత్రి-గోయాత్రి; పశులాభదా-పశులాభము చేయును, కుంభే-కుంభమందు, కర్కటకే- కర్కాటకమందు; మీనే-మీనమందు; మకరే-మకరమందు; యాతుః- ప్రయాణమగు; జనస్య—మనుష్యునికి; అర్థదా-ధనమునిచ్చును; యుద్ధేతు-యుద్ధమందైతే; గవి-వృషభమందు; హరౌ-సింహమందు; చాపే - ధనస్సుయందు; అజే - మేషమందు; శౌర్యాయుష్యధనప్రదా - శూరత్వాయుర్ధనములనిచ్చును.

అవ. సర్వయాత్రావిషయమై లగ్ననిర్ణయమును జెప్పుచున్నాఁడు.

తా॥ వృషభ కన్యా మిథునరాశులయందు స్త్రీయాత్ర సుఖప్రదమనియు; తులా వృషభ మేష సింహ మకరరాశులయందు గోయాత్రపోవువారలకు పశులాభ ప్రదమని; కుంభ కర్కటక మీన మకరరాశులయందు యుద్ధమునకుఁ బోవువానికి శౌర్యాయుష్యధన ప్రదములని తా॥

యుద్ధగమనకాలముయొక్క రాహుస్థితిఫలము.

శ్లో॥ వారేఽర్కస్యగురోర్దినో సురపతే స్తత్కాలహోరాసువా ।
యుద్ధేవా భృగుచంద్రయోర్యమదిశం భౌమేదినే వారుణీమ్ ।
సౌమ్యాంభానుజసౌమ్యయోస్తుకలహస్స్యాత్కాలరాహుస్త్వయం
స్యాతాంలాభజయౌ ప్రయాంతుధినా చేద్వామగఃపృష్ఠగః ॥

టీక॥ అర్కస్య—సూర్యునియొకగు; వారే - వారమందు; గురోః - గురువు యొక్క; దినేవ- దినమందున్న; తత్కాలహోరాసుచ - భాన్వాదినకలవారాధిపతుల హోరలయందును; సురపతేః-ఇంద్రునియొక్క; దిశం - తూర్పుదిక్కునుగూర్చి; యుద్ధే-యుద్ధమందు; ప్రయాతుః-వెళ్ళువానికి [యుద్ధమునకు వెళ్ళువానికి] కలహః కలహము; స్యాత్-కలుగును. [ఆదివారముల నాదిక్కున రాహువుండుటవల్ల] భృగు చంద్రయోః-శుక్రచంద్రవారములయందు; వానిహోరలయందు; యమదిశం-దక్షిణ దిక్కునుగూర్చి; నప్రజేత్-వెళ్ళగూడదు; భౌమే-కుజునియొక్క; దినే-దినమందు [వానిహోరయందైనా] వారుణీం-పడమరదిక్కునుగూర్చి; నప్రజేత్—వెళ్ళగూడదు భానుజసౌమ్యయోస్తు - శనిబుధవారములయం దాహోరలయందు; సౌమ్యం-ఉత్తర దిక్కునుగూర్చి; నప్రజేత్ - వెళ్ళగూడదు; అయం — ఈకాలరాహువు; యుద్ధే- యుద్ధమందు; ప్రయాతుః-ప్రయాణమగువానికి; వామగః-నవ్యమందున్నను; అథవా లేకః పృష్ఠగశ్చేత్-పృష్ఠమందున్నను; లాభజయౌ-లాభజయములు; స్యాతాం—కలుగును

అవ. యుద్ధమునకుఁ బోవునపుడు రాహుస్థితికి ఫలము జెప్పుచున్నాఁడు.

తా॥ భానుగురువారములయందును భానుగురుహోరలయందు రాహువు తూర్పుదిక్కున నుండుమగాన నీవారహోరయందాదికుగునకు శుక్ర సోమవార ములయందువారిహోరల యందునురాహువు దక్షిణమందుండుఁగాన నీవారహో రలయందాదక్షిణదిక్కునకును, అంగారకవారమందునువానిహోరయందునురాహువు పశ్చిమంబున నుండుమగాన నావారహోరలయందుఁ పశ్చిమదిక్కునకు, శనిబుధ వారములయందును వానిహోరలయందును రాహువుత్తరంబునమండుమగాన నీవార హోరలయందీదిక్కునకును యుద్ధయాత్రిపోవువారలకు మిక్కిలి కలహంబుగలుగు ననియును, కాలరాహువు యుద్ధమునకు వెళ్ళునపుడు ప్రయాణకర్తకు నిరుపార్శ్వ ములయందుండినను వెనుకయుండినను లాభజయకరుఁడగునని తా॥

స్థిరచరయోగినులకు ఫలము

శ్లో॥ పడ్వాదిర్నవమీచ దుఃఖభయదే ప్రాచీం ప్రయాతుస్తయో
రానంత్యతిథి కుభేరకుంభం తాగ్నేయకాష్ఠాం తయోః ।
ఆనంత్యదినే తయోః పరదినే రక్షోదిశం పంచమీ ।
రాకావాయుదిశం చతుర్దశదినం షష్ఠీ దిశం వారుణీమ్॥ ౧౮౧

శ్లో॥ యామ్యామామయకృత్త్రయోదశదినం వ్యత్యస్తపక్షాష్టమీ
దర్శశ్చేశదిశం ప్రయాణసమయే వ్యస్థాస్థిరాయోగినీ ।
నాడీ ఘటికా చతుష్టయమితా ప్రాగాదిపక్షాంతిగా ।
స్యాద్దేవా చరయోగినీదన కృద్భానూదయాన్నిశ్యశః॥ ౧౮౨

టీక॥ పడ్వాదిః-పాడ్యమి, నవమీ-నవమియు, ప్రాచీం — తూర్పుదిక్కును గూర్చి, ప్రయాతుః—ప్రయాణమగువానికి, దుఃఖభయదే - దుఃఖభయములనిచ్చును తయోః-ఆపాడ్యమినవములకు, అనంతర్యతిథీ-సమీపమందుండు విదియదశములు, కుబేరరకుంభం—ఉత్తరదిక్కుకువెళ్లినచో దుఃఖభయములనిచ్చును,తయోః-ఆవిదియ దశములకు, ఆనంతర్యదినే-సమీపదినములగు తదియ ఏకాదశులు,ఆగ్నేయకాష్ఠాం— ఆగ్నేయదిక్కుకు వెళ్ళువానికి దుఃఖభయములనిచ్చును: తయోః—ఆతృతీయైకాదశు లకు, పరదినే-మరుదినమగు చతుర్థీద్వాదశులు, రక్షోదిశం - నైర్ఋతిదిక్కుకు వెళ్ళువానికి దుఃఖభయములు కలుగును: పంచమీ-పంచమియు, రాకా-పూర్ణిమయు వాయుదిశం-వాయువ్యదిక్కుకు వెళ్ళువానికి భయదుఃఖములుకలుగును, చతుర్దశ దినం—చతుర్దశియు, షష్ఠీ — షష్ఠియు, వారుణీం - వరుణనిదగు పడమరకువెళ్ళు

వానికి భయదుఃఖములుచేయును, త్రయోదశదినం— త్రయోదశియు: సప్తమీచ — సప్తమియు, యామ్యాం-దక్షిణదిక్కునుగూర్చి వెళ్ళువానికి, అమయకృత్ - రోగమునుజేయునది, స్యాత్-అగును, అష్టమీ-అష్టమియు, దర్శశ్చ — అమావాస్యయు, ఈశదిశం—ఈశాన్యమునకువెళ్ళువానికిరోగకరమగును, ప్రయాణసమయే—ప్రయాణకాలమందు, ఏషైవ-ఇదే, స్థిరాస్థిరమగు: యోగినీ - యోగినియనఁబడును, భానూదయాత్—సూర్యోదయముమొదలు, నిత్యశః—ప్రతిదినము, చరయోగినీ-చరయోగిని పాదోనఘటికాచతుష్టయం-పాతికతక్కువగా నాలుగుఘడియలను ఇతా - పొందినదగుచు, ప్రాగాది—తూర్పుమొదలు, షష్ఠాంతగా-ఆఱవదిక్కుయొక్క అంతమును పొందినదై, ఏషా — ఈచరయోగిని, నిధనకృత్ - మరణముచేయును [యేదుర్దుగా వెళ్ళువానికనుట]

అవ॥ రెండుశ్లోకములచే స్థిరచరయోగినులకు ఫలముఁజెప్పుచున్నాఁడు

తా॥ పాడ్యమినవములుతూర్పుదిక్కునను,విదియదశములుత్తరమునను, తదియైకాదసు లాగ్నేయదిక్కునను, చతుర్థిద్వాదసులు నైర్ఋతిదిక్కునను పంచమిపన్నిమలు వాయవ్యదిక్కునను; చతుర్దశీషష్ఠులు పశ్చిమదిక్కుననుత్రయోదశీ సప్తములు దక్షిణంబునను అమావాస్యాష్టము లీశాన్యదిక్కునకుస్థిరయోగినియుండుఁగాన నీదివసములయందీదిక్కులకుఁ బైనముపోవువారలకు దుఃఖభయంబులుగలుగునని యును చరయోగినిప్రతిదినమందుసూర్యోదయప్రభృతిసూర్యాస్తసమయపర్యంతము తూర్పున 4ఱ ఘడియలును, వాయవ్యమున 3ఱ ఘడియలును: దక్షిణంబున 3ఱ ఘడియ లీశాన్యంబున 3ఱ ఘడియలును, దీని కారవదగుపశ్చిమంబునకు దానికారవదైన నాగ్నేయంబునను దానికారవదగు నుత్తరంబున నాయుత్తరమునకారవదగు నైర్ఋతిదిక్కునందును చరయోగిని యిట్లు సంచరించుచుండఁగాననీయోగిని కభిముఖముగఁ బైనముపొయిరేను మరణముగలుగునని తా॥

పక్షిచ్ఛత్రములయొక్క వర్జ్యకాలము

శ్లో॥ విఘ్నేశశ్చ చతుర్దశీచ నవమీషష్ఠ్యష్టమీ ద్వాదశీ ।
నాగాస్తత్ప్రచతుర్దశాంకమనుదిజ్నాడ్యఃక్రమా ద్రోగదా ।
సంఖ్యోర్ధ్వా ఘటికా శ్శుభాశ్చ తిథయఃషట్పక్షరంధ్రాభిదా
మాసాద్యంతదినద్వయంతు మృతికృ త్సర్వేషుకర్మస్వపి ॥౧౮౨

టీక॥ విఘ్నేశః—చవితి, చతుర్దశీ-చతుర్దశియు, నవమీ-నవమియు, షష్ఠీ - షష్ఠియు, అష్టమీ — అష్టమియు, ద్వాదశీ - ద్వాదశియు, నాగాః - ఎనిమిదియు

తత్వ-ఇరువదియైదు, చతుర్దశ-పదునాలుగు; అంక-ఱదు; మను-పదునాలుగు దిక్ - పది- నాడ్యః-ఘడియలు; క్రమాత్-వరుసగా; రోగదాః — రోగములుచేయునవి; సంఖ్యోర్ధ్యాః-ఈసంఖ్యకుమించిన ఘటికాః - ఘడియలు; శుభాః-శుభఫలమునిచ్చును షట్-ఆఱుగు; తిథయః-దినములు; పక్షరంధ్రాఖిదా — పక్షచ్ఛిద్రములనిపేరుగలవి మాస-మాసముయొక్క; ఆది-పాడ్యమి; అంత అమావాస్య; దినద్వయం-రెండుదినములు;సర్వేషు-సమస్తమగు;కర్మస్వపి-కర్మలయందు;మృతికృత్-మరణముచేయును

అవ॥ పక్షచ్ఛిద్రములయందు వర్జ్యకాలముఁ జెప్పుచున్నాఁడు

తా॥ చతుర్థియందు మొదట ౮ ఘడియలకు; చతుర్దశియందు ౨౫ ఘడియలును; నవమియందు ౧౪ ఘడియలును; షష్ఠియందు౬ఘడియలును;అష్టమియందు ౧౪ ఘడియిలును; ద్వాదశియందు ౧౦ ఘడియలు నశుభకరములుగాన శుభ కార్యములవిషయమై యీదినములయందీఘడియలు నిషేధింపఁదగినవనియుఁనీయ ఱుదివసములయందు మిగిలినఘడియలుశుభకరంబులనియు నీచెప్పబడినవిష్ణ్నొకాది ఆఱు తిథులే ప్రతిపక్షమందును పక్షచ్ఛిద్రసంజ్ఞగలవనియును; ఉక్తపాడ్యమి అమావాస్య ఈరెండుదినములు సర్వశుభకర్మలవిషయమైమృత్యుప్రదములుగానసర్వదానింద్యము లగునని తా॥

గమననిషిద్ధనక్షత్రములయందు వర్జ్యకాలములు ౧౮౨

శ్లో॥ శాక్రేసప్త నవేశ్వరేదశ యమే పూర్వాత్రయే షోడశ ।
త్వాష్ట్రే పంచదశానలే నవ దశ ద్వావింశతిః పైతృభే ।
నాగ్నే ద్వాదశ సార్పభేనవ దశాప్యేంద్రాగ్నిభేతారకా,
స్త్వేతాయాత్యభయార్తిదాఅధసుభాస్సంఖ్యోత్తరానాడికాః॥

టీక॥ శాక్రే-జ్యేష్ఠయందు; సప్త-౭ఈశ్వరే-ఆర్ద్రయందు; నవ-౯ యమే భరణియందు; దశ-౧౦; పూర్వాత్రయే-పుబ్బపూర్వాషాఢ పూర్వాభాద్రలయందు; షోడశ-౧౬; త్వాష్ట్రే-చిత్తయందు; పంచదశ - ౧౫ అనలే-కృత్తికయందు;నవ దశ-౧౯; పైతృభే-మఘయందు; ద్వావింశతిః-౨౨. ఇంద్రాగ్నిభే-విశాఖయందు; తారకాః-౨౭; ఏతాః-ఈ-నాడికాః - ఘడియలు; యాత్యభయార్తిదాః - వ్రయాణమగువానికిభయమునుపీడయును; జెయును; అధపిమ్మట, సంఖ్యోత్తరాః - చెప్పిన సంఖ్యకు పైననుండు ఘడియలు; శుభాః—శుభకరములు.

అవ॥ గమననిషిద్ధనక్షత్రములయందు వర్జ్యకాలమును జెప్పుచున్నాఁడు.

తా॥ జ్యేష్ఠానక్షత్రమందు ౭ ఆర్ద్రయందు ౯ భరణియందు౧౦పూర్వఫల్గునీ పూర్వాషాఢ పూర్వాభాద్రలయందు ౧౬ చిత్రయందు ౧౫ కృత్తికయందు ౧౯ మఘయందు ౨౨ స్వాతియందు ౧౨ ఆశ్లేషయందు ౧౯ విశాఖయందు ౨౭తక్కి మంబుననీనక్షత్రములయందీగడియలుప్రయాణవిషయమైదుఃఖకరప్రదములనియు నుక్తసంఖ్యాతిరిక్తఘటికలు శ్రేష్ఠములని తా॥

దినభుక్తివారభుక్తి స్వరూపయలు శ్లో॥ ౧౮౪

శ్లో॥ దధ్యాజ్యాన్న యవాంబుమాషచణక క్షౌద్రేక్షుపిష్టార్ద్రిక
క్షీరవ్యంజనముద్గపాయసతిలా భుక్తిర్దినాద్యాదితః ।
తక్రం పాయసకాంచికే దధి పయో దుగ్ధం తిలాన్నంక్రమా।
ద్వారాద్యంశుమతః ప్రయాత్రసుఖకృత్సావారభుక్తిర్భవేత్ ॥

టీక॥ దినాద్యాదితః - పాడ్యమిమొదలు పూర్ణిమతోగలపిన యమావాసవరకు పదునాఱుదినములయందు. దధి-పెరుగు, ఆజ్య- నెయ్యి: అన్న - అన్నము యవ—గోధుమలు అంబు-ఉదకము, మాష—మినుములు, చణక-శనగలు, క్షౌద్ర - తేనె, ఇక్షు-చెరకు, పిష్ట-పిండి, ఆర్ద్రిక—అల్లము: క్షీర-పాలు, వ్యంజన - వ్యంజన ద్రవ్యములు, ముద్గ-పెసలు, పాయస-పరమాన్నము, తిలాః-నువ్వులు, క్రమాత్—వరుసగా: భుక్తిః- భోజనము: అంశుమతః సూర్యునియొక్క: వారాది - వారము మొదలుగా [అనఁగా నాదివారము మొదలనుట] క్రమాత్-వరుసగా: తక్రం మజ్జిగ పాయసకాంచికే.పరమాన్నధాన్యామ్లములు: దధి పెరుగు: పయః-ఉదకము:దుగ్ధం - పాలు: తిలాన్నం-తిలలతోఁగూడిన యన్నము సా - అపుక్తిః వారభుక్తిః - వార భుక్తి: భవేత్ - అగును ప్రయాత్రసుఖకృత్- ప్రయాణముచేయువానికి సుఖమును చేయును.

అవ॥ దినవారభుక్తులస్వరూపమును జెప్పుచున్నాఁడు.

తా॥ పైనముపోవువారలు పాడ్యమిమొదలు పున్నమి అమావాస్యలతోఁగూడ ౧౬ దివసములయందును పెరుగు: నెయ్యి అన్నము:గోధుమలు: ఉదకము: మినుములు: పెసగలు: క్షౌద్రము: చెరకు: పిష్టము: ఆర్ద్రికము: పాలు:వ్యంజనముపెసలు పాయసము: నువ్వులు:తః౧౬పదార్థములనుక్రమంబుగానొక్కొక్కదివసము నందొక్కొక్కపదార్థమునుభుజించి పైనముపోవలయుననియుతక్రము: పాయసముకల్గి పెరుగుపాలుదుగ్ధము:తిలాన్నమీనప్తవిధపదార్థములనుభానువారప్రభృతిస్థిరవారము వరకు నొక్కొక్కవారమందొక్కొక్క పదార్థమునుభుజింపవలయుననియుపీదిన

భుక్తిని వారభుక్తిని చెప్పుటవలనదినవారభుక్తిప్రతిపాదకపదార్థద్వయమునుభుజించి పైతము పోయిరేని సుఖవంతులగుదురని తా॥

నవతత్రిదిగ్భుక్తుల స్వరూపము

శ్లో॥ కుల్మాషా స్తిలతండులా దధిఘృతం దుగ్ధంచమార్గామిషం।
తత్సారం ఘృతపాయసంచమృదుకామాంసం మృగేక్ష్యామధు
శాకం పైష్టిక మోదనం బహువిధం ధాత్రీఫలం మంటపం।
పిష్టాన్నం కదళీఫలం శశశిరోమాంసం కుళుత్థౌదనమ్ ॥ ౧౮॥

శ్లో॥ నైవారం కృసరౌదనం రుషయుతం చాన్నంసముద్గౌదనం।
శాల్యన్నం యవాన్నమిష్ట మశనందన్నాదిభుక్తిః క్రమాత్
సాజ్యాన్నం కృసరాన్న మాదిదివసే ప్రాగాదిభుక్త్వావజే।
న్మత్స్యాన్నంఘృతపాయసంచగమనేదిగ్భుక్తి రేషాక్రమాత్

టీక॥ కుల్మాషాః-శనగలు, తిలతండులాః-నువ్వులు బియ్యము, దధి-పెరుగు ఘృతం-నెయ్యి, దుగ్ధం-పాలు, మార్గామిషం-మృగమాంసము, తత్సారం-ఆమృగ మాంసముయొక్క సారము, ఘృతపాయసం-నెయ్యితోగూడినపరమాన్నము, మృదు కాః-అటుకులు, మృగేక్ష్యాః-లేడియొక్క, మాంసం—మాంసము, మధు-మద్యము, శాకం-కూర, పైష్టికం-మద్యభేదము, బహువిధం-అనేకరీతులగు, ఓదనం-అన్నము [అనఁగాపులగము] ధాత్రీఫలం-ఉసిరిగపండు, మంటపం-భక్ష్యభేదము, పిష్టాన్నం -పిండి, కదళీఫలం-అరటిపండు, శశశిరోమాంసం-చెపులపిల్లియొక్కతలమాంసము కుళుత్థౌదనం-పులవపులగము, నైవారం-ఎవరిఅన్నము, కృసరౌదనం-పులగము రుషయుతం-చేపతోగూడిన యన్నము, సముద్గౌదనం -పెసరపులగము, శాల్యన్నం, వరిఅన్నము, యవాన్నం-గోధుమాన్నము, ఇష్టం-ఇష్టమగు, అశనం-అన్నము దన్నాదిభుక్తిః-అన్నినిమొదలుభుక్తులు, క్రమాత్-క్రమముగా, భవంతి-అగుచున్నవి సాజ్యాన్నం - నెయ్యికలసినయన్నము, కృసరాన్నం-పులగము,మత్స్యాన్నం-చేప యన్నము, ఘృతపాయసాన్నం-నెయ్యితోగూడినపరమాన్నము, ఆదిదివసే-ప్రయాణమునకు మొదటిరోజున, ప్రాగాది—తూర్పుమొదలు, గమనే-ప్రయాణమందు- భుక్త్వా-భుజించి, వ్రజేత్-ప్రయాణముచేయవలయును, ఏషా-ఇది, క్రమాత్-వరు సగా, దిగుక్తిః-దిగుక్తయనుట.

అవ. రెండుశ్లోకములచేత నవతత్రిదిగ్భుక్తులఁ జెప్పుచున్నాఁడు.

తా॥ సెనగలు, నువ్వులు, బియ్యము, పెరుగు, నెయ్యి పాలు, మృగమాంసము, మృగమాంససారము, ఘృతసహితక్షీరాన్నము, అటుకులు, లేడిమాంసము, శాకము, పైష్టికమును మద్యవిశేషము, అన్నము, చిత్రాన్నము, ఉసిరికపండ్లు, అరటిపండ్లు, కుందేటిశిరోమాంసము, ఉలవలతోఁగలిపినయన్నము, నీవారాన్నము, కృసరాన్నము, మత్స్యసహితాన్నము, పెసరపప్పున్నము, పిశాచబియ్యపుటన్నము ఈ ౨౮ పదార్థము లశ్విన్యాది ౨౮ నక్షత్రములయందు దొక్కొక్కనక్షత్రమునం దొక్కొక్కపదార్థమును భుజించిపైనముపోయిరేని యిష్టసిద్ధిగలుగుననియుఁ దూర్పు దిక్కునకు పైనముపోవునా రాజ్యసహితాన్నము, దక్షిణమునకుఁ బోవునమయమునఁ గృసరాన్నము, పశ్చిమమునకుఁబోవునమయమున మత్స్యాన్నమును, ఉదగ్దిగ్గమనసమయమున ఘృతసహితక్షీరాన్నమును, ప్రయాణదివసమునకు పూర్వదినమందు బోజనముచేసి పోవలయుననియు, ప్రయాణవిషయమై ఉక్తనక్షత్రభుక్తియును మిక్కిలి యావశ్యకమగును తా॥

చంద్రద్వాదశావస్థా ప్రకారనిర్ణయము.

శ్లో॥ షష్ఠిఘ్నం గతధిష్ణ్య మిందుఘటికాస్సంయుజ్యరాశింపున ।
ర్వేదఘ్నం శరసాగరాప్తమినతోభక్త్వాథలంబ్ధంక్రమా త్
మేషాద్యాతు గృహే గృహే శశభృతో జ్ఞేయా అవస్థాద్విష
డ్దస్రాది ష్వథ పాదయుక్తమటికా శ్చైకాద శైకాదశ ।

టీక॥ గతధిష్ణ్యం-జరిగిననక్షత్రసంఖ్యను, షష్టిఘ్నం ఆఱుపడిచే హెచ్చించి ఇందుఘటికాః-చంద్రుఁడుండునక్షత్రఘడియలను, సంయుజ్య-కలిపి. రాశిం-అట్లు కలిపినరాశిని, పునః - తిరుగ, వేదఘ్నం-నాలుగుచే హెచ్చించి, శరసాగరాప్తం-నలువదియైదుచే భాగించినదాన్నిగా, కుర్యాత్ - చేయవలయును, అథ - పిమ్మట లబ్ధం - భాగించగావచ్చిన లబ్ధమును, ఇనతః - పండ్రెండుచే, భక్త్వా — భాగించి, మేషాదౌ-మేషముమొదలగు రాసులయందు, గృహేగృహే - ప్రతిరాశియందు, క్రమాత్-వరుసగా, శశభృతః-చంద్రునకు, ద్విషట్-పండ్రెండు, అవస్థాః-దశలు, జ్ఞేయాః—తెలియతగినవి, అథ - లేక, దస్రాదిషు-అశ్విన్యాది నక్షత్రములయందు, పాదయుక్తఘటికాశ్చ — పాదముతోగూడినఘడియలు, ఏకాదశైకాదశ - పదునొకండు , జ్ఞేయాః-గ్రహించతగినవి.

అవ. గ్రంథకర్తకి ష్టానుసారముగఁ జంద్రద్వాదశావస్థల నిర్ణయముజెప్పుచున్నాఁడు.

కా॥ జనులప్రయాణము పోవునక్షత్రమువఱకు నశ్వన్యాదిగతనక్షత్రములను ౬౦ ౬ ఎచ్చిగుణించి యీగుణకములో నిత్యనక్షత్రములోఁ బ్రయాణకాలమువరకు గతించిన ఘడియలమగూడఁజేర్చి యొకరాశిచేసి దానిని ౪ ౬ గుణించి ౪౫ చే భాగింపఁగా శేషించిన ఘడియలఁ జంద్రోదయరాశిమొదలుకొని పరశ్లోకమందుఁ జెప్పఁబోయెడి ద్వాదశావస్థల క్కొక్కయవస్థకు ౧౧ గడియలచొప్పున భాగించి యెన్నియవస్థలకు సంఖ్యవచ్చునో యాయవస్థలకు నవస్థారూపఫలమునుఁ జూచుకొనవలయునని కాలామృతకారుల యభిప్రాయమని కా॥

చంద్రద్వాదశావస్థలకు నామనిరూపణము

శ్లో॥ సూక్ష్మంస్థూలమితిద్వయోఃప్రవసనంనాశంమృతాఖ్యంజయం
హాస్యం క్రీడితనామకం ప్రియతరం సుప్తించ భుక్తిం జ్వరమ్ ।
కంపం సుస్థిరతాం స్వనామసదృశం చేందోర వస్థాఫలం ।
యాత్రాయుద్ధవివాహవాస్తుజననక్షేత్రప్రవేశాదిషు ॥ ౧౮౮

టీక॥ సూక్ష్మం - సూక్ష్మము, స్థూలం-స్థూలము, ఇతి-ఇట్లు, తయోః-రెండు పక్షములయందు, ప్రవసనం-ప్రవసనము, నాశం-నాశము, మృతాఖ్యం-మరణము, జయం-జయము, హాస్యం-హాస్యము, క్రీడితనామకం-క్రీడితము, ప్రియతరం-ప్రియరతియును, సుప్తం-సుప్తిని, భుక్తిం-భుక్తిని, జ్వరం-జ్వరమును, కంపం-వణుకును సుస్థిరతాం-స్థిరత్వమును: ఇతి - అని: స్వనామసదృశం—ఆయాయవస్థపేరుకుతగు: ఇందోః-చంద్రునియొక్క: అవస్థాఫలం-అవస్థలఫలము: యాత్రా-ప్రయాణమందు యుద్ధ-యుద్ధమందు: వివాహ-వివాహమందు: వాస్తు గృహముకట్టుటయందు: జనన —జన్మయందు: క్షేత్ర-వ్యవసాయమందు: ప్రవేశ -నూతనగృహప్రవేశమునందు: ఆదిషు—మొదలగు వానియందు: భవేత్-కలుగును.

అవ. చంద్రాదద్వాశావస్థలకు నామనిరూపణచేసి నామానురూపఫలములఁ జెప్పుచున్నాఁడు.

కా॥ స్థూలము: సూక్ష్మమనెడు ద్వివిధపక్షముల ద్వాదశయవస్థలకు ప్రవసనమునాశము: మృతాఖ్యము: జయము: హాస్యము: క్రీడితము: ప్రియరతి: సుప్తి: భుక్తి జ్వరము: కంపము: సుస్థిరతయనెడు ద్వాదశ విధనామంబులవియును చంద్రద్వాదశావస్థలయొక్క నామానురూప ఫలంబవియు: ప్రయాణ యుద్ధ వివాహ గృహనిర్మాణ పుత్రజన్మ కృషికర్మ నూతనగృహప్రవేశాదుల యందీద్వాదశావస్థానురూపఫలవిచార మావశ్యకమనియు కా॥

ఖచరయోగఫలము

శ్లో॥ అర్కాక్రాంతభతః తృతీయనవమే చాతుర్థభం పంచమం ।
చైతద్ధిష్ణ్యచతుష్టయం తు ఖచరో నామ్నా భవేత్తత్ఫలమ్ ।
సీమంతే సువనేవ్రతే శిశుహరం నిస్తండులత్వం కృషౌ ।
వైధవ్యం కరపీడనేచ గమనే కుర్యాత్ప్రియాతుర్వధమ్॥ ౧౮౯

టీక॥ అర్కాక్రాంతభతః-సూర్యుడుండునక్షత్రముమొదలు, తృతీయనవమే-మూడులొమ్మిదినక్షత్రములు, చాతుర్థభం - నాల్గవనక్షత్రము, పంచమం-ఐదవనక్షత్రము, ఏతద్ధిష్ణ్యచతుష్టయం—ఈనాల్గునక్షత్రములు, నామ్నా-పేరుచే,ఖచరః-ఖచరమని, భవేత్-అగును, తత్ఫలం-దానిఫలము. సీమంతే - సీమంతమందు, సువనే—పుంసవనమందు, వ్రతే-ఉపనయనమందు, శిశుహరం-శిశువునుచంపుటను, కృషౌ-వ్యవసాయమందు, నిస్తండులత్వం-ధాన్యములేకుండుటను,కరపీడనే-వివాహమందు వైధవ్యం—విధవరికము: గమనే-ప్రయాణమందు: వధం—వధను: ప్రియాతుః-ప్రయాణమగువానికి: కుర్యాత్-చేయును.

అవ. ఖచరయోగఫలమును జెప్పుచున్నాఁడు.

తా॥ సూర్యస్థితనక్షత్రమునకు ౩, ౪, ౫, ౯. తః౪నక్షత్రములు ఖచరాఖ్యయోగమనియు, నీఖచరయోగము పుంసవన, సీమంతము:ఉపనయనములవిషయమై శిశుహరణరూపఫలమును: వ్యవసాయవిషయమై ధాన్యాభావము: వివాహమందువైధవ్యమును ప్రయాణవిషయమై పైనముఁబోవువానికి మరణము సీఘ్రముంబుగ గలుగ జేయును.

కర్మణి ఫలము

శ్లో॥ సూర్యాధిష్ఠితతారకాది గణయే చాతుర్థభం ఘాతదం ।
స్యాదేకాదశభం ప్రభంగదమిదం చాష్టాదశం మృత్యుదమ్ ।
కర్తుస్స్యాద్దశ పంచవింశ మపి భం హానిప్రదం కర్మణి ।
నామైతద్భ శుభాశుభేషు గమనే పాణిగ్రహాదిష్వపి॥ ౧౯౦

టీక॥ సూర్యాధిష్ఠితతారకాది-సూర్యుడుండునక్షత్రము మొదలు చంద్రుడుండునక్షత్రమువఱకు: గణయేత్-లెక్కించవలయును: చాతుర్థభం-సూర్యుడుండునక్షత్రము నెనుగాల్గవనక్షత్రము:ఘాతదంనామ-ఘాతదమనుపేరుగలది: ఏకాదశభం-౧౧వనక్షత్రము: ప్రభంగదం-ప్రభంగదమనుపేరుగలది:అష్టాదశం-ఎదునెనిమిదవనక్షత్రం మృత్యుదం-మృత్యుదమనుగలది: పంచవింశం - ఇరువదియైదవ, భమపి-నక్షత్ర

మున్నూ, హానిప్రదం-హానిప్రదమనుపేరుగలది, ఏతత్—ఈ: కర్మణీనామ-కర్మణీ పేరుగల, భచతుష్టయం-నక్షత్రచతుష్టయము గమనే—గమనమందు.కర్తుః-కర్తకు. పాణిగ్రహాదిష్వపి-వివాహాదులయందును, ఫలం—ఆయాపేరుగలఫలము, స్యాత్ — అగును.

అవ॥ కర్మణీఫలమును జెప్పుచున్నాఁడు.

తా॥ సూర్యస్థిత నక్షత్రముమొదలుచంద్రస్థితనక్షత్రమువఱకుగణనజేయఁగా సూర్యస్థితనక్షత్రమునకు నాల్గవనక్షత్రఘాతదమనియు, పదునొకండవనక్షత్రము భంగదమనియుపదునెనిమిదవనక్షత్రముమృత్యుప్రదమనియుఇరువదియైదవనక్షత్రము హానిదమనియు, ఈచెప్పఁబడిన నాలుగునక్షత్రములు కర్మణీ యనుసంజ్ఞగల నిషిద్ధయాణ వివాహాదిశుభకర్మలవిషయమై, ఉక్తఫలంబులఁ గ్రమంబుగనిచ్చును గాన నీనక్షత్ర చతుష్టయమందు నేశుభకార్యములును జేయఁగూడదని తా॥

బాల్యాదిస్వరవివేచనము

శ్లో॥ యన్నామప్రథమాక్షరస్వరముఖాజ్జేయాఅకారాదయో,
బాలో యౌవనరాజ్యవృద్ధమృతయ స్సంజ్ఞాదయ పంచాభిదాః,
క్లృప్తా దృష్టి రకారఏవ గదితో వైపస్త్వకారో భవే ।
ప్రోక్తాఖ్యాది రకారఏవ ముభయో రేకారఓకారకౌ॥౧౯౧

టీ॥ యన్నామప్రథమాక్షరస్వరముఖాత్- యత్ - యెవనియొక్క, నామ - పేరుయొక్క, ప్రథమాక్షర-మొదటక్షరమందు, స్వర—అచ్చుకలదో, తన్ముఖాత్ — ఆయచ్చుమొదలు, అకారాదయః- అ ఉ ఏ ఓకారములు: జ్ఞేయాః — తెలియతగినవి స్వస్వాది—తమతమనామప్రథమాచ్చుమొదలు, బాల్య-బాల్యము, యౌవన - యౌవనము, రాజ్య—రాజ్యము: వృద్ధ-వృద్ధత్వము, మృతయః—మరణము,ఇతి—అనిపంచాభిధాః-ఇదుపేర్లుగలవి: అకారఏవ - అకారమే: దృష్టిః— దృష్టిః క్లృప్తా—సిద్ధమైనది. ఇకారః-ఇకారము: వైపః-వైపమని గదితః- చెప్పఁబడినది, ఉకారః — ఉకారము ప్రోక్తాఖ్యాదిః ప్రోక్తములకుమొదలు: భవేత్ — అగును: ఏకారఓకారకౌ - ఏకారోకారములు: ఉభయోః-రెంటికి: ఏవం-తఃప్రోక్తనామమే: భవేత్-అగును.

అవ॥ సర్వచక్రమందుఁజెప్పబడినబాల్యాదిస్వరవివేకమునుజెప్పుచున్నాఁడు.

తా॥ అకారః ఇకారః ఉకారః ఏకారః ఓకారము లనుపంచవర్ణములలో నేస్వరము నామధేయప్రథమాక్షరమందుఁగలదో: అవర్ణముమొదలైనస్వరములకు బాల్యః యౌవనః రాజ్యః వృద్ధః మృతు లనుపంచవితనామంబు అని యెట్లనఁగా

అకారాదినామంబుగలపురుషునికి అకారము బాలస్వరము, ఇకారము కుమారస్వరము ఉకారము రాజ్యస్వరము, ఏకారము వృద్ధస్వరము ఓకారము మృతిస్వరము. ఇకారాది నామంబుగల పురుషునికి ఇకారము బాలస్వరము, ఉకారము యౌవనస్వరము. ఇట్లె ఱంగున మిగిలినస్వరంబులకు స్వస్వాదిగా బాలాదిస్వరవివేకము నెఱుంగవలయు నవియు అకారాదిపంచస్వరములకు స్వస్వాదిగా దృష్టి, దైవ, ప్రాధ,ప్రాధ,ప్రాధ, లనుపంచవిధావస్థలు గలవు వానివిషయ మీగ్రంథమందు సూక్ష్మముగఁజెప్పఁబడి యున్నదిగాన స్పష్టముగ దెలుసుకొననిచ్చయించువాఁడు పర్వోదయ మనుగ్రంథము నఁదెలిసికొనవచ్చునవి తా॥

బాలాదినామములకు తిథివారనక్షత్రకాలములు శ్లో ౧౯౨

శ్లో॥ అల్పార్థాధికలాభహానిమరణం కుర్యు స్స్వబాలాదయః।
పంచ ద్వ్యర్తుశ పంచ పంచ భగణా దస్రాది సంద్యాద్యపి ।
వారాః పంచవిధా స్యురర్కకుజయోశ్చంద్రజ్ఞయోర్వాక్పతే
శ్శుక్రస్యార్కసుతస్యపంచసమయాస్స్యుః ప్రాతరాద్యాస్స్వరాః॥

టీ॥ స్వబాలాదయః — వారివారినామముయొక్క బాల్యాద్యవస్థలు, అల్పార్థాధికలాభహానిమరణం - అల్ప—కొద్దిలాభమును; అధిక—అధికలాభమును,లాభ — మిత్రిలాభమును, హాని—నష్టమును, మరణం-నాశనమును:కుర్యుః—చేయునవి,పంచ ఐదు, ద్వి-రెండు, ఋతుక-ఆఱు, పంచ-ఐదు, పంచ — ఐదు భగణాః — నక్షత్రిగుంపులు దస్రాది - అశ్విన్యాదిగాః స్వబాలాదయః — అయానామబాలాదులు, స్యుః—అగుచున్నవి. సంధాద్యపి - సంధాదితిథులునిట్టులనే: వారాః - వారములు- అర్కకుజయోః—సూర్యాంగారకులకు, చంద్రజ్ఞయోః -చంద్రబుధులకు వాక్పతే — బృహస్పతికి శుక్రస్య-శుక్రునకు, అర్కసుతస్య—శనికి, పంచవిధా-పంచవిధములు స్యుః—అగుచున్నవి ప్రాతరాద్యాః - ప్రాతఃకాలము మొదలు, పంచసమయాః - ఐదుకాలములు, స్వరాః-పంచస్వరములు: స్యుః-అగుచున్నది.

అవః పూర్వశ్లోకమందుఁ జెప్పఁబడియున్న బాలాదినామములకుఫల బులను తిథివారనక్షత్రకాలములకు బాలాదిస్వరూపమును జెప్పుచున్నాఁడు

తా॥ బాలాదిపంచస్వరములలో బాలస్వరము స్వల్పలాభమును: యౌవనస్వరము తనము, రాజ్యస్వరము ఫలప్రాప్తివి, వృద్ధస్వరము హానిని, మృతిస్వరము మరణమును: నీక్రమంబునఁ గలుగఁజేయునవియు, అకారమునకుఅశ్విన్యాదిపంచకము బాల

స్వరమనియు, ఆర్ద్రాదిషట్కము యౌవనస్వరమనియు: ఉత్తరాదిషట్కము రాజ్యస్వరమనియు జ్యేష్ఠాదిపంచకము వృద్ధస్వరమనియు: ధనిష్ఠాదిపంచకము మృతిస్వరమనియు: ఇకారమునకు ఆర్ద్రాదిషట్కము బాలస్వరమనియు: ఉత్తరాదిషట్కము యౌవనస్వరమనియు: శేషంబిత్తె బంగుననెఱుంగవలయును: అకారమునకునందాదిపంచతిథులు బాలస్వరమనియు: భద్రాదిపంచతిథులు యౌవనస్వరమనియు:జయాదిపంచతిథులు రాజ్యస్వరమనియు: నీక్రమంబుననే శేషం నెఱుంగవలయుననియు అకారముపకు భాస్వంగారకవారములు బాలస్వరమనియు: సోమ బుధవారములు యౌవనస్వరమనియు గురువారము రాజ్యస్వరమనియు శుక్రవారము వృద్ధస్వరమనియు శనివారము మృతిస్వరమనియు ఇకారమునకు సోమ బుధవారములు బాలస్వరమనియు ఉక్త శేషం బిత్తె రంగుననూహ్యంబులనియును అకారమునకు ప్రాతఃకాలము బాలస్వరమనియు సంగమకాలము యౌవనస్వరమనియు మధ్యాహ్నకాలము రాజ్యస్వరమనియు అపరాహ్ణకాలము వృద్ధస్వరమనియు సాయంకాలము మృతిస్వరమనియు ఇకారమునకు సంగమకాలము బాలస్వరమనియు శేషం బిత్తె బంగుననూహ్యంబనియు తా॥

సంధారాణా చక్రః యాపణము శ్లో॥ ౧౯౩

శ్లో॥ వసూద్యాద్యాస్త్వనిశాఖమిత్రవరుణాహ్యాఖ్యాశ్చ ధర్మాభిధాః ।
అర్ద్రాఖ్యాస్త్వదితీంద్రకాలపితృభశ్రీశాజవాయ్వాయవః
కామాఖ్యా అభిజిద్భగాగ్నిదనుజాహిర్బుధ్న్యచి తేశ్వరా ।
విశ్వాప్యాంత్యైక రాత్యమేందువిధయో మోక్షాభిదాస్తారకాః ॥

టీక॥ వసు-ధనిష్ఠ: ఆద్య—అశ్విని: ఆర్య-పుష్యమి: విశాఖ-విశాఖ: మిత్ర - అనూరాధ: వరుణాః- శతభిషము: ఆఖ్యాహి - పేరుగల నక్షత్రములైతే ధర్మాభిధాః—ధర్మమను పేరుగలవి: అదితి-పునర్వసు: ఇంద్ర-జ్యేష్ఠ: కాల భరణి: పితృభమఖ: శ్రీశ-శ్రవణ: అజపాత్-పూర్వాభాద్ర: వాయవః- స్వాతి, అర్ద్రాఖ్యాః- ఆర్ద్రములను పేరుగలవి: అభిజిత్-అభిజిత్తు: భగ-పుబ్బ: అగ్ని: కృత్తిక: దనుజ-మూల అహిర్బుధ్న్య - ఉత్తరాభాద్ర: చిత్ర - చిత్ర: ఈశ్వరాః - ఆర్ద్రా: కామాఖ్యాః - కామములనుపవి: విశ్వ—ఉత్తరాషాఢ: అప్య- పూర్వాషాఢ: అంత్య— రేవతి:కర - హస్త: ఆర్యమ- ఉత్తర: ఇందు- మృగశీర్ష: విధయః — రోహిణి మోక్షాభిధాః — మోక్షములను పేరుగలవి.

అవ ఐదుశ్లోకములచేత మహారాహుచక్రవిధానద్వారా ధర్మార్థకామమోక్ష నక్షత్రనిర్ణయము చెప్పుచున్నాఁడు.

తా॥ అశ్విని: ధనిష్ఠ: పుష్యమి, విశాఖ: అనూరాధ: శతభిషము: ఆశ్లేష ఈ ౨ నక్షత్రములు ధర్మనక్షత్రములనియును: పునర్వసు: జ్యేష్ఠ:భరణి:మఘ:శ్రవణము: పూర్వాభాద్ర: స్వాతి: ఈ ౨ అర్థనక్షత్రములనియును: అభిజిత్తు: పూర్వఫల్గుని కృత్తిక మూల: ఉత్తరాభాద్ర: చిత్ర: ఆర్ద్ర ఈ ౨ ను కామనక్షత్రములనియు ఉత్తరాషాఢ పూర్వాషాఢ రేవతి హస్త ఉత్తరఫల్గునీ మృగశీర్షరోహిణీ ఈ ౨ ను మోక్షనక్షత్రములనియును తా॥

శ్లో॥ సూర్యే ధర్మగతే తథా హిమకరే ధర్మాదిసంస్థే క్రమా।
ద్యాయీ భంగమవాప్నుయాదథజయంక్రోధాదనర్థంజయమ్
స్థాయీ యో ద్విజయం సభంగవికలం తద్విగ్రహంసంగరం।
భృత్యాజాండజసంగరేచ గమనే సర్వత్ర రాజ్ఞాంయుధి॥

టీక॥ సూర్యే-సూర్యుఁడు: ధర్మగతే - ధర్మనక్షత్రముల బొందియుండగా తథా-అట్లు: హిమకరే-చంద్రుఁడు: ధర్మాదిసంస్థే - ధర్మార్థకామమోక్షములయందుండగాను: యాయీ-యుద్ధమునకువచ్చినరాజు, క్రమాత్-వరుసగా, భంగం- అపజయమును, జయం-జయమును: క్రోధాత్-కోపమువల్ల: అనర్థ-అపజయమును జయం-జయమును:మును అప్నుయాత్-పొందును:స్థాయీతు-పట్టణపురాజు:విజయం జయమును, సభంగవికల -వైకల్యముగల పరాజయము: తద్విగ్రహం-జయమును సంగరం-విశేషయుద్ధమును, ఇయాత్-పొందును: భృత్యాజాండజసంగరే- భృత్య-భటులకు: అజ-పొట్టేళ్ళకు: అండజ-కోళ్ళకు: సంగరే-యుద్ధమందు రాజ్ఞాం - రాజులయొక్క: యుధి-యుద్ధమందు: గమనే ప్రయాణమందు: సర్వత్ర - అంతట విచారించవలయును.

తా॥ సూర్యచంద్రులిరువురుపూర్వశ్లోకోక్త ధర్మనక్షత్రముల యందుండునపుడు రాజువచ్చుకొని యుద్ధమునకుఁబోవు రాజునకుభంగమనిచంద్రుఁడర్థాఖ్యనక్షత్రములయందుండునపుడు జయమని కామాఖ్యనక్షత్రగ్రస్తుఁడై యుండఁగా నపజయమని మోక్షాఖ్యనక్షత్రగతుఁడై యుండగా జయమని, ఈ సూర్యచంద్రులు ధర్మగ్రస్తులై యుండుసమయంబునఁ బట్టణములోనుండి యుద్ధముచేయురాజునకు విజయమని: చంద్రుఁడర్థగతుఁడై యుండగా భంగమని: కామగతుఁడై యుండగా బరాజయమని:

మోక్షగతుఁడై యుండగా విశేషయుద్ధమగునని భటుల పొట్టేళ్ల కోళ్ల వీరికిఁ బర స్పరము కలహము చేయించుసమయమున రాజులయుద్ధమునకుఁ బోవునసమయమున నీవిచార మావశ్యకమనియు తా॥

శ్లో॥ ఆదిత్యేఽర్థగతే తథా హిమకరేఽప్యర్థాదిసంస్థే క్రమాత్ ।
బంధుద్వేషమియాజ్జయంచవసుధాంయాయీచసర్వాశుభమ్ ।
లక్ష్మీ భంగమథాశుభంచవిజయం స్థాయీతుసంప్రాప్నుయా ।
జ్ఞాత్వా చక్రఫలంమయైవరచితంసమ్యక్ప్రకారాంతరమ్ ॥ ౧౯౫

టీక॥ ఆదిత్యే-సూర్యుఁడు, అర్థగతే- అర్థనక్షత్రములమన్నచో, తథా-అట్లే, హిమకరే-చంద్రుఁడు, అర్థాదిసంస్థే-అర్థాదినక్షత్రములమన్నచో, యాయీ-యుద్ధ మునకువచ్చువాఁడు, బంధుద్వేషం-బంధువిరోధమును, జయం-జయమును, వసు ధాం-భూమిని, సర్వాశుభం-సమస్తాశుభమును, క్రమాత్-క్రమముగా, ఇయాత్-పొం దును, అథ-పిమ్మట: స్థాయీతు - పట్టణపురాజు, లక్ష్మీభంగం- జయలక్ష్మికి భంగ మును, అశుభం అశుభము, విజయం-జయమును, సంప్రాప్నుయాత్-పొందును, మయా-నాచే, చక్రఫలం - పంథారాహుచక్రఫలము, సమ్యక్-చక్కగా, జ్ఞాత్వా- తెలుసుకొని, ప్రకారాంతరం-మఱివకవిధము, రచితం-కూర్చబడినది.

తా॥ సూర్యచంద్రు లర్థాఖ్యనక్షత్రగతులై యుండునపుడు యుద్ధమునకు వెడ లినరాజునకు బంధుద్వేషము తనపట్టణములోననుండి యుద్ధముచేయురాజునకు నైశ్వ ర్యంబును చంద్రుఁడుకామగతుఁ డై యుండగా యుద్ధమునకు వెడలినవానికిజయము స్వస్థానమందుడి యుద్ధముచేయువారికి భంగము, చంద్రుడుమోక్షగతుడై యుండగా యాయికిధూలాభము, స్థాయికి నశుభము చంద్రుడుధర్మగతుడై యుంటగా యాయికి నశుభము, స్థాయికి దీర్ఘద్వేషము గలుగుననియును బూర్వికులచే బూర్వశ్లోకమందు జెప్పబడియున్న క్రమముననే తఱచుగా బ్రతిపాదింప బడియున్న పంథారాహు చక్రము లెన్నగాశోధించిన ఈ కాలామృతకారునిచే నుర్థక్రాము ప్రకారాంతరముగ శ్లోకమందుజెప్పబడియున్నదనియును తా॥

శ్లో॥ అర్కే కామగతే తథామృతకరే కామాది సంస్థేక్రమా ।
ద్యాయీ యుద్ధ మవాప్నుయాదతిధనం సర్వాపదంమంగళమ్ ।
యత్కించి ద్విజయం ధనం శుభకరం స్థాయీతు భంగంసదా।
విద్వద్భి ర్క్రమశః ప్రయాణసమయేజ్ఞేయంచతుర్ణాంఫలమ్॥౧౯౬

టీక॥ అర్కేమార్యుఁడు, కామగతే- కామనక్షత్రముల బొందినచో, అమృతకరే—చంద్రుఁడున్నూ, కామాదిసంస్థే-కామాదినక్షత్రములనుండినను, యాయీ-యుద్ధమునకువచ్చువాడు, క్రమాత్-క్రమముగా, యుద్ధం-యుద్ధమును, అతిధనం—మిక్కిలితనమును, సర్వాపదం-సర్వాపత్తును, మంగళం-శుభమును, అవాప్నుయాత్-పొందుచుండును, స్థాయీతు-పట్టపురాజైతె, యత్కించిద్విజయం-కొంచెము జయమును, ధనం-ధనమును, శుభకరే-శుభమును, భంగం—అపజయమును, అవాప్నుయాత్-పొందుచుండును, విద్వద్భిః-పండితులచేత, సదా-ఎల్లప్పుడు, క్రమశః-క్రమముగా, ప్రయాణసమయే - ప్రయాణకాలమందు, చతర్ణాం—ధర్మార్థకామమోక్షముల నాల్గింటికి, ఫలం-ఫలము, జ్ఞేయం-తెలియతగినది.

తా॥ సూర్యుఁడుకామాఖ్యనక్షత్రగతుఁడై యుండునపుడునుచంద్రుఁడు కామమోక్షధర్మార్థనక్షత్రగతుఁడై యుండునపుడునుపట్టణమువెడలి యుద్ధమునకుఁబోయిన రాజు, యుద్ధము అతిధనము, సర్వాపదమంగళ మనుచతుర్విధఫలములను, తనపురముననేయుండి యుద్ధముచేయురాజుకించిద్విజయము ధనముశుభము భంగమనుచతుర్విధఫలంబులను బొందుననియు విద్వాంసులచేత నీచతుర్విధఫలవిచార మవశ్యముగ జూడఁతగినదని తా॥

శ్లో॥ భానౌ మోక్షగతే గతేతథాప్యుడుపతౌ మోక్షాదిసంస్థే క్రమా ।
ద్భంగం సర్వజయం శ్రియంచసమియాన్యాయీచసంధింసదా ॥
స్థాయీచాశుజయంమహీంచమహతీంభంగం మహద్విగ్రహం॥
సంధారాహుగతం ఫలంచ లిఖితంధర్మాదిచక్రంత్వదమ్॥ ౧౯౭

టీక॥ భానౌ - సూర్యుఁడు, మోక్షగతే- మోక్షనక్షత్రములపొందినచో, ఉడుపతౌ-చంద్రుఁడున్నూ; మోక్షాదిసంస్థే - మోక్షాదినక్షత్రములనుండినను; క్రమాత్-వరుసగా; యాయీ-యుద్ధమునకు వెళ్లువాడు; భంగం-పరాజయమును; సర్వజయం-సర్వజయమును; శ్రియం-లక్ష్మిని;సంధిం-సంధిని; ఇయాత్-పొందును; స్థాయీతు-పట్టపురాజు; జయం-జయమును; మహతీం-విస్తారమగు; మహీం-భూమిని; భంగం-అపజయమును; మహద్విగ్రహం-గొప్పయుద్ధమును; ఆశు-త్వరలో; సమియాత్-పొందును; సంధారాహుగతం-సంధారాహుచక్రమునుబొందిన; ఫలం-ఫలము; లిఖితం-వ్రాయబడినది; ఇదంను-ఇదైతే; ధర్మాదిచక్రం-ధర్మాదిచక్రమనబడును.

తా॥ చంద్రసూర్యులిరువురు మోక్షాఖ్యనక్షత్రగతులై నుండునపుడును సూర్యుడు మోక్షగతుడై నుండగా జంద్రుడు ధర్మార్థ కామనక్షత్రగతుడై నుండెనేని

యట్టి సమయంబున రాణువనుజేర్చుకొని యుద్ధమునకు వెడలిన ప్రభువు సంగరమును; సర్వజయమును; సంపదను; సామోపాయమును నీచతుర్విధఫలములఁ గ్రమముగాఁ బొందుననియును జంద్రసూర్యులుక్త క్రమంబుననుండఁగాఁ దనపురంబుననేనుండి యుద్ధముచేయురాజు జయమును శత్రురాజ్యమును భంగమును విశేష కలహమును నీఫలంబులఁగ్రమంబుగఁ బొందుననియును; సంకారాహుచక్రఫలం బిదియనఁగా శ్లోకచతుష్టయమందుఁ బ్రతిపాదింపఁబడినయర్థమే థర్మాదిచక్రంబని వ్యవహరింపఁబడుచున్నదని తా॥

సూర్యచంద్రనాడీ నిర్ణయము శ్లో॥ ౧౯౮

శ్లో॥ నాసా దక్షిణభాగజాతపవన స్సూర్యాఖ్యనాడీ శుభా ।
సంగ్రామవ్యవహారమైథునభయస్నా నాన్నభంగార్తిషు।
నాడ్యన్యా శశిన శ్శుభైవ గమనాలంకారపాణిగ్రహ ।
క్షేత్రాద్యేషు యదంశవాయుచలనేతత్పాదపూర్వంవ్రజేత్॥

టీక॥ నాసాదక్షిణభాగజాతపవనః — ముక్కు యొక్క దక్షిణభాగమందు పుట్టువాయువు: సూర్యాఖ్యనాడీ—సూర్యుడను నాడీ: సంగ్రామ—యుద్ధమందు: వ్యవహార-వ్యాపారమందు: మైథున-సంగమమందు: భయ-భయమందు: స్నాన-స్నానమందు: అన్న-భోజనమందు: భంగ-అపజయమందు: ఆర్తిషు-పీడలయందు: శుభా—మంచిది: అన్యా—మఱియొక: నాడీ - నాడి [అనగా ముక్కువామభాగమందుండు వాయువనుట]॥శశినః-చంద్రునిది: గమన-ప్రయాణమందు: అలంకార-అలంకారమందు: పాణిగ్రహ వివాహమందు: క్షేత్రాద్యేషు - వ్యవసాయముమొదలగు వానియందు: శుభాః-మంచిది: యదంశవాయుచలనే - ఏయంశయందు వాయువు కదులుచుండునో; తత్పాదపూర్వం-అపాదము ముందుంచునట్లుగా: వ్రజేత్-ప్రయాణము జేయువలయును. [అనగా యుద్ధాదులదక్షిణపాదము ప్రయాణాదుల వామపాదము ముందుంచవలయునును]

అవ. చంద్రసూర్యనాడీవివేకము జెప్పుచున్నాడు.

తా॥ నాసికమునకు కుడివ్రక్కనున్నరంధ్రమునందు సంచరించుచున్నవాయువు సూర్యనాడియనియు; ఈసూర్యనాడి: యుద్ధము: క్రయవిక్రయాది వ్యాపారము: మైథునము: రాజభయము: మంగళస్నానము: భోజనకాలము, పరాజయము. మనః పీడ ఇవిమొదలగు కార్యములవిషయమై శుభకరంబనియును; నాసికమునకు నెడమ ప్రక్కనున్న రంధ్రమందు సంచరించువాయువు చంద్రనాడియనియు; ఆనాడిభూషణధారణము: వివాహము వ్యవసాయము మొదలగు కార్యములవిషయమై శుభకరం

బనియు: నాసికమునకు నేభాగమునం దేవాయువు సంచరించుచుండునో ఆభాగపాత సంచారము ముందుగా జేయవలయునని యభిప్రాయమని తా॥

సర్వదిగ్గమన నిర్ణయము

శ్లో॥ కౌబేరీ ముదయే రవెస్సురపతే ర్దేశంతు మధ్యందినే ।
సాయం వారుణదేశ మంతకదిశ యాతార్ధరాత్రే వ్రజేత్ ।
గోధూళౌ వభిజి తు షస్యపి గతి స్సర్వాసు తక్షర్థదా ।
మందాహోషసి కింపునశ్చ గమనే లగ్నాదిశుద్ధింవినా॥౧౯౯

టీక॥ రవేః—సూర్యునియొక్క: ఉదయే - ఉదయకాలమందు; కౌబేరీం-కుబేరుసంబంధమగు: దిశం-దిక్కును [అనఁగా నుత్తరదిక్కును] మధ్యందినే-మధ్యాహ్నమందు: సురపతేః - ఇంద్రునియొక్క: దిశం-దిక్కును [అనఁగాతూర్పును] సాయం-సాయంకాలమున: వారుణదేశం—వరుణదిక్కును: [అనఁగా పడమరను] అర్ధరాత్రే-నిశియందు: అంతకదిశం-యమదిక్కును [అనఁగా దక్షిణమును] యాతా-ప్రయాణమగువాడు: వ్రజేత్-వెళ్ళవలయును: గోధూళౌ-గోధూళిలగ్నమందు; అభిజిత-అభిజిల్లగ్నమందు: ఉషసిచ-ఉషఃకాలమందు: సర్వాసు-సమస్తమగు: దిక్షు-దిక్కులయందు: అర్థదా—ధనమునిచ్చును: మందాహోషసి-శనివారోషఃకాలమందు లగ్నాదిశుద్ధింవినాపి-లగ్నశుద్ధిమొదలగునవి లేకనున్నూ: గమనే-ప్రయాణమందు: అర్థదేతి-ధనమిచ్చునని. కింపునః-ఏమిచెప్పవలయును [ధనము తప్పకనిచ్చుననుట]

అవ. సర్వదిగ్గమన నిర్ణయమును జెప్పుచున్నాఁడు

తా॥ ప్రయాణకర్త సూర్యోదయకాలమునం దుత్తరమునకు, మధ్యాహ్నకాలమునందు తూర్పునకును: సాయంకాలంబునందుపశ్చిమంబునకు అర్ధరాత్రియందు దక్షిణంబునకును పైనముఁటోవునేని యిష్టసిద్ధిగలుగుననియు: గోధూళి అభిజిత్ ఉషఃకాలములయందు నేదిక్కునకు ప్రయాణముపెళ్ళినను ధనలాభము గలుగుననియును: శన్యుషః కాలమనఁగా శుక్రవారచరమయామమనుట ఈకాలము శుక్ర: బుధ: చంద్రహోరాక్రాంత మైయుండుగాన లగ్నాది యేవిచారమునుచేయక అట్టి కాలమందు ప్రయాణము వెళ్ళినవారికి సర్వాభీష్టసిద్ధిగలుగునని తా॥

ప్రయాణమునకు నక్షత్రములు శ్లో॥ ౧౦౦

శ్లో॥ పాణిస్థాశ్వని కార్యసిద్ధి రనిశం మైత్రే ప్రయాతస్యతు ।
జ్యేష్ఠాయా ముషితస్య తత్రహి పునర్మూలే ప్రయాతస్యతు।

మాండవ్యస్యమనోజయోవ్యాపసిచేదార్గ్యస్య యానంమతం ।
స్యాత్సమ్యక్శకునం బృహస్పతిమతంతత్రాపియాత్రార్థదా ।

టీక॥ మైత్రే-అనూరాధయందు, ప్రయాతస్య—ప్రయాణమగువానికి;ఆత్వని మార్గమందే, అనిశం-ఎల్లప్పుడు, కార్యసిద్ధిః - కార్యముయొక్కసిద్ధియు, పాణిస్థా హస్తమందుండును, [అనగా కార్యముతప్పకవగుననుట] జ్యేష్ఠాయాం-జ్యేష్ఠయందు మూలే-మూలయందు ఉషితస్య - ప్రయాణమగువానికి, ప్రయాతస్యచ— ప్రయాణ మగువానికిని, తత్రహిపునః-ఆమార్గమందే:[కార్యముకలుగుననుట]మాండవ్యస్యతు -మాండవ్యమహామునిమతమందు, మనోజయే-మనస్సునకు సంశయములేనప్పుడు, (కార్యసిద్ధికలుగును) ఉషసి ఉషఃకాలమందు, యానంచేత్-ప్రయాణమైనచో,గార్గ్య స్య-గర్గపుత్రునికి, మతం-ఇష్టము, శకునం - శకునము:సమ్యక్-మంచిదని:బృహ స్పతిమతం-బృహస్పతియొక్క మతము, స్యాత్-అగును, తత్రాపి-వాటియందును, యాత్రా—ప్రయాణము, అర్థదా-ధనమిచ్చును.

అవ॥ ప్రయాణవిషయమై ముఖ్యమగునక్షత్రములను,ఆయామునులకునిష్ట ంబులగు కాలంబులను జెప్పుచున్నాడు.

తా॥ అనూరాధానక్షత్రమందు జ్యేష్ఠయందును మూలయందునుప్రయాణము వెడలినవారికి కార్యసిద్ధిసుస్థిరమైయుండుననఁగా నిర్విఘ్నంబుగనిష్టసిద్ధిగలుగుననుట చిత్తమందేసంశయముంచక నిపు డిష్టసిద్ధిగలుగునని పైనముపెళ్ళెడివారికికీనర్వలా భంబులు చేకూరుననిమాండవ్యమహామునిమతంబనియుగార్గ్యమహర్షిమతము,ఉషః కాలమునందుఁ బైనముపోవువారలకునిష్టసిద్ధిగలుగుననియు,బృహస్పతిమతమెప్పుడు శుభశకునము లగుచున్నవో యప్పుడు ప్రయాణముపెడలుటలాభకరమనియు,ఇట్లు శకునస్వరూపము ముందు జెప్పఁబడుచున్నదనియు జ్యేష్ఠానక్షత్ర ముత్తమమత్యమ నక్షత్రములలో గ్రహింపఁ బడకపోయినను ఇచ్చట నుదాహరించుటవలన నుత్త మఁబనియును తాత్పర్యము

ప్రయాణలగ్నమునకు గ్రహస్థితిఫలము

శ్లో॥ ఆయుర్ధ్రివ్యజయాన్నమిత్రకలహస్త్రీవ్యాధిభాగ్యోత్సవ ।
ప్రాప్త్యప్రాప్తికరాఃక్రమాచ్ఛుభఖగాయాత్రాగృహాదిస్థితాః
క్రూరా స్త్వామయభీతిభూషణరిపుభ్రాంత్యర్థపీడామృతి ।
క్రోధానర్థవసుంధరా వ్యయకరాస్సూర్యాత్తు రేవాధ్వని,

టీ॥ యాత్రాగృహాదిస్థితాః—ప్రయాణలగ్నముమొదలగానున్న, శుభగ్రహాః - శుభగ్రహములు, యాతుః-ప్రయాణమగువానికి, ఆయుః-ఆయుర్దాయమును,ద్రవ్య-ద్రవ్యమును, జయ—జయమును, అన్న-అన్నమును, మిత్రబంధులాభమును,కలహ-పోట్లాటను, శ్రీ-శ్రీలాభమును; వ్యాధి—రోగమును, భాగ్య- భాగ్యమును,ఉత్సవ - ఉత్సవమును, ప్రాప్తి-ఫలప్రాప్తిని, అప్రాప్తి—ఫలాభావమును,కరాః—చేయువారు క్రమాత్—వరుసగా; స్యుః-అగుచున్నారు; క్రూరాస్తు-పాపులు, అమయ-రోగమును భీతి-భయమును, భూషణ-అలంకారమును, రిపు—శత్రువును, భ్రాంతి - మనోవికలమును, అర్థ-ధనమును, పీడా-బాధను మృతి-మరణమును, క్రోధ - కోపమును; అనర్థ - కార్యభంగమును; వసుంధరా-భూమిని, వ్యయ-ధనవ్యయమును, కరాః - చేయునవి, యాతుః—ప్రయాణమగువానికి, అధ్వన్యేవ—మార్గమందే; స్యుః- అగుచున్నవి.

అవ॥ ప్రయాణలగ్నాది ద్వాదశభావములయందు సూర్యాదిగ్రహస్థితికి ప్రత్యేకఫలములఁజెప్పుచున్నాఁడు

తా॥ శుభగ్రహంబు లగుగురుశుక్రబుధపూర్ణచంద్రులలో నెవ్వరుప్రయాణలగ్నమునందుండిననునాయుర్వృద్ధిని,లగ్నద్వితీయస్థానఁగతులై యుండినపుడుద్రవ్యమునుతృతీయస్థానగతులై యుండిరేనిజయమునుచతుర్థస్థానగతులై యుండిరేని యన్నమును పంచమస్థానగతులై నుండిరేని బంధులాభమును షష్ఠస్థానగతులై మఁడిరేని కలహమును సప్తమస్థానగతులై రేని శ్రీలాభమును అష్టమస్థానగతులై రేని వ్యాధిని నవమస్థానగతులై రేని భోగమును దశమస్థానగతులై రేనియుత్సవమునుఏకాదశస్థానగతులై రేని ఫలప్రాప్తిని ద్వాదశగతులై రేనివ స్త్వభావమునునీక్రమంబునఫలంబులనిత్తురనియు సూర్యాదిపాపగ్రహంబులుప్రయాణలగ్నాదిద్వాదశలగ్నములయందుండిరేని రోగము; భయము; భూషణలాభము; శత్రుదర్శనము; చిత్తవైకల్యముధనము శరీరజాడ్యము; మరణము; కలహము; అనర్థము; భూలాభము;పదార్థక్షయములనెడి ద్వాదశవిధఫలం నీక్రమంబునఁప్రయాణకర్తకు మార్గమందు గలుగజేయుదురనితా॥

యాత్రాయోగములు శ్లో॥ ౨౦౨

శ్లో॥ యాత్రాలగ్నగత శ్శుభోఽరసుఖదో యోగాఖ్య ఇందునినా।
లగ్నస్థా మణిభూమిదాశుభఖగా మార్గేఽధియోగ స్త్వయమ్।
లగ్నస్థా స్త్రిశుభాయదీంద్రసుఖదా యోగాధియోగ స్త్వయం।
సౌమ్యాః కేంద్రగతా స్త్వభీష్టఫలదా సాధ్యద్రాజయోగ స్త్వయమ్

టీక॥ ఇందునినా-చంద్రునివదలి;శుభః—ఒకశుభగ్రహము;యాత్రాలగ్నగశ్చేత్-ప్రయాణలగ్నమందున్నచో;అర్థసుఖదః-ధనసుఖములనిచ్చును. అయం-ఇది యోగాఖ్యం-యోగమునుయోగము; శుభఖగౌ—రెండుశుభగ్రహములు; లగ్నస్థాయది లగ్నమందున్నచో; మాగఃపేవర్గ-మామందే; మణిభూమిదౌ-మణిభూమిలనిచ్చును అయం-ఇది; అధియోగః-అధియోగమును యోగము; త్రిశుభాః - ముగ్గురు శుభగ్రహములు లగ్నస్థాః-లగ్నమందున్నచో; ఇంద్రసుఖదాః—స్వర్గసుఖమునిచ్చును అయంతు-ఇదైతే; యోగాధియోగః - యోగాధియోగమనుయోగము; సౌమ్యాః - శుభగ్రహములు;కేంద్రగతాః-కేంద్రములనున్నచో;అభీష్టఫలదాః-ఇష్టములనిచ్చును [అంతట చంద్రునివదలవలయును] అయంతు-ఇదైతే రాజయోగః-రాజయోగము స్యాత్—అగును.

అవ॥ ప్రయాణవిషయమై యోగనిర్ణయమును జెప్పుచున్నాఁడు

తా॥ చంద్రుఁడు వినగా నేశుభగ్రహమయినను ప్రయాణలగ్న మందుండెనేని యర్థసుఖకరుఁడగుననియు; ఇదియు యోగాఖ్యయోగమనియు;రెండుశుభగ్రహములు ప్రయాణలగ్నగతులై యుండిరేని ప్రయాణకర్తకుమార్గమధ్యమందురత్నలాభభూలాభకరులగుదురనియు;ఇది యోగాఖ్యయోగ్యమనియు మూడుశుభగ్రహములు లగ్నగతులయియుండిరేని స్వర్గసుఖముతో సమంబగుసుఖంబును గలుగజేయుదురనియు; ఇదియు యోగాధియోగమనియు; మఱియు శుభగ్రహములు లగ్నచతుర్థసప్తమదశమస్థానములయందుండిరేనిసర్వాభీష్టప్రదులగుదురనియువిదియరాజయోగమనియు చంద్రుఁడు వినాగా ననునభిప్రాయ మీచెప్పఁబడినయోగము లన్నిటియందు నూహింపవలయునని తా॥

తారాబలనిర్ణయము ౨౦౩

శ్లో॥ జన్మర్క్షాది పునః పున ర్నవ నవ స్యు స్తారకాచంద్రయు
గ్గీస్థాన్యంతం గణయే త్సమాశ్శుభఫలాస్సాంత్యాస్సదా నేతరాః
తాసు త్ర్యాద్యచతుర్థ్వితీయచరణాస్త్యాజ్యాశ్చ శాకంగుడం॥
దానం న్యాల్లవణంచ హేమసతిలం తచ్ఛేషపాదా శ్శుభాః॥

టీక॥ జన్మర్క్షాది-జన్మనక్షత్రముమొదలుగాః చంద్రయుగ్గిస్థాన్యంతం-చంద్రుడుండు నక్షత్రమువఱకు: నవనవ-తొమ్మిదితొమ్మిదిని: పునఃపునః-మాటిమాటికిః గణయేత్-లెక్కించిగచో; తారకాః - తారలు: స్యుః - అగుచున్నవి: సాంత్యాః— అంత్యమగు

పరమమైత్రితారతోఁగూడి, సమాః-సమతారలు: శుభఫలా - మంచిఫలమునిచ్చు నవి, ఇతరాః-తొమ్మిదవదిగాక విషమతారలు, న-శుభఫలమునిచ్చునవిగావు. తాను-ఆజన్మప్రత్యజైన్మధనాదివిషమతారలయందు,త్రి-మూడవది,ఆద్య-మొదటిది; చతుర్థ నాల్గవది; ద్వితీయ-రెండవదియగు; చరణాః-పాదములు; త్యాజ్యాః- విడువతగినవి [అనఁగా మంచివికావనుట] శాకం-కూర; గుడం-బెల్లము; లవణం-ఉప్పు;సతిలం తిలలతోగూఁడిన; హేమ-బంగారము; దానం-దానము; స్యాత్-అగును; తచ్ఛేష పాదాః-మిగిలినపాదములు; శుభాః-మంచివి.

అవ॥ తారాబలనిర్ణయమును జెప్పుచున్నాఁడు

తా॥ జన్మనక్షత్రము మొదలు చంద్రుఁడుండునక్షత్రమువరకు పలుమాఱు తొమ్మిదినక్షత్రముల గణనచేయవలయును నట్లు గణనచేయఁగా నవి తారలకునట్టి తారలలో పరమమైత్రిమనఁగా తొమ్మిలవతారతోఁగూడ సమతారలు శుభఫలదములనియు మిగతజన్మవిపత్, ప్రత్యక్:నైధనములనెడినవమాతిరిక్తవిషమతారలలో జన్మతారయందు తృతీయపాదము విపత్తారయందాద్యపాదము ప్రత్యక్తారయందు నాల్గవపాదము నైధనతారలయందురెండవపాదమునశుభకరములుగాననీపాదములను నిషేధింపఁగా శేషించినపాదములు దానపూర్వకముగ యాత్రోపాదేయములనియు నదియెట్లనిన జన్మతారకు శాకదానమును విపత్తారకు గుడమును; ప్రత్యక్తారకు లవణమును; నైధనతారకు నువ్వులతోఁగూడిన సువర్ణమును దానముచేసిరేని నిషిద్ధ వ్యతిరిక్తపాదములు శుభకరములగునని తా॥

చంద్రబల నిర్ణయము

శ్లో॥ షష్ఠైకాదశసప్తమాద్యదశమే ష్విందు స్త్రిషేయే శుభ ।
స్తారాచంద్రబలం త్విదం విగణయే ద్జన్మాది చంద్రాంతతః॥
యాత్రాసు స్వధ పంచమే ద్విదనమే షష్ఠే వళక్షే శశీ ॥
కృష్ణే త్వంత్యచతుర్దశంత్రసదనే ష్విత్యాహు రన్యే శుభః ॥

టీక॥ ఇందుః-చంద్రుఁడు; షష్ఠ-ఆరింట; ఏకాదశ -పదునొకండింట; సప్తమ-ఏడింట, ఆద్య-జన్మరాశియందు; దశమేషు-పదింట; తృతీయే- మూడింటనున్నచో; శుభః-మంచివాడు; ఇదం - ఈ; తారాచంద్రబలం - తారాచంద్రబలములను జన్మాది-జన్మనక్షత్ర రాశిమొదలుగా; చంద్రాంతతః-చంద్రస్థితరాశినక్షత్రమువరకు విగణయేత్; లెక్కించవలయును; వళక్షే-శుక్లమను; పక్షే - పక్షమందు; శశీ - చం

ద్రుఁడు, పంచమే ఐదింట, ద్వినవమే-రెండుతొమ్మిదింట, శుభః-మంచివాఁడు, కృష్ణేతు-కృష్ణపక్షమందైతే, అంత్య - పండ్రెండింట, చతుర్థ-నాల్గింట, రంధ్ర-యెనిమిదింట, సదనేషు-గృహములయందు, శుభః-మంచివాడు, ఇతి-అని, అన్యే-కొందఱు, ఆహుః-చెప్పెదరు, యాత్రాదిషు - ప్రయాణముమొదల అఖిలశుభకర్మల యందు శుభుడనుట.

అవ. చంద్రబలమును జెప్పుచున్నాఁడు.

తా॥ జన్మరాశి మొదట చంద్రుఁడుండురాశివరకు గణనచేయఁగాఁజంద్రుఁడు జన్మరాశియందును, జన్మరాశికి తృతీయషష్ఠైకాదశసప్తమదశమరాసులయందునుండె నేని శుభకరుడనియు, తారాబలవిషయమై జన్మనక్షత్రముమొదలు చంద్రస్థితనక్ష త్రమువరకును చంద్రబలవిషయమై జన్మరాశిమొదల్ చంద్రస్థితరాశి వరకుగణన చేయవలయునని గ్రంథకర్తయభిప్రాయము. మతాంతరంబెట్లనిన శుక్లపక్షమందు పంచమ ద్వితీయ నవస్థానములందును కృష్ణపక్షమందు ద్వాదశచతుర్థాష్టమస్థాన ములయందును నున్నచంద్రుడు సకలశుభకర్మలవిషయమై శుభకరుడని తా॥

నిర్గమనలక్షణము శ్లో॥ ౨౦౫

శ్లో॥ తల్లగ్నే గమనం నచే న్నరపతిః ఖడ్గాది సంచాలయే ।
మిత్రైర్మిత్రగృహంపితృగ్రహసురాన్ సంపూజ్యతద్ధిక్కృతిమ్ ।
ఏత న్నిర్గమనం త్రిరాత్ర మవధిః పశ్చాద్ద్రవ్యజే న్మంగళై ।
ద్విప్రాది ర్వసుతండులాద్యపినయేత్పాత్యంచరాత్రావధిః ॥

టీక॥ తల్లగ్నే-అతారాచంద్రబలముగల అగ్నమందు, గమనం-ప్రయాణము నచేత్-కావిచో, నరపతిః-రాజు, పితృగ్రహాసురాన్-పితృ-పితృదేవతలను, గ్రహ-నవగ్రహములను, సురాన్-దేవతలను, తద్ధిక్కృతిం- ప్రయాణదిగధిపుని, సంపూజ్య-పూజించి, ఖడ్గాది-కత్తిమొదలగుదానిని, మిత్రైః-స్నేహితబంధువులతో, మిత్రగృహం-స్నేహితబంధుగృహములగూర్చి, చాలయేత్-కదల్చవలయును [అనఁగాబంధు గృహమందుగాని స్నేహితునింటగానినుంచవలయునట] ఏతత్-ఇది, నిర్గమనం-నిర్గమనము, త్రిరాత్రం-మూడురాత్రులు, అవధిః-హద్దు, పశ్చాత్-మూడురాత్రి లకుతర్వాత,మంగళైః-మంగళవాద్యములతో,వ్రజేత్-ప్రయాణముగావలయును [ఈ విధి రాజులకు] విప్రాదిః-బ్రాహ్మణుడుమొదలగు వైశ్యశూద్రాదులు, వసు-విప్రుకు ధనమును, తండుల-వైశ్యుడునియ్యమును, ఆది-ఆదిశబ్దముచేశూద్రుడువస్త్ర మును,నయేత్-ఉంచవలయును, పంచరాత్రావధిః-ఐదురాత్రులవది, స్యాత్-వుండును

అవ. నిర్గమనమునకు లక్షణమును జెప్పుచున్నాడు.

తా॥ పూర్వోక్త క్రమంబుగ బలయుక్త మగులగ్నమందు పైనముపోవుట కనుకూలించనియెడల నట్టిసమయంబునక్షత్రియుఁడభ్యుదయకార్యార్థముచేసిమార్యాది నవగ్రహంబుల నిష్టదేవతల నేదిక్కునుగూర్చి పైనముపోవదలచియున్నాడోయాది గధివతిని భక్తితోడఁ బూజించి రాజచిహ్నంబులగు ఛత్రచామరాదులఁ గైకొని బంధుసమూహంబుతోవెడలి యాఛత్రచామరంబుల బంధుగృహంబుననునిచియనంతరంబు పైనముఁబోవచ్చునిదియ నిర్గమనంబు దీనికి మూడురాత్రులవధియనివిప్రలుక్తక్రమంబున నిర్గమనముఁ జేయునెడల స్వర్ణమును, పైత్యులనియ్యమును కూర్చులు వస్త్రములుమొదలయినవానిని బంధుగృహంబుననునిచి పంచరాత్రపర్యంతము క్షత్రియులుతప్ప, బ్రాహ్మణులు మొదలగువారు పైనముఁ బోవచ్చునని తా॥

యాత్రాశుభశకునములు శ్లో॥ ౨౦౬

శ్లో॥ భారద్వాజమయూరచామనకులా ముఖ్యాస్త్వముఖ్యాఃఖగా
స్తేషాం చోర్ధ్వగతిః ప్రదక్షిణగతిః సమ్యక్సమీపస్థితిః ।
ఏకస్యైవ గతిః శుభాథ యుగపన్నైవోభయోశ్చేతతి ।
స్తార్క్ష్యక్షీరసృగాలకుక్కుటశునాంవామాగతిస్త్వర్థదా ॥

టీక॥ ముఖ్యాః-ప్రసిద్ధములగు, భారద్వాజ—భరద్వాజము, మయూర—నెమలి చామ-జెముడుకాకి, నకులాః - ముంగిసయు, అముఖ్యాః - అప్రసిద్ధములగు కాకాదిలగు, ఖగాః-ఏవక్షులుగలవో, తేషాం-వానియొక్క, ఊర్ధ్వగతిః-పైకిపెళ్లుట, ప్రదక్షిణగతిః - ప్రదక్షిణముగా తిరుగుట, సమ్యక్ - తొట్టుబాటులేక, సమీపస్థితిః—దగ్గిరనుండుట, శుభా-మంచిది, ఏకస్యైవ-ఒక్కదానియొక్క, గతిః-ప్రదక్షిణాకారగమనము, శుభా-మంచిది, అథ-లేక, యుగపదేవ-ఒక్కసారే, ఉభయోః—ఒక్కజాతి రెండుపక్షులకు, గతిః - గమనము, న - మంచిదికాదు, తార్క్ష్య-గరుత్మంతునియొక్క, క్షీర-పాలపిట్టయొక్క, సృగాల—నక్కయొక్క, కుక్కుట-కోడియొక్క, శునాం-కుక్కయొక్క, వామా-వామభాగమునకు, గతిః-గమనము, అర్థదా-ధనము నిచ్చును. [అనఁగా మంచిదనుట]

అవ. ప్రయాణవిషయమై శుభశకునముల జెప్పుచున్నాడు.

తా॥ ప్రసిద్ధంబులగు భారద్వాజము, నెమలి, జెముడుకాకి, ముంగిస ఇవి మొదలగువానియొక్కయు నముఖ్యములగు కాకాదులయొక్కయు ప్రదక్షిణగమ

నము సూర్యగమనమును సమీపస్థితియు శుభకరంబవియును, ఉక్తభారద్వాజాది పక్షులలో నొక్కొక్కటిగా వెళ్లినేవి శుభకరంబవియు, రెండేసిగాజేరివెళ్లినేవి యశుభకరంబవియు, గరుడపక్షి, పాలపక్షి, నక్క, కోడి, కుక్క, వీవియొక్క వామగమనము శ్రేష్ఠమనఁగాఁ గుడినుండి యెడమప్రక్కకు వెళ్లినేవి ప్రయాణకర్తకు ధనప్రదమవి తా॥

ప్రయాణలగ్నములకు యుపశకునములు శ్లో॥ ౨౦౭

శ్లో॥ భౌమే చోష్ణకరే ప్రయాణసదనా త్కేంద్రే త్రికోణాష్టగే ।
రక్తోగ్రాయుధఘోరవాక్యజటిలప్రవ్రాజకాదీక్షణమ్।
కృష్ణాంగారసమీక్షణం రవిసుతే కేతౌ కబంధేక్షణం ।
స్వర్భానౌ పురగేక్షణం ప్రథమతో మార్గేప్రయాతు ర్భవేత్॥

టీక॥ భౌమే - కుజుఁడు, ఉష్ణకరే-సూర్యుఁడు, ప్రయాణసదనాత్ -ప్రయాణలగ్నముకంటె, కేంద్రత్రికోణాష్టగే- కేంద్రము త్రికోణమును అష్టమమును బొందియుండఁగా, రక్త-రక్తముచే,ఉగ్ర - భయంకరమగు, ఆయుధ- ఆయుధము యొక్క, ఘోరవాక్య-కఠినవాక్యముయొక్క, జటిల-జటలుగల, ప్రవ్రాజిక-సన్యాసి యొక్క, ఈక్షణం-చూచుటయు, రవిసుతే-శనియున్నచో, కృష్ణాంగారసమీక్షణం-నల్లనిబొగ్గులనుచూచుట, కేతౌ-కేతువున్నచో, కబంధేక్షణం-మొండెమునుచూచుట, స్వర్భానౌ-రాహువున్నచో, ఉరగేక్షణం-సర్పదర్శనమును, ప్రయాతుః - ప్రయాణమగువానికి, మార్గే-మార్గమందు, ప్రథమత-ముందుగా, భవేత్-కలుగును.

అవ. ప్రయాణలగ్నాతులను బొందిన పాపగ్రహవశమువలనఁ గలుగఁబోయెడి యపశకునములఁ జెప్పుచున్నాఁడు.

తా॥ సూర్యాంగారకులు ప్రయాణలగ్నమునకు ౪-౫-౩-౧౦-౧ ఈ చోట్లనుండిరేని రక్తాయుధము, ఉగ్రాయుధము, కఠినవాక్యశ్రవణము; జటాధారి; యతీశ్వరుఁడు; పాషండులు మొదలైనవారి దర్శనము; శనైశ్చరుఁడు లగ్న పంచమ నవమస్థానగతుఁడై యుండెనేని నల్లబొగ్గుదర్శనము; ఈచెప్పఁబడిన స్థానములయందు రాహువుండెనేని సర్పదర్శనము; కేతువుండెనేని కబంధదర్శనము పైనము బోవుజనునికి ద్రోవయందు ముందుగా వగునని తా॥

ప్రయాణలగ్నాదులకు శుభశకునములు

శ్లో॥ శుక్రేపూర్ణనిశాకరేచ శశిజే కేంద్రత్రికోణాన్వితే

పుణ్యస్త్రీఖగపూర్ణకుంభయుగళం జీవేతు విప్రద్వయమ్ ।
భానౌ భూమిసుతే ప్రయాణసదనాల్లాభత్రిషష్ఠాన్వితే ।
తేజశ్చాషఫలేక్షణం రవిసుతే మార్గేమయూరేక్షణమ్॥ ౨౦౮

టీక॥ శుక్రే—శుక్రుడు, పూర్ణనిశాకరే - పూర్ణచంద్రుడు, శశిజేచ-బుధుడు, కేంద్రత్రికోణాన్వితే-కేంద్ర—కేంద్రములతో, త్రికోణ-త్రికోణములతో, అన్వితే కూడియుండఁగా, పుణ్యస్త్రీ - పెనిమిటితోగూడినస్త్రీయును, ఖగ - గరుడాదిపక్షులు, పూర్ణకుంభయుగళం - పూర్ణకుంభద్వయము, జీవే - బృహస్పతియున్నచో, విప్రద్వయం-బ్రాహ్మణద్వయము, భానౌ - సూర్యుఁడున్నను, భూమిసుతే- అంగారకుఁడున్నను, ప్రయాణసదనాత్ -ప్రయాణలగ్నముకంటె, లాభత్రిషష్ఠాన్వితే- లాభ-పదునొకండింట, త్రి-మూడింట, షష్ఠ—ఆరింట, అన్వితే-కూడియుండగా, తేజః-మండునగ్ని, చాషః-కాకిభేతము, ఫల-మాంసము, ఈక్షణం—దర్శనము, రవిసుతే-శనియున్నచో, మార్గే-మార్గమందు, మయూరేక్షణం-నెమలిదర్శనము.

అవ. లగ్నాదిస్థానమును బొందియును శుభగ్రహవశముపలనఁ గలుగఁబోయెడి శుభశకునములఁ జెప్పుచున్నాఁడు.

తా॥ శుక్రుఁడు పూర్ణచంద్రుఁడు బుధుడు వీరలులగ్నచతుర్థపంచమసప్తమనవమదశమస్థానగతులై యుండిరేని ముత్తయిదువ గరుడాదులు జలాదులచేత పూర్ణమైయుండు కుంభయుగళము నీనియొక్కదర్శనము బృహస్పతియునుక్తలగ్నాదిస్థానగతుడై యుండెనేని యిద్దఱుబ్రాహ్మణులయొక్క దర్శనమును సూర్యాంగారకులు ప్రయాణలగ్న తృతీయషష్ఠైకాదశస్థానగతులై యుండిరేని ప్రజ్వలించుచున్న యగ్నియుజేముడు కాకిమామిడిపండ్లు మొదలయిన వానిదర్శనము శనైశ్చరుండు లాభతృతీయషష్ఠగతుడై యుండెనేని మార్గమధ్యమందు నెమలియొక్క దర్శనము నీక్రమంబుగ శుభశకునములగునని తా॥

శ్రుతికోష్టుఋతఫలములు శ్లో॥ ౨౦౯

శ్లో॥ ప్రాగాదౌ శనివాసరాదిగదితాస్సూర్యాదయో ఽష్టౌగ్రహాః
నాగా నాగనగా నిధీ నిశీ నభో నాదో నసో నాడికాః
హానిప్రీతిదురుక్తి బంధుకనకస్నిగ్ధా న్నతాపార్తిదా ।
శ్రోతుః క్రోష్టురుతేక్షుతేఫలమిదంమృత్యుస్పదాగోక్షుతమ్

టీక॥ సూర్యాదయః - సూర్యుడుమొదలు; అష్టౌ - ఎనమండ్రు, గ్రహాః - గ్రహములు, శనివాసరాది—శనివారముమొదలుగా, ప్రాగాదౌతూర్పుమొదలగుదిక్కులయందు, నాగాః—ముప్పదిఘడియలు, నాగనగాః ముప్పదిఘడియలుముప్పదిఘడియలు నిధి—తొంబదిఘడియలు, నిధి-ఏబదిఘడియలు, నభః-నలుబదిఘడియలు, నాద-ఎనుబదిఘడియలు, నసః డెబ్బదిఘడియలు, నాడికాః — ఘడియలు, గదితాః - చెప్పఁబడినవి, హాని—హానిని, ప్రీతి-ప్రేమను; దురుక్తి—దురుక్తిని; బంధు—బంధుత్వమును కనక—బంగారమును, స్నిగ్ధాన్న-మృదువగునన్నమును, తాప-తాపమును, ఆర్తి- పీడను దాః—ఇచ్చునవి, శ్రోతుః-వినువానికి, క్రోష్టురుతే—నక్కకూతయందు, తుతే—తుమ్ముయందు, ఇదం - ఇది: ఫలం-ఫలము, గోతుతం- ఆవుతుమ్ము, సదా ఎల్లప్పుడు, మృత్యుః—మరణమునుజేయను

అవ॥ ప్రయాణవిషయమై దిగ్భేదములచేఁతుమ్ము నక్కకూతలకుఫలములఁ జెప్పుచున్నాడు.

తా॥ సూర్యచంద్రాంగారక బుధబృహస్పతి శనైశ్చరరాహువులుశనివారాదిగ శుక్రవారమునకు దివారాత్రులు తూర్పుమొదలీశాన్యదిక్కువరకు ఘడియలు, ౩౦ ౩౦, ౩౦, ౯౦, ౫౦, ౪౦, ౭౦; ౮౦ తః సంఖ్యాక్రమంబుగ నొక్కొక్క గ్రహము నొక్కొక్కదిక్కునందు సంచరిరచుచుండుఁగాన నీసూర్యాదిగ్రహంబులాయాదిక్కులయందుండునప్పుడు తుమ్ముగాని, నక్కకూఁతగాని; వినబడెనేని ప్రయాణాదులుపోవువారిహాని: హాని:ప్రీతిదుర్వార్తాశ్రవణము:బంధులాభం:స్వర్ణలాభము: సౌఖ్యాన్నభోజనము: తాపమునః పీడయునీఫలంబులుక్రమంబుగగలుగును

గౌళీవాత్పతన ఫలము

శ్లో॥ భాగ్యశ్రీజయయుద్ధలాభగమన క్షేమార్తిపీడార్థకృ ।
ప్రాగాది ష్వధరోర్ధ్వయోరపిసదా శ్రోతుక్రమాద్గౌళివాక్
లక్ష్మీమూర్ధ్ని గళేచమిత్ర ముదరే పుత్రంచపార్శ్వేముదం
కట్యాం వాహన మర్థ మేష్యతిపదే గౌళిప్రపాతేఫలమ్ ॥

టీక॥ గౌళివాక్-బల్లిపలుకులు: ప్రాగాదిషు- తూర్పుమొదలగుదిక్కులయందును అధరోర్ధ్వయోరపి-ఊర్ధ్వాధోదిక్కులయందు: శ్రోతుః-వినువానికి: క్రమాత్ వరుసగా: భాగ్య-భాగ్యమును: శ్రీ—సంపత్తును: జయ-జయమును:యుద్ధ—యుద్ధము; లాభ—లాభమును: గమన ప్రయాణమును: క్షేమ-క్షేమమును: ఆర్తి— ఆర్తిని: పీడ పీడను: అర్థ—ధనమును. కృత్-చేయునది. భవేత్ - అగును. గౌళిప్రపాదే బల్లి -

యొక్కపడుట, మూర్ధ్నిచేత్-శిరస్సునయినచో, లక్ష్మీం—లక్ష్మిని, గళే - కంఠమందైనచో; మిత్రం-బంధులాభమును, ఉదరే—కడుపునయినచో, పుత్రం- పుత్రలాభమును, పార్శ్వే—పక్కలనయినచో, ముదం—సంతోషమును, కట్యాం — కటియందు వాహనం-వాహనమును, పదే—పాదమందు,అర్థంచ-ధనమును,ప్రాప్నోతి-పొందగలడు

అవ. బల్లిపాటునకు బలుకునకు ఫలములఁ జెప్పుచున్నారు.

తా॥ తూర్పుదిక్కుమొద లీశాన్యమువఱకు నెనిమిదిదిక్కులయందు నూర్ధ్వదఃప్రదేశములయందు బల్లిపలుకుచుండఁగా వట్టినమయంబునఁబ్రయాణాదులుపోవువారికి భాగ్యము, సంపద, జయము,యుద్ధము,లాభము,గమనము,క్షేమము,దుఃఖము పీడయు, ధనము, నీదశవిధ ఫలములుక్రమముగ నొక్కొక్కస్థానమునకునొక్కొక్కఫలముచొప్పునఁగలుగుననియును.పతనమునకుఫల బెట్లనినశిరస్సునందుపడెనేని యైశ్వర్యము, కంఠమందు బంధులాభము,ఉదరమందుఁ బుత్రలాభము.పార్శ్వమందు సంతోషముకట్టిస్థానమందువాహనము,కాళ్ళయందుధనము, నీఫలంబులఁజొందుదురు

కాకరుతఫలము శ్లో॥ ౨౧౧

శ్లో॥ ఆదిత్యస్థితకాలసిద్ధనియమాః ప్రాగాదిదిక్షు క్రమాత్
పాదోనం ఘటికా చతుష్టయచరాః కాకాపదం త్యాగతమ్ ।
లాభారాతివినాశనప్రియజనప్రాప్త్యర్థవృష్ట్యాహవ ।
ప్రాణాంత్యాల్పభయంతు కాకమిథునం రోగార్తికృత్పశ్యతామ్॥

టీక॥ ఆదిత్యస్థితసిద్ధకాలనియమాః— సూర్యుడుండుకాలమునకు నిశ్చితమగు నియమముగల, పాదోనం—నాల్గవవంతుతక్కువగా; ఘటికాచతుష్టయచరాః - నాల్గు ఘడియలుసంచరించు, కాకాః—కాకులు. ప్రాగాదిదిక్షు — తూర్పుమొదలు దిక్కులయందు, క్రమాత్-వరుసగా. లాభ—లాభమును, అరాతి-శత్రువులనువినాశన- నాశమును, ప్రియజనప్రాప్తి—బంధుజనప్రాప్తిని, అర్థ- ధనమును వృష్టి-వర్షమును ఆహవ-యుద్ధమును.ప్రాణాంత్య-ప్రాణహానిని.అల్పభయం-కొద్దిభయమునుచేయును కాకమిథునం - కాకిమైథునమును, పశ్యతాం - చూచువానికి రోగార్తికృత్ - రోగపీడనుజేయును.

అవ॥ ప్రయాణవిషయమై కాలదిగ్భేదములచేతఁ గాకికూతకు ఫలము జెప్పుచున్నారు.

తా॥ తూర్పుమొద లీశాన్యమువరకు నెనిమిదిదిక్కులయందు గాకులు సూర్యోదయముమొదల స్తమానమువరకు నొక్కొక్క దిక్కునందు ౩॥ ఘడియల చొప్పున గుంపుగూడి కూయుచున్నవై ప్రయాణాదులకుఁబోవువారికి దిక్కులాను రూపఫలములఁ గలుగఁజేయుగాన మదయానంతరము ౩॥ ఘడియలవరకుతూర్పున నుండిననేవి ప్రయాణకర్తకులాభమును ౩॥ ఘడియకు పిమ్మట ౩॥ ఘడియవరకు నాగ్నేయంబుననుండెనేని శత్రునాశనమును దక్షిణంబుననుండెనేని బంధులాభమును నైర్ఋతిదిక్కునందుండెనేనిధనమునుపశ్చిమంబుపవర్షమును, వాయవ్యమునసర్వము; నుదిగ్దిక్కుననుండెనేనిప్రాణహానిఈశాన్యంబుననుండెనేనియల్పభయమునునీక్రమం బున ఫలముల నిచ్చుననియుఁగాకమైధునదర్శనమాయెనేనితప్పక వ్యాధికరంబగును

ప్రతిప్రయాణలక్షణము ౨౧౨

శ్లో॥ లక్ష్మీలక్షణలక్షితక్షితిపతి క్షీరేక్షుదండేక్షణం ।
పక్షిస్వామిమహోక్షపక్షికులకక్షౌద్రాక్షతప్రేక్షణమ్ ।
రుద్రాక్షక్షితిపాలకోపకరణం క్ష్మాదేవయుగ్మేక్షణం ।
క్షిప్రం క్షేమకరం ప్రయాణసమయే యాతుశ్చసుక్షేత్రదమ్॥

టీక॥ లక్ష్మీలక్షణలక్షితక్షితిపతిక్షీరేక్షుదండేక్షణం - లక్ష్మీలక్షణక్షిత - లక్ష్మిచిహ్నములగల; క్షితిపతి-రాజుయొక్క; క్షీర-పాలయొక్క; ఇక్షుదండ-చెరుకుగడయొక్క; ఈక్షణం-చూచుట; పక్షిస్వామి- గరుత్మంతునియొక్క మహోక్ష - వృషభముయొక్క; పక్షికులక - పక్షిసమూహముయొక్క; క్షౌద్ర - తేనెయొక్క అక్షత-అక్షతలయొక్క; ప్రేక్షణం-చూచుటయు; రుద్రాక్ష - రుద్రాక్షముయొక్క; క్షితిపాలకోపకరణ- రాజచిహ్నములయొక్క; క్ష్మాదేవయుగ్మ - బ్రాహ్మణద్వయము యొక్క; ఈక్షణం చూచుట; ప్రయాణసమయే- ప్రయాణకాలమందు యాతుః - ప్రయాణమగువానికి; క్షేమకరం-క్షేమమునుచేయునదిన్ని సుక్షేత్రద- మంచిభూమి లాభమునుజేయును;

అవ॥ మరల శుభశకునములఁ జెప్పుచున్నాఁడు

తా॥ లక్ష్మిచిహ్నంబులగు ఛత్రచామరాందోళికాదులచేఁ బ్రకాశించుచునన భూపాలుఁడు పాలు చెరకుగడలు; గరుడపక్షి; వృషభము; పక్షులసమూహము; తేనె; అక్షతలు; రుద్రాక్షలు; ఛత్రచామరాందోళికాదులు ఇద్దరుబ్రాహ్మణులు వీనిదర్శనము ప్రయాణసమయంబువగలిగెనేని ప్రయాణకర్తకు క్షేమమును భూలాభమును గలుగునని తా॥

మఱికొకశుభశకునములు శ్లో॥ ౨౧౩

శ్లో॥ వేశ్యాసుంగళ ఘోషవాక్యకుసుమచ్ఛత్రప్రదీప్తానల ।
స్నిగ్ధాన్నాంబుజరత్నశుభ్రవసనస్త్రీమద్యభాండధ్వజాః ।
గోవేదధ్వనిలాజపూర్ణకలశశ్రోత్రానుకూలస్వన
ద్రవ్యాజ్యాంబుచరాః ప్రయాణసమయేదృష్టాస్సుఖార్థాన్నదా

టీక॥ వేశ్యా-భోగముది; మంగళఘోష - మద్దెలమొదలగుమంగళవాయిద్యములు; వాక్య-మంగళవాక్యములు; కుసుమ-పుష్పము; ఛత్రం-గొడుగు; ప్రదీప్తానల-మండునగ్ని; స్నిగ్ధాన్న-వరన్నము; అంబుజ-పద్మములు రత్న - రత్నములు శుభ్రవసన-దెల్లనిపట్టములు స్త్రీ-పుణ్యస్త్రీ; మద్యభాండ - కల్లుకుండలు. ధ్వజాః - జెండాలు; గో-ఆవులు; వేదధ్వని-వేదఘోష; లాజ-పేలాలు; పూర్ణకలశ - పూర్ణకలశము శ్రోత్రానుకూలస్వనః-చెవులకింపగు వీణాదిధ్వనులు ద్రవ్య-మంగళద్రవ్యములు; ఆజ్య-నెయ్యి, అంబుచరాః-చేపలు, ప్రయాణసమయే ప్రయాణకాలమందు దృష్టాః-చూడబడినవగుచు;సుఖార్థాన్నదాః-సుఖమునుధనములన్నమునిచ్చుచున్నవి

తా॥ వేశ్యస్త్రీ మద్దెల మొదలగువానిధ్వనులు- మంగళవాక్యశ్రవణమునువాసనగలపుష్పములు; గొడుగు;అగ్నిజ్వాలలు;నన్నబియ్యపన్నము;కమలములుముత్యములు ప్రవాళాదులు శుభ్రముగా నుదకబడినవస్త్రములు ముత్తైదువ సారాయి కుండలు; పెక్కెములు; పశువులు; వేదఘోషము; పేలాలు, పూర్ణకలశములు శ్రోత్రానందకరంబగుధ్వనులనగాశవప్రతిపాదకకథలు మంగళద్రవ్యములునెయ్యిమత్స్యములివి మొదలయిన వానియొక్క దర్శనము ప్రయాణము కాలమందాయెనేనిసుఖమును ధనమునిష్టాన్నము గలుగునని తా॥

శ్లో॥ పుణ్యస్త్రీ పురుషాన్వితా స్వపురతః పుత్రాన్వితావాగతా,
చైవం గోమృగభృంగవానరకరుశ్వాశ్వాండజాభోగదాః
యద్యాత్రాహగతిః ప్రయాత్రసుఖకృత్పత్నీసుపుత్రార్థదా
సర్వం వస్తుసితంశుభంయదిభవేత్కృష్ణంతునప్రాయశః ॥

టీక॥ పుణ్యస్త్రీ - ముత్తైదువ పురుషాన్విత - తనపురుషునితోఁ గూడియైనను; పుత్రాన్విత - పుత్రునితోఁగూడియైనను; స్వపురతః — ప్రయాణమగువానిముందు అగతా-వచ్చినను; ఏవం—ఇట్లు; గోమృగ-గవయమృగముభృంగ-తుమ్మెద వానర - కోతి; కరు మృగము; శ్వా - కుక్క అశ్వ-గుఱ్ఱములు అండజాః-పక్షులు

భోగదాః-భోగమునిచ్చునవి, ఉద్వాహగతిః యది-వివాహప్రయాణమైనచో, ప్రియాతృసుఖకృత్ - వెళ్ళువానికి సుఖమునుచేయును, పత్నీసుపుత్రార్థదా-భార్యను మంచి పుత్రులను ధనమునిచ్చును. [అనఁగా వివాహమందుమంచిదనుట]

తా॥ ముత్తైదువు పెనిమిటితోఁ గాని పుత్రులతోఁగాని కూడి ప్రయాణము పోవువారికి నెదురుగవచ్చినను గురుపోతు, తుమ్మెదలు, కోతులు, తురువను మృగము, శునకము, అశ్వము, పక్షులివి యెదురుగావచ్చినను సుఖకరంబనియు వివాహమునకుఁ బోవువారై వచ్చుచున్నను లెదురైనేవి పత్నీసుపుత్రార్థప్రదులగుదురని యును ముఖ్యం బేమనినఁ బైనముపోవువేళ తెల్లటివస్తు వగువడెనెని శుభకరమని నల్లటి వస్తువున శుభకరంబని తా॥

అశుభశకునములు ౨౧౫

శ్లో॥ జంతూనాం శ్రుతితాడనేవతి తయోర్యుద్ధే క్షుతేరోదనే
క్రోధే పాదవిషాణపుచ్ఛదశనే దంతక్షతే మైథునే ।
ప్రస్రావేఽపిచ బంధనే స్వపురతో దృష్టేచ కోలాహలే ।
ప్రాణత్యాగనిరోధనార్తి సమయేహానిః ప్రయాతుర్భవేత్ ॥

టీక॥ జంతూనాం—ఏజంతువుయొక్కైనా, శ్రుతితాడనేవతి — చెవులుతాడించుట కలుగగాను, తయోః-ఆజంతువులకు, యుద్ధే-యుద్ధముకలుగగా, క్షుతే-తుమ్ము కలుగగా, రోదనే - దుఃఖముకలుగగా, క్రోధే-కోపముకలుగగా, పాదవిషాణపుచ్ఛదశనే - పాదములయొక్క కొమ్ములయొక్క తోకయొక్క తెగడము కలుగగా, దంతక్షతే-పండ్లూడగాను, మైథునే-మైథునమందు,ప్రస్రావే-మూత్రముమవదలుట యందు, బంధనే—నిర్బంధపెట్టుకాలమందు, స్వపురతః-ప్రయాణమగువానిముందు, కోలహలే -గల్లంతు, దృష్టే - చూడఁబడుచుండఁగా, ప్రాణత్యాగ — ప్రాణముమవదలుగ, నిరోధన-నిర్బంధకాలమందు, ఆర్తి-పీడాకాలమందు, సమయే - ఈసమయములందు, ప్రయాతుః-ప్రయాణమగువానికిః హానిః-చెడుపుః భవేత్-కలుగును.

అవ. అశుభశకునములఁ జెప్పుచున్నాడు.

తా॥ గమనకాలమందేజంతువు గాని చెవులుతాడించినను రెండుజంతువులకు బరస్పరకలహము గలిగినను నేజంతువుయొక్కకొమ్ములుః పాదములుః పుచ్ఛములు దంతములుః విరిగిపడినను మైథునముగాని యేజంతువుల మూత్రపురీషోత్సర్జనము గాని ఏజంతువునైన నరికట్టుటగాని నండడిగాని ప్రాణాపాయముగాని యొకానొక జంతువు నిర్బంధముగాని పీడించుటగాని ప్రయాణముపోవు జనులకెదురుగలిగినేని యాజనునకు హానికలుగునని తా॥

మఱియొక అశుభశకునములు శ్లో॥ ౨౧౩

శ్లో॥ వస్త్రాదిస్ఖలనే దురుక్తిసమయే గర్తాదిపాతే భయే ।
స్తంభాద్యైరపి ఘాతనే కృతశనౌ రోగాన్వితేవా తథా ।
భుక్త్వా హేజన గమ్యతా మితి జనై ర్నిర్బంధహస్తగ్రహే ।
ప్రత్యాహ్వానవిధౌ ప్రయాణసమయేరోగః ప్రయాతుర్భవేత్ ॥

టీక॥ వస్త్రాదిస్ఖలనే-పొరపాటున వస్త్రపుస్తకాదులుజారినను, [అదిశబ్దముచే తనవస్తువేకైనను పరేతునియభిప్రాయము] దురుక్తిసమయే-దుష్టవాక్యములు వినుకాలమందును, గర్తాదిపాతే-తానుఁగోతియందుపడినను, ఆశబ్దమునిమ్నోన్నతమును తెలుపును] భయే-భయంకరమగు వస్తువునుచూచినప్పుడు,స్తంభాద్యైరపి-స్తంభము మొదలగువానిచే, ఘాతనే - దెబ్బతలుగుచుండగాను, కృశతనౌ—దేహము చిక్కియుండగాను, రోగన్వితే — రోగముకలిగియుండగాను, తథా- అట్లు, హేజన-ఓజమఁడా, భుక్త్వా - భుజించి, గమ్యతాం - వెళ్ళుగాక, ఇతి—ఈలాగున, జనై-జనులచేత, నిర్బంధహస్తగ్రహే-బలవంతముగాచేయిపట్టినను, ప్రయాణసమయే-ప్రయాణకాలమందు, ప్రత్యాహ్వానవిధౌ-తిరిగిపిలిచినను, ప్రయాతుః-ప్రయాణమగువానికి రోగః-రోగము, భవేత్-కలుగును.

తా॥ గమనేచ్ఛగల పురుషులకుఁ బ్రమాదముచే స్వకీయమగు వస్త్రపుస్తకాదులుజారిపడుట దుర్వాక్యోచ్చారణకాలము తాముపల్లములందు జారిపడుట స్తంభాదులచే గొట్టువడుట శరీరము మిక్కిలి కృశించియుండుట రోగవతులైయుండుట ఓ జనుఁడా భోజనముచేసి వెళ్లుమా యని నిర్బంధముచేయుట ఓజనుఁడాయొకమాట వినిపోవలెననిపిలుమట యిట్టిదుష్టశకునములు గలుగుచుండగా ప్రయాణమువెళ్లరేని రోగవంతులగుదురని తా॥

ప్రయాణమునకు మృత్యుశకునములు శ్లో॥ ౨౧౭

శ్లో॥ ఉన్మత్తాంధవిరూపపంగుజటిలవ్యాత్యన్వితాభ్యంగయు ,
క్ష్మాంశ్చ కర్పిజముక్తకేశవిధవానగ్నక్షుధాపీడితాః ।
పాఖండాప్రియషండముండజడవాక్కుండప్రచండాయుధాః ,
ప్రాయః ప్రాణహరాః ప్రయాణసమయేసందృష్టమాత్రాఃపథి ॥

టీక॥ ఉన్మత్త - పిచ్చివారలు, అంత -గ్రుడ్డివారు, విరూప-వికారరూపము గలవారలు, పంగు-కుంటివారు, జటిల-జడలుధరించినవారు, వ్యాత్యన్విత-రోగము

గలవారు, అభ్యంగయుక్ - తలంటుకొనిసాన్నముచేయనివారు, ఖంజః- పాదశక్తి లేనివారు, ఏకద్విజ-ఒకబ్రాహ్మణుఁడు, ముక్తకేశః- జుట్టువిరియబోసుకున్నవారు విధవా- పెనిమిటిలేనిస్త్రీ, నగ్న – వస్త్రముగట్టనివారు, క్షుధాపీడితాః - ఆకలిగలిగిన వారు, పాఖండాః-వేదోక్తకర్మను నిషేధించువారు, అప్రియ-శత్రువులు, షండ– నపుంసకులు, ముండాః - అప్పుడు క్షౌరముచేయించుకున్నవారు, జడవాక్–స్ఫుట వాక్యములు లేనివారు, కుండ-జారత్వమువల్ల కలిగినవారు; ప్రచండాయుధాః - తీక్ష్ణ యుధము ధరించువారు; ప్రయాణసమయే-ప్రయాణకాలమందు; పథి–మార్గమందు దృష్టమాత్రాః–చూడబడిన వారలగుచునే; ప్రాయః-తఱచుగా; ప్రాణహరాః– ప్రాణములతీయుదురు.

తా॥ మత్తుఁడు అంధకుఁడుఉగ్రరూపి కుంటికాలుగలవాఁడు జడలుధరించిన వాఁడు రోగినూనెనొంటరాచుకొని సాన్నముచేయనివాఁడు వక్రాంగుఁడు ఒంటి బ్రాహ్మణుడు వెండ్రుకలు విరియబోసుకున్నజనుడు విధవస్త్రీదిగంబరుడు దప్పి గొన్నమనుష్యుడు పాషండులుశత్రువులు; తత్కాలమందుక్షౌరము జేసుకొన్న పురు షుడు; నపుంసకుడు; నత్తివాఁడు; తండ్రియుండగా జారునివలనఁ బుట్టినవాఁడు తీక్ష్ణయుధముల ధరించినవాడు ఈ చెప్పబడిన వారిదర్శనములు ప్రయాణసమయ మున కలిగినేని మృత్యుప్రదములని తా॥

శ్లో॥ చర్మాఙ్గారతృణాస్థిపంకలవణవ్యాధీక్షణం భీతిదం ।
గోధాసర్పబిడాలకుబ్జశశకవ్యాఘ్రేక్షణం మృత్యుదమ్ ।
వంధ్యాసూకరతైలతక్రయతిరాడ్భస్మేక్షణం హానిదం ।
కార్పాసేంధనరిక్తభాండతుషకాన్ పశ్యన్నయాత్రాం వ్రజేత్

టీక॥ చర్మ - తోలున్ను; అంగార - బొగ్గు; తృణ–గడ్డి; అస్థి- యెముక; పంక-బురద; లవణ-ఉప్పు; వ్యాధ-వల్లెవాడు; ఏతాన్-వీర్లను; ఈక్షణం-చూచుట; భీతిదం - భయముచేయును; గోధా-ఉడుము; సర్ప-పాము; బిడాల-పిల్లి; కుబ్జ-పొట్టి వాడు; శశక-చెవులపిల్లి; వ్యాఘ్ర-పెద్దపులి; ఏతాన్-వీర్లను; ఈక్షణం - చూచుట; మృత్యుదం-మరణముచేయును; వంధ్యా-గొడ్రాలు; సూకర - పంది; తైల-మానె; తక్ర-చల్ల; యతిరాట్ - సన్యాసి; భస్మ - విభూతి; ఏతాన్ - వీర్లను; ఈక్షణం- చూచుట; హానిదం- హానిచేయును; కార్పాస–దూది; ఇంధన-కట్టెలు; రిక్తభాండ -వట్టికుండ; తుషకాన్-పొల్లులను; పశ్యన్-చూచుచు; యాత్రాం - ప్రయాణమును, వ్రజేత్-చేయఁగూడదనుట.

తా॥ చర్మములు; జొగ్గులు; తృణము; యెముకలు; అడుసు; లవణము; ఒకానొకకిరాతుడు వీనియొక్క దర్శనము ప్రయాణవిషయమై భయంకరమనియును; ఉడుము; సర్పము; పిల్లి; కుబ్జుఁడు; కుంటేలు; పెద్దపులి వీనిదర్శనములు మృత్యుప్రదములని; గొడ్డురాలు; పందెనూనె; మజ్జిగ; యతీశ్వరుఁడు; విభూతివీనియొక్క దర్శనము నిష్టప్రదమని; ప్రత్తి; యెండుకట్టెలు; రిక్తభాండములుమక మొదలగు వస్తువులఁజూచుచు పైనముఖోఁగూడదని తా॥

శ్లో॥ భల్లూకద్విజరాజవానరరుతం తద్దర్శనం వాశుభం ।
తేషాం కీర్తన మార్తికృచ్చ గమనే దుష్టస్మృతి ర్భీతిదా ।
యాతు ర్మృత్యుకరం కపోతవచనం ప్రోక్తం వివాహేచయత్
జ్ఞేయం తత్సకలం త్విహైవ గమనేచాకాలవృష్ట్యాదికమ్॥౨౧౯

టీక॥ భల్లూకము - ఎలుగబంటి; ద్విజరాజ - గరుత్మంతుడు; వానర-కోతి; ఏతేషాం-వీర్లయొక్క; రుతం-కూతయు; తద్దర్శనంవా-వానివిచూచుటైనా; అశుభం-మంచిదికాదు; తేషాం-వానియొక్క; కీర్తనం-స్మరించుట; గమనే-ప్రయాణమందు ఆర్తికృత్-పీడనుజేయును; దుష్టస్మృతి - సర్పాదిదుష్టజంతుస్మరణ; భీతిదా-భయంకరము; కపోతవచనం - పావురపుకూత; మాతు- తల్లికి; మృత్యుకరం-మరణము జేయును; వివాహే-వివాహమందు; యత్-యేది; ప్రోక్తం - చెప్పబడినదో; తత్-ఆ; అకాలవృష్ట్యాదికం - అకాలవృష్టిమొదలగు; సకలం-సమస్తము; ఇహ-ఈ; గమనేచ-ప్రయాణమందున్ను; జ్ఞేయం-తెలియఁదగినది.

తా॥ ఎలుఁగుగొడ్డు, గరుడపక్షి; కోఁతి వీనిధ్వని భల్లూకవానరముల దర్శనము స్మరణమును; పీడాకారమని దుష్టస్మరణమనఁగా సర్పాదులస్మరణము భయప్రదమనియు; పావురాతికూఁత మృత్యుప్రదమని మఱియు వివాహవిషయమై విషేధింపఁబడిన యకాలవృష్ట్యాదికము ప్రయాణమందు నిషిద్ధంబులని తా॥

శకునస్వరూపనిర్ణయము ౨౨౦

శ్లో॥ ప్రాగుక్తాం త్సకలైకవింశతిమహాదోషా న్విసృజ్యాన్యతో।
యల్లగ్నంచ గుణాధికం యది భవేత్సాహ్యంసదోషాధికమ్॥
నోక్తావిస్తరభీతిశ్చ బహవో దోషా గుణాస్సంతితే ।
కించిద్వస్తు నిరూపితంచ గమనే శాస్త్రేషు సారాత్మకమ్ ॥

టీక॥ ప్రాగుక్తా-పూర్వమువివాహప్రకరణమందుచెప్పిన, ఆతిరైకవింశతి మహాదోషాః-సమస్తమగునేకవింశతిమహాదోషములను, విసృజ్య-వదలి,అన్యతః - మఱియొకలగ్నమువల్ల, యత్-యే, లగ్నం—లగ్నము,గుణాధికం—అధికగుణములు గలది, భవేద్యది-ఐనచో: తత్-ఆ, లగ్నం-లగ్నము, గ్రాహ్యం-స్వీకరింపతగినది, దోషాధికం—అధికదోషములుగలది, న-గ్రహించఁతగినదిగాదు,బహవః-అనేకము గు దోషా-దోషములు, గుణాః-గుణములు, సంతి-కలవు: తే-ఆగుణదోషములు;విస్తర భీతితః-గ్రంథము పెరుగు ననుభయముచే: నోక్తాః—చెప్పఁబడుటలేదు: శాస్త్రేషు, శాస్త్రములయందు: సారాత్మకం-సారమగు: కించిత్-కొంచెము: వస్తు—పదార్థము- గమనే—ప్రయాణమందు: నిరూపితం—చెప్పఁబడినది,

అవ॥ శకునస్వరూపమును నిశ్చయించుచున్నాఁడు.

తా॥ వివాహప్రకరణమందుఁ జెప్పబడియున్న యేకవింశతిమహాదోషము లను విడిచి ప్రయాణమునకు లగ్నవిమర్శచేయునెడల నేలగ్నము గుణాధికమో యట్టి లగ్నము గ్రాహ్యమనియు దోషాధికలగ్న మగ్రాహ్యమనియు విమర్శచేయు నెడల గుణములు దోషములు ననేకములుగానుండుటవలనగ్రంథవిస్తరభీతిచేనవియున్నియు జెప్పబడలేదనియు బ్రయాణవిషయమై శాస్త్రములయందు సారభూతమగు కించి ద్వస్తువు నాచేతననగా గాలామృతగారుచేత బ్రతిపాదింపబడెనని తా॥

అవసరప్రయాణమునకు ఫలములు

శ్లో॥ విప్రాది శ్శయనాన్న పానవిభవాం త్సంపూర్ణలక్ష్మీంమహీం
రత్నస్త్రీపశుధాన్యయోపిజయాన్ లబ్ధ్వా స్వధామాప్నుయాత్
ఏతేషా మధికా ప్రయాణసమయే శుద్ధిప్రయాణే స్థితిచే ।
త్సర్వేషా మధికైవ యానసమయే శ్రీవేంకటేశస్మృతిః॥౨౦౧

టీక॥ మంచిలగ్నమునప్రయాణమైన:విప్రాదిః-బ్రాహ్మణులమొదలు నాల్గు వర్ణములవారు:శయన—శయ్యాసుఖమును:అన్న-మంచిఅన్నమును:పాన-మంచిపాన మును: విభవాన్—ఐశ్వర్యమును: సంపూర్ణలక్ష్మీం—పూర్ణసంపత్తును: మహీం - భూ లాభమును: రత్న-రత్నములను: స్త్రీ—స్త్రీని: పశు-పశువును: ధాన్య — ధాన్యమును; విజయాన్-జయమును: లబ్ధ్వా-పొంది: స్వధామ -తనగృహమును పునః - తిరుగ: ఆప్నుయాత్-పొందును: ఏతేషాం-ఈలగ్నశుద్ధిమొదలగువాట్లకుప్రయాణే - ప్రయా ణమందు:ప్రయాత్మమనసః-ప్రయాణమగువానిమనస్సునకు:శుద్ధిః:శుద్ధి: అస్తిచేత్ ఉన్నచో: అధికా-ఎక్కువైనది: సర్వేషాం - సమస్తమగువారికి: యానసమయే -

ప్రయాణకాలమందు, శ్రీవేంకటేశస్మృతిః- వేంకటేశ్వరస్మరణ, [అనఁగా నిష్టదేవతా స్మరణ] అధికైవ - ఎక్కువమంచిదని యభిప్రాయము.

అవ॥ అలయుక్తము ముఖ్యలగ్నాదులయందుఁ బైనముపోవువారికి ఫలముల జెప్పుచున్నాఁడు

తా॥ బ్రాహ్మణ క్షత్రియవైశ్యశూద్రులకుఁ బూర్వోక్తక్రమంబుగ బైనము పోవుటకుశుభముహూర్తముసంభవించిపైనముపెట్టిరేని, శయనాన్నపానములనుబంధైశ్వర్యమును:భూలాభమును:రత్నమౌక్తికమణిప్రవాళాదులను,స్త్రీ,పశుధాన్యవాహనములను బొంది యత్యంతసౌఖ్యంబులతో మరల స్వగృహమును బొందుదురనియు శుభలగ్నము మొదలగు నన్నిటికంటెఁబైనముపోయెడివారికి నెప్పుడుశుభముహూర్తమని నిశ్చయమనస్సుకలుగునో యట్టిముహూర్తమధికంబనిమాండవ్యమహర్షిమతము నవలంబించిగ్రంథకర్తచేఁ జెప్పఁబడినదనియును మఱియు ముఖ్యముగ నిష్టదేవతా స్మరణచేసి ప్రయాణమువెళ్ళిరేని సమస్తకార్యములు నెఱవేఱునని తా॥

ప్రయాణంబున రాజున కాశీర్వాదఫలము

శ్లో॥ ఏవం సత్సమయే వ్రజన్నరపతి స్సంత్యక్తకేశాంబరః।
ప్రాణస్యందనశస్త్రనాగతురగాన్ కృత్వా త్రిణాస్యానరీన్ ।
కృత్వేచ్ఛాంసకులాంగనాసు విజయాం దత్వాభయం ప్రాణినాం ।
దగ్ధ్వా శత్రుపురాణి శత్రుకమలాం హృత్వా పురీం స్వాం విశేత్

టీక॥ ఏవం—ఇట్లు; సత్సమయే-మంచిసమయమందు,నరపతిః,రాజువ్రజన్-ప్రయాణమగుచు; అరీన్—శత్రువులను;సంత్యక్త—విడువఁబడిన,కేశ-జుట్టు, అంబర వస్త్రములు, ప్రాణ-ప్రాణములు, స్యందన-రథములు: శస్త్ర - శస్త్రములు: నాగ - యేనుగులు, తురగాన్-గుఱ్ఱములుఁగలవానిగాను, తృణాస్యాన్-గడ్డికరచువానిగాను, కృత్వా—చేసి, కులాంగనాసు—పతివ్రతాస్త్రీలయందు, విజయాం-జయసంబంధమగు, ఇచ్ఛాం-ఇచ్ఛను, సకృత్వా-చేయక, ప్రాణినాం—ప్రాణులకు, అభయం - నిర్భయమును, దత్వా-ఇచ్చి, శత్రుపురాణి—శత్రుపట్టణములు, దగ్ధ్వా-తగలపెట్టి, శత్రుకమలాం—శత్రులక్ష్మిని. హృత్వా—అపహరించి; స్వాం—తనయొక్కపురీం-పట్టణమును విశేత్—ప్రవేశించును.

అవ॥ శుభలగ్నమందు బ్రయాణముపోయువరాజున కాశీర్వాద రూపముచే విశేషఫలమును జెప్పుచున్నాడు

తా॥ పూర్వోక్తక్రమంబుగ శుభలగ్నమందుబయనముపోయిన ప్రభువు తన శత్రువులను విడువఁబడినతలవెండ్రుకలు; వస్త్రములు; ప్రాణములు, రథములు; శస్త్రములు; గజములు; గుర్రములుగలవారలగానుకరవఁబడినతృణముగల ముఖము గలవారగానుఅనగా శరణాగతులనుగాజేసి శత్రురాజస్త్రీలయిందాశక్తియుంచకనచ్చటనుండు ప్రాణులకభయమునిచ్చి శత్రుపట్టణముల తహించి శత్రులక్ష్మివియువహరించి యత్యంతానంద భరితుఁడై మరల తనపట్టణముఁజేరునని తా॥

ప్రతిప్రయాణలక్షణము ౨౨౩

శ్లో॥ యాత్రాలగ్నగతేఽబ్దఏవ రవిజే సూర్యే తదర్ధం దినం ।
శీతాంశౌ త్రిదినం కుజే శశిసుతే మాసద్వయంవాక్పతౌ।
మాసం దైత్యగురౌచ పక్ష మథవా దృష్టే విలగ్నేగ్రహైః।
సంఖ్యాయాః పతితస్సమేష్యతి పున స్స్వస్థాన మాప్తార్థవాన్ ॥

టీక॥ రవిజే-శని యాత్రాలగ్నగతే - ప్రయాణలగ్నమందుఁతగా; అబ్దఏవ సంవత్సరమున్ను; సూర్యే-సూర్యుఁడు లగ్నమందుండఁగా తదర్ధం అనంవత్సరము అలో సగము అఱుమాసమున్ను; శీతాంశౌ-చంద్రుఁడుండఁగా; దినం—ఒకదినము; కుజే-కుజుఁడున్న. త్రిదినం—మూడుదినములు; శశిసుతే బుధుఁడున్న;మాసద్వయం రెండుమాసములు; వాక్పతౌ—బృహస్పతియున్న; మాసః-ఒకమాసము;దైత్యగురౌ-శుక్రుఁడుండిన; పక్షః-పక్షమున్ను; అథవా—లేక; విలగ్నే - లగ్నము; గ్రహైః - ఈగ్రహములచే; దృష్టే—చూడబడినను; సంఖ్యాయాః-సంఖ్యకు; పతితః- పిమ్మట పునః-తిరుగ- ఆప్తార్థవాన్ ధనమునుపొందినవాడై; స్వస్థానం - తనయిల్లును; సమేష్యతి-చేరగలడు

అవ॥ ఉక్తలగ్నమందు వెళ్ళినప్రయాణకర్త మరల వచ్చుటకుగాలనిర్ణయమును జెప్పుచున్నాడు.

తా॥ శనైశ్చరుడు ప్రయాణలగ్నగతుడై యుండెనేని ప్రయాణకర్తయొక్క సంవత్సరమునకు పిమ్మట మరల స్వస్థానముజేరుననియు సూర్యుడులగ్నగతుడై యుండెనేని అఱుమాసములకుపిమ్మటను చంద్రుడుండెనేని నొకదివసమునకుపిమ్మటను అంగారకుడు లగ్నగతుడైయుండెనేని మూడుదివసములకు పిమ్మట బుధుడుండెనేనిరెండుమాసములకుపిమ్మటనుబృహస్పతియుండెనేనిమాసానంతరమందుమరల్చుండెనేని యొకపక్షమనగా ౧౫ దివసములకు పిమ్మటనుప్రయాణకర్తఇష్ట

సిద్ధిని బొందినవాడై స్వస్థానమును చేరుననియు నీచెప్పబడిన శన్యాదిగ్రహములచే ప్రయాణలగ్నముచూడబడుచుండిన ముక్తక్రమంబుననే వానికి ఫలంబుల నెఱుంగవలయునని తా॥

మఱియొక ప్రయాణలక్షణము ౨౦౪౪

శ్లో॥ మందాదిగ్రహకాలఏవ గదితో యాత్రాదిలగ్నే క్రమా ।
దేకద్వీత్రిగుణ శ్చరస్థిరగృహే స్యాద్విస్వభావాభిధే ।
యాత్రాలగ్న చరాదిభాగసహితే ష్వర్కాద్యదిక్షేషునా ।
స్యాదేవం ప్రతియాన ముక్తగమనంనిశ్చిత్య యాత్రాం వ్రజేత్

టీక॥ యాత్రాలగ్నే—ప్రయాణలగ్నము; చరస్థిరగృహే - చరస్థిరములైనను ద్విస్వభావాభిధే-ద్విస్వభావమైను, క్రమాత్-క్రమముగా, ఏకద్వీత్రిగుణః — ఒకటి రెండుమూడురెట్లే, స్యాత్-అగును; అర్కాద్యదిక్షేషు— శనిమొదలగు గ్రహములు యాత్రాలగ్నచరాదిభాగసహితేషు - ప్రయాణలగ్నముయొక్క చరస్థిరద్విస్వభావ భాగం యందున్నవారగుచుండగా, ఏవం - ఈరీతిగానే, స్యాత్ - అగును, ఉక్త గమనం-చెప్పబడిన గమనముగల. ప్రతియానం-తిరుగమనమును; ఏవం - ఇట్లు నిశ్చిత్య-నిశ్చయించి, యాత్రాం—యాత్రను, వ్రజేత్ వెళ్లవలయును

అవ॥ ఈశ్లోకమున కొకవిశేషమును జెప్పుచున్నారు

తా॥ ప్రయాణలగ్నము, చరము,స్థిరము,ద్విస్వభావమనెడుత్రివిధనామాన్వితముగానుండెనేని పూర్వశ్లోకమం జెప్పబడియున్న క్రమంబుగ శన్యాదిగ్రహముల యొక్క కాలనిర్ణయము ఏకద్వీత్రిగుణంబగుననగాప్రయాణలగ్నముచరమైయుండి అట్టిలగ్నమందు శనైశ్చరుఁడుండెనేనిప్రయాణకర్తమఱలవచ్చుటకునొకసంవత్సర మవధియగు స్థిరమైయుండెనేని రెండుసంవత్సరములవధియనియుద్విస్వభావమయ్యెనేని మూడు సంవత్సరము లవధియనియు శేషించినగ్రహములకుగాలనిర్ణయమిత్తె అంగుననే యెఱుంగదగిన దనియు నిదియునుగాక ఈచెప్పబడినశన్యాదిగ్రహములు ప్రయాణలగ్నస్థములగు చరస్థిరద్విస్వభావాంశల బొందియుండినమప్రయాణకర్తస్వస్థానమునకు మరలవచ్చుటకు గాలనిర్ణయమును పూర్వోక్తక్రమమునే తెలిసికొని పైనము బోవలయునని తా॥

యోగాంతర ఫలము ౨౦౫౫

శ్లో॥ యాత్రాలగ్నగతో గ్రహః ప్రథమతః పశ్చాత్సవక్రీభవే ।

తల్లగ్నేశ్వరఏవవా గమనదిక్పతోఽపి వక్రీయది ।
యాతు ర్జన్మవిలగ్న రాస్యధిపతి ర్వక్రం గత స్తద్దశా ।
ధీశో వా బలయుక్త ఏవ స్వభవనం భూయః ప్రయాతా ప్యతి॥

టీక॥ యాత్రాలగ్నగతః-ప్రయాణలగ్నమునుబొందిన, గ్రహః-గ్రహము, ప్రథమతః-ప్రయాణకాలమందు, ఋజుగతిః-చక్కనిగమనముగలవాడై, పశ్చాత్-పిమ్మట, సః-ఆగ్రహమే, వక్రీ-వక్రముఁగలవాడు, భవేద్యది-అయినచో, చో-లేక తల్లగ్నేశ్వరఏవ-ఆప్రయాణలగ్నాధిపతియైనను, గమదిక్పతోపి-ప్రయాణదిగధిపుడైనను,వక్రీ-వక్రముఁగలవాడు, భవేద్యది-ఐనచో, వా-లేక, యాతుః-ప్రయాణమగువానికి, జన్మవిలగ్న రాశ్యధిపతిః-జన్మలగ్నరాశియొక్కయధిపతి,వక్రీం-వక్రమును గతోయది-పొందినను, తద్దశాధీశః - గమనమగువానియొక్కదశానాథుఁడు, బలయుక్తవా-స్థానాదిషడ్బలములుఁగలవాడైనను, వక్రీ-వక్రముఁగలవాఁడును॥ భవతి యది-ఐనచో, యాత్రా-ప్రయాణమువెళ్ళువాడు, భూయః-తిరిగి, స్వభవనం-తన యిల్లును, ఏష్యతి-చేరెడివాడు.

అవ. యోగాంతరములను జెప్పుచున్నాఁడు.

తా॥ నవగ్రహములలో నేగ్రహముగాని ముందుప్రయాణలగ్నమున ఋజుగతుఁడై యుండి ప్రయాణకర్త పైనముపొయినపిమ్మట వక్రించినను,లేకప్రయాణలగ్నాధిపతి వక్రగతుఁడైనను, లేకతానేదిక్కును గూర్చిపైనముపోదలచియున్నదో యాదిక్కధిపతి వక్రగతుఁడై యుండినను,ప్రయాణకర్తయొక్కజన్మలగ్నాధిపతివక్రగతుడైనను, లేక ప్రయాణకర్తయొక్క దశాధిపతిస్థానాదిషడ్బలయుక్తుఁడైయుండి యెప్పుడువక్రగతుఁడగుచున్నాడోఅట్టిసమయంబుననుఁబైనముపోయినవాఁడుమరల స్వగృహమును బొందునని జ్యోతిశ్శాస్త్రవిజ్ఞునిచేత ఫలము జెప్పఁదగినదని తా॥

శ్లో॥ యాత్రాలగ్నగతోదయాంశభవనాద్యాత్రోడుపాదాంత్యగా
యాత్రాకర్తృపదాదతస్స్వరధవాయాత్రేందుభాంశాంత్యగాః
తావంతోహి వినాడికాశ్చ ఘడికాహఃపక్షమాసాస్తథా ।
ర్యావన్మధ్యనవాంశకాగతివశాత్స్యుర్యాత్రకాలావధిః॥ ౨౨॥

టీక॥ యాత్రాలగ్నగతోదయాంశభవనాత్ - యాత్రాలగ్నమందుండు మదయాంశయనుగృహమునుండి, యాత్రోడుపాదాంత్యగాః-ప్రయాణనక్షత్రముయొక్కపాదాంత్యమునుబొందినవియు, అతవా- లేక, యాత్రాకర్తృపదతః-ప్రయాణము చేయువాని జన్మనక్షత్రపాదము మొదలు, యాత్రేందుభాంశాంత్యగాః - ప్రయాణ

మగుదినముయొక్క నక్షత్రమును బొందిన, తయోః-అనెంటియొక్క, యావన్మత్య నవాంశకాః-యెన్నిమధ్యమందునవాంశములో, తావంత్యః-అన్ని, వినాడికాః-విఘడియలు, ఘటికాహఃపక్షమాసాః - ఘడియలు, రోజులు, పక్షములు, మాసములు, యాత్రకాలావధిః-ప్రయాణమగువానికి కాలవ్యవధి, స్యాత్-కలుగును.

అవ. మరల యోగాంతరములఁ జెప్పుచున్నాఁడు.

తా॥ ఉక్తక్రమంబునప్రయాణము వెళ్లినవారికి మరలవచ్చెడి నిర్ణయకాలమెద్ధియనిన, ప్రయాణలగ్నస్థనవాంశ మొదలు ప్రయాణ నక్షత్రపాదనవాంశమువరకు గాని, లేక ప్రయాణకర్తయొక్క జన్మ నక్షత్రపాదనవాంశము మొదలు ప్రయాణనక్షత్రాంశము వరకుగాని లెక్కపెట్టగా నెన్నినవాంశములగుచున్నవో అన్నివిఘడియలు,అన్ని ఘడియలు, అన్నిదినములు, అన్నిపక్షములు, అన్నిమాసములుకూడా జేర్చిన నెంతకాలమగునో అంతకాలమునకు పిమ్మట వత్తురని తా॥

శ్లో॥ యాత్రాలగ్నవవాంశపోఽస్తనిలయే స్వాంశేశ్వరో వాయదా ।
వక్రీసప్తమరాశిపోపి నవమాధీశోపి యాత్రాలయాత్ ।
తద్ద్రేక్కాణపతిః స్వకాలబలవాన్ తద్వారలగ్నేశ్వరో ।
యాతుస్స్యాత్పునరాగమస్స్వభవనంవా లేశ్వరోవా తదా॥౨౦౭

టీక॥ యాత్రాలగ్నవవాంశపః- ప్రయాణలగ్నముయొక్కనవాంశపతి, యదా యెప్పుడు, వక్రీ-వక్రగతికలవాడు, భవతి-అగుచున్నాఁడో, వా-లేక, అస్తనిలయే-ప్రయాణలగ్నమున కేడవలగ్నమందు, స్వాంశేశ్వరః-లగ్నానవాంశాధిపతి, యదా యెప్పుడు, వక్రీ-వక్రించునో,తదా-అప్పుడైనా, యాత్రాలయాత్-ప్రయాణలగ్నము కంటె, సప్తమరాశిప-సప్తమాధిపుఁడైనను, నవమాధీశోపి - నవమాధిపుఁడైనను, యదా-యెప్పుడు, వక్రీ-వక్రగతిఁగలవాడు, భవతి-అగునో, తదావా-అప్పుడైనో, తద్ద్రేక్కాణపతిః-ప్రయాణలగ్నముయొక్క ద్రేక్కాణాధిపుడు, స్వకాలబలవాన్-ప్రయాణకాలమందు బలముగలవాడై, యదా-యెప్పుడు: వక్రీ - వక్రించినవాడు: భవతి-అగునో: యద్వాలేక: తద్వారలగ్నేశ్వర-ప్రయాణాధిపుఁడైనను లగ్నాధిపుఁడైనను: స్వకాలబలవాన్- స్వకాలమందుబలముకలవాడగుచు: యదా-యెప్పుడు: వక్రీ-వక్రముగలవాడు: భవతి-అగుచున్నాఁడో: వారేశ్వరోవా-ప్రయాణవారాధిపుఁడైనా: యదా-యెప్పుడు: వక్రీ - వక్రముగలవాడు: భవతి-అగుచున్నాడో: తదా-

అప్పుడు: యాతుః-ప్రయాణమగువానికి: స్వభవనం - తనయింటినిగూర్చి: పునః-తిరిగి: ఆగమః-వచ్చుట: స్యాత్-అగును.

అవ. మరల వచ్చుటకు యోగాంతరముల జెప్పుచున్నాడు.

తా॥ ప్రయాణలగ్న నవాంశాధిపతిగాని, ప్రయాణలగ్నమునకు సప్తమలగ్న నవాంశాధిపతిగాని, సప్తమలగ్నాధిపతిగాని ప్రయాణ సమయమున ఋజుగతుఁడై యుండి యెపుడు వక్రగతుఁడగునో అప్పుడును లేక ప్రయాణలగ్న ద్రేక్కాణాధిపతి ప్రయాణకాలమందు స్థానాదిషడ్బలయుక్తుడై యుండి పిమ్మటివక్రించినను ప్రయాణవారాధిపతియుందల్లగ్నాధిపతియునుఁ దత్కాలమందు స్థానాదిషడ్బలయుక్తులై యుండి యెప్పుడు వక్రగతులగుదురో అప్పుడును ప్రయాణకర్త యొక్క జన్మవారాదిపతిగాని, జన్మలగ్నాధిపగాని, తత్కాలయందు బలయుక్తులై యుండి యెపుడు వక్రగతులగుదురో అపుడును ప్రయాణకర్త శీఘ్రముగ స్వస్థానమును జేరునని తా॥

శ్లో॥ భూత్వాగమనే ప్రవేశశకునం పశ్చాత్సమీపేపునః ।
ప్రస్థానం శకునం భవేద్యది మహాలాభః ప్రయాతుస్సదా ।
ప్రోక్తం యత్సకలం ప్రయాణశకునం వ్యస్తం ప్రవేశేశుభం ।
క్షీరాఖ్యం విహగం విహాయ నగరగ్రామప్రవేశాదిషు ॥ ౨౨౮

టీక॥ గమనే—ప్రయాణమందు, అదౌ-ముందుగా, ప్రవేశశకునం-ప్రవేశకాలముయొక్క శకునము, భూత్వా - కలిగిన, పశ్చాత్-పిదప, పునః-తిరిగి, సమీపే-సమీపమందు, [అనఁగావెంటనే] ప్రస్థానం-ప్రయాణసంబంధమైన, శకునం-శకునము, భవేద్యది-కలిగినచో, తదా - అప్పుడు, ప్రయాతుః - ప్రయాణమగువానికి, మహాలాభః-గొప్ప, లాభః-లాభము, స్యాత్-అగును, యత్-యే, ప్రయాణశకునం—ప్రయాణమునకు శకునము, ప్రోక్తం-చెప్పబడెనో, తత్—అది, ప్రవేశే-ప్రవేశమందు, వ్యత్యస్తం—విపరీతమగుచు, శుభం-మంచిది, క్షీరాఖ్యం—క్షీరమనుపేరుగల, విహగం—పక్షిశకునమును, విహాయ-వదలి నగరగ్రామప్రవేశాదిషు - పట్టణగ్రామములప్రవేశప్రయాణములయందు మంచిది.

తా॥ ప్రయాణసమయమున ముందుగాఁ బ్రవేశమునకుఁ జెప్పఁబడియున్న శకునములై పిమ్మట ప్రయాణశకునములాయెనేని ప్రయాణ

కర్తకు విశేషలాభమును పాలపక్షిదక్కఁ ప్రయాణమునకు చెప్పఁబడి యున్న శకునములు నగరాదిప్రవేశాదులయందు వ్యత్యస్తముగా నాయెనేని ముఖ్యములగుననగాఁ బ్రయాణమునకు శ్రేష్ఠములని చెప్పఁబడియున్న భారద్వాజమయూరాదిపక్షులయొక్క ప్రదక్షిణగమనము ప్రవేశమునకు శుభకరంబనియు నామగమనము శ్రేష్ఠమనియు బ్రయాణమునకు శుభకరంబని చెప్పఁబడియున్న గగుడకుక్కుటాదుల యొక్క వామగమనము ప్రవేశమం దశుభకరంబనియు ప్రదక్షిణగమనము శుభకరంబనియుఁ బాలపక్షిగమనము ప్రయాణ ప్రవేశాదులయందు వామగమనమే శ్రేష్ఠము

ప్రయాణవిషయమై విప్రాదులకు నియతఫలములు ౨౨౯

శ్లో॥ యాత్రాధిష్ణ్యగుణైర్ద్విజస్య ఫలదా సిద్ధిర్గుణైర్లగ్నజై ।
నానాయోగగతైర్నృపస్యతు విశాం సిద్ధిర్దినోత్థైర్గుణైః ।
శూద్రాణాం శకునైశ్శుభైశ్శుభఫలం యాత్రానుకూలాభవే
దన్యేషాంతు ముహూర్తశక్తిబలతస్స్యాత్కార్యసిద్ధిస్సదా ॥

టీక॥ యాత్రా-ప్రయాణము, ద్విజస్య-బ్రాహ్మణునికి, ధిష్ణ్యగుణైః-నక్షత్రగుణములచేత, ఫలదా-ఫలమునిచ్చునది, నృపస్యతు-రాజులకైతే, నానాయోగగతైః-అనేకయోగములజొందిన, లగ్నజైః - లగ్నమువల్లకలిగిన, గుణైః-గుణములచేత, సిద్ధిః-కార్యసిద్ధి, విశాం-వైశ్యులకు, దినోత్థైః-దినమువల్లపుట్టిన, గుణైః-గుణములచేత, సిద్ధిః-కార్యసిద్ధి, శూద్రాణాం-శూద్రులకు, శకునైః-శకునములచేత, శుభే-శుభశకునమగుచుండగా, శుభఫలం - మంచిఫలము, అన్యేషాం-ఇతరసంకరజాతులకు, ముహూర్తశక్తిబలతః-ముహూర్తబలమువల్ల, యాత్రా-ప్రయాణము, అనుకూలా-మంచిదగుచూ, కార్యసిద్ధిః-కార్యసిద్ధి, సదా-ఎల్లప్పుడు, స్యాత్-అగును.

అవ. ప్రయాణవిషయమైబ్రాహ్మణాదులకునియతఫలమునుజెప్పుచున్నాఁడు

తా॥ ప్రయాణసమయమున బ్రాహ్మణులకు గుణయుక్త నక్షత్రముగానుండెనేని శుభప్రదమనియు రాజులకు లగ్నయోగాదులు శ్రేష్ఠములుగా నుండెనేని యిష్టసిద్ధిప్రదమనియు వైశ్యులకు దినశుద్ధిచక్కగానుండెనేని శుభప్రదమనియు శూద్రులకు ప్రయాణకాలమందు శుభశకునములాయెనేని శ్రేయస్కరమనియు, శేషించిన జనులకు ముహూర్తబలము చక్కగానుండెనేని కార్యసిద్ధిగలుగునని తా॥

పైనముపోవుదివసమందువిడువతగినకార్యములు ౨౩౦

శ్లో॥ క్షౌరం వాక్కలహం సుదీర్ఘగమనం దైన్యం భయంవేపథుం
శోకం దుష్టసహాయ మేకగమనం విప్రత్రియం వక్రతామ్ ।
అభ్యంగం సముపోషణంచ కుటిలం త్యక్త్వాదిమేఽహ్ని వ్రజేత్
పూర్వాదృష్టవశాత్ప్రయాణశకునం యాతః శుభంవాశుభమ్

టీక॥ క్షౌరం - క్షురకర్మ; వాక్కలహం - భార్యమొదలగువారితో పోట్లాట; సుదీర్ఘగమనం- మిలితాటిగానడచుట, దైన్యం-దీనత్వము, భయం-భయమును, వేపథుం-శరీరకంపమును, దుష్టసహాయం-దుష్టులసహగమనం—ఏకగమనం — ఒంటరిగా వెళ్ళుటము;విప్రత్రియం-బ్రాహ్మణత్రయము,వక్రతాం—దూరమార్గముగావెళ్లుట లేక కొంచెము దూరము వెళ్లి తిరిగివచ్చుట, అభ్యంగం-తలంటిని, సముపోషణం-ఉపవాసముచేయుట, కుటిలం—మనోవైకల్యము, ఆదిమే—మొదటిదగు,అహ్ని-దినమందు త్యక్త్వా-వదలి, వ్రజేత్—ప్రయాణముచేయవలయును,యాతః-ప్రయాణమగువానికి పూర్వాదృష్టవశాత్-పూర్వార్జితకర్మవల్ల, ప్రయాణశకునం - ప్రయాణకాలమందు శకునము; శుభం—మంచిదైనా, అశుభంవా-చెడుదైనా, స్యాత్-కలుగును.

అవ॥ పైనముపోవుదివసమందు విడువఁదగినకార్యముల జెప్పుచున్నాఁడు-

తా॥ ప్రయాణదివసమందు క్షౌరము భార్యమొదలగువారితోఁగలహము దీర్ఘమార్గగమనము యజ్ఞాతులచేప్రాప్తమగుదైన్యము,భయము,శరీరకంపము,వ్యసనము దుర్జనులసహాయము ఏకాకిగా బయలుదేరుట బ్రాహ్మణత్రయము బయలువెళ్లడము మార్గమందు వక్రముగ నడవడము అభ్యంగస్నానము ఉపోష్యము చిత్తవైకల్యము ఇవిమొదలగుదుష్టకార్యములఁత్యజించి ప్రయాణమువెళ్లరేని జన్మాంతర పుణ్యపాప విశేషమువలన శకునములగుననఁగా పూర్వాదృష్టము శుభమైయుండెనేని శుభశకునము అశుభమైయుండెనేని యశుభశకునములు నగునని తా॥

శ్లో॥ ద్వైతీయే దివసేపి యానశకునం సమ్యగ్భవే చ్ఛోభనం ।
వ్యాళంవా శశకం వినావశకునం దైవాత్తదన్యద్భవేత్ ।
పూర్వస్మిన్ దివసేఽపి యత్ర శకునం తత్రైవ గత్వాపున ।
స్తాత్రియే దివసే వ్రజేత్పునరపిస్యాదేవయాతుస్సుఖమ్॥ ౨౩౧

టీక॥ ద్వితీయే—రెండవదగు; దివసే—దినమందు,యాశకునం— ప్రయాణశకునము, సమ్యక్—బాగుగా భవేత్యతి—అయివట్టులయిన, తదా—అప్పుడు, శోభనం —

మంగళము: స్యాత్-కలుగును, దైవాత్-దైవవశమువలన, వ్యాళం — సర్పమును, శకుంచ-చెవులపిల్లిని, వినా-విడచి, అన్యత్-మఱివక, అపశకునం— దుశ్శకునము, భవేద్యది—అయినచో, పూర్వస్మిన్దివసేపి-మొదటిదినమందు, యత్రి-ఎచ్చట, శుభశకునం-మంచిశకునము, స్యాత్-అయినచో, తత్రైవ — అచ్చటికే; గత్వా—వెళ్ళి పునః—తిరిగి, తాత్రియే—మూడవదగు, దివసే-దినమందు, వ్రజేత్—వెళ్ళవలయును. ఇట్లుచేసిన; యాతుః—ప్రయాణమగువానికి, సుఖం—సుఖము, స్యాత్-కలుగును.

అవ॥ ప్రయాణదివసమునకు రెండవదివసమందుగతిలక్షణమును జెప్పుచున్నాడు.

తా॥ రెండవదివసమందు ప్రయాణశకునములు చక్కఁగానాయెనేనిశుభకరంబనియు లేక దైవాధీనమువలన సర్పము: కుందేలు, ఇరెండు వినాగానేమియపశకునములైనన పూర్వదివసమందేప్రతేశమునకుశుభశకునములాయెనో మరలనాప్రదేశమున బొంది యాదిన మచటనేయుండిమూఁడవదివసమందుప్రయాణముఁబోయిరేని సుఖవంతులగుదురని తా॥

శ్లో॥ పూర్వకాలామృతం నామ గ్రంథః ప్రాచీననిర్మితః ।
పదచ్ఛేద పదార్థోక్తి సహితాస్యా ద్యథాక్రమమ్
మచిలీపట్టణే చల్లాలక్ష్మీనృసింహశాస్త్రిణా ।
విరచ్యతే మయాటీకా బాలానాం బోధసిద్ధయే ॥

పూర్వకాలామృతే - పంచమబిందు
స్సమాప్త

ఓమ్

పరబ్రహ్మణేనమః

పూర్వకాలామృతే

షష్ఠబిందు ప్రారంభః

...(o)...

గృహనిర్మాణయోగ్యప్రదేశము

శ్లో॥ క్షేత్రాణాం వసతి శ్శుభా కలియుగే శ్రీవేంకటేశాజ్ఞయా ।
వింధ్యాఖ్యాచలదక్షిణావనితటే శ్రీగౌతమీసన్నిధౌ ।

సంపూర్ణాధ్వరవేదశాస్త్రసహితే స్వర్గాదిభోగప్రదే ।
బ్రహ్మజ్ఞానిభిరన్వితేఽతిశుభదే ముక్తిప్రదే స్థాయినామ్ ॥

టీ॥ క్షేత్రాణాం— కాశ్యాదిక్షేత్రములలో, సంపూర్ణాధ్వరవేదశాస్త్రసహితే - సంపూర్ణ-పూర్తైన, అధ్వర- యాగములు, వేద - వేదములు, శాస్త్ర - శాస్త్రములు, శాఖిభిః-వాటితో, సహితే - కూడినట్టిన్ని, స్వర్గాదిభోగప్రదే- స్వర్గాది - స్వర్గము మొదలగువానియందుండు,భోగప్రదే-భోగమునిచ్చునట్టిన్ని:బ్రహ్మజ్ఞానిభిః-బ్రహ్మవేత్తలచే: అన్వితే-కూడినట్టిన్ని: స్థాయినాం వుండువార్లకు: అతిశుభదే - మిక్కిలి మంచినిచేయును. ముక్తిప్రదే-మోక్షప్రదమగును: వింధ్యాఖ్య-వింధ్యమను పేరుగల అచల-పర్వతముయొక్క: దక్షిణావనితటే-దక్షిణభూమియందు: శ్రీ - శోభాయుక్తమగు: గౌతమీ-గోదావరినదియొక్క: సన్నిధౌ — సమీపమందు: శ్రీవేంకటేశాజ్ఞయా-వెంకటేశ్వరస్వామియాజ్ఞచేత: కలియుగే-కలియుగమందు: వసతిః - నివాసము- శుభాః—మంచిది.

అవ॥ జనులు వాసముచేయుటకు ప్రదేశమునిర్ణయింపుచున్నారు

తా॥ కలియుగమున వాసముచేయువారలకు ముక్తిప్రదంబును శుభకరంబును నగు వింధ్యపర్వతమునకు దక్షిణభూభాగమును వేదశాస్త్రేతిహాసపురాణ పారంగతులగు బ్రాహ్మణోత్తములు నివసించియున్న గౌతమీనదీసమీపభూములును:జనులకు వాసయోగ్యంబని శ్రీవెంకటేశ్వరాజ్ఞాకరులగు గ్రంథకారులచేఁజెప్పఁబడినదని తా॥

రాజభృత్యాత్వణము

శ్లో॥ సేవాయాం ప్రభునామభాది గణయేద్భృత్యాఖ్యధిష్ఠ్యాంతస
స్తత్కృత్వాథ చతుర్గుణం ప్రవిభజే త్పైర్భిశ్శిష్టంధనమ
తద్వత్పూర్వవిపర్యయాగత మృణం జ్ఞేయంహిరాజ్ఞస్త్విదం ।
భృత్యస్యైవతుభృత్యభాదిగణయేదర్థాదికోరాజ్యకృత్ ॥ ౩౩

టీక॥ సేవాయాం-సేవకుప్రవేశించుకాలమందు: ప్రభునామభాది - ప్రభువుయొక్కనామనక్షత్రముమొదలు: భృత్యాఖ్యధిష్ఠ్యాంతతః—భటునియొక్కనామనక్షత్రమువరకు: గణయేత్-లెక్కించవలయును, తత్-ఆలెక్కను: అథ - పిమ్మట చతుర్గుణం-నాల్గింటిచే హెచ్చించుటను: కృత్వా-చేసి: పైర్భిః—మేడింటిచే: ప్రవిభజేచ్చ భాగించవలయును. శిష్టం-మిగిలినది: ధనం-ధనము పేరుగలసంఖ్యయగును:తద్వత్—అతనమునకువలెనే: పూర్వవిపర్యయాగతం-ముందుపటికన్న వ్యత్యస్తముగా లెక్కిం

చనావచ్చినది, [అనగా భృత్యనామనక్షత్రముమొదలు ప్రభునామనక్షత్రమువరకు లెక్కించగావచ్చిన మొత్తమును నాలుగింటగుణించి యేడింటభాగించగా వచ్చిన శేషమును] ఋణం-ఋణమనిపేరుగలదిగా, జ్ఞేయం-తెలియతగినది,ఇదం- ఇది రాజ్ఞః-రాజుకు, భృత్యస్యతు - భటునకైతే, భృత్యభాది — భటునినామనక్షత్రము మొదలు, గణయేత్ . లెక్కించవలయును, అర్థాదికః - ధనాదికము, రాజ్యకృత్ - రాజ్యమునుగలుగజేయును.

అవ॥ పిమ్మటవాస్తుస్వరూపమును దెలుపువాడై ప్రసంగసంగతిచేరాజభృత్యార్వణమును జెప్పుచున్నాఁడు

తా॥ సేవకునివిషయమైయర్వణముచూచునపుడుప్రభునామనక్షత్రముమొదలు సేవకుని నామనక్షత్రమువరకు గణనచేసి యాలెక్కను ౪ ట హెచ్చ గుణించి ౭ ట భాగహరించగా రాశియందు శేషముండెనేనియదిధనమగును.అట్టిధనసంఖ్యను నొకచోటనుంచి మఱల సేవకునినామనక్షత్రముమొదలు ప్రభునామనక్షత్రమువరకు నుక్తక్రమంబున గుణించి భాగహరింపగా శేషము ఋణమగును;ఇట్లెర్పఱచబడిన ధనఋణములలో ధనసంఖ్య యధికముగనుండెనేనిప్రభువులకులాభకరమగును.సేవకుఁడు ప్రభువిషయమై అర్వణము చూచునపుడు సేవకనామనక్షత్రము మొదలు ప్రభునామనక్షత్రమువరకు గణనచేసి తక్కినవానినుక్తక్రమంబుగజూచిఫలమును నెఱుంగవలయునని తా॥

గ్రామార్వణము ౧౩౪

శ్లో॥ సాధ్యాఖ్యాప్రథమాక్షరోక్తగణనాం సంలిఖ్య తద్వామతో
స్తద్వత్సాధకనామచ ప్రవిభజే న్నాగైశ్చ శిష్టం ధనమ్ ।
తాదృక్పూర్వవిపర్యయా గతమృణం ద్రవ్యాధికంభోగదం
సామ్యం చేన్నమతాన్యదన్నరహితంవై రాఖ్యధామార్తికృత్

టీక॥ సాధ్యాఖ్యాప్రథమాక్షరోక్తగణనాం-సాధ్య-గృహముకట్టు గ్రామముయొక్క, ఆఖ్యా-పేరుయొక్క, ప్రథమ-మొదటిదగు; అక్షర - అక్షరముయొక్క గణనాం-అకారాద్యక్షరములలెక్కను; సంలిఖ్య — వ్రాసి; తద్వామతః-తత్ - దానియొక్క; వామతః-యెడమభాగమందు; సాధకనామ - గృహముకట్టువానియొక్క పేరును; తద్వత్-అకారాదిగా పేరుమొదటియక్షరమువరకు లెక్కించి; సంలిఖ్య - వ్రాసి; నాగైః-అష్టదిగ్గజసంఖ్యచే; ప్రవిభజేత్-భాగించవలయును;శిష్టం-శేషమును, ధనం-ధనమనుపేరుగలది; లబ్ధమక్కరలేదు. తాదృక్- పూర్వమువలెగణనాదికము

గలిగిన, పూర్వవిపర్యయాగతం-పూర్వముకంటె విపరీతముగా గుణించుటచే వచ్చిన శేషము, ఋణం - ఋణమును పేరుగలదగును, [అనగా యిల్లుకట్టువానినామ మొదటిఅక్షరము వరకు లెక్కించివ్రాసి దానికియెడమ ప్రక్కగ్రామనామ మొదటి యక్షరమువరకైన లెక్కనువ్రాసి యెనిమిదింటభాగించగా శేషమనుట] ద్రవ్యాధి కంచేత్-ధనమధికమైనచో, భోగదం-శుభకరమగును, సౌమ్యంచేత్-సమానమైనచో సమతా-సమత్వముకలుగును, అన్యత్-ఋణమధికమైన, అన్నరహితం-అన్నములేని వానిగచేయును, వైరాఖ్యధామ-శత్రువను పేరుగలస్థానమగును, గనుక ఆర్తికృత్-పీడకలుగచేయును, అభ్యాసకులకుతెలియుటకభ్యాసముజెప్పుచున్నాఁడు, కుండినమను పట్టణమునకునామాద్యక్షరముకకారము, అకారముమొదలుకకారమువరకులెక్కింపగా ౧౩ అగును, దానివినొకచోటవ్రాసి దానికియెడమప్రక్కను ఈశ్వరుఁడను వాని పేరుకు మొత—యక్షరమగు ఈకారమువరకు అకారాదిలెక్కించగా ౪అగును, అది యంతయు ౪౧౩ అగును. దానినెనిమిదింటభాంచగా నొకటిమిగులును అది ధనము దానిచే తల్లక్రిందుచేయగా ౧౩౪ అగును. నానినెనిమిదిచేభాగించగా ౬ మిగులును ఇది ఋణమగును. ఇచ్చట ధనముకన్న ఋణమధికము. ఇట్లంతట వూహించువది కొందఱు అకారాదివర్గముల లెక్కించవలయునందురు.

అవ. గ్రామాంవ్రణమునకు లక్షణమును జెప్పుచున్నాఁడు.

తా॥ అకారముమొదలు గ్రామనామధేయ ప్రథమాక్షరము వరకు గణన చేయఁగా వచ్చినసంఖ్య నొకచోటనుంచి మరల అకారముమొదలు గృహము కట్టు టకు నిశ్చయించెడి పురుషునినామ ప్రథమాక్షరమువరకు లెక్కపెట్టి యాసంఖ్యను మొదట గణనచేసి యుంచియున్న లెక్కకుకుడిప్రక్కన నుంచి వెరశి రాశిని ౮ ఉ భాగహరింపఁగా శేషము ధనమగు, మరల అకారముమొదలు గృహాధిపతినామధేయ ప్రథమాక్షరము వరకు లెక్కపెట్టి ఆసంఖ్య నొకచోటవ్రాసియుంచి అకారము మొదలు గ్రామనామధేయ ప్రథమాక్షరము వరకుగణనచేసి యాగుణమును తొల్లిం టిలెక్కకు కుడిభాగమునమంచి వెరశి రాశిని ౮ ఉ భాగహరింపఁగా శేషము ఋణ మగు నిట్లేర్పరచఁబడిన ధనఋణసంఖ్యలలో నేగ్రామమున తనసంఖ్య హెచ్చగా నుండునో యట్టిగ్రామము వాసయోగ్యంబని తా॥

క్షేత్రవ్రణము

శ్లో॥ క్షేత్రస్యకచటాః క్రమాత్తపయశావర్గాస్త్వరష్టౌస్థితాః।
ప్రాగాదౌ ఖగరాడ్విడాఖమృగరాట్ఛ్వాహ్వాఖునాగాశ్శశః॥

స్యాత్వర్గాద్యది పంచమోఽరిరథదిగ్వర్గేషు యోనిస్త్వియం ।
ద్వాద్వా దిక్షు విదిక్షు చైకమఖిలం మేషాదిపూర్వాదితః ॥ ౨౩౫

టీక॥ క్షేత్రస్య-గృహముకట్టు స్థలమునకు, క్రమాత్-వరుసగా, అకచటాః- అ, క, చ, ట అనువనియు, తపయశాః - త, ప, య, శ అనియు, అష్టౌ-యెనిమిది, వర్గాః-వర్గులు, స్థితా - వున్నవై, స్యుః-అగుచున్నవి, ప్రాగాదౌ - తూర్పు మొదలగుదిక్కులయందు, ఖగరాట్ - గరుత్మంతుడు, బిడాల - పిల్లి, మృగరాట్- సింహము, శ్వా-కుక్క, అహి-సర్పము, ఆఖు-యెలుక, నాగాః-యేనుగ, శశః- చెవులపిల్లి, [అనఁగాకుందేలనుట] స్యుః-అగుచున్నవి, వర్గాత్-తనవర్గుకు,అనఁగా యెవతినామాక్షరము యేవర్గుయందుండునో నావర్గుకనుట] పంచమః-ఐదవవర్గము అరిః-శత్రువర్గము, స్యాద్యది-అయినచో, మంచిదికాదనుట [ఆదిక్కునగృహము నిర్మింపగూడదనుట] అత-లేక, దిగ్వర్గేషు-దిగ్వర్గుయందు, ఇయం-ఇది, యోనిః- యోనివర్గము, పూర్వాదితః-తూర్పుమొదలు, అఖిలం-సమస్తమైన, మేషాది-మేషం మొదలగు రాశి సమూహము: దిక్షు—నాలుగుదిక్కులయందు: ద్వాద్వా-రెండురెండు: విదిక్షు—మూలలయందు: ఏకైకం-ఒక్కొక్కటి: యోజయేత్-కూర్చవలయును.

అవ. క్షేత్రార్వణమునుఁజెప్పుచున్నాఁడు.

తా॥ పంచాశద్వర్ణములలోనుండె అ-క-చ-ట-త-ప-య-శ లనెడి ౮ ది వర్గములకు ప్రాగాదిగా నెనిమిదిదిక్కులు స్థానంబులగు నట్టివర్గములకు ప్రాగాదిగా గరుడబిడాలసింహశునకసర్పమూషకగజశశకములధిపతులనియును;పురుషునియొక్క నామప్రథమాక్షర మేవర్గమునినుండునో ఆవర్గమునకు పంచమవర్గము;శత్రువర్గము గాన నావర్గమునకు స్థానంబగు దిక్కునందు గృహనిర్మాణము గూడదనియును పక్షాంతరమున ప్రాగాదీశాన్యమువరకు మేషాదిద్వాదశరాసులను దిక్కుయందు నొక్కొక్కరాశియు దిక్కులయందు రెండేసిగా నుంచితేని ఇదియే దిగ్వర్గలయందు యోనియని చెప్పఁబడునని తా॥

శ్లో॥ ఏకస్మిన్ యది పంచమేచ నవమే స్యాగ్బంధుసంరక్షకో ।
నాశ స్స్యాద్ద్వితయేచ షష్ఠదశమే చేన్నామరాశ్యాదితః ।
తార్తీయే యదిసప్తమే పరజనైః పోష్యస్తథైకాదశే ।
చాతుర్థేచ సంఘాతకోగృహపతిస్థాయ్యష్టమేద్వాదశే॥ ౨౩౬

టీక॥ నామరాశ్యాదితః - గృహపతియొక్క నామరాశిమొదలు; ఏకస్మిన్— ఒకటియందు; నవమే-నవమందు; పంచమేచ-పంచమమందు;స్థాయీయది-ఉన్నచో

బంధుసంరక్షకః-బంధుపోషకుడు; స్యాత్-అగును; ద్వితీయే-రెండవయందు; షష్ఠే-ఆరింట; దశమేచ-పదింటను; నాశః-నాశము; స్యాత్-కలుగును; తార్తీయే-తృతీయమందు; సప్తమీ-యేడింట; ఏకాదశే-పదకొండింట; పరజనైః-ఇతరజనులచే; పోష్య-పోషించఁదగినవాడు; స్యాత్-అగును; చాతుర్థే-నాల్గింట; అష్టమే-యెనిమిదింట; ద్వాదశే-పండ్రెండింట, సఘాతుకః-హింసకుఁడు; స్యాత్-అగును.

అవ. పూర్వశ్లోకోక్తం బగురాశిచక్రమునకు నామరాశిమొదలు ఫలమునుఁ జెప్పుచున్నాఁడు

తా॥ గృహాధిపతితననామరాశిమొదలు ౧-౯-౫ రాశిస్థానములైన దిక్కులవాసముచేసిన బంధుపోషకుఁడగును, ౨-౬-౧౦ ట వాసముచేసిన నాశముపొందును ౩-౩-౧౧ ట నుండిన నితరులచే పోషితుఁడగును; ౪-౮-౧౨ ట నుండిన నొకనికిహాని గలుగచేయుచుండునవి తా॥

నామనక్షత్రాదులయందు చేయదగినకార్యములు ౨౩౭

శ్లో॥ సంగ్రామవ్యవహారధామనగరగ్రామేషుమంత్రార్వణే ।
జ్ఞాతేసత్యపి జన్మభేచ సతతం నామర్క్షజం స్యాత్ఫలమ్ ।
అజ్ఞాతం జననోడు యస్య ఫలదం స్యా న్నామభం తస్యతు।
త్రింశద్వత్సరతః పరం ఫలద మిత్యాహుఃపరేనామభమ్ ॥

టీక॥ సంగ్రామవ్యవహారధామనగరగ్రామేషు సంగ్రామ - యుద్ధమందు; వ్యవహార-క్రయవిక్రయవ్యవహారమందు; ధామ-క్షేత్రార్వణమందు; నగర-పట్టణార్వణమందు; గ్రామేషు-గ్రామార్వణమందు; మంత్రార్వణే- మంత్రార్వణమందు; జన్మభే-జన్మనక్షత్రము; జాతేసత్యపి-తెలిసినదైనను; నామర్క్షజమేవ-నామనక్షత్రము వల్లనగునదే; ఫలం-ఫలము;స్యాత్-అగును;అనఁగాదీనియందునామనక్షత్రమువల్లనే ఫలము చెప్పవలయుననుట] యస్య-ఎవనికి; జననోడు-జన్మనక్షత్రము; అజ్ఞాతం-తెలియబడదో; తస్య-అతనికి; నామభం-నామనక్షత్రము; ఫలదం-ఫలమిచ్చునది; స్యాత్-అగును [అర్వణముల వదలిన యితర కార్యములయం దనుట] పరేతు-కొందరైతే; నామభం-నామనక్షత్రము; త్రింశద్వత్సరతః-ముప్పదివంవత్సరముల కంటె; పరం-పిమ్మట, ఫలదం-ఫలమిచ్చునదని; ఆహుః-చెప్పిరి. [అదియుక్తము గాదు యెందువల్లనవఁగా వ్రియాణము లేకుండుటచే]

అవ. నామనక్షత్రాదులయందుఁ జేయవలయునని చెప్పుచున్నాఁడు.

తా॥ యుద్ధము, వర్తకము, గృహము, పురము, గ్రామము, మంత్రము వీనికి నర్వణంచూచునపుడు నామనక్షత్రమే ఫలప్రదమగును అర్వణేతరవిషయ మందు ముప్పదివత్సరములకుపైన నామనక్షత్రము ఫలప్రదమవి కొన్నిగ్రంథ ములయందు జెప్పబడి యుండినను ప్రయాణములేమి నది ఫలప్రదమ గానేరదని గ్రంథకర్తయభిప్రాయము.

గృహభూమియొక్క ఫలనిర్ణయము

శ్లో॥ ఈషత్పశ్చిమదక్షిణోన్నతమహీ లక్ష్మీప్రదానేతరా ।
సమ్యగ్గంధసమన్వితా కనకదా దుర్గంధయుక్తార్తిదా ॥
క్షేత్రం శ్వేత మథాల్పరక్త మఖిలం పీతంచ కృష్ణం క్రమాత్।
ద్విప్రాదేర్మధురంభవేచ్చకటుకంతిక్తంకషాయంశుభమ్ ॥

టీక॥ ఈషత్పశ్చిమదక్షిణోన్నతమహీ- ఈషత్-కొంచెము: పశ్చిమదక్షిణ- పడమరదక్షిణభాగములయందు, ఉన్నత - ఎత్తైన, మహీ - భూమి, లక్ష్మీప్రదా- ఐశ్వర్యమునిచ్చునది, ఇతరా-తూర్పుఉత్తరములయెత్తైదక్షిణపశ్చిమముల పల్లమగు భూము, న - లక్ష్మీప్రదముగాదు, సమ్యక్ - బాగుగా, గంధయుతా- సుగంధముల భూమి, కనకదా - బంగారునిచ్చును, దుర్గంధయుక్తాతు — దుర్గంధముగలభూమి, ఆర్తిదా-పీడనిచ్చునది, క్షేత్రం-గృహముకట్టుస్థలము, శ్వేతం—తెల్లనైనది, అల్ప— పిమ్మట—అల్పరక్తం-కొంచెముయెఱుపుగలది, అఖిలం-సమస్తము:పీతంచ-పచ్చనై నది: కృష్ణం-నల్లనైనది: క్రమాత్-క్రమముగా: మధురం-తియ్యనైనది: కటుకం- కారముగలది: తిక్తం-వెకటుగలది: కషాయం-కషాయమనురుచిగలది: విప్రాదేః- బ్రాహ్మణులుమొదలగువారికి:శుభం-యోగ్యమైనది[అనగానివాసమునకుతగినదనుట

అవ. గృహభూమి యొక్క యున్నత రూపగంధ రసములకు ఫలమును జెప్పుచున్నాఁడు.

తా॥ గృహముగట్టెడుభూమి పశ్చిమ దక్షిణభాగములం దించుకమిట్టయియుం డిన గృహపతికి భాగ్యముగలుగఁజేయును అటుగాకున్నదరిద్రప్రదమగును: మంచి వాసనతోకూడియుండిన స్వర్ణమునిచ్చు దుర్వాసనాయుక్తమైన పీడాకరమగు తెలుపు వర్ణముగలిగి తియ్యనయియున్న బ్రాహ్మణులకును: ఇంచుకయెఱ్ఱనయి కారముగల దైయున్న రాజులకును: పచ్చనివర్ణముగలిగి చేదైయున్న వైశ్యులకును నల్లని వర్ణము గలిగిన యుప్పుగానున్న శూద్రులకును శుభప్రదమగునని తా॥

పల్లమున జలమునిండించుటకు ఫలనిర్ణయము —౨౩౯

శ్లో॥ ఖాత్వాగర్తమరత్నిమాత్రమథతాంమృత్స్నాంపునః పూరయే

న్యూనాహానికరాసమాతుసమదా వృద్ధిస్తువృద్ధిప్రదా॥
తోయం రాత్రిముఖే ప్రపూర్యఖననే తత్రైవజాత్వామృదం॥
తత్రాతస్సుఖదం జలం త్వవశనం పంకోరజోమృత్యుకృత్।

టీక॥ అరత్నిమాత్రం-యిఱువదినాలుగుయంగుళములుగల,గర్తం-గోతినిఖాత్వా [ఖనిత్వా] త్రివ్వి, తాం—ఆ, మృత్స్నాం-మట్టిని: పునః—తిఱిగి, పూరయేత్-నింపవలెను ఇట్లుపోయెగా అమట్టి, న్యూనా - తక్కువైనచో, హానికరా - హానిగలుగఁజేయుననుట, సమాతు-సరిపోయినచో, సమదా - సమఫలమిచ్చును, వృద్ధిస్తు [అధికాచేత్] అమృత్తుక ఎక్కువైనచో,వృద్ధిదా-వృద్ధినిచ్చును:ఇంతేగాక,తత్రైవ-అచ్చటనే, ఖననే-గోతియందు, మృదం-మట్టిని, హిత్వా-తీసివేసి, అథ—పిమ్మట, రాత్రిముఖే—సాయంకాలమందు: తోయం-జలమును, ప్రపూర్య—నిండించి,ప్రాతః- ఉదయమున, తత్-ఆజలము, ద్రష్టవ్యంచూడతగినది,జలంచేత్—జలమున్నచో:సుఖదం సుఖమునిచ్చును, పంకోయది—బురదైనచో,అనశనం-దారిద్ర్యముకలుగును,రిజశ్చేత్ దుమ్ముకలిగిన, మృత్యుకృత్-మరణముచేయునది: భవేత్ — అగును — గృహాధిపతి నట్లు కలుగఁజేయుననుట

అవ॥ పల్లమున మృజ్జలములనిండించుటకు ఫలమును జెప్పుచున్నాఁడు

తా॥ పిడితక్కువమూరెడుపల్లమును త్రివ్వి యాపల్లమునుదానిమట్టిచేపూడ్చిన మున్నుతక్కువ యయ్యెనేని కీడుగలుగఁజేయును సరియైనసమఫలమునిచ్చునుఅధికమయ్యెనేనిష్టవృద్ధినిగలుగఁజేయునుఆపల్లమునసేముందునాటిసాయంకాలమునజలము పోసి మఱునాఁడుదయమునఁజూడగా నుదకముండెనేని సుఖప్రదమగును నడుమగా మండినఁనన్నము బెల్లముగఁజేయును దుమ్ముగానుండిన మృత్యుప్రదమగునని తా॥

జలగతికూపఖననములకు దిఙ్నిర్ణయము ౨౮౦

శ్లో॥ అన్యక్షేత్రజలం స్వధామగమనం హానిశ్చకోలాహలః।
ప్రాగీశాన్యకుబేరదేశగళితం స్వక్షేత్రతోయం శుభమ్।
సౌమ్యప్రాగ్బలధీశకూపఖననం కర్తుశ్చ లక్ష్మీప్రదం।
పాషాణాధి లభే త్సుఖంచ ఖననే స్యాత్తస్థిలాభోమృతిః॥

టీక॥ అన్యక్షేత్రజఇం-ఇతరులస్థలమునుండి నీరు:స్వధామ-తనస్థలమునుండి గమనం-వెళ్ళుట: హానిః—అశుభమును: కోలాహలంచ—యుద్ధమునుస్యాత్-అగును స్వక్షేత్రతోయం-తనస్థలమునుండి ఉదకము: ప్రాక్—తూర్పుకు: ఈశాన్య-ఈశాన్య దిక్కుకు: కుబేరదేశ—ఉత్తరదిక్కుకు: గళితం-ప్రవహించినదై:శుభం- మంచిదగు

యితరదిక్కులకుప్రవహించిన మంచిదిగాదనుట) సౌమ్యఉత్తరదిక్కునందు,ప్రాక్ తూర్పుదిక్కునందు, జలధీశ-పడమటదిక్కునందు, కూపఖననం-నూతిని త్రవ్వుట కర్తుః—గృహధిపునకు,లక్ష్మీప్రదం—లక్ష్మినిగలుగఁజేయును;ఖననేత్రవ్వుకాలమందు పాషాణాది—రాళ్లమొదలైనవి, లభేత్చేత్—దొరకినచో, శుభం—మంచిది, అస్థిలాభో యది—యెముకలుదొరికిన, మృతిః-మరణముః భవేత్-కలుగును.

అవ॥ ఉదకము బైటపోవుటకు బావిత్రవ్వుటకునుదిఙ్నిర్ణయమును జెప్పుచున్నాఁడు

తా॥ ఇతరులయింటి యుదకము తమయింటికివచ్చునటులనుండెనేనిహానియు గలహముఁగలుగును తమయింటినీళ్ళు ప్రాగీశాన్యకుబేరదిక్కులకు పోవుటశుభకర మగును తనయింటికి ప్రాక్పశ్చిమోత్తరదిక్కులయందు బావి త్రవ్విరేనిగృహపతికి లక్ష్మీకరంబగు నట్లు త్రవ్వఁబడిన బావియందు పాషాణాదులుండెనేని శుభమగు నెముకలుండెనేని మృత్యుప్రదమగునని తా॥

గృహకర్ణికాచక్రలక్షణము ౨౪౧

శ్లో॥ చక్రం స్యాద్గృహకర్ణికాహ్వయమిదం సంలిఖ్యలింగత్రయం
రేఖాస్తత్ర చతస్రఏవ విలిఖేత్తిర్యక్చ దస్రాదితః ।
ఏకైకస్సహితారకా నవనవ ప్రాగ్లింగవామాధరా ।
ఊర్ధ్వస్థా అపిచోర్ధ్వగా శుభఫలా నింద్యాస్త్వధోదేశగాః॥

టీక॥ లింగత్రయం—లింగాకారమగు మూడురేఖలను, సంలిఖ్య-వ్రాసితత్రి ఆలింగత్రయమందు: చతస్రః-నాలుగు, రేఖాః-రేఖలను, తిర్యక్—అడ్డముగా, విలి ఖేద్యది-వ్రాసినచో, ఇదమేవ - యినే, గృహకర్ణికాహ్వయం - గృహకర్ణికయను పేరుగల, చక్రం-చక్రము, స్యాత్ - అగును, ప్రాగ్లి గవామాధరాత్ - ప్రాక్ - ముందుగా: లింగ-లింగములయొక్క, వామ—వామభాగమందు, అధరాత్-అధోభాగ మునుండి, ఏకైకస్య ఒక్కొక్కలింగమునకు,దస్రాదితః-అశ్వినిమొదలుగానవనవ తొమ్మిదితొమ్మిది తారకాః-నక్షత్రములు, భవంతి - అగుచున్నది. ఊర్ధ్వస్థాఅపి - పైభాగమందున్నపైనను:ఊర్ధ్వగాః-పైగానున్నవి,శుభఫలాః-మంచిఫలమునిచ్చునవి అధోదేశగాః—క్రిందిభాగమందుండునవి, నింద్యాః-అశుభఫలమిచ్చునవి

అవ॥ గృహకర్ణికాచక్రలక్షణమును జెప్పుచున్నాఁడు

తా॥ విడుపుగ మూఁడు లింగాకారరేఖలు వ్రాసి దానిపైనాలు గడ్డదిట్లు గీచి యందునెడమప్రక్కనున్నలింగమునకెడమపార్శ్వమునమున్నక్రిందియర్ధగీటుమొద

లొక్కొక్కగీతకునశ్వినిమొదలొక్కొక్కనక్షత్రమువరుస వ్రాయవలయునునవఁగా లింగమునకు నెడమపక్కన ౪ నక్షత్రములు; శిరస్సున ౧కుడిపక్కన ౪ నక్షత్రము లీరీతునప్రతిలింగమునకువ్రాయగానన్నిలింగములశిరంబునునున్న నక్షత్రములయెడమ పక్కనున్న ౪ నక్షత్రములు స్తంభప్రతిష్ఠ మొదలగుకార్యముల శుభమై శుభ కరంబులగు లింగమునకుఁగుడిపక్కనున్న నక్షత్రములశుభకరఁబులగుననుటశ్వి న్యాదినక్షత్రములలో నీచక్రమందు శ్రేష్ఠములుగా నేర్పడెడు నక్షత్రముల దెలుసు కొనుటకు నామానక్షత్రజ్ఞాపకంబులగుసంఖ్యలువ్రాయఁబడియున్నవి౧౨:౩:౪:౫, ౧౦:౧౧:౧౨:౧౩:౧౪:౧౫:౨౦:౨౧:౨౨,౨౩ఁ ఈ సంఖ్యగల నక్షత్రములు శుభకరములు.

శ్లో॥ రేఖాయాంచ తిరశ్చితత్ర గృహిణః స్తంభప్రతిష్ఠాగమే ।
సూర్యేణాగ్నిభయంకుజేనసహితోమృత్యుంబుధేనామయమ్।
దౌర్భాగ్యం గరుణా సితేన కలహం మందేన చోరాగమం ।
దారిద్ర్యం తమసాధ్వజేనచలనం కుర్యాచ్ఛశీతద్గృహే॥౨౪౨౨

టీక॥ శశి-చంద్రుఁడు: స్తంభప్రతిష్ఠాగమే - స్తంభప్రతిష్ఠాకాలమందు: తిరశ్చ-అడ్డముగానున్న: రేఖాయాం-గీటుయందు సూర్యేణ - సూర్యునితో: సహితో యది-కూడినచో: తద్గృహే-ఆగృహమందున్న: గృహిణః - గృహయజమానునికి: తత్ర-అప్పుడు: అగ్నిభయం-అగ్నిభయముకలుగును: కుజేన—కుజునితోఁగూడినచో మృత్యుం—మరణభయమగును. బుధేన-బుధునితోగూడిన: ఆమయం-రోగభయము గును. గురుణా - బృహస్పతితోచేరిన: దౌర్భాగ్యం - దౌర్భాగ్యముగును: సితేన - శుక్రునితోచేరిన: కలహం-పోట్లాటకలుగును. మందేన-శనితోచేరిన: చోరాగమం. దొంగలబాధకలుగును: తమసా - రాహువుతోచేరిన: దారిద్ర్యం - దారిద్ర్యమును చేయును. ధ్వజేన కేతుతోచేరిన: చలం - స్థానచలమును: కుర్యాత్ - చేయును

అవ॥ స్తంభ ప్రతిష్ఠా కాలమునుగృహకర్తకావక్రమందుచంద్రుఁడున్ననక్షత్రము తిర్యగ్రేఖయందుజేరియానక్షత్రముగాని అతిర్యగ్రేఖయందుగల యితరనక్షత్రముల యందుగాని: సూర్యుఁడుమొదలగుగ్రహంబులుండునేనివానికిఫలముజెప్పుచున్నాఁడు

తా॥ చంద్రునితోడ సూర్యుఁడు: కుజుఁడు: బుధుఁడు: గురువు- శుక్రుఁడు శని రాహువు కేతువు వీరలు చేరిరేని వరుసగా అగ్ని మృత్యుతోగదారిద్ర్య కలహ చోరదారిద్ర్యస్థానచలన భయంబులు గలుగుఁగాన చంద్రునితో నేగ్రహంబునుఁజేరి యుండఁగూడదని తా॥

క్షేత్రమునకు నవవర్ణగణితక్రమము

శ్లో॥ ఆయామేన విశాలమేవ గుణయేత్ క్షేత్రీకృతం యత్పదం।
నాగాగ్రైః స్వమృణంభవేత్త్రికరిభిర్వారోఽఙ్కశైలైర్దినమ్।
షట్త్రింశేనభమష్టభైర్నవగజైరాయోఽఙ్కభాగైర్వయః।
స్వంశ షణ్నవభిస్సదేవ విభజే దాయుర్గుణైర్దిక్పతిః॥

టీక॥ ఆయామేన—యింటిపొడుగుచేత; విశాలం-గృహభూమియొక్క వెడల్పు గుణయేత్-గుణించవలయును. యత్-యేది; క్షేత్రీకృతం - క్షేత్రమై చేయబడినదో; తత్-అది; పదం-పదమనఁబడును; తత్పదం-ఆపదమును; నాగాగ్రైః-నాగ- యెనిమిదింటగుణించి; అగ్రైః-పండ్రెండింటభాగహరించిన; స్వం ఋణము; త్రికరిభిః త్రి-మూటగుణించి, కరిభిః-ఎనిమిదింట విభజించిన మిగిలినది ఋణం-ఋణసంజ్ఞయగును; అంకశైలైః - అంక-తొమ్మిదిచేగుణించి; శైలైః- యేడింటభాగించఁగా వారః-వారముకలుగును; షట్త్రింశేన-షట్-ఆఱింటగుణించి; త్రింశేన-ముప్పదిచే భాగహరించిన; దినం.దినముగును; అష్టభైః అష్ట-యెనిమిదింటగుణించి భైః— ఇరువదియేడింట భాగించిన భం నక్షత్రముగును నవగజైః-నవ - తొమ్మిదిచేగుణించి గజైః-యెనిమిదిచేభాగహరించిన;ఆయః-ఆయముగును;అంకభాగైః-అంక-తొమ్మిదిచేగుణించి భాగైః-౧౬౦ చే భాగహరించిన; వయః-వయస్సగును. షణ్ణవభిః షట్-ఆఱింటగుణించి: నవభిః-తొమ్మిదిచేభాగించిన; అంశః- అంశమగునుతదేవ - యిదివరకువచ్చిన; ఆయుః-ఆయుర్దాయమును గజైః - యేనిమిదింట భాగించిన దిక్పతిః-దిగీశుఁడగును

అవ॥ గృహము కట్టెడు స్థలములకు ధనము; ఋణము; వారము;దినమునక్షత్రము; ఆయము; ఆయుస్సు-అంశము దిక్పతులనెడునవవర్గగణితక్రమమునుజెప్పుచున్నాఁడు

తా॥ గృహముఁకట్టుడు ప్రదేశముయొక్క నిడుపునుకొలిచి ఏర్పడినసంఖ్యచే వెడల్పుసంఖ్యను గుణింప నాసంఖ్యకుక్షేత్రీకృతపదమునునామంబగు;నట్టిక్షేత్రీకృతపదసంఖ్యనుముందువ్రాయఁగలసంఖ్యలచేఁదొమ్మిదిమారులుగుణించితొమ్మిదిమారులు భాగహరింపగా మిగిలినసంఖ్యలుముందుజెపిన ధన ఋణాదివర్గులగునట్లువర్గజ్ఞానకములకై పైనవ్రాయబోవు సంఖ్యలలో మొదటియంకె గుణకమనియు రెండవయంకెహరణమనియు దెలిసికొన గుణించిరేని నవవర్గగణితమేర్పడును.

గణితక్రమం

గుణకం	భాగం	పేరు	గుణకం	భాగం	పేరు
౮	౧౨	ధనం	౯	౮	ఆయం
౩	౪	ఋణం	౯	౧౨౦	వయస్సు
౯	౭	వారం	౬	౯	అంశ
౬	౩౦	తిథి	౯	౮	దిక్పతి
౪	౨౭	నక్షత్రం	...	...	...

ధనఋణాదులకు ఫలనిర్ణయము శ్లో॥ ౨౪౪

శ్లో॥ క్షేత్రే పూర్వపదం పునశ్చ గుణయేన్నాగాదివాక్యాద్యయా
తద్వాక్యాంతిమసంఖ్యయైన విభజేద్ధ్రివ్యాది శేషైర్లభేత్ ।
కర్తుశ్చే దధికం ధనం శుభ మృణా ద్యద్యల్ప మర్థోఽశుభం
యద్యాయో విషమ శ్శుభ శ్శుభఫలావారాశ్శుభానాంయది

టీక॥ క్షేత్రే-గృహముకట్టుభూమియందు, పూర్వపదం-ఆయామము చేవిశాలమునుగుణించగా వచ్చినపదమును, నాగాదివాక్యాద్యయా-నాగాదివాక్యములయందు మొదటిదగు, సంఖ్యయా-సంఖ్యచేత, పునశ్చ-తిరిగి, గుణయేత్-గుణించవలయును తద్వాక్యాంతిమసంఖ్యయా- తత్- ఆ, వాక్య - నాగాదివాక్యములయొక్క, అంతిమ సంఖ్యయా-అఖరుసంఖ్యచేత, విభజేత్-భాగించవలయును, [అనఁగా పూర్వపదము నష్టయెనిమదిచేగుణించి పండ్రెండింటగుణించవలయును] శేషై-మిగులుచేత, ధ్రివ్యాది-ధనఋణములు, లభేత్-తెలియును, అధికంచేత్-అధికమైనచో, కర్తుః-గృహముకట్టువానికి, శుభం-మంచిది, ఋణాత్-ఋణముకంటె, అర్థః-ధనము, అల్పం-యదితక్కువైనచో, అశుభం-మంచిదికాదు, అయః-ఆయము, విషమశ్చేత్-విషమమైనచో, శుభః-మంచిది [సమమైనచోమంచిదికాదమట] శుభానాం-శుభుయొక్క వారాః-వారములు, శుభఫలాః-మంచిఫలముగలవి.

అవ. పూర్వశ్లోకమునఁజెప్పిన ధన ఋణాదులకు ఫలమును జెప్పుచున్నాఁడు

తా॥ ఉక్తక్రమంబుగ గుణకభాగహారములఁజూడగ ధనసంఖ్య ఋణసంఖ్యకంటె నెక్కువాయెనేని గృహపతికిశుభమగు తక్కువాయెనేని యశుభమగు ఆయసంఖ్య శేషిగమున్న శుభమగు శుభకరంబులగునవి తా॥

గృహనక్షత్రఫలనిర్ణయము

శ్లో॥ ఆత్మర్క్షాద్గృహభాంతమేవ గుణయే ద్యద్యచ్చ తారాబలం।

చాత్మర్క్షం గృహభం యదేకమశుభం తార్తీయభం స్వక్షయః
దుఃఖం స్యాద్యది పంచమం నిధనదం కర్తుర్భవే త్సప్తమం ॥
క్షేత్రే పుత్రకరా స్సరా గృహపతేరేవేతరాస్తారకాః ॥

టీక॥ తారాబలం-తారాబలము, యద్వత్-యెట్లుగానో, ఆత్మర్క్షాత్ - తనజన్మ నక్షత్రముమొదలు, గృహాంతమేవ-యింటినక్షత్రమువరకు,గుణయేత్-లెక్కించ వలయును, ఏవం-అట్లులెక్కపెట్టగా, ఆత్మర్క్షం-తననక్షత్రము, గృహభం-గృహ నక్షత్రము, ఏకంయది-ఒక్కటైనచో, అశుభం-గృహముకట్టువానికి మంచిదికాదు, తార్తీయభం-మూడవ నక్షత్రమైనచో, స్వక్షయః- గృహపతికి నాశనముగలుగును, పంచమంయది - ఐదవదైన దుఃఖము, స్యాత్ - కలుగును, సప్తమంచేత్ -ఏడవ దైనచో, కర్తుః-గృహకర్తకు, నిధనదం - మరణప్రదమగును, ఇతరాః-మిగిలిన, తారకాః-నక్షత్రములు, క్షేత్రే-గృహభూమియందు, గృహపతేః - యిల్లుకట్టువానికి పుత్రకరాః-సంతానముగలుగ జేయునవి.

అవ. ఉక్తగణితక్రమంబున వచ్చిన గృహనక్షత్రఫలమునుజెప్పుచున్నాఁడు

తా॥ తనజన్మనక్షత్రము మొదలు గృహనక్షత్రము వరకు లెక్కపెట్టి యా సంఖ్యను ౯ చే భాగహరింపఁగా తన నక్షత్రము గృహనక్షత్రముమేకమాయెనేని యశుభకరంబనియు, జన్మనక్షత్రమునకు గృహనక్షత్రము మూఁడవది, ఐదవది, ఏడవది యాయెనేని వరుసగా నాశనము, దుఃఖము, మరణము గలుగును. రెండు నాలుగు, ఆఱు, ఎనిమిది, తొమ్మిది సంఖ్యలదైన క్షేమపుత్రకరంబులనియును తా॥

గృహరాశ్యంతగణనకు ఫలనిర్ణయము

శ్లో॥ రాశ్యంతం గణయే ద్గృహస్యగృహిణో రాశ్యాదితత్తత్ఫలం
నిస్సంతానకరం త్రికోణ నిలయం ద్వి ర్ద్వాదశోఽనర్థకృత్
షష్ఠాష్టాఖ్యగృహం సదా కలహదం చాన్యేశుభా రాశయో।
దంపత్యోరపి యత్ఫలం పరిణయే కర్తుర్గృహే తత్ఫలమ్ ॥

టీక॥ గృహిణః-గృహయజమానియొక్క, రాశ్యాది-జన్మరాశిమొదలు,గృహస్య-యింటియొక్క, రాశ్యంతం-రాశివరకు, గణయేత్-లెక్కించవలయును, ఏవంచ ఇట్లులెక్కించగా, తత్తత్ఫలం-ఆయాఫలము, భవేత్—కలుగును, త్రికోణనిలయం-గృహస్థునైదుతొమ్మిదియునైన, నిస్సంతానకరం - సంతానములేకుండచేయును, ద్విః-రెండవది, ద్వాదశ—పండ్రెండవది, అనర్థకృత్-అనర్థమునుచేయును, షష్ఠాష్ట

ఖ్యగృహ-ఆరవ యెనిమిదవగృహము, కలహదం - కలహమునుచేయును, అన్యే-మిగతరాసులు, శుభాః-మంచిది, పరిణయె-వివాహమందు, దంపత్యోరపి-దంపతులకున్న, యద్యత్ఫలం-ఏయేఫలము, తత్ఫలం-ఆఫలము, కర్తుః-గృహముకట్టువానికి భవేత్-కలుగును.

అవ. గృహారాశ్యంత గణనకుఫలమును జెప్పుచున్నాఁడు.

తా॥ యజమానునియొక్క జన్మరాశిమొదలు గృహరాశివరకు గణనచేయఁగా గృహపతిరాశికి గృహరాశి అయిదవది, తొమ్మిదవదిగానున్న నిస్సంతానకరం బగు ౨వది, ౧౨వదిగానున్న పీడాకరంబగు; ౬వది; ౮వదిగానున్న కలహప్రదమగును శేషంబులు శుభకరంబులగు మఱియు వివాహవిషయమై దంపతులకు జెప్పఁబడి యున్న ఫలంబులన్నియు నిచ్చట గృహవిషయమై యూహ్యంబులనియును తా॥

శ్లో॥ రిక్తా శూన్యకరా అమా నిధనదా మాసాది రార్తిప్రదా।
తచ్ఛేషా స్త్రిధయ శ్శుభా గృహపతే రంశస్య చేదంఫలమ్।
నాశో వృద్ధికర శ్శుభశ్చ నిలయే దాహో మృతిస్తస్కరః।
పుత్రో గోధనమిష్టపుష్టిరనిశం గేహే నవాంశాః క్రమాత్ ॥

టీక॥ రిక్తాః - రిక్తతిథులు; శూన్యకరాః-నాశనముచేయునవి; అమా-అమావాస్య; నిధనదా-మరణప్రదము; మసాదిః-శుక్లపాడ్యమి; ఆర్తిప్రదా - పీడనుచేయును; తచ్ఛేషాః-మిగిలినతిథులు; గృహపతేః-గృహయజమానునికి; శుభాః-శుభకరములు; అంశస్య-అంశకు; ఇదం-చెప్పబోవు; ఫలం-ఫలముకలుగును; గృహే-గృహవిషయమై; నాశః-మొదటినవాంశఫలమునాశనము; వృద్ధికరః-రెండవదానికి వృద్ధికలుగును; శుభః-మూడవదిశుభకరము; దాహః - నాల్గవది దాహఫలమిచ్చును; మృతిః-ఐదవదిమృతికరము; తస్కరః-ఆరవదిచోరభయప్రదము; పుత్రః-యేడవది పుత్రప్రదము; గోధనం-ఎనిమిదవదిగోధనప్రదము; ఇష్టపుష్టిః-తొమ్మిదవది ఇష్టపుష్టివిశేషమును; నవాంశాః - నవాంశలు; క్రమాత్ - క్రమముగా చెప్పబడిన ఫలములనిచ్చును.

అవ. పూర్వోక్తగణితక్రమముననేర్పబడిన దినమునకునుఅంశమునకును ఫలములఁ జెప్పుచున్నాఁడు.

తా॥ గణితము చేయఁగా శుక్లపాడ్యమియైన గృహపతికి నాశము రిక్తతిథులైన మరణము అమావాస్యయైన పీడయఁగలుగుననియు మఱియు గృహపతినవాంశమునకు గృహనవాంశము మొదటిగానున్నయశుభకరంబును౨వదిగానున్నవృద్ధియు

౩ వదిగానున్న సంపదయు, ౪ వదిగానున్న గృహదహనము, ౫ వదిగానున్న మరణము, ౬ వదిగానున్న చోరభయము, ౭ వదిగానున్న పుత్రప్రదము, ౮ వదిగానున్న పశు లవప్రదము, ౯ వదిగానున్న నిష్టసిద్ధికరంబగునని తా॥

అయుర్దిక్పతులకు ఫలనిర్ణయము

శ్లో॥ ఆయు ష్షష్ట్యధికం శుభం గృహపతేర్హీనంతు హానిప్రదం।
సౌభాగ్యంసుర రాడ్గృహస్యదహనం వహ్నేర్యమోఽమంగళమ్
రక్షః శ్శత్రుభయం పశు జలపతిః కుర్యాన్మరు చ్చంచలం।
ధాన్యం యక్షపతి శ్శివ శ్శివమిదం స్యాద్దిక్పతీనాంఫలమ్ ॥

టీక॥ ఆయుః- గణితమువల్లవచ్చిన ఆయుర్దాయము, షష్ట్యధికం-అఱువదికధికమైనచో, గృహపతేః-యజమానికి, శుభం-మంగళప్రదమగును, హీనం-అఱువదికి తక్కువైనచో, హానిప్రదం-హానికలుగచేయును, సురరాట్-ఇంద్రుడైనచో, గృహస్య-యింటికి, సౌభాగ్యం-మంగళప్రదమగును, వహ్నేః-అగ్నిహోత్రుఁడైన, దహనం-గృహదహనమగును, యమః-యముఁడైనచో, అమంగళం-అశుభము కలుగును, రక్షః-నైర్ఋతియైనచో, శత్రుభయం-శత్రుభయముకలుగును, జలపతిః-వరుణుఁడైనచో, చలం - గోలాభమునుచేయును, మరుత్- వాయువు, చంచలం-స్థానచలనముచేయును, యక్షపతిః- కుబేరుఁడు, ధాన్యం - ధాన్యలాభముచేయును, శివః-ఈశాన్యుఁడు, శివం-మంగళమును, కుర్యాః-చేయును, ఇదమేవ-ఇదే: దిక్పతీనాం-దిక్పాలకులకు: ఫలం-ఫలము: స్యాత్-కలుగును.

అవ. అయుర్దిక్పతులకు ఫలములఁజెప్పుచున్నాఁడు.

గణితముఁజేయనేర్పడిన ఆయువుయొక్క సంఖ్య ౬౦ యింటికి హెచ్చుగా నుండునేని గృహపతికి శుభకరంబగును: ౬౦ యింటికి తక్కువగానుండెనేని హానికరంబగు గణితమువలన నేర్పడిన ఇంద్రాద్యష్టదిక్పతులు వరుసగా సౌభాగ్యము గృహదహనము: అశుభము: శత్రుభయము:పశులాభము: స్థానచలనము: ధాన్యము శుభము ఈయష్టవిధ ఫలములఁగలుగఁజేయుదురని తా॥

చైత్రాదిద్వాదశమాసములకు ఫలనిర్ణయము శ్లో॥ ౨౪౯

శ్లో॥ చైత్రాద్యాః క్రమశ శ్శుభంబహుధనంమృత్యుంచగోనాశనం
గోలాభం సుతనాశనం త్వనశనం సంపూర్ణసౌఖ్యం సదా ।
ధాన్యం వహ్నిభయం జయం బహుసుఖం స్తంభప్రతిష్ఠాగమే
కుర్యు స్సద్గృహిణశ్శుభోఽప్యశుభకృ న్మాసోమలాఖ్యోయది ॥

టీక॥ చైత్రాద్యాః-చైత్రమాసముమొదలు మాసములు, స్తంభప్రతిష్ఠాగమే స్తంభప్రతిష్ఠాకాలమందు, క్రమశ-వరుసగా, తద్గృహిణః-అగృహస్థునకు, శుభం - శుభమును, బహుధనం—మిక్కిలిధనమును, మృత్యుంచ-మరణమును, గోనాశనం - గోనాశనమును, గోలాభం—గోలాభమును, సుతనాశనం-సుతనాశనమును,అనశనం- అనశనమును, సంపూర్ణసౌఖ్యం-పూర్ణసౌఖ్యమును, ధాన్యం — ధాన్యమును, వహ్ని భయం—అగ్నిభయమును, జయం జయమును,బహుసుఖం మిక్కిలిసుఖమునుకుర్యు చేయుచున్నవి, శుభః-శుభమైన, మలాఖ్యః-మలమనుపేరుగలః మాసః-మాసము, అస్య గృహస్థునకు, శుభకృత్ - శుభముకలుగచేయును.

అవ॥ చైత్రాది ద్వాదశమాసములకు ఫలములఁ జెప్పుచున్నాడు

తా॥ చైత్రమాసము మొదలు ఫాల్గునమాసమువఱకు ౧౨మాసములలోగృహ మునకు స్తంభప్రతిష్ఠ జేసిరేనిక్రమముగ శుభముఅతికధనముమరణముపశునాశము పశులాభము పుత్రనాశము అశనాభావము సంపూర్ణసుఖము ధాన్యము,అగ్నిభయము జయము, బహుసౌఖ్యము ఈ ద్వాదశవిధఫలములుఁగలుగుననియుఈమాసములోశుభ కరంబైన మాసమధికమాసముగానుండెనేని నదియు నశుభకరంబని తా॥

చరరాశ్యాదిగతసూర్య ఫలనిర్ణయము ౨౫౦

శ్లో॥ తిగ్మాంశు శ్చరరాశిగః స్థిరగతో వాప్యర్థకృత్సర్వదా ।
మృత్యు స్స్యాద్ద్విశరీరగో గృహపతేః స్తంభప్రతిష్ఠాగమే ।
వారా వారదినేశయో రనలదా క్షీణ శ్శశీ శోకకృ
త్పూర్ణః పుత్రకృదర్థదా గురుభృగూజ్ఞః స్థైర్యకృద్భానుజః ॥

టీక॥ తిగ్మాంశుః-సూర్యుఁడు, చరరాశిగః — చరరాశినిబొందినవాఁడగుచు, స్థిరరాశిగోవా-స్థిరరాశినిపొందినవాఁడైన, సర్వదా-యెల్లప్పుడు, అర్థకృత్ — ధనకాళ కుఁడు, భవతి—అగుచున్నాఁడు, స్తంభప్రతిష్ఠాగమే—స్తంభప్రతిష్ఠాకాలమందుద్విశ రీరగః-ద్విస్వభావరాశినిబొందినచో, గృహపతేః-గృహయజమానికి, మృత్యుః-మర ణము, స్యాత్—అగును. అరదినేశయోః- అంగారకసూర్యులయొక్క, వారౌ— వార ములు అనలదౌ-అగ్నిచేదహింపచేయునవి,[అనఁగాగృహము దగ్ధమగుననుట]క్షీణః క్షీణుఁడైన: శశీ—చంద్రుఁడు: (సోమవారము) శోకకృత్—దుఃఖముచేయును.పూర్ణః పూర్ణుఁడగు శశీ-చంద్రుఁడు: పుత్రకృత్-పుత్రప్రదుఁడు: గురుభృగూ- గురుశుక్ర వారములు: అర్థదౌ-సంపత్కరములు, జ్ఞ—బుధవారము: భానుజః శనివారమున్ను, స్థైర్యకృత్—స్థితినిచేయును, [అనఁగా గృహమునందు చిరకాలముండుదురనుట]

అవ॥ చరరాశ్యాదిగతసూర్యఫలమును జెప్పుచున్నాడు

తా॥ గృహమునకు స్తంభప్రతిష్ఠజేయునమయమున సూర్యుఁడుచరస్థిరనామాంకితములగు లగ్నములయందున్నధనప్రదుఁడగుద్విస్వభావలగ్నగతుడై యున్నగృహపతికి మృత్యుకరుఁడగు,భాన్వంగారకవారములయందు స్తంభప్రతిష్ఠచేయఁబడినగృహమగ్ని దగ్ధమగు, శీతలచంద్రవారము దుఃఖప్రదమగుపూర్ణేందువారమునుపుత్రప్రదమగు, గురుభృగువారములు సంపత్కరంబులగు బుధశనివారములుస్థిరకరంబగును.

లగ్నఫలనిర్ణయము ౨౫౧

శ్లో॥ సూర్యాంగారకలగ్నవర్గరహితం సర్వం స్థిరం శోభనం ।
లగ్నం వా ద్విశరీర మత్ర గృహిణో లగ్నంచరంచంచలమ్
సూర్యాంగారకలగ్న మప్యథశుభంసౌమ్యగ్రహైస్సంయుతం
సౌమ్యైర్వాయది వీక్షితంసుబలిభిఃక్రూరా స్త్రిషష్ఠాయుగా,

టీక॥ సూర్యాంగారకలగ్నవర్గరహితం-సూర్యాంగారక—సూర్యకుజులయొక్క లగ్న-లగ్నముయొక్క, వర్గ - షడ్వర్గములతో, రహితం — శూన్యమైన, సర్వం సమస్తమైన, స్థిరం-స్థిరలగ్నములు,శోభనం-మంచిదిఃద్విశరీరం-ద్విస్వభావలగ్నము గృహిణః-గృహస్తునికి, అత్ర-ఈ స్తంభప్రతిష్ఠయందు మంచిది, చరం—చరమగు, లగ్నం—లగ్నము, చంచలం-చలనమునుచేయునది, అథ, లేక, సూర్యాంగారకలగ్నమపి సూర్యకుజులలగ్నమున్నూ, సౌమ్యగ్రహైఃశుభగ్రహములతో, సంయుతం — కూడినదగుచూ, మంచిది,సుబలిభిః—మంచిబలముగల,సౌమ్యైః— శుభగ్రహములతో వీక్షితం-చూడఁబడినను, క్రూరాః - పాపగ్రహములు త్రిషష్ఠాయుగాః - మూడ, ఆఱింట, పదునొకొండింట మంచినను మంచిది.

అవ॥ లగ్నఫలములఁ జెప్పుచున్నాఁడు

తా॥ సింహవృశ్చికలగ్నములును వానిషడ్వర్గములుగాక తక్కిన స్థిరలగ్నములును ద్విస్వభావలగ్నంబులును స్తంభప్రతిష్ఠకు శుభకరంబులగును,చరలగ్నము చాంచల్యమునిచ్చు,మఱియునిషిద్ధములైనసింహవృశ్చికములుశుభగ్రహయుక్తములైయున్నను అధికబలయుక్తములగు శుభగ్రహములచేజూడఁబడుచున్నపాపగ్రహములు ౩,౬,౧౧ ఈస్థానములయందుండినను లగ్నములు శుభకరంబులగును.

నక్షత్రతిర్యగధఊర్ధ్వముఖత్వములు

శ్లో॥ పౌష్ణాశ్వ్యకరత్రియాద్యశశభృన్మిత్రద్వయాఖ్యా శ్శుభాః ।
[illegible] తారకా గ [illegible]విధోముఖాశ్చ వాధోముఖాః

కూపాదౌతు పితృద్విదైవదనుజాహ్యగ్నిత్రిపూర్వాంతకా ।
శ్శేషా స్తూర్ధ్వముఖాఖిధానవశుభా వృక్షాదిసంస్థాపనే॥ ౨౫౨

టీక॥ పౌష్ణాదిత్యకరత్రయాద్యశశభృన్మిత్రద్వయాఖ్యాః-పౌష్ణ - రేవతియు, ఆదిత్య-పునర్వసు, కర-హస్తయు; త్రయ-చిత్తస్వాతులును; ఆద్య — అశ్వినియు శశభృత్—మృగశీర్షయు; మిత్రద్వయ—అనూరాధ జ్యేష్ఠలును; ఆఖ్యాః- పేరుగాగల నక్షత్రములు, నవ—తొమ్మిదియు, తిర్యఙ్ముఖకారకాః తిర్యఙ్ముఖములను పేరుగలవి. గృహవిధౌ- స్తంభప్రతిష్ఠయందు, శుభాః-మంచిది, స్యుః-అగును, పితృద్విదైవ, దనుజాహ్యగ్నిత్రిపూర్వాంతకాః—పితృ-మఘయు; ద్విదైవ—విశాఖయు; దనుజ — మూలయు. అహి—ఆశ్లేషయు; అగ్ని-కృత్తికయు; త్రిపూర్వ-పూర్వఫల్గుని పూర్వాషాఢ పూర్వాభాద్రలును; అంతకాః-భరణియు; నవ-తొమ్మిదినక్షత్రములు; అధోముఖాః-అధోముఖముగలవి; కూపాదౌ-కూపవాపీతటాకాదిఖననకర్మలయందు;సదా - ఎల్లప్పుడు; ముఖ్యాః త్రిధావములు;శేషాస్తు-మిగిలినపుష్యార్ద్రాశ్రవణోత్తరాషాఢోత్తరాభాద్రాశతభిషగ్రోహిణీ తవిష్ఠానక్షత్రములుతొమ్మిదియు; ఊర్ధ్వముఖాభిధాః — ఊర్ధ్వముఖముగలవి వృక్షాదిసంస్థాపనే - వృక్షాదులనాటుటయందు, శుభాః—మంచివి.

అవ॥ నక్షత్రములకు తిర్యఙ్ముఖాధోముఖోర్ధ్వముఖత్వములను వానికి ఫలములను జెప్పుచున్నారు.

తా॥ అశ్వనిమొదలు రేవతివరకు; నిరువదియేడునక్షత్రముల దెలుసుకొనుటకీక్రింద వ్రాయబడియున్న నక్షత్రజ్ఞాపకంబులగు సంఖ్యలచేతనాసంఖ్యావాచ్యనక్షత్రములఁ దెలుసుకొనవలయును. నక్షత్రజ్ఞాపకంబులగు సంఖ్యలు ౧;౫; ౭; ౧౩ ౧౪;౧౫;౧౭;౧౮;౨౭ ఈ సంఖ్యావాచ్యంబులగు తిర్యఙ్ముఖనక్షత్రములు స్తంభప్రతిష్ఠకు శుభకరంబులనియు ౨; ౩; ౯; ౧౦; ౧౧; ౧౬; ౧౯; ౨౦; ౨౫; ఉపసంఖ్యావాచ్యంబులగు నధోముఖనక్షత్రములు బావులు; గుంటలు;చెఱువులుమొదలైనవాటిని త్రవ్వుటకు శ్రేష్ఠములనియు ౪; ౬; ౮; ౧౨; ౨౧; ౨౨; ౨౩. ౨౪ ౨౬ ఈ సంఖ్యావాచ్యంబులగు నూర్ధ్వముఖనక్షత్రములు ౯ న్ని వనములు పైరులు మొదలైనవాటిని స్థాపించునెడల శుభకరంబులగునని తా॥

స్తంభప్రతిష్ఠకు నక్షత్రఫలనిర్ణయము ౨౫౩

శ్లో॥ నాసత్యాదితి రేవతీకరగురుశ్రోణత్రయేంతూత్తరా ।
మిత్రత్వష్టృవిధాతృభేషు సుతదా స్తంభప్రతిష్ఠార్థకా ।

యన్నిర్మాణగృహేశదేశవివరే స్తంభప్రతిష్ఠాం శుభాం ।
కృత్వా తద్గృహసంయుతాన్యభవనం కార్యం తథాతద్యుతమ్,

టీక॥ నాసత్యః-అశ్వినియు; అదితి-పునర్వసువును; రేవతి - రేవతియు; కర హస్తము; గురు-పుష్యమియు, శ్రోణత్రయ-శ్రవణధనిష్ఠాశతభిషములును;ఇందు-మృగశిర; ఉత్తరా-ఉత్తరాత్రయమును; మిత్ర-అనూరాధి; త్వష్ట్ర-చిత్తానక్షత్రము విధాతృ-రోహిణియు; ఏషు-ఈనక్షత్రములయందు స్తంభప్రతిష్ఠ - స్తంభప్రతిష్ఠ; సుతదా-సంతానప్రదము; అర్థదాచ-సంపత్కరమునగును; యన్నిర్మాణగృహేశదేశ వివరే-యత్-యే; నిర్మాణగృహ-కట్టెడుయిల్లుయొక్క; ఈశదేశ- ఈ శాన్యదిక్కు-యందు; వివరే గోతియందు; శుభాం-యోగ్యమగు స్తంభప్రతిష్ఠాం - స్తంభప్రతిష్ఠను; కృత్వా-చేసి; తద్గృహసంయుతాన్యభవనం - ఆగృహముతోకలసినమఱియొక యిల్లును; తథాఅట్లు తద్యుతం-దానితో కలియుదానిని; కార్యం-నిర్మించునది.

అవ॥ పూర్వశ్లోకమందు సామాన్యముగా స్తంభప్రతిష్ఠకునక్షత్రములఁజెప్పి మరల విశేషనక్షత్రములఁజెప్పుచున్నాఁడు

తా॥ అశ్వి; పున; రేవ; పుష్య; శ్ర; ధని; శత; మృ; ఉత్తర; ఉషా; ఉభా నూ, చి; రో ఈ ౧౫ నక్షత్రములు పుత్రకరంబులును; సంపత్కరంబులునియు ఆ స్తంభమును తాను కట్టబొయ్యెడి గృహమున కీశాన్యదిక్కున నొకపల్లముత్రవ్వి అందుఁ బ్రతిష్ఠచేసి పిమ్మట గృహనిర్మాణము చేయవలయుననిఇట్లు నిర్మితమైన గృహముతో మరల నెన్నిగృహములుగాని నిర్మాణము చేయునెడల లగ్నాది విచారము లనావశ్యకములని తా॥

వాస్తుపురుషస్థితిక్రమము

శ్లో॥ మాసేషు క్రమశ స్త్రిషు త్రిషు సదా ప్రాచీనభస్యాదితః -
స్వోపాదేయమహీషు వాస్తుపురుష స్తద్వామశాయీభవేత్ ।
త్యక్త్వా తచ్చరణేక్షణస్థకకుభౌ తత్పృష్ఠమూర్ధస్థది ।
క్ష్మాలాస్వేవ వినిక్షిపేత్తదుదరేశంకుంయథోక్తంసుధీః॥ ౨౫౪

టీక॥ వాస్తుపురుషః-వాస్తుపురుషుఁడు; క్రమశః- చెప్పఁబోవుక్రమముగా ప్రాచీనభస్యాదితః-తూర్పుదిక్కు భాద్రపదమాసము మొదలుగా;త్రిషుత్రిషు-మూడు మూడు మాసేషు మాసములయందు సదా - యెల్లప్పుడు తిష్ఠతి - ఉండుచున్నాఁడు స్వోపాదేయమహీషు-తనచే స్వీకరించతగిన భూములయందు తద్వామశాయీ -

అపురుషునకు యెడమప్రక్కగా మల్లి శయనించువాడు, భవేత్-ఉండును, తచ్ఛిరజే క్షణస్తకకుభౌ-ఆవాస్తుపురుషుని పాదముచూపుగలదిక్కులను, త్యక్త్వా-విడచిపెట్టి, తత్పృష్ఠమార్గస్థదిక్శాలాసు-ఆవాస్తుపురుషునివెనుకను శిరస్సువనున్నశాలలయందు, తదుదశే-ఆశాలామధ్యభాగమందు, సుధీః-విద్వాంసుడు, శంకుం-శంకువును, వినిక్షిపేత్-ఉంచవలయును:

అప. వాస్తుపురుషుం డుండెక్రమమును దానికి ఫలమును జెప్పుచున్నారు.

తా॥ వాస్తుపురుషుఁడు భాద్రపదముమొదలు 3 మాసములు తూర్పుతలగా నున్ను మార్గశీర్షము మొదలు 3 మాసములు దక్షిణశిరస్సుగానున్ను, ఫాల్గునము మొదలు 3 మాసములు పడమటితలగానున్ను, జ్యేష్ఠమాసము మొదలు 3 మాసముల వరకు ఉత్తరశిరస్సుగానున్ను, యెడమప్రక్కగా మల్లి శయనించియుండునుగాన నతనిపాదములున్న దిక్కునున్ను, నేత్రములచూపుచున్న దిక్కునున్నవదలి యతని శిరస్సును వీపునున్న దిక్కులయందుఁదాగట్టెడుగృహమునకు మధ్యభాగ మున శాస్త్రప్రకారముగ శంకుస్థాపన జేయవలయునని తా॥

శంకులక్షణము

శ్లో॥ తచ్ఛంకుం త్రివిధం విభజ్య సమశశ్చోర్ధ్వాదిభాగత్రయే ।
ప్యష్టాశ్రిం చతురశ్రి మత్రణ మృజుం చానశ్రిమేదంవిధమ్
సర్వేషాంచ వితస్తిమాత్రి మవధిః స్వర్ణాదిరత్నాన్వితం ।
గంధాద్యై రభిపూజితం శుభదినే శంకుం న్యసేన్మంగళైః॥

టీక॥ సర్వేషాం-సర్వములకు, వితస్తిమాత్రిం - ద్వాదశాంగుళమాత్రిము అవధిః-ప్రమాణము, తచ్ఛంకుం - ఆపండ్రెండంగుళములగల, శంకువును సమశః-సమముగా, త్రివిధం — మూడువిధములుగా, విభజ్య -విభాగించి, ఊర్ధ్వాది భాగత్రయే—పైభాగముమొదలు మూడుభాగములయందు, అష్టాశ్రిం-పైభాగమం దెనిమిదికోణములు, చతురశ్రిం-మధ్యమందు నాలుగుకోణములు, అనశ్రిం-క్రింది భాగమున కోణములు లేకుండ గుండ్రముగాను యింతేగాక, అత్రిణం—తోఁజలు మొదలగునవి లేకుండునట్లుగా, ఋజుం-వంకరలేనట్టి, ఏవంవిధం- ఈప్రకారము నున్న శంకును, గంధాద్యైః - గంధము మొదలగువానిచే, పూజితం - పూజింపఁ బడిన, శంకుం - శంకువును, కృత్వా - చేసి, స్వర్ణాదిరత్నాన్వితం - సువర్ణప్రవాళ మౌక్తికాదులతో కూడునట్లుగా, మంగళైః - మంగళవాద్యములతో, శుభదినే- మంచిదినమందు, న్యసేత్—స్థాపించవలయును.

అవ. శంకులక్షణమును జెప్పుచున్నాఁడు

తా॥ బ్రాహ్మణాది సమస్తవర్ణంబులవారును తొల్లిముడి వంపు లేకయుండెడు మ్రాఁకున జానెడుప్రొడవున నొకమేకునేర్పఱచి యామేకును సమాంశములుగా 3 భాగములు చేసి అందు అధోభాగమున గుండ్రముగనున్న మధ్యభాగమును నాలుగు మూలలుగలది గానున్న; మొదట నెనిమిదిమూలలు గలుగునట్లుచెక్కి దానివివ్వర్ణ రత్నాతులతో నున్నపల్లమున శుభనక్షత్రయుక్తమగు దివసంబున మంగళవాద్య ఘోషములతోడ నాటవలయునని తా॥

శంకువును స్థాపించుటకు ఫలనిర్ణయము ౨౧౬

శ్లో॥ వాపీకూపతటాక సేతుపరిఘా స్వేతాసుభిత్తైరథో ।
భిత్తీనామపి బాహ్యదేశనికటే సర్వత్ర దేవాలయే ।
భిత్తీనామపి చాంతరేచ నిలయే న్యాణాం పశూనాంసదా ।
తావత్కాలగృహస్థితి ర్గృహపతే ర్యావచ్ఛ శంకుస్థితిః ॥

టీక॥ వాపీకూపతటాకసేతుపరిఘాసు- వాపీ - దిగుడుబావులయందు, కూప- మాతులయందు, తటాం-చెరువులయందు, సేతు-అడ్డకట్టలయందు, పరిఘాసు-కంటకములయందు, ఏతాసు-వీట్లయందు, భిత్తైః-గోడకు, అధః-క్రిందిభాగమందును, సర్వత్ర-సమస్తమగు, దేవాలయే-దేవాలయములందు, భిత్తీనామపి-గోడలయొక్క, బాహ్యదేశనికటే-వెలుపటిప్రదేశములయందును, న్యాణాం-మనుష్యులయొక్క,పశూనాం-పశువులయొక్క, నిలయేచ-స్థానమునందు, భిత్తినాం-గోడలయొక్క, అంతరేచ-మధ్యదేశమందును, సదా-ఎల్లప్పుడు శంకువునుస్థాపించవలయును, శంకుస్థితి -శంకువుయొక్కవుండుట, యావత్-ఎంతకాలమో, గృహపతేః - యజమానునికి, తావత్కాలగృహస్థితిః-అంతకాలము యింటియందుండుట కలుగును [అనఁగా చిరకాలముండు శంకువును స్థాపించవలయుననుట]

అవ. శంకువును స్థాపించుటకు స్థలమును జెప్పుచున్నాఁడు.

తా॥ బావి, చెరువు, గుంటలు నేర్పరచెడిసమయమున వాటి కట్టలక్రింతను దేవాలయములఁ గట్టెడునమయమున ప్రాకారమునకు వెలపట సమీపప్రదేశమున మన్ను పశువులకొట్టము గృహనిర్మాణము చేయునెడల తామేర్పరచుకొనియున్న ఆయమునకు మధ్యప్రదేశమందును శంకుస్థాపన చేయవలయునని యు మఱియు శంకువెంతకాలము వరకుమందునో అంతకాల మాగృహపతికి సౌఖ్యముగానుండును గావ బహుకాలముండదగిన మ్రాఁకుచే శంకువు నేర్పరచవలయునని తా॥

శంకుగృహశుభాశుభ వృక్షనిర్ణయము — అ॥ ౭

శ్లో॥ కారంజార్జునఫాలసీపకుటజాః పారాదమందారకా ।
బిల్వా వైణవయుగ్మపత్రిఖదిరా వృక్షాశ్శుభా స్సద్మసు ।
త్యాజ్యా దగ్ధవిభీతి కాస్స్నుహివటాసింబాశ్చ యేకంటకా ।
అశ్వత్థామ్రకపిత్థతాళవకుళప్లక్షా అగస్త్యాదయః ॥

టీక॥ కారంజ—కానుగ, అర్జున - మద్ది, సాల—ఏపి, సీప-కదప, కుటజాః-కొడిసె, పారాద - తాలవిశేషములు, మందారకాః — పారిజాతములు, బిల్వాః - మారేడు, వైణవ-వెదుళ్ళు, యుగ్మపత్రి-దేవకాంచనములు, ఖదిరాః—ఖదిరములు: సద్మసు-గృహములవిషయమై, శుభాః - మంచివి, దగ్ధాః - తగలపెట్టబడినవి, విభీతకాః-గచ్చచెట్లు, స్నుహి - జెముడుచెట్లు: వటాః - మఱ్ఱిచెట్లు: సింబాః -వేపచెట్లు యే-ఏవి: కంటాః-ముండ్లుగలవో: తే-అవి: అశ్వత్థ-రావి: అమ్రి-మామిడి: కపిత్థ-వెలగ: తాళ - తాటి: వకుళ—బగడ: ప్లక్ష - జువ్వి: అగస్త్య - నల్లవిపి: ఆదయః-మొదలగువృక్షములు: త్యాజ్యాః-విడవతగినవి. [అవఁగావలికిరాతనుట]

అవ. శంకువును స్థాపించుటకును: గృహముకట్టుటకును: శుభాశుభవృక్షములను జెప్పుచున్నారు.

తా॥ గానుక: మద్ది: యేపే: కదప,కొడిశపాల, శ్రీతాళము: పారిజాతము: వెదుళు: దేవకాంచనము: చండ్రి ఇవి శుభకరంబులవియు. కాలివచెట్లు: తాండ్రి జెముడు: అత్తి: అశ్వత్థము: మామిడి: మఱి: ముండ్లుగలచెట్లు: తాటిచెట్లు: అశోకము: వేపచెట్లు జువ్వి అగిశ ఈచెట్లు అశుభకరంబులవియను తా॥

గృహదిఙ్నిర్ణయము — అ॥ ౮

శ్లో॥ ప్రాచ్యాంస్నానగృహంచపాకసదనంవహ్నౌతుసుస్త్యాలయో
యామ్యాయా మథశస్త్రసద్మ జనుజే గుక్త్వాలయఃపశ్చిమే।
వాయావ్యాం పశుమందిరం శుభకరం భాండారవేశ్మోత్తరే
శైవే దేవగృహంప్రశస్తమఖిలంస్వస్వాయకార్యంసదా ॥

టీక॥ ప్రాచ్యాం - తూర్పుదిక్కున: స్నానగృహం - స్నానముచేయువిల్లు వహ్నౌ-అగ్నేయమందు: పాకసదనం-వంటయిల్లును: యామ్యాయాం- దక్షిణమున సుస్త్యాలయః-పరుండుయిల్లును: ఉనజే-నైర్ఋతిదిక్కున: శస్త్రసద్మ-ఆయుధకాల

యును, పశ్చిమే-పడమర,భుక్త్యాలయం-భోజనముచేయునిల్లును:వాయవ్యాం-వాయవ్య దిక్కునందు: పశుమందిరం-పశుకాలమును:ఉత్తరే-ఉత్తరమందు:తండారవేశ్మ-ధనధాన్యాదులకొట్లును: శైవే-ఈశాన్యదిక్కున: దేవగృహం - దేవతార్చనయిల్లును: శుభకరం - మంచినిచేయును: అఖిలం - సమస్తగృహములు: వ్యస్యాయ-తమతమ ఆయములు తప్పకుండ: కార్యంచేత్—చేసినచో: ప్రశస్తం—ఉత్తమమైనది.

అవ. గృహములకు దిఙ్నిర్ణయమును జెప్పుచున్నారు.

శా॥ తూర్పున స్నానగృహమును: ఆగ్నేయమున వంటయిల్లును: దక్షిణమున పడికటిల్లును: నైర్ఋతిదిక్కున నాయుధగృహమును: పశ్చిమమున భోజన గృహమును వాయవ్యమున పశువులగృహమును: ఉత్తరమున దొక్కనగృహమును: ఈశాన్యభాగమున దేవపూజాగృహమును: నీవరసన గట్టిరేవి మంగళకరములగునవియువాయాగృహములశిల్పశాస్త్రానుసారముగనాయుముతప్పకఁగట్టవలయును:

రాజులనైమిత్తికగృహములకు స్థాననిర్ణయము

శ్లో॥ ఇంద్రాగ్న్యోర్రథమంధనస్యసదనంఘాతం యమాగ్న్యోర్గృహం
దైతేయాంతకయోః పురీషసదనం విద్యాగృహం మధ్యమే ।
తక్షోవారుణయోశ్చ రోదనగృహం తోయేశవాయవ్యయో ।
ర్మధ్యేకామగృహంకుబేరమరుతోః కుర్యాత్సదా భూపతిః ॥

టీక॥ ఇంద్రాగ్న్యోః-తూర్పుఆగ్నేయదిక్కులయందు: అథ-పిమ్మట:మధ్యే-మధ్యయందు: మంధనస్య-చల్లచేయుటకు: భవనం-యిల్లును:యమాగ్న్యో-దక్షిణాగ్నేయములయొక్క: మధ్యే-మధ్యయందు: ఘాతం-వడ్లుతంపు: గృహం-యిల్లును: దైతేయాంతకయోః — దక్షిణనైర్ఋతులయొక్క: మధ్యే - మధ్యయందు: పురీషసదనం-పాకిదొడ్డిని: రక్షోవారుణయోః - నైర్ఋతిపడమటలయొక్క: మధ్యమే—మధ్యయందు: విద్యాగృహం-చదువుకునేయిల్లును: తోయేశవాయవ్యయోః-పడమరవాయవ్యదిక్కులయొక్క: మధ్యే-మధ్యయందు: రోదనగృహం - దుఃఖనిలయము: కుబేరమరుతోః-ఉత్తరవాయవ్యములయొక్క: మధ్యే-మధ్యమందు: కామగృహం క్రీడాగృహమును: సదా-ఎల్లప్పుడు: భూపతిః-రాజు: కుర్యాత్-చేయవలయును.

శ్లో॥ కౌబేరేశ్వరయోశ్చ వైద్యభవనం శక్రేశయోః స్నాతికం ।
జ్యేష్ఠాకృత్తికయోర్వ్యథాతృభవనం స్వస్మాత్యమే పశ్చిమే ।
శాలానాముపరి స్థితేషు భవనేష్వేవం విచింత్యం బుధైః
తత్యుచ్ఛం నహి నాతినీచ మథవాసామ్యంగృహంకారయేత్॥

టీక॥ కౌబేరీశ్వరయోః - ఉత్తరేశాన్యములయొక్క: మధ్యే - మధ్యమందు భైషజభవనం-ఔషధగృహమును, శాక్రేశయోః-తూర్పుతూర్పుశాన్యములయొక్క,మధ్యే మధ్యమందు: పౌతికం-పవిత్రవించువిల్లును: స్వస్మాత్-తనయిల్లుకంటె,యమే-దక్షిణమందు, పశ్చిమేచ-పశ్చిమమందు, జ్యేష్ఠభ్రాతృ-పెద్దన్నయొక్క, పితృవ్య - పినతండ్రి యొక్క: మాతృ-తల్లియొక్క, భవనం-యిల్లును, కుర్యాత్ -నిర్మించవలయును, శాలానాం-గృహములయొక్క: ఉపరి- పైభాగమందు, స్థితేషు - ఉన్నట్టి, భవనేషు-యిండ్లయందు, ఏవం - ఈప్రకారమే, వించిత్యః - విచారించతగినది. గృహం-యిల్లును అత్యుచ్చం-మిక్కిలియెత్తైనదానిగాను అతినీచమపి - మిక్కిలి తక్కువైనదానిగాను, నకారయేత్ - కట్టించకూడదు, సామ్యం - సమానముగా కారయేత్-కట్టించవలయును.

అవ॥ రెండుశ్లోకములచేత రాజులనైమిత్తికగృహములకుస్థానములఁ జెప్పుచున్నాడు

తా॥ ప్రాగ్నేయదిక్కులకు మధ్యభాగంబున పెరుగుజిఱుకుటకును, దక్షిణాగ్నేయ మధ్యభాగంబున శాస్త్రముతంపుటకును: నైఋతి దక్షిణములకు మధ్యభాగంబున మూత్రోద్యుత్సర్జనమునకును,నైర్ఋతిపశ్చిమంబులకుమధ్యంబునవిద్యాభ్యాసమునకు, పశ్చిమవాయవ్యములకు మధ్యంబున ఉపశించుటకును: ఉత్తర వాయవ్యములకు మధ్యంబున క్రీడించుటకును, నీశాన్యోత్తరములకు మధ్యంబున వైద్యము చేయుటకును: ప్రాగ్దిశాన్యములకు మధ్యంబున ప్రసూతికిని గృహము నేర్పరచవలయుననియు తనయింటికి దక్షిణంబుననైనను: పశ్చిమంబుననైనను, తనయన్న పెత్తండ్రి పినతండ్రివీరలకు గృహములనేర్పరచ వలయుననియు పైమిద్దెగట్టించునెడల నీగృహములకు జెప్పఁబడినక్రమంబుననే అతుముమొదలగు లక్షణముల నాలోచింపవలయుననియు: మిక్కిలిపొట్టిపొడవులేక సమముగా నుంతు నటుల గృహములు గట్టవలయునని తా॥

జాతుఫలనిర్ణయము ౨౬౧

శ్లో॥ ఆయా స్స్యుర్వ్యజథూమసింహశునకా ఉష్ట్రో ఖరాశ్చోగజః।
కాకోఽశ్వో హి కృతార్థతాంచమరణంశశ్వజ్జయించామయమ్
రాజ్యం దుఃఖకరం సదా సుఖకరం తన్నిష్ఫలంచ క్రిమా ।
త్రాగాద్విషపి సంయుతా గృహపతేర్దద్యుర్వ్యజాద్యాఃఫలమ్

మిః ఆయాః-ఆయములు: స్యుః-అగుచున్నవి: ధ్వజాద్యాః—ధ్వజము మొదలునాయములు: క్రమాత్-క్రమముగా: ప్రాగాదిషు-తూర్పు మొదలగుదిక్కులయందు: సంయుతాః-కూడినవగుచు: గృహపతేః - యజమానునికి: కృతార్థతాం: మనోరథసిద్ధిని: మరణం-మరణమును: శశ్వత్-యెల్లప్పుడు: జయం-జయమును: ఆమయం- రోగమును రాజ్యం-రాజ్యమును దుఃఖం - దుఃఖమును సదా - ఎల్లప్పుడు శుభం - శుభమును తన్నిష్ఫలం- తత్ అయజమానునికి నిష్ఫలం - ఫలములేకుండుటను దద్యుః ఇచ్చుచున్నవి:

అవ॥ ధ్వజాయము మొదలగు నెనిమిదింటికి ఫలమును జెప్పుచున్నారు

తా॥ ధ్వజాయము ధూమాయము సింహాయము శునకాయము వృషభాయము ఖరాయము గజాయము కాకాయము ఇవి తూర్పు మొదలుగ నీశాన్యదిక్కు వరకు వరుసగ దప్పకయుండెనేని గృహపతికి సత్ఫలంబునిచ్చు వరుసతప్పెనేనిక్రమంబుగ ఇష్టసిద్ధి మరణము జయము రోగము రాజ్యము దుఃఖము శుభము ఫలాభావము ఈఫలంబుల గిలుగజేయునని తా॥

ధ్వజాద్యాయములు

శ్లో॥ పాదాధిక్యసమో ధ్వజో యదిగజః పాదేన హీన స్సమః ।
సాగోనోవిషమోహరిస్తువిషమస్సాంఘ్రిర్వృషాయో భవేత్ ।
ధ్వాంక్షాయస్తు భవేచ్చ కేవలసమస్సార్థోఽసమాయఃఖర ।
శ్వాయస్స్యాద్విషమస్తుసార్థసమోధూమస్స్వదిక్ష్వర్థదాః ॥

టీక॥ పాదాధిక్యసమోయది—సమాయము పాదాధికముగలదైనచో: ధ్వజః-ధ్వజాయము: స్యాత్-అగును: పాదేన-ఒకపాదముతో: హీనః-తక్కువగు: సమః-సమాయము: గజః—గజాయమగును: విషమః-విషమాయము: పాదోనః - పాదము తక్కువగాగలదగుచూ:హరిః-సింహాయమగును:విషమః-విషమాయము:సాంఘ్రిః-పాదముతోకూడినవదగుచూ: వృషాయః-వృషభాయము: భవేత్—అగును.కేవలసమః పాదాద్యధికన్యూనతలులేకుండునది, ధ్వాంక్షాయః-కాకాయమగును: అసమాయః — విషమాయము: సార్థః—సగముతోకూడినవదగుచూ ఖరః—ఖరాయమగును:విషమస్తు-కేవలవిషమాయము: శ్వాయః—శునకాయము: స్యాత్-అగును: సార్థసమః - సగమధికమగుసమాయము: ధూమః-ధూమాయమగును: (విశాలమంతటను వాలగుండవలయును] ఏతే-ఈఆయములు స్వదిక్షు-తమతమదిక్కులు: అర్థదాః- ధనకరములు (ఇతరదిక్కుల నశుభకరములని తాత్పర్యము)

అవ॥ త్వజాద్యాయముల స్వరూపమును దెలియజేయుచున్నాఁడు

తా॥ గృహముగట్టుటకై యేర్పరచినప్రదేశమునందాయింటికివిడివిగొలువగానాపరిమాణము పాతికెయధికముగా సమసంఖ్యగలదైయున్న త్వజాయమగు,పాతికెతక్కువగా సమసంఖ్యగలదైయున్న గజాయమగు; పాతికతక్కువగా బేసిసంఖ్యగలదైయున్న సింహాయం; పాతికెహెచ్చుగా బేసిసంఖ్యగలతయియున్న వృషభాయం యెచ్చుతగ్గులలేక సమసంఖ్యలగలదయియున్న కాకాయమగు; అర్థమధికముగవిషమసంఖ్యగలదైయున్న ఖరాయమగుకేవలవిషమసంఖ్యగలదైయున్నశునకాయమగు అర్ధమతిశయంబుగ సమసంఖ్యగలదైయున్న ధూమాయమగు,నీచెప్పఁబడినత్వజాద్యాయముల కన్నిటికిని చెతల్పచతుస్సంఖ్యాకమై యుండవలయు; నీ ఆయములు ముందుఁజెప్పియున్నతెరంగునతమతమదిక్కులయందున్నశుభకరంబులగును;వ్యత్యాసముగానున్న నశుభకరంబులగునని తా॥

గజతురంగాదిశాలల గట్టుటకు ఆయనిర్ణయము ౨౩ 3

శ్లో॥ ఉష్ట్రాణామపి దంతినాంచ భవనం కార్యం త్వజేవాగజే ।
హ్యశ్వానం సదనం ధ్వజేచ వృషభే యద్వా పశూనామపి॥
స్త్రీశయ్యాసనయంత్రికర్మభవనం సింహే ధ్వజేవా వృషే ।
సర్వేషామపి సర్వకర్మసు సదా కార్యోధ్వజా యోర్థదః ॥

టీక॥ ఉష్ట్రాణాం - ఒంటెలయొక్క, దంతినామపి - యేనుఁగులయొక్క, భవనం-శాల, త్వజే-త్వజాయమందైనా; గజే-గజాయమందైనా,కార్యం-నిర్మించ, తగినది-అశ్వానాం-గుఱ్ఱములయొక్క, పశూనాం పశువులయొక్క, సదనం-యిల్లు ధ్వజే-త్వజాయమందైనా, వృషభే- వృషభాయమందయినా; కార్యం - యేర్పఱచ, దగినది, స్త్రీ-స్త్రీలయొక్క, శయ్యా-పరుంకునట్టియు, ఆసన - కూర్చుంకునట్టియు యంత్రికర్మ యంత్రములుచేయునట్టియు,భవనం-ఇల్లు;సింహే-సింహాయమందయినా త్వజే-త్వజాయమందైన; వృషే-వృషభాయమందయినా, కార్యం-చేయతగినది, యద్వా-లేక, సర్వేషామపి-సమస్తమగువాట్లకు, సర్వకర్మసు-సమస్తకర్మలయందు సదా-ఎల్లప్పుడు, అర్థదః-శుభకరమగు, త్వజాయః-త్వజాయము కార్యః-చేయతగినది

అవ॥ గజతురంగాదిశాలలఁగట్టుటకు నాయముల నిర్ణయింపుచున్నాఁడు.

తా॥ ఒంటెలకును, ఏనుగులకును, ద్విజగజాయములలో నొకటిచేతనగుఱ్ఱములకును; పశువులకును, త్వజవృషభాయములలో నొకటిచేతను స్త్రీలు శయనించుటకు ఆస్థానమునకును, యంత్రకర్మలకును; సింహత్వజ వృషభాయములలోనొకటి

చేతను గృహములుగట్టిరేని శుభముగలుగు నిదియుఁగాక వీటెప్పుఁబడినయన్నియుం డ్లకును; త్వజాయము శుభకరంబగునని తా॥

గృహనిర్మాణ నిషిద్ధకాలము

శ్లో॥ అర్కే-పావకధిష్ణ్యగేచ భరణీధిష్ణ్యోత్తరార్థాన్వితే।
బ్రహ్మర్క్షాదిమపాదగేపి యది వాచంద్రేఽగ్నిధిష్ణ్యాన్వితే।
భౌమే చాగ్ని మఘాంత్యభాగ్యసవిత్రీక్రివ్యాదపుష్యాన్వితే।
స్యాదుఃఖంబహు దహ్యతేచభవనం స్తంభప్రతిష్ఠాగమే॥ ౨౬౪

టీక॥ స్తంభప్రతిష్ఠాగమే- స్తంభప్రతిష్ఠాకాలమందు, అర్కే - సూర్యుఁడు; పావకధిష్ణ్యగే—కృత్తికనుబొందినవాఁడగుచుండగా, భరణీధిష్ణ్య - భరణీనక్షత్రము యొక్క, ఉత్తరార్థన్వితే ఉత్తరార్థముతో; అన్వితే-కూడియుండగాను; బ్రహ్మర్క్ష - రోహిణీనక్షత్రముయొక్క; ఆదిమపాదగే— మొదటిపాదమును బొందియుండఁగా, చంద్రేవా-చంద్రుఁడైనా; అగ్నిధిష్ణ్యాన్వితే- కృత్తికానక్షమును బొందియుండగా; భౌమే - కుజుఁడు; అగ్ని-కృత్తిక; మఘ-మఘ;అంత్య— రేవతి; భాగ్య- ఉత్తర సవిత్ర-హస్త; క్రివాత్యమూల; పుష్య-పుష్యమి; ఏతైః- వీటితో; అన్వితే - కూడి యుండగను; బహుదుఃఖం—మిక్కిలిదుఃఖం; స్యాత్-కలుగును-భవనం — ఆగృహ మున్ను; దహ్యతే - భస్మముకాగలదు.

అవ॥ రెండుశ్లోకములచే నిల్లుగట్టుటకు కొరగాని కాలములఁజెప్పుచున్నాఁడు

తా॥ స్తంభప్రతిష్ఠజేయు నవసరంబునసూర్యుండుకృత్తికానక్షత్రమందైనను భరణీనక్షత్రోత్తరార్థమందయినను రోహిణీనక్షత్రప్రథమపాదమందైనను చంద్రుడు కృత్తికయందయినను; అంగారకుఁడు కృత్తిక; మఘ రేవతి ఉత్తర ఫల్గునీహస్త మూల పుష్యమి ఈనక్షత్రములయందయినను ఈరీతున మందిరేని గృహపతికి బహు దుఃఖముఁ గలుగుటయుగాక యాగృహ మగ్నిదగ్ధమగునదియును తా॥

శ్లో॥ మిత్రేంద్రానిలభాద్రపాద్వయయమేష్వేతేషు సంస్థేశనౌ।
తత్సద్మాశువిగృహ్యతే సుబలిభిర్దైతేయయక్షాదిభిః।
ఏకశ్శత్రుగృహస్థితోందశమగో ద్యూనస్థితోవా గ్రహః।
స్తద్గేహంపరహస్తగం బలుభవే న్నిర్మాణలగ్నబలాత్ ౨౬౫

టీక॥ మిత్ర-అనూరాధ; ఇంద్ర-జ్యేష్ఠా; అనిల- స్వాతి భాద్రపాద్వయం పూర్వాభాద్రోత్తరాభాద్రలు యమేషు- భరణులయందు ఏతేషు - ఈనక్షత్రముల యందు;శనౌ-శనిః సంస్థే-ఉండగా; యత్ - ఏయిల్లు; క్రియతే - చేయఁబడునో

తత్—ఆ. సద్మ—యిల్లు: ఆశు-శీఘ్రముగా; సుబలిభిః-మిక్కిలిబలముగలదై: తేయ-యక్షాదిభిః - దైతేయాః - బ్రహ్మరాక్షసులు: యక్షాః-క్షుద్రపిశాచములు: ఆదిభిః-మొదలగువానిచే: నిగృహ్యతే - ఆక్రమించఁబడుచున్నది: ఏకః - ఒకః గ్రహః-గ్రహము: శత్రుగృహస్థితః-శత్రుక్షేత్రమునందును: దశమగః - స్తంభప్రతిష్ఠాలగ్నమునకు పదింటమందుచు: దూన్యస్థితః-సప్తమమందుండుచు: తద్గేహః-అగృహము: పరహస్తగం—పరాధీనమైనది: భవేత్తలు-అగునుగదా: నిర్మాణలగ్నాబలాత్-గృహనిర్మాణలగ్నము బలహీనమైనచో.

తా॥ శనైశ్చరుఁడు: అనూరాధ - జ్యేష్ఠ - స్వాతి - పూర్వాభాద్ర-ఉత్తరాభాద్ర-భరణి ఈ ఒ నక్షత్రములయందుండుఁగ గట్టినగృహము: పిశాచ బ్రహ్మరాక్షసుల కాలయంబగు నొకశుభగ్రహముగాని పాపగ్రహముగాని స్వశత్రుక్షేత్రగతమై స్తంభప్రతిష్ఠాలగ్నమునకు ౧౦ంట ౭ట మందగఁకట్టిన గృహమవ్యాక్రాంతమగునని తా॥

గృహముకట్టుటకు ముఖ్యకాలములు

శ్లో॥ చిత్రాశ్వార్యమహస్తచంద్రవిధీషు స్థాయీ బుధః శ్రీప్రదో।
బ్రహ్మర్క్షేందువ్యహివైష్ణవోత్తరజలే ష్విజ్య స్థితః పుత్రదః
రుద్రాదిత్యవసుద్విదైవజలరాట్చిత్రాస్థితో ధాన్యద ।
శుక్రాస్సప్తగఏవచే త్యహగతః స్తంభప్రతిష్ఠాగమే ॥

టీక॥ స్తంభప్రతిష్ఠాగమే—స్తంభప్రతిపాకాలమందు, చిత్ర-చిత్ర, అశ్వి-అశ్విని, అర్యమ - ఉత్తర, హస్త - హస్త, చంద్ర-మృగశిర, విధిషు-రోహిణి, ఏతేషు— వీటియందు, బుధః - బుధుఁడు, స్థాయీచేత్ -ఉన్నచో, శ్రీప్రదః-జయమిచ్చును, బ్రహ్మ-రోహిణి, అర్క-పుష్యమి, ఇందు-మృగశిర, అహి-ఆశ్లేష, వైష్ణవ — శ్రవణము, ఉత్తర—ఉత్తర ఉత్తరాషాఢ ఉత్తరాభాద్రలుమూడు, జల—పూర్వాషాఢ, ఏతేషు - వీటియందు, ఇజ్యః - బృహస్పతి, స్థితశ్చేత్ -ఉన్నచో, పత్రదః-పుత్రులనిచ్చును, శుక్రః-శుక్రుఁడు, రుద్ర-ఆర్ద్ర, ఆదిత్య-పునర్వసు,వసు ధనిష్ఠ: ద్విదైవ-విశాఖ: జలరాట్ - శతభిషము: చిత్రా—చిత్ర: ఏతేషు—ఈనక్షత్రములయందు: స్థితః-ఉన్నవాఁడగుచు: ధాన్యదః - ధాన్యమునిచ్చును: సప్తగశ్చేత్-స్తంభప్రతిష్ఠాలగ్నమునకు నేడింటమందినను: గృహగతః-స్తంభప్రతిష్ఠాలగ్నమునబొందినను: ధాన్యదః-ధాన్యమునిచ్చును.

అవ. గృహనిర్మాణమునకు ముఖ్యకాలమును జెప్పుచున్నాఁడు.

అ॥ స్తంభప్రతి కాలమందు చి-అశ్వి-ఉప-హ-మృ-రో ఈ ఒ నక్షత్రములయందును బుధుఁడుండిన గృహపతికి నైశ్వర్యప్రభుఁడగును రో-పుష్య-మృ

ఆశ్లే-శ్రి-ఉప-ఉషా-ఉభా-పూషా ఈ ౯ నక్షత్రములయందు బృహస్పతియుండిన పుత్రప్రదుఁడగును. ఆర్ద్రా-పున-భ-శ-చి ఈ ౬ నక్షత్రములయందయినను స్తంభ ప్రతిష్ఠాలగ్నమందైనను, లగ్నమునకు ౬నైనను,శుక్రుఁడుండినధాన్యప్రదుఁడగును.

స్తంభప్రతిష్ఠాలగ్నమునకు గ్రహస్థితిఫలము ౨౬౭

శ్లో॥ పాపేషు త్రిభవారిగేషు బలిషు స్తంభప్రతిష్ఠాలయా ।
తేఽంద్రాద్విత్రిభవత్రికోణసహితే ప్యార్యజ్ఞకావ్యేందుషు ।
స్వోచ్చస్వాలయమిత్రరాశిసహితే ష్వర్కాదిషు ద్రవ్యదం
కార్యం సద్మ గురౌ భృగౌ రిపుగతే నీచస్థితే వార్తిదమ్॥

టీక॥ బలిషు-స్థానాదిబలములుగల, పాపేషు-క్రూరగ్రహములు, స్తంభ ప్రతిష్ఠాలయాన్-స్తంభప్రతిష్ఠాలగ్నముకంటె, త్రిభవారిగేషు - త్రి-మూట, భవ-పదకొండింట, అరి-ఆఱింట, గేషు-ఉండఁగా, ఆర్యజ్ఞకావ్యేందుషు - ఆర్య-బృహస్పతిజ్ఞ-బుధుఁడు, కావ్య-శుక్రుఁడు, ఇందుషు - చంద్రుఁడు, కేంద్రా-కేంద్రములలో, ద్వి-రెంటిలో, త్రి-మూటిలో, భవ-పదకొండింటిలో, త్రికోణ-త్రికోణములలో, సహితేషు-ఉండఁగా, అర్కాదిషు-సూర్యాదిశుభపాపగ్రహములు, స్వోచ్చ-తమ ఉచ్చలయందు, స్వాలయ-స్వక్షేత్రములయందు, మిత్రరాశి-మిత్రగృహములయందు, సహితేషు-ఉండఁగా, సద్మ - ఇల్లు, కారంచేన్-కట్టినట్లయిన, ద్రవ్యదం-సంపత్కరమగును, గురౌ-బృహస్పతియు, భృగౌ - శుక్రుఁడును, రిపుగతే-శత్రుక్షేత్రమందున్న, నీచస్థితే-నీచస్థితియందున్న, అర్తిదం-పీడచేయును.

అవ. స్తంభప్రతిష్ఠాలగ్నమునకు గ్రహస్థితిని జెప్పుచున్నాఁడు.

తా॥ బలయుక్తములైన పాపగ్రహములు లగ్నమునకు ౩-౬-౧౧ ఈస్థానములయందును, గురు-బుధ-శుక్ర-చంద్రులు, ౧-౨-౩-౪-౫-౭-౯-౧౦-౧౧ యీస్థానములయందును సూర్యాది సమస్తగ్రహంబులును, తమతమ యుచ్చస్థానములయందును, స్వక్షేత్రములయందును, మిత్రక్షేత్రముల యందుండఁగాఁగట్టిన యిల్లుసంపత్ప్రదంబగును, బృహస్పతితనకు శత్రుక్షేత్రమగు మకరరాశిగతుఁడై యుండఁగాను శుక్రుఁడుతనకు నీచక్షేత్రమగు కన్యారాశిగతుఁడై యుండగానుఁ గట్టిన యిల్లు పీడాకరంబగునని తా॥

స్తంభప్రతిష్ఠాలగ్న రాజయోగములు ౨౬౮

శ్లో॥ లగ్నే కర్కటకే యదా గురుదినే జీవేందుసంస్థేఽథవా ।
నిర్మాణే భవనేసి జాతపురుషో రాజాభవే త్సర్వదా ।

లగ్నే చాపగృహే ఝషే గురుదినే శుక్రార్క సంస్థేతథా ।
నిర్మాణే భవనేపి జాతపురుషో భూసోధవా తత్సమః ॥

టీక॥ గురుదినే-గురువారమందు, జీవేందుసంస్థే—బృహస్పతిచంద్రులున్న' కర్కటకే కర్కటకమను: లగ్నే—లగ్నమందు, నిర్మాణే — నిర్మించిన, భవనేపి-గృహమందున్న, జాతపురుషః—పుట్టినపురుషుఁడు, సర్వదా-ఎల్లప్పుడు, రాజా-రాజు భవేత్-అగును, గురుదినే-గురువారమందు, శుక్రార్కసంస్థే-శుక్రబృహస్పతులున్న, చాపగృహే-ధనుర్లగ్నమందు, ఝషేవా-మీనలగ్నమందయినా, నిర్మాణే—నిర్మించిన, భవనే-యింటియందు, జాతపురుషః-పుట్టినపురుషుఁడు: భూపః.రాజా: భవేత్-అగును: అథవా-కాకున్న: తత్సమః—రాజసముఁడైనా: భవేత్-అగును.

అవ. స్తంభప్రతిష్ఠాలగ్నమునకు రాజయోగములఁ జెప్పుచున్నాఁడు.

తా॥ గురువారమున గురుచంద్రులుండెడి కటకలగ్నమునందుఁ గట్టినయింటఁబుట్టిన పురుషుఁడు బ్రతికినన్నాళ్లును వసుధాధిపుఁడయియుండును. ఆ గురువారమునను గురుశుక్రులుండెడి ధనుర్మీనలగ్నముల యందుఁగట్టినయింటఁబుట్టినవరుడు నరాధిపుఁడయినను నరాధిపసమానుండయిన నగునని తా॥

లగ్నగ్రహబల ఆయుర్నిర్ణయము

శ్లో॥ ఆయుష్యం శతవర్ష మిజ్యసహితే తద్వచ్ఛుక్రాన్వితే ।
తస్యార్ధ్యం బుధసంయుతే సుబలిభి స్సౌమ్యైస్త్రిభిస్సంయుతే
లగ్నే నిర్మితదర్మవస్తు బహవ సంవత్సరా స్సౌఖ్యాఢ్యా ।
స్తద్గేహే వసతోనరస్య బహవో భోగా భవేయుస్సదా ॥

టీక॥ ఇజ్యసహితే-గురుయుక్తమగు: లగ్నే-లగ్నమందు: నిర్మితదర్మవః-కట్టినయిల్లుకు: శతవర్షం-నూఱుసంవత్సరములు: ఆయుష్యం-ఆయుర్దాయము:శుక్రాన్వితే-శుక్రునితోఁగూడిన లగ్నమందు: తద్వత్ - నూఱువత్సరములాయుష్షు: బుధసంయుతే-బుధునితోగూడినలగ్నమందు: తస్య-ఆనూటిలో: అర్ధం-సగము [ఏబదియనుట] సుబలిభిః-స్థానాదిబలముకలిగిన: త్రిభిః-ముగ్గురగు: సౌమ్యైః-శుభగ్రహములతో: సంయుతే - కూడినలగ్నమందు నిర్మాణమయిన యింటికి: ఆయుష్యం-ఆయువు: బహవః - అనేకమగు: వత్సరాః-సంవత్సరములు: తద్గృహే-ఆయింటియందు: వసతః-నివసించిన, నరస్య-పురుషునికి: సర్వదా-ఎల్లప్పుడు: సుఖాః-సుఖములు: బహవః-అనేకమగు: భోగాశ్చ-భోగములు: భవేయుః-కాగలవు.

అవ. లగ్నమందుండెడి గ్రహముల బలమువలన నిండ్లకు నాయువును నిర్ణయింపు చున్నాఁడు.

తా॥ గురుశుక్రులు లగ్నమందుండఁగ కట్టినయిల్లునూఱుసంవత్సరంబులును బుధుఁడు లగ్నమందుండఁగ గట్టినగృహము ౫౦ సంవత్సరంబులును, స్థానాది బలయుక్తంబగు నీ శుభగ్రహత్రయముతో ఁగూడియున్న లగ్నమందుఁ గట్టిన యిల్లు నూటికి నతిశయించిన సంవత్సరంబులు స్థితంబుగ నుండుటయేగాక యాయింటనున్న నరునకత్యంతమంగళభోగంబులు గలుగుచుండునని తా॥

క్షణికవాస్తుస్వరూపము ౨౭౦

శ్లో॥ ఏకద్విత్రిచతుష్టయే ష్వనుదినం యామేషు సూర్యోదయా।
త్సౌమ్యప్రాగ్యమపశ్చిమేషు దివసే తద్వత్క్షపాయామపి ।
వాస్త్వీశో భువి సంవిశేత్ప్రథమతో యద్వచ్చతద్వత్క్రమా
ద్విజ్ఞేయం క్షణవాస్తు నామ త దిదం స్తంభప్రతిష్ఠాగమే ॥

టీక॥ వాస్త్వీశః-వాస్తుపురుషుఁడు, అనుదినం-ప్రతిదినమందు, దివసే-పగటియందు, ఏకద్విత్రిచతుష్టయేషు- ఏక - ఒకటి, ద్వి-రెండు, త్రి - మూడు, చతుష్టయేషు - నాలిగింటియందు, సూర్యోదయాత్ - సూర్యోదయమునుంచి, సౌమ్యప్రాగ్యమపశ్చిమేషు- సౌమ్య-ఉత్తరమందు, ప్రాక్-తూర్పునందు, యమ-దక్షిణమందు, పశ్చిమేషు- పశ్చిమమందు, భువి-భూమియందు, సంవిశేత్-ప్రవేశించును క్షపాయామపి-రాత్రులయందును, తద్వత్-అప్రకారము వాస్తుపురుషుడుప్రవేశించును, ప్రథమతః-ముందుగా, మాసేషుక్రమశః-అనుక్రమమందు, యద్వత్-ఎట్లో,తద్వత్ అట్లుగానే, క్రమాత్-క్రమముగా, విజ్ఞేయం-తెలియతగినది, [అనఁగా వాస్తుపురుషుఁడు ప్రాతఃకాలమందు ఉత్తరచ్ఛాయగలవాఁడై యుండును కనుక వానిచరణప్రదేశమందున్న దక్షిణప్రాగ్దిక్కుల విడువవలయును, ఉత్తరపశ్చిమములైతేవాస్తుపురుషునకు పృష్ఠశిరస్సులనున్నవి కనుకమంచివి. ఇట్లైతిక్కునమందునో ఆదిక్కుకు పాదములుండుదిక్కునువదలిపృష్ఠశిరస్సులుండుదిక్కులగ్రహింపవలయును,తత్-అ ఇదమేవ-ఇదే, క్షణవాస్తునామ - క్షణవాస్తువనుపేరుగలది, స్తంభప్రతిష్ఠాగమే-స్తంభప్రతిష్ఠాగమమందు,విజ్ఞేయం-తెలియతగినది.[పూర్వశ్లోకమందుమాసభేదముచే వాస్తుపురుషస్థితి చెప్పఁబడినది. ఈశ్లోకమందు యామభేదముచే చెప్పఁబడినది.

అవ. క్షణికవాస్తుస్వరూపమును దెలియఁజేయుచున్నాఁడు

తా॥ వాస్తుపురుషుఁడు ప్రతిదినంబును ప్రాతఃకాలము మొదలుగనొక్కొక్క యామమునందు తూర్పదిక్కు మొదలుగ నొక్కొక్కదిక్కువరుసనవరాత్రింబగళ్ళునెవి మిదిజాములయందునుక్రమంబునమత్తతప్రాగ్దక్షిణపశ్చిమోత్తరదిశలరెండుమార్లుపరుండు చుండుసుగాన ముందు జెప్పియున్న తెఱంగున నతనిపాదములును దృష్టియు నున్న దిక్కులఁ బరిత్యజించి తక్కినదిక్కుల గ్రహింపవలయునవి తా॥

గృహప్రవేశవిధానము

శ్లో॥ కృత్వావాస్తుమహాత్మనాంచవిధితఃపూజాంసహోమాంసురాన్
సభ్యర్చ్య స్వపితృగ్రహాన్ గణపతిం దత్వా బలింభోజనమ్।
తద్దేహం సుకవాటగోపనయుతం భిత్త్యన్వితం సంవిశేత్।
ద్వాదిత్రధ్వజమంగళై శ్శుభదినే పుణ్యాంగనాభిర్ద్విజైః॥

టీక॥ వాస్తు—గృహమును, కృత్వా-నిర్మించి, తతః—పిమ్మట,మహాత్మనాం-సత్పురుషులయొక్క; సహోమాం-హోమములోఁగూడిన, పూజాంచ - పూజనున్ను, కృత్వా—చేసి, విధితః - శాస్త్రవిధిగా, సురాన్ - దేవతలను, స్వపితృగృహాన్ - తనపితృదేవతలనుమూర్యాదినవగ్రహములను,గణపతిం-గణపతినిఅభ్యర్చ్య-పూజించి బలిం-గృహబలిని, భోజనం—బ్రాహ్మణభోజనమును, దత్వా-యిచ్చి, సుకవాటగోపనయుతం-మంచికవాటములతోఁగట్టిన,భిత్త్యన్వితం-మంచిగోడలుకతిగినతద్గేహం అకొత్తయిల్లును, వాదిత్రధ్వజమంగళైః-వాయిద్యములు జెండాలుమొదలగు మంగళములతో, పుణ్యాంగనాభిః—పుణ్యస్త్రీలతోను; ద్విజైః — బ్రాహ్మణులతోను, శుభదినే—మంచిదినమందు, సంవిశేత్—ప్రవేశించవలయును.

అవ॥ గృహప్రవేశవిధానమును జెప్పుచున్నాఁడు

తా॥ పూర్వోక్తక్రమంబున నిల్లుకట్టి శుభదినమందు శాస్త్రోక్తప్రకారంబుగ నాయింట జపహోమాదికృత్యముల నెరవేర్చి సత్పురుషుల విష్టదేవతలంబితృదేవతల నవగ్రహములం గణపతిం బూజించిగృహబలిబ్రాహ్మణభోజనాదులంగావించియభేద్యములగు కవాటప్రాకారభిత్త్యాదులతోఁగూడియున్న నూతనగృహమునబహువిధ మంగళవాద్యముల మ్రోయింపుచుంద ధ్వజాదులగుజిరుదులతోమంగళద్రవ్యసహితములగు సువాసినీలతో వేదశాస్త్రసంపన్నులగు బ్రాహ్మణులతో బ్రవేశింపవలెను.

గృహప్రవేశమాసఫలము

శ్లో॥ వైశాఖే బహుపుత్రదశ్చ శుభదో జ్యేష్ఠేఽర్థదః ఫాల్గునే।
మాఘే ధాన్యసుఖప్రదో గృహపతే ర్మాసే ప్రవేశోభవేత్

ఆదిత్యే మకరాదిషట్సు సహితే కుంభాఖ్యమాసం వినా
సర్వాభీష్టద ఇత్యథాహురపరే శేషేష్వయం దుఃఖదః ॥

టీక॥ వైశాఖే-వైశాఖమాసమందు, బహుపుత్రదః— అనేకపుత్రులనిచ్చునది జ్యేష్ఠే-జ్యేష్ఠమాసమందు, శుభదః - శుభమిచ్చును, ఫాల్గునే - ఫాల్గునమాసమందు, అర్థదః - ధనమిచ్చునది, మాఘే - మాసమందు, ధాన్యసుఖప్రదః — ధాన్యమును సుఖమునిచ్చును: ఆదిత్యే—సూర్యుఁడు మకరాదిషట్సు—మకరముమొదలుగ నాలింటి యందు, సహితే-కూడియుండగా, [అనగా ఉత్తరాయణమందు] కుంభాఖ్యమాసం వినా-కుంభమాసమునువదలి, గృహపతేః—యజమానునికి,ప్రవేశః—గృహప్రవేశము సర్వాభీష్టదః-సమస్తకోరికలనిచ్చునది, భవేత్-అగును,ఇతి-ఇట్లని,అపరే—కొందరు అహుః- చెప్పుచున్నారు: శేషేషు మిగిలినమాసములయందు,అయం-ఈగృహప్రవేశము, దుఃఖదః—దుఃఖమునుచేయును.

అవ॥ గృహప్రవేశవిధానమునకు మాసఫలమును జెప్పుచున్నాఁడు

తా॥ గృహప్రవేశవిషయమై వైశాఖమాసముగృహపతికి బహుపుత్రప్రదంబగు జ్యేష్ఠము శుభప్రదంబగు, ఫాల్గునము సంపత్కరంబగు మాఘము ధ్యానసుఖప్రదంబగు కొందఱి యభిప్రాయానుసారంబగు నుత్తరాయణమందు కుంభేతరమాసము లన్నియు సర్వాభీష్టసిద్ధిప్రదంబులగు, తక్కిన మాసములు దుఃఖకరంబులగుననితాత్ప

గృహప్రవేశవారఫలము

శ్లో॥ వారేఽర్కస్య సుదుఃఖదః కలహదః క్షీణేందువారేఽర్థదః।
పూర్ణేందౌ కుజవాసరే దహనద స్సౌమ్యేతు ధాన్యప్రదః।
జీవాహే పశుపుత్రదో భృగుదినే కల్యాణసౌఖ్యప్రదో।
మందాహే స్థిరదశ్చ చోరభయదో వేశ్మప్రవేశో భవేత్ ॥

టీక॥ అర్కస్య-సూర్యునియొక్క, వారే—వారమందు, వేశ్మప్రవేశః- గృహప్రవేశము, సుదుఃఖదః-మిక్కిలి దుఃఖముచేయును, క్షీణేందువారే- క్షీణచంద్రవారమందు, కలహదః-కలహముకలుగును, పూర్ణేందౌ - చంద్రవారమందు, అర్థదః - ధనముకలుగును,కుజవారే-మంగళవారమున,దహనదః-గృహదహనమగును,సౌమ్యే బుధవారమున, ధాన్యప్రదః—ధాన్యముకలుగును: జీవాహే-గురువారమున, పశుపుత్రదః—పశువులుపుత్రులుకలుగుదురు, భృగుదినే- శుక్రవారమందు, కల్యాణసౌఖ్యప్రదః-శుభమును, సౌఖ్యమునిచ్చును మందాహే-శనివారమందుస్థిరదః - స్థైర్యమునిచ్చును: చోరభయశ్చ - దొంగలభయమున్ను భవేత్ - కలుగును:

అవ॥ వారఫలమును జెప్పుచున్నాఁడు

తా॥ ఆదివాసర మత్యంతదుఃఖమును; క్షీణేందువారము కలహమును; పూర్ణేందు వారము సంపదను; కుజవార మగ్నిభయమును; బుధవారము ధాన్యమును; గురువారము పశుపుత్రులను; శుక్రవారము శుభసౌఖ్యంబులను; శనివారము స్థైర్యమును జోరభయమునిచ్చునని తా॥

గృహప్రవేశమునకు వర్జ్యకాలములు

శ్లో॥ రిక్తాం దగ్ధతిథించ విష్టి మవమం । షష్ఠీంచ కృష్ణాష్టమీం ।
మాసాంతే దినపంచకం ప్రతిపదం శుక్లాంక్షిప్రదోషానపి ।
షడ్వర్గంచ కుజస్య భానుశశినోర్దృష్టిం శశిస్థాలయం
త్యక్త్వా దక్షిణసమ్ముఖేస్థితమినం శుక్రంచ గేహం విశేత్ ॥

టీక॥ రిక్తాం-రిక్తతిథిని; దగ్ధతిథిం - దగ్ధతిథిం; విష్టిం — భద్రాకరణమును అవమం - దినత్రయమును; షష్ఠీం - రెండుపక్షములనుండి షష్ఠిని, కృష్ణాష్టమీం - కృష్ణపక్షాష్టమిని; మాసాంతే—మాసముయొక్క అంతమందు; దినపంచకం-ఐదుదినములను; శుక్లాం—శుక్లపక్షసంబంధమైన; ప్రతిపదం-పాడ్యమిని; [క్షీణచంద్రుఁడగుట వల్ల] ప్రదోషాన్-ప్రదోషములను; కుజస్య-కుజునియొక్క; షడ్వర్గం - షడ్వర్గును భానుశశినోః-సూర్యచంద్రులయొక్క; దృష్టిం - దృష్టిని; శశిస్థాలయం - చంద్రుడుండురాశిని; దక్షిణసముఖే-దక్షిణాయనమందు ఎదురుగాను; స్థితం-ఉన్న; ఇనం—సూర్యుని; శుక్రం-శుక్రుని; త్యక్త్వా - వదలి; గేహం - కొత్తయిల్లును; విశేత్ - ప్రవేశించవలయును

అవ॥ గృహప్రవేశవిషయమై వర్జింపతగినకాలములఁజెప్పుచున్నాఁడు

తా॥ రిక్తదగ్ధతిథులను; భద్రాకరణమును; తిథిత్రయస్పృక్కు గలదినంబును షష్ఠీద్వయంబును కృష్ణాష్టమియు బహుళైకాదశి మొదలు శుక్లప్రతిపత్తువరకును ప్రదోషములను; అంగారకషడ్వర్గును; సూర్యచంద్రులచూపును; చంద్రుఁడున్నరాశిని దక్షిణాయనగత సూర్యుని తనకెదుటనున్న శుక్రునివీనిఁ బరిత్యజించి శుభకరంబగుదినమందు నూతనగృహమును బ్రవేశింపవలయునని తా॥

గృహప్రవేశనక్షత్రఫలము

శ్లో॥ చిత్రాత్రిత్రయసూత్తరాంత్యవరుణ బ్రహ్మేందుతారాదశ ।
శ్రేష్ఠా స్స్యుర్గృహలయప్రవేశఉడుషు స్యాన్మృత్యుమంపుష్యభమ్॥

తద్గేహం పరహస్తయాతే మదితిస్వాత్యర్కదస్రాచ్యుతే ।
రుద్రాగ్నిజ్వలనప్రదాచగృహిణశేషాస్తు దుఃఖప్రదాః ॥

టీక॥ చిత్రా-చిత్రానక్షత్రము మిత్ర-అనూరాధ, వసు-ధనిష్ఠ, ఉత్తర - ఉత్తరాత్రయము - అంత్య-రేవతి, వరుణ - శతభిషము, బ్రహ్మరోహిణి, ఇందు మృగశీర్షయును, తారాః నక్షత్రములు, దశ-పదియు, నిలయప్రవేశే- గృహప్రవేశ మందు; శ్రేష్ఠాః-మంచివి, స్యుః-అయినవి, పుష్యభం-పుష్యనక్షత్రము, ఉడుపు నక్షత్రములయందు-మధ్యమం-మధ్యమము, స్యాత్-అగును;అదితి-పునర్వసునందు స్వాతి-స్వాతియందు, అర్క- హస్తయందు, దస్ర-అశ్వినియందు,అచ్యుతే-శ్రవణ మందు, యత్-యేగృహము, ప్రవిశ్యతే-ప్రవేశించబడునో; తత్-అగృహం - ఇల్లు పరహస్తయాతం - దిరాధీనము; స్యాత్ - అగును; రుద్రాగ్ని - ఆర్ద్రాకృత్తికలు; జ్వలనప్రదా - అగ్నిభయముచేయును శేషాః-మిగిలిననక్షత్రములుగృహిణః-యజ మానునికి; దుఃఖప్రదాః-దుఃఖముచేయునవి-

అవ॥ గృహప్రవేశమునకు నక్షత్రములఁజెప్పుచున్నాఁడు

తా॥ చిః అనూః ధనిః ఉపః ఉషాః ఉభాః రేః శతః రోః మృః ఈః ౧౦ నక్షత్రములు మిక్కిలి ముఖ్యంబులనియు; పుష్యమి మధ్యంబనియు పునః స్వాహ అశ్వి; శ్రీః ఈ నక్షత్రములయందుఁబ్రవేశింపబడినగృహమన్యాక్రాంతమగుననియు ఆర్ద్ర; కృత్తిక; ఇవియగ్నిభయప్రదములనియు; తక్కిననక్షత్రములు గృహపతికి సుఖకరంబులనియుతా॥

గృహములకు ద్వారనిర్ణయము

శ్లో॥ కృత్వాదౌ నవధా స్వనిర్మితగృహక్షేత్రం నవస్వేవతి ।
ద్భాగేష్వర్కముఖాః నవప్రతిదిశం సంస్థాప్య తత్సద్మసు ।
మర్త్యామర్త్యచతుష్పదాం కవిగురుజ్ఞాంశేషు కుర్యుః క్రమా,
ద్ద్వారాణీశ్వరవహ్ని రాక్షసమరుత్కోణాదిరవ్యాదిషు ॥

టీక॥ ఆదౌ-ప్రథమమందు స్వనిర్మితగృహక్షేత్రం - తనచేనిర్మింపఁ బడిన యింటిస్థలమును; ప్రతిదిశం-ప్రతిదిక్కునందు;నవధా తొమ్మిదిభాగములుగాఁకృత్వా చేసి; నవస్వేవ-తొమ్మిదైన; తద్భాగేషు- ఆగృహభాగములయందు; అర్కముఖాః సూర్యాదినవగ్రహములను; సంస్థాప్య-స్థాపనచేసి; తత్సద్మసు-ఆగృహములయందు మర్త్య-మనుష్యులు; అమర్త్య - దేవతలు; చతుష్పదాం - గజాశ్వాదులయొక్క; క్రమాత్-వరుసగా; కవిగురుజ్ఞాంశేషు-శుక్రగురుబుధాంశయందు. ఈశ్వర- ఈశాన్యము; వహ్ని-అగ్నేయము; రాక్షస - నైరృతి; మరుత్ - వాయవ్యము అను

కోణాది-కోణములయందును; రవ్యాదిషు-సూర్యుఁడాదిగా నవగ్రహములుండుస్థానములయందు; ద్వారాణి-ద్వారములను; కుర్యుః-చేయవలయును.

అవ. దేవమనుష్యపశుగృహంబులకు వాకిండ్లను నిర్ణయింపుచున్నాఁడు.

తా॥ తానేర్పఱిచియున్న యింటివిడివిని ౯ భాగములయందు పడమటింటికీశాన్యముమొదలుకొని యాగ్నేయమువరకును ఉత్తరపుయింటికాగ్నేయముమొదలు నిర్ఋతివరకు, తూర్పింటికి నిర్ఋతి మొదలుకొని వాయవ్యమువరకును, దక్షిణపింటికి వాయవ్యము మొదలీశాన్యమువరకును సూర్యాదిగ్రహంబులనుంచఁగా నేర్పడిన శుక్రునిభాగంబున మనుష్యగృహంబునకును బృహస్పతిభాగమున దేవతాగృహంబునకును బుధునిభాగమునగజపశుతురంగాదిశాలలకునువాకిండ్లనేర్పరచవలయును

పక్షాంతరద్వారనిర్ణయము ౨౭౭

శ్లో॥ సర్వేషా మథవా యథారుచి గృహద్వారాణి కుర్యుఃకవే ।
రాచార్యస్య బుధస్యవా ప్రతిదిశం భాగే సమస్తాలయే ।
అష్ట స్వష్టసు వాత్రిషు త్రిషు గృహే కార్యేషు భాగేషుత।
న్మధ్యే వాధికధామభాగసహితం వామే కవాటాన్వితమ్ ॥

టీక॥ అథవా-లేక, సర్వేషాం - మనుష్యదేవపశుప్పాదులకు, యథారుచి-ఇష్టప్రకారము, సమస్తాలయే — సర్వగృహములయందు, కవేః -శుక్రునియొక్క, ఆచార్యస్య - బృహస్పతియొక్క, బుధస్యవా - బుధునియొక్కైనా, భాగే - భాగమందు, గృహద్వారాణి-గృహద్వారములు, కుర్యుః—చేయుదురు, [మనుష్యులకుక్రి భాగమను నియమములేదు, ఇదియేయీశ్లోకమందువిశేషము] వా-లేక, అష్టస్వష్టసు-యెనిమిదెనిమిదిభాగములయందు, కుర్యుః - చేయుదురు, [అనఁగా కేతువుమనతలి యెనిమిదిదిక్కులయందెనిమిదిగ్రహములమంచి శుక్రగురుబుధభాగములయందుద్వారములుచేయుదురనుట] అథవా-లేక, ప్రతిదిశం-ప్రతిదిక్కునందు, కార్యేషు-చేయతగిన, త్రిషుత్రిషు-మూడుమూడు, భాగేషు-భాగములయందు, తన్మధ్యే-ఆభాగముల మధ్యభాగమందు, ధామ్నః—యింటికి, అధికధామభాగసహితం—ఎక్కువగు ఎడమ భాగముకలుగునట్లుగా, కవాటాన్వితం-ద్వారముకలదాన్నిగా, కార్యం-చేయతగినది.

అవ. పక్షాంతరమువలన వింండ్లకు ద్వారములు నిర్ణయింపుచున్నాఁడు.

తా॥ ఉత్తరక్రమంబున నేర్పరచబడిన ౯ భాగములయందును మనుష్యాదుల గృహములకుశుక్రాదిభాగములలోనేర్పరచవలయుననునియమముమనవలిమనుష్య

దేవపశ్వాదుల సకలదిగ్గతగృహములకును శుక్ర గురు బుధుల భాగములలో నొక భాగమునందు ద్వారము నేర్పరచవలెననియు, మఱియొక పక్షమున గృహయము నెనిమిది భాగములుచేసి సూర్యాదిరాహుపర్యంత మాభాగముల విభజించి శుక్ర బుధ గురు భాగములలో నేర్పరచవలయును నింకొకపక్షమం దింటి విడివిడి మూఁడుభాగములుచేసి యందుమధ్యభాగమున నెడమప్రక్కకొంచ మధికముండునటుల ప్రదేశమునదలి తలుపుతోఁగూడునటుల ద్వారము నేర్పఱచవలయునని తా॥

రాశిభేదముల బహిర్ద్వారనిర్ణయము — ౨౭౮

శ్లో॥ ప్రాగ్ద్వారంఋషకర్కటాళిగృహిణాంద్వారంతుయామ్యంశుభం
యుగ్మస్త్రీమృగసద్మనాం ఘటతులాగోవేశ్మనాం పశ్చిమమ్ ।
ద్వారం తూత్తర మర్థదం హరిధనుర్మేషాలయానాం నృణాం ।
యద్వైకైక మజాదిచ ప్రతిదిశం ప్రాగాది తద్దేహినామ్ ॥

టీక॥ ఋష - మీనము, కర్కట - కర్కాటకము, ఆళి— వృశ్చికము, జన్మరాశిగాగల, గృహిణాం-గృహస్తులకు, ప్రాగ్ద్వారం-తూర్పుద్వారము, శుభం-మంచిది, యుగ్మ-మిథునము, స్త్రీ-కన్య, మృగ - మకరము, సద్మనాం—జన్మరాశిగాగలవారికి, యామ్యం-దక్షిణపుదైన, ద్వారంతు-ద్వారము; శుభం - మంచిది, ఘట-కుంభము, తులా-తులయు, గో-వృషభము, వేశినాం-జన్మరాశిగాగలవారికి, పశ్చిమం-పడమటి ద్వారంతు—ద్వారమైతే, శుభం-మంచిది, హరి-సింహము, ధనుః-ధనస్సు, మేష-మేషము, ఆలయానాం - జన్మరాశిగాగల, నృణాం -నరులకు, ఉత్తరం-ఉత్తరపు, ద్వారంతు-ద్వారమైతే, అర్థదం-ధనదాయకము, యద్వా-పక్షాంతరముచేత, అజాది-మేషముమొదలు. ఏకైకం-ఒక్కొక్కరాశిని, ప్రాగాది-తూర్పుమొదలుగా, ప్రతిదిశ-ప్రతిదిక్కున, నిక్షిప్య - ఉంచి, తద్దేహినాం - తత్తద్రాశిజాతులకు, శుభం—మంచిది, [ఏదిక్కున యెవని జన్మరాశియందుండిన యాదిక్కున యాపురుషునకు ద్వారముండవలయుననుట]

అవ. రాశిభేదముచేతఁదలవాకిలి నేర్పరచుటకుదిక్కుల నిర్ణయింపుచున్నాడు

తా॥ మీనకర్కాటకవృశ్చికరాసులయందుఁబుట్టినవరుల తూర్పునను, మిథున కన్యామకరరాసులయందు బుట్టినవరులు దక్షిణంబునను, కుంభతులా వృషభరాసుల యందుబుట్టిన వరులు పశ్చిమంబునను, సింహధనుర్మేషరాసులయందుఁ బుట్టినవరు లుత్తరంబునను; తమతమ యిండ్లకు తలవాకిండ్లనేర్పరచిరేని శుభనంపదలు

కలుగును. మఱియొకపక్షమున: మేషాదిరాసులం బ్రాగాదిదిక్కులయందు మూఁడా వర్తులు గణనచేయఁగా గృహపతిరాశి యేదిక్కుకువచ్చునో ఆదిక్కున తలవాకిలి నేర్పరచవలయునని తా॥

కర్తకుజన్మరాశిలగ్నాదులయందు గృహప్రవేసఫలములు

శ్లో॥ సంవేశ శ్శుభద స్స్వజన్మని గృహేలగ్నే చతుర్థాలయే ।
తాభ్యాం చోపచయే క్రమాత్ఫలమిదం కర్తుస్స్వజన్మాదిషు।
నిర్వ్యాధించ దరిద్రకీర్తిసుహృదో నిష్పుత్రనిశ్శత్రుతాం।
నిర్జాయంనిధనామయస్థిరధనద్వేష్యాన్ ప్రదద్యాత్సదా॥౨౭

టీక॥ స్వజన్మని-తనజన్మగల: గృహే-రాశియందును: లగ్నే-స్వజన్మలగ్నమందును: చతుర్థాలయే - స్వజన్మరాశిలగ్నమునకు నాలిగింటను: తాభ్యాం-ఆజన్మరాశిలగ్నములకు: ఉపచయే-తృతీయషష్ఠదశమైకాదసులయందు: సంవేశ:-నూతన గృహప్రవేశము: శుభద:-మంచినిచ్చును: అథవా-లేక: కర్తు:-కర్తకు: స్వజన్మాదిషు-తనజన్మలగ్నమునందైనా రాశిమందైనా: క్రమాత్-క్రమముగా: ఇదం-ఈ చెప్పఁబోవు: ఫలం-ఫలము: భవతి-అగుచున్నది: [ఏవియవిన] నిర్వ్యాధిం-జన్మమందువ్యాధిలేకుండుటను: దారిద్ర్యం-లెండింటదారిద్ర్యమును: కీర్తి-మూడింట కీర్తిని: సుహృద:-నాల్గింటస్నేహమును: నిష్పుత్రతాం-ఐదింట పుత్రులులేకుండుటను: నిశ్శత్రుతాం-ఆఱింటశత్రువులులేకుండుటను: నిర్జాయం-ఏడింటభార్యలేకుండుటను: నిధన-యెనిమిదింటమరణమును: అమయ-తొమ్మిదింటరోగము: స్థిర-పదింటచిరకాలస్థితిని: ధనం - పదకొండింట ధనమును: ద్వేష్యాన్-పండ్రెండింట విరోధమును: సదా-ఎల్లప్పుడు: ప్రదద్యాత్-యిచ్చుచుండును.

తా॥ జన్మరాశియందును: జన్మలగ్నమునందును: జన్మరాశిలగ్నములకు ౩-౪-౬-౧౦-౧౧ ఈ లగ్నములయందును గృహప్రవేశము శుభకరంబగును: మఱియొక పక్షంబున తనజన్మాది ద్వాదశరాశిలగ్నముల యందును గృహప్రవేశము క్రమంబున ఆరోగ్యదారిద్ర్యకీర్తి: స్నేహ: నిష్పుత్రతా: నిశ్శత్రు భార్యభావ: మరణ: రోగ: స్థైర్య: ధన: శత్రుత్వములఁ గలుగఁజేయునని తా॥

గృహప్రవేశమునకు పాపాష్టమచంద్రదోషములు

శ్లో॥ పాప: పాపయుతేక్షితోఽష్టమగత: పాపాలయస్థోఽథవా ।
వర్షాచ్చే చ్ఛుభవీక్షితోఽష్టగుణతో హన్యాద్గృహస్వామినం

క్షీణేందుశ్చ షడష్టరిష్ఫగృహగ శ్చేత్సన్ని వేశాలయా ।
ర్థన్యాత్కర్త్రృకళత్రమాశునివిశేల్లగ్నే విశుద్ధేఽష్టమే॥౨౦౧

టీ॥ పాపః-క్రూరగ్రహము, పాప-పాపగ్రహముతో, యుత - కూడినను' ఈక్షితః - చూడఁబడినను, అష్టమగతః — ప్రవేశలగ్నమున కష్టమమునమున్నను' అథవా-లేక, పాపాలయస్థ-పాపరాశిగతుఁడై అష్టమమునమున్నను, గృహస్వామినం —యజమానుని, వర్షాత్-సంవత్సరానంతరము, హన్యాత్-చంపును: శుభవీక్షితః— శుభగ్రహములచే చూడఁబడి పాపగ్రహ మష్టమమందున్న: అష్టగుణితః-ఎనిమిది సంవత్సరములకు తర్వాత: హన్యాత్-చంపును: క్షీణేందుః-క్షీణచంద్రుఁడు: షడష్ట రిష్ఫగృహగః-ఆరు: ఎనిమిది: పండ్రెండురాసులబొందినవాడై : సన్నివేశాలయాత్- గృహప్రవేశలగ్నముకంటె: స్థితశ్చేత్-ఉన్నయెడల: కర్త్రృకళత్రం-యజమానుని భార్యను: ఆశు-శీఘ్రముగా: హన్యాత్-చంపును: అష్టమే - అష్టమస్థానము: విశుద్ధే సతి-గ్రహశూన్యమగుచుండగా: లగ్నే-మంచిలగ్నమందు: విశేత్-ప్రవేశించవలెను

తా॥ ఒకానొక పాపగ్రహము: మఱియొక పాపగ్రహముచేఁ జూడఁబడుచు నైనను: పాపగ్రహముతోఁ గూడియైనను: పాపగ్రహరాశిబొంతియైనమందిప్రవేశ లగ్నమునకు ౮ ౬ నుంచెనేని యొకసంవత్సరమునకుపిదప నాగృహపతిభార్యవైధ వ్యమునొందును: పాపగ్రహము శుభగ్రహముచేఁ జూడఁబడుచు ౮౬ నున్న నెని మిది సంవత్సరములకు పిదప ముందుచెప్పిన దుష్ఫలముగలుగును: చంద్రుఁడు ౬-౮-౧౨ ఈస్థానములయందున్న గృహపతి యపత్నీకుఁడగును: కావున ౮ ౬ నేగ్రహంబు మందఁగూడదని తా॥

గ్రహములదృష్టినిర్ణయము ౨౦౧

పాదాఖ్యా దశమే తృతీయభవనే దృష్టిర్ద్విపాదాఽభిధా ।
ఖేటాద్యా నవమేచ పంచమగృహే రాశౌ చతుర్థేఽష్టమే॥
దృష్టి స్త్రిపదాధిసప్తమగృహే సంపూర్ణదృష్టిః క్రమా।
దేకద్విత్రిచతుష్పదేషు బలినో మందార్యభౌమాః పరే ॥

టీక॥ ఖేటద్యా-గ్రహముమొదలుగాగల, దృష్టిః—దృష్టి, దశమే - పదింట, తృతీయభవనే-మూడింట, పాదాఖ్యా-పాదమును పేరుగలది: నవమే—తొమ్మిదింట: పంచమగృహే-ఐదింట: ద్విపదాభిధా-ద్విపదమను పేరుగలది: చతుర్థే-నాలుగింట అష్టమేచ-ఎనిమిదింట,త్రిపదా-త్రిపదమను పేరుగలది:అథ-పిమ్మట:సమస్తగృహే

ఏడింట; సంపూర్ణదృష్టిః-పూర్ణమగుదృష్టి మందారభౌమాః - శనిగుర్వంగారకులు పరేచ—ఇతరగ్రహములు క్రమాత్—వరుసగా; ఏక ద్వితీయచతుష్పదేషు— ఒకటి రెండు మూడు; నాల్గుపాదములయందు బలినః-బలవంతులు.

తా॥ గృహములకు తమరాశి మొదలుకొని ౩, ౧౦ ఈ రాసులయందుపాద దృష్టియు; ౫: ౯ రాసులయందు అర్ధదృష్టియు ౪; ౮ ఈ రాసులయందు త్రిపాద దృష్టియు: ౩ వ రాశియందు పూర్ణదృష్టియుఁ గలిగియుండును; అందు పాదదృష్టిచే శనియు; అర్ధదృష్టిచే గురుండును; త్రిపాదదృష్టిచే కుజుండును: పూర్ణదృష్టిచేసూర్య చంద్ర బుధ శుక్రులు నధికవీక్షణముగలవారని తా॥

గృహప్రవేశలగ్నమునకు గ్రహస్థితఫలము

శ్లో॥ ఏక శ్చే త్పరభాగగో దశమగో జాయాస్థితో వాగ్రహ ।
స్తద్గేహం పరహ స్తయాత మథవా తత్సద్మ వేశాలయాత్ ।
క్రూరా లాభరిపుత్రిగా శ్శుభఫలాః కేంద్రత్రికోణస్థితాః ।
సౌమ్యా సౌమ్యనిరీక్షి తే స్థిరగృహే రాత్రౌ దివావా విశేత్॥

టీక॥ ఏకః-ఒక్కటగుశుభగ్రహమైనపాపగ్రహమైననుపరమభాగగః-శత్రు భాగమునుబొందినను; వేశాలయాత్-ప్రవేశలగ్నముకన్న దశమగః-పదింటనున్నను జాయాస్థితః-సప్తమముననున్నను; తద్గేహం-ఆగృహము:పరహస్తయాతం-బరాధీన మగును, అథవా-లేక; వేశాలయాత్-ప్రవేశలగ్నముకన్న:క్రూరాః-పాపగ్రహములు లాభరిపుత్రిగాః— పదకొండు;ఆరు:మూడురాసులనున్న;శుభఫలాః—మంచిఫలమిచ్చు నవి; సౌమ్యాః-శుభగ్రహములుకేంద్రత్రికోణస్థితాః—కేంద్రత్రికోణములయందుండి శుభఫలాః-మంచిఫలమునిచ్చునవి; సౌమ్యనిరీక్షితే - శుభగ్రహముచే చూడఁబడిన స్థిరగృహే — స్థిరలగ్నమందు; రాత్రౌవా — రాత్రియందైనా; దివావా - పగలైనా; తత్సద్మ - నూతనగృహమును విశేత్ - ప్రవేశించవలయును.

తా॥ ఒక గ్రహము శత్రువుయొక్క అంశమును బొందియుండిలగ్నమునకు ౩-౧౦ ఈ స్థానములయందుండెనేనియాగృహముపరాధీనమగును;పాపగ్రహములు ౩-౬-౧౧ ఈ స్థానములయందును శుభగ్రహములుకేంద్రత్రికోణస్థానములయందు నుండగ శుభగ్రహములచేఁ జూడఁబడుచున్న స్థిరలగ్నమునందు నూతనగృహమును ప్రవేశించిన శుభఫలంబులుగలుగునని తా॥

గృహదృష్టినిర్ణయము

శ్లో॥ అష్టౌ మేషకుళీరచాపఘటగోకుంభిభామీనాః క్రమాత్ ।
జ్ఞేయా యామ్యదిగాదయః ప్రతిదిశం త్వేకైకరాశిర్భవేత్ ।
తత్తద్రాశిభవస్య తద్దిశి గృహే మృత్యుప్రదం నో విశేత్ ।
బ్రహ్మస్థానగృహాంతు కేసరిమృగస్త్రీయుగ్మజానాంతథా ॥

టీక॥ మేష—మేషము, కుళీర-కర్కటకము, చాప-ధనస్సు, ఘట - తుల, గో-వృషభము, కుంభ-కుంభము, అళి—వృశ్చికము, మీనాః—మీనములు, అష్టౌ- ఎనిమిదిరాసులు, యామ్యదిగాదయః-దక్షిణదిక్కుమొదలుగాఁగలవై, క్రమాత్ - వరుసగా, జ్ఞేయాః-తెలియతగినవి, ఏకైకరాశిః-ఒక్కొక్కరాశి ప్రతిదిశం-ప్రతిదిక్కువభవేత్ — ఉండును, తత్-ఆహేతువువల్ల, తద్రాశిభవస్య-ఆరాశియందు పుట్టువానికి, తద్దిశి-ఆదిక్కున, గృహే—లగ్నమందు, మృత్యుప్రదం-మరణముచేయును; నోవిశేత్ ఆరాశియందు ప్రవేశించగూడదు, బ్రహ్మస్థానగృహం-బ్రహ్మయుండురాశిని, అనగా మధ్యమగృహమైతే కేసరి-సింహము, మృగ-మకరము స్త్రీ-కన్యయుగ్మ - మిథునము, జానాం-పుట్టినపురుషులకు, తథా - అట్లుమృత్యువుకలుగును గనుక గృహప్రవేశముకూడదు.

అవ॥ జన్మరాశియందు గృహప్రవేశమునకు కొరగానివిషయమును జెప్పుచున్నాఁడు

తా॥ మేష కర్కట, ధనుః తులా,వృషభ:వృశ్చిక: మీనరాసులు క్రమంబున దక్షిణదిక్కుమొదలుగ నెనిమిదిదిక్కులకు నధిపతులుగాన గృహపతి జన్మరాశి యేదిక్కున కధిపతియైయుండునో యాదిక్కునందుండెడిగృహమును:జన్మరాశిలగ్నమునందును మధ్యమగృహమును సింహ: మకర: కన్యా, మిథున: రాసులయందు బుట్టినవరులు ఈలగ్నములయందును ప్రవేశించిరేని మరణముగలుగునని తా॥

వృషభచక్రలక్షణము

శ్లో॥యస్మిన్ భేఽగ్నయుతస్తదాదిగణయేచ్ఛందాన్వితక్షాంతత
కుర్యాన్మృత్యుముదుత్రియంశిరసిచ ప్రాక్పాదయోర్గుర్ధశామ్
చత్వార్యేవతు పశ్చిమాంఘ్రియుగళే స్థైర్యంచ చత్వారితః
తుచ్ఛేతుధ్రిమణంత్రియంచతురధోవామేతుపార్శ్వేఽర్ధకృత్

టీ॥ వృషభమువలె చక్రమునువ్రాసి శిరస్సు మొదలుగ నవయవములయందు చెప్పఁబోవునట్లు సమస్తనక్షత్రములువ్రాసి అచక్రమందు: యస్మి యే: శే - నక్షత్రమందు: అర్కయుతః-సూర్యుడుండునో: తదాది-అనక్షత్రము మొదలు: చంద్రాన్వితర్క్షాంతతః-నిత్యనక్షత్రమువరకు: గణయేత్-లెక్కించవలయును.ప్రాక్పాదయోః తూర్పుపాదములనఁగా ముందుపాదములయందు: చత్వారి-నాల్గునక్షత్రములు: దుర్దశాం-దుర్దశను: కుర్యాత్ - చేయును: పశ్చిమాంఘ్రియుగళే — వెనుకకాళ్ళయందు చత్వారి-నాలుగునక్షత్రములు: స్థైర్యం — స్థిరకాలస్థితినిచేయును: తత్పుచ్ఛే - దాని తోకయందు: త్రియం—మూడునక్షత్రములు: త్రిమరాంతే- తిప్పటను కుర్యాత్- చేయును అథః-క్రింద: వామపార్శ్వే-యెడమభాగమందు:చత్వారి-నాల్గునక్షత్రములు అర్థ కృత్-ధనదాయకము: స్యాత్—అగును

శ్లో॥ ధాన్యం దక్షిణపార్శ్వకే చతు రథో పృష్ఠేత్రియంసంపదం
వక్త్రే భత్రితయంపశూన్ ప్రకురుతే చక్రంవృషాఖ్యంత్విథమ్।
ద్వంద్వాఖ్యేఽగ్నిభయాదికేచనృపతేర్యాత్రానివృత్తౌపున।
స్సంవేశేచవిధిస్స్వనిర్మితగృహే సర్వంవిచింత్యంబుధైః ॥

టీక॥ దక్షిణపార్శ్వకే- కుడిప్రక్కయందు: చతుః - నాలుగునక్షత్రములు ధాన్యం-ధాన్యమును: ప్రకురుతే - చేయుచున్నది- అథః - పిమ్మట పృష్ఠే - పృష్ఠభాగమందు త్రియం-నక్షత్రత్రయము: సంపదం-సంపత్తును, ప్రకురుతే - చేయుచున్నది. వక్త్రే-ముఖమందు: భత్రితయం-నక్షత్రత్రయము: పశూన్—పశువులను ప్రకురుతే-చేయుచున్నది: ఇదం - ఇది వృషాఖ్యం - వృషభము: చక్రము: ద్వంద్వాఖ్యే-ద్వంద్వయుద్ధమందు: అగ్నిభయాదినే-అగ్నిభయాదులయందును:నృపతేః- రాజుయొక్క: యాత్రానివృత్తౌ - యుద్ధమునుంచి వచ్చునపుడును: పునః- తిరిగి సంవేశే-గృహప్రవేశమందును: స్వనిర్మితగృహే-నూతనముగాకట్టి యింటప్రవేశించునపుడును అయంవిధిః-ఈవిధి: బుధైః-పండితులచే, విచింత్యం-విచారించఁదగినది

అవ॥ రెండుశ్లోకములచే గృహప్రవేశవిషయమై వృషభచక్రగతనక్షత్రములకు ఫలము చెప్పుచున్నాడు

తా॥ వృషభాకార మగుచక్రమును వ్రాసి దానిశిరస్సు మొదలగు నవయవంబులయందీచెప్పఁబోయెడి తెఱంగున సూర్యుఁడున్న నక్షత్రముమొదలుగ వ్రాసి యదిమొదలు నిత్యనక్షత్రమువరకు గణనచేయఁగా నామనక్షత్రము చక్రతూపమైన

వృషభముయొక్క శిరస్సుమీదగు ౩ నక్షత్రములలోనున్న మృత్యువును, ముందరి కాళ్ళలోనున్న ౪ నక్షత్రములైన ధురవస్థను, వెనుకటికాళ్ళయందున్న ౪ నక్షత్రములు చిరకాలముండుటను, తోకయందున్న మూఁడునక్షత్రములు దేశక్రమణమును, ఎడమ పార్శ్వమందున్న ౪ నక్షత్రము ధనమును, కుడిప్రక్కనున్న ౪ నక్షత్రములు ధాన్యమును, పృష్ఠభాగమందున్న ౩ నక్షత్రములు సంపదను, ముఖమందున్న ౩ నక్షత్రములు పశువులమంగలుగజేయుననియు, ఇది వృషభచక్రమనియు: నీచక్రము ద్వంద్వయుద్ధము జేయునపుడును, రాజులు యాత్రబోవునపుడును, మరలవచ్చునపుడును నూతనగృహప్రవేశము కాలమందును ఇత్యాది కార్యములయందు పండితులచేఁ జూడఁదగినదనియును తా॥ [దీనిచక్రము ఆఖరునః జూడవలయును]

కలశచక్రలక్షణమ్

శ్లో॥ చక్రం స్యాత్కలశ స్వరూపమధతత్సంలిఖ్యమూర్ధ్నేకభం
ప్రాగాద్యాసు చతుశ్చతుః ప్రతిదిశం చతాంరితిన్మధ్యమే।
కంఠే త్రీణి గుదేత్రియంచ విలిఖే ద్యానాం క్రమాత్తత్ఫలం
వక్ష్యేఽర్కాన్వితభాదితశ్చగణయేత్సంవేశధిష్ణ్యాంతతః।

శ్లో॥ శీర్షచ్ఛేదం మథ ప్రవాస మభయం ధాన్యంతతో నిర్ధనం।
గర్భస్రావ మథ శ్రియం గృహపతేర్ధద్యాచ్ఛతాయుస్సదా
సంగ్రామాఖిలదుర్గశైలసగర ప్రాసాదదేవాలయ।
క్షేత్రారామగృహప్రవేశసమయే జ్ఞేయంహిచక్రద్వయం ॥

టీక॥ కలశస్వరూపం — కలశాకారముకలుగునట్లుగా సంలిఖ్య-వ్రాసి అథ - పిమ్మట, తత్కాన్వితభాదితః-మూర్ధ్నుఁడుండునక్షత్రముమొదలు, సంవేశధిష్ణ్యాంతతః-గృహప్రవేశనక్షత్రమువరకు, గణయేత్-లెక్కించవలయును, అథ-పిమ్మటమూర్ధ్ని కలశశిరస్సునందు, ఏకభం-ఒకనక్షత్రము: ప్రాగాద్యాసు — తూర్పుదిక్కుమొదలు ప్రతిదిశం-ప్రతిదిక్కునను, చతుశ్చతుః-నాలుగునాలుగునక్షత్రములు: తన్మధ్యే - కలశమధ్యయందు చతస్రః-నాలుగు, కంఠే-కంఠమందు, త్రీణి-మూడు: గుదే-గుదమందు త్రియం-మూడు, విలిఖేత్ - వ్రాయవలయును: ధ్యానాం-మూర్ధాది

[illegible]

[illegible] - దేశాంతరః

ధాన్యమును, నిర్ధనం-దారిద్ర్యమును గర్భస్రావం-గర్భస్రావమును అథ - పిమ్మట

క్రియం-సంపత్తును, శతాయుః-నూరేండ్లాయువును, గృహపతేః-యజమానునికి,సదా యెల్లప్పుడు, దద్యాత్-ఇవ్వవలయును, సంగ్రామ-యుద్ధమందు, అఖిలదుర్గ-సమస్త దుర్గములయందు, శైల-పర్వతములయందు, నగర-పట్టములవిషయమై, ప్రాసాద మేడలయందు, క్షేత్ర-క్షేత్రములవిషయమై, ఆరామ-తోటలయందు, గృహప్రవేశ గృహప్రవేశముయొక్క, సమయే-కాలమందు, చక్రద్వయం- ఈకలశవృషభచక్ర ములురెండు, జ్ఞేయం-తెలియతగినవి.

తా॥ కలశాకారంబగు నొకచక్రమువ్రాసి యందునీచెప్పఁ బోయెడి క్రమం బున సూర్యుఁడున్నఁ నక్షత్రము మొదలుగా, ౨౦నక్షత్రములనువ్రాసియది మొదలు గృహప్రవేశనక్షత్రమువరకు నెంచఁగా నాప్రవేశనక్షత్రకలశశతస్సంబగు నొకనక్ష త్రమైయున్న గృహపతి శిరచ్ఛేదంబును, కలశములకు ప్రాగ్భాగమందున్న ౪నక్ష త్రములలో నొకటియైన నెల్లకాలము పరదేశగమనమును,దక్షిణభాగమందున్న ౪ లో నొకటియైన నిర్భయమును, పశ్చిమంబునున్న ౪ లో నొకటియైన ధాన్యమును, ఉత్తరంబునమున్న ౪ లో నొకటియైన దారిద్ర్యమును, మధ్యభాగమునమున్న ౪లో నొకటియైన గృహపతిభార్యకు గర్భస్రావంబును, కంఠస్థానమందున్న ౩లో నొకటి యైన సంపదయు, అధఃప్రదేశమందున్న ౩ లో నొకటియైన పూర్ణాయువుం గలు గును. ఈ చెప్పఁబడిన వృషభకలశచక్రములు రెండును, యుద్ధ, దుర్గ, పర్వత, పుర, సౌధ, దేవతాలయ, కృషిభూమి, ఉద్యానవన, నూతనగృహముల బ్రవేశించు నపుడు చూడవలయునని తా॥ [దీనిచక్రము ఆఖరునఁ జూడవలయును]

పూర్వకాలామృతే — షష్ఠబిందు స్సమాప్తః

ఓ మ్

పరబ్రహ్మణేనమః

పూర్వకాలామృతే

సప్తమబిందు ప్రారంభః

...(o)...

సకలదేవతాప్రతిష్ఠాకాలము

శ్లో॥ వారేష్వేవ కవిజ్ఞజీవశశినాం శ్రోణత్రయే చోత్తరా।
మైత్రాదిత్యకరద్వయాంత్యశశభృద్ధస్తప్రదేశోత్తమః ।

భద్రాపూర్ణజయాసు చోదగయనేశుక్రేజ్యయోర్వ్యక్తయో:
కుర్యాత్కామదినంవిహాయ చకుహూం దేవప్రతిష్ఠాంశుభామ్ ॥

టీక॥ కవిజ్ఞజీవశశినాం-శుక్ర బుధ బృహస్పతి చంద్రులయొక్క, వాసేషు-వారములయందు, శ్రోణత్రయే-శ్రవణత్రవిష్ఠ శతభిషములయందు, ఉత్తరా-ఉత్తర, ఉత్తరాషాఢ-ఉత్తరాభాద్రలు, మైత్ర-అనూరాధ, అదిత్య-పునర్వసు, కరద్వయం-హస్త చిత్తలు, అంత్య - రేవతి, శశభృత్ - మృగశీర్ష, దస్ర-అశ్విని, ప్రజేశ-రోహిణి- ఉడుషు-ఈ నక్షత్రములయందు, భద్రాపూర్ణజయాసు - భద్రపూర్ణజయ తిథులయందు, ఉదగయనే-ఉత్తరాయణమందు, శుక్రేజ్యయోః-శుక్రబృహస్పతులు వ్యక్తయోః-స్ఫుటముగనుండగా, కామదినం-త్రయోదశిని, కుహూం-అమావాస్యను విహాయ-విడచి, శుభాం-శుభమైన, దేవప్రతిష్ఠాం — దేవతాప్రతిష్ఠను, కుర్యాత్ — చేయవలయును.

తా॥ ఉత్తరాయణమందు గురుశుక్రుల స్తమించకయుండగా శుక్ర-బుధ-గురు-సోమవారములును, శ్ర - శ - శత - ఉత్ర- ఉషా-ఉభా-అనూ-పున-హ-చి-రే-మృ-అశ్వి-రో ఈ నక్షత్రములును, భద్రతిథులును, అమావాస్యావ్యతిరిక్తపూర్ణ తిథులును,త్రయోదశీవ్యతిరిక్తజయతిథులును, ఇవినకలదేవతాప్రతిష్ఠలకుప్రశస్తంలు

పశుబంధన కాలము

శ్లో॥ ఆర్ద్రాజైకపదాంత్యమూలశశభృత్తోయాగ్నిభే ష్వర్థదం ॥
శస్తం స్యా త్పశుబంధనం గురుభృగుబ్రధ్నాఖ్యవారేష్వపి ।
త్యక్త్వా త్వష్టృజనార్దనోత్తరవిధీ దర్శంకలిం చాష్టమీం ।
చాంద్రీం వా పశుజన్మవారమపి తచ్ఛేషా తిథి శ్శోభనా ॥

టీక॥ ఆర్ద్రా - ఆర్ద్ర, అజైకపద—పూర్వాభాద్ర, అంత్య— రేవతి, మూల-మూలయు, శశభృత్-మృగశీర్ష, తోయ-పూర్వాషాఢ, అగ్ని-కృత్తిక, భేషు-ఈనక్షత్రములయందు, గురు-గురువియొక్క, భృగు-శుక్రునియొక్క, బ్రధ్న—మార్తుండియొక్క, అఖ్య-పేరుగల, వాసేషు-వారములయందు, పశుబంధనం-పశుబంధనము, అర్థదం—ధనమును, శస్తం-ముఖ్యము, స్యాత్-అగును, (బంధనముచే గోశాలప్రవేశాదులగ్రహించవలయును) త్వష్ట-చిత్ర, జనార్దన-శ్రవణ, ఉత్తర - ఉత్తరాత్రయము, విధీ-రోహిణిని, దర్శం-అమావాస్యను, కలిం-చతుర్దశిని, అష్టమీంచ—

అష్టమిని, చాంద్రిం-సోమవారమును; పశుజన్మవారమపి-ఎద్దుయొక్క జన్మవారమునున్నూ, త్యక్త్వా-విడిచి, తచ్ఛేషా - అంతకన్నమిగిలిన, తిథిః-తిథి; శోభనా-మంచిది. [తిథివల్ల మిగిలిన వార్థనక్షత్రాదులగూడ గ్రహించవలయును]

తా॥ అర్థ్రి - పూభా - రే-మూ-మృ - పూషా-కృ ఈ ౨ నక్షత్రములును గురు శుక్రభానువారములును; పశుబంధనగోష్ఠప్రవేశాదులకు ముఖ్యంబులవియు; చిత్ర-ఉష-ఉషా-ఉభా-రోహిణి ఈ నక్షత్రములును; అమావాస్య - చతుర్దశి-అష్టమి సోమవారము; పశుజన్మవారము లివి నిషిద్ధంబులవియు; తక్కినతిథివారాదులు శుభకరములని తాత్పర్యము. [గోష్ఠమనఁగా బశువులదొడ్డి]

పైత్రకవిషయములు

శ్లో॥ యావంత్యోఘటికాదినేవిఘటికాస్సర్వాశ్చకుర్యాత్సమం
కాలంపంచవిధం క్రమాచ్చ గణనా ప్రాతస్తతస్సంగమః ॥
మధ్యాహ్నోఽప్యపరాహ్ణ ఇత్యథభవేత్సాయంతనీమాసికే ।
దర్శే చాబ్దికఏవ వా పితృతిథిస్సా సర్వకాలాయది ॥

టీక॥ దినే-పగటియందు; ఘటికాః - ఘటికలు; విఘటికాః - విఘడియలు; యావంత్యః-ఎన్నో; తాః - ఆః సర్వాః - సమస్తఘడియలను; సమం- సమముగా కుర్యాత్-చేయవలయును; తతః-పిమ్మట; కాలం-కాలమును; పంచవిధం - ఐదువిధములుగా; కుర్యాత్ - చేయవలయును; క్రమాత్ - క్రమముగా; గణనాత్-లెక్కించుటవల్ల;ప్రాతః-ప్రాతఃకాలము;సంగమః-సంగమము; మధ్యాహ్నః-మధ్యాహ్నం అపరాహ్ణః-అపరాహ్ణము; అథ - పిమ్మట; సాయంతనీ - సాయంకాలము, సా-అతిథిః సర్వకాలాయది-పగలంతయుమందిన, మాసికే-మాసికమందు;దర్శేచ-అమావాస్యయందు; అబ్దికఏవవా-వ్రతాబ్దికమందైనా; యోగ్యా-మంచిది; భవేత్-అగును,

తా॥ అహఃప్రమాణఘటికల విఘటికలతోఁగూడ సమంబుగనైదుభాగములు జేయఁగా నవి క్రమంబున ప్రాతస్సంగమమధ్యాహ్నపరాహ్ణసాయంకాలములనంబడును; ఈ ౫ విధములగు కాలములయందు వ్యాపించియున్నతిథులు అబ్దికాదిపితృక్రియలకు యోగ్యంబులని తా॥

మాసికాదులకు విశేషకాలము

శ్లో॥ కార్యాసా ద్వ్యపరాహ్ణతో స్సమధికా సామ్యాతుపూర్వాద్య

యోః । పూర్వాసాయాది న ద్వయో రథ పరా ప్రాగస్తకాలా
ద్రవేః। సానోచేత్త్రిముహూర్తగాపితృతిథిస్సాయంతసీచేద్ద్వయో
స్స్యాదే వాత్ర ప రాబ్దికేవిధి రయం దర్శేథవామాసికే ।

టీక॥ ద్వ్యపరాహ్ణయోః- రెండుపరాహ్ణములమధ్యయందు, సమధికా—అధిక ముగయేపరాహ్ణమందు తిథియుండునో, అవి, కార్యా - చేయతగినవి, సామ్యాతు- సమానవ్యాప్తికల తిథి, పూర్వా — పూర్వతిథిచేయవలయును, [తిథి తగ్గుచున్న ప్పుడు] [పరతిథిహెచ్చునపుడు; పరతిథియేచేయవలయుననుట) అట్లు సుమంతుచే చెప్పఁబడినది. శ్లో॥ క్షీయమాణేతుపూర్వైవ వర్ధమానేతుపై పరా । సమత్వేపితథై వాసావపరాహ్ణోద్వయోర్యది ॥ సా-అ, పితృతిథిః-రెండుతిథులయందు సమానమైన తిథి, రవేః-సూర్యునియొక్క, అస్తకాలాత్-అస్తమానముకంటే, త్రిముహూర్తగా- మూడుముహూర్తములుకలదైన, పూర్వైవ-పూర్వతిథియె, నోచేత్-మూడుముహూ ర్తములువ్యాపించకున్న, పరా - పరతిథి, కార్యా-చేయతగినది, [అపరాహ్ణవ్యాప్తిలే కున్నను తుదపరాహ్ణవ్యాప్తిగలదైనందువల్ల] ద్వయోః-రెండుతిథులయందు,సాయం తసీ—సాయంకాలవ్యాప్తిగలుగుటచే, పరా—పరతిథియే, స్యాత్-అగును,అబ్దికే-అబ్దిక మందు; తర్శే-దర్శయందు; అథవా—లేక; మాసికే—మాసికమందు; అయం - ఈ విధి-విధి; స్యాత్-అగును.

తా॥ ఒకతిథి రెండుదినముల యపరాహ్ణములయందు వ్యాపించియున్న నపు డెద్ది యపరాహ్ణమందధికముగనుండునో అతిథియందును; రెండపపరాహ్ణములయం దును సమముగానుండెనేని పూర్వతిథియందును; ఒకయపరాహ్ణమందైనను వ్యాపిం చక పూర్వదినంబున సూర్యాస్తమయమునకు ముందు ఒ ఘడియలు వ్యాపించియుం డెనేనియు బూర్వతిథియందును; అట్లు లేకయున్నప్పుడును రెండుసాయంకాలముల యందొక తిథివ్యాపించియున్నప్పుడును పరతిథియందును ప్రతిసాంవత్సరికదర్శ శ్రాద్ధమాసికములఁ జేయవలయును; రెండపపరాహ్ణములయందు సమముగానున్న యెడల తిథిక్షయకాల మందు పూర్వతిథియువృద్ధి సామాన్యకాలములయందు పరతిథి యును గ్రాహ్యంబులని తా॥

మహాలయ నిర్ణయము

శ్లో॥ కుర్యా ద్భాద్రపదే ప్రమీతపితృక స్తత్కృష్ణపక్షాదితః ।
పక్షశ్రాద్ధ మథాశ్వినప్రతిపదా యుక్తిం చ పక్షాదితః ।

పక్షోదా యది సూతకాదిసహిత స్తత్పంచమీ వాష్టమీ ।
యద్వా స్యా ద్దశమీతదాదిషుసదాతత్పక్షశేషేషువా ॥ ౯౯

టీక॥ ప్రమీతపితృకః-తండ్రిచనిపోయినవాడు; భాద్రపదే - భాద్రపదమాస మందు; కృష్ణపక్షదితః—కృష్ణపక్ష ౧ ప్రతిపత్తుమొదలు;అశ్వినిప్రతిపదా-అశ్వయుజ శు ౧ ప్రతిపత్తుతో, యుక్తం-కూడుకొనిన, తత్-ప్రసిద్ధమగు, పక్షశ్రాద్ధం - పక్ష శ్రాద్ధమును, కుర్యాత్—చేయవలయును, పక్షదౌ-పక్షదియందు, సూతకాదిసహితః - సూతకముమొదలగు వానితోఁ గూడినవాడైన తత్పంచమీ — ఆపక్షమందుపంచమీ అష్టమీ—అష్టమి, యద్వా-లేక, దశమీ—దశమియు; స్యాత్ — మంచిదగును, తదాదిషు-కృష్ణపక్షపాడ్యమి మొదలుగాగల, తత్పక్షశేషు - ఆపక్షమందు మిగిలినదిన ములయందు, సదా—యెల్లప్పుడు, స్యాత్—శ్రాద్ధముచేయవలయును.

తా॥ మృతపితృకుఁడగు నరుఁడు భాద్రపదబ ౧ మొదలాశ్వయుజశుక్ల ౧తో జేరిన ౧౬దినములనునిత్యశ్రాద్ధముజేయవలయు; నొకవేళయాపక్షప్రథమదివసమందు జేయుటకు; ఆశౌచము, పత్నీరజోదర్శనము ఇత్యాదులగు నభ్యంతరములుసంభవించె నేని యాపక్షమందు, పంచమి, అష్టమి, దశమి, వీటిలో నేదినమైనమొదలుగనాపక్ష శేషదినములయందు మహాలయంబావశ్యకముగ జేయవలయునని తా॥

సకృన్మహాలయ కాలనిర్ణయము

శ్లో॥ పంచమ్యాదిషు చే చ్ఛుభేషు దివసేష్వేవప్రకుర్యాన్సదా
ద్వాదశ్యాం యతిపైతృకం కలిదినే శస్త్రైర్హతానాం పునః।
వర్జ్యే కామదినేపిపైతృభయుతే హస్తాన్వితే భాస్కరే ।
స్నాత్వాసంకల్పవిధిశ్చ పార్వణవిధి ర్యద్వా పితృప్రీతిద ॥ ౯౩

టీక॥ శుభేషు-పంచాంగశుద్ధిగలపంచమ్యాదిషు- పంచమిమొదలుగాగల, దివ సేష్వేవ- దినములయందే,ద్వాదశ్యాం-ద్వాదశియందును,ప్రకుర్యాత్-చేయవలయును ఏవకారముచే పంచమీపూర్వదినముఁగ్రహించవలయును,యతిపైతృకం-యతిమహా లయము, కలిదినే-చతుర్దశియందు, కుర్యాత్ — చేయునది శస్త్రైః — ఆయుధముల చేతో హతానాంపునః-చచ్చినవారలకైతే చతుర్దశియందుచేయవలయును; పునః అను టచే యేదినమందైనపార్వణవిధినిచేసి చతుర్దశియందేకోద్దిష్టవిధిని చేయవలయును, మాధవీయమందు....శ్లో॥ సమత్వమాగతస్యాపి విషశస్త్రహతస్యచ ఏకోద్దిష్టంసుతై కార్యం చతుర్దశ్యాం మహాలయ మితి॥ వర్జ్యేపి విడువతగిన భాద్రపదబహుళత్రయో

దశియందును; పైతృభయుతే—మఘానక్షత్రముతోఁగూడినదినంబునను; భాస్కరే - సూర్యుఁడు, హస్తాన్వితే-హస్తానక్షత్రమందున్నప్పుడును, సంకల్పవిధిః - సంకల్ప విధానము, యద్వా-లేక, పార్వణవిధిః-పార్వణశ్రాద్ధము, పితృప్రీతిదః-పితృప్రీతిని చేయునది, స్యాత్—అగును [ఇట్టియోగముకలిగినపుడేత్రయోదశియందుజేయవలయు ననుట, లేనిచో మానవలయును] ఇదే గజచ్ఛాయమనఁబడును. శ్లో॥యదేందుఃపితజ దైవత్యే హంసశ్చైవకరేస్థితః । యావాతిథిర్భవేత్సాహి గజచ్ఛాయాప్రకీర్తితా॥మృ మానుఁడు పుత్రవంతుడైతే మఘాయుక్తత్రయోదశియందునంకల్పశ్రాద్ధమునపుత్ర వంతుడు కానిచో పార్వణశ్రాద్ధమును చేయవలయును; శ్లో॥ మఘాయుగాద్యోర్యా మ్యేచ శ్రాద్ధంకుర్యాత్ప్రయత్నతః । పిండదానంనకుర్వీత యదిచ్ఛేజ్జీవితస్సుతాన్ ॥

తా॥ పంచాంగశుద్ధిగల కృష్ణపక్షపంచమి మొదలగు దినములయందే సకృన్మ హాలయము జేయవలయుననియు, యతికి ద్వాదశియందు జేయవలయుననియు, విష శస్త్రాదులచే మృతులైనవారల కితరదినములయందు పార్వణశ్రాద్ధముచేసినమచతు ర్దశినాఁడేకోద్దిష్టవిధిచేచేయవలయుననియు, సూర్యుఁడు హస్తనక్షత్రమందుండినను చంద్రుఁడుమఖయందుండిన నపుడు మహాలయనిషిద్ధమైన త్రయోదశియందును మహాలయము సంకల్పవిధిచేతనైనపార్వణవిధిచేతనైనఁజేసినపితృప్రీతికరంబనియు మఘానక్షత్రముతోఁగూడిన దినమునందును యుగాదియందును,భరణీనక్షత్రమందు అవశ్యకంబుగ జేయందగినశ్రాద్ధమునుశ్రాద్ధకర్తవుత్రవంతుడైయుండెనేనిన కల్ప పిత్రిగానే చేయవలయునని తా॥

శ్లో॥ కారుణ్యాన్వితపైతృకం శుభదినే తత్పక్ష ఏవాచరే ।
కన్యాయాం యది భాస్కరేప్యగతికః కన్యాదిమాసద్వయే
యావద్వృశ్చికదర్శనాత్స్మృతిబలాదేకంచ వా పైతృకం
కారుణ్యాచ్చ సకృన్మహాలయదినం శుద్ధ్యాయుతంచేచ్ఛుభమ్

టీక॥ భాస్కరే-సూర్యుడు, కన్యాయాంయది—కన్యాలగ్నమందున్న, తత్పక్ష ఏవ-అభాద్రపదకృష్ణపక్షమందే, శుభదినే మంచిదినమందే, కారుణ్యాన్వితపైతృకం కారుణ్యశ్రాద్ధమును; ఆచరేత్—చేయవలయును; [పక్షశ్రాద్ధముచేసినమకారుణ్యశ్రాద్ధ ము తప్పదనుట) అగతికోయది-దరిద్రుఁడైనచో, భాస్కరేపి — సూర్యుఁడున్నా, కన్యాదిమాసద్వయే-కన్యాతులలయందుండగా; యావద్వృశ్చికదర్శనాత్-వృశ్చికరాశి శముకాగపూర్వము, స్మృతిబలాత్-స్మృతియొక్క బలమువల్ల [శ్లో॥ వృశ్చికాదర్శనా ద్యాంతిథిర్నాశాః పితరోగతాః॥] ఏకంచవా-ఒక్కదైనా,పైతృకం-శ్రాద్ధము,కుర్యాత్

చేయవలయును, ఆశక్తుఁడైననచో నొకకారుణ్యమైనచేయవలయుననియావశ్యకతను తెలుపుచున్నది) సకృన్మహాలయదినం-సకృన్మహాలయరోజు, కామ్యత్వాత్— కామ్యమగుటవల్ల, శుద్ధ్యా, పంచాంగశుద్ధితో యుతం-కూడినదై, శుభం-మంచిది

తా॥ పితృపక్షమున నన్నిదినముయందు నిత్యశ్రాద్ధముచేసినను: ఒకదినమున సకృన్మహాలయము బహుదైవత్యముగ చేయవలయుననియు: ఆకారుణ్యశ్రాద్ధము కామ్యమగుటచేత నాదినంబు పంచాంగశుద్ధిగలదై యుండవలయుననియు.ఆపక్షమున చేయుటకుదారిద్ర్యముచేతనైనను,అనుపపత్తిచేతనైననుసందర్శించకపోయెనేనితులా మాసమునుదవరకు శుద్ధిగలదినమున జేయవచ్చునని తా॥

సకృన్మహాలయమయోగ్యతిథివారనక్షత్రనిర్ణయము ౬౯ శ్లో॥ వర్జ్యా న్యేకమహాలయే జననభం నందాశ్చ కామః కలిః ।
శుక్రార్కార్యదినాని సూతకదినం పత్నీరజోదూషితమ్ ।
తారాస్సప్తదశ స్యు రేవ శుభదా విష్ణుత్రయార్కత్రయా ।
హ్యార్ద్రామిత్రచతుష్టయాద్యశశభృద్భాగ్యార్యయామ్యాభిదా

టీ॥ ఏకమహాలయే-సకృన్మహాలయమందు, జననభం-జన్మనక్షత్రమునందా నందతిథులు, కామః—త్రయోదశీ: కలి—చతుర్దశీ: శుక్రార్కార్కదినాని - శుక్రగురు సూర్యవారములు: సూతకదినం-సూతకదినము:పత్నీరజోదూషితం-తనభార్యరజస్వల యైనరోజునను: వర్జ్యాని - విడువఁదగినవి: అనగా పనికిరావనుట] విష్ణుత్రయ - శ్రవణ ధనిష్ఠశతభిషములు: అర్కత్రయ-హస్తచిత్రాస్వాతులు: అహి — ఆశ్లేష: ఆర్ద్రా-ఆర్ద్ర: మిత్ర-అనూరాధ: చతుష్టయ - జ్యేష్ఠమూలపూర్వాషాఢలు: ఆద్య - అశ్వని: శశభృత్-మృగశిర: భాగ్య-ఉత్తర: ఆర్య — పుష్యమి: యామ్య - భరణీ: అభిధా:-పేరుగాగల: సప్తదశ-పదునేడు: తారా: నక్షత్రములు: శుభదా:—మంచివి స్యు: ఏవ-ఈప్రకారముగా అగుచున్నవి.

తా॥ నందతిథులు, త్రయోదశ: చతుర్దశి, ఈతిథులును శుక్రభానుగురువారము లును: సూతకదినంబులు భార్యబహిష్టయైయున్నదినములును జననసక్షత్రము కృ రో: పున: మ: పూప: ఉషా: పూభా: ఉభా: రే: ఈ ౧౦ నక్షత్రములును విషిద్ధములనియు తక్కినసక్షత్రాదులు ముఖ్యంబులనియుతా॥

నిత్యశ్రాద్ధసకృచ్ఛ్రాద్ధములు జేసినగలిగెడుఫలములు

శ్లో॥ నోకుర్యాద్యది పక్షమేకదివసం వానల్ప మల్పంచ వా ।
దారిద్ర్యం బహుదుఃఖ మత్రచ పరే జార్గత్య మేవాత్మనః

దాతుః పుత్రధనం భవే దిహ పరే స్వర్గాది పశ్చాద్భవే!
దిత్యుక్త్వా స్వగృహం విసృజ్య పితర స్స్వం స్వం విశేయుః పదమ్

టీక॥ పక్షం-పక్షశ్రాద్ధమునైనా; ఏకదివసం-నక్కృష్ణమహాలయమునైనా; అల్పం అధికమైన: [ధనికునికి] అల్పంవా - కొద్దిగానైనా; [దరిద్రునికి] నోకుర్యాద్యది- చేయకున్న, ఆత్మనః-తనకు: దారిద్ర్యం-దారిద్ర్యమున్ను; బహుదుఃఖం - మిక్కిలి దుఃఖమున్ను; దౌర్గత్యం-దుర్గతియు: స్యాత్-కలుగును; దాతుః-మహాలయముపెట్టు వారికి; ఇహ-ఈలోకమందు; పుత్రధనం-పుత్రధనమున్ను; పరే - పరలోకమందు పశ్చాత్-మరణానంతరము; స్వర్గాది-స్వర్గాదులున్ను; భవేత్-అగును ఇతి - ఇట్లు ఉక్త్వా-పలికి; పితరః-పితృదేవతలు; స్వగృహం-తమగృహమును; విసృజ్య- విడచి స్వంస్వంపదం-తమతమస్థానముగుపితృలోకమును; విశేయుః- ప్రవేశించెదరు

తా॥ పక్షశ్రాద్ధమునైనను, నక్కృష్ణమహాలయమునైనను జేసినకర్తకు ఇహం బున పుత్రధనాదిసంపదలను స్వర్గాదిభోగంబులుఁగలుగును; జేయనివాని కిహం బున పుత్రధననాశదుఃఖములును, పరంబున నరకాదులుఁగలుగునట్లు వాని పితృదేవ తలు శపింతురనియుతా॥

షణ్ణవతి శ్రాద్ధస్వరూపము

శ్లో॥ మన్వాద్యాశ్చ మహాలయాయుగదినాన్యాదిత్యసంక్రాంతయో
ధర్శాశ్చ వ్యతిపాతవైధృతిదినా న్యన్వష్టకాః పైతృకే ॥
కాలాషణ్ణవతి స్మృతాశ్చ సతతం దాతు స్సుపుత్రార్థదాః ॥
నాయంతో యవనేరిపూరిపుబకాలో కారిపు స్తత్క్రమాత్।

టీక॥ మన్వాద్యాః-మన్వాదులు; నాయం-అక్షర సంఖ్యచేపదునాలుగు; మహా లయాః-మహాలయములు; తోయం-పదునాలు; యుగదినాని-యుగదినములు; పద- నాలుగు; ఆదిత్యసంక్రాంతయః-సూర్యసంక్రాంతులు; రిపుః-చంద్రుండు; దర్శాః - అమావాస్యలు, రిపుః-చంద్రుండు; వ్యతిపాతవైధృతిదినాని - వ్యతిపాతవైధృతిదిన ములు; బకాః-వ్యతిపాతలుపదమూడు; లోకాః-వైధృతులుపదమూడు; అన్వష్టకాః - అన్వష్టకలు; రిపుః-చంద్రుండు షణ్ణవతి-తొంబదియారు స్మృతాః - జెప్పఁబడినవై పైతృకే-పితృకర్మయందు క్రమాత్ - క్రమముగ దాతుః దాతకు సుపుత్రార్థదాః- యోగ్యమగు పుత్రధనములకలిగించును

తా॥ మన్వాదులు ౧౪ మహాలయములు ౧౬ యుగాదులు ౪ సంక్రాం తులు ౧౨ అమావాస్యలు ౧౨ వ్యతిపాతదినములు౧౩ వైధృతిదినములు౧౩ అన్వ

ష్టకదినములు ౧౨ ఈ౯౬ దినములయందును శ్రాద్ధముచేయువారలకు పుత్రపౌత్ర ధనాభివృద్ధి గలుగునవియు కా॥

మన్వాదియుగాదులయందు శ్రాద్ధఫలములు ౨౮౮

శ్లో॥ కృష్ణాభాద్రపదేఽష్టమీ యది నభో దర్శశ్చ శ్శేషాస్సితా ।
ఆషాఢే దశమీ త్విషే చ నవమీ సాకార్తికే ద్వాదశీ ।
జ్యేష్ఠే ఫాల్గునచైత్రయోరపి శుచా ఊర్జేతిథిఃపూర్ణిమా ।
మాఘే మాస్యథ సప్తమీ శుభఫలాపౌషేసితైకాదశీ ॥

శ్లో॥ చైత్రేభాద్రపదేచ మాసయుగళే గేయాస్తృతీయాతిథి ।
ర్మన్వాద్యాశ్చ చతుర్దశైవతిథయః పుణ్యాయుగాద్యాశ్చతు ॥
శుక్లోర్జేనవమీసితైవ శుభదా రాధే తృతీయాతిథి ॥
ర్మాఘేదర్శతిథిర్నభస్యబహుళే కామఃకృతాద్యాఇమాః॥

టీక॥ భాద్రపదే-భాద్రపదమాసమందు, కృష్ణాష్టమీ-బహుళాష్టమియు, నభో దర్శశ్చ-శ్రావణబహుళామావాస్య, శేషాః - మిగతతిథులు, సితాః- శుక్లపక్షసంబంధమైనవి, ఆషాఢే-ఆషాఢమాసమందు, దశమీ-శుక్లదశమియు, ఇషేతు-ఆశ్వయుజమాసమందు, నవమీ-శుద్ధనవమియు, కార్తికే-కార్తీకమాసమందు, సా - ఆశుక్లపక్షముయొక్క, ద్వాదశీ-ద్వాదశియు, జ్యేష్ఠే-జ్యేష్ఠమాసమందు, ఫాల్గుణచైత్రయోః-ఫాల్గుణచైత్రమాసములయందు, శుచౌ-ఆషాఢమాసమందు, పూర్ణిమా-పూర్ణిమయు తిథిః-తిథియును, అథ-పిమ్మట; మాఘే-మాఘమును, మాసి-మాసమందు సప్తమీ శుద్ధసప్తమియు, పౌష్యే-పుష్యమాసమందు, సితైకాదశీ- శుక్లపక్షైకాదశి, చైత్రే-చైత్రమాసమందు, భాద్రపదే-భాద్రపదము,మాసయుగళే-రెండుమాసములయందు తృతీయా- శుక్లతదియయును, తిథిః- తిథియు, చతుర్దశ - పదునాలుగు, తిథయః- తిథులు, మన్వాద్యాః- మన్వాదులు, శుభఫలాః- మంచిఫలమిచ్చునవిగా, జ్ఞేయాః- తెలియతగినవి, ఊర్జే-కార్తీకమాసమందు, శుక్లా- శుద్ధ, నవమీ-నవమియు, రాధే-వైశాఖమాసమందు, సితైవ-శుక్లపక్షసంబంధమైన, తృతీయా-తదియయు, మాఘే-మఘమాసమందు; దర్శతిథిః - అమావాస్యయు, నభస్యబహుళే- భాద్రపదబహుళమందు, కామః-త్రయోదశియు; ఇమాః-ఈః చతుః-నాల్గు [తిథులు] కృతాద్యాః-కృతత్రేతాద్వాపరకలియుగములు; పుణ్యాః-పుణ్యదినములు; జ్ఞేయాః-తెలియతగినవి

తా॥ భాద్రపద బహుళ ౮, శ్రావణ బహుళ ౩౦, ఆషాఢ శుద్ధ ౧౦, ఆశ్వయుజశుద్ధ ౯, కార్తికశుద్ధ ౧౨, చైత్రజ్యేష్ఠాషాఢకార్తిక ఫాల్గున మాసములయందు పూర్ణిమ, మాఘశుద్ధ ౭, పుష్యశుద్ధ ౧౧, చైత్రభాద్రపదశుద్ధ ౩ ఈ ౧౪ దినంబులు మన్వాదులనంబడు. [కార్తీకశుద్ధ ౯, వైశాఖశుద్ధ ౩, మాఘబహుళ ౩౦, భాద్రపద బహుళ ౧౩ ఇవి నాలుగును క్రమంబున కృత, త్రేతా, ద్వాపర, కలియుగాదులనంబడునుగాన నీమన్వాదియుగాదులయందు శ్రాద్ధముచేయువానికిశుభము.

అష్టకాశ్రాద్ధతిథినిర్ణయము 300

శ్లో॥ పౌషే ఫాల్గుననౌమ్యయోరపి తథామాఘేఽంత్యపక్షేషుచే।
త్సప్తమ్యత్ర తథాష్టమీచ నవమీ తిస్రోష్టకా ద్వాతళ ।
షష్ఠే మాసి మహాలయాంతరగతా స్తిస్రోష్టకాస్తర్హినో ।
దర్శాద్యాస్తదను ప్రసిద్ధిదివసాః శ్రాద్ధే పితృప్రీతిదమ్ ॥

టీక॥ పౌషే-పుష్యమాసమందు, ఫాల్గుననౌమ్యయోరపి - ఫాల్గున మార్గశీర్ష మాసములయందును, తథా-అట్లు, మాఘే- మాఘమాసమందు, అంత్యపక్షేషుచేత్-కృష్ణపక్షములయందైతే, అత్ర-ఈమాసములయందు, తథా - అట్లు, సప్తమీ-సప్తమియు, అష్టమీ-అష్టమియు, నవమీచ-నవమియును, ద్వాతళ-పండ్రెండు, తిస్రోష్టకాః-తిస్రోష్టకలు, షష్ఠే-ఆఱవదియగు, మాసి-మాసమందు, [అనఁగా భాద్రపదమాసమందనుట] తిస్రోష్టకాః-త్రిస్రోష్టకా, మహాలయాంతరగతాః-మహాలయ మధ్యమందున్నవి, తర్హి-ఆహేతువవల్లను, అమాసమందు తిస్రోష్టకలులేవు,[జ్యేష్ఠమాసమందే తిస్రోష్టకలని స్మృతులయందున్నందువల్ల] భాద్రపదమందు[తిస్రోష్టకలయొక్కప్రసంగమువల్ల నిషేధించఁబడినదనుట] తదను-పిమ్మట, దర్శాద్యాః-అమావాస్యాసంక్రాంతివ్యతీపాతవైధృతులను,ప్రసిద్ధదివసాః-ప్రసిద్ధమగుదినములు శ్రాద్ధే-శ్రాద్ధవిషయమై, పితృప్రీతిదాః-పితృప్రీతినికలుగఁజేయుచున్నవి.

తా॥ మార్గశీర్ష పుష్యమాఘఫాల్గునమాసకృష్ణపక్షములయందు సప్తమీ, అష్టమీ నవమి తిథులు ౧౨ను తిస్రోష్టకలనంబడుననియు "మన్వాద్యా" యను శ్లోకము మొదలీనాలుగు శ్లోకములయందును జెప్పఁబడిన ౯౬ దినములయందును శ్రాద్ధము జేసిన పితృదేవతలు ప్రీతినొందుదురనియు తా॥

గయాశ్రాద్ధఫలము 301

శ్లో॥ పితాదేర్బహుదానకర్మఫలదం తృప్తిప్రదం స్వర్గదం ।

సాయుజ్యప్రదమేవ వా తదపి యత్కించి ద్గయాపార్వణమ్
సా యాత్రా ప్యథవా మహాసుఖకరీ దైవాచ్చ కర్తుర్మృతిః
స్యా దత్రైవహి ముక్తిదైవసహితత్కర్త్రాపిత్యాణాంభవేత్

టీక॥ యత్కించిత్ - కొంచమైన, గయాపార్వణం—గయయందుపింతము వేయుట; పిత్రాదేః-తడ్రిమొదలగువారికి; బహుదానకర్మఫలదం - అనేకదానముల యొక్కఫలమునిచ్చును; తృప్తిప్రదం-మోక్షమునిచ్చునది; స్వర్గదం-స్వర్గమునిచ్చునది; సాయుజ్యప్రదం-మోక్షమునిచ్చునది; సా - అ; యాత్రా-అగయనుగూర్చిన ప్రయాణమున్ను; మహాసుఖకరీ-గొప్పసుఖమునిచ్చును; అథవా-లేక;దైవాత్-దైవవశమున; కర్తుః-గయాప్రయాణమగువానికి; మృతిః-మరణము; స్యాద్యది-అయినచో; కర్త్రాసహ-కర్తతోఁగూడ; పిత్రాణాం—పితృదేవతలకు; ముక్తిదైవ-ముక్తినిచ్చునదే; భవేత్ -అగును. [గయకుప్రయాణమగువాడు మధ్యచనిపోయినను వానికి పితృదేవతులకు కూడ ముక్తికలదనుట]

తా॥ గయయందు స్వల్పముగనయిన పిండప్రదానముచేసినవాని పితృదేవతలకుషోడశమహాదానాది కర్మలవలన గలిగెడుఫలమును; సంతుష్టియు; సర్వంబును మోక్షంబునుఁ గలుగుననియు; గయాయాత్ర యపారమగునానంతము గలుగజేయుననియు; దైవవశయువలన గయకుఁబోవుచుండఁగ మార్గమధ్యంబున దేహత్యాగము సంభవించినను; గయయందు పిండదానముచేసిన ఫలముగలుగుననియు తా॥

నిత్యశ్రాద్ధసాంవత్సరికనిర్ణయము 30౨

శ్లో॥ నిత్యశ్రాద్ధవిధి స్స్వకాలబలవా నేకం వినాసూతకం
కుర్యాత్సూతకనిర్గమేఽథ దివసే కార్యం తథైవాబ్దికమ్ ।
తారాచంద్రబలం వినాపి యదివా పత్నీరజోదూషితా ।
యద్వా దుష్టతిథిశ్చ సాపితృతిథిః కార్యైవ నిత్యాయది ॥

టీక॥ ఏకం-ఒక; సూతకం-జాతమునుమృతమును; వినా - వదలి; నిత్యశ్రాద్ధవిధిః-ప్రతిదినమందుచేయతగినవిధి; స్వకాలబలవాన్-తనకాలమేబలముగాఁగలది [అనఁగానాశౌచకాలమువదలి ప్రతిదినమున నిత్యశ్రాద్ధముచేయతగినదనుట]సూతకనిర్గమే-అశుచిపోవుటకు; అథ-పిమ్మట; దివసే-దినమందు; కార్యం-చేయతగినది; అబ్దికం-ప్రతిసాంవత్సరికమున్ను; తథైవ—అట్లేచేయతగినది; తారాచంద్రబలం వినాపి — తారాచంద్రబలములులేకున్నను; పత్నీ—భార్య; రజోదూషితాయది-రజ

స్వలయైనను: యద్వా - లేక: దుష్టతిథిః - దుష్టతిథియైనను: సా - అప్రసిద్ధమైన పితృతిథిః-పితృతిథి: నిత్యాయది-నిత్యమైనచో: కార్యా శ్రా- యావశ్యముచేయతగినది.

తా॥ అశౌచదినముల బరిత్యజించి తక్కినదినకలదినంబులయందును నిత్యశ్రాద్ధముచేయవలయుననియు: అశౌచము సంభవించినపు డాయాశౌచము సమాప్తమైన మరునాఁడావశ్యకముగ జేయవలయుననియు ప్రత్యాబ్దికము మాతకము సంభవించిన యెడల తత్సమాప్త్యనంతరదినంబుననే చేయవలయుగాక తక్కినయేహేతువు సంభవించిన నభ్యంతరముచేయక యామృతతిథియందు శ్రాద్ధముచేయవలయునని తా॥

ఏకాదశాహవిధినిర్ణయము 303

శ్లో॥ ఆద్యం షోడశసంయుతం మృతతిథే రేకాదశాహే తథా ।
దాహాదేరథ యజ్వనాంత్వనుగతస్త్రీణాంతుభర్తృక్షయాత్ ।
కుర్యా ద్రుద్రగణాన్వితం వృషపరిత్యాగానుయుక్తంక్రమా।
న్నగ్నశ్రాద్ధమథాదిమేఽహ్నివిషమేశుద్ధేద్వితీయేఽథవా ॥

టీక॥ మృతతిథేః-మరణదినానంతరము: ఏకాదశాహే—పదునొకండవరోజున షోడశసంయుతం-షోడశముతోకూడినట్టిన్ని: రుద్రగణాన్వితం-వసుగణరుద్రగణములతో కూడినట్టిన్ని: వృషపరిత్యాగానుయుక్తం - వృషోత్సర్జనతో కూడినట్టిన్ని: ఆద్యం—ఆద్యమును: శ్రాద్ధం-శ్రాద్ధమును: కుర్యాత్-చేయవలయును: [అనాహితాగ్నులకనుట] యజ్వనాంతు-అహితాగ్నులకైతే: దాహాదేః—దహనదినము మొదలుగాచేయవలయును. [ఇందువల్ల అహితాగ్నులకు నంతర్దశాహమంతైన బహిర్దశాహమంతైన శాస్త్రోక్తదహనమైనతర్వాతనే దినములలెక్కయని తాత్పర్యము] అనుగతస్త్రీణాంతు సహగమనముచేసిన స్త్రీలకైతే: భర్తృక్షయాత్ - పెనిమిటిపోయిన దినము మొదలుగ నారంభము: [అనఁగా భర్త చనిపోయినమరునాడు సహగమనమైనను భర్త పోయినదినమేఆరంభమనుట]నగ్నశ్రాద్ధంతు-నగ్నశ్రాద్ధమైతే:అదిమే: —మొదటిదగు: అహ్ని-దినమందు: [అనఁగా దహనదినమంతనుట] అథవా—లేక: విషమే-పదిరోజులమధ్యజేసితోజులయందు: అథవా-లేక: శుద్ధే- పంచాంగశుద్ధిగల ద్వితీయే-రెండవరోజునైన: కుర్యాత్-చేయవలయును.

తా॥ యజ్ఞముచేయక మృతులైనవారికు మరణదినము మొదలుగను: అహితాగ్నులకువిధియుక్తదహనదినముమొదలగను: సహగమనముచేసిన స్త్రీలకు భర్త

మరణదినముమొదలుగను: ౧౧.వదినంబునషోడశము,శుద్ధిగణము,వృషోత్సర్జనము పినితోడఆద్యశ్రాద్ధముచేయవలయునవియు, నగ్నిశ్రాద్ధముప్రేతమదినమునజేయవలయుననియు, ఆదినమున దప్పెనేని, ఈ దినములలో నొకబేసిదినంబుననైనను, పంచాంగ శుద్ధియుక్తంబగు ద్వితీయదినంబుననైనను జేయవలయునని తా॥

నవశ్రాద్ధసంఖ్యఅస్థిసంచయనకాలము శ్లో॥ 308

శ్లో॥ షట్కుర్యు ర్విషమేషు షట్స్వపి నవశ్రాద్ధానిచైకైకశ ।
స్సర్వా ణ్యేకదినేఽప్యశక్తవిషయే పంచైవ కేషాంచిత్ ॥
అస్థ్నాం సంచయనం భవేన్మృతిదినా దాద్యేద్వితీయేదినే ।
కుర్యాద్వా విషమేశుభేఽహ్ని యదివా కేషాంచతుర్థేమతమ్

టీక॥ విషమేషు-జేసినగు, షట్సు - ఆఱుగుదినములయందు, షట్ — ఆఱు, నవశ్రాద్ధాని-నవశ్రాద్ధములను,ఏకైకశః-ఒక్కొక్కటిని,కుర్యుః-చేయుదురు[అనగా బేసిదినముల నొక్కొక్కనవశ్రాద్ధము చేయవలయుననుట]అశక్తవిషయే-శక్తిలేని వారివిషయమై, సర్వాణ్యపి—అరుశ్రాద్ధములు, ఏకదినే-ఒకదినమందు, కుర్యుః - చేయుదురు, కేషాం-కొందఱియొక్క, (అనగా నాశ్వలాయనులయొక్క) మతే — అభిప్రాయమందు, పంచైవ-అనుటే, శివస్వామిచెప్పినది-శ్లో॥ నవశ్రాద్ధానిపంచాహ రాశ్వలాయనశాఖినాం। అపస్తంబాస్తుషట్కుర్యు ర్యథాతదితరేషుహీతి॥ క్షత్రియులకు నేడు: వైశ్యులకు తొమ్మిది, శ్లో॥ నవసప్తవిశాంరాజ్ఞాం నవశ్రాద్ధాన్యనుక్రమాత్। ఆద్యంతయోర్వర్ణయోస్తు షడిత్యాహుర్మహర్షయః॥ ఇట్లు భవిష్యత్పురాణమందు, మృతదినాత్—మరణదినముమొదలు,ఆద్యే-తహనదినమందైనను,శుభివాలేక, ద్వితీయే-రెండవదగు, దినే-దినమందైనను,అస్థ్నాం-యెముకలయొక్క:సంచయనం-సంగ్రహము, కుర్యాత్-చేయవలయును: శుభే—పంచాంగశుద్ధిగల: విషమే—విషమదినమందైన చేయవలయును: చతుర్థే-మరణదినమునకునాల్గవదినము;కేషాం కొందఱియొక్క: మతం-అభిప్రాయము: [నాల్గవదినమున పంచాంగశుద్ధిఅక్కరలేదనుట] అపరకృష్ణియందు... శ్లో॥ చతుర్థేదివసేచైవ అస్థిసంచయనంయది । తిథివారాదిదోషాణా మనపేక్షేతిగౌతమః ॥

తా॥ మృతదినముమొదలు ౧౧వదినమువరకుబేసిదినములయందొక్కొక్కశ్రాద్ధమువలుననాలుశ్రాద్ధములాపస్తంభసూత్రవంతులను;౯వదినమువరకు సైతశ్రాద్ధము లాశ్వలాయన సూత్రవంతులును జేయవలయుననియుఅశక్తవిషయమున

నన్నింటినొక్కదినంబున చేయవచ్చుననియు అస్థిసంచయనముదహనదినమునైనను ౨ వ దినమునైనను, జేయవలయుననియు, అట్లుగాకున్నపంచాంగశుద్ధిగలబేసిదినమునైనను కొందఱి మతానుసారముగ పంచాంగ శుద్ధి వివక్షచేయక౯వదినంబునైనను చేయవచ్చునని తా॥

వపనవిధినిర్ణయము

శ్లో॥ కర్త్రైవ ప్రథమేఽహ్ని తేన సహవా సంవాపయేత్సప్తమా।
దర్వాక్చే దశమే ప్రమీతపితృకో జ్ఞాతిః కనిష్ఠో యది ।
పూర్వాహ్ణే సకలామదాన మథవా మధ్యాహ్నకాలే భవే ।
దన్నశ్రాద్ధ మథాదిమేఽహ్ని తదనన్ర శ్రాద్ధంవినాస్తాదథః॥30౬.

టీక॥ కర్త్రైవ - కర్మచేయువాఁడే, ప్రథమే - మొదటిరోజున, సంవాపయేత్—క్షౌరమును చేయించుకొనవలయును, [ఏవకారముచేత మొదటిదినమందేఇతర, ౭ వ దినములయందు కూడదనుట] సప్తమాత్ సప్తపురుషులకంటె, అర్వాక్ — లోపున ప్రమీతపితృకః—తండ్రిచనిపోయిన, జ్ఞాతిః-జ్ఞాతి,కనిష్ఠోయది—చిన్నవాడైనచోతేన సహ-కర్తతోకూడ, దశమే-పదవదినమందు, సంవాపయేత్-వపనము చేయించుకొనవలయును. (కనిష్ఠుఁడని జెప్పుటచేత జ్యేష్ఠునకక్కఱలేదనియు: జ్యేష్ఠుఁడేకర్తైనచో అవశ్యకమనియు తోచుచున్నది] సకలామదానం-సమస్తమైన అమదానములు: పూర్వాహ్ణే-పూర్వాహ్ణమందు, కుర్యాత్-చేయవలయును, అథవా - లేక, మధ్యాహ్నకాలే-మధ్యాహ్నమందైనా: భవేత్-అగును, ఆదిమే అన్నశ్రాద్ధమునకు మొదలగు అహ్ని—దినమందు, [అనఁగా నేకాదశాహమందనుట]అస్తాత్—అస్తమానముకంటె అథః-పూర్వకాలమందు, అన్నశ్రాద్ధం—అన్నశ్రాద్ధమును: కుర్యాత్-చేయవలయును నవశ్రాద్ధంవినా—నవశ్రాద్ధమును వదలి చేయవలెను

తా॥ దహనదినమునకర్తగాక యితరులకు వపనముగూడదనియుసప్తమపురుషునకు లోఁబడిన జ్ఞాతులలో వయస్సునమృతినికంటె చిన్నవాండైనను మృతపితృకులు కర్తతోఁగూడ ౧౦ వ దినమున క్షౌరముజేసుకొనవలయుననియు, ఒకవేళ నామృతునికి జ్యేష్ఠుఁడగ్నిప్రదానము చేసెనేని యతండును దహనదినదశమదినములయందుజేసుకొనవలయుననియు, ఆయనతోఁజేసిన నవశ్రాద్ధనగ్న శ్రాద్ధములుపూర్వాహ్ణమందు జేయవలయుననియు నట్లు గాకున్న మధ్యాహ్నమునకు జేయవచ్చుననియు, ఆద్యశ్రాద్ధము మొదలగు నన్నశ్రాద్ధ మపరాహ్ణమందుజేయవలెనని తా॥

తిలోదకవాసోదక నిర్ణయము

శ్లో॥ కర్తారోఽప్యుదకాంజలీన్ తిలయుతాన్ త్రీన్ దద్యురాద్యేదినే
చైకైకోత్తరవృద్ధి చాదశదినాత్తృప్త్యై శిలాయాం పితుః ।
మృత్స్నానత్రితయం భవేత్ప్రతిదినం వస్త్రోదకానాం త్రయం
పిండస్యైక ఇహాకృతం యది పితుర్దద్యుర్దశాహేఽఖిలమ్ ॥

టీక॥ కర్తారః-పుత్రాదికర్తలు, పితుః-తండ్రియొక్క, తృప్త్యై - తృప్తికొరకు; శిలాయాం-శిలయందు; తిలయుతాన్-తిలలతోఁగూడిన; త్రీన్-మూడు; ఉదకాంజలీన్—దోసెళ్ళను; ఆద్యే-మొదటి; దినే-దినమందు; దద్యుః- ఇవ్వవలయును. ఆదశదినాత్,పదవదినపర్యంతము:ఏకోత్తరవృద్ధి-ప్రతిదినమొక్కొక్కటివృద్ధికలుగునట్లుగా; దద్యు- యివ్వవలయును: క్షత్రియాణాంతు.... శ్లో॥ చతుష్షష్టిః పంచషష్టిర్నవతిః పంచసప్తతిః॥ క్షత్రవిట్శూద్రవిప్రాణాంవర్ణానాంతుతిలోదకం॥ప్రతిదినం ప్రతిరోజున స్వవర్ణవర్ణములకు, మృత్స్నానత్రితయం- మూడుమృత్తుకస్నానములు వస్త్రోదకానాం- వాసోదకములయొక్క: త్రయం—మూడు;భవేత్-అగును:పిండస్తు-పిండమైతే; ఏకఏవ-ఒకటే: ఇహ-దశాహమధ్యయందు: అకృతం-చేయుటటువంటి తిలోదకాదులను చేయనిచో - అఖిలం—సమస్తము: పితుః-తండ్రికి:దశాహే-పదవరోజున; దద్యుః-ఇవ్వవలెను

తా॥ బ్రాహ్మణులకు పుత్రులందఱును పితృప్రీతికొరకు శిలయందు తిలోదకమును ప్రథమదినంబున ముమ్మాటును; అది మొదలొక్కదినంబున నొక్కొక్క మారధికముగ విడువగ ౧౦ దినములవరకు నవియన్నియు ౭౫ అగుననియు క్షత్రియులకు మరణదినము మొదలు ప్రతిదినంబును ౬ మార్లును; ౧౨ దినంబున ౯ మార్లును; విడువగ నవియన్నియు ౬౪ అగుననియు, వైశ్యులకుప్రతిదినంబును ౪ మార్లును; ౧౫ దినంబున ౬ మార్లును విడువగ నవి ౪౫ అగుననియు:శూద్రులకు ప్రతిదినంబును; ౩ దినమున ౩౦ దినములైనను ౬ దినమునను౧౫దినములైనను విడువగనవి ౯౦ అగుననియు; సకలవర్ణజులును ఆశౌచనివృత్తివరకుప్రతిదినంబును ౩ మృత్తికాస్నానములును ౪ వాసోదకములును ౧ పిండదానము, చేయవలయుననియు నివి యాయాదినంబుల జేయకున్న నాశౌచాంత్యదినంబునఁ జేయవఁయునని తా॥

తిలోదకాదులకునిషిద్ధకాలము

శ్లో॥ దర్శశ్రావదశాహమధ్యదివసే యద్వా పతేత్సంక్రమో !
ఽన్యస్యైషాంతు సమాప్యపిండముదకం దేయంపితృభ్యాంవినా
పిత్రోశ్చైవసమాపయేత్త్రిదినతస్స్యాచ్చేత్పరంతద్వయం।
పూర్వంచేన్నసమాపయేత్త్రిదినతస్స్యాత్సాన్నసమాత్రింసదా।

టీక॥ శావదశాహమధ్యదివసే—మృతముయొక్క పదిదినములమధ్యయందు దర్శః-అమావాస్యైనా; సంక్రమోవా-సంక్రమణమైనా: అపతేద్యది— వచ్చినచో; పితృభ్యాంవినా-తల్లిదండ్రులనువదలి; అన్యేషాం-ఇతరులకు:పిండం- పిండమున్ను ఉదకం-తిలోదకమునున్ను వాసోదకమునున్ను; సమాప్య-సమాప్తిచేసి: దేయం — ఇవ్వతగినది: పిత్రోశ్చైవ-మాతాపితృలకున్ను; త్రిదినతః- మూడుదినములకంటె పరం-పరమందు; తద్వయం-అసంక్రాంతమావాస్యలు; స్యాచ్చేత్— వచ్చినచోతద్వయం-అపిండోదకక్రియలకు: సమాపయేత్—సమాప్తిచేయవలయును;(ఇదిదత్తునివిషయము] బొరసుడు ప్రతిదినమునివ్వవలయును: అట్లు యల్లాజీయమందున్నది .... శ్లో॥ దశాహమధ్యేదర్శశ్చేత్పిండదానంతిలోదకం। బొరసఃప్రత్యహందద్యాన్నచదర్శే సమాపయేత్॥ సదా-యెల్లప్పుడు; స్నాన త్రిం-స్నానమే: స్యాత్-చేయవలయును త్రిదినతః-మూడుదినములకంటె: పూర్వం-ముందు: తద్వయం- అసంక్రాంత్యమావాస్యలు; స్యాచ్చేత్-వచ్చినచో: వసమాపయేత్-సమాప్తిచేయఁగూడదు.

తా॥ తల్లిదండ్రులుగాక తక్కినవారలకుఁ గర్మజేయునపుడు: దశదినాశౌచమధ్యమునఁ సమావాస్యయైనను:సంక్రాంతియైనను:సంభవించినేనియాపిమ్మట జేయఁవగిననకలతిలోదక వాసోదకపిండదానములను:తత్పూర్వదినంబునజేర్చిదేయవలయుననియు: ౩ దినములైన పిమ్మట నాదర్శసంక్రాంతులుసంభవించెనేని: దత్తపుత్రాదులు చేయునపుడు తల్లిదండ్రులకునుఁ బూర్వోక్తక్రమంబున జేయవలయుననియు బొరసపుత్రులు యథాక్రమంబున జేయవచ్చుననియు: అసంగ్రహించి చేసిన పురుషుఁడు తక్కిన సమయములయందు శిలాస్నానమాత్రముచేయవలయునని తా॥

ఏకాదశాహమునకు జ్ఞాత్యాశౌచము శ్లో॥ 30౮

శ్లో॥ త్యక్త్వా బాంధవసూతకేతు సకలం చాద్యాది పశ్చాచరే !
తాత్కార్యం తల్లఘుసూతకేతువిహితంచాద్యాదియచ్చోదితమ్।

సాపిండ్యార్థ మథాపకృష్య మఖిలం శ్రాద్ధం పరిత్యజ్యత ।
త్సాపిండ్యాద్విహితోదకుంభమథవాప్యూనంచపశ్చాచ్చరేత్

టీక॥ బాంధవమాతరేతు - సమానులగు జ్ఞాతులయొక్క మరణమాతకములు వచ్చినవగుచుండగా, [దశాహమందైనా ఏకాదశాహమందైన ననుట] సకలం-సమస్తమగు, ఆద్యాది-ఆద్యమాసికముమొదలు షోడశమాసికములను, త్యక్త్వా-విడిచి, పశ్చాత్ - జ్ఞాత్యాశౌచము తర్వాత, చరేత్-చేయవలెను, ఇదికొంచె మాలోచించతగినది—శ్లో॥ ఆద్యశ్రాద్ధమశుద్ధోపి కుర్యాదేకాదశేహని । కర్తుస్తాత్కాలికీశుద్ధిరశుద్ధ పునరేవస ఇతి ॥ మాతవునిచేచెప్పఁబడుటవల్ల లఘుమాతకే—బాంధవులత్రిరాత్రాశౌచము కలిగినప్పుడు, విహితం-చెప్పఁబడిన,ఆద్యాది-ఆద్యముమొదలు పదునాఱుశ్రద్ధములు కలవో, తత్-ఆశ్రాదసమూహము, కార్యం-చేయతగినది,[పెద్దాశౌచముకన్న చిన్నది పరిశుద్ధమగుటవల్లననుట]సాపిండ్యార్థము-సపిండీకరణమునిమిత్తము,సాపిండ్యాత్-సాపిండ్యమునకు పిదప, విహితోదకుంభం-అవశ్యమైన యుదకుంభంశ్రాద్ధమును, పరిత్యజ్య - వదలి, అపకృష్యం- అపకర్షచేయతగిన, అఖిలం-సమస్తమైన, తత్-ఆఁనాది, శ్రాద్ధం-శ్రాద్ధమును, అథవా-లేక, ఊనంచ-ఊనమాసికమునున్ను, పశ్చాత్—సపిండీకరణానంతరము, చరేత్-చేయవలెను.

తా॥ ౧౦ వ దినమునైనను, ౧౧ వ దినమునయినను, జ్ఞాతిసంబంధమైన దశరాత్రాశౌచము, సంభవించెనేని ౧౧వ దినంబున ఆద్యమాసిక మనఁగా నేకాహశ్రాద్ధముచేసి ఆశౌచము నివృత్తియైనపిమ్మట తక్కినకృత్యములఁ జేయవలయుననియు త్రిరాత్రశౌచము సంభవించెనేని,ఆయేకాహశ్రాద్ధముతోడనపుడు చేయఁదగిన యన్నిశ్రాద్ధములఁ జేయవచ్చుననియు౧౨వదినంబునసపిండీకరణముచేయవిచ్చగల పురుషుడాదినంబున జేయతగిన షోడకుంభశ్రాద్ధమును వదలి తక్కిన ౧౫ఏకోద్దిష్టశ్రాద్ధములఁ జేర్చి ౧౧ వ దినంబునజేసి సపిండీకరణం బైనపిమ్మటమరలనాయాకాలములయందునాదిమాసశ్రాద్ధములను,తక్కినషోడకుంభశ్రాద్ధములనుజేయవలెను.

సాపిండ్యత్రైపక్షికశ్రాద్ధములకు కాలనిర్ణయము ౩౦౯

శ్లో॥ త్రి స్యాద్యాదిషుచ త్రిపక్షవిషయే మాసే త్రిమాసేఽథవా ।
పాణ్మాసే నవమాఖ్యమాసవిషయే ఏకాదశే వత్సరే ।
కార్యం తత్సపిండనం దశసుత శ్కాలేషు శుద్ధే దినే ।
స్యా త్త్రైపక్షికకర్మ పంచసు దినేష్వేవ త్రిపక్షాదిషు ॥

టీక॥ ఆద్యాదిషు-పదునొకండు, పండ్రెండు, పదమూడు రోజుల యందియినను, త్రిపక్షవిషయే—మూడవపక్షమందైనా, మాసే-మాసాంతరమందైనాత్రిమాసే తృతీయమాసమందైనా, అథవా-లేక, షాణ్మాసే-ఆఱవమాసమందయినా, నవమాఖ్యమాసవిషయే - తొమ్మిదవమాసమందయినా, ఏకాదశే- పదునొకొండవమాసమందయినా, వత్సరే-సంవత్సరాంతమందయినా, దశసు-పదియగు, కాలేషు-కాలములయందు, శుద్ధే-పరిశుద్ధమైన, దినే-దినమందు, సపిండనం-సపిండీకరణము,కార్యం-చేయతగినది, త్రిపక్షాదిషు-మూడవపక్షముమొదలున, పంచసు—అగు, దినేష్వేవ దినములయందే, త్రైపక్షికకర్మ-త్రైపక్షికమనుకర్మ, స్యాత్-అగును.

తా॥ మృతాహస్సు మొదలు ౧౧ - ౧౨ - ౧౩ ఈదినములలో నయినను ౩ వ పక్షంబున నయిన, ౧-౩-౬-౯-౧౧-౧౨ ఈ మాసములలోనయిన నొక పంచాంగశుద్ధియుక్త దినంబున సపిండీకరణము చేయవలయుననియు, ౩ వ పక్షంబున నాదియందు ౧౦ దినములకు పిమ్మట ౫ దినములలో నొకదినంబునఁ త్రైపక్షికశ్రాద్ధము చేయవలయునని తా॥

ఊనత్రయనిర్ణయము ౩౧౦

శ్లో॥ నిత్యం ద్వాదశవాసరే మృతదినా దూనంతు సర్వస్యత ।
నోచే న్మాసతృతీయభాగవిషమే శుద్ధేఽహ్ని కార్యంపునః॥
ఊనం మధ్యమపంచకే శుభదినే పక్షే తథా ద్వాదశే ।
పూర్వాపంచాంతిమపంచకేఽన్యదపితత్పక్షే చతుర్వింశకే ॥

టీక॥ మృతదినాత్-చనిపోయినదినముమొదలు, ద్వాదశవాసరే-పండ్రెండవ దినమందు, సర్వస్య-సమస్తశాఖవారలకు, ఊనంతు-ఊనమాసికమైతే,నిత్యం-అవశ్యకము, తత్ - ఆదినమందు, నోచేత్- కాకున్న, మాసతృతీయభాగవిషమే-మాసముయొక్కమూడవభాగమందువిషమతోజులలో, శుద్ధేపంచాంగశుద్ధిగల, అహ్ని—రోజున, పునః-తిరిగి, కార్యం - చేయవలెను. (పదునొకండవరోజున ప్రేమత్వేన చేయుటవల్ల పునః అనిచెప్పబడినది) ద్వాదశే - పండ్రెండవదియగు, పక్షే — పక్షమందు [చనిపోయినదిమొదలనుట] మధ్యమపంచకే—ద్వితీయపంచకమందు, శుభదినే—మంచిదినమందు, ఊనం-ఊనషాన్మాసికము, కుర్యాత్ - చేయవలెను, చతుర్వింశకే—ఇరువదినాలుగవతియగు, పక్షే-పక్షమందు, అంతిమపంచకే-అంత్యపంచకమందు, శుభదినే - మంచిదినమందు, అన్యదపి — మఱియొకఊనాబ్దికమున్నూ, కుర్యాత్-చేయవలెను.

తా॥ మృతదినములకు ౧౨ వ దినంబున, ఊనమాసిక మవశ్యముగ జేయవలయుననియు అదినమునజేయుట కనుపపత్తి సంభవించెనేని, ౨౦ దినములకుపైన ౧౦ దినములలో శుద్ధిగల యొకబేసిదినంబున జేయవచ్చునవియు, ౬ వ మాసమున ౨౦ వ దినముమొదలు ౨౫ వ దినమునకులోగా శుద్ధిగల యొకదినంబున, ఊన షాణ్మాసికంబును ౧౨ వ మాసంబున ౨౫ దినములకుపైన నొకశుద్ధియుక్తదినంబున, ఊనాబ్దికమాసికంబుఁ జేయవలయునని తా॥

ఊనత్రియ వర్జ్యకాలము 300

శ్లో॥ నందాదర్శచతుర్దశీభృగుశని ష్వగ్నిత్రితూర్వాసురే ।
షూనాన్యేవ నహి త్రిపుష్కరదినే ష్వన్యేషు వర్జ్యేష్వపి ।
కుర్యా దుత్తరమాసికేనసహత త్పాక్జ్మాసికం చాకృతం ।
నత్రైపక్షిక మూనకర్మ చ తథా పశ్చాచ్చరే దేవతత్ ॥

టీక॥ నందా-నందతిథులు, దర్శ-అమావాస్య చతుర్దశీ రెండుపక్షములనుండు చతుర్థశీ, భృగుశనిషు - శుక్రశనివారములయందు, అగ్ని-కృత్తిక, త్రిపూర్వ-పూర్వఫల్గునీ, పూర్వాషాఢ: పూర్వాభాద్రలు; అసుర - మూల: ఏతేషు - వీట్లయందు; త్రిపుష్కరదినేషు- చెప్పఁబోవుత్రిపుష్కరరోజులయందు; అన్యేషు - ఇతరమగు; వర్జ్యేషు - విడువతగినపాత్రిపాన్నక్షత్రములయందును; ఊనాన్యేవ-ఊనములే; నకార్యాణి-చేయకూడదు; పాక్జ్మాసికం-పూర్వమాసికము; అకృతంచేత్-పెట్టకున్న తత్-అమాసికమును; ఉత్తరమాసికేనసహ-రాబోవుమాసికముతోఁగూడా; కుర్యాత్-చేయవలయును; తత్-ప్రసిద్ధమగు; త్రైపక్షికం-త్రైపక్షికమున్నూ; ఊనకర్మచ-ఊనములున్నూ; తథా-అట్లు; పశ్చాత్-పిమ్మట; నచరేదేవ-చేయకూడదు.

తా॥ నందతిథులును; అమావాస్యయు; ఉభయపక్షచతుర్దశీతిథులును; శుక్రశనివారంబులును; కృ - పూఫ-పూషా-పూభా-మూ-ద్విపాత్రిపాన్నక్షత్రంబులును చెప్పఁబోవు త్రిపుష్కరదినంబులును నివి ఊనమాసికములకు నిషిద్ధకములవియు; అనుపపత్తిచేత నిలిచియున్న మాసికమునా పైమాసికముతోఁజేర్చి జేయవచ్చునవియు; ఊనత్రైపక్షికమాసికము లట్లు చేయఁగూడదవి తా॥

సంక్రాంతిపుణ్యకాల నిర్ణయము 302

శ్లో॥ త్రిశంతర్కటకేతు పూర్వ మయనే నాద్యః పరే వింశతి
రైత్యార్యంఘ్రిషునాడికా నృపమితా మేషేతులాయాందశ।

షష్టిశ్చైవ పరేషు పుణ్యఫలదాః స్నానంచ దానం పితుః ।
శ్రాద్ధంకార్యమినాబ్జయోర్గ్రహణయో స్తద్వత్పితృప్రీతిదమ్

టీక॥ కర్కటకే-కర్కటసంక్రాంతియందు, పూర్వం- సంక్రమణముకన్న పూర్వమందు, త్రింశత్-ముప్పది, నాడ్యః-గడియలు, అయనే-మకరసంక్రమణమందు, పరే-సంక్రమణానంతరము, నిశంతి - ఇరువదిఘడియలు, పుణ్యఫలదాః-పుణ్యఫలమునిచ్చునవి, [ఇదిపగలుసంక్రమణవిషయమైనది) రాత్రియందైన నలుబదిఘడియలు పుణ్యఘడియలు, అట్లు హేమాద్రియందున్నది —శ్లో॥ త్రింశత్కర్కటకేనాడ్యో మకరేతుదశాతికాః । తావేవదక్షిణేపూర్వ మతీతేచోత్తరాయణే ॥ అస్తాత్పాక్సంక్రమేనక్తే తదహః పుణ్యమాచరేత్ । పక్షిదోషేవార్ధరాత్రేవా స్నానందానం పరేహనీతి ॥ ధైర్యాయింఘ్రిషు-విష్ణుపదపుణ్యకాలములయందు, నృపమితా-పదునాలు, నాడికాఃఘడియలు పూర్వమందే, మేషే - మేషసంక్రమణమందు, తులాయాః-తులాసంక్రమణమునకు, దశ-పదిఘడియలు పూర్వాపరములయందు, పరేషు-మిథునకన్యాతనుర్మీనములగు షడశీతిముఖములయందు, షష్టిః-పూర్వోత్తరములయందు అరువదిఘడియలు, స్నానం-స్నానమును, దానం-దానము, పితుః-తండ్రికితల్లికి, శ్రాద్ధం-శ్రాద్ధమున్ను, కార్యం-చేయతగినది, ఇనాబ్జయోః-సూర్యచంద్రులయొక్క, గ్రహణయోః-గ్రహణములయందు, తద్వత్-అట్లుగానే, పితృప్రీతిదం-పితృదేవతలకు నిష్టమగును.

తా॥ కటక సంక్రమణమునకు పూర్వము ౩౦ ఘడియలును, మకర సంక్రమణము పగటియందైన తదనంతరంబున ౨౦ఘడియలును, రాత్రియందైన ౪౦ ఘడియలును; వృషభ: సింహ: వృశ్చిక: కుంభ సంక్రాంతులనెడి విష్ణుపదపుణ్యకాలమునకు పూర్వంబున ౧౬ఘడియలును; మేషతులాసంక్రమణములకు పూర్వంబున ౫ గడియలును; పరంబున ౫ గడియలును మిథునకన్యా తనుర్మీనములనెడి షడశీతిపుణ్యకాలములకు పూర్వంబున ౩౦ గడియలును; పరంబున ౩౦ గడియలును పుణ్యఫలప్రదంబులుగాన నీపుణ్యకాలముల యందును; సూర్యచంద్రగ్రహణకాలములయందును స్నానదానపితృశ్రాద్ధాదు లావశ్యకంబుగఁ జేయవలయునని తా॥

శ్లో॥ సంపూర్ణాయది తారకాశ్చ తిథయస్స్యుస్తా అఖండాభిధా ॥
అప్యర్కోక్తయుసంయుతా నశుభదా స్సర్వప్రకారానామపి ।

యద్వారోదయగా ఇనాస్తసహితాస్తా అప్యఖండాఃపరే॥
ప్రాహుర్యా దినఖండ మప్యతిగతాస్తా అప్యఖండాఇతి ॥

టీక॥ యాః-యేవి, తారకాః-నక్షత్రములు, తిథయశ్చ-తిథులు, సంపూర్ణాః - సంపూర్ణమైనవి, స్యుర్యది—అయినచో, తాః-అవి, అఖండాఖిదాః — అఖండములను పేరుగలవి. అర్కోదయసంయుతాఅపి- సూర్యోదయమునకు మాత్రమువ్యాపించి యున్నతిథులు; సర్వవ్రతానామపి-సమస్తవ్రతములకున్నూ, నశుభదాః - మంచివి కావు, ఖండతిథులయందువ్రతారంభవ్రతోద్యాపనలుచేయకూడదనుట] [దైవజ్ఞవిలాసమందునత్యవ్రతుడు....శ్లో॥ ఉదయస్థాతిథిర్యాహి నభవేద్దినమధ్యగా । సాఖండాన ప్రధానాస్యా ద్వ్రతాతంశేషమాప్తవఇతి॥ యద్వా-లేక, అర్కోదయగాః - సూర్యోదయముపొందినవగుచూ, ఇనాస్తసహితాః-సూర్యాస్తమయమునువ్యాపించినగడియలున్నూ, తాఅపి—అవియు, అఖండాః-అఖండతిథులే, యాః-యేతిథులు; దినఖండమపి-దినార్ధభాగమును, అతిగతాః-అతిక్రమించినచో, తాఅపి-అవియు, అఖండాః - అఖండతిథులని, పరే—కొందఱు, ప్రాహుః-చెప్పిరి-

తా॥ సూర్యోదయముమొదలు మఱునాడు సూర్యోదయమువరకు వ్యాపించియున్న తిథినక్షత్రంబులును సూర్యోదయముమొదల స్తమయమువరకు వ్యాపించియున్న తిథినక్షత్రంబులును కొందఱిమతంబునసూర్యోదయముమొదలుమధ్యాహ్నకాలమువఱకునున్న తిథినక్షత్రంబులును అఖండంబులనియు నివి వ్రతారంభవ్రతోద్యాపనములకు యోగ్యంబులనియుసూర్యోదయమందుమాత్రమున్నతిథినక్షత్రములు సర్వవ్రతములకు నయోగ్యంబులనియు వ్రతసమాప్తికినీ నియమముపనిలేదని తా॥

అఖండతిథినక్షత్రములకు వ్రతనిర్ణయము

శ్లో॥ శుక్లే భాద్రపదే చతుర్థదివసే భూపుత్రవారాన్వితే ।
చిత్రాధిష్ఠ్యయుతేఽప్యఖణ్డతిథిభే సిద్ధేశపుత్రవ్రతమ్।
కుర్యా ద్భాద్రపదే సితే కలిదినేఽనంతవ్రతం శ్రీప్రదం।
భాద్రేపంచదశేఽప్యఖండదివసేకుర్యాదుమేశవ్రతమ్॥ 3౦౮

టీక॥ భాద్రపదే — భాద్రపదమాసమందు; శుక్లే - శుక్లపక్షమందు, చతుర్థదివసే—నాల్గవదినమందు, భూపుత్రవారాన్వితే — మంగళవారముతోఁ గూడినదై, చిత్రాధిష్ఠ్యయుతే-చిత్రానక్షత్రయుక్తమై, అఖండతిథిభే-సంపూర్ణమగు తిథినక్షత్రములుకలదగుచుండగా, సిద్ధేశపుత్రవ్రతం-సిద్ధివినాయకవ్రతమును, కుర్యాత్ - చేయవలయును. భాద్రపదే-భాద్రపదమాసమందు, సితే-శుక్లపక్షమందు; కలిదినే -

చతుర్థినాడు, శ్రీప్రదం-ఐశ్వర్యమునిచ్చు,అనంతవ్రతం-అనంతునివ్రతము,కుర్యాత్-చేయవలయును. భాద్రే-భాద్రపదమందు, అఖండదివసే — సంపూర్ణదినమగు, పంచదశేపి-పూర్ణిమయందును;ఉమేశవ్రతం-శివవ్రతమును,కుర్యాత్-చేయవలయును

తా॥ భాద్రపదశుద్ధంబున కుజవారచిత్రానక్షత్రములతోఁగూడిన యఖండ చతుర్థితిథియందు సిద్ధివినాయక వ్రతంబును ఆపక్షమున నఖండంబగు చతుర్దశియందనంతవ్రతంబును అట్టిపూర్ణిమయందుమామహేశ్వరవ్రతంబు నారంభింపవలెను

అభ్యంగనిషేధకాలము

శ్లో॥ శ్రీశార్ద్రాదిమశక్రభేషు నిశిచేత్పాతేఽష్టమీద్వాదశీ ।
నందాపర్వచతుర్థీవ్రతపిత్రృశ్రాద్ధేషు దీక్షాస్వపి ।
యాత్రాయాం మృతసూతకే కుజకవిబ్రధ్నార్యవారేషువా ।
నాభ్యంగంశిశువృద్ధరోగిషుయదిద్రవ్యాంతరస్థంశుభమ్॥ ౬౧౫

టీక॥ శ్రీశ—శ్రవణము, ఆర్ద్ర-ఆర్ద్ర, ఆదిమ-అశ్వని, శక్ర-జ్యేష్ఠా,భేషు—నక్షత్రములయందు, నిశి-రాత్రియందు;పాతే—వ్యతీపాతమహాపాతలయందుఅష్టమి శుక్లాష్టమియు, ద్వాదశీ — శుద్ధబహుళద్వాదశులును, నందా - నందతిథులు, పర్వ - పంచపర్వలు, చతుర్థీ-శుక్లచతుర్థియు, వ్రత-వ్రతదినములు: పిత్రృశ్రాద్ధేషు-పిత్రృశ్రాద్ధదినములయందు, దీక్షాస్వపి-దీక్షరోజులయందును, యాత్రాహే-ప్రయాణదినమందును, మృతసూతకే—మరణాశౌచమధ్యయందు, కుజ— కుజునియొక్క, కవి—శుక్రునియొక్క; బ్రధ్న-సూర్యునియొక్క, ఆర్య - గురునియొక్క, వారేషువా - వారములయందైనా: అభ్యంగము-తైలాభ్యంగము, నకుర్యాత్-చేయఁగూడదు, శిశు పృథ్వీరోగిష్టు-పిల్లవాండ్రుమునలివాండురోగులవిషయమై,ద్రవ్యాంతరస్థయది-మఱియొకద్రవ్యముతో కలసినచో; తైలం-తైలము: శుభం-మంచిది; భవేత్ - అగును. ద్రవ్యముల చెప్పుచున్నాఁడు....శ్లో॥ రవౌదూర్వాం గురౌపుష్పం భృగౌగోమయమేవచ॥ భౌమేచయోజయేన్మృత్స్నాంతైలదోషాపనుత్తమమితిఖమీగిలిన తిథివారనక్షత్రములుమంచివని తెలియవలయును.

తా॥ శ్ర: ఆర్ద్ర: అశ్వ: జ్యే: ఈనక్షత్రములును రాత్రియు వ్యతీపాతమహాపాతలతోఁ జేరినదినంబులును శుక్లాష్టమియు పక్షద్వయగతద్వాదశియునందతిథులును పంచపర్వంబులును శుక్లచతుర్థియు;వ్రతదినంబులును;స్వకర్త్రృకశ్రాద్ధదినంబులును దీక్షమధ్యదినంబులును; ప్రయాణదినంబును;మృతాశౌచమధ్యదినంబులును;కుజశుక్ర

శానుగురువారంబులును వీనియందభ్యంగము చేయకూడదనియు;బాలవృద్ధరోగులకు శానువారమున దూర్వము గురువారంబువబుష్పంబునశుక్రవారమునగోమయంబును కుజవారమున మృత్తికయు; తైలముతోఁజేర్చియభ్యంగముచేయ దోషంబులేదనియు నీచెప్పినదినములుగాక తక్కినదినంబులు శ్రేష్ఠములనియును తా॥

నిషిద్ధదినములయందు అభ్యంగవిధి

శ్లో॥ అభ్యంగంశుభమత్రిదుష్టసమయేఽప్యాద్యంతయోరాశుభే
స్వాతీయుక్తదినే త్విషేచ బహులే త్రిష్వేషు భూతాదిషు।
పూర్వస్మిన్ దివసే రవౌ మృగయుతే హ్యాశౌచపూర్వేదినే,
వర్షాదౌ భృగువాసరోత్తరదళే చేదర్థకామీ భవేత్। 3౧౯

టీక॥ శుభే- వివాహోపనయన శుభకాలములయందును; అద్యంతయోః — అద్యంతములయందును; ఇషే-ఆశ్వీజమాసమందు; బహులే-కృష్టపక్షమందు;స్వాతీయుక్తదినే-స్వాతీనక్షత్రయుక్తమగుదినమందును; భూతాదిషు - చతుర్దశి మొదలు త్రిష్వేవ-మూడుదినములయందును; రవౌ—సూర్యుఁడు, మృగయుతే-మకరమందుండగా; పూర్వస్మిన్-ముందుగనుండు; దివసే-దినమందును; ఆశౌచపూర్వే- అశుచికి పూర్వమందుండు; దినే—దినమందును వర్షాదౌ- చైత్రశుక్లప్రతిపత్తునందును; దుష్టసమయే-దుష్టవారతిథినక్షత్రములయందైనా; శుభం-మంగళప్రదమగు; అభ్యంగం-అభ్యంగనము; కుర్యాత్ - చేయవచ్చును; భృగువాసరోత్తరదళే — శుక్రవారముయొక్కఉత్తరార్ధమందు; అర్థకామీ-ధనకాముడు; భవేచేత్-అయినచో; అభ్యంగం-అభ్యంగమును; కుర్యాత్-చేయవలయును.

తా॥ వివాహాదిశుభకాలములయొక్క అద్యంతదినములనుఆశ్వయుజబహుళంబున స్వాతీనక్షత్రముతోఁ గూడినదినమునగా దీపావళియు మకరసంక్రమణమునకు తొలిదినమునగా భోగిపండుగయు జాతాశౌచపూర్వదినంబును సంవత్సరాదియు ఈ దినములు పూర్వశ్లోకోక్తనిషిద్ధములతోఁ జేరియుండినను ఈకాలములయందు మంగళకరంబగు నభ్యంగమావశ్యకముగాచేయవలయుననియు ధనకాముఁడగునతఁడుశుక్రవారమందు మధ్యాహ్నానంతరంబున నభ్యంగముచేయవలయునని తా॥

యుద్ధమునకు తిథివారనక్షత్రలగ్నముల నిర్ణయము

శ్లో॥ అర్ద్రాగ్నేయమఘాసు రౌద్రభరణీపూర్వాంబునాథోరగ।
స్వాతీత్వష్ట్రహయేషు కృష్ణవిజయారిక్తాసు విష్ట్యామపి

మాహేయామరపూజ్యమందదినకృద్వారర్క్షలగ్నాంశకే ।
యః కుర్యాత్సమరంసజైత్రవిభవః స్యాద్వీరకర్మాచిరం॥

టీక॥ ఆర్ద్రా-ఆర్ద్రయు; ఆగ్నేయ-కృత్తికయు, మఘా-మఖయు; ఆసుర - మూలయు, ఇంద్ర-జ్యేష్ఠయు; భరణీ - భరణియు; పూర్వా-పూర్వఫల్గుని; పూర్వాషాఢ; పూర్వాభాద్రలును; అంబునాథ-శతభిషమును; ఉరగ-ఆశ్లేషయు; స్వాతీ - స్వాతియును; త్వష్ట్ర—చిత్తయు; హయ-అశ్వినియు; ఏషు-ఈనక్షత్రములయందున్ను కృష్ణవిజయా-కృష్ణపక్షజయతిథులయందును; రిక్తాను - రిక్తతిథులయందును; విష్టా: మపి-భద్రాకరణమందును;మాహేయా-కుజునియొక్క;అమరపూజ్య—గురునియొక్క మంద-శనియొక్క; దినకృత్-సూర్యునియొక్క; వార-వారమందు; అర్క్ష — నక్షత్రమందు; లగ్న-లగ్నమందు; అంశకే-అంశయందును; సమరం-యుద్ధమును;యః— యెవడు; కుర్యాత్-చేయునో; సః- వాడు; జైత్రవిభవః - జయశీలమగుపరాక్రమము గలవాడై; చిరం-చిరకాలము; వీరకర్మాచ-వీరాక్రమయుక్తుడై స్యాత్ - అగును

తా॥ ఆర్ద్రా; కృ; మ; మూ, జ్యే, భ; పూఫ; పూషా; పూభా; శ; ఆశ్లేష స్వా చి అశ్వి ఈ ౧౪ నక్షత్రములయందును కృష్ణపక్షజయతిథులయందును రిక్త తిథులయందును భద్రకరణమందును కుజగురుశనిభానువారములయందును. వీనిసంబంధములగు మేష వృశ్చికధనుర్మీనమకరకుంభసింహరాసులలో చంద్రుడుండగ నీలగ్నములయందును వీని అంశములయందును యుద్ధమునకుబోయిన పురుషుడు జయశీల పరాక్రమవంతుడును స్థిరతరం బగుశౌర్యము గలవాడునగునని తా॥

యమకంటకగుళికార్థప్రహారములు శ్లో॥ ౩౧౦

శ్లో॥ భానౌ బాణనగాబ్ధయ శ్శశిదినే తోయర్తుశైలాః కుజే ।
రామేష్వక్షి బుధేఽక్షిసాగరశరా జీవేక్షితిత్ర్యష్టమాః ।
శుక్రేశైలాదృగగ్న యశ్శనిదినే త్వష్టైకషష్ఠాఃత్రిమాః ।
ద్యామార్థం యమకంటకాఖ్యగుళికాఖ్యార్థప్రహారాభిధాః ॥

టీక॥ భానౌ - ఆదివారమందు బాణనగాబ్ధయః - బాణ - ఐదు నగ.యేడు అబ్ధయః-నాలుగు యామార్ధం - అర్ధయామములున్ను శశిదినే - సోమవారమందు తోయ - నాలుగు ఋతు - ఆఱు శైలాః - యేడు అర్ధయామములున్ను కుజే — మంగళవారమందు రామ-మూడు, ఇషు-ఐదు అక్షి - రెండు యామార్ధములున్ను

బుధే-బుధవారమందు, అక్షి - రెండు, సాగర-నాలుగు, శరాః - ఐదుయామార్థములున్నూ, జీవే-గురువారమందు, క్షితి - ఒకటి, త్రి-మూడు, అష్టమాః-యెనిమిది అర్థయామములున్నూ, శుక్రే-శుక్రవారమందు, శైల-ఏడు, దృక్-రెండు, అగ్నయః-మూడు అర్థయామములున్నూ, శనిదినేతు-శనివారమందు, అష్టైకషష్ఠాః-అష్ట-యెనిమిది, ఏక-ఒకటి, షష్ఠా - ఆఱుఅర్థయామములున్నూ, క్రమాత్-వరుసగా యమకంటకాఖ్య - యమకంటకములనునవిన్ని, గుళికాఖ్య-గుళికలనునవిన్ని, అర్థప్రహారాభిధాః-అర్థప్రహారములను పేరుగలవి.

తా॥ అహః ప్రమాణఘటికల నెనిమిది భాగములుచేసిన నాభాగములలో ఆదివారంబున ౫ వ భాగము యమకంటకము, ౭వ భాగము గుళికయు, ౪వ భాగమర్థప్రహారంబును, ఈ రీతిన సోమవారంబున ౪-౬-౭, కుజవారమున ౩-౫-౨, బుధవారమున ౨-౪-౫, గురువారమున ౧-౩-౮, శుక్రవారమున ౭-౨-౩: శనివారమున ౮-౧-౬ ఈభాగములకు వచ్చెడియర్థయామకాలము: క్రమంబున యమకంటక గుళికార్థప్రహారము లనంబడును కాన వివి శుభకర్మల కయోగ్యంబులనితా॥

అవమాత్రిద్యుస్పృగాదికము ౩౧౯

శ్లో॥ ఏకస్మిన్నపి వారఏవ తిథయో వ్యాప్తా స్త్రయ స్సావమా।
త్రిద్యుస్పృక్త్రిషు వాసరేషుచ తిథశ్చైకాతినింద్యాశుభే।
ప్రత్యాఖ్యౌ నవమీ ప్రయాణనవమీ కార్యేషు సర్వేషువా।
యాత్రాధిష్ణ్యపునఃప్రవేశనవమీతిస్రశ్చ మృత్యుప్రదాః॥

టీక॥ త్రయః-మూడు: తిథయః-తిథులు: ఏకస్మిన్ - ఒక: వారేఏవ-వారమందే: వ్యాప్తాః - సంక్రమించినచో: సా - అతిథి: అవమా -అవమయనబడును: ఏకా - ఒక: తిథిః-తిథి: త్రిషు-మూడు: వాసరేషుచ - వారములయందునూ: వ్యాప్తాయది-వ్యాపించినచో: సా-ఆతిథి: త్రిదుస్పృక్-త్రిద్యుస్పృక్కనబడును: సా-అ అవమతిథి: శుభే - శుభకర్మయందు: అతినింద్యా - మిక్కిలినిందించతగినది: సర్వేషు-సమస్తమగు: కార్యేషుచ-కార్యములయందును: ప్రత్యఖ్-ప్రత్యక్షమను: నవమీ-నవమియు: ప్రయాణనవమీ-ప్రయాణనవమియు: యాత్రాధిష్ణ్యపునఃప్రవేశ నవమీ - ప్రయాణమైవెళ్లితిరుగప్రవేశింపుచునపుడు తొమ్మిదవనక్షత్రదినములును: తిస్ర-మూడు: మృత్యుప్రదాః-మరణమునుచేయును.

తా॥ ఒక వారమున ౩ తిథులు వ్యాపించియున్ననది యవమయనియు ౩ వారములయందొకతిథి వ్యాపించియున్న నది త్రిద్యుస్పృక్కనియు ననంబడుఁగాన వీరెండుతిథులును శుభకార్యముల కత్యంత అయోగ్యంబులనియు ప్రత్యక్షనవమియు ప్రయాణనవమియు: ప్రవేశనవమియు నీమూఁడును సకలకార్యములను నతినింద్యములని తా॥

పాదచ్ఛాయాగతఘటికానిర్ణయము 3౨౦

శ్లో॥ యావంత్య శ్చరణప్రభాః ప్రతిదినం మేషాదిషట్స్వేవష ।
డ్యోజ్యాశ్చైవతులాదిషట్సుజలధిత్రిద్వ్యక్షి రామాబ్ధయః
ఆర్థీకృత్య దినప్రమాణఘటికా స్సప్తాహతా నాడికా ।
స్తావంత్యోఽపరపూర్వయోఃస్థితగతాయత్పూర్వసంఖ్యాభిధాః॥

టీక॥ ప్రతిదినం-ప్రతిరోజు, చరణప్రభాః-పాదచ్ఛాయలు, యావంత్యః-యెన్నియో, తాసు - వాట్లయందు, మేషాదిషట్సు - మేషాదియాఱుసంక్రాంతులయందు, జలధి-నాలుగు, త్రిము ఁడు, ద్వి - రెండు, అక్షి-రెండు, రామ-మూడు, అబ్ధయః-నాలుగు, షట్ - ఆఱుసంఖ్యలు, యోజ్యాః - కలుపవలయును, తులాదిషట్సు-తులాదిషట్సంక్రాంతులయందును ఇట్లె కలుపవలయును, దినప్రమాణఘటికాః-అహఃప్రమాణఘడియలను, అర్థీకృత్య-సగముచేసి, సప్తాహతాః-ఏడింటగుణించబడినవగుచు , జలధిత్రిద్వ్యక్షి-రామాబ్ధిసంఖ్యలకలిసిన పాదచ్ఛాయలచే భాగించవలయును, యత్పూర్వసంఖ్యాభిధాః - పూర్వము యెంతసంఖ్యగల, నాడికాః-ఘడియలుకలవో, తావంత్యః - అన్నిఘడియలు, అపరపూర్వయోః - దినముయొక్క పూర్వార్ధాపరార్థములయందు, స్థితగతాః-ఐనవిగతించనవియని తెలియవలయును.

తా॥ తననీడ తనయడుగులచేఁ గొలిచి, ఆయడుగులసంఖ్యతోడ, మేషకన్యాతులా మీన మాసములయందు ౪ను, వృష, సింహ, వృశ్చిక, కుంభ మాసములయందు ౩ను, మిథున, కర్కటక, ధనుర్మకర మాసములయందు ౨ను, జేర్చి అహఃప్రమాణఘటికల ౨ భాగములుచేసి, యందొకభాగము నేడింట గుణించి, పూర్వోక్తంబగు నధికసంఖ్యతోఁ జేరిన పాదాచ్ఛాయలసంఖ్యచే భాగించగా నేర్పడినన్ని గడియలపొద్దు, మధ్యాహ్నమునకు ముందుగనైన జరిగినదనియు మధ్యాహ్నమునకు పిమ్మటనైన నున్నదనియు నెరుగవలయునని తా॥

విష్టిదినములు 3౨౧

శ్లో॥ త్యక్త్వార్కాన్వితభాది సప్తనిశిచే ద్యానంతిమధ్యాహ్నభా।

స్యైకైకస్యతు నాడికాద్వయమిదం చోర్ధ్వాంఘ్రియుక్తిక్రమాత్
లగ్నానామపి షట్కమేవ నియతం సూర్యోదయాద్యాలయా
త్సూర్యస్యాస్తమయాది చేన్నిశితథాలగ్నాః షట్సు క్రమాత్ ॥

టీక॥ నిశిచేత్-రాత్రియైనచో, అర్కాన్వితథాది-సూర్యుడుండునక్షత్రము మొదలు: మధ్యాహ్నభాని - శిరోనక్షత్రమువరకు, యావంతి - యెన్నినక్షత్రములో: తేమ-వాట్లయుండు, సప్త-ఏడు: భాని - నక్షత్రములను, త్యక్త్వా - వదలి, అవశిష్టానాం—మిగిలినవాట్లకు, ఏకైకస్యతు - ఒక్కొక్కనక్షత్రమునకు: నాడికాద్వయం - రెండుగడియలు, ఊర్ధ్వాంఘ్రియుక్తిక్రమాత్ - సూర్యుడుండు నక్షత్రముమొదలు: జ్ఞేయాః-తెలియతగినది: పూ -దినముయొక్క మొదటిభాగమునకు, సూర్యోదయాత్ సూర్యోదయముమొదలు,ఆలయాత్-అస్తమానమువరకు,లగ్నానామపి-లగ్నములయొక్కయున్నూ:షట్కమేవ-ఆరే,నిశిచేత్—రాత్రియైనచోఅస్తమయాది-అస్తమానముమొదలు: తథా-అట్లు, క్రమాత్-వరుసగా: లగ్నాని-లగ్నములు,షట్—ఆరే

తా॥ ప్రతిదినమందుసూర్యుఁడున్ననక్షత్రముమొదలుచ్చగతనక్షత్రమువరకు గణనచేసి, అందుఁ నక్షత్రములవిడిచితక్కినవనక్షత్రములకునొక్కొక్కనక్షత్రమునకు రెండేసిగడియల చొప్పుననున్ను, సూర్యుఁడు తానున్ననక్షత్రమందెన్నవపాదమందుండునో, ఆపాదము మొదలు తక్కిన పాదములలోనొక్కొక్కపాదమునకు అరగడియచొప్పుననున్ను గణనచేయఁగా నేర్పడినమొత్తమప్పటికి గతించినగడియలనియు, సూర్యుఁడున్నరాశిమొదలు సూర్యాస్తమయమువరకు ౬ రాసులనియు, అస్తమయము మొదలు మరునాఁడు సూర్యోదయమువరకు ౩ రాసులని తా॥

భద్రాకరణదిననిర్ణయము శ్లో॥ 3౦౨

శ్లో॥ రాకాపూర్వదళేఽష్టమీతి దినయోర్విష్టి స్సితేమృత్యుదా
స్యైకాదశ్యపి మృత్యుకృత్పరదళే విష్టిశ్చతుర్థీ తయోః।
సప్తమ్యత చతుర్థీతి దినయోర్జ్ఞాతాతు పూర్వాతయో
ర్విష్టిః స్యాద్దశమీ తయోః పరదలే కృష్ణేతృతీయాసదా॥

టీక॥ సితే-శుక్లపక్షమందు, రాకా - పూర్ణిమా: అష్టమీ - అష్టమియు, ఇతి దినయోః-ఈదినములయందు: పూర్వదళే—పూర్వార్థమందు, విష్టిః-భద్రాకరణము, స్యాత్-వచ్చును. సా-అది: మృత్యుదా—మరణముచేయును, ఏకాదశీ— ఏకాదశియు:

చతుర్థి-చవితియు, ఇతితయోః-ఇరెండుతిథులయందు, పరదశే-పరార్థమందు,విష్టిః-భద్రికరణము, మృత్యుకృత్-మరణముచేయునది, కృష్ణే-కృష్ణపక్షమందు,సప్తమీ - సప్తమియు, చతుర్థశి – చతుర్థశియు, ఇతిదినయోః - ఈతిదినములయందు, జాతాతు పుట్టినవైతే, పూర్వా- పూర్వార్ధమందుండునది, అత్ర - ఈపక్షమందే, దశమీ - దశమియు, తృతీయా-తదియయు,తయోః—ఆదినములయందు,పరదశే-పరార్థమందు విష్టిః-భద్రికరణము, సదా-ఎల్లప్పుడు, స్యాత్- కలుగును.

తా॥ శుక్లాష్టమి పూర్ణిమాకృష్ణచతుర్దశి కృష్ణసప్తమీతిథుల పూర్వార్ధమందును శుక్లైకాదశీ శుక్లచతుర్థీ కృష్ణతృతీయలయుత్తరార్థమందును, భద్రికరణము సంభవించుచున్నదిగాన నది శుభకర్మలవిషయమై మృత్యుప్రదమని తా॥

హలచక్రము 3-23

శ్లో॥ స్యాచ్చక్రం హలనామకంసమచతుష్కోణం లిఖేచ్ఛ్రేత్రమా
దీశ్యానం రవిముక్తభాది విలిఖే ద్దిక్ష్వాని దిక్ష్వస్తు ।
గంగాగాణగమాగురుశ్చ సతతంజ్ఞేయంమహాదిక్షుభం
దద్యాత్పూర్ణఫలం విదిక్షు విఫలంభూమిప్రవేశేకృషౌ ॥

టీక॥ సమచతుష్కోణం, సమమగు నాలుగుకోణములుగల, చక్రం-చక్రమును, లిఖేచ్చేత్—లిఖించినచో, హలనామకం-నాగలనుపేరుగల: చక్రం-చక్రము, స్యాత్-అగును, ఈశాన్యాం-ఈశాన్యదిక్కుమొదలు: క్రమాత్-క్రమముగా అష్టమి ఎనిమిదగు, దిక్షు-దిక్కులయందు, రవిముక్తభాది సూర్యుడువదలినక్షత్రముదలు గంగాగాణగమాగురుః[అక్షరసంఖ్యచే] గం-మూడు, గా - మూడుః గా - మూడు, ణ-ఒకటి: గ-మూడు, మా-ఒకటి, గు-మూడు: రుః - రెండు: విలిఖేచ్చేత్ - వ్రాసినచో, మహాదిక్షు-పెద్దదిక్కులయందు, భం—నక్షత్రము, కృషౌ కృషియందును, భూమిప్రవేశే-భూమియందు ప్రవేశించుటయందును పూర్ణఫలం - పూర్ణలాభమును, సతతం—ఎల్లప్పుడు దద్యాత్—ఇచ్చును: విదిక్షు- విదిక్కులయందు: విఫలం ఫలములేకుండుటను దద్యాత్-ఇచ్చును: ఇతి—ఇట్లు జ్ఞేయం-తెలియవలయును.

తా॥ సమచతుష్కోణమగు హలచక్రమునువ్రాసి అంతరాళమున సూర్యుడుండి వదలినక్షత్రములుమొదలుగనీశాన్యాత్యష్టదిక్కులయందునుక్రమంబున ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౩ ౨ ఈ సంఖ్యలప్రకారముగా ౨౭ నక్షత్రములవ్రాయుచుగా ప్రాగ్దక్షిణ పశ్చిమోత్తరదిశల నున్న నక్షత్రములయందు కృషిచేయుటకుభూమిని

బ్రవేశించిన సంపూర్ణఫలంబును ఈకాన్యాది విదిక్కులయందున్న నక్షత్రములలో కృషి భూమిం బ్రవేశించిన నిష్ఫలముఁగలుగునని తా॥

కృషిభూమిప్రవేశ తిథివారనక్షత్రనిర్ణయము 3.౨౪

శ్లో॥ మైత్రార్కత్రయరోహిణీవసుమఘాదస్త్రోత్తరాంత్యాసురే
స్వార్యార్యజ్ఞకవేర్దినేషు శుభదోమధ్యస్తు చాంద్రే దినే ।
త్యక్త్వా రిక్తదినాదిదగ్ధదివసాన్ దర్శాసమావైధృతి ।
వ్యాఘాతవ్యతిపాతవిష్టిదివసాన్ శేషాః కృషౌ శోభనాః॥

టీ॥ మైత్ర-అనూరాధ; అర్కత్రయ - హస్తచిత్తస్వాతులు; రోహిణి - రోహిణియు; వసు-ధనిష్ఠా,మఘ-మఘయు; దస్రా-అశ్వినియు; ఉత్తరా - ఉత్తర, ఉత్తరాషాఢ ఉత్తరాభాద్రలు; అంత్య-రేవతి; అసురేషు-మూల; ఏషు - ఈనక్షత్రములయందును; ఆర్య గురునియొక్క; ఆర-కుజునియొక్క; జ్ఞ - బుధునియొక్క; కవేః-శుక్రునియొక్క; దినేషు-వారములయందును;శుభదః-మంచిది;కృషిప్రారంభమునకు] చాంద్రే-చంద్రునియొక్క; దినే-వారమందు; మధ్యః-మధ్యమము;రిక్త-రిక్తతిథులను; దినాది పాడ్యమి; దగ్ధదివసాన్-దగ్ధతిథులనున్నూ;దర్శ-అమావాస్యనున్ను; అవమా-అవమతిథినిన్ని; వైధృతి-వైధృతినిన్ని; వ్యాఘాత-వ్యాఘాతమునున్ను; వ్యతీపాత-వ్యతీపాతమున్నూ; విష్టిదివసాన్-భద్రికరణమునున్నూత్యక్త్వా విడచి; శేషాః-మిగిలినతిథులు; కృషౌ-కృషికర్మయందు శోభనాః-మంచివి.

తా॥ అనూ: హ: చి, స్వా రో ధ, మ: అశ్వి: ఉప: ఉషా:, ఉభా, రే మూ ఈ ౧౩ నక్షత్రములును భౌమ బుధ గురు శుక్రవారంబులునుకృషిప్రారంభమునకు శుభకరములనియు సోమవారము మధ్య మనియు రిక్తతిథులును దగ్ధతిథులును ప్రతిపత్తును అమావాస్యయు పూర్వోక్తమైన అవమయు వైధృతి వ్యాఘాత వ్యతీపాతనామయోగములును భద్రికరణమును వీనింబరిత్యజించి తక్కినదినములు కృషికి యోగ్యములనియును తా॥

బీజఫణిచక్రము 3.౨౫

శ్లో॥ బిందూనామపి సప్తవింశతి మృజుం సంలిఖ్య బిందుగ్రతో ।
రేఖాభిస్తిసృభిః పునః పున రధ శ్చోర్ధ్వంచ తన్మూలతః ।
తస్యాగ్రేతు లిఖేద్విలోమత ఇహ్యస్వర్భానుభాద్గణ్యతే,
నక్షత్రేష్వపి నిత్యచక్రచలనా ద్రాహోర్గతర్క్షాదివా ॥

టీక॥ ఋజాం-వంకరలేని; బిందూనాం—సున్నలయొక్క; సప్తవింశతిం — ఇరువదియేడును; సంలిఖ్య-వ్రాసి; బిందుగ్రతః-ప్రథమద్వితీయబిందువులముందు మొదలు; త్రిసృభిః-మూఁడగు; రేఖాభిః-రేఖలచేత; అధః-క్రిందభాగమందు:[నాలుగవబిందువును వదలి యేడవబిందువరకు త్రిప్పవలయుననుట] తన్మూలతః- మొదటిరేఖలసమాప్తిచేసిన బిందువుమొదలు; ఊర్ధ్వం-పైగా:మూడురేఖలుచుట్టవలయును (యెనిమిదవ బిందువుమొదలు పదునొకండవ బిందువువఱకుననుట] ఏవం — ఇట్లు పునఃపునః—మాటిమాటికి[అవగారేఖాసమాప్తి బిందువుమొదలధోగాగోర్ధ్వభాగలుకలుగునట్లు పండ్రెండు పదునాలు ఇఱువది ఇఱువదినాలుగు బిందువులచుట్టవలయును బిందుపరిత్యాగ మెట్లనిన చెప్పబోవుశ్లోకమందున్నది,తస్య-బీజఫణిచక్రముయొక్క అగ్రే-ముందు; లిఖేత్-వ్రాయవలయును; స్వర్భానుఖాత్ - రాహువుండునక్షత్రము మొదలు; నక్షత్రేషు-చక్రమందుండునక్షత్రములయందు నిత్యచక్రచలనాత్ - నిత్యనక్షత్రమువరకు; విలోమతః—తల్లక్రిందుగా: గణ్యతే లెక్కించఁబడును: యద్వా - లేక: రాహోః-రాహువుయొక్క: గతర్భాదినా-వదలిననక్షత్రముమొదలుగాఁగణ్యతే-లెక్కించఁబడును.

తా॥ ఒకవగుగ ౨౭ బిందువులనఁగా ఇట్టి చిహ్నములువ్రాసి అందు మొదటనున్న మూఁడుబిందువులయందుమూడు రేఖలఁబ్రారంభించి, ౮ వ బిందువునువదలి ముందువ్రాసియున్నా రేఖల ౮,౬,౭, ఈ బిందువులఁతో గలిపి మరల ౮ వ బిందువును బరిత్యజించి ఈ రీతిని 3 బిందువుల కొక్కొక్కబిందువువరుసను బరిత్యజింపుచు తక్కినబిందువులలో నుక్తక్రమంబున రేఖలవ్రాయగా బీజఫణిచక్రమగును. ఆచక్రంబున మొదటిబిందువునందు రాహువున్ననక్షత్రమునైనను తత్కాలమున రాహువువదలిన నక్షత్రమునైననువ్రాసి అది మొదలు తలక్రిందుగ నన్ని నక్షత్రములును ౨౭ బిందువులయందును వ్రాయవలయునని తా॥

చక్రఫలనిర్ణయము 3౨౬

శ్లో॥ చక్రం బీజఫణిం విలిఖ్య ఫణిభాత్తన్మూర్ధ్ని నాశం త్రయం॥
కంఠే త్రీణ్యపి కజ్జలంచ జఠరే భాని క్రమాద్ద్వాదశ ।

దద్యు శ్చాన్న సమృద్ధి మత్రికృషితో నిస్తండులత్వంత్రయం
పుచ్ఛే త్వితిభయంబహిస్తుషడపి ప్రాగ్బీజసంస్థాపనే ॥

టీక॥ బీజఫణిం—బీజఫణియను: చక్రం-చక్రమును: విలిఖ్య-వ్రాసి:ఫణిశాత్ రాహునక్షత్రముమొదలు: తన్మూర్ధ్ని-ఆఫణిచక్రముయొక్క శిరస్సున: త్రయం - మూడునక్షత్రములు: నాశం—నాశకరములు:కంఠే-కంఠమందు: త్రీణ్యపి మూడున్ను కజ్జలం-కాటుకమన్ను, (అనఁగా నల్లధాన్యమనుట) జఠరే-కడుపునందు, ద్వాదశ - పండ్రెండు: భాని-నక్షత్రములు, అన్నసమృద్ధిం-అన్నసమృద్ధిని: దద్యుః-ఇచ్చుచున్నవి, పుచ్ఛే-తోకయందు, త్రయం-మూడు: కృషితః- కృషికర్మయందు: నిస్తండులత్వం-ధాన్యములేకపోవుటను: బహిస్తు-వెలుపలనున్న: షడపి - ఆఱును: ఈతిభయం-శలభాదిభయమును: క్రమాత్- క్రమముగా ప్రాగ్బీజసంస్థాపనే - ప్రథమబీజావాపమందు దద్యుః-ఇచ్చుచున్నవి.

తా॥ పూర్వోక్తక్రమంబున నన్నినక్షత్రముల వ్రాయఁగా చక్రశిరమునుబొంది యున్న 3 నక్షత్రములు బీజావాపనవిషయమై హానిని కంఠమునసున్న 3 నక్షత్రములు కృష్ణధ్యానమును కుక్షిలోనున్న ౧౨ నక్షత్రములు అన్నసమృద్ధిని తోఁకయందున్న 3 నక్షత్రములు తండులాభావమును మూడేసిబిందువుల నడుమఁబరిత్యజింపబడియున్న బిందువులలోనున్న ౬ నక్షత్రములు పైర్లకుమిడతలుమొదలైన యీతిబాధలుగలుగును.

బీజావాపనమంత్రవిధి 3౨

శ్లో॥ జ్యేష్ఠాయా మథ మూలభే శుభగృహే లగ్నే విశుద్ధేఽష్టమే
సంపూజ్యాఖిలదేవతాః కృషిభువం సంస్పృశ్య సన్మంగళైః
"ఓం విశ్వేమహి తేనమ్మాభగవతీ" త్యేతేన సంమంత్రితం
బీజావాపన మాద్యమేవ ఫలదం కుర్యాత్సతారాసువా ॥

టీక॥ జ్యేష్ఠాయాం జ్యేష్ఠనక్షత్రమందు, అథవా-లేక: మూలభే - మూలనక్షత్రమందు శుభగృహే-శుభగృహముగల లగ్నే- లగ్నమందును అష్టమే - అష్టమ

స్థానము, విశుద్ధే-గ్రహరహితమైయుండగాను, అఖిలదేవతాః-గణపతిమొదలు సకల దేవతలను, సంపూజ్య-బాగుగపూజించి ఓంవిశ్వేమహితేనమోభగపతీ-ఇతి — అను ఏతేన—ఈమంత్రముచే,సంమంత్రితాం.బాగుగమంత్రించినకృషీభువంకృషిభూమిని సన్మంగళై-మంచిమంగళములచేత; సంస్పృశ్య - స్పృశించి, ఆద్యం - మొదటి, బీజావాపనం — విత్తులువేయుటను: సుతారాసువా - శుభ నక్షత్రములయందైనా కుర్యాత్-చేయవలయును.

తా॥ అత్యంతముఖ్యంబులగు జ్యేష్ఠామూలానక్షత్రములయందైనను, శుభనక్షత్రములయందైనను, సప్తమశుద్ధిగల శుభగ్రహసంబంధలగ్నమందు సకలదేవతలంబూజించి 'ఓంవిశ్వేమహితేనమోభగపతి' అను నీమంత్రముచేత నభిమంత్రింపబడినకృషి భూమిని మంగళ ద్రవ్యాదులతోడ స్పృసించి ప్రథమబీజావాపనము జేయవలెనని తా॥

బీజావాపనతిథివారనక్షత్రములు 3౨౮

శ్లో॥ రిక్తాపర్వవిషప్రదోషరహితే వారే శుభానాం గృహే ।
క్షిప్రస్వాతిమృదుధ్రువాసురమఘావిష్ణుత్రయాఖ్యేషు ।
బీజావాపన మాద్యమేవ ఫలదం స్యా త్పూర్వసస్యే పరే ।
యద్వర్ణగ్రహవాసరేషు యదివా తద్వర్ణబీజం వపేత్ ॥

టీక॥ రిక్తా-రిక్తతిథులు, పర్వ-పంచపర్వలు, విష-విషఘటికలు; ప్రదోష-ప్రదోషకాలము, ఏతైః-వీటితో; రహితే-శూన్యమగు; తిథౌ-తిథియందును: శుభానాం-శుభగ్రహములయొక్క, వారే-వారమందు: గృహే - లగ్నమందు: క్షిప్ర - అశ్వినిహస్తపుష్యములయందు స్వాతి—స్వాతియందు, మృదు-చిత్ర; రేవతిమృగశిర్ష అనూరాధలయందు ధ్రువ—రోహిణి ఉత్తరా, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్రలయందు అసుర-మూలయందు; మఘ-మఘయందు: విష్ణుత్రయ-శ్రవణ ధనిష్ఠాశతభిషములయందు ఆఖ్యేషు-ఈపేర్లుగల ఉడుషు-నక్షత్రములయందును, పూర్వసస్యే- పూర్వసస్యమందైనా, అపరే-అపరసస్యమందైనాఆద్యం- మొదటి, బీజావాపనం విత్తులవెద: ఫలదం-ఫలమిచ్చునది; స్యాత్-అగును యదివా-లేక: యద్వర్ణగ్రహవాస

రేషు-ఏవర్ణముగల గ్రహముయొక్క దినమందుతద్వర్ణబీజం-ఆవర్ణముగలవిత్తులను వపేత్-వెదవేయవలయును.

తా॥ రిక్తతిథులును, పంచపర్వలును, త్యాజ్యఘటికలును ప్రదోష కాలంబును వీనింబరిత్యజించితక్కిన తిథులయందును, శుభగ్రహసంథులగువారములయందును, క్షిప్రసంజ్ఞకంబులగు నశ్విహస్త పుష్య నక్షత్రములయందును, మృదుసంజ్ఞక చిత్రా రేవతీ మృగశిర్షానూరాధలయందును, స్థిరసంజ్ఞకంబులగురోహిణ్యుత్తరోత్తరాషాఢోత్తరాభాద్రలయందును, స్వాతీ మూలా మఘ శ్రవణము ధనిష్ఠ శతభిషక్కు ఈనక్షత్రములయందును విత్తనములుజల్లిన ఫలప్రదమగుననియు, నొకపక్షంబున నేవన్నెగలవిత్తనములుజల్లుట కావన్నెగల గ్రహముల వారములు శుభకరములని తా॥

బీజవాపనలగ్న ఫలనిర్ణయము ౩౦౯

శ్లో॥ మేషే చేత్పశునాశనం బహుఫలం చేత్కర్కటేచ్ఛేత్ఫలే
కుర్యాత్ప్రాణహృతించ సస్యహరణం లగ్నే మృగేసర్వదా
సింహే చోరభయం ఘటే బహుభయంబీజాప్తిరాద్యాశుభా
కన్యాగోరుషయుగ్మవృశ్చికధనుష్వేతేషు ధాన్యప్రదా ॥

టీక॥ ఆద్యా(మొదటి; బీజాప్తిః - విత్తులవెద, మేషే - మేషము, లగ్నే చేత్-లగ్నమైనచో; పశునాశనం - పశువులనశించును: కర్కటేచేత్ - కర్కాటకమందైతే; బహుఫలం-మిక్కిలిలాభము, తులే - తులయందు, ప్రాణహృతిం - ప్రాణహరణముచేయును, మృగేలగ్నే-మకరలగ్నమందు, సర్వదా-ఎల్లప్పుడు,సస్యహరణం-సస్యముపాడుచేయును, సింహే-సింహలగ్నమందు, చోరభయం-దొంగలభయము: ఘటే-కుంభలగ్నమందు: బహుభయం - అధికభయముకలుగునుకన్యా-కన్యయందు గో-వృషభమందు రుష-మీనమందు: యుగ్మ - మిధునమందు వృశ్చిక - వృశ్చికమందు ధనుష - ధనస్సుయందు ఏతేషు - ఈలగ్నములయందు బీజావాప్తిః-విత్తులవెద, శుభదా - శుభమునిచ్చునది ధాన్యప్రదా - ధాన్యమునిచ్చునది. స్యాత్—అగును.

తా॥ మేషలగ్నమునందువిత్తనము జల్లుటకారంభించిన పశు నాశనంబును, కటకమునందు బహుఫలంబును, తులయందుప్రాణ హానియు మకరమునందుసస్యహానియు సింహమునందు చోరభయం బును, కుంభమునం దధికభీతియు, కన్యా వృషభ మీన మిథున వృ శ్చిక ధనుర్లగ్నములయందు శుభసమృద్ధి ధాన్యసమృద్ధియు కలుగు నని తా॥

శ్లో॥ పూర్వకాలామృతం నామ గ్రంథః ప్రాచీన నిర్మితః
పదచ్ఛేద పదార్థోక్తిసహితాన్యాం వ్యధాక్రమమ్॥
మచిలీపట్టణే చల్లా లక్ష్మీనృసింహశాస్త్రిణా ।
విరచ్యతే మయాటీకా బాలానాంబోధసిద్ధయే ॥
శాలివాహనకే షష్ఠ చతుర ష్షేందువత్సరే ।
రక్తాక్షి శ్రావణేశుక్ల పూర్ణిమాగురు వాసరే ॥
పూర్వకాలామృతస్సోయంశ్రీసమ్యక్సంశోధ్యముద్రితః
మచిలీపట్టణేస్వీయ్య ముద్రాయంత్రే ప్రకాశితః ॥

పూర్వకాలామృతే-సప్తమబిందు

సమాప్తః